రామాయణం

వాల్మీకి వచన రామాయణము-ఉత్తర కాండ



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం

గురు దక్షిణామూర్తి

గురు వేదవ్యాస మహర్షి

గురు శుక మహర్షి

గురు నారద మహర్షి

గురు వాల్మీకి మహర్షి

గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ

గురు బాబాజి

గురు గౌతమ బుద్ధ

గురు ఆదిశంకరాచార్య

గురు రామానుజాచార్యులు

గురు జ్ఞానేశ్వర్

గురు రవిదాస్

గురు కబీర్ దాస్

గురు చైతన్య మహా ప్రభువు

గురు నానక్

గురు రాఘవేంద్ర స్వామి

గురు వీరబ్రహ్మేంద్ర స్వామి

యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి

గురు లాహిరి మహాశయ

గురు రామకృష్ణ పరమహంస

అమ్మ శారదా దేవి

గురు వివేకానంద

గురు సాయిబాబా

గురు అరబిందో

గురు రమణ మహర్షి

గురు యోగానంద

గురు భక్తివేదాంత ప్రభుపాద

గురు మళయాళ స్వామి

గురు విద్యాప్రకాశానందగిరి

గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in

అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ రస్తు

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః.

శ్రీమదాంధ్ర

వచనరామాయణము

ఉత్తరకాండము

సంస్కృతరామాయణమునకు సరియైన తెనుఁగు.

శ్రీసరస్వతుల సుబ్బరామశాస్త్రిగారిచే విరచితము.

చెన్నపురి:

వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచే ప్రకటితము

1954

All Rights Reserved.

విషయసూచిక.

సర్గము.	విషయము.			పుట.
1.	అగస్త్యాదిమునులు రామునిఁ జూడవచ్చుట	...	...	1
2.	అగస్త్యుఁడు రాక్షసులవృత్తాంతమును జెప్పుటాను	...	...	4
3.	కుబేరుని జన్మప్రకారాదికము	...	...	6
4.	మాల్యవదాదులచరిత్రము	...	...	9
5.	మాల్యవదాదులవృత్తాంతము	...	...	11
6.	సురలు మునులు శివుని రాక్షసులఁ జంపఁ వేఁడుట	...	...	14
7.	రాక్షసులతోడి యుద్ధము	...	...	19
8.	రాక్షసులు లంకకుఁ బాఱిపోవుట	...	...	24
9.	రావణాదుల వృత్తాంతము	...	...	26
11.	రావణుని లంకాప్రవేశము	...	...	33
12.	రావణాదులపెండ్లి	...	...	37
13.	కుబేరుని సౌభాగ్యము	...	...	39
14.	రావణుఁడన్నపై దాడి పెడలుట	...	...	42
15.	యక్ష రాక్షసుల యుద్ధము	...	...	44
16.	రావణుఁడు కైలాస మెత్తుట	...	...	48
17.	వేదవతి వృత్తాంతము	...	...	51
18.	రావణుఁడు మరుత్తుని యజ్ఞవాటమునకుఁ బోవుట	...	...	54
19.	రావణుఁ డనరణ్యుని జంపుట	...	...	57
20.	వారద రావణసమాగమము	...	...	59
21.	యమ రావణుల యుద్ధము	...	...	62
22.	యమ రావణుల యుద్ధము	...	...	65
23.	రావణుఁడు వరుణలోకమునకుఁ బోవుట	...	...	69

౧. మొ. ౧౩ - వరకు ప్రక్షిప్తసర్గములు

౧.	రావణుఁడు బలిని జూచుట	...	...	73
౨.	రావణుఁడు సూర్యలోకమునకుఁ బోవుట	...	...	79
3.	రావణుని చంద్రలోకప్రయాణము	...	...	80
౪.	బ్రహ్మసందర్శనము	...	...	85
౫.	రావణునకు దివ్యపురుషుఁ డగపడుట	...	...	88
24.	రావణుఁడు పరస్త్రీల నపహరించుట	...	...	94

సర్గము.	విషయము.			పుట.
25.	రావణుఁడు మధురాక్షసుని మన్నించుట	...	...	97
26.	రావణుఁడు రంభను బట్టుకొనుట	...	...	101
27.	స్వర్గముపై రావణునిదండయాత్ర	...	...	105
28.	జేవదానవయుద్ధము	...	...	108
30.	బ్రహ్మ యింద్రుని విడిపించుట	...	...	114
31.	రావణుఁడు మాహిష్మతికిఁ బోవ్రట	...	...	117
32.	ఆర్జునుఁచే రావణుఁడు పట్టువడుట	...	...	120
33.	పులస్త్యుఁడు రావణుని విడిపించుట	...	...	125
34.	రావణుఁడు వాలిచేఁ బట్టువడుట	...	...	127
35.	హనుమంతుని జననము	...	...	130
36.	హనుమనివరలాభాదికము	...	...	134
37.	రాముని ప్రాకృతికృత్యము	...	...	138
ఉ.	వాలిసుగ్రీవాదుల జననాదికము	...	...	140
2.	రావణుఁడు సనత్కుమారునితో మాటలాడుట	...	...	143
౮.	సనత్కుమారుని యుపదేశము	...	...	145
౧౦.	రావణుని శ్వేతద్వీపపు కథ	...	...	148
38.	జనకాదుల వీడుకోలు	...	...	156
39.	రాముఁడు వానరులను గౌరవించుట	...	...	158
40.	వానరరాక్షసుల వీడుకోలు	...	...	160
41.	పుష్పకమును వదలుట	...	...	162
42.	సీతారాముల వనవిహారము	...	...	163
43.	పౌరులమాటలు భద్రుఁడు చెప్పుట	...	...	165
44.	రాముఁడు తమ్ముల రావించుట	...	...	167
45.	సీత నడవిలో విడువుమనుట	...	...	168
46	లక్ష్మణుఁడు సీత నడవికిఁ గొంపోవుట	...	...	170
47.	సీతతో రామునియాజ్ఞ చెల్పుట	...	...	172
48.	సీత చింతించుట	...	...	173
49.	వాల్మీకి సీత నోదార్చుట	...	...	175
50	సుమంత్రుని వాక్యములు	...	...	177
51.	సుమంత్రుఁడు దుర్వాసునిమాటలు చెప్పుట	...	...	178
52.	లక్ష్మణుఁడు రామునియొద్దకు వచ్చుట	...	...	180

సర్గము.	విషయము.			పుట.
53.	రాముఁడు నృగమహారాజు చరిత్ర చెప్పుట	...	...	181
54.	నృగమహారాజు చరిత్ర	...	...	182
55.	రాముఁడు నిమిచరిత్ర చెప్పుట	...	...	184
56.	వసిష్ఠుని పునర్జన్మము	...	...	186
57.	నిమిపునర్జన్మము	...	...	187
58.	రాముఁడు యయాతిచరిత్ర చెప్పుట	...	...	188
59.	యయాతిచరిత్ర	...	...	190
60.	రాముఁడు కుక్కవివాదమును విమర్శించుట	...	...	191
61.	రాముఁడు గృధ్రోలూకవివాదము తీర్చుట	...	...	196
60.	తాపసుల రాక	...	...	201
61.	లవణాసురుని కథ	...	...	202
62.	రాముఁడు లవణుని జంపించెద నఁటు	...	...	203
63.	శత్రుఘ్నుని మధురకు రాజుగాఁ జేయుట	...	...	205
64.	రాముఁడు సైన్యమును లవణునిమీఁదికిఁ బంపుట	...	...	207
65.	వాల్మీకి శత్రుఘ్ననకు సౌదాసునికథ చెప్పుట	...	...	208
66.	కుశలవుల జన్మము	...	...	210
67.	లవణుని బలాదివర్ణనము	...	...	211
68.	శత్రుఘ్నుఁడు లవణు నడ్డగించుట	...	...	213
69.	శత్రుఘ్నుఁడు లవణుని జంపుట	...	...	214
70.	శత్రుఘ్నుఁడు మధురాపురమును వశపఱుచుకొనుట	...	...	217
71.	శత్రుఘ్నుఁడు కుశలవుల గానము వినుట	...	...	218
72.	శత్రుఘ్నుఁడు రామునిఁజూచి మధురకుఁబోవుట	...	...	220
73.	బ్రాహ్మణుఁడు మృతబాలునిఁదెచ్చి యేడ్చుట	...	...	221
74.	నారదుఁడు బాలునిమృతికిఁ గారణమును చెప్పుట	...	...	222
75.	రాముఁడు శంబూకుని జూచుట	...	...	224
76.	శంబూకవధ. చేసితాదర్శనము	...	...	225
77	అగస్త్యుఁడుచెప్పిన శ్వేతునికథ	...	...	228
	శ్వేతుని పూర్వవృత్తాంతము	...	...	230
	అగస్త్యుఁడుచెప్పిన దండునికథ	...	...	232
80.	దండుఁ డరజను బలాత్కరించుట	...	...	233

సర్గము.	విషయము.		
81.	శుక్రుఁడు దండుని శపించుట	...	...
82.	శ్రీరాముఁడు జయోధ్యకు వచ్చుట	...	...
83.	భరతుఁడు రాజసూయము వలదనుట	...	...
84.	లక్ష్మణుఁడు జయ్వమేధము చేయుమనుట	...	...
85.	పుత్రోత్పత్త్యాంతము	...	...
86.	బ్రహ్మహత్యాభాగము	...	...
87.	ఖలుపురాజుకథ	...	...
88.	ఇమపురాజుకథ	...	...
89.	ఇబమహారాజుకథ	...	...
90.	ఇమహారాజుకథ	...	...
91.	శ్రీరామని యశ్వమేధప్రారంభము	...	...
92.	శ్రీరామని యశ్వమేధము	...	...
93.	వాల్మీకి కుశలవుల రామాయణము గానముచేయుమనుట		...
94.	కుశలవుల రామాయణగానము	...	...
95.	రాముఁడు సీతచే శపథముచేయఁ గోరుట	...	..
96.	వాల్మీకి సీత పరిశుద్ధురాలని చెప్పుట	...	...
97.	సీత పాతాళమునకుఁ బోవుట	...	..
98.	బ్రహ్మ రాము నోదార్చుట	...	..
99.	కౌసల్యాదులు స్వర్గమునకుఁ బోవుట	...	..
100.	యుధాజిత్తు గార్గ్యుని రాముని యొద్దకుఁ బంపుట	...	..
101.	భరతుఁడు గంధర్వుల గెల్చుట	...	..
102.	అంగదచంద్రకేతులపట్టాభిషేకము	...	..
103.	యమునుఁడు తాపసవేషముతో వచ్చుట	...	..
104.	యమునుఁడు బ్రహ్మసందేశము చెప్పుట	...	..
105.	దుర్వాసోముని రాముని జూడవచ్చుట	...	..
106.	లక్ష్మణుఁడు స్వర్గమున కేఁగుట	...	.
107.	కుశలవుల పట్టాభిషేకము	...	.
108.	రాముఁడు సుగ్రీవాదులను దనతో రానీయకొనుట	...	.
109.	రామాదుల మహాప్రస్థానము	...	.
110.	శ్రీమన్నారాయణుఁడు స్వస్థానముచేరుట	...	.
111.	రామాయణ ఫలశ్రుతి	...	.

శ్రీరస్తు.

శ్రీరామాయ నమః.

శ్రీమద్వాల్మీకిరామాయణము

ఉత్తరకాండము

1-వ సర్గము

అగస్త్యాదిమునులు రామునిఁ జూడవచ్చుట

శ్రీరామచంద్రభగవానుఁ డీరీతిగా రాక్షసుల నందఱను సంహరించి రాజ్య మేలుచుండఁగా నతనిని గొనియాడుటకై తూర్పుదిక్కునందుండెడి యవక్రీతుఁడు, గార్గ్యుఁడు, గాలవుఁడు, మేధాతిథికుమారుఁడగు కణ్వుఁడు మొదలగు మునులును, దక్షిణదిక్కునందుండెడి స్వస్తి,ఆత్రేయుఁడు, నముచి, ప్రముచి, అత్రి, సుముఖుఁడు, విముఖుఁడు, అగస్త్యుఁడు మొదలగు మునులును, పశ్చిమదిక్కునందు పృషధ్రుఁడు, కవషుఁడు, ధౌమ్యుఁడు, మహర్షి యగురాధేయుఁడు మొదలగు మునులును, ఉత్తరపుదిక్కునందెడి వసిష్ఠుఁడు, కశ్యపుఁడు, అత్రి, విశ్వామిత్రుఁడు, గౌతముఁడు, జమదగ్ని, భరద్వాజుఁడు మొదలగు మునులును శిష్యసహితముగా వచ్చిరి. అగ్నిహోత్రునితో సమానమైన కాంతిగలవారును, వేదములు వేదాంగములు చదువుకొన్నవారును, నానాశాస్త్రము లెఱిఁగినవారును నగుమును లీప్రకారముగా శ్రీరామచంద్రుని మందిరము చెంతకు వచ్చి ద్వారమునొద్ద నిలువఁబడిరి. అప్పుడు ధర్మాత్ముఁడును మునులలో శ్రేష్ఠుఁడును నగు అగస్త్యుఁడు ద్వారపాలకుని జూచి యిట్లనియె: "ద్వారపాలకా! లోపలికిఁ బోయి శ్రీరామునితో మునులు వచ్చి ద్వారమునొద్ద నిలువఁబడియున్నా"రని చెప్పి రమ్మనఁగానే రాజనీతిని రాజులయింగితమును నెఱిఁగినవాఁడును, మంచినడవడి గలవాఁడును,

చెప్పినటుని వేగముగా జేరుటవాడును, ధైర్యశాలియును నగు నాద్వార పాలుడుత లోపలికిఁ బోయి పున్నమచందురునితో సమానమైన కాంతిగల రామునిఁజూచి యగస్త్యాదిమునులు వచ్చి ద్వారమువద్దఁ నున్నా రని విన్నవించెను.

బాలసూర్యునితో సమానమైన కాంతి గల మునీశ్వరులు వచ్చి యున్నారని ద్వారపాలకునివలన విని, తరువాత శ్రీరాముఁడు "సుఖముగా వారిని లోపలికిఁ దీసికొని రమ్ము." అని ద్వారపాలకునితోఁ జెప్పెను. ద్వారపాలకునిచేఁ దీసికొనిరాఁబడ్డ మునీశ్వరులను జూచి చేతులు జోడించుకొని యెదురుకొని పాద్యము, అర్ఘ్యము మొదలగు వానిచేఁ బూజించి యూదకముతో గోవును సమర్పించి నమస్కరించి రామునిఁ బ్రార్థించి రామునిచేఁ బంపఁబడిన వారిని గూర్చుండుఁ డని యనెను. ఆ మునిశ్రేష్ఠులు రామునియనుమతిప్రకారముగా బంగారుచేఁ జిత్రింపఁబడినవియు, గొప్పవియు, శ్రేష్ఠమైనవియు, మిఁదను దర్భలును, కృష్ణాజినములును బఱచినవియు నగు నాయాసనములమిఁదను వారి వారి యంతస్తునకుఁ దగినట్లు గూర్చుండిరి. తరువాతను రామునిచేఁ గుశల మడుగఁబడి శిష్యులు మొదలగువారితోఁ గూడుకొనియున్న వేదవిదులగు మహర్షులు రామునితో నిట్లనిరి :

మహాబాహుఁడవగు నో శ్రీరామచంద్రా! మాకందఱికిను గుశలమే. దైవవశమున సమస్తశత్రువులను జంపి క్షేమముగా నున్న నిన్నుఁ జూడఁగలిగితిమి. దైవవశమున నీవు ముల్లోకముల నేడిపించుచున్న రావణునిఁ జంపితివి. రామా! పుత్రపౌత్రాదులతోఁ గూడిన రావణుని జంపుట నీ కొకగొప్పకష్టమైనపని గాదు. నీవు ధనుస్సు పట్టితివేని నిస్సంశయముగా మూఁడులోకములను జయింపఁగలవు. అదృష్టవశమున నీవు రాక్షసరాజగు రావణుని జంపితివి. ధర్మాత్మా! మాయదృష్టవశమున జయమును బొంది సీతతోను, నీహితమును సమకూర్చు తమ్ముఁడగు లక్ష్మణునితోడను, తల్లులతోడను, తక్కిన తమ్ములతోడను గూడియుండఁగా నిన్నిప్పుడు మరలఁ జూడఁగలిగితిమి. అదృష్టవశమునఁ బ్రహస్తుఁడు, వికటుఁడు, విరూపాక్షుఁడు, మహోదరుఁడు, ధర్షింప శక్యముకాని యకంపనుఁడు మొదలగు రాక్షసులను జంపితివి. రామా! ఎవనిప్రమాణమునకంటె గొప్పదియగు ప్రమాణము లేదో అట్టి కుంభకర్ణుని నీవు

యుద్ధములోఁ జంపితివి. ఇది గొప్పయదృష్టము. మఱియు నో రామచంద్రా! అదృష్టవశమునఁ ద్రిశిరుఁడు, అతికాయుఁడు, దేవాంతకుఁడు, నరాంతకుఁడు, భయంకరాకారులగు కుంభకర్ణునికొడుకులఁ కుంభనికుంభులు, ప్రళయకాలపు యమునితో సమానులగు యుద్ధోన్మత్తుఁడు, మత్తుఁడు, బలవంతుఁడగు యజ్ఞకోపుఁడు, ధూమ్రాక్షుఁడు మొదలగు మహాబలపరాక్రమములుగల రాక్షసులును శస్త్రాస్త్రపారగులై మహాఘోరముగా యుద్ధము చేయుచుండఁగా యమునితో సమానముగా భయంకరమైన బాణములచేతను జంపితివి. రామా! దేవతలకుఁ గూడ నసాధ్యుఁడైన రావణునితో ద్వంద్వయుద్ధము చేసి జయమును బొందితివి. రావణాసురనికియుద్ధములో నెన్నఁడును పరాజయముకలుగలేదు. అదృష్టవశమున ద్వంద్వయుద్ధమును జేయుటకు వచ్చిన యింద్రజిత్తుని జంపుటయే గొప్ప. మహాబాహూ! దైవవశమున యమునివలె నెదురుగా వచ్చు నింద్రజిత్తుచేతను దప్పించుకొని వానిని జంపి జయమును బొందితివి. మహామాయాధురంధరుఁడగు నాయింద్రజిత్తు నెవ్వఁడును జంపఁజాలరు. అటువంటివానిని నీవు తమ్మునిచేఁ జంపించితివన్న సంగతి విని, మే మందఱమును సంతోషించుచున్నాఁడము. ఇంద్రజిత్తును జంపుటయే మాకుఁ జాల నాశ్చర్యమును గలిగించుచున్నది. మఱియు నో రామా! మహావీరులను, కామరూపులును నగు రాక్షసుల నెందఱినో చంపితివి. సమస్త శత్రువులను జంపి పవిత్రమును సౌమ్యమును నగు నభయదక్షిణ నిచ్చి మాకేకాక లోకముల కన్నింటికిని సంతోషమును గలిగించి దైవవశమున వృద్ధిగాఁ నున్నాఁడవు.

భావితాత్ములగు నాబుషులు చెప్పినమాటలు విని యాశ్చర్యపడి చేతులు జోడించుకొని శ్రీరామచంద్రుఁ డిట్లనియె: "ఓమునిభగవానులారా! మహాబలపరాక్రమములుగల రావణకుంభకర్ణులు, మహోదరుఁడు, ప్రహస్తుఁడు, విరూపాక్షుఁడు, మత్తోన్మత్తులు, తేఱిచూడ శక్యముగాని దేవాంతకనరాంతకులు, మహావీర్యముగల యతికాయుఁడు, త్రిశిరుఁడు, ధూమ్రాక్షుఁడు మొదలగు రాక్షసుల నందఱను గొనియాడక యింద్రజిత్తు నింతగాఁ గొనియాడుచున్నా రేల? వానిప్రభావ మెట్టిది? వాని కెంతబలము గలదు? వానిపరాక్రమ మెటువంటిది? రావణునికంటెను గొప్పచాఁ డనిపించుకొనుటకుఁ గలకారణ మేమి? నేను వినుటకుఁ

జాలుదునేని, రహస్యమైనసంగతి కాకుండెనేని సెలవిచ్చినచో వినఁదలఁచి యున్నాఁడను. చెప్పక తీఱదని మీ కాజ్ఞాపించువాఁడనుమాత్రము గానుజుమండీ! అయింద్రజిత్తు దేవేంద్రునిగూడ జయించుటకుఁ దగిన వరమెట్లు పొందెను? అతఁడు తండ్రికన్నను బలవంతుఁ డెట్లాయెను? ఆయీసంగతులన్నియు వినఁదలఁచి యడుగుచున్నయీనాకు సెలవిత్తురు గాక."

2-వ సర్గము

అగస్త్యుఁడు రాక్షసులవృత్తాంతమును జెప్పఁబూనుట

మహోత్సుఁడగు శ్రీరాముఁ డడిగినమాటలు విని మహాతేజశ్శాలి యగు నగస్త్యుఁ డిట్లనియె: "రామా! ఆయింద్రజిత్తు శత్రువులచేఁ జావ కుండ శత్రువులను జంపుటకుఁ దగినతేజోబలము వాని కెట్లు గలిగినదో చెప్పెదను వినుము. ముందుగా నీకు రావణాసురునికులము, జన్మము, వాని కిచ్చినవరములు మొదలగునవి చెప్పెదను. రామా! పూర్వము కృతయుగమున రెండవబ్రహ్మదేవునివంటివాఁడు బ్రహ్మమానసపుత్రుఁడు పులస్త్యుఁ డనియెడు బ్రహ్మర్షి యొకఁడు గలఁడు. అతనిగుణములు వివరించి చెప్పుటకు వీలు గాదు. ఆతఁడు తన ధర్మమునుబట్టియు, మంచి స్వభావమునుబట్టియు బ్రహ్మకుఁ గుమారుఁ డనియే చెప్పఁదగినవాఁడు. బ్రహ్మకుమారుఁ డగుటచే దేవతలందఱకును మిక్కిలి ప్రేమాస్పదుఁ డాయెను. మఱియు బుద్ధిశాలియగు నాపులస్త్యుఁడు తనస్వచ్ఛమైన గుణములచేత నెల్లలోకములవారికిని నిష్టుఁడై యుండెడివాఁడు. అతఁడు తపస్సు చేసికొనుటకై మేరుపర్వతప్రాంతమం దున్న తృణబిందునియాశ్రమమునకుఁ బోయియుండెను. స్వాధ్యాయముచేతను నియమింపఁబడిన యింద్రియములుగల యాధర్మాత్ముఁ డచ్చటఁ దపస్సుచేసికొనుచుండఁగా నతనియాశ్రమములోనికి దేవకన్యకలు, పన్నగకన్యకలు, రాజర్షికన్యకలు, అప్సరస్త్రీలు మొదలగువా రాటలాడుకొనుచుఁ బ్రవేశించుచుండెడి వారు. అతనితపోవనము సర్వఋతువులయందును రమ్యమై యచ్చకు వచ్చిన మచ్చున విహరించుటకుఁ దగియుండుటవలన నిత్యమును వారక్కడకు వచ్చి పెచ్చుపెరిగి యాడుకొనుచుండెడివారు. ఇట్లు సుందరమైన యాపులస్త్యుని యాశ్రమములోనికి వచ్చి యాటలచేతను, పాటల

చేతను, వాద్యవిశేషములచేతను అనింద్యలగు నాకన్యక లాపులస్త్యుని తపస్సునకు విఘ్నమును గలిగించుచుండిరి.

అంత మహాతేజశ్శాలియగు పులస్త్యుడు కోపించి, "నాతపోవనములోనికి వచ్చినయాఁడుది గర్భవతి యగుఁగాఁగ్రత!" మని శపించెను. ఆకన్యక లందఱును మహానుభావుఁడైన యాపులస్త్యునిమాట విన్న వారై బ్రహ్మశాపమువలన భయపడి యదియెుద లాచోటికిఁ బోవ మానుకొనిరి. ఇట్లుండఁగా నాతఁ డిచ్చినశాపమునంగతి యెఱుఁగక తృణబిందుని కూఁతురు తనసఖులను వెదకుటకై యతనితపోవనమునకుఁబోలు నిర్భయముగా విహరించుచు నచ్చట నొక్కసఖినైనను జూడకపోయినది. ఆసమయమున మహాతపశ్శాలియగు నాపులస్త్యుఁడు స్వాధ్యాయాసక్తుఁడై యుండెను. ఆమె వేదధ్వని విని యతనిని మహానిధినిగాఁ జెలిసికొన్నది. అంతట నామెకు గర్భచిహ్నములు గనుపట్టెవి. దేహము తెల్లఁబాఱినది. తనకు గర్భము గలుగుట చూచి దిగులుపడి యిది యేటిసంగతియో కదా! యనుకొనుచుఁ దండ్రియాశ్రమములోనికిఁ బోయి నిలువఁబడినది. ఆరీతిగా వచ్చి యెదుట నిలువఁబడియున్న కూఁతుం జూచి తృణబిందుఁడు తెల్లఁబోయి "యేమమ్మా! నీశరీర మీరీతిగా నున్నది?" అని యడుగఁగా, నామె చేతులు జోడించుకొని "నాయనా! నారూప మీరీతిగా మాఱిపోవుటకుఁ గారణము నాకుఁ దెలియదు. కాని నేను సుందరమైన పులస్త్యమహాముని యాశ్రమములోనికి నాచెలికత్తెలను వెదకుటకై యొక్కతెను బోతిని. అచ్చట నాచెలికత్తియ యొక్కతెయు నాకగపడలేదు. నారూపముమాత్ర మీరీతిగా మాఱిపోవుటచే భయపడుచు నిచ్చటికి వచ్చితిని." అని దీనదీనముగాఁ దండ్రితోఁ జెప్పినది.

ఇట్లు తనకూఁతురు చెప్పినమాటలు విని తపశ్శాలియు రాజర్షియునగు నాతృణబిందుఁడు ధ్యానదృష్టితోఁజూచి యిదియంతయుఁ బులస్త్యుని శాపప్రభావమని తెలిసికొని, కుమారితను వెంటఁబెట్టుకొని పులస్త్యుని సన్నిధికిఁ బోయి యిట్లనియె: "పులస్త్యభగవానుఁడా! ఇది నాకూఁతురు; మంచిగుణవంతురాలు. తనంతటఁ దానుగా వచ్చియున్నదీనిని భిక్షగా నంగీకరింపుఁడు. ఇది తాము తపస్సు చేసిచేసి యలసతను బొందివచ్చునప్పటికిఁ దమకు నిత్యమును శుశ్రూష చేయుచుండును. ఇందు సందియము లేదు."

అని యిట్లు చెప్పుచున్న తృణబిందుమహర్షియొక్క మాటలు విని యాపులస్త్యుఁ డాకన్యకను బరిగ్రహింప నిచ్ఛగలవాఁడై "వల్లె" యని బదులుచెప్పెను. తృణబిందుఁడు తనకూఁతును యథాన్యాయముగా నత నికి సమర్పించి తనయాశ్రమమునకుఁ బోయెను. ఆమెయుఁ దనగుణములఁ చేతను బెనిమిటికిని సంతోషమును గలిగించుచు నచ్చట నుండెను. ముని శ్రేష్ఠుఁడగు నాపులస్త్యుఁ డాకన్యకయొక్క స్వభావముచేతను నడవడి చేతను సంతోషించినవాఁడై యామెతో నిట్లనియె: "సుందరీ! నీగుణ ములకు నేను సంతోషించితిని. కావున నుభయవంశములకును గర్తయుఁ జొల స్త్యుఁ డనుప్రసిద్ధి గలవాఁడును నాతో సమానుఁడును నగుకుమా రుని నీ కిచ్చుచున్నాను. నే నధ్యయనము చేసికొనుచుండఁగా నీ వా వేదమును వినియుంటివి గావున నీకుమారుఁడు విశ్రవసుఁ డనుపేరు పొందఁగలఁడు." ఈరీతిగా సంతోషించిన యామునిచేఁ జెప్పఁబడినదిగాఁ యామె కొలఁదికాలములోననే విశ్రవసుఁ డనుకుమారుని గన్నది. ఆకుమారుఁడు మూఁడులోకములయందును బ్రసిద్ధిగలిగినవాఁడును, కీర్తి తోడను ధర్మముతోడను కూడినవాఁడును, వేదవేదాంగము లెఱిఁగిన వాఁడును, సమదృష్టిగలవాఁడును, వ్రతములయందును ఆచారముల యందును మిక్కిలి యాసక్తిగలవాఁడును నై తండ్రివలెనె తపస్సుతోఁ గూడినవాఁ డాయెను.

త్రి-వ సర్గము

కుబేరుని జన్మప్రకారాదికము

పిమ్మటను సత్యవంతుఁడును, శీలవంతుఁడును, శాంతుఁడును, స్వా ధ్యాయాసక్తుఁడును, శుచియు, భోగములయం దాసక్తిలేనివాఁడును, నిత్యమును భక్తిస్సనందే యాసక్తిగలవాఁడును, బులస్త్యమహాముని కుమా రుఁడును నగు నావిశ్రవసుఁడు కొలఁదికాలములోననే తండ్రివలెఁ దపో నిధి యాయెను. అతనినడవడి యంతయుఁ దెలిసికొని భరద్వాజమహా ముని తనకూఁతును దేవవర్ణిని యనుదానిని దెచ్చి యతనికి భార్యనుగా నిచ్చెను. ఆతఁడును భరద్వాజమహాముని కూఁతుం బరిగ్రహించి సకల శ్రేయోనిదానంబగు గృహస్థాశ్రమము నవలంభించెను. అంతటఁ గొన్నా ళ్లకు సంతతిఁబడయవలయు ననుబుద్ధిగలవాఁడై మిక్కిలి సంతోషముతోఁ

గూడి దేవవర్ణిని యను భార్యయందు వీర్యశాలిని గుమారు నొకని గనియె. ఆకుమారుడు ధర్మాత్ముడును బ్రహ్మగుణము లన్నియుం గలవాడునునై యొప్పారుచుండెను. ఆకుమారుడు పుట్టగానే విని వచ్చి బ్రహ్మదేవుడు మిగుల సంతోషించెను. శ్రేయస్కరమగు నతనిబుద్ధిని జూచి వీడు ధనమున కధిపతి గాంగలడనిచెప్పి దేవస్తులును బానును నాలోచించి వీడు విశ్రవసునికుమారుడు గనుకను, సాదృశ్యమునుబట్టి తండ్రిని బోలియున్నవాడు గనుకను లోకములో వైశ్రవణుడను ప్రసిద్ధిగొంచగలడనిచెప్పి యంతర్ధానమాయెను. తండ్రితపోవనములో నున్న యావైశ్రవణుడు హోమము చేయబడి జాజ్వల్యమానముగా వెలుగుచున్న యగ్నిహోత్రునివలె వృద్ధి నొందుచుండెను.

ఆతడీరీతిగా పండ్రియాశ్రమములో నుండగా పవస్సే మిగుల నుత్తమమైన గతి కనుకడు తపస్సు చేయవలయు నను యాతనికి బుద్ధి పుట్టి నది. అతడు వేలకొలదిసంవత్సరములు మహోవనములో నుగ్రములగు నియమముల నవలంబించి ఘోరమగు తపస్సు చేసెను. మొగటివేయి సంవత్సరములు జలము త్రాగియు, రెండవవేయిసంవత్సరములు వాయు వునే భక్షించియు, మూడవవేయిసంవత్సరములు నిరాహారుడయ్యుడు తపస్సు చేయుచుండగా నామూడువేలసంవత్సరములును నొక్కసంవ త్సరమువలెఁ గడచినవి. తరువాత నతనితపస్సునకుఁ జాలసంతోషించి యింద్రాదిదేవతలతోఁగూడ బ్రహ్మదేవుఁ డతనియాశ్రమమునకు విచ్చేసి యిట్లనియె: "వత్సా! నీవు చేసిన తపస్సునకుఁ జాలసంతోషించితిని. మహామతీ! నీకుఁ గావలసినవరములు గోరుము. నీవు వరము లిచ్చు టకుఁ దగినవాఁడవు." అని చెప్పినబ్రహ్మదేవునిమాటలు విని "తాతా! నేను జేసినతపస్సునకు సంతోషించితివేని నాకు లోకపాలకత్వమును, ధనాధిపత్యమును దయచేయుము" అని యడిగెను. ఆమాటలకు సంతో షించి, "నాయనా! నీవు కోరినప్రకారముగానే యిచ్చితిని. నేనును నాల్గవలోకపాలకుని సృజింపవలయు ననియే యాలోచించుచున్నాను. యమునిపదమో వరుణునిపదమో యింద్రునిపదమో నీ కేదికావలయునో దానిని గైకొనుము. ధనజ్ఞా! నీవు నిధుల కధిపతి వయ్యెదవు. యమవరు ణేంద్రులకు నాల్గవవాఁడ వయ్యెదవు. ఇదిగో నిది పుష్పకమను పేరుగల విమానము. సూర్యునితో సమానముగా వెలుఁగుచున్న దీనిని బుచ్చు

కొనుము. దీనిమీఁద నాకోపించి దేవతలతో సమానుఁడవైయుండుము. నీకు మేలగుఁగాత? నీవు కోరుకొన్న రెండువరములును నీకిచ్చి మేము కృతార్థులమైతిమి. మేమందఱమును వచ్చినత్రోవనే మరలఁ బోయెదము" అని చెప్పి బ్రహ్మ దేవతలతోఁగూడఁ దనలోకమునకుఁ బోయెను.

బ్రహ్మమొదలగు దేవతలు వారివారి లోకములకుఁ బోయినతర్వాత నియమవంతుఁడైన యావైశ్రవణుఁడు తండ్రియున్న తపోవనమునకు వచ్చి చేతులు జోడించుకొని యిట్లనియె: "తండ్రీ! బ్రహ్మవలన నాకిష్టమైన వరములను పొందితిని గాని, యతఁడు నాకు నివసించుటకుఁ దగినస్థలమేర్పాటు చేయకపోయెను. కావున నేప్రాణికిని బాధకరము గాకుండ నుండెడి యొకానొక నివాసము నాకొఱకుఁ జూడుము." అని యిట్లు కుమారుఁడు చెప్పినమాటలు విని విశ్రవోబ్రహ్మ సంతోషించుచు నిట్లనియె: "వత్సా! చెప్పెదను వినుము. దక్షిణసముద్రతీరమునందుఁ త్రికూటమను పేరుగల పర్వతము గలదు. దానిపైని దేవేంద్రుని యమరావతివలెనే విశ్వకర్మచే నిర్మింపఁబడి విశాలమైన లంకయను పేరుగల పట్టణ మొకటి యున్నది. అది మిక్కిలి రమణీయమైనది. అది మొదట రాక్షసులనిమిత్తము నిర్మింపఁబడినది. నీ వాలంకాపట్టణమునకుఁబోయి సుఖముగా నుండుము. ఆపట్టణము బంగారుప్రాకారములు పరిఘులు గలది. యంత్రములతోడను శస్త్రములతోడను గూడియున్నది. బంగారునఁ బొదివిన వైడూర్యములుగల తోరణములు గలది. అదియే మిక్కిలి చక్కని పట్టణము. పూర్వము విష్ణుమూర్తికి భయపడి రాక్షసులాపట్టణమును విడిచి పాతాళలోకమునకుఁ బోయిరి. ఇప్పు డాపట్టణము జనశూన్యమైయున్నది. దాని కెవ్వఁడును ప్రభువు లేఁడు. కావున; నాయనా! నీ వాపట్టణములోఁ బ్రవేశించి సుఖముగా నుండుము. నీ కచ్చటినివాసము నిర్దోషమైనది. అచ్చట నెవ్వరికిని నేవిధమైన బాధయు నుండదు." అని తండ్రిచెప్పినమాటలు విని వైశ్రవణుఁడు వెంటనే త్రికూటపర్వతముపై నున్న లంకాపట్టణమునకుఁ బోయి వేలకొలఁది నైర్బుతులు మొదలగు వారితోఁగూడ నందు నివసించెను. ఆతనిశాసనమువలన వారందఱును మిక్కిల సంతోషించుచు నందుండిరి. నైర్బుతిశ్రేష్ఠుఁడును ధర్మాత్ముఁడును నగు నావైశ్రవణుఁడు సముద్రమే యగడ్తగాఁగల యాలంకాపురములో

సుఖముగాఁ గాపురముండి యప్పుడప్పు డప్పుష్పకవిమానము నెక్కివచ్చి తల్లిదండ్రులను జూచి పోవుచుండెడివాఁడు. ఇట్లు లాధనాధిపతియగు వైశ్రవణుఁడు దేవతలు, గంధర్వులు మొదలగువారిచే స్తుతిచేయఁబడు చున్నవాఁడును, అప్సరసలనృత్యములచేత నలంకరింపఁబడిన యాలయ ములు గలవాఁడును నై కీర్తిముండచేత సూర్యుఁడు వెలుఁగుచున్నట్లు వెలుఁగుచుఁ దండ్రియొద్దకు వచ్చుచుఁ బోవుచుఁ నుండెడివాఁడు.

4-వ సర్గము

మాల్యవదాదుల చరిత్రము

ఈ విధముగ స్థూలాక్షుఁడు చెప్పిన కథ విని పూర్వోక్తుఁడు "లంకలో రాక్షసు లెట్లు పుట్టిరి?" యని యడిగిన నగస్త్యుఁడు మహేశ్వరుఁడు శివుఁడు సమస్తదేవతలు వెలుఁగ దక్ష యజ్ఞమును ధ్వంసముగఁ జేసిన వీరభద్రుని జూచి భయపడి జీవుఁడగు మొగవాఁడు నలంకరింప శ్రీరామచంద్రుఁడిట్లు నియె: "మహాత్మా! పూర్వమెప్పుడో నాలంకలో రాక్షసు లుండెడివా రని యిప్పుడు నీవు సెలవిచ్చినసంగతి విన్నప్పటినుండియు నాకు మిక్కిలి యాశ్చర్యము గలుగుచున్నది. ఇదివఱకు రాక్షసులు పులస్త్య వంశములోఁ బుట్టినవా రనియే నేను వినియున్నాను. అంతకు ముందు కూడ నెవరైనవారో రాక్షసు లున్నట్లు నీవు మిప్పుడు సెలవిచ్చితిరి. అటులేని యపూర్వరాక్షసులు రావణుఁడు, కుంభకర్ణుఁడు, ప్రహస్తుఁడు, వికటుఁడు, రావణసేనాపతులకులు మొదలగువారికంటెను బలవంతులా? వారికి మూలపురుషుఁ డెవఁడు? వానివే మేమి? వానిబల మెట్టిది? వారేమి యపరాధ మొనరించి రని విష్ణుమూర్తి వారి నచ్చటినుండి వెడలఁ గొట్టెను? ఈసంగతియంతయు విస్తరించి నాకుఁ జెప్పఁదగుదుము. సూర్యుఁడు చీఁకటిని బోఁగొట్టునట్లు నీవు నాయుఁ దేహమును బోఁగొట్టుమయ్యా!" అని యిట్లడిగిన శ్రీరామునివాక్యములు విని కొంచెము నవ్వుచు సంస్కారాలంకృతవాక్చాతుర్యధురీణుఁడగు నారాయునితో నగస్త్యుఁ డిట్లనియె:

పద్మసంభవుఁ డగుబ్రహ్మ పూర్వ మునకములను సృజించి వానినిఁ గాపాడుటకై జంతువులను గొన్నింటిని సృజించెను. ఆజంతువు లాఁకలి దప్పికలచేతను భయముచేతఁ బీడింపఁబడినవై తమ్ము సృజించినబ్రహ్మ

యొద్దకు వచ్చి విషయమును గూర్చి సలుపబడి "యేమిచేయుదుము?" అని యడిగి రవి. ఆమాట విని బ్రహ్మ "మీ కిష్టమైనవరములను ప్రయత్నపూర్వకముగా రక్షించుచుండుడు"డని వచ్చి రనియె. అందుఁ గొన్ని సత్త్వముల రక్షింతుమనియు, మఱికొన్ని భక్షింతుమనియుఁ జెప్పినవి. ఇట్లాఁకలి గొనియు నాకలిగొనకయుఁ గన్న సత్త్వములు చెప్పినమాటలు విని భూతకర్తయగు బ్రహ్మ వానిని జూచి "మీలో రక్షింతుమన్న వారు రాక్షసులు లగుదు, భక్షింతుమన్న వారు యక్షులును" నగుదురుగాక యనియెను.

ఆసత్త్వములలో నాకసాధిపతులును, కుబేరుకైంకర్యులతో సమానులును, శత్రుసంహారకులును నగు హేతి ప్రహేతి యనునిద్ద ఱన్నదమ్ములు గలరు. వీరియన్నకైన ప్రహేతి ధర్మాత్ముఁడై తపస్సు చేసికొనుటకు బోయెను. హేతియనువాఁడు పెండ్లిచేసికొనుటకై నిశ్చిలి ప్రయత్నించుచుండెను. మహాబుద్ధి యగునాహేతి తానే ప్రయత్నించి తుదకు యమునిచెల్లెలు, భయమును గల్గించునదియు నగుభయ యనుపేరుగలదానిని భార్యఁగొనియెను. రాక్షసశ్రేష్ఠుఁడగు నాహేతి యనుమెయందు విద్యుత్కేశుఁ డనునొకకుమారుఁడు గనియెను. హేతికొడుకగు నావిద్యుత్కేశుఁడు ప్రచండసూర్యునితో సమానమైన కాంతిగలవాఁడై నీటిలోని పద్మమువలె వృద్ధిని బొందుచుండెను. అతనికి యౌవనము రాఁగానే తండ్రి పెండ్లిచేయుటకుఁ బ్రయత్నించెను. అట్లు ప్రయత్నించి హేతి సంధ్యయనుదానికూఁతును సంధ్యాసమప్రభావము గలదియు నగు సాలకటంకట యనుపేరు గలదానిని వరకొడుకుకొఱకు వరించెను. "ఇది యితరుల కెవ్వరికైనను సీయఁదగినదియే కదా!"యని యాలోచించి యాసంధ్య తననూఁతును విద్యుత్కేశున కిచ్చినది. విద్యుత్కేశుఁడనుఁ బాశుసుఁడు సంధ్యకూఁతుం బెండ్లియాడి యనూహ్యతేజోఁగూఢి శచీదేవితో నింద్రుఁడు క్రీడించుచుండునట్లు క్రీడించుచుండెను. కొన్నాళ్లకు సంధ్యకూఁతు సాలకటంకటయనునది సముద్రసమీపమున మేఘపంక్తివలె విద్యుత్కేశుని వలన గర్భమును ధరించినది. తర్వాత నామె గంగ కుమారుని గన్నయట్లు మందరపర్వతప్రాంతమున నొక కుమారుని గన్నది. ఆమె విద్యుత్కేశుని పతియం దాసక్తురాలై పుట్టినబిడ్డ నచ్చటనే విడిచి వచ్చి మగనితోఁ గ్రీడించుచుఁ దుదకుఁ గొడుకుసంగతియే మఱచిపోయినది. తల్లి విడిచిపెట్టి పోయినతరువాత మేఘగర్జనతో సమానమైన స్వరముగలవాఁడును శ

క్రౌంచసూర్యునికాంతికంటె కాంతిగలవాడును గల నాశీర్వుప్ర పేరుగల
నోటియందుంచుకొని మెల్లగా నేకుట మొదలిడెను. అంతట బార్వతీ
పరమేశ్వరులు వృషభవాహనమున్నై గనుపట్టుచుండి చూకాశమార్గమునం
బోవుచు నాశీర్వుప్రయొక్క దోషధ్వని విని. వెంటనే దయపుట్టి వారిద్ద
రును ప్రత్యక్షముగా వచ్చి యచటనుండుచున్న శీర్వుక్షను జూచిరి. అక్కడనుండిన
వశిష్ఠుడును గల మహాదేవ్రడాకాశగంగాప్రవాహమున పల్లిత్తో సమానమైన
యాతంగలవాసినిగాను, చావులేనివాడనిగాను జేసి పార్వతియొక్క
సంతోషముకొఱకుగా నాకాశమునిండుచు బోధవగల యొకపట్టణము
నతనికి నియమించెను. అప్పుడు పార్వతిగనుక నాశీర్వుప్రకు సదోర్వగర్భము
సవర్ణప్రసూతి తత్ క్షణమే నియుక్తి తల్లిత్తో సమానమైనయాతంగలిగి
యుండుటకు వరముగా నిచ్చినది. తదుపరితరు పరప్రాప్తిచే గర్వించియున్న
యాసుకేశుడడ్డగు రాక్షసుడు ప్రభువగు సిశ్వనసమయమందున్న నైశ్వర్య
మంతయు యాకాశమార్గమున సంచరించుటవలన పట్టణమును పొంది దేవేం
ద్రునివలె సుఖముగా విహరించుచుండెను.

ప-వ సర్గము

మాల్యవదాదుల వృత్తాంతము

శ్రీరామచంద్రా! ఇట్లు సుకేశుడు డనురాక్షసుడు వరములను
బొందియున్న వాడనియు, ధర్మాత్ముడనియు పెక్కిసికొని విశ్వావసునితో
సమానకాంతిగల గ్రామణి యనుపేరుగల గంధర్వుడు దేవవతి యను
పేరుగల తనకూతును రెండవలక్ష్మివలె మూడులోకములయందును
బ్రసిద్ధమైనదానిని రూపయౌవనములుగలదానిని, రాక్షసలక్ష్మియోయనం
చెచ్చి యథావిధిగా నాసుకేశునకిచ్చి పెండ్లిచేసెను. వరములు పొంది
పరమైశ్వర్యసంపన్నుడై యున్న పెనిమిటి, తన కిష్టమైనవాడు దొరకు
టచే నాదేవవతి యనుసుందరి ధనము దొరికిన బీదవానివలె సంతోషించి
నది. అంజనపర్వతమునుండి బయటకు వచ్చిన యేనుంగుగున్న యాడేసుం
గును గూడి సంతోషించుచుండునట్లు సుకేశుడు డాదేవవతితో గూడి
మిక్కిలి సంతోషించుచుండెను. శ్రీరామా! ఆసుకేశుడు డనురాక్షసుం
డాదేవవతి యనుసుందరియందుం ద్రైతాగ్నిహోత్రములతో సమాన
ముగా వెలుంగుచున్న ముగ్గురు కుమారులను గనియెను. వారికి మాల్య

యొద్దకు వచ్చి వినయముగా నిలువబడి "యేమిచేయుదుము?" అని యడిగి నవి. ఆమాట విని బ్రహ్మ "మీ రీయుదకములను బ్రయత్నపూర్వక ముగా రక్షించుచుండుడు"డని నవ్వుచు ననియె. అందుఁ గొన్ని సత్వముల రక్షింతుమనిరము, మఱికొన్ని జక్షింతుమనియుఁ జెప్పినవి. ఇట్లాఁకలి గొనియు నాఁకలిగొనకయుఁ నున్న సత్వములు చెప్పినమాటలు విని భూత కర్త యగుబ్రహ్మ వానిని జూచి "మీలో రక్షింతుమన్న వారు రాక్షసు లనుఁ, జక్షింతుమన్న వారు యక్షులును" నగునటుగాక యనియెను.

ఆసత్వములలో నాకసాధిపతులును, మధుకైటభులతో సమానులును, శత్రుసంహారకులును నగు హేతి ప్రహేతి యనునిద్ద అన్నదమ్ములు గలరు. ఆయిద్దఱిలోఁ బ్రహేతి ధర్మాత్ముఁడై తపస్సు చేసికొనుటకుఁ బోయెను. హేతియనునాఁడు పెండ్లిచేసికొనుటకై నిశ్చలి ప్రయత్నించు చుండెను. మహామతి యగునా హేతి తానే ప్రయత్నించి తుదకు యమునిచెల్లెలు, భయమును గలిగించునదియు నగుభయ యనుపేరుగలదానిని పెండ్లియాడెను. రాక్షసశ్రేష్ఠుఁడగు నా హేతి యామెయందు విద్యుత్కేశుఁ డనునొకకుమారునిఁ గనియెను. హేతికొడుకగు నావిద్యుత్కేశుఁడు ప్రచండసూర్యునితో సమానమైన కాంతిగలవాఁడై నీటిలోని పద్మమువలె వృద్ధిని బొందుచుండెను. అతనికి యౌవనము రాఁగానే తండ్రి పెండ్లిచేయుటకుఁ బ్రయత్నించెను. అట్లు ప్రయత్నించి హేతి సంధ్యయనుదానికూఁతును సంధ్యాసమప్రభావము గలదియు నగు సాల కటంకట యనుపేరు గలదానిని దనకొడుకుకొఱకు వరించెను. "ఇది యిత రుల కెవ్వరికైనను నీయఁదగినదియే కదా!"యని యాలోచించి యాసంధ్య తనకూఁతును విద్యుత్కేశున కిచ్చినది. విద్యుత్కేశుఁడనుఁ రాక్షసుఁడు సంధ్యకూఁతుం బెండ్లియాడి యమితోఁగూడి శచీదేవితో నింద్రుఁడు క్రీడించుచుండునట్లు క్రీడించుచుండెను. కొన్నాళ్లకు సంధ్యకూఁతు సాలకటంకటయనునది సముద్రునివలన మేఘుపంక్తివలె విద్యుత్కేశుని వలన గర్భమును ధరించినది. తర్వాత నామె గంగ కుమారుని గన్నయట్లు మందరపర్వతప్రాంతమున నొక కుమారుని గన్నది. ఆమె విద్యుత్కేశుని రతియం దాసక్తురాలై పుట్టినబిడ్డ నచ్చటనే విడిచి వచ్చి మగనితోఁ క్రీడించుచుఁ దుదకుఁ గొడుకుసంగతియే మఱచిపోయినది. తల్లి విడిచిపెట్టి పోయినతరువాత మేఘగర్జనతో సమానమైన స్వరముగలవాఁడును శర

కాంచనసూత్యనికాంతివంటి కాంతిగలవాడును నగు నాశిశువుపు పిక్కిటి
నోటియందుంచుకొని మెల్లగా నేడున మొదలిడెను. అంతట బార్వతీ
పరమేశ్వరులు వృషభవాహనమ్మెక్కి గూర్చుండి యాకాశమార్గమునం
బోవుచు నాశిశువుయొక్క రోదనధ్వని వినిరి. వెంటనే దయపుట్టి వారిద్ద
రును బగ్గఱగా వచ్చి యాయేపుచున్న శిశువుగాంచి జూచిరి. అక్కుబేరుడును
సహ్యయుడును నగు మహాదేవుడు డాకాక్షసశిశువును దల్లితో సమానమైన
యాడుగలవానినిగాను, చావులేనివానినిగాను జేసి పార్వతియొక్క
సంతోషముకొఱకుగా నాకాశమునిరాదగు నొకపట్టణము
నతనికి దయచేసెను. అప్పుడు పార్వతిగూడ రాక్షసులకు సదోగ్గభము
సహ్యప్రసూతి తత్క్షణమే దయప్రాప్తి తల్లితో సమానమైనయాడుగలిగి
యుండుట వరముగా నిచ్చినది. తరువాతను వరప్రాప్తిచే గర్వించియున్న
యాసుకేశుడును రాక్షసుడు ప్రభువగు సిశ్వసుసదయవలన నైశ్వర్య
మంతుండై యాకాశమార్గమున సంచరింపదగిన పట్టణమును పొంది దేవేం
ద్రునివలె సుఖముగా విహరించుచుండెను.

౬-వ సర్గము

మాల్యవదాదుల వృత్తాంతము

శ్రీరామచంద్రా! ఇట్లు సుకేశుడను రాక్షసుడు వరములను
బొందియున్న వాడనియు, ధర్మాత్ముడనియు వెలసికొన్న విశ్వావసునితో
సమానకాంతిగల గ్రామణి యనుపేరుగల గంధర్వుడు దేవవతి యను
పేరుగల తనకూతును రెండవలక్ష్మివలె మూడులోకములయందును
బ్రసిద్ధమైనదానిని రూపయౌవనములుగలదానిని, రాక్షసలక్ష్మియౌయనం
దెచ్చి యథావిధిగా నాసుకేశునకిచ్చి పెండ్లిచేసెను. వరములు పొంది
పనైశ్వర్యసంపన్నుడై యున్న వెనినుటకి, తన కిష్టమైనవాడు దొరకు
టచే నాదేవవతి యనుసుందరి ధనము దొరికిన బీదవానివలె సంతోషించి
నది. అంజనపర్వతమునుండి బయటకు వచ్చిన యేనుగుగున్న యాడేసుం
గును గూడి సంతోషించుచుండునట్లు సుకేశుడు డాదేవవతితో గూడి
మిక్కిలి సంతోషించుచుండెను. శ్రీరామా! ఆసుకేశుడు డనురాక్షసుడు
డాదేవవతి యనుసుందరియందు త్రేతాగ్నిహోత్రములతో సమాన
ముగా వెలుంగుచున్న ముగ్గురు కుమారులను గనియెను. వారికి మాల్య

వంతుఁ డనిరి, సుమాలి యనిరి, మాలి యనువాఁడు బేసి పెట్టెను. వాఁడు ముగ్గురును బలవంతులు. ఆరాక్షసులందరు గన్నయాముగ్గురును త్రిణేత్రునిబోలు రూపముగలవారై మూఁడులోకములపలెఁ, మూఁడగ్నులవలెఁ, మూఁడుమంత్రములవలెఁ, ఘోరులైన మూఁడుపరోగములవలెఁ నిర్భయులై, భయంకరులై, సమయమును గనిపెట్టి చికిత్స చేయకుండ నుపేక్షించిన రోగములవలె పృథ్వినొంచుచుండిరి.

వారు తమతండ్రి యాజ్ఞానిచయమలన వరములు పొందినసంగతి దెలిసికొని ముగ్గురును మేరుపర్వతమునకుఁ దపస్సు చేసికొనుటకై పోయిరి. శ్రీరామా! ఇట్లు వారు తపస్సు చేసికొనుటకు నిశ్చయించుకొని ఘోరమయిన నియమముల నవలంబించి సమస్తభూతములకును భయము గలుగునట్లుగా ఘోరమైన తపస్సులు జేయుచుండిరి. సత్యము ఆర్జవము, శమము మొదలగు గుణములతోఁ గూడినవియు నితరులచేఁ జేయ శక్యముగానివియు నగువారితపస్సులచే మూఁడులోకములవారిని సంతాపము గలుగ మొదలిడినది. అప్పుడు చతుర్ముఖుఁడు విమాన మెక్కి వచ్చి "మీతపస్సులకు మెచ్చితిని మీకు వరములు నిచ్చెద" ననిపలికెను. ఇంద్రాదిదేవతలతోఁ గూడి వరమునిచ్చుటకు వచ్చినబ్రహ్మను జూచి యా ముమ్మూరును జేతులు జోడించుకొని గాలిచేఁ గదలుచున్న వృక్షములవలె నెదుట నిలువఁబడి యిట్లని విన్నవించిరి: "దేవా! మాతపస్సులచే నీకు సంతోషము గలిగి మాకు వరము లిచ్చుటకై వచ్చినచో మాఁదుద్దేశములు విన్నవించెదము వినుము. మే మెవ్వరిచేతను బరాజయము నొందనట్లును, సకలశత్రువులను సంహరించునట్లును, దీర్ఘాయుష్మంతులుగ నుండునట్లును, ప్రభవిష్ణులగునట్లును మాకు వరములు దయచేయవలయు" నని కోరఁగా బ్రాహ్మణులయందుఁ బ్రీతిగల యాబ్రహ్మమీకోరినప్రకారమే వరముల నిచ్చితి నని చెప్పి సత్యలోకమునకుఁ బోయెను.

రామా! ఇట్లు వారు ముగ్గురును బ్రహ్మవలన వరములుపొంది యేవిధమయిన భయమును లేక మూఁడులోకములవారిని బాధింప మొదలిడిరి. వారిచే బాధింపఁబడుచున్న దేవతలు, ఋషులు, సిద్ధులు, సాధ్యులు, చారణులు మొదలగువారు నరకమునందలి జీవులవలె రక్షకులు గానలేకపోయిరి. తరువాత నాముగ్గురు రాక్షసులును శిల్పిశ్రేష్ఠుఁ

డగువిశ్వకర్మను బిలిపించి యిట్లనిరి: "ఓయీ విశ్వకర్మా! ఓజస్సుచేతను, తేజస్సుచేతను, బలముచేతను గొప్పవా రసిపించుకొనుచున్న దేవతలకు గృహములు నిర్మించి యిచ్చినవాఁడవు నీవేయని తెలియవచ్చుచున్నది. కావున మాకుఁగూడ మంచుకొండమీఁదనుగాని మేరుపర్వతమునైనఁ గాని మందరపర్వతముఁదగినట్టి మహేశ్వరుని గృహమువలెఁ గమనీయమును మనోహరమైన గృహమును నిర్మించియీయుము." అట్లు చెప్పిన రాక్షసుమాటలు విని విశ్వకర్మ యిట్లనియె: "రాక్షసేశ్వరులారా! దక్షిణపయోధిప్రతీచియందుఁ ద్రికూటమనియును, సువేలమనియును రెండుపర్వతములు గలవు. మేఘములలో సమానమైనవనియు, కట్టులైనట్టి వేనుకలు నీలుకానియు, ఉలులచేఁజెక్కి నలుమూలలు దీర్చఁబడినదియు నగు నా త్రికూటపర్వతముదాఁటియక్కడ మధ్యమశిఖరమునందుఁ బుష్పితయోజనములు విస్తీర్ణమును, నూఱుయోజనములుపొడవును, బంగారుప్రాకారములచేఁ జుట్టఁబడినదియు, స్వర్ణతోరణములచే నావరింపఁబడినదియు నగు లంకా పట్టణమును రెండవస్వర్గపట్టణమువలెనే దేవేంద్రునియాజ్ఞాప్రకారము నేను గట్టించియుంచితిని. మీ రాపట్టణమునకుఁబోయి నివాస మేర్పఱుచు కొనుఁడు. ఇంద్రాదిదేవతలు స్వర్గపట్టణమం దున్నట్లు మీరందు జాలమంది రాక్షసులతోఁగూడి యాలంకాద్వీపములో నుండఁగలేని మిమ్మెవ్వఁడును వేఁకిచూడఁజాలఁడు.

పిమ్మట నారాక్షసోత్తములు విశ్వకర్మ చెప్పినమాటలు విని చాల సంతోషించి వేలకొలఁది పరిజనులను వెంటఁబెట్టుకొని యాలంకాపుర ములోఁ బ్రవేశించిరి. దృఢమైన ప్రాకారములు పటిష్ఠులు గలిగి బంగారు మయమునైన గృహములు గలిగి యొప్పారుచున్న యాలంకాపురి వారి కమనీయమైన యానందమును గూర్చినది. శ్రేష్ఠుండగు నింతట నన్నదయను గంధర్వస్త్రీకి హ్రీ, శ్రీ, కీర్తులతో సమానమయిన కాంతిగల ముగ్గురు కూఁతుం ద్రుండెనివారు. ఆమె తన ముగ్గురుకూఁతుండ్రను బెచ్చి పెద్ద వానికిఁ బెద్దకూఁతును, రెండవవానికి రెండవకూఁతును, మూఁడవవానికిఁ మూఁడవకూఁతును నిచ్చి మఖానక్షత్రముతో కూడుకొనిన మంచి ముహూర్తమునందుఁ బెండ్లిచేసినది. సుకేశునికుమారులగు నామాల్య వంతుఁడు సుమాలియు మాలియు దేవత లచ్చటలతోఁబలె నిముగ్గురి తోడను నిచ్చకువచ్చినట్లుచ్చున విహరించుచుండిరి. తరువాత మాల్య

వంతునిభార్యయగు సుందరి యను పేరుగల సుందరికి వజ్రముష్టి, విరూపాక్షుఁడు, దుష్టఖుఁడు, సుప్తఘ్నుఁడు, యజ్ఞకోపుఁడు, మత్తుఁడు, ఉన్మత్తుఁడు ననుఁ నేడుగురుకొడుకులును, అనలయనుపేరుగల కూఁతునును బుట్టిరి. పున్నప్రచండమారుతో సమానమైన ముఖముగల సుమాలి పెండ్లియుఁపేరు కేతుమతి. ఆమె వానికిఁ బ్రాణములకంటెను నధికప్రియురాలు. సుమాలివలన నాకేతుమతియందుఁ గలిగిన సంతానము పేర్లు చెప్పెద నాలింపుము- ప్రహస్తుఁడు, అకంపనుఁడుఁడు, వికటుఁడు, కాలకార్ముకుఁడు, ధూమ్రాక్షుఁడు, దండుఁడు, సుపార్శ్వుఁడు, సంహ్రాదె, ప్రఘసుండు, భాసకర్ణుఁడు ననుఁ గొడుకులును, రాక, పుష్పోత్కట, శుచిస్మిత యగు నైకసి, కుంభీనస యను కుమార్తెలును బుట్టిరి. మాలి యను రాక్షసునిభార్య పేరు వసుధ. ఆమె మిక్కిలి రూపసి. రాజీవరమైకులనంటి కన్నులు గలది. స్వకీయమగు యశస్సుతవలె నెంతయుఁ జక్కనిది. మాలి కాయువతి యందుఁ బుట్టినసంతతిసంగతి చెప్పెదను వినుము. అనిలుఁడు, అనలుఁడు, హరుఁడు, సంపాతి యను నలుగురుకుమారులుమాత్రము పుట్టిరి. వీరే విభీషణుని నలుగురుమంత్రులును నైరి. ఇట్లారాక్షసశ్రేష్ఠులు ముగ్గురును పుత్రులతోడను దక్కిన రాక్షసులతోడను గూడినవారై యింద్రాదిదేవతలను, ఋషులను, నాగులను, దానవులను బాధించుచుండిరి. వారు బాహాబలమునఁ గర్వించి యెవ్వరికిని లొంగక గాలివలె నెక్కడఁ జూచినను దామే యై రణభూమిలో శత్రువులను జయించుచు మృత్యువును గూడ లక్ష్యము సేయక సమస్త యజ్ఞములను నాశమునొందించుచు వర గర్వితులై తిరుగుచుండెడివారు.

6-వ సర్గము

సురలు మునులు శివుని రాక్షసులఁ జంపవేఁడుట

శ్రీరామచంద్రా! ఈరీతిగా బాధింపఁబడినవారై దేవతలు, తపోధనులగు ఋషులును భయార్తులై దేవదేవుఁడును, మహేశ్వరుఁడును, జగత్తులను బుట్టించుచుఁ బెంచుచు నశింపఁజేయుచు నుండెడివాఁడును, పుట్టువు లేనివాఁడును, స్పష్టముగాని రూపము గలవాఁడును, సమస్తలోకములకును నాధారభూతుఁడును, అందఱిచేతను ఆరాధింపఁదగినవాఁడును, పరమగురువును మన్మథుని సంహరించినవాఁడును, త్రిపురా

సురులను నశింపఁజేసినవాఁడును, మూఁడుకన్నులు గలవాఁడును అగు నీశ్వరుని శరణుచొచ్చి చేతులు జోడించుకొని భయముతో గద్గదస్వరమున నిట్లనిరి :

"సమస్తమైన ప్రజలకును అధ్యక్షుఁడవగు నోశంకరా! బ్రహ్మదేవుని వరములవలన గర్వించి శత్రుసంహారము చేయఁబూనిన సుకేశునికొడుకులు సమస్తప్రజలు బాధించుచున్నారు. మాయాశ్రమములు మాయింద్లు శూన్యముగాఁ జేసివైచిరి. స్వర్గమునుండి దేవతలను పరిమార్చివైచి వారే దేవతలవలె స్వర్గములో విహరించుచున్నారు. మాల్యవంతుఁడు, మాలి, సుమాలియు నేనే విష్ణుపుత్రు, నేనే రుద్రుఁడను, నేనే బ్రహ్మను, నేనే దేవేంద్రుఁడను, నేనే యముఁడను, నేనే వరుణుఁడను, నేనే చంద్రుఁడను, నేనే సూర్యుఁడను అని మమ్ముల నందఱను బాధించుచున్నారు. వారెప్పుడు చూచినను యుద్ధసన్నద్ధులై కనుపట్టుచున్నారు. మఁకీయు వారియనుచరులును నట్లే బాధించుచున్నారు. దేవా! భయార్తులమగు మా కభయదానము దయచేయుము. భయంకరమైనశరీరము నవలంబించి దేవాదులను బాధించు నారాక్షసులను జంపుము." అని యిట్లు దేవతలు మొరలగువాఁడు విన్నవింపఁగా నాయీశ్వరుఁడు సుకేశునియందలి పక్ష పాతముచే దేవతలతో నిట్లనియె :

"ఓదేవతలారా! మహర్షులారా! నేను వారిని జంపఁజాలను. మఱియు నారాక్షసులు నాచే జచ్చువారును గారు. కాని వారిని జంపు నుపాయమును మీకుఁ జెప్పెదను. నాయాలోచనప్రకారముగా మీ రందఱును విష్ణుమూర్తిని శరణు పొందుఁడు. ప్రభువగు నాయన వారిని వెంటనే చంపఁగలఁడు." అని యుపాయమును జెప్పఁగానే రాక్షసులభయ ముచేఁ బీడితులయినదేవత లందఱును జయజయశబ్దములచే నీశ్వరుని గొనియాడి విష్ణునిసమీపమునకుఁ బోయిరి. ఇట్లు పోయి శంఖచక్రగదా ధరుఁడగు నావిష్ణుదేవునికి నమస్కరించి తొట్రుపాటుపడుచు నారాక్షసు లనుగూర్చి యిట్లు విన్నవించిరి : "దేవా! త్రేతాగ్నిహోత్రములతో సమానులగు సుకేశునికొడుకులు ముగ్గురును బ్రహ్మవరముచే గర్వించి మాస్థానములనాక్రమించికొనిరి. త్రికూటపర్వతపు శిఖరమునందు లంక యను పట్టణము గలదు. అది చొరశక్యముగానిది. ఆరాక్షసు లాలంక లో నుండి మమ్ములనందఱను బాధించుచున్నారు. మధుసూదనా! నీవు

మామేలుకొఱ కాకాసురులను జంపుము. దిక్కులేని మేము నిన్ను శరణు చొచ్చితిమి. నీవే మాకు దిక్కు. నీ చక్రముచే వారిశస్త్రములను ఖండించి యమునికప్పగించుము. భయము గలిగినప్పు డభయమిచ్చువాని నీకంటె మాకు వేఱొంగాలేరు. గర్వించి మమ్ములను బాధించుచున్న యీ దుష్టాత్ములను సపరివారముగా జంపి, సూర్యుడు మంచును మాయించు నట్లు మాభయమును మాయింపుము".

ఈరీతిగా దేవతలందఱును విన్నవింపఁగావిని దేవదేవుఁడగు విష్ణుమూర్తి శత్రువులను జంపెదనఁ దేవతల కభయమిచ్చి యిట్లనియె: "దేవతలారా! ఈశ్వరుఁడిచ్చినవరములచే గర్వించి యున్నసుకేశుఁడను రాక్షసు నెఱుఁగుదును. వానికొడుకులు మువ్వురినిగూడ నే నెఱుఁగుదును. వారిలో మాల్యవంతుఁడు పెద్దవాఁడు. మర్యాద నతిక్రమించియున్న యీరాకాసుల నందఱను నేను జంపెదను. నాకును గోపము వచ్చినది. మీరింక భయపడక యుండుఁడు." ప్రభవిష్ణుఁడగు విష్ణుఁడీరీతిగాఁ జెప్పఁగానే సంతోషించి దేవతలందఱును విష్ణుమూర్తిని గొనియాడుచుఁ దమనివాసములకుఁ బోయిరి.

ఇచ్చట లంకలో మాల్యవంతుఁడు దేవతలప్రయత్నమునిని వీరులగు తనతమ్ములతో నిట్లనియె: "తమ్ములారా! దేవతలును, ఋషులును గలిసి మనచావును గోరుచు శివునిపాలికిఁ బోయి యిట్లు విన్నవించిరఁట: 'దేవా! శంకరా! సుకేశునితనయులు వరదానబలముచే గర్వించి మాటికిని మమ్మును బాధించుచున్నారు. వారు మహాఘోరరూపులు. ఆరాక్షసులు చేయునల్లరి సహింపశక్యము గాకుండ నున్నది.ఆదురాత్ములకు భయపడిమామాస్థానములను విడిచిపెట్టితిమి. కావున నోత్రినేత్రా! మామేలుకొఱకారాక్షసులను జంపుము. శత్రువులను సహించుటలో నీవంటి దేవుఁడులేఁడు. కావున నారాక్షసుల నొక్కఁడంకారముచే దహించుము' అని యిట్లు దేవతలు మొఱ్ఱపెట్టఁగా నంధకసంహార మొనరించినశివుఁడాలకించి చేతులు శిరస్సు కంపింపఁజేయుచు వారితో నిట్లనెనఁట: 'దేవతలారా! సుకేశునికొడుకులను నేను యుద్ధములోఁ జంపఁజాలను. ఎవరారాక్షసులను జంపఁగలరోవారిని జెప్పెదను. నాయాలోచన వినిమీరాయనదగ్గఱకుఁ బొండు. విష్ణుమూర్తి వారిని జంపఁగలఁడు. కావున మీరాతనిపాలికిఁ బొండు' అని యాలోచనచెప్పిన శివునికి నమస్కరించి

విష్ణునియొద్దకుఁబోయి సర్వమును విన్నపించుకొనిరఁట! అతఁడంతఁ మనల నంపఁబను జంపెద ననివారి కభయమిచ్చెనఁట! భయభీతులగు దేవ తలనిమి త్తమై మనలను జంపుటకు విష్ణుమూర్తి ప్రతిజ్ఞ పట్టియున్నాఁడఁట! కావున ముందుసంగతి యాలోచింపవలసియున్నది. అతఁడు హిరణ్యాక్షు పుఁడు మొదలైన రాక్షసులను జంపియున్న వాఁడు. నయుచి, కాలనేమి, వీరసత్తముఁడగు సంహ్రాదుఁడు, మహామాయావిశారదుఁడగు రాధే యుఁడు, యమళార్జునులు, హార్దిక్యుఁడు, శుంభుఁడు, నిశుంభుఁడు మొద లగువారును, మఱియుఁ బరాజయ మన నెఱిఁగిన మొఱఁగనివారును, వందలకొలఁది యజ్ఞములు చేసినవారును, సర్వాస్త్రకుశలులును, శత్రు భయంకరులును, మహాబలవంతులును, మాయావిదులును నగు రాక్షసుల నెంతఅనో యుద్ధములలోఁ జంపియున్నాఁడు. ఈసంగతియంతయు నాలో చించి యిప్పుడు మనము చేయవలసినదానిని జేయుట యుక్తము.

ఇట్లు చెప్పిన మాల్యవంతుని మాటలు విని మాలి సుమాలియు నశ్వినీదేవతలు వేదేంద్రునితో వచ్చట్లుగా నిట్లనిరి: "మనము బాగుగాఁ జదువఁబ్రకోఁదిని. దానములుచేసితిమి. యజ్ఞము లెన్నో నిఁ జేసితిమి. వలసి నంత ఐశ్వర్యమును బొంది సురపాలించితిమి. నిష్కాపుణ్యులగు వారిని వుసు సంపాదించుకొంటిమి. తీవ్రతపశ్శక్తిగాని దేవసమూహమును శస్త్రములతో నవగాహించితిమి. నిర్జరత్వమును బ్రహ్మ మాకు పెట్టఁబుచి తిమి. కనుక మనకు మృత్యుభీతులన భయములేదు. నారాయణుఁడు గాని, రుద్రుఁడు గాని, దేవేంద్రుఁడు గాని, యముఁడు గాని మనయెదు టికివచ్చి నిలువఁబడఁజాలఁడు. ఎప్పుడైన మన కెందులకు భయపడుమనే యుండుఁడు. రాక్షసేశ్వరా! విష్ణునకు మనమిదివఱ కేపాపము గలుగఁజేయుట కారణ మెయినను గావఁదు. దేవతలే మనపైని లేనిపోనిమాటలు చెప్పి విష్ణునిమనస్సును బాడుచేసియుందురు. కనుక మనమప్పుడు సైన్య సమేతులమై బయలుదేఱి దేవతలనే హింసింతము. వారెక్కడ మనపైని విష్ణున కింతదోషమును గలుగఁజేసినవారు."

బలవంతులగు నారాచులు విష్ణుఁడోచించుకొని తమయేర్పాటును జూచుంచి సైన్యసమేతులై జృంభవృత్రబలాసురులనలె యుద్ధముచేసు తాత్పర్యముతో స్వర్గమువైపునకు బయలుదేఱిరి. రామా! వారు బయలుదేఱునపుడు గొప్పగొప్పరథములు, కొండలవంటి యేనుఁగులు,

గుఱ్ఱములు, గాడిదలు, వృషభములు, ఒంటెలు, శింశుమారములు, పాములు, మొసళ్లు, తాబేళ్లు, చేపలు, గరుత్మంతునితో సమానమైన పక్షులు, సింహములు, పెద్దపులులు, వరాహములు, స్మృమరమృగములు, చమరమృగములు మొదలగు వాహనములు సిద్ధపఱుచుకొని లంకా పట్టణమును విడిచి రాక్షసులందఱు బలగర్వితులై దేవలోకమును ముట్టడించుటకు ప్రయాణమైరి. వారి ప్రయాణము కాగానే లంకకు జేటు మూడునని లంకలోనుండు భూతములన్నియు భయమునుజూపుచు గలతజెందియుండినవి. వేలకొలది లక్షలకొలది కోట్లకొలది రాక్షసులు తమతమవాహనము లెక్కి వేగముగా ప్రయత్నపూర్వకముగా దేవలోకమునకు బోవుచుండిరి. రాక్షసులతోడనే లంకలోని దైవతములన్నియు వొలగిపోయినవి. కాలముచే ప్రేరేపింపఁబడి భూతములు మిక్కిలి భయమును జూపింప మొదలిడినవి. రాక్షసులకు వినాశమును దెల్పుచు భూమియంకనము, అంతరిక్షమునందును భయంకరముగా నుత్పాతములు బయలుదేఱినవి. మేఘములు వేడివేడినెత్తురును, ఎముకలను వర్షింపమొదలిడినవి. సముద్రములు పొంగి చెలియలిగట్టు దాటినవి. పర్వతములు కదలఁజొచ్చినవి. జీవజంతువులు ఘోరమైన రూపములను ధరించి ప్రళయకాలపుమేఘములతో సమానమైనధ్వనితో మిక్కిలిగా నట్టహాసములుచేయుచు నక్కలు దారుణముగా గూయ మొదలిడినవి. క్రమముగా భూతములువచ్చి పడుచున్నట్లు కనుపట్టుచున్నవి. గ్రద్దలు గుంపులు గూడి నోటినుండి యగ్నిహోత్రకణములనుమించుచు రాక్షసులమీఁదుగా నాకాశమునందుఁ గొనుకచ్చు త్రిప్పినట్లు తిరుగుచున్నవి. కపోతములు, రక్తపాదములనుపక్షులు, గొరవంకలు భయపడి పాఱిపోవుచున్నవి. కాకులు, పిల్లులు మొదలగునవి యఱ్ఱచున్నవి.

బలగర్వితులగు రాక్షసులు మృత్యుపాశములచేఁ గట్టునడి యున్న వార లగుటంజేసి యాయవశకునములను లక్ష్యము సేయక ముందఱికు పోవుచునే యున్న వారు గాని వెనుకకు మరలరైరి. యజ్ఞముల కగ్ని హోత్రములవలె మహాబలవంతులగు మాల్యవంతుఁడు, మాలి, సుమాలి యను ముగ్గు రన్నదమ్ములును తమసైన్యమునకు ముందఱగా నడుచుచున్నారు. దేవతలందఱును బ్రహ్మదేవుని నాశ్రయించుకొని యున్నట్లు రాక్షసులందఱును మాల్యవత్పర్వతమువంటి మాల్యవంతు నాశ్రయిం

చుకొని యుండిరి. మాలి సేనానాయకుఁడుగా నున్న యారాక్షససైన్య మంతయుఁ బ్రళయకాలపు మేఘమువలె గర్జించుచు జయమును బొందు నిచ్ఛతో స్వర్గలోకమునకుఁ బోవుచుండెను.

ఇట్లు రాక్షసులు లంకనుండి యుద్ధోద్యోగులయి బయలుదేఱి రన్నసంగతి దేవదూతవలన విని ప్రభువగు నారాయణుఁడు యుద్ధమువిష యమై సంకల్పించెను. అతఁడప్పుడే యాయుధముల నన్నింటిని సిద్ధము చేసికొని వేయమంచిసూర్యులు వెలయించినట్లు వెలుఁగుచున్న కవచమువొ డిగికొని, బాణములతో నిండియున్న యమ్ములపొదులు గట్టుకొని,పీతాం బరము బాగుగా సవరించుకొని శంఖము, చక్రము, ఖడ్గము, గద, శార్ఙ్గ మనుధనుస్సు చేతఁ బట్టుకొని మేరుపర్వతమువలెఁ బ్రకాశించు గరుత్మం తునిపైని గూర్చుండి రాక్షససంహారముకొఱకు అతివేగముగా బయలు దేఱెను. పచ్చనివస్త్రములను గట్టుకొని వర్షాకాలమేఘమువలెఁ బ్రకాశిం చుచు గరుత్మంతునిమీఁదను గూర్చుండి వచ్చుచున్న యావిష్ణుమూర్తి మేరుపర్వతశిఖరముపై మెఱుపుతోఁ గూడిన వర్షాకాలమేఘమువలెఁ గనుపట్టుచుండెను. అయన సిద్ధులు, దేవతలు, ఋషులు, పన్నగులు, గంధర్వులు, యక్షులు మొదలగువారిచేఁ గొనియాడఁబడుచు సమస్తా యుధములను ధరించి దేవసైన్యమును గలిసికొనెను. ఆయన రాఁగానే యారాక్షససైన్యమంతయు గరుత్మంతుని ఱెక్కల గాలిచేత క్షోభ పెట్టఁబడిన బలముగలదియు, గిరగిరఁ దిరుగుచున్న జెండాలుగలదియు, చెల్లాచెదరైపోయిన యాయుధములు గలదియునై కదలుచున్న రాళ్లు గల కాటుకకొండవలెఁ జలించినది. తరువాతను వక్షముచేతను బూయఁ బడిన ఱెక్కలు గలిగి ప్రళయకాలపుటగ్నివలె మండుచున్న యాకార ములుగల బాణములచేతను వేలకొలఁది రాక్షసులు విష్ణుమూర్తినిజుట్టు వాఱుకొని వివిధాయుధములతోఁ గొట్ట మొదలిడిరి.

7-వ సర్గము

రాక్షసులతోడి యుద్ధము

శ్రీరామచంద్రా! ఆరాక్షసులు గర్జించుచుఁ బర్వతమువైని మేఘ ములు వర్షించినట్లు విష్ణుమూర్తివైని బాణవర్షము గురిపించిరి. నల్లని

వేషములుగల యారాక్షసులు బొణవర్షమును గురియుచు శ్యామల
వర్ణకాంతియగు విష్ణుమూర్తి నావరించి యున్నప్పు డతడు వర్షించుచున్న
మేఘమువలెనే నావరింపబడిన కాటుకకొండవలెఁ బ్రకాశించుచుండెను.
రుస్నిప్రజ్వలమైన చక్రమునందుఁ బిడుగులతలదండలలరెను, కొండవైని దోమల
వలెనా, బిపన్నకోటిబాణవర్షమును చూడఁగలవాఁడెవఁడును లేఁడాయెను, సముద్రములోఁ మొసళ్ళ
వలెను, భుజంగములకంటెను గాఢికంటెను వేగముగల రాక్ష
సులధనుస్సులుండి బయలుదేరిన బాణములు ప్రళయాంతమునందు లోక
ములవలెనే యావిష్ణునియందుఁ బ్రవేశించినవి. రథికులు రథములమీఁదను,
హస్తికులేనుగులమీఁదను, అశ్వికులు గుఱ్ఱములమీఁద నుండియు, కాలి
బంటులంతదాఁకమీఁద నిలిచియు సేనతోగూడ రాక్షసులు కొండలవంటివారు,
శక్తులు, ఋష్టులు, తోమరములు మొదలగు నాయుధములచేఁ, బ్రాణాయా
మములు విడువక కూపిరి యాడనీయనట్లు విష్ణుమూర్తి కూపిరి యాడ
నీయకపోయిరి. తూరితోగూడ రాక్షసులచేతఁ జేవలచే సముద్రుఁడు గొట్టఁ
బడినట్లుగాఁ గొట్టఁబడి, ధర్షింప శక్యముకాని యావిష్ణుమూర్తి తనశార్ఙ్గ
ధనుస్సును నెక్కుపెట్టి రాక్షసులపై బొణవర్షము గురిపింప నారంభిం
చెను. పిడుగులవలె నమోఘమైన శరములు గలిగి మనస్సునకంటెను వేగ
ముగల బాణముల నాకర్ణాంతము లాగి ప్రయోగించి విష్ణుమూర్తి వేల
కొలఁదిని రాక్షసులశిరస్సులను ఖండించెను. వర్షాకాలపు గాలి మేఘములఁ
బరువెత్తించినట్లు బొణవర్షముచే రాక్షసులను బరువులెత్తించి పురుషో
త్తముఁడగు విష్ణుమూర్తి పాంచజన్య మనుపేరుగల శంఖమూఁదెను.
విష్ణుమూర్తి తనయూపిర్వాయువును వినియోగపఱచి యూఁదిన శంఖరాజము
భయంకరమైనధ్వని గలదియై మూఁడులోకములను బీడించుచున్నట్లు
కనుపట్టినది. అడవిలో సింహము మదించినయేనుఁగులను దనధ్వని
చేతను భయపెట్టినట్లు, శంఖనాదము తనధ్వనిచేతను రాక్షసులను
భయపెట్టినది. ఆశంఖము చప్పుడు వినఁగానే బలముచెడి గుట్టి
ములు నిలువఁబడఁజాలకపోయినవి. ఏనుఁగులమద మణఁగిపోయినది.
వీరులు రథములనుండి క్రిందఁబడిపోయిరి. పిడుగులవలె నమోఘమైన
నాళ్ళతో శార్ఙ్గ మనుధనుస్సునుండి బయలుదేఱిన బాణము లారాక్ష
సులను భేదించుకొని పుంఖములతోఁ గూడ భూమిలోఁ దూఱిపోయి

నవి. విష్ణుమూర్తి ప్రయోగించిన బాణములచేఁ జంపఁబడి వజ్రము చేఁ గొట్టఁబడిన కొండలవలె రాక్షసులు భూమిమీఁదఁ బడిపోయిరి. విష్ణుమూర్తి చక్రముచే నఱికఁబడిన రాక్షసుల దేహములనుండి కొండల నుండి స్రవించినట్లు రక్తము స్రవింప మొదలిడినది. శంఖరాజము యొక్క ధ్వనియు, శార్ఙ్గమనుధనుస్సుయొక్క ధ్వనియు, విష్ణుధ్వనియు రాక్షసులు చేయు ధ్వనిని నిలిచిపోవునట్లు చేసిరి. వజ్రాయుధము వానిష్ణు మూర్తి కవలుచున్నవారి శిరస్సులను, జెండాలను, బాణములను, ధనుస్సులను, కథములను, ఆభరణములను బాణములతో వెగటుగొట్టి క్రిందఁ బడవైచుచున్నాఁడు. సూర్యునినుండి ఘోరకిరణములు, నిప్పు ప్రమునుండి తరఁగలు, పర్వతమునుండి నానేంద్రములు, మేఘములనుండి వర్షధారలు బయలుదేఱినట్లు విష్ణుమూర్తి చేతులలోనున్న శార్ఙ్గధనుస్సునుండి బయలుదేఱుచున్న బాణములు వేగముగా వెలకొలఁది రాక్షసులను బరుగులెత్తించుచుండినవి. శరభమృగముతో సింహములవలెనే, సింహముతో నేనుఁగులవలెనే, యేనుఁగుతో వ్యాఘ్రములవలెనే, పెద్ద పులితోఁ జిఱుతజంతువులవలెనే, చిఱుతపులితోఁ గుక్కలవలెనే, కుక్కతోఁ బిల్లులువలెనే, పిల్లితోఁ బాములువలెనే, పాముతో నెలుకలువలెనే ప్రభవిష్ణుఁడగు విష్ణుమూర్తితో యుద్ధము సేయఁజాలక కొందఱు రాక్షసులు పాఱిపోవుచుండిరి. కొందఱు పాఱిపోయిరి. మఱికొందఱు భూమిమీఁదఁ బడిపోయిరి. ఈరీతిగా వేలకొలఁది రాక్షసులను జంపి మేఘమును దేవేంద్రుఁడు పూరించినట్లు విష్ణుమూర్తి శంఖమును పూరించినవాఁడాయెను. విష్ణుమూర్తి బాణముల దెబ్బలకును శంఖముయొక్క ధ్వనికిని భయపడి నిలువఁజాలక రాక్షసబలమంతయు లంకవైపు పారిపోవుచుండెను. విష్ణుమూర్తిచే దెబ్బలు దిని తమసైన్యము పాఱిపోవుచుండుటఁ చూచి సుమాలి యనువాఁడు బాణములను వర్షించుచు విష్ణుమూర్తిని వారింప మొదలిడెను. తుదకు వాఁడు విష్ణుమూర్తిని బాణములచేతను మంచు సూర్యునిగప్పినట్లు గప్పెను. అది చూచి సత్త్వసంపన్నులగు రాక్షసులు మఱల ధైర్యము నవలంబించిరి.

పిమ్మట నారాక్షసుఁడు బలముచే గర్వించి రాక్షసులకు జీవములు వచ్చునట్లు సింహనాదములు సేయుచు వచ్చి విష్ణుమూర్తి నెదుర్కొనెను.

ప్రేరాడుచున్న యాభరణములు గల తుండమును మీాదికెత్తి జాడించు నేనుగువలెను, మెఱుపులతోడగూడిన మేఘునివలెను సంతోషముచే నా రాక్షసుడిం ధ్వనిం చేసెను. ఇట్లు సుమాలి అంకెలువైచుచుండగా వాని రథసారథియొక్క కేయూరకుండలములచేం వెలుగొందుచున్నదానిని విష్ణుమూర్తి తెగగొట్టెను. వానిగుఱ్ఱములు గిరగిరదిరుగ సాగినవి. భ్రాంతమనైన యాగుఱ్ఱములచేతను బలుతెఱగులుగాం బరువులెత్తుచున్న యింద్రియములను గుఱ్ఱములచే ధైర్యము లేని మనుష్యుండు ద్రిప్పబడు చున్నట్లు సుమాలి ద్రిప్పబడుచుండెను. అట్లు సుమాలి రథము గుఱ్ఱ ములచేత నటునిటు నీడ్వబడుచుండగా, విష్ణుమూర్తిరథమున కడ్డముగా ధనుర్బాణములను పట్టుకొని మాలి పరగెత్తెను. బంగారుచే నలంకరింపం బడి మాలిధనుస్సునుండి వెలువడినబాణములు హంసలు క్రొంచపర్వత మునం బ్రవేశించినట్లు విష్ణుమూర్తియందుం బ్రవేశించినవి. అంతట నావిష్ణు మూర్తి మాలిప్రయోగించినబాణములచే వేలకొలఁది దెబ్బలు తిన్నవాం డయ్యు మనోవ్యాధులచే జలేంద్రియుండు కలఁత నొందనియట్లు కలఁత నొందకుండెను. పిమ్మట శత్రుసంహారకుఁడును భూతభావనుఁడునునగు విష్ణుభగవానుఁడుం ధనుష్టంకారమును గావించి మాలిపైని బాణవర్షము వర్షించెను. వజ్రముతోడను మెఱుపులతోడను సమానమైన యాబాణ ములు వానిశరీరమునకుం బగిలి పాము లమృతమును బీల్చినట్లు వాని రక్తమును బీల్చివైచినవి. శంఖచక్రగదాధరుండగు నావిష్ణుమూర్తి మాలిని విముఖునిగాం జేసి వానికిరీటమును, జెండాను, ధనుస్సును, గుఱ్ఱములను క్రింద బడఁగొట్టెను. రాక్షసోత్తముఁడగు నామాలి విరథుఁడయ్యును గద పట్టుకొని యారథమునుండి కొండమీాదినుండి సింగపుఁగొదమ గంతినట్లు క్రిందికిగంతెను. అంతకుఁ డీశానుని గొట్టినట్లు, దేవేంద్రుఁడు వజ్రముతోఁ గొండను గొట్టినట్లు మాలి తన గదచే గరుడుని నుదుటి మీాదఁ గొట్టెను. అంత మాలిచే గదతో లెస్సగాం గొట్టఁబడినవాఁడై గరుత్మంతుఁ డపుడు విష్ణుమూర్తిని మోసికొనుచునే యుద్ధరంగమునుండి పాఱిపోయెను. ఇట్లు మాలిచేతను గరుత్మంతునిచేతను విష్ణుమూర్తిఁ బరా క్రుళ్ళుఁడుకొనఁగానే సంతోషించుచున్న రాక్షసులలోఁ నొకగొప్పశబ్దము భయలుదేఱినది. ఇట్లు సింహనాదములు చేయుచున్న రాక్షసులసంగతి కనిపెట్టి విష్ణుమూర్తి చాలఁ గోపించినవాఁడై యడ్డముగా నాగరుడునిపైఁ

గూచ్చుండి పరాఙ్ముఖుఁడయ్యెను, మాలిని జంపఁగోరి చక్రమును బ్రయోగించెను. సూర్యమండలమువలె వెలుఁగుచున్న యాచక్రము తనకాంతిచే నాకసమును వెలిగింపఁజేయుచు వచ్చి కాలచక్రమునవలెనే మాలియొక్క శిరస్సును గ్రుంచఁబడవైచినది. చక్రముచే ఖండింపబడి భయం కరమైన యారాక్షసునిశిరము పూర్ణిమ రాహుఁవ్రక్షస్సునవలెనే నక్తమునఁ గ్రక్కుచుఁ గ్రుంచఁబడెను. తదనంతర మేనత్త లిరువురును చాల సంత్రా పించి తమయాపచ్ఛక్తిని వినియోగించి సాధువాక్యములు గాపించిరి.

ఇట్లు మాలి పడిపోవుట చూచి సుమాలియును మాల్యవంతుఁడను సైన్యముతోఁగూడ ముఖించుము లంకలోనికిఁ బరిపోయిరి. గరుడుఁడు కొంతతడవువఱకు నేపఁడేరి మఱల నెప్పటియట్లు నాకభూమివైపు మరి కుపెత్తుఁడై తన యొక్కలగాలిచే రాక్షసులను వఱిమేసెను. చక్రము చే శిరస్సులు తెగఁగొట్టఁబడినవారు, గదచే నలుగఁగొట్టఁబడిన వక్షఃస్థలములు గలవారు, నాగలిచేఁ బీడింపఁబడిన మెడలుగలవారు, కొరకంచుచే గుడ్డ గొట్టఁబడిన తలలుగలవారు, కత్తులచే నఱికఁబడినవారును, మఱియును బాణములచేఁ గొట్టఁబడినవారు నగురాక్షసులు శీఘ్రముగా నాకాశము నుండి సముద్రములోఁ బడిపోయిరి. నారాయణుఁడు శార్ఙ్గమను ధనుస్సు నుండి పిడుగులవంటి బాణములను వర్షించి రాక్షసులను విదళించెను. ఆరాక్షససైన్యము గొడుగులు తెగిపోయి, చేతిలోనియస్త్రములు జాఱి పోయి, విష్ణునిబాణములచే వేషములు పోయి, ప్రేగులు బైటికి వచ్చి భయమును గలిగించు చంచలనేత్రములు గక్కిన పిచ్చిపట్టినట్లు కనుపట్టు చుండెను. సింహములచేఁ బీడింపఁబడిన ఏనుఁగులవలె నావిష్ణుమూర్తిచేఁ బీడింపఁబడిన రాక్షసులు కేకలుఁ వేగమును నొక్కమాఱుగఁ జాల వేఁగెను. విష్ణుమూర్తి ప్రయోగించిన బాణములచే నివారింపఁబడియు తమబాణములను విడువఁగా గోలుకోఁజాలకపో డెగిరిపోవు మేఘములవలె రాక్షసులు పాఱిపోవుచుండిరి. చక్రప్రహారములచే శిరస్సులు తెగిపడ్డ గదాప్రహారములచే నొడలు పొడిమఁగాఁ, కత్తివ్రేట్లచే తునుకలుగాఁ జేయఁబడియు రాక్షసులు కొండలవలె నేలఁ గూలుచుండిరి. వ్రేలాడు చున్న మణికుండలములుగలిగి నల్లనిమేఘములవలెఁ బ్రకాశించు చున్న యారాక్షసులు పట్టముగాఁ గ్రుంచఁబడి యున్నప్రదేశమును కాటుకకొండలతోఁ గప్పినయెప్పునఁ జేసివైచిరి.

కివ సర్గము

రాక్షసులు లంకకుఁ బాఱిపోవ్రుట

పద్మనాభుఁడగు విష్ణుదేవ్రుఁ డీరీతిగా వెనుకనుండి తరుముకొని వచ్చుచుండఁగాఁ జెలియలికట్ట నతిక్రమించి సముద్రుఁడు వచ్చినట్లు మాల్యవంతుఁడు యుద్ధమునకు వచ్చెను. కోపముచేఁ గన్ను లెఱ్ఱఁబడఁగాఁ గిరీటము కంపించుచుండఁగా నామాల్యవంతుఁడనురాక్షసుఁ డావిష్ణుమూ ర్తిని బిల్చి యిట్లనియెఁ: "నారాయణా! అనాదిగా వచ్చుచున్న క్షత్ర ధర్మము నెఱుఁగకపోతివి. అందుచేతనే నామరునినలె యుద్ధముచేయక పాఱిపోవుచున్న మమ్ములను వెంటాడించి కొట్టుచున్నావు. రాక్షసుఁడు గాకుండ నుండిన నెవ్వఁడు పరాఙ్ముఖులను జంపుటయను మహాపాత కము నాచరించునో వాఁడీదేహమును విడిచినతరువాతను బుణ్యాత్ములు పోఁదగిన స్వర్గమునఁగూర్చి పోఁజాలఁడని కదా ప్రాజ్ఞులు చెప్పుచుందురు. ఓయీ శంఖచక్రగదాధరా! నీకంతగా యుద్ధము నేయనలెనను శ్రద్ధయే యున్న మొడల నిదిగో నే నున్నాను కత్తు. నీబలము చూచెదను జూపిం పుము." ఇట్లుచెప్పి మాల్యవంతమను పర్వతమువలె నిశ్చలముగా నెదుట నిలువఁబడియున్న మాల్యవంతుఁడను రాక్షసునిజూచి విష్ణుమూ ర్తి యిట్లనియెఁ: "ఓయీ రాక్షసోత్తమా! మీవలన భయపడిన దేవతలకు మిమ్ములను జంపెదనని యభయదాన మిచ్చితిని. దానిని నేను బరిపాలిం చుకొనుచున్నాను. నేఁడు నా ప్రాణములచేతను గూడ దేవతలకు మేలు చేసుకొందును. మీరు పాతాళలోకములో డాఁగినను మిమ్ములను జంపక మానను." ఇట్లు కోపించి యెఱ్ఱికామలతోఁకులం బోలినకన్నులుగల విష్ణు మూ ర్తి చెప్పుచుండఁగనే మాల్యవంతుఁడు కోపించి శక్తియను నాయుధ ముచేఁ విష్ణుమూ ర్తి వక్షస్థలముమీఁదను గొట్టెను. గంటలమ్రోఁతతోఁ గూడినయాశక్తి మాల్యవంతుని బాహువుచే విడువఁబడి విష్ణుమూ ర్తివక్ష స్థలముమీఁదఁబడినదై మేఘముమీఁదనున్న మెఱుపువలె వెలుఁగుచుం డెను. శ క్తిధరప్రియుండగు నావిష్ణుమూ ర్తి యంతట నాశ క్తినే తీసి మాల్యవంతునిపైకి విసరెను. కుమారస్వామి చేతితోఁ విడువఁబడిన శ క్తివలెనే విష్ణుమూ ర్తి విసరినయాశ క్తి కాటుకకొండనుగూర్చిపోయిన యింద్రశ క్తివలె నారాక్షసునిగూర్చి పోయినది. ముత్యాలహారములు

మొదలగువానిచే బ్రకాశించుచున్న విశాలమైన యతని వక్షఃస్థలముపై నాశక్తి కొండశిఖరముపైని పిడుగుపడినట్లు పడినది. ఆశక్తిదెబ్బ తగులఁగానే మాల్యవంతుఁడు కవచము ఛిన్నము కాఁగా మూర్ఛపోయి చాలతడవునకు మరలఁ దెలివి దెచ్చుకొని కొండచలె నిశ్చలముగాఁ నిలువఁబడి యుండెను. తరువాతను మాల్యవంతుఁడు పెక్కు ముండ్లతో నిండియున్న యనుపశూలమును గిరగిరఁద్రిప్పి విష్ణుమూర్తి వక్షఃస్థలముపై గట్టిగాఁ గొట్టెను. మఱియు నట్లులే రణాసక్తుఁడగు నామాల్యవంతుఁడు విష్ణుమూర్తిని పిడికిలితోఁ గొట్టి యొక వింటిపెట్టుమేర వెనుకకుఁ దొలఁగిపోయెను. తరువాత నాకాశమునందు సాధువాదములతోఁ గూడిన మహాశబ్ద మొకటి బయలుదేఱినది. మాల్యవంతుఁడు విష్ణుమూర్తిని గొట్టుటయే కాక గరుత్మంతునిగూడఁ గొట్టెను. గరుత్మంతుఁడును గోపించి తెక్కలగాలిచేత బలవంతమగు వాయువు దూదిపింజె నెగురఁ గొట్టునట్లు లా రాక్షసు నెగురఁగొట్టెను. తనయన్న గరుత్మంతుని తెక్కల గాలిచే నెగురఁగొట్టఁబడిపోవుట చూచి సుమాలి తనసైన్యముతోఁగూడ లంకకుఁ బాఱిపోయెను. గరుత్మంతుని తెక్కల గాలిచే బలవంతముగా నెగురఁగొట్టఁబడిన యామాల్యవంతుఁడుఁ మఱలఁ దనసైన్యమును గలిసి కొని సిగ్గుపడుచు నెట్లో లంకకుఁబోయెను.

కామకతేకులవంటి కన్నులుగల శ్రీరామచంద్రా! విష్ణుమూర్తిచే నీవిధముగా ననేకపర్యాయములు యుద్ధములలోఁ గొట్టఁబడి మేటివీరు లెల్లఁజూవఁగా, విష్ణుమూర్తితో నెదిరించి యుద్ధము సేయఁజాలక భయపడి లంకవిడిచి, చావఁగా మిగిలినవారు భార్యాపుత్రాదిపరివారముతోఁ బాతాళలోకమునకు నివాసార్థమై పోయిరి. రఘుకులశ్రేష్ఠుఁడవగు నోరామా! అట్లు పాతాళలోకమునకుఁ బోయి సాలకటంకటవంశమునఁబుట్టిన యారాక్షసులు సుమాలియనువాని నవలంబించి ప్రసిద్ధి కెక్కియుండెడివారు. నీచేఁ జంపఁబడిన రావణకుంభకర్ణాదులకంటెను మాల్యవంతుఁడు మొదలగు రాక్షసులు మిగుల బలవంతులు. దేవతలను బాధించు రాక్షసులను జంపువిషయమై శంఖచక్రగదాధరుఁడగు నారాయణునికంటె నితరులకు సాధ్యముగాదు. రామా! నీవు చతుర్బాహుఁడవును, సనాతనుఁడవును నగు నారాయణుఁడవే. రావణాదిరాక్షసుల సంహారముకొఱకు దశరథుని కుమారుఁడవై పుట్టితివి. శరణాగతవత్సలుఁడ

డగు నారాయణుడు పోయినధర్మములను మరల నిలుపుటకై, యీయీ కాలములయందు బ్రజలయున్నతికై, దుర్మార్గులను సంహరించుటకై పుట్టుచుండును. రాజేంద్రుడవగు రామచంద్రా! ఇపుడు నీకు రాక్షసుల జన్మప్రకారమంతయు జెప్పితిని. ఇటువైని రావణునియొక్కయు వాని సంతతియొక్కయు నిరుపమానమైన జన్మప్రభావాదికమును జెప్పెద నాల కింపుము. అట్లు విష్ణుమూర్తికి భయపడి సుమాలి మొదలగు రాక్షసులు పుత్రులు పౌత్రులు మొదలగు పరిజనులతోఁగూడి చిరకాలము పాతాళ లోకములో నివసించుచుండిరి. అటువైని ధనేశ్వరుడు లంకలో నివ సించుచుండెను.

9-వ సర్గము

రావణాదుల వృత్తాంతము

తరువాతను మఱికొంతకాలము గడచినపిమ్మట నల్లనిమేఘముతో సమానమైనవాఁడును, పుటమువైచిన బంగారుకుండలములు గలవాఁడును నగుసుమాలియను రాక్షసుఁడు చేతిలోఁ బద్మము లేకుండ నుండులక్ష్మి వలెఁ బ్రకాశించుచున్న తనకూఁతుం దీసికొని పాతాళలోకమునుండి వచ్చి భూలోకములో విహరించుచుండెను. అట్లు భూమిపైఁ దిరుగు చుండఁగా బుష్పకమను విమానమెక్కి పోవుచున్న ధనేశ్వరుఁ డారాక్ష సునికంటి కగపడెను. విశ్రవోబ్రహ్మను జూచుటకై పోవుచున్న దేవకుమా రునివంటి యాధనేశ్వరుని జూచి యాశ్చర్యపడుచు భూలోకమునుండి పాతాళలోకమునకుఁ బోయి, రాక్షసులలో బుద్ధిశాలి యగు నాసుమాలి "యేమిచేసిన మనకు శ్రేయము గలుగును? మొట్లు వృద్ధిలోనికి వత్తుము?" అని యాలోచించెను. తరువాత నతఁడు కైకసి యను తనకూఁతుం జూచి యిట్లనియె: "పుత్రీ! నీకు యౌవన మతిక్రమించుచున్నది. కావునఁ బెండ్లి చేయవలసియున్నది. నీవు నిరాకరింతు వేమో యను భయముచే వరు లెవ్వరును నిన్నుఁ గోరమానుకొనుచున్నారు. నీనిమిత్తమై మేమం దఱమును ధర్మాసక్తులము ప్రయాసపడుచున్నాము. పుత్రీ! నీవు సర్వ గుణములతోడను గూడినదానవు; రెండవలక్ష్మివలెఁ బ్రకాశించుచున్నావు. మానమును గాపాడుకొంద మనుకోరిక గలవారి కందఱికిని గన్యా పితృత్వము దుఃఖకరమైనది గదా? తమకన్యక నెవ్వఁడు వరించునో తెలిసి

కొనుటకు వీలుగాదు. తల్లివంశమును, తండ్రివంశమును, పెనిమిటివంశమును గన్యక సర్వదా సంశయమునం దుంచియుండును. కావున నీవు మునివరుఁడును, శ్రేష్ఠుఁడును, బ్రహ్మవంశమునందుఁ బుట్టినవాఁడును, బులస్త్యబ్రహ్మకుమారుఁడును నగు విశ్రవసుని స్వయముగా వరించి సేవించుము. పుత్రీ! తప్పకుండ నీకును నిటువంటి కొమరుఁడే పుట్టఁగలడు. తేజస్సునఁ దత సూర్యునితో సమానముగాఁ బ్రకాశించుచు ధనేశ్వరుఁడై పుట్టునున్నాఁడో చూచితివిగదా!" కైకసి తండ్రిచెప్పిన ఆమాటలు విని తండ్రియందలి గౌరవమువలన విశ్రవోబ్రహ్మ తపసుచేయుచోటకుఁ బోయి నిలువఁబడినది.

శ్రీరామా! ఇంతలో నాలవయగ్నిహోత్రమువలెఁ బ్రకాశించుచున్న పులస్త్యునికుమారుఁడు విశ్రవసుఁ డగ్నిహోత్రమును నుపాసించుచుండెను. అది సాయంకాలము. ఆకైకసి తండ్రియందలి గౌరవమువలన నట్టిదారుణమైన వేళనుగూర్చి విచారింపక యతనియొద్దటఁ దలవంచుకొని పాదాంగుష్ఠముచే భూమిని గీయుచు నిలువఁబడినది. ఆవిశ్రవసుఁడు పున్నమచందురునితో సమానమైన ముఖముగల యాకైకసిని దనతేజస్సుచే వెలుఁగుచున్నదానిని జూచి మిక్కిలి యుదారమైన యంతఃకరణము గల వాఁడై యిట్లనియె: "సుందరీ! నీ వెవనికూఁతుఁవవు? ఎందుండి యిచ్చటికి వచ్చితివి? నీవు వచ్చినకార్య మేమి? ఏహేతువున వచ్చితివి? అంతయు నిజముగాఁ జెప్పుము" అని యతఁ డడుగఁగానే యాకన్యక చేతులు జోడించుకొని యిట్లనియె: "మునిచంద్రా! నావృత్తాంతమంతయుఁ దమతపఃప్రభావముచేతనే తెలిసికొనఁదగును. బ్రహ్మర్షిచంద్రా! నేను నాతండ్రియాజ్ఞ ననుసరించి వచ్చితిని. నావేరు కైకసి. తక్కిన సంగతియంతయుఁ దామే తెలిసికొందురుగాక!" ఆమె చెప్పిన యామాట విని యాముని వెంటనే ధ్యానదృష్టితోఁ జూచి యిట్లనియె: "సుందరీ! నీమనస్సులోని సంకల్పమంతయుఁ దెలిసికొంటిని. నావలనఁ గుమారోత్పత్తిని గోరి వచ్చితివి."అనియిట్లు పలికి యాకైకసిని పెండ్లాడి విశ్రవసుఁ డామెతోఁ గ్రీడించి మఱలనామెకిట్లనెను: "దారుణమైన యిట్టివేళను నీవు నాయొద్దకు సంతానార్థినివై వచ్చితివి గనుక నీవు దారుణులును, దారుణమైన యాకారముగలవారును, దారుణమైన వంశమునం దిష్టము గలవారును, క్రూరకర్ములును నగు రాక్షసులను గనియెదవు." ఆమాటలు

వినఁగానే చింతించియా మె నమస్కారపూర్వకంబుగా నిట్లనియె: "తపస్సం పన్నుఁడవును బ్రహ్మవిదుఁడవును నగు నీవలన నిట్టిబిడ్డలా నాకుఁబుట్టుట! అంతటి దురాచారులు నాకక్కఱలేదు. నాయందు దయయుంచి మంచి వానిని దయచేయుము." అని యనేకవిధముల బతిమాలఁగా మునిశ్రేష్ఠుఁడగు నావిశ్రవసుఁడు కైకసివంకఁ జూచి పూర్ణచంద్రుఁడు రోహిణితో నన్నవిధమున నిట్లనియె: "సుందరీ! నీచిన్నకొడుకు నావంశమునకుఁ దగినవాఁడై ధర్మాత్ముఁడై యుండును."

శ్రీరామా! ఈరీతిగా విశ్రవోమునిచేఁ జెప్పఁబడినదియై యా కైకసీ యనుకన్నియ మఱికొంతకాలమునకుఁ జూచుట కసహ్యముగా నుండువాఁడును, రాక్షసరూపము గలవాఁడును, మిక్కిలి భయంకరమైనవాఁడును, పదితలలు గలవాఁడును, పెద్దకోఱలు గలవాఁడును, కాటుకకొండవంటి వాఁడును, ఎఱ్ఱనివెడవులు గలవాఁడును, ఇరువది బాహువులు గలవాఁడును, పెద్దనోళ్లు గలవాఁడును నగు కుమారుని గనెను. ఆతఁడు పుట్టినతోడనే యగ్నిజ్వాలలఁ గ్రక్కుచు నక్కలును గ్రవ్యాదములును మండలములు గట్టి యుపసవ్యముగాఁ దిరుగ మొదలిడినవి. పర్జన్యుఁడు రక్తమును వర్షించెను. మేఘములు కడుఘోరముగ నుఱుమ మొదలిడినవి. సూర్యునిప్రకాశము లేకపోయినది. ఆకాశము నుండి యుల్కలు రాలినని. భూమి కంపించినది. దారుణముగా వాయువులు వీచినవి. అబ్ధిభ్యుఁడును నదులకుఁ బతియు నగు సముద్రుఁడు క్షోభింప మొదలిడెను. తరువాత బ్రహ్మదేవునితో సమానుఁడగు తండ్రి విశ్రవసుఁడు పదితలలుగలవాఁడైపుట్టెను గనుక వానికి దశగ్రీవుఁడని నామకరణము చేసెను. అతఁడు పుట్టిన తరువాత మహాబలశాలియగు కుంభకర్ణుఁడు పుట్టెను. అతనిప్రమాణముకంటె నెక్కువప్రమాణముగల జంతువు మఱియుండఁబోదు. తరువాత వికృతమైన ముఖము గల శూర్పణఖయుఁ, దరువాతను ధర్మాత్ముఁడగు విభీషణుఁడును పుట్టిరి. కైకసిసంతతిలో నతఁడే కడసారి బిడ్డఁడు. సత్వశాలి యగు నావిభీషణుఁడు పుట్టఁగానే పుష్పవర్షము గురిసినది. అంతరిక్షమున దేవదుందుభులు మ్రోగినవి. మఱియు దేవతలు సాధువాదములు పల్కిరి. మహాబలవంతులగు నారావణకుంభకర్ణ లిద్దఱును లోకములకు దిగులు పుట్టించుచు నామహారణ్యములోనే వృద్ధిపొందుచుండిరి. అందుఁ గుంభకర్ణుఁడు

మదించినవాఁడై ధర్మవత్సలు లగు మహాఋషులను మూఁడులోకముల వారిని క్రింగుచు నిత్యమును సంతుష్టినొంచక సంచరించుచుండెను. ధర్మాత్ముఁడగు విభీషణుఁడుమాత్రము ధర్మమార్గమునం దాసక్తుఁడై స్వాధ్యాయతత్పరత్వముచే నియమముగా నాహారమును భుజించుచు, నింద్రియములను స్వాధీనమున నుంచుకొనియుండెను.

ఇట్లుండఁగా నొకానొకనాఁడు స్వయంప్రకాశమానుఁడును వైశ్రవణుఁడును నగుధనేశ్వరుఁడు పుష్పక మనువిమాన మెక్కి తండ్రిని జూచుటకు వచ్చెను. అట్లు వచ్చి తన దివ్యతేజఃపుంజేత జాజ్వల్యమానుఁడై యున్న యాకుబేరునిఁ జూచి సహింపఁజాలక వైకసి తనవెద్ద కుమారుఁ డగురావణునితో నిట్లనియె: "నాయనా! చూచితివి గదా మీయన్న వైశ్రవణుఁ డెంత తేజశ్శాలియై ప్రకాశించుచున్నవాఁడో! ఒకతండ్రిబిడ్డ లందఱును సమానముగా నుండవలసి యుండఁగా, నీవు కుబేరునివలె నుండక దివ్యవైభవము లేనివాఁడవై యుంటివి. అమితబలశాలివగు నోదశగ్రీవా! నాకడుపునఁ బుట్టిన నీవు వైశ్రవణునితో సమానముగా నుండుటకుఁ దగినట్లు ప్రయత్నింపుము." అను తల్లిమాటలు విని ప్రతాపశాలి యగు దశగ్రీవుఁడు మిగుల రోషము నొందినవాఁడై వెంటనే తల్లియెదుటఁ బ్రతిజ్ఞఁజేసెను: "తల్లీ! నేను నిజముగాఁ జెప్పుచున్నాను వినుము. నేను నాసవతియన్నతో సమానుఁడనో, వానికంటె నధికుఁడనో యగుదును. నీమనస్సునందలి సంతాపమును మానుము"అని యాకోపముచేతనే తమ్ముఁడగు కుంభకర్ణునితోఁగూడ దుష్కరకార్యమును జేయఁగోరినవాఁడై తపస్సు చేయ సంకల్పించెను. తపస్సుచేతను గోరినకోరికలను బొందెద నని సంకల్పించుకొని యాత్మసిద్ధికై శుభకరమైన గోకర్ణాశ్రమమునకుఁ బోయెను. అట్లు తమ్ములతోఁ గూడ నచ్చటకుఁబోయి భయంకరమైన పరాక్రమముగల యాదశగ్రీవుఁడు నిరుపమానముగాఁ దపస్సు చేసి బ్రహ్మను సంతోషపఱిచెను. విభుఁడగు నాబ్రహ్మయు సంతోషించి జయమును గలిగించువరముల నిచ్చెను.

10-వ సర్గము

ఇట్లగస్త్యమహాముని చెప్పఁగా విని శ్రీరామచంద్రుఁ డిట్లనియె: "అగస్త్యభగవానులవారూ! మహాబలవంతు లగు సాయన్నదమ్ము

లావనములో నేరితిగా నెట్టితపస్సు చేసిరి." అని యడుగఁగా నగస్త్యుఁడు సంతుష్టాంతరంగుఁడై యున్న శ్రీరామచంద్రునితో నిట్లనియెఁ: "రామా! అట్లు గోకర్ణమునకుఁ బోయి వారు ముగ్గురును నాయాయి ధర్మవిధుల నవలంబించిరి. కుంభకర్ణుఁడు నియతముగా ధర్మమార్గమునం దుండి గ్రీష్మకాలమునఁ బంచాగ్నిమధ్యమునను, వర్షాకాలమున వీరాసనస్థుఁడై మేఘకోపకములఁజేఁ బడియుచును, హేమంతకాలమున జలములోనుండియుఁ దపస్సు చేయ మొనలిడెను. ఇట్లు ధర్మము విషయమై ప్రయత్నించుచు నుంచిమార్గమునందు నిష్ఠగల యాకుంభకర్ణునకుఁ బదివేలసంవత్సరము లతిక్రమించినవి. ధర్మాత్ముఁడగు విభీషణుఁడు నిత్యమును శుచియుఁ ధర్మాసక్తుఁడునై యేకపాదముతో నిలువఁబడి నైదువేల సంవత్సరములు తపస్సు చేసెను. ఆతనితపోనియమము పూర్ణముకాఁగానే యాకసమునం దచ్చెరలాడిరి. పుష్పవర్షము గురిసినది. దేవతలు క్షోభపడిరి. అతఁడు మఱియైదువేలసంవత్సరములు చేతులు మోఁది కెత్తి సూర్యునిఁ జూచుచు స్వాధ్యాయమునందు నియమింపఁబడిన మనస్సు గలవాఁడై తపస్సు చేసెను. ఇట్లు నియతాత్ముఁడై స్వర్గలోకములోని నందన వనములో నున్నట్లుండి తపస్సు చేయుచున్న విభీషణునకును బదివేలసంవత్సరము లతిక్రమించినవి. రావణుఁడును నిరాహారుఁడై పదివేలసంవత్సరములు తపస్సు చేసెను. వేయేసిసంవత్సరములు పూర్తికాఁగానే యొక్కొక్కశిరస్సుఁ గోసి యగ్నికుండమునందు వేల్చుచుండెను. ఇట్లు తొమ్మిదివేలసంవత్సరములు గడచినవి. తొమ్మిదిశిరస్సు లగ్నిహోత్రునిపాలయినవి. మఱల నొకవేయిసంవత్సరములు ఘోరమైన తపస్సుచేసి పదియవశిరస్సునుఁ గూడఁ గోసి హోమము చేయుటకు సిద్ధుఁడైయుండఁగా, నంతట నచ్చటకు బ్రహ్మదేవుఁడు వచ్చెను. ఇట్లు దేవతలతోఁ గూడ వచ్చి సంతోషించుచు: "దశగ్రీవా! నీవు చేసినతపస్సునకుఁ జాల సంతోషించితిని. ధర్మజ్ఞా! నీ కిష్టమైన వరమును శీఘ్రముగాఁ గోరుకొనుము. నీవు పడినపరిశ్రమ వ్యర్థముగాకుండ నీకోరికను బూర్తి చేసెద"ననియె. అది విని దశగ్రీవుఁడు చాలసంతోషించి యాయనకు సాష్టాంగనమస్కారము చేసి హర్షముచే గద్గదస్వరము గలుగఁగా నిట్లనియె: "పితామహా! నిత్యమును బ్రాణులకు మరణముకంటె భయంకరమైనది లేదు. మృత్యువుతో సమానమైన శత్రువు ప్రాణికోటికి లేదు. నేను జావు లేకుండ వరము కోరుకొనుచు

న్నాను"అని చెప్పఁగానే విని బ్రహ్మదేవుఁ డతనితో నిట్లనియెఁ: "నాయనా! చావులేకుండ వరమిచ్చుటకు వీలు పడదు. కాపున మఱేయొకవరమును గోరుకొనుము" అని లోకకర్త యగు బ్రహ్మ చెప్పఁగానే విని దశగ్రీవుఁడు చేతులు జోడించుకొని యెదుట నిలువఁబడి యిట్లనియెఁ: "బ్రహ్మనీ పితామహా! నాకు సుపర్ణులు, నాగులు, యక్షులు, వైత్యులు, దానవులు, రాక్షసులు, దేవతలు మొదలగువారివలనఁ జావులేకుండ వరమిమ్ము. మఱి తక్కినప్రాణులవలన నాకెంతమాత్రమును భయము లేదు. మనుష్యులు మొదలగు ప్రాణులు నాకుఁ బృణప్రాయులేకదా?" అని చెప్పఁగా ధర్మాత్ముఁడగు బ్రహ్మ దేవతలతోఁ గూడ "నోయీ రాక్షసశ్రేష్ఠుఁడా! నీవు కోరిన యట్లే వర మిచ్చితి" నని చెప్పి, మరల నిట్లనియెఁ: "రావణా! నీవడుగక పోయినను నీవు చేసినతపస్సునకు నేను సంతోషించితిని గనుక నీకిఁక నొక్కవర మిచ్చుచున్నాఁ డంగీకరింపుము. నీవు పూర్వ మగ్నిలో హోమము చేసిన నీతొమ్మిదిశిరస్సులును మరల నెప్పటియట్లుండును. మఱియు నింకొకవర మిచ్చుచున్నాను పుచ్చుకొమ్ము. నీవు మనస్సులో నేరూపము ధరింపవలయు నని తలంచెదవో యట్టిరూపము గలుగును. నావర మమోఘమైనది." అని బ్రహ్మదేవుఁడు వర మియ్యఁగానే యగ్నిహోత్ర మునందు హోమముచేయఁబడిన దశగ్రీవుని శిరస్సులన్నియు నెప్పటియట్ల మొలచినవి.

శ్రీరామా! దశగ్రీవున కీప్రకారముగా వరములనిచ్చి లోకకర్త యగు పితామహుఁడు విభీషణునియొద్దకు వచ్చి యిట్లనియె: "వత్సా! విభీషణా! నీధర్మబుద్ధికి నేను జాల సంతోషించితిని. ధర్మాత్మా! సువ్రతా! నీయిష్టమైన వరము గోరుకొనుము." అని చెప్పఁగానే నిత్యమును గిరణములచేఁ జంద్రుఁడువలెనే, మంచిగుణములచే నావరింపఁబడిన ధర్మాత్ముఁడగు విభీషణుఁడు చేతులుజోడించుకొని యిట్లనియెఁ: "పితామహా! నేను గృతార్థుండనయితిని. లోకగురుఁడ వగు నీవు సంతోషించి స్వయముగా నాకు వర మియ్య వచ్చితివి. సువ్రతా! నాకుఁ గావలసినవరము చెప్పెదను వినుము. ఎట్టియాపదలు తటస్థించి యున్నను నామన స్సెప్పుడును ధర్మమునందే యాసక్త మయి యుండవలయును. ఉపదేశ మక్కరలేకుండఁగనే నాకుబ్రహ్మాస్త్రము స్ఫురించుఁగాక! ఏయేయాశ్రమములయందు నా కేయేబుద్ధి గలుగుచుండునో యదిధర్మిష్ఠమై యుండుఁగాక. నే నాయా

ధర్మములను బరిపాలించుకొనుచు నుండునుగాక! పరమోదార్యమైన యంతఃకరణములుగల యో దేవా! ఇదియే నాకిష్టమైన వరము. ధర్మమునం దాసక్తులగువారికి మూఁడులోకములయందును దుర్లభమైనది లేదని కదా పెద్దలు చెప్పుచుందురు." అను విభీషణునిమాటలు విని సంతోషించి యతనితో బ్రహ్మ యిట్లనియె: "వత్సా! నీవు ధర్మిష్ఠుఁడవు గనుక నీవు కోరినయట్లులే యగును. అంతశ్శత్రులను నశింపఁజేసికొనియున్న యోవత్సా! రాక్షసయోనియందు జన్మించినను నీ కధర్మమునందు బుద్ధి లేదు గనుక నీకుఁ జావు లేకుండ వరమిచ్చుచున్నాను" అని చెప్పి కుంభకర్ణునకు వర మియ్య వచ్చిన బ్రహ్మదేవునితోఁ జేతులు జోడించుకొని దేవత లిట్లని విన్నవించిరి.

"దేవా! కుంభకర్ణునకు వర మీయవలదు. ఈదుర్మార్గుఁ డేరీతిగా లోకములకు హింస గలుగఁజేయుచున్నాఁడో నీవెఱుంగనిదిగాదుగదా! వీఁడు నందన వనములో విహరించుచుండఁగా నేడుగు రప్సరస్త్రీలను భక్షించెను. దేవేంద్రుని యనుచరులను బదిమందిని మ్రింగెను. వీఁడుకబళించిన మునులకును ఋషులకును లెక్కయే లేదు. వరములు పొందకముందే వీఁడిట్టి ఘోరకృత్యము గావించుచున్నాఁడు.ఇఁక వీనికివర ప్రాప్తిగూడఁగలిగినచో మూఁడులోకములను భజించుట కభ్యంతరముండునా? అమిత ప్రభావశాలి వగు నోదేవా! ఇప్పుడు వీనికి వరమనుమిషచేమోహమును గలిగింపుము. అట్లు చేసితివేని మూఁడు లోకములకును క్షేమము గలుగును. వానిపొగరు నణఁగును."అని యిట్లు దేవతలు విన్నవింపఁగానే పద్మసంభవుఁ డగు బ్రహ్మ సరస్వతిని స్మరించెను. వెంటనే సరస్వతీదేవి ప్రత్యక్షమై చేతులు జోడించుకొని ప్రక్కను నిలువఁబడి యిట్లనియె: "దేవా! ఇదిగో వచ్చితిని. ఏమి నెలవిచ్చినను జేయుటకు సిద్ధురాలనై యున్నాను"అని విన్నవించు సరస్వతినిజూచి బ్రహ్మ యిట్లనియె: "వాణీ! నీవీదేవతలకోరిక ప్రకార మీకుంభకర్ణునిముఖమునం బ్రవేశింపుము"అని చెప్పఁగానే యామె వానిముఖమునఁ బ్రవేశించినది. అప్పుడు కుంభకర్ణునిఁజూచి బ్రహ్మ యిట్లనియె: "మహాబాహుఁడ వగు నోకుంభకర్ణా! నీకిష్టమైన వరము గోరుకొనుము"అని చెప్పఁగానే కుంభకర్ణుఁ డిట్లనియె: "దేవదేవా! అనేకసంవత్సరములు నిద్రపోవలయు ననీ నాకుఁ గోరిక యున్నది. ఇదియే నాకిష్టమైనవరము" అని యడుగఁగానే యట్లే

యగుఁగావుత మనిచెప్పి దేవత తోఁగూడ బ్రహ్మ యంతర్ధానమాయెను. సరస్వతీదేవియు వెంటనే ఆకాశమునకు విడిచి పోయినది. ఇట్లు బ్రహ్మాదిదేవతలు నభస్థలమునుగూర్చి పోఁగానే సరస్వతిచే విడువఁబడి వాఁడు తెప్పివి దెచ్చుకొనెను. అప్పు డాదుష్టాత్ముఁడు దుఃఖించుచు నిట్లని యాలోచింప మొదలిడెను: "అకటా! నాముఖమునుండి యిటువంటిమాట యేటికి వచ్చినది? అన్నా! బ్రహ్మతోఁగూడి వచ్చినదేవత లేదో మాయ పన్ని నన్ను మోసపుచ్చియుండునని తలంచెదను. ఏమిచేయుదును? సమయ మతిక్రమించినది. మోసగింపఁబడితిని"అని వగచెను. ఇట్లు ముగ్గురన్నదమ్ములును దీప్తతేజస్కులై తపస్సు చేసి వరములను బొంది యచ్చటినుండి శ్లేష్మాతకవనమునుగూర్చి పోయి యచ్చట వారు సుఖముగా నుండిరి.

11-వ సర్గము

రావణుని లంకాప్రవేశము

శ్రీరామా! ఇట్లు మనుమలు ముగ్గురును తపస్సు చేసి వరములను బొంది యున్నా రన్న సంగతి తెలిసికొని సుమాలి భయమును విడిచి పాతాళలోకమునుండి పరిచరులతోఁగూడ బయలుదేఱెను. మారీచుఁడు, ప్రహస్తుఁడు, విరూపాక్షుఁడు, మహోదరుఁడను నను సుమాలిమంత్రులును మిక్కిలి యాటోపముగలవారై యతనితోఁగూడ బయలుదేఱిరి. సుమాలి యిట్లు రాక్షసశ్రేష్ఠులగు మంత్రులతోఁ గూడి దశగ్రీవుని గలిసికొని వానిని గౌఁగిలించుకొని యిట్లనియె: "వత్సా! దైవవశమునఁ గోరిన కోరిక నెఱవేఱినది. ముల్లోకములకును జ్యేష్ఠుఁడగు బ్రహ్మదేవుని వలన నుత్తమమయిన వరములను బొందితివి. మేమేకారణమువలన లంకాపట్టణమును విడిచి పాతాళమునకుఁ బోయితిమో ఆవిష్ణువువలని భయము పోయినది. మహాబాహూ! నీవలన మాకాభయము తీఱినది. మే మెన్నో మాఱులు వానికి భయపడి పరివారముతోఁగూడఁ బాతాళలోకమునకుఁ బాఱిపోతిమి. ఈలంకాపట్టణము ముందు మాదే. ఇది రాక్షసులు నివసించుటకుఁ దగియున్నది. బుద్ధిశాలి యగు నీసవతి యన్న ధనేశ్వరుఁడు దీని నాక్రమించుకొని యున్నాఁడు. మహాబాహూ! ఒకవేళ నీకు ననువగునేని మంచిమాట లాడి కాని, లంచ మిచ్చి కాని, బలాత్కారము చేసి కాని మరల నీలంకను బుచ్చుకొనుము. అంతియే

చాలును. నాయనా! నీవే లంక కధిపతి వగుదువు. సందేహింపకుము. ఇట్లు చేసితివేని దుఃఖసముద్రములో మునిగియున్న రాక్షసవంశము నుద్ధరించినవాడ వగుదువు. మహాబలుడ వగు నీవే మాకందఱకును బ్రభువ వగుదువు" అని చెప్పిన మాతామహునిమాటలు విని దశగ్రీవుడిట్లనియె: "తాతా! ధనేశ్వరుడగు కుబేరుడు మాకు గురువు. నీవిట్లు చెప్పవచ్చునా?" అని దశగ్రీవునిచే నిరాకరింపబడి సుమాలి యతని యభిప్రాయమును తెలిసికొని యేమియు నన్నక యూరకుండెను. మఱి యొకప్పుడు రావణుడొక్కడును గూర్చుండి యుండగా బ్రహస్తుడు వినయముగా నెదుట నిలువబడి యుక్తియుక్తముగా నిట్లనియె:

"మహాబాహుడవగు దశగ్రీవా! నీకీరీతిగా బలుకదగునా? శత్రులకు సౌభ్రాత్రము (అన్నదమ్ములస్నేహము) లేదు. ఇందులకుఁ గారణము చెప్పెదను వినుము. అదితియు, దితియుఁ గలిపికోలుతనమున నుండెడి యక్కసెల్లెండ్రు. పరమ రూపశాలినులగు నాయిద్దఱును గశ్యపబ్రహ్మకు భార్యలైరి. అదితి మూఁడులోకములకును బ్రభువులగు దేవతలను గన్నది. దితి రాక్షసులను గన్నది. ధన్యజ్ఞా! యీ లంకా పట్టణము రాక్షసులది. మఱియు వనములతోడను, సముద్రముతోడను, పర్వతముల తోడను గూడియున్న యీభూమి నంతయు వారు ప్రభువులై యనుభవించుచుండిరి. ప్రభవిష్ణుడగు విష్ణు వారాక్షసులను యుద్ధములోఁగొట్టి యవ్యయ మగు నీలోకత్రయమును దేవతలయధీనము చేసెను. ఒక్కనీవే విపరీతముగా నడువవలసినదని మేము చెప్పుట గాదు. ఇదివఱ కీవిపర్యయమును సురాసుర లాచరించియే యున్నారు. కనుక నేను జెప్పినట్లు చేయుము" అని యిట్లు ప్రహస్తుడు చెప్పఁగానే దశగ్రీవుడు సంతుష్టాంతరంగుఁడై కొంచెముసే పాలోచించి మంచిదే యనెను. బలశాలియగు నాదశగ్రీవుఁ డాసంతోషముతో నారాక్షసు లందఱితోడను గూడి యానాఁడు వనమునకు బయలుదేఱెను. ఆదశగ్రీవుఁడు త్రికూటపర్వతమునం దుండి మాటలయందు నేర్పరియగు ప్రహస్తునిఁబిలిచి "ప్రహస్తా! నీవు శీఘ్రముగాఁ బోయి, రాజా! యీలంక మహోత్తులగు రాక్షసులది. సౌమ్యా! నీవు దీని నాక్రమించుకొని యున్నావు. అనఘా! నీ కిది తగదు. అతులపరాక్రమశాలి వగు నన్నా! నీవు నామాట విని వెంటనే యీలంకాపట్టణమును రాక్షసుల కిచ్చితివేని నాముద్దు చెల్లించిన

వాఁడవప్రభువు, మఱియు ధర్మముఁ బాలించినవాఁడవును నగుదువు”అని సామపూర్వకముగా నేను జెప్పుచుంటి నని కుబేరునితోఁ జెప్పుమని యతనియొద్దకు దూతనుఁగాఁబంపెను. వాఁడును ధనేశ్వరునిచేత సురక్షిత మయిన లంకకుఁ బోయి యాధాన్యవంతుఁడయిన కుబేరునితో నిట్లనియెఁ: అందఱు శస్త్రధారులలోను శ్రేష్ఠుఁడవును, మహాబాహుఁడవును, సుప్రతుండవును నగుధనేశ్వరా ! నీతమ్ముఁడగు దశగ్రీవుఁడు పంపఁగా వచ్చితిని. సర్వశాస్త్రవిశారదుఁడవును మహాప్రాజ్ఞుఁడవునగు నోధనేశ్వరా ! దశాననుఁడు నెప్పుమన్న మాటలు చెప్పెద నాలకింపుము: “విశాలాక్షా! యీ లంకాపురి పూర్వము భీమపరాక్రములగు సుమాలి ప్రముఖులచే ననుభవింపఁబడుచుండెడిదఁట! కావున నోవిశ్రవస్తనూజా! ఇట్లు విన్నవింపఁబడుచున్నాఁడవు. సామపూర్వకముగా నిన్ను యాచించుచున్నాఁడు గనుక వాని కీలంకాపట్టణమిమ్ము”అని ప్రహస్తుఁడు చెప్పినమాటలువిని వాక్యవిశారదుఁడగు వైశ్రవణుఁడు ప్రహస్తునితో నిట్లనియెఁ:

“నాకు తండ్రి నాకుసజాతీయుఁడైన యీలంకాపట్టణము నిచ్చియున్నాఁడు. నే నీలంకలో దానమానాదిగుణముల నవలంబించి యత్నులతోఁ గూడియున్నాను. నారాజ్యము, నాపట్టణము, నాధనైశ్వర్యము మొదలైన చంతయు నీదే. నీ వీరాజ్యమును నిష్కంటకముగా ననుభవింపుము. నీకును నాకును విభాగమెందులకు? నీవును నేనును నొక్కతండ్రి బిడ్డలము.” అని దశగ్రీవునితో నేను జెప్పు మన్నట్లు చెప్పుము. అని ప్రహస్తునితోఁ జెప్పి ధనాధ్యక్షుఁడు వెంటనే పుష్పక మెక్కి తండ్రి యొద్దకుఁ బోయి నమస్కరించి రావణుని యభిమతము నంతయు నిట్లు చెప్పెను. తండ్రీ ! నాతమ్ముఁడగు దశగ్రీవుఁడు నాయొద్దకు దూతను బంపియున్నాఁడు. పూర్వము రాక్షసులకుఁగాపురమైన యీలంకను తనకిమ్మని వర్తమానము పంపెను. సుప్రతా ! యిప్పుడు నే నేమిచేయవలసి యుండునో యానతీయవలయును. ఇట్లు కుమారుఁడగు కుబేరుఁడు విన్నవించినమాటలు విని మునిశ్రేష్ఠుఁడగు విశ్రవసుఁడు చేతులు జోడించుకొని యెదుట నిలువఁబడియున్న కుమారునితో నిట్లనియెఁ: “నాయనా ! నేను జెప్పెడిమాటలను వినుము. మహాబాహుఁడగు దశగ్రీవుఁ డిదివఱకే నాకడఁజెప్పి యున్నాఁడు. మాటిమాటికిని జెప్పుట విని యాదుర్మార్గుని నేను ధిక్కరించితిని. కుపితుఁడనై ధర్మమును, న్యాయమును,

మర్యాదను ధ్వంసముచేయుచున్నావు. అని యంటిని. నాయనా! మేలుగలిగించునదియు ధర్మమును దప్పనదియు నగు నామాట వినుము. ఆదుర్దాపడనకు వరములు దొరకుటచే గొడలు దెలియక యున్నాడు. వానికి మాన్యామాన్యవిచారమే లేదు. వాడు నాశాపమువలనను దారుణమైన ప్రకృతిగలవాడై యున్నాడు. కావున నోమహాబాహూ! నీవు శీఘ్రముగా గైలాసపర్వతమునకుఁ బోయి యచ్చటఁ గాపుర ముండుము. నీవు పరివారముతోఁగూడ లంకను విడిచిపెట్టుము. అచ్చట నదులలో నుత్తమనదియగు మందాకిని ప్రవహించుచుండును. ఆనదిలో సూర్యసంకాశములయిన బంగారు తామరపువ్వులు వికసించియుండును. మఱియు నానదిలోఁ బరిమళయుక్తములగు కుముదములు, ఉత్పలములు మొదలగుపుష్పము లెప్పుడును వికసించియుండును. ఆపర్వతమునైని దేవతలు, గంధర్వులు, అప్సరస్త్రీలు, ఉరగులు, కిన్నరులు మొదలగువా రెప్పుడును విహరించుచు రమించుచుందురు. పుత్రా! నీకారాక్షసునితో వైరము తగదు. వాడు ప్రకృతము బ్రహ్మవలన వరములు పొందియున్న వాడు." అనియిట్లు తండ్రిచెప్పఁగానే యాయనయందలి గౌరవము వలన భార్యతోడను, బుత్రులతోడను, మంత్రులతోడను, వాహనముల తోడను, ధనముతోడను సపరివారముగా గైలాసమునకుఁ బోయెను.

ఇటఁ బ్రహస్తుఁడు రావణునియొద్దకుఁబోయి సంతోషించుచు మంత్రులతోడను తమ్ములతోడను గూడుకొనియున్న మహోత్సుఁడగు రావణునితో నిట్లనియె: "రావణా! ఆలంకాపట్టణము శూన్యముగా నున్నది. కుబేరుఁడు దానిని విడిచిపోయెను. మాతోఁగూడ నీవందుఁ బ్రవేశించి స్వధర్మమును పరిపాలింపుము." అని యిట్లు ప్రహస్తుఁడు చెప్పఁగానే మహాబలుఁడగు దశగ్రీవుఁడు తమ్ములతోడను సైన్యముతోడను గూడి లంకాపట్టణములోఁ బ్రవేశించెను. కుబేరునిచేత విడువఁబడినదియు వేఱుపాటుచేయఁబడిన మహాపథములు గలదియు నగు నాలంకాపట్టణ ములో దేవత లమరావతిలో దేవేంద్రు నభిషిక్తుని చేసినచందమున వెంటనే యభిషిక్తునిఁ జేయఁగా నందుఁ గాపురముండి రాక్షసులను బరి పాలించుచుండెను. నీలమేఘములతో సమానులగురాక్షసులతో మిక్కిలి నిండి నిబిడీకృతమై యాలంకాపురియుఁ బ్రకాశించుచుండెను. ఇచ్చటఁ గుబేరుఁడును దండ్రియొక్కవాక్యములయందలి గౌరవమువలనఁ జంద్రుని

వలె నిర్మలమైన కైలాసపర్వతమునందు విరాజిల్లునది యు, బాగుగా నలం కృతములైన దివ్యభవనములతో నిండినది యు నగు నలకాపురములోఁ బ్రవేశించి దేవేంద్రుఁడమరావతినివలెఁ బరిపాలించుచు సుఖముగా నుండెను.

12-వ సర్గము

రావణాదుల పెండ్లి

శ్రీరామచంద్రా! పశ్చిమదిక్కునకు లంకలో నధిపతియై తమ్ము నితోఁగూడి చెల్లెలిపెండ్లివిషయమై యాలోచింప మొదలిడెను. ఇట్లాలో చించి చెల్లెలగు శూర్పణఖను దానవశ్రేష్ఠుఁడును, కాలకేయవంశములోఁ బుట్టినవాఁడును నగు విద్యుజ్జిహ్వాను కిచ్చి పెండ్లిచేసెను. తదుపరాత నతఁ డొకనాఁడు వేఁటకుఁ బోయి యావనములో పెతికొడుకు మయుఁడు గూఁతురును దానును నుండఁగాఁ జూచి, "ఓయీ! నీ వెవ్వఁడవు? ఒక్కఁడవును నిర్మానుష్యమృగమైన యీవనమునం దీమృగాక్షితో నెందుల కున్నావు?" అని యడుగఁగా, నాదానవుఁడు నితో మయుఁ డిట్లనియె: "అయ్యా! నాసంగతి యంతయుఁ జెప్పెద నాలకింపుము. హేమ యనునచ్చర యొకతె యుండెడిది. దానిని నీవును వినియే యుం దువు. దేవేంద్రునకు శచీదేవినింబలె నాకు దానిని దేవత లిచ్చిరి. నాయనా! నేను దానియం దాసక్తుఁడనై యైదువందలసంవత్సరములుంటిని. అది యిప్పటికిఁ బదునాలుగుసంవత్సరములకు ముందు దైవతకార్యము చేతఁ బోయినది. నే నాహేమకొఱకు మాయచేతను వజ్రవైదూర్యాది రత్నములచే విచిత్రమైన బంగారువికారమగు పట్టణ మొకటి నిర్మించితిని. నేను దానివియోగముచేత దీనుఁడ నయి యాపట్టణమునందే మిక్కిలి దుఃఖించుచు నివసించుచుంటిని. ఆపట్టణమునుండి దీనిం దీసికొని యీవన మునకు వచ్చితిని. ఇది నాకూఁతురు. ఆహేమాసుందరిగర్భమునుండి పుట్టినది. దీనికిఁ దగినమగని వెదకుటకై దీనితోఁ గూడ బయలుదేఱితిని. నాయనా! మానమును మర్యాదను గాపాడుకొందమను కోరిక గలవారికిఁ గన్యాపితృత్వము దుఃఖకరముగదా! కన్య రెండువంశములను నిత్యమును సంశయమం దుంచి యుండును గదా! నా కాహేమయను భార్యయం దిద్దఱుకొడుకులు గూడఁ బుట్టిరి. పెద్దవానిపేరు మాయావి. రెండవ

వానిపేరు దుందుభి. నీవడిగితివి గనుక నావృత్తాంతమంతయుఁ జెప్పితిని. నాయనా! నీ వెవరో నే నెట్లు తెలిసికోఁగలను?" అని యామయుఁ డడుగఁగా, వినయముతో నారావణుఁడిట్లనియె: "నేను బులస్త్యబ్రహ్మకుమారుఁడు మూఁడవ బ్రహ్మయగు విశ్రవోమునికి సుతుఁడను. నాపేరు దశగ్రీవుఁడు." అని యిట్లు తనవృత్తాంతమును రావణుఁడు చెప్పఁగానే విని రావణుని మహారి తనయునిగాఁ దెలిసికొని మయుఁడు చాలసంతోషించి యతనికిఁ దన కూఁతు నిచ్చుట కిష్టపడెను. వెంటనే యచ్చటనే యా మయుఁడు తనకూఁతుకరము నతనికరముచే గ్రహింపఁజేసి యప్పుడు నవ్వుచు రాక్షసేంద్రుఁడగు నారావణునితో నిట్లనియె: "రాక్షసరాజా! ఇది నాకూఁతురు. హేమగర్భమునుండి పుట్టినది. కన్యక. దీనిపేరు మందోదరి. దీనిని భార్యగా గ్రహింపవలయును."

శ్రీరామా! ఇట్లు మయుఁడు ప్రార్థింపఁగానే "మంచిది" యని రావ ణుఁ డంగీకరించెను. అచ్చటనే యగ్నిని బ్రజ్వలింపఁజేసి యగ్ని సాక్షిగాఁ బాణిగ్రహణమహోత్సవము జరిగించెను. ఆమయుఁడు తపోధనునివలన శాపవృత్తాంతము విన్నవాఁడై యతనిది బ్రహ్మవంశ మని తెలిసికొనియే తనకూఁతు నిచ్చి పెండ్లిచేసెను. మఱియు నమోఘమును అత్యద్భు తమును నగుతనశక్తిని గూడ నిచ్చెను. ఆశక్తి నాతఁడు మిక్కిలి తపస్సు చేసి సంపాదించెను. దానిచేతనే రావణుఁడు మనలక్ష్మణుని గొట్టినవాఁడు. లంకేశ్వరుఁడఁగు రావణుఁ డీరీతిగా భార్యను స్వీకరించి యామెతోఁగూడ లంకకుఁ బోయి తమ్ములపెండ్లిసంగతి యాలోచించెను. వైరోచనుని మనుమరాలు వజ్రజ్వాల యను దానిని బెద్దతమ్ముఁ డగు కుంభకర్ణునకు భార్యనుగా నేర్పాటు చేసెను. మహత్తుఁడును, గంధర్వరాజును నగు శైలూషుఁడను నతనికూఁతును సరమ యనుదానిని విభీషణునకుఁ బెండ్లి చేసెను. ఆధర్మాత్మునకుఁ దగిన ధర్మజ్ఞురాలే భార్యగా దొరకినది. రామా! ఆమె మానసమను సరస్సునొయొక్క యొడ్డునఁ బుట్టినది. ఆమా నససరస్సు వర్షర్తువుననే వృద్ధి పొందినది. ఆకన్నియతల్లి "సరో మా వర్ధయస్వ = సరోవరమా వృద్ధిని బొందకుము" అని స్నేహావశమున నాక్రందించినది. అక్కతమున నామెకు సరమ యని పేరు గలిగినది. ఈరీతిగా ముగ్గురును వివాహములు చేసికొని, గంధర్వులు నందనవన ములోఁ గ్రీడించునట్లు లంకలోఁ దమతమభార్యలతోఁ గ్రీడించుచుండిరి.

ఇట్లుండగా రావణునిభార్య మందోదరి మేఘనాదుని గన్నది. రామా! వాడే సుమా మాయంపజలుచేతకు నింద్రజిత్తని చెప్పబడుచుండెడివాడు. ఆరావణునికొడుకు పుట్టినతోడనే యుఱుమువలె నేడ్చెను. ఆదేవేళపుతో లంకాపట్టణ మంతయు జడ మయిపోయినది. అందుచేతను పండ్రి వానికి మేఘనాదుడని నామకరణము చేసెను. రామా! ఆకొడుకు రావణుని యంతఃపురములో సుత్తమస్త్రీలచే రక్షింపబడుచుండ గక్షులచేగప్పబడిన యగ్నివలె వృద్ధి నొందుచుండెను. ఆకొడుకువలన రావణునకును మందోదరికిని గలిగినసంతోష మింతింతయని చెప్పవలనుగాదు. అపత్యస్నేహ మట్టిది గదా!

13-వ సర్గము

కుబేరుని సౌభ్రాత్రము

పిమ్మట మఱికొన్నాళ్లకు బ్రహ్మచేతను వరముగా నియ్యబడిన నిద్రాదేవి రూపమును ధరించినచ్చి యాకుంభకర్ణు నావహించినది. అప్పుడు సభలోఁ గూర్చుండియున్న యన్నతోఁ గుంభకర్ణుఁ డిట్లనియె: "అన్నా! నన్ను నిద్ర బాధించుచున్నది. కావున నేను బరుండుటకుఁ దగినయిల్లేర్పాటు చేయవలయును." అను కుంభకర్ణునిమాటలు విని రావణుఁడు వెంటనే శిల్పుల రాజ్ఞాపించెను. ఇట్లు రాక్షసరాజుచే నాజ్ఞాపింపఁబడిన వారై యాశిల్పులు విశ్వకర్మవలెనే, యోజనము విస్తీర్ణమును నంతకు రెండురెట్లు పొడవును గలిగి శుభ్రమయినదియుఁ జూడఁదగినదియు నేవిధమయిన బాధయులేనిదియు స్ఫాటిక స్తంభములచేతను బంగారు చిత్రములచేతను ప్రకాశించునదియు వైదూర్యమణులచేఁ జేయంబడిన సోపానములు గలదియుఁ జిలుగుఁటలతో నలంకరింపఁబడినదియు దంతపుఁ దోరణములచేఁ బొందిక చేయఁబడినదియు వజ్రములచేతను స్ఫటికముల చేతను గట్టఁబడిన యరుగులు గలదియు మనస్సును హరింపఁదగినదియు సమస్తవిధములచేతను సుఖకరమైనదియుఁ బవిత్రమైన మేరుపర్వతపు గుహవలె నుండునదియు నగు నొకయింటిని సిద్ధము చేసిరి. ఆయింటిలో మహాబలుఁడగు కుంభకర్ణుఁడు నిద్రాధీనుఁడై యనేకములగు వేలసంవత్సరములు నిద్రపోయెను. ఇట్లు తమ్ముఁడగు కుంభకర్ణుఁడు నిద్రావశం వదుఁడై యుండఁగా దశాననుఁడు దేవతలను, ఋషులను, యక్షులను,

గంధర్వులను నిరంకుశముగా బాధింప మొదలిడెను. నందనవనము మొదలగు దివ్యోద్యానములకుఁ బోయి మిక్కిలి కోపించి వానిని విఱచి వై చెను. నదులను గజరాజు కలఁచివై చినట్లు కలఁచివై చుచుఁ గ్రీడించుచు చెట్లను గాలివలెఁ బెల్లగిల్లఁజేయుచు నగములను వజ్రమువలెఁ గొట్టుచు ధ్వంసముచేయుచుండెను.

అప్పుడు ధర్మజ్ఞుఁడును ధనేశ్వరుఁడును నగువై శ్రవణుఁడు దశగ్రీవుఁ డట్టివ్యాపారముగలవాఁడయి యుండుటను దెలిసికొని తనవంశమున కనురూపమయిన వృత్తములను సంస్మరించి తనసోఁదరత్వమును జూపించుటకై దశగ్రీవునకు హితము బోధింప నెంచి లంకలోనికి దూతను బంపెను. ఆదూత లంకకుఁ బోయి ముందుగా విభీషణునిఁ గలిసికొనెను. ఆవిభీషణుఁడు ధర్మముగా నాదూతను గౌరవించి వచ్చిన కార్య మడిగెను. మఱియు నన్నయగు కుబేరునియొక్కయు జ్ఞాతులయొక్కయు కుశలము నడిగెను. తదనంతర సభలోఁ గూర్చుండియున్న దశగ్రీవుని దర్శనము చేయించెను. ఆదూత సభలోఁ దనతేజస్సుచే దేదీప్యమానుఁడై యున్న రాక్షసరాజును రావణునిజూచి గౌరవపూర్వకముగా జయస్తుతులు చేసి ముహూర్తకాలమూరక కూర్చుండెను. సభలో వరాస్తరణశోభితమైన యుత్తమపర్యంకమునందుఁ గూర్చుండి యున్న రావణునిజూచి దూత యిట్లనియె.

మహావీరుఁడవగు నో రాక్షసేంద్రా! మీవంశమునకును నడవడికిని సదృశముగా మీయన్నయగు కుబేరుఁడు నీకుఁజెప్పుమని చెప్పిపంపిన మాటలు మనవిచేయుచున్నాను; జిత్తగింపుము. "తమ్ముఁడా! ఇంతవఱకుఁ జరిత్రను సంగ్రహించితివి చాలును. ఇటుపయిని వీలగునేని సాధుమార్గమునం దుండుట మంచిది. నీవు నందనవనమును బాడుచేసితివి. నేను గన్నులారఁ జూచితిని. ఋషులను జంపితి వని నేను వినియుంటిని. రాజా! నీవలన దుఃఖపడుచుండు దేవతలు ప్రతిక్రియకై చేయునేర్పాట్లు నేను వినియుంటిని. రాక్షసాధిపా! నీవనేకపర్యాయములు నన్ను నిరాకరించితివి. నీయందుఁ బ్రీతిగల బంధువులయెడ బాలభావమున నపరాధివయితివి. నేను రుద్రసంబంధమైన వ్రతము నవలంబించి నియమముతో నియమింపఁబడిన యింద్రియములు గలవాఁడనై ధర్మము నుపాసించుచుండుటకుఁగా హిమవత్పర్వతము మీఁదికిఁ బోయియుంటిని. అచ్చట

నేను పార్వతితో గూడియున్న యీశ్వరుని జూచితిని. వృత్తాంతముగా నాయెడమకన్ను దేవియందుఁ బ్రసరించినది. "ఈమె యెవరు చెప్పుమా యింతసుందరమూర్తి?"యని మూచితిని గాని, మఱియొక పరమోద్దేశముతోఁ జూచినవాఁడను గాను. ఆమె నిరుపమానమైన రూపమును ధరించిన పుత్రాణి. ఆదేవి తన దివ్యమయిన ప్రభావముచేత నాయెడమకంటిని దహించినది. దీపము ధూళి పడి ధ్వంసమయినట్లు కంటిలోనిపాప పింగళ వర్ణమైపోయినది. తదుపరి నే నచ్చటనుండి విచ్ఛిన్నమగు నాకొండ యొక్క మఱియొకతటమునకుఁ బోయి యొనరించిన వందలసంవత్సరములు మహావ్రత మవలంబించితిని. నానియమము పూర్తికాఁగానే యీశ్వరుఁడు సంతోషించి "నాయనా! నీవు దేవిహాసమును జూచుటవలన నీకన్ను పింగళవర్ణమును బొందినది. ఇపుడు నీవు చేసినతపస్సునకు నేను సంతోషించితిని. ఈవ్రతమును వెనుక నే నవలంబించితిని. ఇపుడు నీవు చేయఁగలిగితివి. ఇటువంటివ్రతము పూర్తి చేయఁగలవాఁడింకనొకరుఁ డుండఁబోఁడు. దుష్కరమగు నీవ్రతమును నేనే మొట్టమొదటఁ గని పట్టితిని. కనుక నిటుపయిని నాతోఁ జెల్మిచేసి యుండుము. తపస్సుచేతను జయమును పొందిన నీవు నాకు స్నేహితుఁడవై యుండుము. దేవి నీయెడమకన్ను తనదివ్యప్రభావముచేత దహించినది గనుక నీకిటుపయిని శాశ్వతముగా నేకాక్షిపింగళుఁ డనుపేరు లోకములయందుఁ బ్రసిద్ధ మగును." అని సంతోషపూర్వకముగా నీశ్వరుఁ డనెను. ఈరీతిగా నాదేవదేవునితో సఖ్యమును సంపాదించుకొని యాయన యాజ్ఞవలన నింటికి వచ్చి నీవు చేయుపాపపుఁబను లన్నియు వింటిని. కావున నాయనా! వంశమునకు నింద గలిగించు నిట్టియధర్మసంబంధము నుండి మనస్సును మరలించుకొమ్ము. ఋషులు దేవతలు మొదలగువా రందఱును నేకమయి నీచావున కుపాయ మాలోచించుచున్నట్లు వినవచ్చినది.

ఇట్లు కుబేరునిమాటలుగా దూత చెప్పఁగా విని, దశగ్రీవుఁడు కోపించి కన్ను లెఱ్ఱఁజేసికొని హస్తములను జఱిచి పండ్లు పటపటగొఱికి "ఓరీ దూతా! నీవుప్రేలినమాటలయర్థముఁ దెలిసికొంటిని. నీవు నుండవు; నిన్నుఁబంపిన యానాభ్రాతయునుండఁడు. ధనేశ్వరుఁడు నాకు బోధించునది హితమునుగాదు. మూఢా! శివునితోఁ జెలిమిని నాకు వినిపించితివి. ఆమాట యేమాత్రమును మన్నింపఁదగినదికాదు. దూతా! యింత

వఱకును జ్యేష్ఠుఁడు గురుసమానుఁ డని యాలోచించి చంపఁగూడదని మన్నించి యున్నాను. ఇపుడు నీవు చెప్పిన యాతని మాటలు వినిన పిదప నేను నాబాహాబలము నాశ్రయించి మూఁడులోకములను జయింప నిశ్చయించితిని. ఒక్కయాతని కారణమున నలుగురులోకపాలకులను జంపి మృత్యువున కప్పగించెదను" అని చెప్పి రావణుఁడు వెంటనే యాదూతను గత్తితో నఱికివైచి వానిశరీరమును దుర్ధర్షులగు రాక్షసులను దినుఁ డని యాజ్ఞాపించెను. తరువాతఁ బ్రయాణ మంగళాశీర్వాదములనుబడసినవాఁడై రథమెక్కి మూఁడులోకములును జయించుకోరికతో బయలుదేఱి ముందుగాఁ గుబేరునిమీఁదికిఁ బోయెను.

14-వ సర్గము

రావణుఁ డన్నపై దాడి వెడలుట

తరువాత నారావణుఁడు బలగర్వితులును యుద్ధమునందుఁ గోరిక గలవారును నగు మహోదరుఁడు ప్రహస్తుఁడు మారీచుఁడు శుకుఁడు సారణుఁడు ధూమ్రాక్షుఁడు నను నాలుగురుమంత్రులతోడను గూడిన వాఁడై, కోపముచేత లోకములను దహించువానివలె బయలుదేఱి పట్టణములను నదులను కొండలను వనములను ఉపవనములను దాఁటి ముహూర్తకాలములోఁ గైలాసపర్వతమును జేరెను. ఆకొండమీఁదను యుద్ధసన్నద్ధుఁడై మంత్రులతోఁగూడి కూర్చుండియున్న రావణుని జూచి వాని యెదుట నిలువఁబడఁ జాలక యక్షులు వీఁడు తమరాజగు కుబేరునకుఁ దమ్ముఁడన్న సంగతి దెలిసికొని కుబేరుఁ డున్న చోటికిఁ బోయి రావణునివ్యాపారమంతయుఁ గుబేరునితో విన్నవించిరి. వెంటనే కుబేరుఁడు తనవారిని యుద్ధమునకుఁ బొండని సెలవిచ్చెను. ఇట్లను జ్ఞాతులై సంతోషించుచు యక్షులు యుద్ధమునకు సన్నద్ధులయిరి. తరువాతను నైఋతరాజగు కుబేరునిసైన్యము పొంగుచున్న సముద్రమువలె సంక్షోభించినదై పర్వతమును సంచలింపఁజేయునా యని తోఁచినది. తరువాతను యక్షులకును రాక్షసులకును సంకులముగా యుద్ధము జరిగినది. రావణునిమంత్రులు చాలఁ బీడింపఁబడిరి. రావణుఁ డట్టియక్షసైన్యమును జూచి విశేషముగా హర్షనాదములు చేయుచుఁ గోపముతోఁ నెదురుకొనెను. ఘోరవిక్రములగు నారావణునిమంత్రులలోక్కఁ,

డొక్కఁడు వేయేసిమంది యక్షులతో యుద్ధము చేసెను. తరువాతను గదలచేతను, ముసలములచేతను, కత్తులచేతను, శక్తులచేతను, తోమరములచేతను కొట్టఁబడుచునే రావణుఁ డాయక్షసైన్యములోఁ బ్రవేశించెను. ఇట్లు ప్రవేశించి యాపిడి తెరుగకుండఁ గొట్టఁబడుచు వర్షించు మేఘములవలె బాణములను విడుచునాయక్షులచే నడికట్టఁబడెను. ఎంత వర్షించినను పర్వతము చలింపనట్లు యక్షు లెంతగాఁ గొట్టుచున్నను రావణుఁడు వ్యథపడఁడాయెను. తరువాత దుర్ధర్షుఁడగు నారావణుఁడు కాలదండమువంటి గద పట్టుకొని యక్షసైన్యమును యమునియింటికిఁ బంపఁ మొదలిడెను. ఆరావణుఁ డెండుకట్టెలను ఎండుగడ్డిని వాయు ప్రేరితుఁడైన యగ్ని దహించినట్లు యక్షసైన్యముఁ దహించెను. మహోదరుఁడు శుకుఁడు మొదలగు రావణునిమంత్రులు చావఁగా మిగిలియున్న యక్షసైన్యమును గాలి మేఘములను బరువెత్తించినట్లు పరువెత్తించిరి. కొందఱు యక్షులు చచ్చియు నలిగియు నాయుర్ధభూమిలోనే పడిపోయిరి. మఱికొందఱు తీక్ష్ణములయిన తమదంతములచేఁ బెదవులను గఱిచు కొనుచుఁబడిపోయిరి. మఱికొందఱు మిక్కిలి యలసి యొకరి నొకరు గౌఁగిలించుకొని చేతులలోనుండి జాఱిపోయిన యస్త్రముల నెఱుంగక పడిపోయిరి. మఱికొందఱు నీటివేగముచేఁ గూలెడు నదులఁదరులవలెఁ గూలిపోయిరి. చచ్చి స్వర్గమునకుఁ బోవువారిచేతను భూమిపైయుద్ధము చేయువారిచేతను యుద్ధమునుజూచు ఋషులు మొదలగువారిచేతను ఆక సమున నెచ్చటఁజూచినను జెఱపిలేకుండనున్నది. మహాబలులగు యక్షులు భగ్నులై పన్నసంగతి విని కుబేరుఁడు మరల మఱికొందఱు యక్షులను యుద్ధమునకుఁ బంపెను. శ్రీరామా! ఇంతలో సంమోహకంటకుఁ డను పేరుగల యక్షుఁడు విస్తారమైన బల వాహనములు గలవాఁడయి వచ్చి విష్ణుమూర్తివలెనే చక్రముచే మారీచునిఁ గొట్టెను. ఆడెబ్బచే వాఁడు పుణ్యము క్షీణించినవాఁడు స్వర్గమునుండి పడినవడువున నాకొండమీఁది నుండి క్రిందఁబడెను. ఇట్లు క్రిందఁబడి కొంతసేపటికిఁ దెలివిఁ దెచ్చుకొని లేచి యామారీచుఁడు కొంచెమునేపు విశ్రమించి వచ్చి యాయక్షునితో యుద్ధము సేయఁగా, నిలువఁబడఁజాలక యాయక్షుఁడు పారిపోయెను. తరువాతను బంగారుచేఁ జిత్రింపఁబడినదియు వైదూర్యమాణిక్యము లచేఁ బొదుగఁబడినదియు ద్వారపాలకులకు హద్దుగా నేరుపాటు చేయఁ

బడినదియు నగు తోరణము నొద్దకు రావణుఁడు రాఁగా, సూర్యభానుఁ డనువేఁగలయక్షుఁ డాద్వారమునొద్దనుండువాఁడు రావణుని లోపలకుఁ బోకుండ నడ్డెను. ఇట్లాద్వారపాలుఁ డడ్డంచున్నను నిలువక రావణుఁడు లోపలఁ బ్రవేశించుచుండఁగ చూచి యాయక్షుఁడు తోరణమును బెల్లగించి చానిచేత నారావణుని గొట్టెను. అప్పు డాపెబ్బ తిని రావణుఁడు శక్తమును గ్రక్కుచు నైకాపథాతువులను స్రవించు కొండవలెఁ బ్రకాశించెను. అట్లు కొండశిఖరమువంటి తోరణముచేతఁ గొట్టఁబడినను బ్రహ్మ యిచ్చినవరము ప్రభావమువలన వీరుఁడగు రావణుఁడు చావక, మరలఁ దా నాతోరణముతోనే పట్టి యాయక్షుని గొట్టఁగా వాఁడు భస్మీకృతశరీరుఁడై కానరాకపోయెను. తరువాత నాయక్షు లంబఅను రావణునిపరాక్రమమును జూచి నిలువలేక భీతులై తమయాయుధముల నాయుద్ధభూమిలోనే విడిచిపెట్టి శాంతమును బొందినవారై తెల్లఁబోయిన మొగములు గలవారై పాఱిపోయి నదులలోను కొండలగుహలలోను ప్రవేశించిరి.

15-వ సర్గము

యక్ష రాక్షసుల యుద్ధము

తరువాత యుద్ధమునుండి వేలకొలఁది యక్షులు పాఱిపోయి రన్నసంగతి విని కుబేరుఁడు మహాయక్షుఁ డగు మాణిభద్రుని జూచి యిట్లనియె: "ఓయీ యక్షశ్రేష్ఠుఁడా! దుర్వృత్తిగలవాఁడును, పాపాత్ముఁడును నగు రావణుని జంపుము. యుద్ధవికారులును మహావీరులును నగు యక్షులకు దిక్కుగమ్ము." అని యిట్లు చెప్పఁగానే మహాబాహుఁడును సుదుర్జయుఁడును నగు మాణిభద్రుఁడు నాలుగువేలమంది యక్షులతోఁ గూడినవాఁడై రాక్షసులతో యుద్ధముచేయ మొదలిడెను. ఆయక్షులప్పుడు గదలు, ముసలములు, ప్రాసములు, శక్తులు, తోమరములు, ముద్గరములు మొద లయినయాయుధములతోఁ గొట్టుచున్న వారై రాక్షసులను బరుగెత్తించిరి. మఱియు వారు డేగలవలె లఘుగతిగలవారై దొమ్మియుద్ధము చేయుచుండిరి. మిమ్ములను బ్రాణములతో విడువ మని గట్టిగాఁ గేకలువైచి చెప్పుచుండిరి. తరువాతను గంధర్వులతోఁ గూడినదేవతలు బ్రహ్మవాదులగు మునులు మొదలగువా రాదో

మియుద్ధము చూచి మిక్కిలి విస్మయమును బొందెను. అప్పుడు ప్రహస్తుడొక్కటక్కుమంచియక్షులను జంపెను.మహోదరుడు డగుచు రాక్షసుల దొంకొక లక్షమంచిని జంపెను. మఱియు మూర్ఖుడు డగువాడు కోపించి తొప్పి పాటులో మిగత రెండులక్షలమంచి యక్షులను జంపెను. ఇమ్మాయకు లగు యక్షులుచేయు యుద్ధ మెక్కువ? రాక్షసులు చేయు యుద్ధ మెక్కువ? పుణ్యవాక్పుత్రుడగు స్త్రీరామచంద్రా! కావున యుద్ధములో రాక్షసులు ఓడికి లయిపోయిరి. అప్పుడు ధూమ్రాక్షుడను కోపముతో వచ్చి మాణిభద్రుని గుంపెకమీదమునలముతోగొట్టెను; గాని యతడు మాపెబ్బకుడ గనపించినవాడుం గాడు. తరువాతను మాణిభద్రుడు గనను గీడు గుడు ప్రెప్పి ధూమ్రాక్షుని నెత్తిమీదవగొట్టుగా, వాడు వికలేంద్రియుండై యమాపెబ్బతోనే క్రియడబడిపోయెను. అట్లు పెబ్బడిని రక్షము గాలుచుండుగా ధూమ్రాక్షుడు క్రియడబడిపోవుట చూచి రావణుడు మాణిభద్రునిమీదికిం బకుగొత్తెను. యుద్ధక్షేత్రము డగు మాణిభద్రుడు కోపించి తనమీదికి వచ్చుచున్న రావణుని మూడు శక్తులతోడ గొట్టెను. అట్లు పెబ్బలు దిని రావణుడు మాణిభద్రునికిరీటమునుమీదవగొట్టెను. వాడు కొట్టిన యమాపెబ్బచేత నతనికిరీటము ప్రక్కకుం దిరిగిపోయినది; యుద్ధము చేయుచున్న యామాణిభద్రుం డించుకయేసిగ్గునను గనమునొందక నిలువ బడెను. అది యెంద లాయుక్షుడు పార్శ్వవాళి యని ప్రసిద్ధి నొందెను. ఆయుక్షుడు నిముఖుడు కాగానే యాపర్వతమునీద గొప్ప కలకల ధ్వని పుట్టినది.

తరువాతను శుక్రుడు ప్రోష్ఠపదుడను ననుమంత్రులతోడను, పద్మశంఖనిధుల యధిదేవతలతోడను గూడియున్న వాడై గవ పట్టుకొని కుబేరుడు దూరమునుండి చూచెను. అంత నాకుబేరుడు శాపవశమున గౌరవముపోయియున్న తమ్ముని రావణుని జూచి బుద్ధిమంతుడు గనుక బ్రహ్మవంశమునకుం దగినట్లుగా నిట్లనియె: "ఓరి దుర్మతీ! నే నెంత వారించినను నామాటలు లక్ష్యము సేయకుండ నుంటివి. తరువాతను నీవు దీనికిం దగినఫలమునుబొంది నరకములో నున్నప్పుడు దెలిసికొందువు గాక! ఏమర్బుద్ధి యజ్ఞానమువలన విషముద్రావి తెలిసికొనజాలడో, వాడు దానిపరిణామమువలన దానిఫలము ననుభవించి తెలిసికొనును.

నీవు దుష్కార్యముల నాచరించుచు నీయజ్ఞానమును దెలిసికొనలేకున్న కారణమున నీకు దేవత లెట్టిమేలును దలంపరు. ఎవఁడు తల్లినిగాని, తండ్రినిగాని, యాచార్యునిగాని యవమానించునో వాఁడు దానికిఁ దగినఫలమును యమునియింటికి వెళ్లినప్పుడు తప్పక పొందును. ఎవఁడు మూర్ఖుఁడై యశాశ్వతమైన శరీరముండఁగనే తపస్సు చేయకుండునో వాఁడు చచ్చినవెనుకఁ దనకుఁ దటస్థించిన యధమగతికిఁ బశ్చాత్తాపమును బొందకపోఁడు. ధర్మమార్గమున సంచరించువానికి రాజ్యము, ధనము, సౌఖ్యము మొదలగునవి చేకూఁఁును. అధర్మమార్గమున సంచరించు వానికి దుఃఖముతప్ప వేఱొండు లేదు. కావున సుఖాదులకై సదా ధర్మ మాచరించవలయును. పాపపుఁబనులుచేయరాదు. పాపమునకు దుఃఖము దక్క వేఱుఫలము రాదు. ఆదుఃఖమును బానే యనుభవించితీఱును. కావున మూఢుఁడు తనహానికొఱకే పాపము నార్జించుకొనును. బుద్ధి హీనుఁడగు నేపురుషునకును దనంతటనే శుభమతి గలుగఁబోదు. తానెట్టి కర్మము నాచరించునో యట్టిఫలమునే యనుభవించును. లోకములోని పుణ్యాత్ములు పుణ్యకర్మములచేతనే దానికి ఫలముగా మంచిబుద్ధిని, రూప మును, బలమును, ధనమును, పుత్రులను, మహత్త్వమును బొందుచుం దురు. నీబుద్ధి యిట్టిదుష్కార్యములో నున్నది గనుక నీవు తప్పక నరకమునకుఁ బోదువు. నీవు మొత్తముమీఁద దుష్కార్యులలోనే చేర్వఁదగినవాఁడ వని నిర్ణయించుకొంటిని. కావున నీతో మాటలాడుటగూడఁ దగదు."

కుబేరుఁ డిట్లు చెప్పఁగానే మారీచుఁడు మొదలగు రావణుని మంత్రులందఱును విముఖులై పాఱిపోయిరి. తరువాతను దశగ్రీవుఁడు మహత్తుఁడగు నాకుబేరునిచే గదతో నెత్తిమీఁదఁ గొట్టఁబడెనుగాని నిలువఁబడినచోటునుండి కదలలేదు. తరువాతను రామా! వారిఱఁదును బరస్పరమును గొట్టుకొనుచు వికలేంద్రియులునుగాలేదు; అలసతనుబొంద లేదు; పట్టుపల మొదలే విడువరైరి. అప్పుడు కుబేరుఁడు రావణునిపై నాగ్నేయాస్త్రమును బ్రయోగించెను. రాక్షసేంద్రుఁడగు రావణుఁడు వా రుణాస్త్రముతో దానిని వారించెను. తరువాతను రావణుఁడు రాక్షస మాయ నవలంబించి వందలకొలఁది వేలకొలఁది రూపములఁ జూపించెను. దశాననుఁ డొకప్పుడు పెద్దపులివలెను, వరాహమువలెను, జీమూతము వలెను, మఱొకప్పుడు పర్వతమువలెను, సముద్రమువలెను, వేఱొకప్పుడు

చెట్టువలెను, యక్షునివలెను, రాక్షసునివలెను నగపడుచుండెను. ఈరీతిగా బహురూపములు మాత్రమే యగపడుచుండెడివి కాని రావణుడు మాత్ర మగపడుట లేదు. తరువాత నాపశ్చాత్తునుడు, రామా! గొప్పయస్త్రమును బట్టుకొనియు, గొప్ప గదను గిరగిరత్రిప్పుచు నాకుబే రుని నెత్తిమీదను గొట్టెను. ఈరీతిగా నాకుబేరుడు రావణునిచేత గొట్టంబడి వికలేంద్రియుడై రక్తముచే దడిసినవాడై మొదలునఱికిన యశోకవృక్షమువలె భూమిపై బడిపోయెను.

తరువాతను బ్రహ్మాపెనిధుల కధిదేవతలువచ్చి యాకుబేరుని నందన వనమునకుఁ గొనిపోయి యచ్చట నతని నోదార్చుచుండిరి. ఇచ్చట రాక్ష సేంద్రుడగు రావణుడు కుబేరుని జయించి సంతుష్టాంతరంగుడై యతనిని జయించినందులకుఁ జిహ్నముగా నతనిపుష్పకవిమానము నపహరించెను. బంగారు స్తంభములు గలదియు, వైదూర్యమణులచేఁ గట్టంబడిన తోరణములు గలదియు, ముత్యములజాలకములచేనలంకరింపఁ బడినదియు, కోరినకోరికల నెల్ల నిచ్చునదియు, మనోవేగముగలదియు, కామగమనము గలదియు, కామరూపముగలదియు, ఆకసమునఁ బోవఁదగి నదియు, మణులచేతను బంగారుచేతను నిర్మింపఁబడిన సోపానములు గల దియు, పుటము వేసిన బంగారుతోఁ చేయఁబడిన యరుగులుగలదియు, దేవతలను మోయునదియు, శ్రమమును బొందింప శక్యము గానిదియు, నెల్లప్పుడును జూపులకును మనస్సునకును సుఖమును గలిగించునదియు, మిక్కిలి యాశ్చర్యమును గలిగించునదియు, ననేకచిత్రవిచిత్రములైన రచ నలు గలదియు, బ్రహ్మదేవునిచే నిర్మింపఁబడినదియు, సర్వకామములతోడ ను నిర్మింపఁబడినదియు, మనోహరమైనదియు, నిరుపమానమైనదియు నంత శీతమును నంతయుష్ణమును గాక సర్వఋతువులయందును సుఖకరముగా నుండునదియు, శుభకరమైనదియుఁ, దనపరాక్రమముచేజయించి స్వాధీనము చేసికోఁబడినదియు నగు నాపుష్పకవిమాన మెక్కి పరోపేక్షకముచే దుర్మతి యగు నారావణుఁడు మూఁడులోకములను జయించినట్లు తలంచుచుఁ గుబేరుని జయించి కైలాసమునుండి దిగెను. ప్రతాపవంతుఁడును విమలము లైన కిరీటములును హారములును గలవాఁడును నగు నారావణుఁడు తన తేజస్సుచేత విపులమైన జయమును బొంది, గొప్పది యగు నావిమానము పైనుండి వేదికయందలి యగ్నివలె వెలుఁగుచుండెను.

16-వ సర్గము

రావణుఁడు కైలాసమెత్తుట

రామా! ఇట్లు రాక్షసాధిపతియగు రావణుఁ డన్నయగు కుబేరుని జయించి కుమారస్వామి పుట్టినస్థలమగు శరవణమునకుఁ బోయెను. అట్లు పోయి కిరణములసమూహముచే నావరింపఁబడి రెండవసూర్యునివలె వెలుఁగుచున్న బంగారువికారమైన గొప్పతెల్లువనమును జూచెను. అతఁడు రమ్యమయిన వనములుగల యొకానొక పర్వతము నెక్కి యక్కడనుండి పుష్పకవిమానము నిలువఁబడిపోవుట చూచెను. అట్లు కదలక నిలువఁబడిపోవుట చూచి "కామగమనముగల యీవిమాన మెందులకు నిలువఁబడిపోయినది? అని తనమంత్రులతో నాలోచించెను. ఈవిమానము నాయిష్టప్రకారముగా నెందులకుఁ బోవకుండనున్నది? ఈపర్వతము మీఁద నెవ్వఁడయినను నుండి యిట్లు చేయుచున్నాఁడా?" అని రావణుఁడనుచుండఁగా బుద్ధిమంతుఁడగు మారీచుఁడు లేచి యిట్లనియె: "రాజా! ఈపుష్పక మిచ్చటినుండి కదలకయుండుటకుఁ గారణ మేదియో నుండఁబోలును. ఇది కుబేరునివాహనముగాని యితరులది గాదు. ఒకవేళ నతనిని దక్కఁ దక్కినవారిని మోయదేమో? కావుననే కుబేరుఁడు లేకుండుటచే నిది చలనము మాని నిలువఁబడిపోయినది." అని యిట్లు మారీచుఁడు చెప్పుచుండఁగానే కరాళుఁడును, కృష్ణపింగళుఁడును, వామనుఁడును, వికటుఁడును, ముండియు, వంగిన భుజములు గలవాఁడును, బలవంతుఁడును, శివభగవానుని పార్శ్వచరుఁడునగు నంది వచ్చి రావణునితో నిశ్శంకముగా నిట్లనియె: "దశగ్రీవా! ఇక్కడనుండి మరలిపొమ్ము. ఈపర్వతముపైని శంకరుఁడు క్రీడించుచున్నవాఁడు. సుపర్ణులు, నాగులు, యక్షులు, దేవతలు, గంధర్వులు మొదలగు నేభూతములకును నీపర్వత మగమ్యముగఁ జేయఁబడినది. ఓరిదుర్బుద్ధీ! నీవిచ్చటనుండి మరలిపోకుందువేని వినాశమును బొందఁగలవు."

అనియిట్లు చెప్పిన నందిమాటలు విని కోపమువలనఁ గదలుచున్న కుండలములు గలవాఁడై కన్ను లెఱ్ఱఁజేసికొని పుష్పకవిమానము నుండి దిగి, యారావణుఁడు "ఎవఁడా శంకరుఁడు" అని వెంటనే కొండయడుగునకు వచ్చెను. వచ్చి యచ్చట శివునికి సమీపముగానే యున్న నందిని

జూచెను. ఆనంది జాజ్వల్యమానుఁడై చేతితో శూలము పట్టుకొని రెండవశంకరునివలె నుండెను. ఆరాక్షసుఁడు వానరముఖుఁడగు నానంది నవమానపఱిచి నీటితో నిండియున్న మేఘము గర్జించినట్లు పెద్దగవ్వ్యనవ్వెను. శంకరభగవానుని యవరశరీరమగు నానందిభగవానుఁడు కోపించి యచ్చోట నిలువఁబడియున్న రాక్షసుని రావణునిఁ జూచి యిట్లనియె: వఙ్ఞానా! వానరరూపుఁడనగు నన్నవమానించి పిడుగుపాటుతో సమానముగఁ జప్పుడగునట్లు నవ్వితివి; కావున నాతో సమానమైన రూపముగల వారును, మద్వీర్యముతో సమానమైన వీర్యముగలవారును, యుద్ధోన్మత్తులును, బలోద్రిక్తులును, వడగొండలవంటివారును, నఖములు వంపులును ఆయుధములుగాఁ గలవారును, క్రోధులును, వాయువేగమనోవేగములు గలవారును నగు వానరులు నీకుఁదముసు నిన్నును జంపుట కొఱకుఁ బుట్టఁగలరు. వారు ప్రబలమైన నీగర్వమును, నీయాటోపమును బోఁగొట్టుదురు. మఱియు నిన్ను మంత్రులతోడను బుత్రాదులతోడను యుద్ధములోఁ జంపఁగలరు. నిశాచరా! నేనే నిన్నిప్పుడు చంపఁగలను గాని చంపఁదగినవాఁడవు గాప్రు. ఇదివఱకు నీవు చేసిన చెడుకర్మముల చేతనే చచ్చియున్నావు." మహోత్సుఁడును స్వయంప్రకాశమానుఁడును నగు నంది యిట్లు చెప్పుచుండఁగా వేనవేలపుష్పములు వ్రాలినవి. అంతరిక్షమునుండి పుష్పవృష్టము గురిసినది. మహాబలుఁడగు నారావణుఁడు నందిచెప్పినమాటలు లక్ష్యముసేయకయే పర్వతముపర్గఱకుఁ బోయి యిట్లనియె: గోపతీ! నేను బోవుచుండఁగా నాపుష్పకముయొక్కగమన మాఁగిపోయినది గావున నే నిపు డీపర్వతమునే పెల్లగించెదను. నీయేలిక యగు భవ్రఁడే ప్రభావముచేత రాజువలె నిత్యమును క్రీడించుచుండెనో తెలిసికోవలసియున్నది. అతనికి భయంకరుఁడనగు నేను వచ్చియున్నానని తెలిసియుండలేదు గాఁబోలును!" రామా! ఇట్లు చెప్పి రావణుఁడు తనబాహులను క్రిందికిఁజొనిపి యాపర్వతమును మీఁది కెత్తమొదలిడెను. అప్పు డాపర్వతము కంపించినది. పర్వతచలనమువలన దానిపైనున్న ప్రమథులు పార్వతియుఁ గంపమునొందిరి. పార్వతి భయపడి వెంటనే మగనిఁ గౌగిలించుకొన్నది. తరువాతను దేవదేవుఁడగు శివుఁడు సంగతిని దెలిసికొని తనపాదాంగుష్ఠముచేత నాపర్వతమును లీలగాఁ గ్రిందికి నొక్కెను. ఆనొక్కుటవలనఁ గొండక్రిందను బడియున్న

రావణునియిరువదిచేతులును గానుగలోఁ బెట్టినచెఱకుగడలవలె నలిగి పోయినవి. అచ్చట నిలువఁబడి చూచుచున్న రావణునిమంత్రు లాశ్చర్య మును బొందిరి. రావణుఁడు రోషముచేతను భుజములబాధచేతను మూఁడులోకములును గంపమునొందునట్లు వెంటనే మొఱ్ఱిపెట్టుటకు మొద లిడెను. మానవు లాశబ్దముచే భీతినొందినవారై ప్రళయము దాపురిం చినదని తలఁచిరి. అప్పుడు దేవేంద్రుఁడు మొదలైనదేవతలు తమస్థాన ములనుండి చలనమును బొందిరి; సముద్రములు క్షోభించినవి. పర్వత ములు కదలినవి. యక్షులు, విద్యాధరులు, సిద్ధులు మొదలగువా రిది యేమని యాకులపాటొందిరి. తరువాత నతనిమంత్రు లిట్లు మొఱ్ఱిపెట్టు చున్న రావణుని జూచి యిట్లనిరి: "రాక్షసరాజా! నీలకంఠుఁడును, ఉమాపతియు నగుమహాదేవుని స్తుతించి సంతోషపెట్టుము. ఇపు డతనిని విడిచి వేఱు దిక్కు గనుపడదు. నమ్రుఁడవై స్తుతించుచు నతనినే శరణు పొందుము. దయాళుఁడగు శంకరుఁడు నీయం దనుగ్రహము గలవాఁ డగును." ఇట్లు మంత్రులు చెప్పఁగానే యారావణుఁడు నమస్కారపూర్వ కముగా సామములచేతను, వివిధములైన స్తోత్రములచేతను వృషభధ్వజుఁ డగు శివుని స్తుతించెను. ఇట్లు స్తుతిచేయుచు నేడుచుచు నుండఁగాఁ నొక్కవేయిసంవత్సరములు గడచినవి.

శ్రీరామా! తరువాతను గొండశిఖరమువైనున్న శివుఁడాతని స్తుతులకు సంతోషించి పాదాంగుష్ఠమును దీసివైచి రావణునితో నిట్లు నియె: "దశాననా! నీపరాక్రమమునకును, నీశౌండీర్యమునకును నీ స్తుతికిని నేను జాల సంతోషించితిని. కొండక్రిందను బడి నీచేతులు నలుగుచున్నప్పుడు నీచే విడువఁబడినధ్వని మూఁడులోకములను భయము పాలుచేసి పరుగులెత్తించినది; కనుక నీ వింటివైని రావణుఁడవని పేరు పడయఁగలవు. ఇటువైని దేవతలు, మనుష్యులు, యక్షులు, మఱియు నితరులు లోకరావణుఁడవగు నిన్ను రావణుఁ డనియే వ్యవహరించు చుందురు. పౌలస్త్యా! ఇటువైని నీయిష్టమైనదారిని బొమ్ము. నేను నీకనుజ్ఞ యిచ్చితిని." ఇట్లు శివుఁడు చెప్పినమాటలువిని యాయనతో రావణుఁ డిట్లనియె: మహాదేవా! నీవు నావిషయమై సంతోషించితివేని యాచించు చున్న నాకు వరమిమ్ము. నే నిదివఱకే దేవగంధర్వాదులచేఁ జావులేకుండ వరమును బొందియుంటిని. మనుష్యులను నేను లెక్కసేయను. పాపము!

వారు స్వల్పులు కదా! దేవా! వారు నన్నేమిచేయఁగలరు? త్రిపురాంతకా! నేను బ్రహ్మవలన దీర్ఘమైన యాయువును బొందియే యున్నాను. బ్రహ్మయిచ్చిన యాయుష్యములోఁ బోయినభాగమును, శస్త్రమును నిస్సంగోపచున్నాను. అవి నాయం దనుగ్రహించి నాకు దయచేయుము. రావణుఁ డిట్లు కోరఁగానే యాశంకరుఁడు చంద్రహాసమనుపేరుగల ఖడ్గమును, ఆయుష్యమును వానికిచ్చి మఱల వానితో నిట్లనియె: "రావణా! నీ వెప్పుడును దీని నవమానింపకుము. ఎప్పుడు నీవు దీని నవమానింతువో, అప్పుడే యిది నిస్సంశయముగా నాయొద్దకు వచ్చి చేరును." ఇట్లు శివుఁడనిన రావణుఁడని నామకరణము చేయఁబడి యాయనకు నమస్కరించి వెంటనే పుష్పకవిమాన మెక్కెను. రామా! తపోవాతసు రావణుఁడు మహావీర్యసంపన్నులగు రాజులను బాధించుచు భూమితలమున నిటునటుఁ దిరుగుచుండెను. తేజశ్శాలులును శూరులును నగుకొందఱు క్షత్రియులును యుద్ధదుర్మదులై వానియాజ్ఞను మన్నింపక సపరివారముగా నశించిపోయిరి. మఱికొందఱు బుద్ధిమంతులు వీఁడు జయింపఁదగినవాఁడుగాఁడని నిశ్చయించుకొని యోడితిమని చెప్పి బలగర్వితుఁడగు నతనికి లొంగియుండిరి.

17-వ సర్గము

వేదవతి వృత్తాంతము

శ్రీరామచంద్రా! పిమ్మట మహాబాహుఁడగు రావణుఁడు భూమియందుఁ దిరుగుచు హిమవత్పర్వతప్రాంతమునకు వచ్చెను. అచ్చట నొక కన్యక ఋషులమాదిరిగాఁ గృష్ణాజినజటావల్కలములు ధరించి దేవకన్యక వలె జాజ్వల్యమానురాలై యతని కగపడినది. రూపవంతురాలును మహావ్రతపరాయణురాలును నగు నాకన్యను జూచి కామమోహాపరీతాత్ముఁడై యారావణుఁడు నవ్వుచు నిట్లనియె: "సుందరీ! నీవేల యీ వేలను యౌవనమునకు విరుద్ధమైన యీవ్రతము నవలంబించియున్నావు? నీరూపమున కీతపస్సు చేయుట యెంతమాత్రమును యుక్తముగాదు. భీరూ! నీరూపము నిరుపమానమైనది. మఱియు మనుష్యులకుఁ గామోన్మాదమును గలిగించునది. కనుక నిటువంటిరూపమును దపస్సునం దుంచుట తగదని నేను నిశ్చయించితిని. వరవర్ణినీ! నీ వెవనికుమారితవు? బింబోష్ఠీ!

నీపతి యెవరు? అహహా! నీవంటి మచ్చెకంటిని బెండ్లియాడిన పురుషు నిని గదా యదృష్టము! నీ వెందుల కీలాగు శ్రమపడుచున్నావో నాకుఁ జెప్పుము." అనునతనిమాటలు విని యశస్వినియగు నాకన్యక యథార్థా ముగా నతని కతిథిసత్కారాదు లొనరించి యిట్లనియె: "బృహస్పతి కుమారుఁడును, బుద్ధిచే బృహస్పతితో సమానుండును, శ్రీమంతుండును, అమితప్రభావంతుఁడును నగు కుశధ్వజుఁడను బ్రహ్మర్షి యుండెడివాఁడు. నిత్యమును వేదాభ్యాసమును జేయుచుండు నామహాత్ముని కుమారితను. నే నతనికి పాజ్ఞాయి యగు కన్యను. నాపేరు వేదవతి యందురు. దేవ తలు, గంధర్వులు, యక్షులు, రాక్షసులు, పన్నగులు మొదలగువారు వచ్చి మాతండ్రిని నన్నుఁ బరమకు భార్యగా నిమ్మని యడుగుచుండెడివారు. రాక్షసశ్రేష్ఠా! యెంత యెన్నివిధములుగా వచ్చి యడిగినను నన్ను వారి కెవ్వరికిని మాతండ్రి యీయ నయ్యెను. ఆ ట్లీయ నసుటకుఁ గారణము చెప్పెద నాలకింపుము. సురేశ్వరుఁడైనను త్రిలోకేపతియునగు విష్ణుభగవా నుని జామాతనుగాఁ జేసికొనవలయునని మాతండ్రి సంకల్పించుకొనెను. కావుననే న న్నితరుల కీయ నంగీకరింపకుండెను. ఆసంగతి తెలిసికొని బల దర్పితుఁడును రాక్షసరాజును నగు దంభుఁడు కోపించి రాత్రి పరుండి నిదురపోవుచుండఁగా వచ్చి మాతండ్రిని జంపిపోయెను. తరువాతను దీనురాలగు నాతల్లి మాతండ్రిమృతశరీరమును గౌఁగిలించుకొని యగ్ని లోఁ బ్రవేశించినది. తరువాతను నేను మాతండ్రియొక్కసత్యమైన వనో రథమును బూర్తిచేయుట మనుసంకల్పము గలదాననై నారాయణుని మన స్సునఁ బతినుగాఁ జింతించుచు నిట్లు తపస్సుచేయుచున్నాను. రాక్షస పుంగవా! నావృత్తాంతమంతయుఁ జెప్పితిని. నారాయణుఁడు నాపెనిమిటి కాని యాపురుషోత్తమునికంటె నితరుఁడు గాఁడఁట. నారాయణుని వరించు కోసమై యీఘోరమైననియమము నవలంబించియున్నాను. బాల స్త్రీ నందనా! రావణా! నన్ను నేను దెలిసికొంటిని. నీవు పొమ్ము. నేను దపస్సుచేతను మూఁడులోకములయందు జరుగువృత్తాంతమును దెలిసి కొనఁగలను" అను నావేదవతిమాటలు విని సుమహాప్రతురాలగు నా కన్యను జూచి మన్మథబాణములకు వశంవదుఁడై విమానముసుండి దిగి యామెతో మరల నిట్లనియె:

సుశ్రోణీ! నీవు గర్వించినట్లు కనుపట్టుచున్నావు. కావుననే నీ

బుద్ధి యీరీతిగా నున్నది. మృగశాబాక్షీ! తపస్సు మొదలగు పుణ్య సంపాదనము వృద్ధులకు శోభించును. సర్వగుణసంపన్నురాలవగు నీ వీరీతిగా బలుకవచ్చునా? త్రైలోక్యసుందరీ! భీరూ! వ్యర్థముగా సి యాసమము పోప్రచున్నది. సుందరీ! నేను లంకాధిపతిని. నాకేపు దశగ్రీవుడందురు. అట్టినాకు భార్యవై సుఖముగా సమస్తభోగములు నుభవించుము. ఎవనిని నీవు మాటిమాటికిని విష్ణుడు డనుచున్నావో వాడెవడు? ఏపాటివాడు? వానికి నాపాటిపరాక్రమము గలదా? నావలే దపస్సు చేసియున్నాడా? నే ననుభవించుచున్న భోగములు వాని కున్నవా? నాయంతటి బలవంతుడా? కానిదీ! నీవు కోరు కొన్నవా డేవిధమునగా జూచినను నాతో సమానుడెందు గాడు." ఇట్లు రావణుడు చెప్పినమాటలు వినివేదవతి యిట్లనియె: "రాక్షస రాజా! మూడులోకములకు ప్రభువైన, సర్వలోకములచేతను నమస్కరింపబడుచుండువాడనను నగు విష్ణుమూర్తినిగూర్చి నీ విట్లనక గూడదు. నీవుకక్కు వక్కునవాడెవడును నేమాత్రమునుట్టియుండి నను విష్ణుమూర్తి నిట్లవమానింపడు." ఇట్లు వేదవతి యనుగానే యా నిశాచరుడు రావణుడు తనచేతులతో నామెజుట్టు పట్టుకొనెను. తపు వాతను వేదవతి కోపించినదై తనహస్తముచేతను దలవెండ్రుకలు ఛేదించి నది. ఆమె చేయియే కత్తియై తలవెండ్రుకలను గోసివైచినది. మఱియు నావె కోపముచే జాజ్వల్యమానురాలైనదివోలె, రావణుని దహించు చున్నదివోలె మరణమునకు సంసిద్ధురాలై యొడలు నగ్నిని ప్రజ్వలింప జేసి వానితో నిట్లన్నది: "అనార్య! నీచే నవమానింపబడినయీనాకు జీవిత మక్కఅలేదు. రాక్షసా! కావున నీవు చూచుచుండఁగానే యీ యగ్నిహోత్రములోఁ బ్రవేశించెదను. నే నీనయములోఁ దపస్సుచేసి కొనుచుండఁగా వచ్చి, పాపాత్మా! నన్ను నవమానించితివి గనుక నీ వధ నిమిత్తమై నేను మరలఁ బుట్టితీఱెదను. పాపనిశ్చయుండగు పురుషుని స్త్రీ చంపఁజాలదు. నిన్ను శపించినచో వ్యర్థముగా నాతపస్సు పోయెను. ఒక వేళ నేను జేసినసుకృత మేదేని యున్నచో నయోనిజను బతివ్రతనుగా నావిశ్వసించి ధర్మియనునతనికిఁ గుమారిత నగుదును." ఇట్లు రావణు నితోఁ జెప్పి వెంటనే మండుచున్న యగ్నిహోత్రములోఁ బ్రవేశించినది. అపు డాకాశమునుండి పుష్పవర్షము గురిసినది. ప్రద్ధసమ్మ్రభయగు

నామె మరలఁ బద్మములోఁ బుట్టి యతనికే దొరకినది. పద్మగర్భముతో సమానమైన కాంతిగల యాకన్యను దీసికొని తనయింటికిఁ బోయి మంత్రికిఁ జూపించెను. లక్షణజ్ఞుఁడైన యామంత్రి యాకన్యను బాగుగాఁ బరీక్షించి యిది నీయింట నుండినచో నీవధకొఱ కగునని చెప్పెను. ఆ మాట వినఁగానే రావణుఁ డాకన్యను సముద్రములో విడిచెను. ఆకన్య క్రమముగా భూమిని బొంది యజ్ఞభూమిలో నాఁగటిచాలులో జనక రాజునకు దొరకినది.) ఆకన్యయే జనకమహారాజునింటఁ గన్నబిడ్డవలెనే పెరిఁగి నీకు భార్యయైనది. నీవేకదా సనాతనుఁడవగు విష్ణుఁడవు. పూర్వము కోపమును గలిగించిన రావణుఁ డను శత్రువును కొండవంటి వానిని మనుష్యోద్గ్రభమగు నీబలము నాశ్రయించి యామెయే చంపినది. అమహాభాగ్యురాలు మనుష్యలోకములో నీరీతిగా మరలఁ బుట్టినది. నాఁగటితో దున్నఁబడిన యజ్ఞభూమియందు వేదికయందలి యగ్ని శిఖవలె నామె పుట్టినది. పూర్వము కృతయుగములో వేదవతి యను పేరుతో నుండెడిది. త్రేతాయుగమున నారాయణుని జంపునిమిత్తమై మైథిలవంశమున మహాత్ముఁడగు జనకమహారాజుకూఁతు రని పేరుపొందినది. సీత యనఁగా నాఁగటిచాలు. దానియందు బుట్టినది గనుక నామె నందఱును సీత యని పిలుచుచుండువారు.

18-వ సర్గము

రావణుఁడు మరుత్తుని యజ్ఞవాటమునకుఁ బోవుట

శ్రీరామా! వేదవతి యిట్లు హుతాశనప్రవేశము కాఁగా రావణుఁడు పుష్పకమెక్కి భూమిపైఁ దిరుగుచుండెను. తరువాతను మరుత్తుఁడనురాజు దేవతలతోఁగూడి యజ్ఞము చేయుచుండఁగా రావణుఁడు చూచెను. బ్రహ్మర్షియు బృహస్పతికి సోదరుఁడును ధర్మజ్ఞుఁడును నగు సంవర్తుఁడు దేవతలందఱితోడనుగూడి యజ్ఞము చేయించుచుండెను. దేవత లారావణుని జూచి వీఁడు వరదానమువలన దుర్జయుఁడని తెలిసికొని, వానిని జూడఁజాలనంతగా భయపడి తిర్యగ్జంతువుల యాకారము నవలంబించిరి. ఇంద్రుఁడు నెమిలియు, యముఁడు కాకియు, కుబేరుఁడు తోండయు, వరుణుఁడు హంసయు, మఱికొందఱు దేవతలు మఱికొన్ని జంతువులుగాను నైరి. తరువాతను రావణుఁ డశుచి యగు కుక్కవలె

యజ్ఞవాటమునఁ బ్రవేశించెను. మరుత్తును జూచి యారావణుఁడు "యుద్ధమైనను జేయుము; లేదేని యోడితినని యేనిఁ జెప్పు"మనెను. తపు వాతఁడు మరుత్తమహారాజు "నీవెవ్వఁడ"వని యడుగఁగా నవ్వి రావణుఁ డిట్లనియె: "రాజా! నీయకుతోహాలభావమునకు; ఎనఁగా నన్నుఁ జూచియు నాశ్చర్యము లేకుండుటకు, భయము లేకుండుటకు, ఆవశము లేకుండుటకు నేను జాల సంతోషించితిని. నేను గుబేరునితమ్ముఁడను, నాపేరు రావణుఁడం వన్నెఁగుఁగఁ జాలకుండ సున్నావుగా! ఈమూఁడు లోకములయందును నాబల మెఱుఁగనివాఁ డున్నాఁడా? వేదేల? నాయన్నను జయించి యీవిమాన మపహరించినవాఁడను." అం వాని మాటలు విని తరువాత నామరుత్తమహారాజు రావణునితో నిట్లనియె:

తండ్రితో సమానుఁడగు నన్నుఁ జయించిన నీవ్రు మహాధన్యుఁడవు. మూఁడులోకములయందును నీవంటి శ్లాఘింపఁదగినపురుషుఁడు లేఁడు. అధర్మసహితమైనపని శ్లాఘింపఁదగినది గాదు. అది యుత్తమలోక ములను గూర్చునదియుఁ గాదు. అన్నను జయించుటకంటె పాపాస్పదుఁబని యుండునే? అట్టినింద్యమైనపని చేసియు మెచ్చుకొనుచున్నావ్రుగా! నీవు పూర్వము దేమిధర్మము నాచరించి వరమును బొందితివో కాని యిపుడు నీవు చెప్పుకొనుచున్నసంగతి నే నిదివఱకు విని యుండలేదు. దుర్మతీ! ఉండుండుము. నాయెదుటినుండి బ్రదికి పోఁజాలవు. ఇపుడే నిన్ను వాఁడిబాణములతోఁ జంపి యమునియింటికిఁ బంపెదను." అని చెప్పి యారాజు ధనుర్బాణములను గ్రహించి యుద్ధమునకు బయలు దేఱెను. అపుడు సంవర్తుఁడద్దముగా వచ్చి స్నేహమును సూచించు నట్లుగా నారాజుతో నిట్లనియె: రాజా! నీవు నామాట వినఁదలఁచితి వేని వినుము. ఇపుడు వీనితో యుద్ధము మంచిది గాదు. ఈమహాశ్వర యజ్ఞము పూర్తిగానిచో వంశమును దహించును. యజ్ఞదీక్షితుఁ డెట్లు యుద్ధము చేయఁదగును? మఱియు యజ్ఞదీక్షితునికిఁ గోపము దగునా? అదిగాక యుద్ధములో జయమే కలుగుననునిశ్చయ మెక్కడ? ఈరాక్ష సుఁడా దుర్జయుఁడు." ఇట్లు గురువగు సంవర్తుఁడు చెప్పిన మాటలు విని యామరుత్తుఁడు యుద్ధవ్యాపారము మానుకొని శరచాపములు విడిచి మరలి యజ్ఞముచేసికొనుట కుద్యుక్తుఁడాయెను. తరువాత నతఁడే యోడి పోయె నని తలఁచి రావణునిమంత్రియగు శుకుఁడు, రావణుఁడే జయించె

నని చాటించి సంతోషముగాఁ బెద్దకేకలువైచెను. రావణుఁ డాయజ్ఞవాట ములోనున్న బుషులను భక్షించి వారిరక్తముచేఁ దృప్తి పొంది యచ్చట నుండి కుజేయొకవైపునకుఁ బోయెను. ఇట్లు రావణుఁడు వెడలిపోయిన తరువాత నింద్రాదిదేవతలు తమతమ నిజరూపములను బొంది యాయా జంతువులను బిలిచి యిట్లనిరి :

అపు డింద్రుఁడు నల్లనిపించెముగల నెమిలిని జూచి సంతోష ముతో నిట్లనియె : "ధర్మజ్ఞా ! సంతోషించితిని. నాయొఁ వేయికన్నులను నీపించముపై నుంచుదును. కావున నీకుఁ బాములవలన భయము లేదు. నేఁడు చక్షించుచపుడు ప్రీతిలక్షణమైన సంతోషమును బొందఁగలవు." ఈరీతిగా నింద్రుఁడు నెమిలికి వరమిచ్చెను. రామా ! పూర్వము నెమిళ్లకుఁ బించెములు నల్లగా నుండెడివి. ఇంద్రునివలన వరమును బొంది నెమి ళ్లన్నియు విచిత్రవర్ణములు గలవైనవి. అపుడు యముఁడు ప్రాగ్వంశము నం దున్న కాకిని జూచి యిట్లనియె : పక్షీ ! నేను నీవిషయమున సంతో షించితిని. నాసంతోషమునకు సూచకముగా నేను జెప్పునది వినుము. నేను వివిధరోగములచేఁ బ్రాణులను బీడించుచుంటనట్లు నిన్నుఁ బీడిం పను. ఇది నాసంతోషమునకు సూచకము. ఓవిహంగమా! నావరము వలన నీకు మృత్యువువలన భయము లేదు. నిన్ను మనుష్యులు చంపునం దాఁక బ్రతికియుండఁగలవు. ఆఁకలితోఁ బీడింపఁబడుచు నాలోకములో నున్నపితరులు నీవు భుజించినచో వాఁడు బంధువులతోఁగూడ దృప్తిని బొందుదురు." తరువాతను వరుణదేవుఁడు గంగాజలవిహారి యగు హం సను జూచి యిట్లనియె : "ఓపక్షిరాజా ! ప్రేమతోఁగూడిన నామాటను వినుము : సౌమ్యా ! నీశరీరకాంతి చంద్రబింబముతో సమానమై మనో హరముగా నుండును. మఱియు శుద్ధమైన నురుగుతో సమానముగా నున్నతమై యుండఁగలదు. నాశరీరమగు జలమును బొంది నిత్యమును మనోహరముగా నుండఁగలవు. నిరుపమానమైన సంతోషమును గూడఁ బొందఁగలవు. ఇదియే నీయందు నాకుఁ గలిగినప్రేమకు లక్షణము." రామా ! పూర్వము హంసలు నీలవర్ణము పాండురవర్ణము గలవియై యుండెడివి. మఱియు వానిఱెక్కలు నీలవర్ణముచేత నగ్రదేశమునందుఁ గూడియుండెడివి. ఉదరప్రదేశములు బాలతృణాగ్రముతో సమానమైన కాంతిగలిగి నిర్మలముగా నుండెడివి. తరువాతను గుబేరుఁడు కొండ

మోఁదనుండు తొండను జూచి యిట్లనియెఁ: "ఓక్కకలాసమా! నేను నీయందుఁ జాలప్రేమగలవాఁడ నయితిని. నీకు బంగరువంటి కాంతి గలుగునట్లును, నీవు నెప్పుడుంచూచినను ప్రన్యముతోఁ గూడి యుండునట్లును వర మిచ్చితిని. నాప్రేమకు సూచకముగా నిదిగో బంగారువర్ణము నీకుఁ గలుగును." ఆయజ్ఞోత్సవమునండు దేవత లీకితెగా వరము లిచ్చి యాదాజుతోఁగూడఁ బరమలోకమునకుఁ బోయిరి.

19-వ సర్గము

రావణుఁ డనరణ్యుని జంపుట

తరువాతను రాక్షసాధిపతియగు నారావణుఁడు మరుత్తమహా రాజును జయించి యుద్ధము చేయుబమునకోరికతో రాజులుండు పట్టణ ములకు బయలుదేఱెను. మహాంప్రవరణోపములగు రాజులయొద్దకుఁ బోయి 'నాతో యుద్ధము చేయుటకు రం'డని పిలిచెను. 'యుద్ధము చేయఁ జాలరేని యోఁడితి'మనిపైనను జెప్పుఁడనెను. 'ఇదియే నానిశ్చయ' మనెను. 'ఈరెంటిలో నేదిచేయకయున్నను మిమ్ములను విడుచువాఁడను గా'ననెను. తరువాత భయములేనివారును, ప్రాజ్ఞులును, ధన్యనిశ్చయు లును, మహాబలులును నగురాజు లనోన్యము నాలోచించుకొని శత్రు వగు రావణుని వరబలము దెలిసికొని యోఁడితి మని చెప్పిరి. దుష్యం తుఁడు, సురథుఁడు, గాధి, గయుఁడు, పురూరవసుఁడు మొదలగురాజు లందఱును నోడిపోయిరి మని యొప్పికొనిరి. తరువాత రాక్షసాధిపతి యగు రావణుఁడు దేవేంద్రుఁ డమరావతిని బాలించుచుండున ట్లనరణ్య మహారాజుచే బాలింపఁబడుచున్న యయోధ్యకు వచ్చి పురుషశౌర్యాల మును, బలమున నింద్రసముఁడును నగు నాయనరణ్యమహారాజునొద్ద కేగి యిట్లనియె: "రాజా! నాతో యుద్ధమైనను జేయుము; లేదేని, యో డితి ననిపైనను జెప్పుము. ఇది నాయాజ్ఞ" ఇట్లనినపాపాత్మునిమాటలు విని యయోధ్యాధిపతి యగు నాయనరణ్యమహారాజు కోపించి వానితో నిట్లనియె: "ఓయీ, రాక్షసరాజా! రమ్ము. నాతో ద్వంద్వయుద్ధము చేయుదువు. ఇదిగో నేను సిద్ధముగానున్నాఁడను. నీవును సిద్ధుఁడవుగమ్ము."

రామా! తరువాత నంతకుముందుగనే యీసంగతియంతయుఁ దెలిసికొనియుండుటచే నాయనరణ్యమహారాజుయొక్క సైన్యము

మిక్కిలి యుక్తితో రాక్షసవధనిమిత్తమై బయలుదేఱినది. ఆసైన్యము యొక్క లెక్క వక్కాణించెద వినుము: పదివేలయేనుఁగులు, ఒకనిండు తమ గుఱ్ఱములు, పెక్కువేలు రథములు, పదాతులును. ఈచతురంగ బలము భూమిని గప్పివైచుచున్నట్లు బయలుదేఱినది. యుద్ధవిశారద యుఁడగు నోశ్రీరామా! తరువాతను రావణునకు ననరణ్యమహారాజు నకును భయంకరమైన యుద్ధము జరిగినది. ఆమహారాజుసైన్యమంతయు రావణునిబలముతో నెదుర్కొని యగ్నిలో వేల్వఁబడిన యాజ్యాదిహవిస్సువలెనే పేరులేకుండ భస్మమైనది. మఱియు నాసైన్యము నిరుపమానపరాక్రమము నవలంబించి చిరకాలము యుద్ధము చేసి మండిపడుచున్న యారావణసైన్యమును సమీపించి, తుద కల్పాన శేష మయిపోయినది. వేయేల? సంకులమై యాసైన్యమంతయు మండుచుండు నగ్ని హోత్రములో మిడుతల సమూహమువలెఁ బడిపోయినది. అప్పుడనరణ్యమహారాజు తనసైన్యమంతయు వంచలకొలఁది యడవియేళ్ళ సముద్రములోఁ గలిసి పేరులేకుండఁ బోయినట్లు పోవుచుండుట చూచి నిక్కిచి కోపించి, యింద్రధనుస్సుతో సమానమైనధనుస్సు పట్టుకొని రావణు నెదుర్కొనెను. రావణునిమంత్రులు మారీచుఁడు, శుకుఁడు, సారణుఁడు, ప్రహస్తుఁడు మొదలగువా రనరణ్యునిచేఁ గొట్టఁబడి మృగములవలెఁ బాఱిపోయిరి. అప్పుడిక్ష్వాకుకులనందనుండగు నాయనరణ్య మహారాజు రాక్షసరాజగు రావణునినెత్తిమీఁద నెనిమిదివందలబాణములచేఁ గొట్టెను. ఇట్లెన్ని బాణములు పడినను వాని నేమియుఁ జేయఁ జాలకపోయినవి. కొండపైనిఁ బడి వజ్రధార లేమి చేయఁగలవు? అపుడు రావణుఁడు మిగులఁ గోపించినవాఁడై తనయరచేతితో నామహారాజునెత్తిమీఁద నొకచఱుపు చఱచెను. వెంటనే యాదెబ్బకుఁ దాళఁజాలక యనరణ్యుఁడు రథమునుండి క్రిందఁబడెను. ఇట్లు పడి శిథిలమైన యవయవములుగలవాఁడై కంపము నొందుచు నరణ్యములోఁ బిడుగుపడి దగ్ధమైన చెట్టునలెఁ బడిపోయియుండెను. అపుడు రావణుఁడు నవ్వుచు నాయనతో నిట్లనియె: "రాజా! నాతో యుద్ధము చేసినందుకుఁ దగినపలము దొరకినది గదా! నాతో ద్వంద్వయుద్ధము చేయువాఁడు మూఁడులోకములయందును లేఁడని నేను మొదటనే చెప్పితిని. భోగాసక్తుఁడవైయుండుకతన నాబలపరాక్రమములు వినియుండలేదు గాఁ

బోలుదును!" రావణు డిట్లనుకొనుచుండగా మంచిప్రాణులడుగగు రాజ్ఞులయెఱ్ఱ ఛత్రము డేకుచేయుటకును పిలుగాకపోయినది. కాలము మించిక్రమమైనది. ఆత్మప్రశంసాకరాయణుడగు నీరావణా! నిచ్చే నేను జయించకపోవుటలేదు. నన్ను గాలము జయించినది. కాలాతీతమాత్రము నిశ్చయము. ఇంత మాత్రమునే నన్ను జయించితి నని పరితోషపడకుకుము. కాని యిప్పుడు నాప్రాణము పోవ్రకటకు సిద్ధముగా నున్నది. వీరిచేయబడుకును శక్యము గాదు. సీతో యుద్ధముచేయరాదుకదా యని నేను విముఖుడగుట గాదు. నిప్పు నన్నన్న మాట యిక్ష్వాకువంశపువాడు, కంపజుకు నవమానకరమైనది గనుక, నే నిప్పు డొక్కమాట చెప్పుచున్నాను. నేను దానవులు చేసిన వాడబ్బైతినేని, నాచేసినపాపమాటచే దేవతలు సంప్రీతులైరేని, మఱియు నేనేమాత్రమైనను పుణ్యము చేసితినేని, నేను బ్రజలను భర్త్మ మార్గమున బాలించినవాడ నయితినేని నే నన్న మాట యథార్థ మగుగాక! మహోత్సులగు నిక్ష్వాకుకులవంశమందు దశరథమహారాజునకుం గుమారుడవై రామయుడడవునతడు పుట్టగలడు. అతడు నీప్రాణములను హరింపగలడు. ఇట్లా యసుపుణ్యమహారాజు రావమిాయుగానే మేఘము వలె సుపర్ణమైన దేవదుందుభి మ్రోగినది; అంతరిక్షమునుండి పుష్ప వర్షము గురిసినది. రాజేంద్రా! శ్రీరామా! తరువాత నామహారాజు స్వర్గమునకు బోయెను. ఆకా జట్లు స్వర్గతుడగా నే యచ్చటనుండి రావణుడు వేఱొకచోటునకు బోయెను.

౨౦-వ సర్గము

నారద రావణసమాగమము

ఇట్లు రావణుడు భూమియందుండి పెరుగుచు మనుష్యులను భయము నొందించుచు నాకాశమార్గమున బోవుచుండి పుంగవుని నారదుని జూచెను. నిశాచరుడగు నశ్శానుడు దానవమహాముని కి నమస్కరించి కుశలమడిగి యాగమనప్రయోజనము నడిగెను. మహాతేజశ్శాలియు, దేవర్షియు, అమితప్రభగలవాడును నగు నారదుడు మేఘపృష్ఠమునందుండియే పుష్పకవిమానముపైనున్న రావణునితో నిట్లనియె: రాక్షసాధిపతీ! సౌమ్యా! విశ్రవస్తనూజా! ఊర్జితములును, నీవంశమునకుం దగినవియు నగు నీపరాక్రమాదులకుం జాలసంతోషించితిని. విష్ణునిచేతనైన

రాక్షసభూతములచేతను, గంధర్వోరగధర్షణములచేతను, నీవుచేసినయుద్ధ ములచేతను నేను మిక్కిలి సంతోషించితిని. అయినను నేను గొంచెము చెప్పవలయునని యనుకొనుచున్నాను. వినఁదలఁచితివేని సావధాన ముగా వింపుమురాక! విని తరువాతను నీకుఁ దోఁచినతీరునఁ జేయునది. నాయనా! రావణా! దేవతలచేఁగూడ వధ్యుఁడవు గాని నీవు వ్యర్థముగా మృత్యువశంవదులైన మనుష్యుల నేటికిఁ జంపెదవు? నిష్కారణముగా నీవు మనుష్యులను జంపకుము. తమకు శ్రేయస్సెట్లుకలుగునో తెలిసికొనఁ జాలనివారును, గొప్పగొప్ప వ్యసనములతోఁ గూడియున్న వారును, ముదిమితోడను వందలకొలది రోగములతోడను గూడియున్న వారును నగు నిట్టిమనుష్యుల నెవ్వఁడైనను జంపఁజూచునా? మఱియు నాయాయి యనిష్టములతోఁ గూడి యుండువారితో యుద్ధము చేయుటకు బుద్ధిగల వాఁడెవ్వఁడైనను ప్రయత్నించునా? అకలిబప్పలచే వ్యాకులపడుచుండు వారును, దైవవంచితులును నగు మనుష్యులను నీవు నశింపఁజేయకుము. మహాబాహుఁడవగు నో రాక్షసరాజా! నూచితివిగదా! మనుష్యలోక మెట్లున్నదో! మూఢమై విచిత్రార్థమై యెటు చూచినను గతి యగపడక యున్నది. ఒకానొకచోట సంతోషించుచుండు జనులు నృత్యగీతవాద్యా దులతో సంతోషముగాఁ గాలము గడపుకొనుచున్నారు. మఱియొక చోటున నెత్తి నోరు మొత్తుకొనుచు సంతతము కన్నులనీరు కాల్వలు గట్టి ప్రవహించుచుండఁగా నార్తులై యేడ్చుచున్నారు. తలిదండ్రు లయు, దారపుత్రాదులయు స్నేహపాశములచేఁ గట్టువడి యీమనుష్య లోకములోనిజనులు మోహితులై యొందులకును బనికిరాక తమతమ క్లేశముల నెఱుంగలేకుండ నున్నారు. మోహముచేతనే చచ్చినట్లున్న యీమనుష్యులను గష్టపెట్టినంతమాత్రమున నీకేమిలాభము? నిస్సంశ యముగా నీవు మనుష్యలోకమును జయించినవాఁడవే యైతివి. ఈ మనుష్యలోకములోనివా రందఱును దప్పక యొప్పటికైనను యముని యింటికి వెళ్లితీఱవలసినవారే. కావున నోరావణా! నీకు శక్తియున్న దేని యమునిని నిగ్రహింపుము. అతని నొక్కనిని జయించితివేని సమస్తలోకము లను జయించినవాఁడవే యగుదువు." అనియిట్లు చెప్పఁగా విని లంకాధి పతి యగు రావణుఁడు తన తేజస్సుచే వెలుఁగుచున్న నారదుని జూచి నవ్వుచు నమస్కారపూర్వకముగా నిట్లనియె :

యుద్ధప్రియుఁడవగు దేవగంధర్వలవికోకము గలవాఁడవగు నగు "బ్రహ్మర్షివర్యా! నారదా! నేను బాలాళలోకమును జయించుకోసము వెళ్ళఁదలంచుకొనియున్నాను. తదుపాతను మూఁడులోకములను జయించి నాకులను నాగులను స్వాధీనము చేసికొని, రసాలయమగు సముద్ర మును మథించి యమృతమును సంపాదింపవలయునని ప్రయత్నములోనున్నాను" అని యిట్లు చెప్పిన రావణునిమాటలు విని నారదుఁడిట్లనియె: "రావణా! ఇపుడు నీవు మఱియొకచారి నెక్కఁడికిఁ బోయెదవు? ఇదేకదా యగమ్యమైన ప్రేతరాజుండుపట్టణమునకుఁ బోవుచారి. ఇట్లే పొమ్ము." అనుమాటలు విని రావణుఁడు శరత్కాలమేఘమువంటి నవ్వు నవ్వి యతనితో నిట్లనియె: "మునివర్యా! కుంచికమాట చెప్పితివి. చాల సంతోషము గలిగించితివి. కావుననే నేనిపుడు యమునిం జంపుటకే యముద్యుక్తుఁడ నయితిని. సూర్యునికొడుఁడైన యాయముఁడను రాజయిన దక్షిణ దిక్కున కిదె యిపామాత్రముననే పోవుచున్నాను. నేనొకచారి కోపించి యుష్టమును గోసివాఁడనై నటుగుపులోకపాలురను జయించితినెవ నని ప్రతిజ్ఞ పట్టినాఁడనున్నాఁడను. కనుక ముందుగా నిపుడే ప్రేతరాజగు యముని పట్టణమునకే పోయెదను. వాఁడు సమస్తప్రాణులకును గష్టమును గలిగించు చున్నాఁడు గనుక వానిని మృత్యువున కప్పగించివచ్చెదను" అనిచెప్పి నార దునకు నమస్కరించి, సంతోషముగా మంత్రులతోఁగూడి దక్షిణదిక్కునకు బయలుదేఱెను.

మహాతేజశ్శాలియుఁ బొగలేని యగ్నివలె వెలుఁగుచున్న వాఁడును నగు నారదుఁడు ముహూర్తకాలము ధ్యానముకట్టి యిట్లాలోచింపఁ దొడఁగెను: ఆయుష్ప్రమాణము కాఁగానే చరాచరప్రపంచముతోఁగూడిన మూఁడులోకములను నంతమొందించు నంతకున కంత మెట్లు కాఁగలదు? ఎవఁడు స్వావత్తములకు స్వాకృతములకు సాక్షియై పొగలేని యగ్నివలె వెలుఁగుచుండునో, మఱియు లబ్ధసంజ్ఞులగు లోకముల నేమహాత్ముఁడు జయింపఁగలఁడో, యెవనికి భయంపడి మూఁడులోకములవారును నిత్యము బరువులెత్తుచుందురో, యటువంటి యమునివర్గఅ కీరాక్షసుఁ డెట్లు స్వాయముగాఁ బోఁగలఁడు? మఱియు సుకృతదుష్కృతములను గూర్చి యెవఁడు ధాతయు విధాతయునై మూఁడులోకములను జయించి తన యధీనమునం దుంచుకొనునో, అట్టియముని నీరావణుఁ డెట్లు జయింప

గలఁడు? లేక మఱేయొక యేర్పాటును చేసికొనునా? నాకుఁ జాలఁ గుతూ హలము గలుగుచున్నది. ఇప్పుడే యమపట్టణమునుగూర్చి వెళ్లెదను. యముఁడును రావణుఁడును నెట్లు యుద్ధము చేయుదురో చూడవలసి యున్నది.

21-వ సర్గము

యమ రావణుల యుద్ధము

శ్రీరామచంద్రా! బ్రహ్మశ్రేష్ఠుఁ డగునారదుఁ డిట్లాలోచించు కొని యీవృత్తాంత మంతయుఁ జెప్పుటకయి యతివేగముగా యముని యింటికిఁ బోయెను. ఇట్లు పోయి యగ్నిని బురస్కరించుకొని యే ప్రాణి నేవిధముగా నిగ్రహింపవలయునో, యే ప్రాణి నెట్లుగా ననుగ్రహింపవల యునో యాయాయిసంగతు లాలోచించుచున్న యమునిఁ జూచెను. ఆయమునిఁడును వచ్చియున్న నారదభగవానుని జూచి యర్ఘ్యపాద్యాదు లచే సత్కరించి సుఖాసనాసీనుఁ జేసి యిట్లనియె: "నారదమహర్షీ! తమకు క్షేమమే కదా! ధర్మమునకు నాశము లేదుగదా! దేవగంధర్వసేవితులగు తమయొక్క రాకకుఁ బ్రయోజనమేమి?" అనుయమునిమాటలు విని నారదుఁ డిట్లనియె: "ధర్మరాజా! నావచ్చినకార్యము చెప్పెదను. అది విని నీవు దానికిఁ దగినప్రతిక్రియ చేయుము. ప్రేతరాజా! దశగ్రీవుఁ డనుపేరుగల రాక్షసుఁడు జయింపశక్యముగాని నిన్నుఁ దనపరాక్రమ ముచే జయించి స్వాధీనముచేసికొనఁ దలంపుగలవాఁడై వచ్చుచున్నాఁడు. ఈసంగతి నీతోఁ జెప్పవలయు ననియే ప్రభూ! నేనతివేగముగా వచ్చి తిని. ఇప్పుడు నీవండమనునాయుధమునకు నేమికానున్నవోకదా!" అని యిట్లుచెప్పుచుండఁగానే యుదయించినసూర్యునివలె వెలుఁగుచు వచ్చు చున్నయారాక్షసుని పుష్పకవిమానము దూరమునుండి యగపడినది. ఆరావణుఁడుమహాబలవంతుఁడు. తన పుష్పకవిమానముయొక్క కాంతిచేత నాప్రదేశమునందలి చీఁకటి నంతయుఁ బోఁగొట్టుచు నతివేగముగా సమీపించెను.

ఇట్లు సమీపించి మహాబాహుఁడగు నారావణుఁ డచ్చటచ్చటఁ దమచేసినసుకృతదుష్కృతఫలము ననుభవించుచున్న ప్రాణులను జూచెను మఱియుఁ ఘోరరూపులును, ఉగ్రులును నగు యమకింకరులచే బాధింపఁ

బడుచుండువాడును, కష్టములపాలు చేయబడుచున్నవాడును, హాహా కారము చేయుచున్నవాడును, తీవ్రముగా ప్రాణాంతక శబ్దమును జేయు చున్నవాడును, భయంకరులచే భక్షింపబడుచున్నవాడును, కుక్కలచే గజ్జిపింపబడుచున్నవాడును, భయమునకు గ్రక్కిపోవుచున్నవాడు జెమ్మలకును గాల్చిన యాసపదార్థములవలెఁ బగులుచున్నవిను నగు వాక్యములను బలుకుచుండువాడును, నెత్తురు నీటితో నిండిన వైతరణీనదిలో నీఁదింప బడుచున్నవాడును, మలమలమాడించుండుఁ బిసుకదెబ్బలమీఁద మాటి మాటికిని బడవైచి తపింపఁజేయఁబడుచున్నవాడును, అసిపత్రవనములో నుండి యీడ్వఁబడుచుండువాడును, క్రొవ్వునది, కుంభధారలు మొదలగు నరకములలోఁబడి యాకలిదప్పులచే మలమలమాడించుఁ బ్రాగుటకు జలమైనను దయచేయించుఁడని గొంతెండిపోయి యతిదీన ముగా యాచించువాడును, శవాకారముగా నున్నవాడును, కృశించిన వాడును, దీనులును, విపన్నులును, విరియఁబాఁకిన జుట్టు గలవాడును, మల పంకాదులచే భరించినవాడును, పాక్షులును, క్షుత్పిపాసలచే బిగ్గులెత్తు చున్నవాడును నగు ప్రాణులను మార్గమునందు వేలకొలఁదిగను లక్షల కొలఁదిగను జూచెను. మఱియుఁ గొంతయును మంచిమంచి గృహాముల యందు నృత్యగీతవాద్యాదివినోదములచే దమచేసిన సుకృతమునకు ఫలముగా సంతోషించుచుండువారిని జూచెను. గోదానములు చేసిన వాఁడు గోకులమును, అన్నదానముచేసినవాఁడు అన్నమును, గృహదానములు చేసినవాఁడు గృహాములను, దమముచేసిన సుకృతవిశేషమునకు ఫలముగా ననుభవించువారును, మణులచేతను బంగారుచేతను ముత్తైములచేత ములచేతను నుత్తమస్త్రీలచేతను నలంకరింపఁబడినవారును, ధార్మికులును, దమతమతేజస్సులచే వెలుఁగుచున్నవారును నగు ప్రాణులనుగూడఁ జూచెను. ఇట్లు చూచి రాక్షసాధిపతియు, మహాబాహుఁడును నగు నారావణుఁడు తనపరాక్రమముచేత బలాత్కారముగాఁ దమదుష్కృత ములచే బాధపడుచున్న ప్రాణులయందుఁ దయగలిగి విడుదలచేయించెను. రావణునిచే విడిపింపఁబడిన యాప్రాణులు ముహూర్తమాత్రము తలఁచు కొని, తలంపుగాఁ దట్టించిన సుఖము ననుభవించిరి.

ఇట్లు గొప్పవాఁడగు రావణునిచేతను బ్రేతములు విడువఁబడిన వగు చునుండఁగా నాప్రేతములకావలివాండ్రు మిక్కిలి కోపించి రావణు నెదు

ర్జొనిరి. తరువాతను నాలుగుదిక్కులనుండియు హాలహాలాశబ్దము బయలు దేఱినది. యమకింకరులు మహాశూరులు కోపించి యిటునటుఁ బరుగు లెత్తుచు వేలకొలఁదిగా గుమిగూడి ప్రాసములు, పరిఘములు, శూలములు, ముసలములు, శక్తులు, తోమరములు మొదలగు నాయుధములను రావ ణునిపుష్పకవిమానమునిండ వర్షించిరి. మఱియు వాండ్రు తేనె టీఁగలవ లె బయలుదేఱినవారై యాపుష్పకమునందలి యాసనములను, మంటపము లను, ప్రాసాదములను, వేదికలను, తోరణములను విఱిచివైచిరి. ఇట్లెంతగా విఱుగఁగొట్టఁబడుచున్నను పుష్పకవిమానము దేవతలకు వాహన మగు టచే యుద్ధములో బ్రహ్మతేజమువే నశ్యమై యెప్పటివలెనే యుండెను. ఆమహోత్సుని సేవ గొప్పదియు లెక్క లేనిదియు నయి యున్నది. భయం కరముగాయుద్ధమునకు వచ్చినశూరులు వందలును వేలును నయిరి. తరు వాత వృక్షములచేతను, కొండలచేతను, వందలకొలఁది ప్రాసాద్యాయుధ ములచేతను యమునిమంత్రులు తమతమబలముకొలఁదిని కోరికికొలఁదిని యుద్ధము చేసిరి. రావణుఁడును యుద్ధముచేయ మొదలిడెను. ఆరావణుని మంత్రులు సర్వవిధము లయినయాయుధములచేతను గొట్టఁబడి నెత్తురుచేఁ దడుపఁబడిన దేహాములు గలవారై గొప్ప యుద్ధము చేసిరి. ఒకరి సైన్యము నొకరు మిక్కిలి తీవ్రముగా నానావిధములైన యాయుధముల చేతను గొట్టుచుండిరి. ఇట్లుండఁగా యముని యోధులు రావణునిమంత్రు లను గొట్టుట మాని శూలములను వర్షించుచు రావణునివిూఁదికిఁ బరు వెత్తిరి. యమదూతల యాయుధములచే బాగుగాఁగొట్టఁబడినవాఁడై నెత్తు రుచేఁ దడిసినదేహాముగలిగి సర్వావయవములును శిథిలముకాఁగా రావ ణుఁడు పుష్పకముమీఁదను పూచినమోదుగుచెట్టువలె నగపడెను. అట్లు విమానముమీఁద నుండియే యారావణుఁడు శూలములు, గదలు, ప్రాస ములు, శక్తులు, తోమరములు, బాణములు, పరిఘములు, ముసలములు, రాళ్లు, చెట్లు మొదలగువాని నస్త్రబలము నవలంబించి యమదూతలపై వర్షించెను. అట్లతిదారుణముగా వర్షించుచున్న చెట్లయొక్కయు, రాళ్ల యొక్కయు, శస్త్రములయొక్కయు వర్షము భూమిమీఁద నిలువఁబడి యుద్ధముచేయుచున్న యమదూతలపై నిబడినది. వాండ్రును వానినన్నిం టిని ఛేదించి వానియస్త్రమును వ్యర్థముగాఁజేసి వందలకొలఁదిని వేల కొలఁదిని గుంపులు గూడి ఘోరస్వరూపుఁడగు నారావణు నొక్కనిని

కొట్టమొదలిడిరి. మఱియు యమదూతలు మేఘములు కొండ నావరించి వర్షము గురిసినట్లు రావణు నావరించి భిండివాలములు శూలములు మొదలగు నాయుధములను వర్షించి యూపిరి తిరుగకుండఁ జేసిరి. అంతట రావణుఁడు కోపించి కవచము తీసివైచి నెత్తుటిచేఁ బడిసి యున్న వాఁడై పుష్పకము నుండి దిగి భూమిమీఁదను నిలువఁబడెను. తరువాత ధనుర్బాణములు చేఁబూని యుద్ధ మారంభించెను. మహాస్త్రమాత్ర మునఁ దెలివిదెచ్చుకొని జాగరూకుఁడై యంతకునివలె క్రోపించి పాశుపతమను దివ్యాస్త్రమును ధనుస్సునఁగూర్చి "నిలుచఁబడుఁడు, నిలువఁ బడుఁడు" అని వారిని హెచ్చరించుచు ధనుస్సు నాకర్ణాంత మాకర్షించి త్రిపురములపై శంకరునివలె నాయస్త్రమును వాండ్రపైవిడిచెను. అట్లు రావణునిచే విడువఁబడిన యస్త్రముయొక్కరూపము విధూమజ్వాలామం డలమై వేసవిలో వనమును దహించు దావాగ్ని వలె నయ్యది. జ్వాలలఁ గ్రక్కుచున్న యాపాశుపతాస్త్రము యుద్ధములోఁ గ్రవ్యాదములచే ననుసరింపఁబడుచున్నవై యచ్చుట నున్న పోవలను, చెట్లను భస్మముచేసి సలువైపులను వ్యాపించినది. ఆయమునిసైనికులు దానితేజస్సుచే దవాగ్నిచేఁ గాల్పఁబడినచెట్లవలెఁ గాల్పఁబడిరి. తదుపరాత భయంకర మయిన పరాక్రమముగల రావణుఁడు మంత్రులతోఁగూడ భూమియం తయుఁ గంపించులాగున పెద్దకేకవైచెను.

22-వ సర్గము

యమ రావణుల యుద్ధము

శ్రీరామా! అప్పుడు ప్రభువగు యముఁడాధ్వని విని తనబలము క్షీణించినట్లును, రావణుఁడు జయమును బొందినట్లును దెలిసికొనెను. తనసైనికులు హతులయినట్లు తలఁచి కోపముచే నెఱ్ఱఁబడిన కన్నులుగల వాఁడై వేగముగా రథము సిద్ధముచేసి తీసికొనిరమ్మని సారథి కాజ్ఞాపిం చెను. సారథియు నప్పుడే దివ్యమైన గొప్పరథమును సిద్ధముచేసి తెచ్చెను. మహాతేజశ్శాలియగు యముఁడారథమువిూఁదను గూరుచుండి యుద్ధ మునకు బైలుదేఱెను. మూఁడులోకములను సంహరించు మృత్యువు పాశముద్గరములను ధరించి యాతనిముందు నిలువఁబడెను. కాలచం డము మూర్తిమంతమయి రథమువిూఁద యమునిప్రక్కనుండెను. అది

యమునియాయుధము. దివ్యమైనది. దానితేజస్సు మండుచుండు నగ్ని
హోత్రునితో సమానమైనది. మఱియుఁ దత్పార్శ్వములందు చిత్రము
లైనికాలపాశములుండినవి. అగ్నిస్పర్శముతో సమానస్పర్శముగల మృత్యు
దండ నాయుధము మూర్తిమంతమయి నిలిచియుండెను. అపుడు
మూఁడులోకములును సంక్షోభించినవి. దేవతలు కంపించిరి. కోపించిన
యమునిఁజూచి సర్వలోకములును భయమును బొందినవి. తరువాత
సూత్రుఁడు రక్తవర్ణములగు గుఱ్ఱములను దొంతరగాఁ దోలుచు భయం
కరముగాఁ గేకలువైచుచు రాక్షసరా జున్న చోటికిఁ బోయెను. ఆగుఱ్ఱ
ములు మహాత్రమాత్రమున మనోవేగముతోఁ బరువెత్తి యుద్ధము
జరుగుచున్నస్థలమునకు యమునిఁ దెచ్చినవి. మృత్యుదేవత మొదలగు
వారితోఁగూడి వికారముగా నుండిన యాయుధమును జూచి రావణుని
మంత్రులు చాలవేగముగాఁ బరుగులెత్తమొదలిడిరి వారు చులకనయిన
మనస్సులుగలవారగుటచేఁ దెలివి వచ్చి భయముచేఁ బీడితులై "మేము
యుద్ధము చేయఁజాల" మని చెప్పుచు నలుదిక్కులకును బాఱిపోయిరి.
ఆరావణుఁడుమాత్రము లోకములకు భయమును గలిగించునటువంటికథ
మును జూచి, క్షోభమునుగాని భయమునుగాని పొందినవాఁడు
కాఁడయ్యెను.

అప్పు డాయముఁడు మిక్కిలి కోపించినవాఁడై రావణుని సమీ
పించి శక్తులను తోమరములను ప్రయోగించి వానిమర్మస్థానములను
నొప్పించెను. మఱికొంత సేపటికి రావణుఁడు స్వస్థుఁడై కొండమీఁదను
మేఘము వర్షించునట్లు బాణవర్షమును వర్షించెను. తరువాతను
యముఁడు ప్రయోగించిన బాణాదులచేత వక్షఃస్థలమునందు దెబ్బలు
దగులుటచేత శల్యపీడితుఁడయిన యారావణుఁడు ప్రతిక్రియచేయుటకు
శక్తుఁడు కాకపోయెను. ఈరీతిగా శత్రుసంహారకుఁడగుయముఁడు
నానావిధములయిన యాయుధములను ప్రయోగించుచు నేడురాత్రులు
యుద్ధముచేసి శత్రువగు రావణుని విముఖునిఁగాఁగాని, విజితునిఁగాఁ
గాని చేయఁజాలకపోయెను. యుద్ధమునుండి మరలక జయమును గోరు
చున్నట్టి యాయమరాక్షసులకు ద్వంద్వయుద్ధము జరిగినది. తరువాతను
దేవతలు, గంధర్వులు, సిద్ధులు, పరమఋషులు, బ్రహ్మదేవునిఁ బురస్క
రించుకొని యాయుద్ధభూమికి వచ్చిరి. రాక్షసశ్రేష్ఠుఁడగురావణుఁడును,

ప్రేతరాజగు యముఁడును యుద్ధము చేయుచుండఁగా లోకమునకుఁ బ్రళయము తటస్థించినట్లగపడినది. అప్పుడు రావణుఁడును నింద్రధనుస్సు పంచితనధనుస్సు నెక్కుపెట్టి బాణముల వర్షించుచు నాకాశమును నిరవకాశము సేసెను. మఱియు మృత్యువును నాలుగు బాణములచేతను, సారథి నేడు బాణములచేతను, యముని వంచలకొలఁది వేలకొలఁది బాణములచేతను శీఘ్రముగా మర్మస్థానములయందుఁ గొట్టెను. తన వాతఁ గోపించియున్న యమునిముఖమునుండి నిట్టూర్పులతోఁ గూడిన కోపాగ్నిహోత్రము పొగతోఁ గూడిన యగ్నివలె బయటికి వచ్చినది. తరువాతను దేవదానవులసమక్షమునందుఁ గలిగినయాయాశ్చర్యమును జూచి మిక్కిలి యాటోపముగలవాఁడై మృత్యువును యముఁడును సంతోషించుచుండిరి. అప్పుడు మృత్యువు మిక్కిలి కోపించి యమునితో నిట్లనియెఁ: ధర్మరాజా! నన్ను యుద్ధమునకుఁ బంపుము. నే నీపాపాత్ముఁడగు రాక్షసుని జంపెదను. ఈరాక్షసు నిప్పుడే లేకుండఁజేసెదను. ఇది నైసర్గికమయిన మర్యాద.

శ్రీమంతులగు హిరణ్యాక్ష హిరణ్యకశిపులు, నముచి, శంబరాసురుఁడు, విసంధి, ధూమకేతువు, బలి, దంభుఁడు, దైత్యులకు మహారాజగు వృత్రాసురుఁడు, బాణాసురుఁడు, రాజర్షులు, శాస్త్రవిదులు, గంధర్వులు, ఉరగులు, పన్నగులు, దైత్యులు, యక్షులు, అచ్చరలు వారు వీరు నన నేల? యుగాంతమునప్పుడు సముద్రములతోడను, కొండలతోడను, నదులతోడను, వనములతోడను గూడిన యీభూమియు నాశము పొందుచుండఁగా నేను జూచితిని. మఱియు నెందఱో దురాసదు లగుబలవంతులు నశించిపోఁగా నేను జూచియుంటిని. ఈరాక్షసుఁడనఁగా నేపాటివాఁడు? సకల ధర్మములు దెలిసిన రాయుఁడా! ఇంకను నన్ను యుద్ధమునకుఁ బంపవైతివేమి? వీనిని జంపెదను. ఎంత బలవంతుఁడైనను నాదృష్టిపథమును బొందినవాఁడు తిరిగి పోఁగా నేను జూచియెఱుఁగను. ఇది నాబల మనుకొనవలదు. ఇది నాస్వభావసిద్ధమైన పద్ధతి. నేను జూచితినేని ముహూర్తకాలమైనను వీఁడు బ్రదుకజాలఁడు. అని యిట్లు మృత్యువు చెప్పినమాటలు విని ప్రతాపశాలి యగు యముఁడిట్లనియె: "నీవూరక చూచుచుండుము. నేనే యీరాక్షసాధమునిఁ జంపెదను" అనిచెప్పి, తరువాతను గోపముచేఁ గన్ను లెఱ్ఱఁబడఁగాఁ బ్రభు

వగుయముఁడు తనయమోఘమగు కాలదండమును పట్టి యెత్తెను. మఱియు దేనిపార్శ్వములయందు సకల కాలపాశములును బ్రతిష్ఠితము లైయుండెనో, చిచ్చుఱిడుగువోలె ముద్గరము మూర్తిమంతమై నిలువఁ బడియుండెనో, దేనిని జూడఁగానే ప్రాణుల ప్రాణములుపోవుట కెంత మాత్రమును సభ్యంతరముండదో, యట్టిదానిని ముట్టినప్పుడుగాని ప్రయోగించినప్పుడుగాని జరుగుసంగతి చెప్పనే యక్కఱలేదు. అటువంటి కాలదండము బలవంతుఁడగువానిచేత స్పృశింపఁబడినదై జ్వాలలఁ గ్రక్కుచు రాక్షసుని దహించునవివోలె నగపడుచుండెను. తరువాత నా యుద్ధభూమిలో నున్న వారందఱును భయపడి పాఱిపోయిరి. యముఁ డిట్లు కాలదండమును బట్టియుండుట చూచి దేవతలును భయపడిరి. ఆ కాలదండముతో రావణుని గొట్టుటకు సిద్ధపడుచుండఁగా, బ్రహ్మదేవుఁడు ప్రత్యక్షమై యాయమునితో నిట్లనియె: 'మహాబాహుఁడవగు నోధర్మ రాజా! వలదు వలదు; కాలదండమును ప్రయోగింపవలదు. నీవీ కాలదండముచేత రావణుని జంపఁజాలవు. దేవశ్రేష్ఠుఁడవగు నోయముఁడా! నేను వీనికి వర మిచ్చియున్నాను. నే నిచ్చినవరమును నీ వసత్యముగాఁ జేయుటకుఁ దగవు. నామాటను అసత్యముగాఁ జేయఁదలఁచినవాఁడు దేవతయైనను సరియే మనుష్యుఁడైనను సరియే మూఁడులోకములను అనృతముగాఁ జేసినవాఁడే యగును. సంశయ మక్కఱలేదు. అదిగాక నీవు కోపించి యీకాలదండమును ప్రయోగించితివేని, యిది శత్రువులను మిత్రులను సంహరింపకమానదు. రౌద్రమైన యీకాలదండము మూఁడు లోకములకును భయంకరమైనది; ఇది యమోఘము. ప్రాణిమాత్రమును సంహరించుటకు దీని కధికారము గలదు. మృత్యుపురస్సరముగా నే నీ కాలదండమును పూర్వమందు సృజించితి. కావున దీనిని రావణునిపైఁ ప్రయోగింపకుము. ఇది పడినయెడల నెవ్వఁడును నిమిషమాత్రమైనను బ్రదుకఁజాలఁడు. ఒకవేళ నీవు నామాట లక్ష్యపెట్టక దీనిని వీనిమీఁదఁ ప్రయోగించినప్పుడు, రాక్షసుఁడు చచ్చినను జావకున్నను నామాట వ్యర్థమగును. కనుకఁ ప్రయోగించుటకు సిద్ధముచేసి యుంచిన కాలదండమును మరలింపుము. నీవు లోకముల క్షేమమును గోరువాఁడవేని నామాటను యథార్థముగాఁ జేయుము." ఇట్లు బ్రహ్మదేవుఁడు చెప్పఁగానే ధర్మాత్ముఁడగుయముఁ డిట్లనియె: "స్వామీ! ఇదిగో దమయాజ్ఞాప్రకారముగాఁ

గాలవండమును మకలించితిని. నీవ్ర మాయుండఱుకును యజమానుఁడవ్ర గదా! కాని యిప్పుడు వకపుకస్కృతుఁ డగుపీనసి జంపుటకు వీలుగాదేని యిఁక నిక్కడనుండి నే నేమిచేయవలయును? కావ్రున నిపుడే యీ రాక్షసునిపర్ణశవథమునుండి యంతర్ధానమైపోయెదను" అనిచెప్పి కష్టము తోఁగూడ నచటనే యంతర్ధానమైపోయెను. రావణుఁడాయమును జయించి నట్లే తననామధేయమును వినిపించి పుష్పకవిమానమునుఁగొనిపోవ్రుఁడని యమపురమునుండి పోయెను. ఆయమ్ముఁడును బ్రహ్మాదులంపఁగఁ దేవతలతో స్వర్గమునకుఁ బోయెను. ఇది యంతయుఁ జూచి నారదమహాముని చాల సంతోషించెను.

23-వ సర్గము

రావణుఁడు వరుణలోకమునకుఁ బోవుట

దేవతాశ్రేష్ఠుఁ డగుయముని జయించి తదవాత రావణుఁడు తనయుద్ధమునుఁ గోనియాడుచుఁ బనసహాయులను జూచెను. వారు రక్త ముచేఁ బడిసిన యంగములు గలవాఁడును, ఆయుధములచే శిథిలముగాఁ జేయఁబడినవాఁడును నగురావణునిజూచి మిగుల నాశ్చర్యమును బొందిరి. తదవాత మారీచుఁడు మొదలగువారందఱును జయజయధ్వనులచేతఁ రావణునిఁబొగడి రావణునిచేత నోదార్పఁబడినవారై పుష్పక మెక్కిరి. తరువాత రావణుఁడు పాతాళలోకమునకుఁ బోవ నుద్యుక్తుఁడై దైత్యులచేతను, ఉరగులచేతను గూడి యున్నదియు వరుణదేవునిచేతఁ బరిపాలితమును నగుసముద్రములోఁ బ్రవేశించెను. ఆరావణుఁ డట్లు పాతాళమునందలి భోగవతీపురములోఁ బ్రవేశించి, వాసుకిచే రక్షింపఁ బడుచున్న నాగులను స్వాధీనముచేసికొని సంతోషించుచు నక్కడనుండి మణిమతి యనుపేరుగల పట్టణమునకుఁ బోయెను. అచ్చట వరగర్వితులగు నివాతకవచులనురాక్షసులు గలరు. వారిని సమీపించి యుద్ధమునకు రండని పిలిచెను. బలవంతులును పరాక్రమశాలురును నగువారందఱును నానావిధము లయిన యాయుధములను బట్టుకొని యుద్ధదుర్మదులయి సంతోషించుచు నెదురుకొనిరి. తరువాత శూలములతోడను, త్రిశూలములతోడను, కులిశములతోడను, పట్టసములతోడను, కత్తులతోడను, పరశ్వధములతోడను రాక్షసులు దానవులు పరస్పరము యుద్ధము చేయ మొదలిడిరి. ఇట్లు వారి కొక్కసంవత్సరము యుద్ధము జరిగినది. అం దిరు

తెగల వారికిని జయముగాని పరాజయముగాని కనుపించలేదు. అప్పుడు త్రిలోకగతియు నవ్యయుఁడును నగు బ్రహ్మదేవుఁడు విమాన మెక్కి యచ్చటికి వేగముగా వచ్చి నివాతకవచాదులను యుద్ధమునుండి వారించి కోపయుక్తుఁడై సత్యమును దెలిసినవాఁడుగనుక నిట్లనియె: "రాక్షసులారా! ఈరావణుఁడు సురాసురులచేతను జయింపఁదగినవాఁడుగాఁడు. మీరును నట్లే దేవదానవులచే జయింపఁదగినవారు గారు. కావున మీరు రావణునితో స్నేహము చేసికొనుఁడు. స్నేహితులగు మీకు సర్వార్థములును విభక్తములు గాకుండ నుండునుగాక! ఇందు సందియ మొందకుఁడు." అనిచెప్పి వారికిని రావణునకును అగ్నిసాక్షికముగా స్నేహము చేయించి బ్రహ్మదేవుఁడు సంతోషించుచు సత్యలోకమునకుఁ బోయెను. రావణుఁడు యథాన్యాయముగా నచ్చట నొక్కసంవత్సరము వఱకును నివసించివాఁడై తనపట్టణములో నున్నట్లుగానే యమంద మైన యానందమును బొందుచుండెను. ఇట్లచ్చట వారితో స్నేహముగా నుండి నివాతకవచుల వలన తొంబదితొమ్మిది మాయలు నేర్చుకొనెను. తరువాత వరుణదేవునిపట్టణమును వెదకుచు నారసాతలములో సంచరించుచుండెను. తరువాతఁ గాలకేయు లనురాక్షసులు కాపురమున్న యశ్మనగరమును గూర్చి పోయి, యచ్చట బలవంతులగు కాలకేయులను జంపెను. మఱియు శూర్పణఖయొక్కభర్తయగు విద్యుజ్జిహ్వుని గత్తితో నఱకెను. వాఁడు మిక్కిలి బలగర్వితుఁడు. అట్టిబాధమఱఁదిని యుద్ధములో మెఱపుఁదీఁగవంటి తననాలుక సాచి రాక్షసులను నాకివైచుచున్న వానిని వధించి, మిగిలినరాక్షసులను నాలుగు వందలమందిని ముహూర్తకాల ములోఁ జంపెను.

తరువాత శరత్కాలమేఘమువలెను, వెండికొండవలెను బ్రకాశించుచున్న వరుణునిమందిరమును రాక్షసరాజైన రావణుఁడు చూచెను. అచ్చటఁ బాలువర్షించుచున్న కామధేనువును జూచెను. ఆకామధేనువు పొదుగునుండి స్రవించుచున్న క్షీరముచేతనే పాలసముద్రము ప్రవర్తించినది. దానినుండి చల్లనికిరణములు గల చంద్రుఁడు పుట్టెను. మఱియు నాకామధేనువు శివునకు వాహనమైన నందిని గన్నది. నురుగు దిని జీవించు పరమఋషు లాసముద్రము నాశ్రయించియుందురు. స్వధను భుజించువారికి స్వధయు, దేవతల కమృతమును నాసముద్రమునుండియే

పుట్టినవి. ఆకామధేనువునే మనుష్యులు సురభి యని చెప్పుచుందురు. ఇట్టిపరమాద్భుతనిధాన మగు కామధేనువునకుఁ బ్రదక్షిణము చేసి యనేకవిధసైన్యముచే వత్కొనఁబడుచు మహా భయంకరముగా నున్న వరుణునిపట్టణములోఁ బ్రవేశించెను. అది జలధారలతో నిండి యున్నది. శరత్కాలమేఘమువలెఁ బ్రకాశించుచున్నది. అందు నిత్యమును సంతో షించుచుండు వరుణుని మంత్రివర్యునుజూచెను. తరువాత సభాస్థలములో వరుణునిసేనాధ్యక్షులనుగొట్టి వాఁచేదెబ్బలుదిని, తరువాత 'రావణుఁడు యుద్ధమునకు వచ్చియున్నాఁడనియు రావణునితో యుద్ధమైనఁజేయుము లేదేని చేతులు జోడించుకొని యోడితి నని నైనను జెప్పుము. నీకు భయము లేదు. అని మీరాజుతోఁ జెప్పి రం'డని యోధులతోఁ జెప్పిపం పెను. ఇంతలో మహోత్సుఁడగు వరుణునికొడుకులు మనుమలు తమ సేనాధ్యక్షులగు గోపుష్కరులతోఁగూడఁ గోపించినవారై తమతమ సైన్యములతోఁ గూడుకొనినవారయి, కామగమనము గలవియు నుదయించిన సూర్యునివలెఁ బ్రకాశించుచున్నవియు నగు రథములపై నెక్కి బయలుదేఱిరి. తరువాత వరుణునివారికిని రావణునికిని దారుణమును రోమహర్షణమును నగు యుద్ధము జరిగినది. మహాబలపరాక్రమములు గల రావణునిమంత్రులచేఁ క్షణకాలములో వరుణునిబలమంతయుఁ బడఁ గొట్టఁబడినది. వరుణపుత్రులు తమసైన్యము యుద్ధములోఁ బడిపోవుట చూచి బాణములచేఁ బీడింపఁబడి యుద్ధము చాలించి మరలిరి. ఇట్లు మహీతలమందున్నవారై వారు పుష్పకవిమానముపై నున్న రావణుని జూచి కామగమనము గల రథములతోఁగూడ శీఘ్రముగా నాకాశ మార్గమునఁ బ్రవేశించిరి. తరువాత వారు సమానమైన స్థానమును బ్రవేశింపఁగానే దేవదానవులవలెనే యిరుతెగలవారికిని దొమ్మిగా నాకాశయుద్ధము జరిగినది. తరువాత వారు యుద్ధములో నగ్నిజ్వాల లతోఁ సమానములగు బాణములను బ్రయోగించి రావణుని విముఖుని గాఁజేసి సంతోషసూచకముగా వివిధములయిన ధ్వనులు గలుగునట్లుగా నార్చిరి. తరువాతను రావణుఁడు విముఖుఁడైయుండుటను జూచి మహో దరుఁడను రాక్షసుఁడు కోపించి మృత్యుభయము విడిచి యుద్ధము గోరి వచ్చెను. వాఁడు వరుణపుత్రులరథములను, కామగమనముగలిగి వాయువువంటివేగముగాఁ బోఁగల గుఱ్ఱములను, సారథులను గదతోఁ

గొట్టి క్రిందఁ బడఁజేసెను. ఇట్లు వరుణపుత్రుల యోధులనందఱను జంపి వారిని విరథులనుగాఁ జేసి పెద్ద అంకెవేసెను. ఇట్లు మహోదరునిచేఁ దమబలమంతయుఁ నేలఁ గలుపఁబడుట చూచి వరుణునికొడుకులు రథములను విడిచి తమప్రభావమువలన భయములేకుండ నాకాశమునందు నిలిచిరి. తరువాత ధనుస్సులను సిద్ధముచేసి మహోదరుని భేదించి యతి కోపముతో రావణుని వెంటఁబడిరి. మేఘములు కొండమీఁద వర్షించి నటుల, మిక్కిలి దారుణములును పిడుగులతో సమానములును నగు బాణములను రావణునిపైని వర్షించి మిక్కిలి పీడించిరి. తరువాత రావణుఁడుకోపించి ప్రళయాగ్నివలె భయదేఁకి మహాభయంకరము లగు బాణములను వర్షించి వారి మర్మస్థానములనుగొట్టి బాధించెను. పదాతులగు వరుణపుత్రు లాబాణవర్షముచేతనే మిక్కిలి వ్యాకులపడు చుండఁగా రావణుఁడు విచిత్రములగు భల్లములను, ముసలములను, పట్టసములను, శక్తులను, శతఘ్నులను, తోమరములను వారిపైని విడి చెను. వారట్లు దెబ్బలు తిన్నవారై యఱువదిసంవత్సరములయేనుఁగులు బురదలోఁ జొచ్చి పీడింపఁబడుచున్నట్లు పీడితులై పడిపోయిరి. ఇట్లున్న వరుణపుత్రులను జూచి రావణుఁడు సంతోషించుచు వర్షకాలపు మేఘము లుజేసినట్లు పెద్దఅంకెవైచెను. మఱియు నారావణుఁడు మహానాదము చేసి వరుణపుత్రులను గొట్టుచుండెను. ఇట్లు మేఘములు వర్షించినట్లు బాణాదులను వర్షించి బాధించుచుండఁగా వరుణపుత్రులు విముఖులయి భూమిమీఁద పడిపోయిరి. చావఁగా మిగిలియున్న పరిచారకులు వారిని శీఘ్రముగా నింటికిఁ దీసికొనిపోయిరి. తరువాత రావణుఁడు వరు ణునితోఁ జెప్పుఁడని వరుణపరిచరులతోఁ జెప్పఁగా, దారుణుఁడగు మంత్రి ప్రహస్తుఁ డనువాఁడు రావణునితో నిట్లనియె: "మహారాజా! వరు ణుఁడు సంగీతము వినఁటకై బ్రహ్మలోకమునకుఁ బోయియున్నాఁడు. రాజింటలేనప్పుడు నీపరిశ్రమమంతయు వ్యర్థము. ఇంటిదగ్గఱ నున్న వరుణపుత్రులు వచ్చి నీతో యుద్ధముచేసి పరాజయమును బొందిరి గదా! ఇఁక నెవరితో యుద్ధము చేయుదువు?"అని చెప్పఁగానే సంతో షించి రావణుఁడు తనవేరు చాటించి, యట్టహాసములుచేయుచు సింహ నాదములు చేయుచు వరుణనగరమునుండి మరలి వచ్చినత్రోవనే పుష్పక విమానమునపై లంకకు బయలు దేఱెను.

ఇక్కడనుండి ప్రక్షిప్తసర్గములు

1-వ సర్గము

రావణుఁడు బలిని జూచుట

ఇట్లు వసిష్ఠునిపుత్రమునుండి రావణుఁడు హస్తధ్వనులు చేయుచు బయలుదేఱి హర్షముచేత గర్వరహితమగుపడి మాటలాడుచున్న మహోదరునితోఁ గూడి మరల నక్షనగరమునకు వచ్చి యుద్ధదుర్మదుఁడై విహరించుచుండెను. ఇట్లు విహరించుచు రావణుఁడచ్చట వైడూర్యతోరణములతోఁగూడినదియు, ముక్తాజాలకములతో నలంకరింపఁబడినదియు, బంగారుస్తంభములచే సాంద్రమైనదియు, నెచ్చటఁ జూచినను తిన్నెలుగలదియు, వజ్రములచేతను స్ఫటికములతోడను గట్టఁబడిన సోపానములుగలదియు, చిఱుగంటలతోఁ గూడినదియు, పలువిధములైన యాసనములు గలదియు, దేవేంద్రనిమందిరముచందమున నందమైనదియు నగు నొకానొకదివ్యమందిరమును జూచెను. ప్రతాపవంతుఁడగు నాదశగ్రీవుఁడాయింటిని జూచి "మేరుమందరములతో సమానమైన యీచక్కనియిల్లెవరిదో తెలిసికొని రమ్ము" అని ప్రహస్తునితోఁ జెప్పఁగా, నతఁడు వెంటనే బయలుదేఱి యాయింటిలోఁ బ్రవేశించి యాతొలిదివ్యాకమునందెవ్వరును లేకుండుట చూచి రెండవకక్ష్యలోనికి వెళ్లెను. ఇట్లు కక్ష్యాంతరము లేఁడు దాఁటి యచ్చట నొకజ్వాలను జూచెను. అచ్చట నొకదివ్యపురుషుని జూచెను. ఆయన వీనిని జూచినవెంటనే సంతోషించి యొక్కమాఱు నవ్వెను. ప్రహస్తుఁడాతఁడు నవ్వుట చూచి పులకాంకితగాత్రుఁడైపోయెను. ఆపురుషుఁడు జ్వాలామధ్యమున హోమమాలియై మోహమును గలిగించుచు సూర్యునివలెనే తేజోవిచూచుటకు సాధ్యపడక రెండవయమునివలెఁ గనుపడెను. అచ్చటి వృత్తాంతమంతయుఁ జూచి తొందరపడుచుఁ బ్రహస్తుఁడచ్చటినుండి బయలుదేఱి రావణునియొద్దకు వచ్చి చెప్పెను. ఆమాట వినఁగానే రామా! రావణుఁడు వెంటనే పుష్పకమునుండి దిగి కాటుకకొండవలెఁ జూపట్టుచు నాదివ్యమందిరములోఁ బ్రవేశింపఁదలంచి యటుపోవఁగా, నెదుటఁ జండప్రకాశియు వపుష్మంతుఁడునగు పురుషుఁ డగపడెను. అతఁడు చూచుటకు భయంకరుఁడై జ్వాలాజిహ్వాడైద్వార మావరించియుండెను. ఎఱ్ఱనికన్నులు, తెల్లనిమొగము, దొండ

పండువంటి పెదవి, ఊర్ధ్వరోమములు, మహాభయంకరమైన ముక్కు, శంఖమువంటి కంఠము, పెనుదౌడలు, గూఢమైన గడ్డము మీసములు, అణఁగియున్న యెముకలు, పెద్దపెద్దకోఱలు గలిగి చూడఁగానే గగుర్పాటును గలిగించుచున్న పురుషుని, అతనిచేతిలోనున్న లోహాముద్గరమును, అతఁడు ద్వారమున కడ్డుగా నిలిచియుండుటయుఁ జూడఁగానే రావణుని శరీరమంతయు నొక్కమాఱుగాఁ బులకరించినది. వానిహృదయము చలించినది. ఒడలు వడవడవడఁకుచున్నది. రామా! రావణుఁడపశకున ములనుగూడఁజూచి యాలోచింపఁదొడఁగెను. ఇట్లాలోచించుచుండఁగా నాపురుషుఁడే యిట్లనియె: "రాక్షసుఁడా! నీవు దేనిని జింతించుచున్నావో వేగముగాఁ జెప్పుము. నీకు భయము లేదు. నీయిచ్చకువచ్చిన మచ్చునానే చెప్పుము" అని యడుగఁగా, "నేను యుద్ధభిక్షకై వచ్చితి" ననెను. అతఁడును సంతోషించి "మంచిది. యుద్ధభిక్ష యిచ్చెద"నని చెప్పి మరల నిట్లనియె: "రావణా! నీవు నాతో యుద్ధము చేయుదువా? బలితో యుద్ధము చేయుదువా? ముం దాసంగతి చెప్పు"మని యనఁగానే మరల రావణునకు శరీరమంతయుఁ బులకరించినది. కొంతసేపునకు ధైర్యము దెచ్చుకొని యిట్లనియె: "పలుకునేర్పుగల యోమహాత్మా! యీ యింటిలో నెవ్వరున్నారో చెప్పుము. వానితోడనే యుద్ధముచేసెదను. లేకున్న నీయిష్టముచొప్పునఁ జేసెదను" అనఁగానే "దానవేంద్రుఁడగు బలిచక్రవర్తి లోపల నున్నాఁ"డని బదులు చెప్పి మఱియు నిట్లనియె: "రావణా! బలిచక్రవర్తి మిక్కిలి యుదారమైన యంతఃకరణము గలవాఁడు, మహాశూరుఁడు, సత్యమైన పరాక్రమము గలవాఁడు, మహావీరుఁడు, అనేకములగు మంచిగుణములు గలవాఁడు, వేయేల? పాశహస్తుఁడగు సంతకునివంటివాఁడు, ఉదయించిన సూర్యునివలెఁ దేజశ్శాలి; యుద్ధమునుండి యెన్నఁడును మరలినవాఁడు గాఁడు, పట్టుదల గలవాఁడు, జయింప వీలులేనివాఁడు, గుణసముద్రుఁడు, జయించువాఁడు మఱియు మధురములగు మాట లాడువాఁడు, గురువులయందును విప్రులయందును భక్తిగలవాఁడు, సంవిభాగము గలవాఁడు, కాలము నెదురు చూచువాఁడు, మహాసత్త్వసంపన్నుఁడు, సత్యవచనుఁడు, చల్లగాఁ జూడఁదగినవాఁడు. అట్టి సర్వగుణోపేతుఁడగు శూరుఁడును నిత్యమును స్వాధ్యాయమునం దాసక్తుఁడును నైయుండును. అతఁడే గర్జించువాఁడును,

వర్షించువాఁడును. అతఁడే వీచుచుండును, జ్వలించుచుండును, తపించుచుండును. అతఁడు దేవతలకుఁగాని, రాక్షసులకుఁగాని, భూతములకుఁగాని, పన్నగులకుఁగాని, మహర్షులకుఁగాని భయంపడువాఁడు గాఁడు. అట్టివానితో నేల యుద్ధము చేయఁబోకొదవ్ర! రాక్షనేశ్వరా! అంతగా నీవ్ర బలిచక్రవర్తికో యుద్ధము చేయ నిశ్చయించితివేని వేగముగా లోపలకుఁబోయి యామహాత్త్వునితో యుద్ధము చేయుము. ఎవరు వలదన్నారు?" ఇట్లాపురుషుఁడు చెప్పఁగానే లోపలకుఁబోయి రావణుఁడు బలిని జూచెను. అతఁడును వీనిని జూచి యట్టిహాసము చేసెను. ఆదానవశ్రేష్ఠుఁ డగుబలి సూక్ష్మనివలెఁ దేజోమూర్తిరాకి విశ్వరూపియై వెంటనే రావణువి బట్టుకొని తొడమీఁద గూర్చుండఁబెట్టుకొని, 'నాయనా! రావణా! నీ వేమిపని కలిగి వచ్చితివో చెప్పుము. నీకోరిక నెఱవేఱ్చి పంపెదను' అని యడుగఁగానే, రావణుఁ డతనితో నిట్లనియె: "మహాభాగా! నావచ్చినకార్యము మఱియేమియుఁ లేదు. నిన్నుఁ బూర్వము విష్ణుమూర్తి మాయచేసి బష్టునిగాఁ జేసెనని వినియుంటిని. కావుననే నిన్ను విడిపించుటకు శక్తిగలవాఁడను గనుక వచ్చితిని. నిన్ను విడిపించి పోయెదను. సంశయపడకుము" అని యనఁగానే యతఁడు నవ్వి రావణునితో నిట్లనియె.

"రావణా! అటులేని వినుము చెప్పెదను. ఇప్పుడు నీకు ద్వాపరము దగ్గఱి యగపడిన పురుషుఁడు నిత్యమును నచ్చటనే యుండును. అతనిచే రాక్షసశ్రేష్ఠులు మఱియుఁ గొందఱు బలవంతులు పూర్వులు పూర్వతరులు పూర్వతములు స్వాధీనపఱుచుకోఁబడిరి. అతఁడే యిట్లు నన్నుఁ గట్టి పడవైచినవాఁడు. ఏది దాఁటరానిదిగదా! రావణా! ఆమహాపురుషుని నెవరు వంచింపఁగలవారు? వేయేల? ఆద్వారమునొద్ద నున్న పురుషుఁడు సర్వభూతములను సంహరించువాఁడు. అతఁడే చేయువాఁడును, జేయించువాఁడును, ధాతయు, భువనముల కీశ్వరుఁడును నని యెఱుఁగుము. కాలత్రయమునకును సాక్షిగా నుండు నాయనను నీవు గావు, నేను గాను, బ్రహ్మాదులుగూడఁ దెలిసికొనఁజాలరు. అతఁడే కలిరూపుఁడు, కాలరూపుఁడు, సర్వభూతాపహారకుఁడు, లోకత్రయమునకుఁ గర్త, భర్త, సృజించువాఁడు, సంహరించువాఁడును. అతని కావ్యంతములు లేవు. అతఁడే మాటిమాటికిని లీలగా జగములను బుట్టించుచుఁ బెంచుచు

సంహరించుచు నుండును. ఆమహేశ్వరుడే కరణము, కారణము, కర్తయు నైయుండును. అతడు చేసినయజ్ఞములకును దానములకును హోమాది క్రియలకును ఫల మిచ్చువాడు. ఆలోకేశుడు సర్వమును సృజించువాడును రక్షించువాడును. ఇందులకు సందియపడ నక్కఱలేదు. వేయేల? నాయనా! ఇట్టి మహాభూతస్వరూపుడగుపురుషుడింకొకడెందును నుండఁబోడని యెఱుంగుము. పౌలస్త్యా! నేను నీవు మనపూర్వులు మొదలగువారందఱును నీమహాత్మునిచేఁ బశువులు క్రాడునఁ గట్టఁబడినట్లు గట్టఁబడియున్నాము. మఱియు వృత్రాసురుఁడు, అనలుఁడు, దనువు, శుంభుఁడు, నిశుంభుఁడు, శృంభుఁడు, కాలనేమి, ప్రహ్లాదుఁడు, వైరోచనుఁడగుబలి, కాలకేయులు, తారకుఁడు, ముచుకుందుఁడు, వివర్ధనుఁడు, హిరణ్యాక్షుఁడు, మధుఁడు, కైటభుఁడు, ధూమ్రుఁడు, శంబరుఁడు, యమళార్జునులు, కంసుఁడు, శకుఁడు, కూటుఁడు, మృదువు మొదలగు వీరందఱును అగ్నివలెనే తపించువారును, సూర్యునివలెనే వెలుంగుచుండువారును, గాలివలె వీచుచుండువారును, మేఘునివలె వర్షించుచుండువారును నైయుండెడివారు. అందఱును యజ్ఞములు చేసినవారు. అందఱును గొప్పతపస్సు చేసినవారు. అందఱును మహాత్ములు. మఱియు నందఱును యోగనిష్ఠులు. అందఱును మహైశ్వర్యములను సంపాదించి యఖండమైనభోగముల ననుభవించినవారు. అందఱును దానములు చేసిరి; యజ్ఞములు చేసిరి; వేదముల జదువుకొనిరి; ప్రజలను బాగుగాఁ బరిపాలించిరి; తమపక్షమువారిని బాగుగా రక్షించిరి; శత్రువులను సంహరించిరి; మూఁడులోకములయందును వారికి యుద్ధములో సమానులు లేరు. వారు మహాశూరులు; మంచిమంచివంశములయందుఁ బుట్టినవారు; సమస్తశస్త్రాస్త్రములను దెలిసికొన్నవారు. వారికిఁ దెలియని విద్యలే లేవు. యుద్ధములలోఁ నుండి వారు మరలియెఱుఁగరు. ఆమహాత్ములందఱును దేవరాజ్యముల గోరినవారలే; యుద్ధములో వేలకొలఁదిమాయలు దేవతలను జయించినవారు; దేవతల కప్రియము నాచరించుటయందు సామర్థ్యము గలవారు; స్వపక్షమును బరిపాలించుటకు శక్తిగలవారు; మిక్కిలి మదించినవారు; భోగాసక్తులు; బాలసూర్యునితో సమానమైన తేజస్సుగలవారు నగు నిట్టివారికంటకునికి నీశ్వరుఁడైన విష్ణు వితఁడు; నశింపఁ జేయు నుపాయము నెఱింగిన హరియితఁడు. అప్పుడప్పుడు సంహారము

చేయనెంచి ప్రాదుర్భవించి యీపని కాఁగానే తనయొప్పటిరూపము నవలంబించియుండును. ఈకేతిగా నీమహాత్మునిచేత మహాత్ములగు మానవశ్రేష్ఠులు నాశమును బొందింపఁబడిరి. మఱియు నతఁడు యుద్ధములలో ధర్షింపశక్యముగాని రాజులనుగూడఁ బరాజయమునుబొందించి కృతాంత బలచోదితులయినవారి సంబలను నశింపఁజేసియున్నాఁడు."

ఇట్లు చెప్పి మఱల చాబలిచక్రవర్తి రావణునితో నిట్లనియె: "సరియేకాని, నాయనా రావణా! ఆమంతుచున్న యగ్నివలెనున్న కుండలము పట్టుకొని నాచగ్గఱకు రమ్ము. తరువాత నే నవ్యయమగు ముక్తికారణమును జెప్పెదను. నేను జెప్పినట్లు కుండలము దెమ్ము. అలస్యము చేయకుము" అని బలిచెప్పఁగానే యీమాట విని మహాబలుఁడగు రావణుఁడు వెఱ్ఱిచు గొప్పదగు దివ్యమైన యీచక్రమున్నచోటికిఁ బోయి రామా! బలదర్పితుఁడైన యీరావణుఁ డద్దానిని విలాసముగాఁ బెల్లగింపఁబోయెను. కాని దానినిఁ గదలుపఁజాలకపోయెను. ఎంతప్రయత్నించినను అది గదలినదే కాదు. సిగ్గుపడిపోయెను. మఱల మఱలఁ గదలించి చూచెను. లాభము లేకపోయినది. తుదకుఁ దానే భూమిమీఁదఁ బడిపోయెను. మొదలునఱికిన వ్రాయువలెఁబడిపోయి నెత్తుటఁ క్రక్కుకొనెను. ఇంతలో రాక్షసునిమంత్రి లాపుష్పకమునుండి యీహాకారముచేయఁగా నాచప్పుడు వినవచ్చినది. తరువాత రావణుఁడు గొంతసేపటికిఁ దెలివితెచ్చుకొని లేచి సిగ్గుపడి శిరస్సు వంచుకొని యుండుట చూచి బలి యిట్లనియె: "రాక్షసశ్రేష్ఠా! ఇటు రమ్ము. నేను జెప్పుమాట వినుము. ఇప్పుడు నీవెత్తఁ బోయి యెత్తఁజాలక పోయిన యది మణివిభూషితమైన యీకుండలము మాపూర్వుఁడగు హిరణ్యకశిపుఁడు చెవినిదాల్చినది. బాగుగాఁజూడుము. ఇది యొక్కటి యిచ్చటఁ బడినది. మహాబలా! రెండవకుండలము మఱి యొకచోఁ గొండచఱియమీఁదఁ బడినది. అతఁడు యుద్ధము చేయుచుండఁగాఁ గిరీటము చేదినమీఁపమున భూమిమీఁదఁ బడిపోయినది. ఆహిరణ్యకశిపుఁడు మాపూర్వపితామహుఁడు. అతనికి మృత్యువు లేదు; యముఁడు లేఁడు. రోగములు లేవు. అతనికిఁ బగటియందుగాని రాత్రియందుగాని యుభయసంధ్యలయందు గాని మరణము లేదు. పచ్చిదానిచేతను గాని యెండినదానిచేతనుగాని యేవిధమైన యాయుధముచేతనుగాని యస్త్ర విశేషములచేతనుగాని మరణము లేదు. అతఁడు తన కుమారుఁడగు ప్రహ్లా

దుసితో నతిదారుణమైన వాదమును బెట్టుకొనెను. ఇట్లు వాదము జరుగు చుండగనే లోకభయంకరుండగు నాదివ్యపురుషుడు సర్వానును భగవం తునిగాఁ జూచుచున్న మహాభక్తుఁడగు ప్రహ్లాదునిమాట యథార్థము చేయుటకై యప్పుడు నరసింహరూపముతో స్తంభమునుండి బయటికివచ్చి, యచ్చటియల్లరియంతయుఁజూచి బాహువ్రులు సాఁచి యాహిరణ్యకశిపుని బట్టుకొని గోళ్లతో నతని హృదయముఁజీల్చి యమునియింటికిఁ బంపించెను. అటువంటి మహాసుభాపుఁ డగు నాభగవంతుఁడే నాద్వాపము నొద్ద ద్వాప పాలకుఁడై యున్నాఁడు. ఆవాసుదేవుఁడు నిరంజనుఁడు. ఆదేవాధిపుని యొక్క యథార్థము నేను జెప్పెద నాలకింపుము. నీహృదయము భక్తి భావముతోఁ గూడియుండునట్లు చేసికొని యాకర్ణింపుము. ఇపు డా ద్వాపముకడ నున్న పురుషుఁడు వేలకోలఁది యింద్రులను, అయుతముల కోలఁది దేవతలను, వందలకోలఁది సప్తఋషులను దనయధీనము చేసికొని యున్నాఁడు" అని యిట్లు చెప్పినబలిమాటలు విని రావణుఁ డిట్లనియె.

నేను బాశహస్తుఁడును, మహాజ్వాలాపరీతుఁడును, ఊర్ధ్వరోముఁ డును, భయంకరుఁడును, ప్రేతములకు రాజునగుయముని మృత్యువుతోఁ గూడఁజూచితిని. మఱియు నాయముఁడు మెఱుపుఁదీఁగవంటినాలుకయు, పెద్దపెద్దదంష్ట్రలు, సర్పములవంటియు వృశ్చికములవంటియు రోమములు, ఎఱ్ఱనికన్నులు, భయంకరమయిన వేగము గలిగి సర్వజంతువులకును భయం కరుఁడై సూర్యునివలెఁ దేజోమూడఁజాలనివాఁడు ; యుద్ధములలో మరలనివాఁడు; పాపాత్ములను శిక్షించువాఁడునుగదా ! నే నట్టివానిని యుద్ధములో జయించితిని. నాకు వానితో యుద్ధము చేయునపుడు భయముగాని పీడగాని కలుగలేదు. ఇప్పుడు నీవు చెప్పుచున్న వానిని మాత్రము నేనెన్నఁడును విని యుండలేదు. కాఁబట్టి యతనిసంగతి చెప్పవలయు ననియడుగఁగా బలి యిట్లనియె. "నాయనా ! ఇతఁడే మూఁడులోకములను బుట్టించువాఁడు. ఇతఁడే హరియు నారాయణుఁడు నగుప్రభువు. ఇతఁడు కపిలుఁడు, అనంతుఁడు, విష్ణువు, నారసింహుఁడు, మహాద్యుతిశాలి. మఱియు సత్యమునకుఁ జోటు, తేజశ్శాలి, పాశ హస్తుఁడు, భయంకరుఁడు, ద్వాదశసూర్యులతో సమానమైన కాంతి గలవాఁడు, పురాణపురుషోత్తముఁడు, నీలమేఘమువంటి కాంతికల వాఁడు,సురలందఱికిను నాయకుఁడు, దేవతలలో స్తుత్తముఁడు. మఱియు

జ్వాలామాలి. మహాబాహుడు, యోగి, భక్తజనులకు మేలుచేయు వాడు. ఇతడే లోకములను ధరించువాడును, సృజించువాడును, కాలరూపుడై సంహరించువాడునునై యుండును. చక్రాయుధధారి యగునితడే యజ్ఞములు, యజ్ఞములుచేయువాడునునై యుండును. ఇతడే సర్వదేవమయుడును, సర్వభూతమయుడు నని చెప్పదగిన వాడు. ఇంతయేల యితడే సర్వలోకమయుడు, సర్వజ్ఞానమయుడును సర్వరూపియు మహారూపియు బలదేవుడు మహాభుజుడు వీరహంత యు. మూడులోకములకును గురువు, అవ్యయుడును ననియిట్లు మమముక్షులగు ముని లంపటులు జెప్పుచుందురు. క్షీరపురుషుని జెప్పి కొన్నవారికిని బాపములతో సంబంధ ముండదుబోదు. అతనిని స్మరించినను అతనినిగుఱించి యజ్ఞాదులు చేసినను సర్వకామములును నెఱవేఱు చుండును." అని యిట్లు చెప్పినబలి మాటలు విని కోపముచే నెఱ్ఱబడిన కన్నులుగలవాడై యాయుధములు పట్టుకొని మహాబలశాలి యగు రావణుడు డక్కడనుండి బయలుదేఱెను. అటువంటిరావణుని జూచి ముసల మనునాయుధము చేతితో బట్టుకొని ద్వారమునొద్దనున్న యాభగవంతుడు బ్రహ్మకు మేలుచేయు తలంపుగలవాడయి "ఈపాపాత్ముని నేనిపుడు చంపను." అని నిశ్చయించుకొని విశ్వరూపుడు గనుక నాయన యచ్చటనే యంతర్ధానము నొందెను. ఎంతప్రయత్నించినను మఱి యాపురుషుడు రావణునికిని గనుపడలేదు.

2-వ సర్గము

రావణుడు సూర్యలోకమునకు బోవుట

తరువాత నాలోచించుకొని రావణుడు సూర్యలోకమునకుం బోయెను. అచ్చట మేరుపర్వతశిఖరమునై నారాత్రి నివసించి సూర్యుని గుఱ్ఱముల వేగమును మనోవేగమును గలదియు, దివ్యమును విహార ప్రదేశమును నగు నాకసమున నున్నదియు నగు పుష్పక మెక్కి బయలు దేఱి సర్వతేజోమయుడును, స్వయంప్రకాశమానుడును, శుభమయిన యాకృతిగలవాడును, మంచిబంగారుభుజకీర్తులచేతను రక్తాంబరముల చేతను నలంకరింపబడినవాడును, శుభంకరము లగుకుండలములచే వెలుంగుచున్న ముఖముగలవాడును, రక్తమాలావిభూషితుడును,

కేయూరాదులగు నాభరణములుగలవాఁడును, రక్తచందనముచేఁ బూయఁబడిన దేహము గలవాఁడును, వేయికిరణములచే నుజ్జ్వలుఁడై యొప్పువాఁడును, ఏడుగుఱ్ఱములచేఁ బూన్పఁబడినరథముపైఁ గూర్చుండి యున్నవాఁడును, ఆదిమధ్యాంతములు లేనివాఁడును, సమస్తలోకములకు సాక్షిభూతుఁడును, ప్రభువును నగు సూర్యభగవానునిఁ జూచెను. ఇట్లు చూచి యారావణుఁడు సూర్యునితేజస్సుయొక్కబలముచేఁ బీడితుఁడై యున్న ప్రహస్తునితో నిట్లనియెఁ: "ప్రహస్తా! నీవు పోయి యతనితో నాయాజ్ఞను వినిపింపుము. రావణుఁడు నీతో యుద్ధము చేయఁదలంచి వచ్చియున్నాఁడని వినిపింపుము. ఇష్టమున్నచో యుద్ధము చేయుము; లేదేని యోడితినని యైనను జెప్పుము. రెండింటిలోను నేదేని యొకపక్షమవలంబింపుమనుము" అని రావణుఁడు చెప్పఁగానే యాప్రహస్తుఁడు సూర్యునియొద్దకుఁబోయి పింగళుండును చండియు ననుసూర్యుని ద్వారపాలకులను జూచి, వారితో రావణుని నిశ్చయమంతయుఁ జెప్పి యూరక యుండెను. ద్వారపాలకులలో నొకఁడగు దండి లోపలకుఁబోయి యావృత్తాంతమంతయు సూర్యునితోఁ జెప్పెను. దండి యనువాఁడు చెప్పిన సంగతియంతయు విని బుద్ధిపూర్వకముగా సూర్యుఁడిట్లనియెఁ: "దండీ! నీవు వెళ్లి రావణునినైనను జయింపుము; లేదేని యోడితి ననియయినను జెప్పుము. ఇపుడు నీబుద్ధికిఁ దోఁచినట్లు చెప్పుము. నేను కాలహరణమును సహింపఁజాలను" అని యిట్లు సూర్యుఁడు చెప్పఁగానే యామాటలువిని పోయి దండి రావణునితోఁ జెప్పెను. రావణుఁడామాటలు విని సూర్యుని జయించితినని చాఁపించి యచ్చటినుండి బయలుదేఱిపోయెను.

3-వ సర్గము

రావణుని చంద్రలోకప్రయాణము

తరువాత శ్రీరామా! బాగుగా నాలోచించుకొని రావణుఁడు చంద్రలోకమునకుఁ బోయెను. అచ్చట మేరుపర్వతముయొక్క రమ్యమైన శిఖరముపై నాఁటిరాత్రి నివసించెను. అప్పుడు దివ్యమాలికలు ధరించి దివ్యగంధ మలందుకొని యచ్చరలు సేవించుచుండఁగా నొకఁడు రథముపైఁగూర్చుండి పోవుచుండెను. అతఁడు శ్రమాక్రాంతుఁడై యచ్చరల దేహాములచేఁ జుంబింపఁబడినవాఁడగుచున్నవాఁడై విబోధమును గను

చుండెను. అటువంటివానిని జూచి రావణుడు కౌతూహలముతోఁ గూడినవాఁడై యచ్చటనే పర్వతుఁడను పేరుగల మునినొకనిని జూచెను. రావణుఁడామునివర్యుని జూచి యిట్లనియెఁ: "ఋషివర్యా! నీకు స్వాగతము. దైవవశమునఁ బట్టఁబడితివి. అచ్చరలచే సేవింపఁబడుచు రథ మెక్కి పోవుచున్న యాపురుషుఁడెవఁడు? వానికి సిగ్గున్నట్టు కను పట్టదు. వానికి భయము గూడ లేనట్టున్నది." అని రావణుఁడనఁగా విని పర్వతుఁడిట్లనియె. 'మహామతి వగువాఁడా! యథార్థమయిన సంగతి చెప్పెదను. ఇతఁడు లోకములన్నింటిని జయించి బ్రహ్మను సంతోషిం పఁజేసినవాఁడు. ఇతఁడు మోక్షమునకుఁ బోవుచున్నాఁడు. అది యుత్త మమయిన సుఖమును గలిగించుస్థానము. నీవు పరాక్రమముచేతను లోక ములను జయించి నట్లే, యితఁడును దనతపస్సుచే నన్ని లోకములను జయించినవాఁడు. ఇతఁడు పుణ్యాత్ముఁడు. వత్సా! యితఁడు సోమరసము ద్రాగి పోవుచున్నాఁడు. ఇంటిలో సంపియము లేదు. రాక్షసాధార్మా! నీవును నాకుఁబడవు: పత్న్యవ్రతుఁడవు. నీవంటి బలవంతులిటువంటి బ్రహ్మ చారులపైఁ గోపింపరు.' అని యిట్లాపర్వతమని చెప్పుచుండఁగానే మహా కాయము గలిగి తేజశ్శాలి యగు నొక యధికుఁడు గానవచ్చెను. అతఁడు మఱియు గీతవాద్యవినోదములఁ బగిలియుండెను. వానినిజూచి రావణుఁ డిట్లనియెఁ: దేవర్షీ! కిన్నరులు పాడుచుండఁగా నచ్చరలాడుచుండఁగా శో భాయమానుఁడైనమహాద్యుతిపరుఁడు నీపురుషుఁడెచ్చటికిఁ బోవుచున్నాఁడు? అని రావణుఁడడుగఁగాఁ బర్వతుఁడిట్లనియెఁ: రావణా! ఇతఁడు మహాశూ రుఁడు. యుద్ధములోఁ జయించువాఁడు. స్వామికార్యమునకయి జీవిత మును త్యజించినవాఁడు. ఇతఁడు యుద్ధములో సైన్యముతోఁ గూడిన మహావీరుల ననేకులను జంపి క్షీణుఁ జచ్చెను. ఇతఁడు యుద్ధములలో మరలనివాఁడు. ఇతఁడు యుద్ధము చేయుచుండఁగా నాయుధముచే నితని శరీరము శిథిలముగాఁ జేయఁబడినది. ఇతఁడిప్పుడు దేవేంద్రుని యింటి కతి థిగాఁ బోవుచున్నాఁడు. కాదేని తనయిచ్చకు వచ్చినచోటికిఁ బోవఁగలఁడు. ఈనరసత్తమునిఁ కిన్నరాదులు నృత్తగీతాదులచే సేవించుచుందురు. ఆమాటలు విని మరల నొకసూర్యునివంటి తేజస్సుగల పురుషునిజూచి 'వీఁ డెవఁ'డని పర్వతు నడుగఁగాఁ బర్వతుఁ డిట్లనియెఁ: "రావణా! బంగారు వికారమయిన రథముపైని గూర్చుండి యప్సరోగణముచే సేవింపఁ

బడుచుఁ బూర్ణచంద్రునితో సమానమయిన ముఖముగలవాఁడయి కనుపడుచున్న యీపురుషుఁడు సువర్ణమును దానము చేసినమహాత్ముఁడు. కావునఁనే విచిత్రములయిన యాభరణములును వస్త్రములును గలవాఁడై యున్నాఁడు. ఇతఁడు శీఘ్రగామియగు విమానమెక్కి పోవుచున్నాఁడు" అని చెప్పినపర్వతునిమాటలు విని రావణుఁడు మరలఁ బర్వతునితో నిట్లనియెఁ: "మునీశ్వరా! ఈపోవుచున్నరాజు లెవరు? వీరిలో నెవఁడైనను నాకు యుద్ధభిక్ష యీయఁగలవారున్నారా? పర్వతమునీ! వేగము చెప్పుము. భద్రమా! నీవు నాకుఁ బండ్రివంటివాఁడవు." అని యడుగఁగాఁ బర్వతుఁ డిట్లనియెఁ. "రావణా! వీరు స్వర్గమును గోరి పోవుచున్నారు. వీరుయుద్ధము చేయువారు గారు. కావలసినచో నీతో యుద్ధముచేయఁదగినవానిని నేనుజెప్పెదను వినుము. భూలోకమున మాంధాత యనురాజొకఁడు గలఁడు. అతఁడు విచిత్రాంబరభూషణుఁడు. సప్తద్వీపము లేలువాఁడు. చాల గొప్పవాఁడు. ఆతనిదగ్గరకుఁ బోయితివేని నీకు యుద్ధశ్రద్ధ తీఱఁగలదు." అని పర్వతుఁడు చెప్పఁగా విని రావణుఁ డిట్లనియెఁ. "పర్వతమునీ! నీవు చెప్పిన మాంధాతృమహారాజెచోనుండును? నిజముగాఁజెప్పుము; నేనిప్పుడే వానితో యుద్ధముచేయఁ బోయెదను." అను రావణునిమాటలు విని పర్వతుఁ డిట్లనియెఁ. రావణా! మాంధాత యనురాజు యువనాశ్వుని కుమారుఁడు; రాజశ్రేష్ఠుఁడు. అతఁడు తనబలముచేత సప్తద్వీపములను జయించి స్వర్గమునకుఁ బోవఁ నున్నాఁడు. అని చెప్పఁగానే మహాబాహుఁడగు నారావణుఁడు బ్రహ్మ యిచ్చినవరములచే గర్వించి యయోధ్యాధిపతియు, వీరుఁడును, రాజశ్రేష్ఠుఁడును సప్తద్వీపములకుఁ బ్రభువును రథమెక్కిపోవుచున్న వాఁడును బంగారువికారమై విచిత్రమై ప్రకాశించుచుండు మహాహారముచే వెలుఁగుచు దివ్యమైనగంధ మలందుకొని దివ్యమాలాలంకృతుఁడై రూపముచేతను జాజ్వల్యమానుఁ డైనవాఁడును నగు మాంధాతను జూచి "నాకు యుద్ధభిక్ష యిమ్ము. లేదేని యోడితిననియైనను జెప్పుము" అని యనుచున్న రావణుని జూచి నవ్వుచు మాంధాత యిట్లనియెఁ: "రావణా! నీకుఁ బ్రాణములమీఁద నాశ లేకయున్నచో నాతో యుద్ధమునకు రమ్ము" అను మాంధాతమాటలు విని రావణుఁ డిట్లనియెఁ: "ఓరీ! యీరావణుఁడు వరుణునకుఁగాని, కుబేరునకుఁగాని, యమునకుఁగాని భయపడి యెఱుఁ

గడే. ఇక మనుష్యమాత్రుడవగు నీకు భయమను మనుకొంటివిరా!" అని యతనితోడజెప్పి రావణుడు కోపమువలన వానిని దహించువాని వలె యుద్ధదుర్మదు లగురాక్షసుల కాజ్ఞాపించెను. మరాత్తుడగు రావణుని యొక్కమంత్రులు కోపించినవారై బాణవర్షమును వర్షించిరి. తరువాత నామహాబలవంతుడగు మాంధాత కోపించి యజిహ్మగము లగుకంకపత్ర ములు గలబాణములచేఁ బ్రహస్తుడు, శుకుడు, సారణుడు, మహో దరుడు, విరూపాక్షుడు, మారీచుడు, అకంపనుడు మొదలగువారిని గట్టిగాఁ గొట్టెను. తరువాత ప్రహస్తుడు రాజుమీఁద బాణవర్షము వర్షించెను. అరాజు తనదగ్గఱకు రాకుండఁగనే యాబాణములను ద్రోవ లోనే ఖండించెను. మఱియు నతఁడు ప్రయోగించిన భుశుండులచేతను, భల్లములచేతను, భిండివాలములచేతను, తోమరములచేతను గొట్టఁబడి రాక్షసులు మండుచున్న యగ్ని నెదుర్కొనిన పిడుతలవండువలె మాఁడి పోవుచుండిరి. మఱల నారాజు కోపించి గొడ్డుబాణములచేత నారావ ణునిఁ గొట్టెను. మఱియు నామహారాజు తోమరములు మొదలగువాని చేతఁ బూర్వము కుమారస్వామి క్రౌంచపర్వతమును భేదించినట్లు రావ ణుని భేదింప మొదలిడెను. తరువాత వజ్రాయుధమువంటి మున్గరమును గిఱగిఱఁ ద్రిప్పి యతివేగముగా రాక్షసునిరథమున్నై బడునట్లుగా విసరెను. అది వచ్చి పిడుగుపడినవడువున రావణునిమీఁదను బడినది. దానిపాటుచే రావణుఁడు ఘూర్ణిల్లుచున్నై యింద్రధ్వజమువలెఁబడిపోయెను. అప్పు డా రాజు చాలసంతోషించినవాఁడై హర్షముతోఁ గూడినబలము గలిగి ప్రకాశించెను. వేయేల? ఆతఁడు చంద్రునియొక్క సమస్తకిరణములతోడను స్పృశింపఁబడిన సముద్రమువలెఁ బొంగియుండెను. తరువాత రాక్షస సైన్యమంతయుఁ దెలివితప్పిపడియున్న రావణునిఁజుట్టు వారుకొనియుండిరి. కొంతసేపటికిఁ దెలివితెచ్చుకొని లంకేశ్వరుఁడును లోకరావణుండును నగురావణుఁడు మాంధాతశరీరమును బీడింపమొదలిడెను. మహాబలుఁ డగురావణుఁ డతనిరథమును గుఱ్ఱములతోఁగూడఁ బాడుచేసెను. అట్లు విరథుఁడై మఱల వెంటనే పెల్లుగ ప్రాయుగంటలతోఁ గూడికొనిన శక్తిని బూని బలపూర్వకముగా రావణునిమీఁదికి విసరెను. ఇట్లు మాంధాతచే విసరఁబడి యగ్నిజ్వాలవలెను, అగ్నిశిఖవలెను వెలుఁగుచు వచ్చుచున్న యాశక్తిని రావణుఁడు శూలముచేతను వారించి యగ్ని మిడుతనుదహించి

నట్లు దానిని దహించెను. తరువాత నారావణుఁడు తనకు యముఁ డిచ్చిన యస్త్రమును దీసి యతివేగముగా మాంధాతపైని ప్రయోగించెను. అతఁడు దానిచేఁ గొట్టఁబడినవాఁడై మూర్ఛిల్లెను. అట్లు మూర్ఛపోయిన మాంధాతను జూచి రాక్షసులు సంతోషించిరి; సింహనాదములు చేసిరి. తరువాత ముహూర్తకాలములోనే తెలివి దెచ్చుకొని శత్రువులగు రాక్షసులచేత గౌరవింపఁబడుచున్న శత్రువు రావణునిఁజూచి కోపించిన వాఁడై దురాధర్షుఁడును చంద్రసూర్యులతో సమాన మైనకాంతిగలవాఁడును నగు మాంధాత గొప్పని యగు బాణవర్షముచేత రాక్షసబలము నంతను బీడించెను. తరువాత ధనుష్టంకారముచేతను, బాణవర్షముచేతను, సైన్యమంతయు సముద్రమువలె నల్లకల్లోలమైనది. అప్పుడు నరులకును రాక్షసులకును మొమ్మిగా యుద్ధము జరిగినది. నరశ్రేష్ఠుఁడగు మాంధాత యు రాక్షసశ్రేష్ఠుఁడగు రావణుఁడును గోపావేశముగలవారై ధనుస్సులు గత్తులు పట్టుకొని యుద్ధము చేసిరి. మాంధాత రావణుని, రావణుఁడు మాంధాతను మిక్కిలిగా బాణవర్షము వర్షించి పీడింపఁజొచ్చిరి. ఇట్లు పరస్పరమును సంక్షోభము గలిగి ప్రహారములచేతను శిథిలమైన యవయవములు గలవారైయుండిరి. అప్పుడు రావణుఁడు రాజుపైని రౌద్రాస్త్రమును ప్రయోగించెను. ఆమాంధాత యాగ్నేయాస్త్రమును ప్రయోగించి దానిని వారించెను. మఱల రావణుఁడు గాంధర్వాస్త్రమును ప్రయోగించెను. మాంధాత వారుణాస్త్రమును ప్రయోగించి దానిని వారించెను. రావణుఁడప్పుడు సర్వభూతములకును భయావహమైన బ్రహ్మాస్త్రమును ప్రయోగించుటకును, మాంధాత దివ్యమగు పాశుపతాస్త్రమును ప్రయోగించుటకును సిద్ధముగా నుండిరి. ఆరెండస్త్రములును మహాఘోరమైనవి. మూఁడులోకములకును భయమును గలిగించునవి. అప్పు డారెండస్త్రము లను జూచి చరాచరప్రపంచమంతయు భయపడినది. పాశుపతము రుద్రుని వరదానమువలనఁ బొందఁబడినది. దేవతలు, నాగులు కంపము నొంది యిఁకఁ బ్రళయము దప్పదని నిశ్చయించుకొనిరి. ఇట్లుండఁగాఁ బులస్త్యుఁడును, గాలవుఁడును ధ్యానముచేత నీసంగతియంతయుఁ దెలిసికొని యుద్ధముచేయుచోటికి వచ్చి మాంధాతను వారించిరి. రావణునియొద్దకును వచ్చి మంచిమాటలాడి మానిపించిరి. తరువాత నారావణమాంధాత

లిద్దలును శాంతించిరి. ఇట్లామునీశ్వరులు వారియిష్టకొరకు స్నేహము గలుగఁజేసి వచ్చినదాకనే పోయిరి.

4-వ సర్గము

బ్రహ్మాండదర్శనము

ఆమునీ శ్వరులట్లు పోఁగానే కాక్షసాధిపుఁడగురాక్షణుఁడు పుష్పక మెక్కి పదివేలయోజనములదూరమునఁగల మొనటిమహాద్వారము నతిక్రమించెను. అచ్చటనే సన్నిహితులగు పదిమహాంపులు సర్వగుణా న్వితులయి యుండిరి. అటు పయిఁ రెండవమహోత్కృష్టము నతిక్రమిం చెను. అదియుఁ బదివేలయోజనములవరిమాణము గలదయ్యె. అచ్చట మేఘము లన్నియు నుండవు. ఆమేఘములు మూఁడువిధములు. నిత్య మును నచ్చట నాశ్రయించి యుండవు. అవి యాస్థేయము లనియుఁ, బక్షిజములనియు, బ్రహ్మము లనియు మూఁడువిధములుగా భేదించి నవి. తదనంతరము నారాక్షణుఁ డచ్చటినుండి బయలుదేఱి మూఁడవవాయు మార్గమునకుఁ బోయెను. అచ్చట నిత్యముగ మనస్సిద్ధి గలసిద్ధులు చారణులును నుందురు. అదిగడచి పదివేలయోజనముల దూరము పోఁగా నచ్చట నాలవవాయుమార్గ మగపడినది. అచ్చట నిత్యమును వినాయకులతోఁగూడి భూతములు నివసించుచుందురు. అచ్చటినుండి పదివేలయోజనముల దూరము గడచి యయిదవవాయుమండలమును జూచెను. అచ్చట గంగయుఁ గుముదాదులగు నాగులును నివసించుచుం దురు. మఱియు నాచోటను గంగలో నివసించి యోనుఁగులు నానావిధ ముల బుణ్యమును సంపాదించుకొనుచుఁ దమ తొండములచే జలబిందు వులను విడుచుచుందును. శ్రీరామా! ఆయేనుఁగులతొండములనుండి జాఱి వాయువుచేతను లోలితమయి యచ్చటిపాదలలోఁ బడి జలము మంచగుచుండును. అచ్చటినుండి బయలుదేఱి పదివేలయోజనముల దూరమునందున్న యాఆఱవవాయుమండలమును జూచెను. అచ్చోటున గరుడుఁడు తనజ్ఞాతులచేతను, బంధువులచేతను సత్కరింపఁబడుచు నిత్య మునునుండును.మఱియు నచ్చటినుండి యక్లే పదివేలయోజనములదూర, మతిక్రమించి సప్తమమైనవాయుమండలమునఁ బ్రవేశించెను. అందున్న సప్త ఋషులను జూచి యచ్చటినుండి మరలఁ బదివేలయోజనములదూరి గడచి

గంగప్రవహించుచున్న యొనిమిదవవాయుమార్గమును జూచెను. అచ్చటి గంగ కాకాశగంగ యనివేరు. అది యాదిత్యపథమునం దున్నది. దానిని వాయువు ధరించుచుండును. దానివేగము చప్పుడును నింతింతయనిచెప్ప శక్యముగాదు. ఆటుపై నుండుచోటు సంగతి చెప్పెదను వినుము. అచ్చటనే చంద్రుడుండును. అచ్చటినుండి యొనుబదివేలయోజనము లతిక్రమింపఁగా నచ్చట గ్రహములతోడను, నక్షత్రములతోడను గూడి చంద్రుడుండును. ఆచంద్రునిమండలమునుండి యసంఖ్యము లగుకిరణములు లోకములను ప్రకాశింపఁజేయుచుండును. ఆకిరణములు సర్వజంతువులకును సుఖమును గలిగించును. ఇట్లు తనలోకమునకు వచ్చియున్న రావణునిజూచి చంద్రుడు శీతాగ్నిచే దహించువాఁడుపోలె నగపడెను. రావణునిమంత్రు లాశీతాగ్నికిఁ దాళఁజాలక భయపీడితులై యుండఁగా నప్పుడు ప్రహస్తుఁడు జయశబ్దపూర్వకముగా రావణునితో నిట్లనియె: "రాజా! మేమంపఱమును శీతముచే బాధింపఁబడిపోవుచున్నాము. మనమిఁక నిచ్చటినుండి మరలిపోవుదము. చంద్రునికిరణముల ప్రభావముచేత రాక్షసులకు భయము గలిగినది. ఈశీతాంశుఁడు తనకాంతిచేతను దహనస్వరూపుఁడుగా నగపడుచున్నాఁడు" అని చెప్పిన ప్రహస్తునిమాటలువిని రావణుఁడు కోపముతోఁ గూడినవాఁడై ధనుస్సున నారిని సారించి యొక్కమాఱు ధనుష్టంకారముచేసి బాణములతో నతనిని బీడించెను. అప్పుడు బ్రహ్మదేవుఁడు త్వరగాఁ జంద్రలోకమునకు వచ్చి రావణునితో నిట్లనియె: "దశగ్రీవా! మహాబాహూ! నీవు మావిశ్రవసుని కుమారుఁడవు. నామాట వినుము. నీవు చాలమంచివాఁడవు. చంద్రుని నిష్కారణముగాఁ బీడింపక యిఁక నీపాటి కిచ్చటినుండి మరలి పొమ్ము. ఇతఁడు లోకమునకు హితము చేయువాఁడు. ద్విజరాజు మహాకాంతిగలవాఁడు. నేను నీకుఁ బ్రాణములకు హానిగలుగునపు డభయమును సమకూర్చు మంత్ర మొకటి యుపదేశించెదను. నాయనా! ఆమంత్రమును జపము చేసినవారికి మృత్యుభయము లేదు" అని యిట్లు బ్రహ్మచెప్పఁగావిని చేతులు జోడించి రావణుఁడిట్లనియె.

"దేవా! నీవు నన్నుఁ జూచి సంతోషించితివేని నే ననుగ్రహింపఁదగినవాఁడనుగా నగపడితినేని నీయిష్టప్రకారముగానే యామంత్రరాజమును బ్రసాదింపుము. నీయనుగ్రహమువలన నేను దానిని జపము చేసి

కొంచము పర్వతేశ్వరులను నిశ్చయించి వారుండుచోటును. మనోరథము పూర్ణమునకలదనుము వానప్రస్థులకును పక్షులు వెయికలవాడనిపనులకు నీ భయము లేదు నాకు భయము లేదు" అని చెప్పుకొనుచూ విని బ్రహ్మ సంతోషించి యిట్లనియె; "రావణా! మీరిని ప్రాణములకు హాని చేసుకొనుటకే కష్ట నీకెప్పుడును బ్రయోగింపకాము. ఈకవచమంత్రము చక్రమంత్రము పట్టి కొని జపము చేయుచలదుము. రావణా! ఈ జపమునచేయుచో నిద్రించు వదిగాడు. ఇదిగో చెప్పుచున్నాను వినుము. దీని ప్రభావము నీకెప్పుడో ప్రత్యక్షమగును. నీవ్రయుక్తములతో జపమును బొందుపరుపుము.

"దేవదేవేశా! నీకు నమస్కారము. సురాసురనమస్కృతా! నీకు నమస్కారము. భూతభవ్యభవోద్భవా! హరా! పింగళలోచనా! వామ్రోజినధారీ! నీవు బాలుడవు. వృద్ధుడవు. దేవా! నీ వానుజ్ఞ యుండవు, త్రైలోక్యప్రభువవు, ఈశ్వరుండవు నగుచున్నావు. నీవు హరుండవు, హరితనేత్రివి, యుగాంతమునందు దహించు నగ్నివి నగుచున్నావు. గణేశ్వరుడు, లోకశంభువు, లోకపాలుడవు, మహాభుజుడవు, మహాదేవుడు, మహాశూలి, మహావృష్ణ్యీడు, కాలుడు, కాలరూపుడు, నీలగ్రీవుడు, మహోదరుడు, వేదాంగుడు, వేదమయుడు, పశుపతి, అవ్యయుడు, శూలధరుడు, శూలకేతుడు, నేత, గోప్త, హరి, శివుడు, జటి, ముండి, శిఖండి, లగుడి, మహాయశుడు, భూతేశ్వరుడు, గణాధ్యక్షుడు, సర్వాత్మ, సర్వభావనుడు, సర్వుడు, సర్వహరియు, స్రష్ట, గురువు, కమండలుధరుడు, దేవుడు, పినాకి, ధూర్జటియు, మానసీయుడు, అక్షాణీయుడు, ఓంకారుడు, సామవేదగుడు, మృత్యువు,-మృత్యుదూతయు, పారియాత్రుడు, సుప్రతుడు, బ్రహ్మచారి, గృహి, యోగి, వీణాపణవతూణవంతుడు, అమరుడు, దర్శనీయుడు, బాలసూర్యసమప్రభుడు, శ్మశానచారి, భగవానుడు, ఉమాపతి, అరిందముడు, భగనేత్రాపహర్త, పూషదంతనిపాతనుడు, జ్వరహర్త, పాశహస్తుడు, ప్రళయుడు, కాలుడు, ఉల్కాముఖుడు, అగ్నికేతుడు, మునిదీప్తుడు, విశాంపతి, ఉన్మాదమోహానకరుడు, సమర్థుడు, త్రిదశోత్తముడు, వామనుడు, వామదేవుడు, ప్రాగ్దక్షిణ్యుడనునామముగలవాడు, భిక్షువు, భిక్షురూపి, త్రిజటి, జటిలుండు, చక్రహస్తుడు, ప్రతిష్టంభి, చమూస్తంభనుండు, బుధువు, బుధకరుడు, కాలుడు, మధువు, మధులలోచనుడు,

వానస్పత్యుఁడు, శ్రీకరుఁడు, నిత్యమును ఆశ్రితపూజితుఁడు, జగద్ధాత, కర్త, పురుషుఁడు, శాశ్వతుఁడు, అజుఁడు, ధర్మాధ్యక్షుఁడు, విరూపాక్షుఁడు, త్రివర్త్మ, భూతభావనుఁడు, త్రినేత్రుఁడు, బహునేత్రుఁడు, సూర్యాయుతసమప్రభుఁడు, దేవదేవుఁడు, అభిదేవుఁడు, చంద్రాంకితజటుఁడు, నర్తకుఁడు, లాసకుఁడు, పూర్ణేందుసదృశానసుఁడు, సుబ్రహ్మణ్యుఁడు, శరణ్యుఁడు, సర్వవేదమయుఁడు, సర్వభూతనివాసుఁడు, సర్వబంధవిమోచకుఁడు, మోహనుఁడు, వంచకుఁడు, సర్వధారి, నరోత్తముఁడు, పుష్పవంతుఁడు, విభాగుఁడు, ముఖ్యుఁడు, సర్వహరుఁడు, హరికేశుఁడు, ధనుర్ధారి, భీముఁడు, భీమపరాక్రముఁడు, భక్తాభీష్టప్రదుఁడు, స్థాణువు, పశుమాత్త, సనాతనుఁడు నని యీరీతిగా నాచే జెప్పఁబడిన యీపుణ్యమైన శివనామాష్టోత్తరశతమును దప్పక జపముచేయుము. దశగ్రీవా! ఇట్లు జపము చేసితివేని శత్రువినాశమును గలిగించును. ఇట్లు కమలాసనుఁడా రావణునకు వరమిచ్చి తన బ్రహ్మలోకమునకుఁ బోయెను. దురాత్ముండగు రావణుఁడు బ్రహ్మవలన వరమును బొంది యక్కడినుండి మరలి సంతోషముగా మఱియొకవైపునకుఁ బోయెను. ఇట్లు పోవుచుఁ ద్రోవలోఁ గను పడిన రాజులయు, ఋషులయు, గంధర్వులయుఁ గన్యకల నపహరించుకొని పోయెను.

౫-వ సర్గము

రావణునకు దివ్యపురుషుఁడగపడుట

ఇట్లు బయలుదేఱి లంకలోఁ బ్రవేశించి కొంతకాలమచ్చట నుండి మఱియొకప్పుడిట్లు బయలుదేఱి మంత్రులతోఁ గూడఁ బశ్చిమసముద్రతీరమునకుఁ బోయెను. అచ్చటనుండఁగా నొకద్వీపమునందుఁ బావకప్రభగలవాఁడును, పుటము వేసిన బంగారువంటిచాయగలవాఁడును, నేకాకియు నగుపురుషుఁ డగపడెను. అతఁడు చుఁగాంతమందలి యగ్నితో సమముగాఁ గనుపడెను. మఱియు నతఁడు గ్రహములకు సూర్యుఁడువలెనే దేవతలందఱికిని ప్రభువు. శరభములలో సింహమువలెను, ఏనుఁగులలో నైరావతమువలెను, పర్వతములలో మేరువువలెను, వృక్షములలోఁ బారిజాతవృక్షమువలెను, కుండమధ్యమునం దగ్నివలెను నుండి ప్రకాశించువాఁడును, వివిధములగు ధ్వనులు గలుగునట్లుగా గర్జించుచున్న వాఁడును

లంబహస్తుఁడును, భయంకరుఁడును, దంష్ట్రాళుండును, వికటుఁడును, కంబుగ్రీవుఁడును, మహాజసుఁడును, మండలాకమువంటి యువవక్ర ప్రదేశము గలవాఁడును, పింగాక్షుఁడును, కైలాసశిఖరోపమముఁడును, పద్మములవంటి పాదతలములు గలవాఁడును, భీముఁడును, ఎఱ్ఱనిపద్మమువంటి ముఖము గలవాఁడును, మహోశరీరుఁడును, మహానాదము చేయువాఁడును, మనస్సు తోడను గాలితోడను సమమైన వేగముగలవాఁడును, భయంకరముగాఁ గట్టఁబడిన యంబులపొదులుగలవాఁడును, కల్పింపఁబడిన చామరములుగల వాఁడును, జ్వాలామాలాపరిక్షిప్తుండును, కింకిణీకృతనిస్వనుండును, బంగారుపద్మములమాల వక్షఃప్రదేశమునందు ధ్రువించున్న వాఁడును, ఋగ్వేదమువలెఁ శోభించుచున్న వాఁడును, పద్మమాలావిభూషితుఁడును, బంగారు కొండతో సమానముగా నున్న వాఁడును నగు పురుషుని జూచి కాటుక కొండవంటియాకారముగల రావణుఁడు నాతో యుద్ధము చేయుదువు రమ్మనియెను. మఱియు శూల శక్త్యృష్టిపట్టసము లను నాయుధములు పట్టుకొని మంత్రులు వానును గట్టిగా గర్జించెను. పెద్దపులిచేత సింహమువలెను, శలభముచేత ఏనుఁగువలెను, మేకచేత మేకువు వలెను, నదీవేగముచేత సముద్రుఁడువలెను కంపింపఁజేయుటకు వీలు గాని యాపురుషుఁడు రావణుని జూచి యిట్లనియె: "రావణా! నీకుఁగల యుద్ధశ్రద్ధను నాశము చేసెదను రమ్ము. దుర్మతీ!"అని యనుచుండఁగానే సర్వలోకభయావహమగు నేవేగము రావణునకుఁ గలదో అటువంటివేగ ములు వేలకొలఁదిగ వచ్చి యాపురుషు నాశ్రయించినవి. అతనిదృష్టి గ్రహమాలవలె నత్యద్భుతమై యగపడినది. అతఁడు దంతములను పట పటమని కొఱుకుచుండఁగా యంత్రమువలె నతిభయంకరమైనచప్పుడు గలిగినది. మఱియు నతనిధర్మము తపస్సు జగత్సిద్ధికి హేతువులు; అవి యతనియూరుప్రదేశముల నాశ్రయించియుండినవి. మన్మథుఁ డతని గుహ్యేంద్రియము నాశ్రయించియుండెను. విశ్వేదేవత లతనికటిప్రదేశ మును,మరుత్తు లతనిశీర్షప్రదేశమును,అష్టవసువులు నతనిమధ్యదేశమును, సముద్రము లుదరదేశమును నాశ్రయించికొనియుండెను. దిక్కులన్ని యుఁ బార్శ్వములం దుండెను. సర్వసంధులయందును మారుతము లుండి నవి. పితరు లతనిపృష్ఠభాగము నాశ్రయించియుండిరి. పితామహుఁడు డతనిహృదయమం దున్నాఁడు. పవిత్రములైన గోదానములు, భూదాన

ములు, సువర్ణనాభములు మొదలగునవి యతనిరోమకూపముల నాశ్ర యించియున్నవి. హిమవత్పర్వతము, హేమకూటము, మందరము, మేరువు ననుపర్వతము లతని నాశ్రయించి యస్థిభూతములైయున్నవి. భూమి యతనివక్షస్థలముగాను, ఆకాశ మతనిశరీరముగాను నున్నవి. రెండుసంధ్యలును శరీరసంధియం దున్నవి. మేహనమందు మేఘము లున్నవి. ధాత విధాత యతనికి బాహులుగాను, భగుడు పూష కర ములుగాను ఉండిరి. ఐరావతుడు, విశాలాక్షుడు, శేషుడు, వాసుకి, కంబళుడు, అశ్వతరుడు, కర్కోటకుడు, ధనంజయుడు, ఘోరమయిన విషముగల యాతక్షకుడు అనునాగు లతనిగోళ్ల నాశ్రయించి విషమును వీర్యమును విడుచుచున్నారు. అగ్ని యతనికి ముఖమైయున్నాడు. స్కంధములు రుద్రులచేత నధిష్ఠింపబడియున్నవి. దంతములయందు మాసములు, దంష్ట్రలయందు ఋతువులు, నాసికములయందుఁ గుహువు అమావాస్యయు, తచ్ఛ్రవములయందు వాయువులు నాశ్రయించి యు న్నవి. సరస్వతీదేవి యతనిగ్రీవాప్రదేశమం దున్నది. అశ్వినీదేవత లతని చెవులుగాను. సూర్యచంద్రులు కన్నులుగాను నున్నారు. మఱియు వేదాంగములు యజ్ఞములు నానారూపములైన మంచిమంచివృత్తములు వాక్యములు తేజస్సు సిద్ధి తపస్సులు మొదలగున వన్నియు నరరూపము తోనున్న యాపురుషునియం దున్నది.

అటువంటిపురుషుఁడు మెల్లఁగాఁ బిడికిలి పట్టి లీలఁగాఁ జేయియెత్తి కొట్టఁగానే రావణుఁడు క్రింఁబడి మూర్ఛపోయెను. రాక్షసుఁడు పడి పోవుట చూచి మిగిలినరాక్షసులను బరుగులెత్తునటులఁజేసి ఋగ్వేదప్రతి ముఁడును పద్మమాలావిభూషితుఁడును నడచుచున్న కొండవంటియాకా రము గలవాఁడును నగుపురుషుఁడు పాతాళలోకములోఁ బ్రవేశించెను. తరువాత రావణుఁడు లేచి స్వయముగా మంత్రులను బిలిచి "యో మంత్రులారా! యిప్పటిపురుషుఁ డెచ్చటికిఁ బాతేపోయినాఁడో వేగ ముగాఁ జెప్పుఁడు" అని యడుగఁగానే యామంత్రు లిట్లనిరి: "దేవా! దేవదానవగర్వభంజనుఁడగు నాపురుషుఁ డీబిలములోఁ బ్రవేశించుచుం డఁగాఁ జూచితిమి" అనుమంత్రులమాటలు విని గరుత్మంతుఁడు పామును బట్టినట్లు కత్తి చేతితోఁబట్టుకొని దుర్మతియగు రావణుఁడు వేగముగా నా బిలద్వారములోఁ బ్రవేశించెను. అట్లు లోపలకుఁబోయి యచ్చట నల్లని

దేహాములు గలవారును, కేయూరములను ధరించినవారును, కిరీటములును, రక్తమాల్యములు రక్తగంధము గలవారును, ఉంగరములు హారములు మొదలగు నలంకారములచే నలంకరింపఁబడినవారును నగు పురుషులను జూచెను. మఱియు నచ్చట మూఁడుకోట్లుమహాత్ములు నృత్యము చేయుచుఁ గనుపడిరి. వారంబటికిని నిత్యోత్సవములు నిర్భయములు నిమలులు పావకజ్వాలలతో సమానులు నైయున్నారు. ఇట్లు వారు క్రీడించుచుండఁగా భీమపరాక్రముఁడగు రావణుఁడు మూఁడు ద్వారమునొద్ద నిలువఁబడి యాశ్చర్యపడుచుండెను. మొదటఁ దనకుఁ గనుపడిన పురుషునివలెనే యచ్చట నున్నవా రందఱును నొక్కఁడొంతే గలిగి యొక్కమాదిరి బలవంతులై యగపడిరి. చతుర్భుజులు, మహోత్సాహులు నగు వారలంద ఱను జూచి రావణుఁడు పులకాంకితగాత్రుఁడాయెను. బ్రహ్మచే నీయఁబడిన వరములుగల యారావణుఁ డచ్చటినుండి మరలి సర్పశయ్యపైఁ బవ్వళించియున్న యొకానొకదివ్యపురుషునిజూచెను. మిక్కిలి వెలువగలిగి తేల్లగాఁ బ్రకాశించుచుఁ గౌస్తుభమాణిక్య మతనివక్షస్థలమునం దగపడి నది. అతఁడు పాపరాపాన్పుపై నగ్ని మునుఁగు వైచుకొని నిదురపోవు చుండెను. మఱియు నతఁడు దివ్యగంధ మలందుకొని దివ్యమాల్యములు ధరించి దివ్యములైన యాభరణములచే నలంకృతుఁడై దివ్యమయిన వస్త్రములు గట్టుకొనియుండెను. అతనిపార్శ్వమునందుఁ ద్రిలోకసుందరియు, పతివ్రతయు నగుస్త్రీయొకతె వింజామరపట్టుకొని వీచుచుండెను. ఆమెయే లక్ష్మి. ఆమె చేతిలోఁ బద్మము పట్టుకొని జాజ్వల్యమానురాలై యగపడినది.

చారుహాసినియగు నాలక్ష్మిని జూచి రావణుఁడు పట్టుకొనుటకుఁగా నామెకూర్చుండియున్న సింహాసనమువంకకు దృష్టిసారించి చూచెను, దుర్మతియగు నారావణుఁడు మంత్రులనందఱను బయట విడిచివచ్చియున్నాఁడు. అప్పుడు మన్మథవశంవదుఁడై యీమెను బట్టుకొనుటకుఁ జేతులు చాఁపఁబోయెను. ఇట్లు కాలచోదితుండై నిదురించుచున్న పామును బట్టుకొనఁబోవునట్లు లక్ష్మీదేవిని బట్టుకొను ప్రయత్నములో రావణుఁడుండుట చూచి యగ్ని మునుఁగు వైచికొని నిదురపోవుచున్న పురుషుఁడు హఠాత్తుగా మునుఁగు తొలఁగించి యారావణునివైపు చూచి గట్టిగా నవ్వెను. అప్పుడు లోకరావణుఁడగు రావణుఁ డతని తేజస్సుచేతఁ దపింపఁజేయఁ

బడినవాఁడై యాసాతఁడమునందే దీక్షుఁడగు ఘ్రాణవాయువుచే మొదలు నఱికఁబడిన చెట్టువలె భూమిమీఁదను బడిపోయెను. రావణుఁ డట్లు పడి పోవుట చూచి యాపురుషుఁ డిట్లనియె : "రాక్షసశ్రేష్ఠా! లెమ్ము లెమ్ము. నీకిప్పుడు మృత్యుసమయము గాదు. నీవు బ్రహ్మయిచ్చినవరమువలన నిప్ప టికి బ్రతికియుండుము. బ్రహ్మవాక్య మన్యథా చేయఁదగినది గాదు. రావణా! నీయిచ్చకు వచ్చినమచ్చునఁ బొమ్ము. నీకిచ్చట మరణము లేదు" అని యిట్లు చెప్పుచుండఁగానే ముహూర్తకాలములో రావణునకుఁ దెలివివచ్చినది. వెంటనే రావణుఁడు మహాత్ముఁడగు నాపురుషుని జూచి భయంపడెను. దేవకంటకుఁడగు రావణుఁడు పురుషుఁడు చెప్పినమాటలు స్మరించుకొని మేనంతయు గగుర్పాటు చెందుచుండఁగా నామహామునిని జూచి యిట్లనియె.

"శౌర్యసంపన్నుఁడవును యుగాంతాగ్నితో సమానుఁడవును నగు నీవెవరు? సర్వదేహములయందును సుస్థితుఁడవైయున్న దేవుఁడవా? చెప్పుము" అని యిట్లు రావణుఁ డడుగఁగా నాదేవుఁడు నవ్వుచు మేఘ గంభీరమైనమాటలతో నిట్లనియె. "దశగ్రీవా! నీవు నాచేత శీఘ్రముగాఁ జంపఁదగినవాఁడవు గావా?" అనఁగానే రావణుఁడు చేతులు జోడించు కొని యిట్లనియె: "దేవా! నేను బ్రహ్మదయవలన మృత్యువునకుఁ జిక్కువాఁడను గాను. నాతో సమానుఁ డిదివఱకుఁ బుట్టియుండలేదు; ముందు పుట్టఁబోఁడు. త్రిలోకములయందును బ్రహ్మవరమును వ్యర్థము గాఁ జేయువాఁ డుండఁబోఁడుగదా! అవిషయమై పరిహారము లేదు. ప్రయత్నించినను లాభములేదు. మూఁడులోకములయందును బ్రహ్మవర మును వృథగాఁ జేయువానిని జూచి యెఱుఁగను. ఒకవేళ నాకు నీవలన మృత్యువు గలుగునేమో కాని యితరులవలన నెంతమాత్రమును గలు గదు. నీచేత నాకు మరణము గలుగుటకంటెఁ గీర్తికరమును గొనియాడఁ దగినదియుఁ గలదా?" అని యిట్లు చెప్పుచుండఁగా నాదేవదేవుని శరీ రమునందు భీమవిక్రముఁడగు రావణునకు మూఁడులోకములును నగపడి నవి. ఆదిత్యులు, వసువులు, రుద్రులు, మరుత్తులు, అశ్వినీదేవతలు, సిద్ధులు, పితరులు, యముఁడు, కుబేరుఁడు, సముద్రములు, కొండలు, నదులు, విద్యలు, వేదములు, అగ్నిహోత్రత్రయము, గ్రహములు, తారాగణము, ఆకాశము, సాధ్యులు. గంధర్వులు, చారణులు, మహా

ర్షులు, వేదవిదులు, గరుడులు, పాములు, ఇంకను మిగిలిన దేవతలు, రాక్ష
సులు వీరు వీరును నని విభజించి చెప్పనేల ? చరాచర ప్రపంచమంతయు
నిదురించుచున్న యాపరమపురుషుని యవయవములయందు సూక్ష్మరూప
మునఁ గనుపట్టినది. ఇంతవఱకును పిని శ్రీరామచంద్రుఁ డగస్త్యభగవా
ను ని జూచి యిట్లనియె.

"అగస్త్యమహర్షి! ద్వీపమునందు రావణుని కగపడిన పురుషుఁ
డెవరు ? ఆమూఁడుకోట్లమందియు నెవరు ? లోపలఁ బండుకొని యున్న
పురుషుఁ డెవరు?" అని యిట్లడిగిన శ్రీరామునివాక్యములు పిని యగస్త్యుఁ
డిట్లనియె : రామా ! నీవడిగినసంగతియంతయుఁ జెప్పెదను వినుము. ఆ
ద్వీపమునం దతనికిఁ గనుపడిన యతఁడు దేవదేవుఁడును సనాతనుఁడును
నగు కపిలభగవానుఁడని చెప్పఁబడుచున్నాఁడు. ఆతఁడే నారాయణుఁడు,
శంఖచక్రగదాధరుఁడగుదేవుఁడు, భూతములఁ సృజించువాఁడు, పోషించు
వాఁడు, సంహరించువాఁడు నగు దేవుఁడు. ఆతని కాదిమధ్యాంతములు
లేవు. ఆతఁడు విష్ణువు, సర్వమునకుఁ గారణము, శాశ్వతుఁడు, అవ్య
యుఁడు నని చెప్పఁబడుచున్నాఁడు. మఱియు నచ్చట నృత్యము చేయు
చున్నవారు దేవతలు. వా రతనితో సమానమైన తేజస్సు, ప్రతాపము
గలవారు. పాపనిశ్చయుఁడగు నారావణుని, మహాత్ముఁడగు నాకపిలుఁ
డంతకోపదృష్టితోఁ జూడలేదు. కావుననే వెంటనే భస్మము గాలేదు.
కాని కొండనుబోలిన యాతఁడు భిన్నగాత్రుఁడై చెట్టువలె నేలఁగూలెను.
అతఁడు కొండీఁడు రహస్యమును భేదించునట్లు శక్యములవంటి మాటల
చేత భేదించెను. తదనంతర రావణుఁడు చాలఁగాలమునకుఁ దెలివొం
దినవాఁడై లేచి తేజస్సంతయు క్షీణముకాఁగాఁ దనమంత్రు లున్నచోటికి
వచ్చిచేరెను. అచ్చటినుండి మంత్రులతోఁగూడి తిన్నఁగా లంకకుఁ
బోయెను.ఇట్లగస్త్యుఁడు చెప్పినసంగతియంతయువిని శ్రీరాముఁడాశ్చర్య
పడెను. మఱియు రామునిసన్నిధిని గౌరవింపఁబడుచున్న వానరులు రాక్ష
సులును జాల నాశ్చర్యమే యనిరి. అప్పుడు శ్రీరాముని ప్రక్కనున్న విభీ
షణుఁ డిట్లనియె : "దేవా ! ఇప్పుడు చిరకాలముక్రిందట జరిగిన సంగతి
యంతయు మిక్కిలి యాశ్చర్యముగా స్మరణమునకు వచ్చినది."

తరువాత నగస్త్యుఁడు "రామా ! చెప్పవలసినసంగతి యంతయుఁ
జెప్పితిని. నిన్నుఁ జూచితిమి. నీచే గౌరవింపఁబడితిమి. ఇఁకను నీయొద్ద

నసజ్ఞను పొంది మామాయాశ్రమములకుఁ బోయెదము" అని చెప్పిన యగస్త్యనిమాటలు విని యానందమును గలిగించువారిలో శ్రేష్ఠుఁడగు రాముఁడు సంతోషించెను.

ప్రక్షిప్తసర్గములు సమాప్తము.

24-వ సర్గము

రావణుఁడు పరస్త్రీల నపహరించుట

ఇట్లు వరుణనగరమునుండి సంతోషించుచు లంకకుఁ బయనమైన దురాత్ముఁడగు రావణుఁడు దారిలో రాజులయు, ఋషులయు, దేవతలయు, గంధర్వులయు కన్యకల నపహరించెను. మఱియు నారావణుఁడు సుందరి యగు కన్నియగాని యన్నులమిన్నగాని యగపడినచోఁ దద్బంధుజనులను జంపి దానిని దనవిమానముమీఁద నరికట్టుచుండును. ఈరీతిగాఁ బన్నగకన్యలను, రాక్షసకన్యలను, అసురకన్యలను, మనుష్యకన్యలను, యక్షకన్యలను, దానవకన్యలను దెచ్చి విమానముమీఁద బంధించెను. వాండ్రందఱును సమముగా దుఃఖమువలన శోకాగ్నిభయమువలనఁ గలిగిన వేఁడికన్నీటిని విడిచిరి. రావణునిభయమువలనను బంధువియోగము వలనను గలిగిన దుఃఖమువలనను ఆమంగళమైన కన్నీటిని విడుచు నా సర్వాంగసుందరులచేతను నదులచే సముద్రమువలె నాతనివిమానము నిండెను. మఱియు నాగంధర్వకన్యకలు, మహర్షికన్యకలు, దైత్యదానవ కన్యకలు వందలకొలఁదిగ నావిమానమునందుండి యేడువ మొదలిడిరి. దీర్ఘమైన శిరోజములుగలవారును, సుందరమైన యవయవములు గలవారును, పూర్ణచంద్రునితో సమానమైన ముఖములు గలవారును, బలసినస్తనములుగలవారును, వజ్రవేదిమధ్యసమమైన నడుములుగలవారును, బండికుండలతో సమానమైన పిఱుఁదులు గలవారును, దేవకాస్త్రీలను బోలినవారును, పుటము వేసినబంగారుతో సమానమైన శరీరకాంతి గలవారును ఆగుస్త్రీలు దుఃఖముచేతను భయముచేతను వ్యాకులమయిన యింద్రియములు గలవారై యావిమానముమీఁదనుండి యేడ్చుచుండఁగా, నాస్త్రీలనిట్టూర్పువాయువులచే నావిమానము మిక్కిలి కుములుచున్న యగ్నిహోత్రము గల యగ్నికుండమువలెఁ బ్రకాశించుచున్నది. శోకాకులచిత్తలై రావణునియధీనమున నున్న యాస్త్రీలు దీనములయిన

ముఖములు కన్నులు గలిగి, సింహావళిమున్నున్న యాఁడులేళ్లవలెఁ గాన వచ్చిరి. అందులో నొకతె "వీఁడు నన్ను భక్షించుచు గాఁబోలు"ననియు, మఱియొకతె "వీఁడు నన్నుఁ జంపుచు గాఁబోలు"ననియు నాలోచింప మొదలిడిరి. ఈరీతిగాఁ దల్లిదండ్రులను, భర్తలను, సోదరులను, బంధువులను దలంచుకొని దుఃఖశోకసమావిష్టలై గుంపుగాఁగూడి యేడ్చుచుండిరి.

"అక్కటా! నన్ను విడిచి నాకుమాఱుఁ డెట్లు బ్రతుకఁగలఁడు? అయ్యో! మాయమ్మ నన్ను విడిచి యెట్లుండఁగలదు? కట్టా! నాముద్దు తమ్ముఁ డేమైపోవునోకదా? అహహా! నాతండ్రి నన్నుఁ బలఁచుకొని యెంతగా నేడ్చుచున్నాఁడో? దైవమా! ఏమిచేయుదును? నాభర్త నన్నుగుఱించి యెంతదిగులుపడియుండునో? మృత్యువా! ప్రతిమాలుకొనుచున్నాను. నాయందు దయయుంచి నన్నుఁ గైకొనిపొమ్ము. నేనీ దుఃఖమును భరింపఁజాలను. క్రింపటిజన్మములో నేనెట్టిపాపము చేసితినో కదా?" ఈరీతిగా దుఃఖించుచు నంపఱుస్త్రీలును దుఃఖసముద్రములో మునిఁగియుండిరి. ఇట్లు దుఃఖించుచు నాస్త్రీలందఱును నొక్కచోఁ గూడి యీరీతిగాఁ బలవింపమొదలిడిరి: "ఇక నీదుఃఖముయొక్క యంతమును జూడము గాఁబోలును! ఓహో! మనుష్యలోక మెంతనింద్యమయినది! ఇంతకంటె నధముఁ డొకఁడుండునా? ఉపయించినసూర్యుఁడు నక్షత్రములను నశింపఁజేయునట్లీదుర్మార్గుఁడు బలవంతుఁడై దుర్బలులైన మాభర్తలను నశింపఁజేసినాఁడు. ఓహో! బలవంతుఁడగు నీనీచునివధ కేదియు నుపాయము గానరాకుండ నున్నది. కట్టా! ఈచెట్టుకక్కసుఁ డెట్టికట్టిడి వృత్తి నవలంబించియున్నాఁడు? తన్నుఁ దాను నిందించుకొనఁడేమి? భగవంతుఁడీదుర్మార్గునికిఁ దగినబలమునే యిచ్చియున్నాఁడు? పరస్త్రీలను బలవంతముగాఁ దీసికొని వచ్చుట వీనికిఁ దగదు. ఏమిచెప్పుమా! ఈనీచుని మనస్సు పరస్త్రీలయందుఁ గమించుచున్నది? దీనింబట్టి యోజింపఁగాఁ దుదకు వీఁడు పరస్త్రీహరణమహాపాతకముచేతనే చచ్చువాఁడుగా నగపడుచున్నాఁడు." ఇట్లు పతివ్రతలగు నాస్త్రీలు మాటలాడుకొనుచుండఁగానే దేవదుందుభులు మ్రోఁగినవి. ఆకాశమునుండి పుష్పవర్షము గురిసినది. ఎప్పుడీస్త్రీలందఱును శపించిరో అప్పుడే తేజస్సు తగ్గిపోయినవాని వలె రావణుఁడు కాంతిహీనుఁడైపోయెను. ఈరీతిగా నాసుందరుల

యేడుపునిను చునే రాక్షసులచే బూజింపఁబడుచు రావణుఁడు లంకలోఁ బ్రవేశించెను.

రావణుఁ డింటికిరాఁగానే యింతలో ఘోరాకారము గలదియు, కామరూపిణియు నగు రావణునిచెల్లెలు శూర్పణఖ వచ్చి యేడుచుచు నన్న పాదములమీఁదఁ బడినది. అట్లు పడియున్న చెల్లెలిని లేవఁదీసి రావణుఁడాప్యుచు "అమ్మాయీ! నీవేదో చెప్పఁబోవువానివలె నగపడు చున్నావు. శీఘ్రముగాఁ జెప్పుము" అని రావణుఁ డడుగఁగా శూర్పణఖ యిట్లనియె: "అన్నా! ఇఁక నేమున్నది. నన్ను విధవను జేసివైచితివి. నీవు బలవంతుఁడవైనందుకు ఫలము నాకిట్లు సంప్రాప్తమైనది. నీవు మహాబల వంతులగు పదునాలుగువేల కాలకేయులను జంపితివే, వారిలో ప్రాణ ములకంటెను బ్రియమైన నాభర్తగూడ నున్నాఁడు. నాయనా! నీవతనిని గూడఁ జంపితివి. నీవన్నవు గావు. అన్నరూపముగా నున్న మహాశత్రు వవు. నీవే నాకొంప యీబాగున ముంచివైచితివి. నీవలన నేనిఁకవైధవ్య దుఃఖము ననుభవింపనలసినచ్చినది. ఎంతయుద్ధములలో నైనను బావమఱఁ దిని గాపాడుకోనక్క-అలేదా? అయ్యో! అన్నా! స్వయముగా నా మగనిని జంపియు సిగ్గుపడకుండ నున్నావేమి?" అని యిట్లు చెల్లె లేడు చుచుఁ జెప్పినమాటలన్నియు విని యామెను మంచిమాటలచే నోదార్చి రావణుఁ డిట్లనియె.

అమ్మాయీ! ఎందుల కేడిచెదవు? ఇఁక నెంతయేడిచినను లాభము లేదు. మించినకార్యమున కేమిచేయవచ్చును? నీవెందులకును భయపడ నక్క-అలేదు. నీకేనిధమైనలోపమును గలుగకుండ దానమానప్రసాదము లచే నీకు సంతోషమును గలుగఁజేయుచుండును. యుద్ధమఱచే నొడ లెఱుంగక మతిపోయి జయమునే ప్రధానముగాఁ గోరుచు బాణములను జిమ్మి తనవారిని బరాయివారిని దెలిసికోఁజాలక పోయితిని. నేను మా బావమఱఁదిసంగతి యెఱుంగనైతిని. కావుననే నీకీవైధవ్యదుఃఖమును గలి గించితిని. మించినదాని కెంతచింతించినను లాభములేదుగదా? ఇఁక ముందు సంగతి యాలోచించుకొంచము. నీవిటుపైని మిగుల నైశ్వర్యవంతుఁడైన మనఖరాసురునియొద్ద నుంచుము. పదునాలుగువేలమంది రాక్షసులకుఁ బ్రభుఁడగు ఖరుఁడు నీకేవిధమైనలోపమును లేకుండ గాఁగవించుచుండును. అతఁడు మహాబలుఁడు. అతఁడును మనకుఁ బినతల్లికుమారుఁడేకాని లాఁతి

వాఁడు కాఁడు. అతఁడు నీయాజ్ఞను శిరసావహించి నీచెప్పుఁజేఁతలలో నుండును. అతఁడును శీఘ్రముగా దండకారణ్యమునకు రక్షణార్థమై పోవలసియేయున్నది. అతనికి దూషణుఁడు బలాధ్యక్షుఁడై యుండఁగలఁడు. వారందఱును నీమాటను జాలగౌరవింతురు. అతఁడు కామరూపులగు రాక్షసులకుఁ బ్రభువుగదా!" అనియిట్లుచెప్పి చెల్లెలి నోదార్చి మహాబలవంతులగు పదునాలుగువేలమంది రాక్షసులను బయలుదేఱఁజేసి యామె నతనివశము చేసెను. ఆఖరాసురుఁడును ఘోరాకారులగు రాక్షసులతోఁగూడి యేవిధమయిన భయమును నెఱుంగక దండకారణ్యము లోనికి వచ్చెను. ఇట్లు వచ్చి యచ్చట నిష్కంటకముగా రాజ్యమేలు చుండెను. ఆశూర్పణఖయు ఖరాసురునియొద్దనే సుఖముగా నుండెను.

25-వ సర్గము

రావణుఁడు మధురాక్షసుని మన్నించుట

ఈరీతిగా రావణుఁడు ఘోరమైన దండకారణ్యమును బినతల్లి కుమారుఁడైన ఖరునకు స్వాధీనముచేసి చెల్లెలి నోదార్చి సంతోషముతో నెమ్మది నుండెను. ఇట్లుండి యొకనాఁడు నికుంభిల యను పేరు గల లంకోద్యానము చూచుటకుఁ బరిజనులతో నందుఁ బ్రవేశించెను. అచ్చట వందల కొలఁది యూపములతోడను, సౌమ్యములగు చైత్యములచేతను శోభిత మునునయి జరుగుచున్న యజ్ఞమును జూచెను. ఆయజ్ఞశాలలోఁ గృష్ణాజినము ధరించినవాఁడును, కమండలువుచేతను కుశములచేతను ప్రకాశించుచున్న వాఁడును, శత్రుసంహారకుఁడును నగు కుమారు నింద్రజిత్తును చూచెను. చూచి సమీపించి చేతులతో వానిఁగౌఁగిలించుకొని "వత్సా! నీవిక్కడ నేమిచేయుచున్నావో యథార్థముగాఁ జెప్పు"మని యడుగఁగా, రాక్షసశ్రేష్ఠుండగు రావణునితో ద్విజశ్రేష్ఠుఁడును, మహాతపశ్శాలియు నగు శుక్రాచార్యుఁ డిట్లనియెఁ: "రాజా! నీవడిగిన సంగతియంతయు నేను జెప్పెదను వినుము. నీకుమారుఁడు బహువిస్తారములయిన యేడుయజ్ఞములను బొందియున్న వాఁడు. అగ్నిష్టోమము, అశ్వమేధము, బహుసువర్ణకములుగల రాజసూయము, గోమేధము, వైష్ణవము ననునవియేకాక మనుష్యదుర్లభమగు మాహేశ్వరయజ్ఞము ప్రవర్తించిన దగుచుండఁగా సాక్షాత్తుగాఁ బశుపతివచ్చి నీకుమారునకు వరముల నిచ్చెను.

దివ్యమును, కామగమనము గలదియు నంతరిక్షమునందు సంచరింపఁదగి
దదియు నగు రథమును, అంతటను జీఁకటిని గలిగించుటకుఁ దగిన తమో
గుణప్రధానమైన మాయనుగూడఁ బొందియున్నాఁడు. రాక్షసేశ్వరా!
ఈమాయయుద్ధములలోఁ బ్రయోగింపఁబడినచో సురాసురులైనను దెలిసి
కోఁజాలరు. మఱియు సుపర్ణమఁగు ధనుస్సును, బాణపూర్ణములయిన
యక్షయతూణీరములను, శత్రువులను దప్పక చంపఁజాలిన దృఢమయిన
యస్త్రమును, మఱియు ననేకములను శివభగవానునివలన వరరూపము
గాఁ బొందియున్నాఁడు. ఇఁక నీయజ్ఞము సమాప్తము కాఁగానే
నిన్నుఁజూడ దలఁచుచున్నాఁడు" అను గురునిమాటలు విని రావణుఁ
డిట్లనియె: "మీరు చేసినపని యెంతమాత్రమును బాగుగా నుండలేదు.
ద్రవ్యములన్నియుఁబొడుచేసి యింద్రుఁడు మొదలయిన శత్రువులను
బూజించితిరి. చాలు నిప్పటికైనదేమో యయినది. ఇఁక నీపుణ్యము చా
లును. నాయనా! మేఘనాథుఁడా! రమ్ము. ఇంటికిఁ బోవుదము" అనిచెప్పి
రావణుఁడు కుమారుఁడు విభీషణుఁడు మొదలగువారితోఁబోయి, కనుల
నీరుగార్చుచున్న స్త్రీలనందఱను పుష్పకవిమానమునుండి దింపెను. లక్షణ
వతులును రత్నభూతములును నగు నాదేవదానవరక్షఃకన్యకలయెడ రావ
ణునికిఁగల బుద్ధిని దెలిసికొని ధర్మాత్ముఁడగు విభీషణుఁ డిట్లనియె.

"అన్నా! నీవు కీర్తిని, ధనమును, వంశమును నశింపఁజేయఁజాలిన
యిటువంటి సమాచారములచేత జ్ఞాతుల ధర్షణమును దెలిసి స్వేచ్ఛగా
సంచరించుచున్నావు. జ్ఞాతుల నందఱను బీడించి నీవు వారిస్త్రీలను జెఱ
దెచ్చితివి. రాజా! నిన్ను లక్ష్యము సేయక మధువనువాఁడు కుంభీనసను
హరించియున్నాఁడు" అను విభీషణునిమాటలు విని రావణుఁ డిట్లనియె.
"విభీషణా! నీవు చెప్పినది నాకుఁ దెలియరాకుండ నున్నది. సంగతియేమి?
ఇప్పుడు నీవు మధువనునామ ముచ్చరించితివి గదా! వాఁ డెవఁడు? అని
యడుగఁగాఁ జాలఁ గోపించి విభీషణుఁ డన్నతో నిట్లని విన్నవించెను.
"అన్నా! నీవు చేసినపాపమునకు వెంటనే ఫలము సంప్రాప్తించినది.
చెప్పెదను వినుము. మనమాతామహుఁడైనసుమాలి నెఱుఁగుదువుగదా!
అతనికిఁ బెద్దయన్న మాల్యవంతుఁ డనఁగా విఖ్యాతుఁడైనవాఁడు, వృద్ధు,
ప్రాజ్ఞుఁడు నగు నొకరాక్షసుఁడు గలఁడు. అతఁడు మనతల్లికిఁ బెదతండ్రి.
మనకుఁ బెద్దమాతామహుఁడగును. అతనికుమారితకుమారిత కుంభీనస

యనునది గలదు. అది మనపినతల్లికొమార్తె. ఆనల యనునామె దానిఁ గన్నది. మనకు ధర్మమునుబట్టిచూడఁగాఁ జెల్లెలే యగును. రాజా! ఇపుడు తెలిసినదెగదా! చానిసి బలవంతుఁడగుమధు వనురాక్షసుఁడు హరించెను. నీకుమాపుఁడు మేఘనాథుఁడు యజ్ఞము చేసికొనుచున్నాఁడు. నేను జలములో మునిఁగి తపస్సుచేసికొనుచున్నాను. కుంభకర్ణుఁడు నిద్ర పోవుచున్నాఁడు. ఇటువంటిసమయమున వచ్చి యీమధురాక్షసుఁడు రాక్షసశ్రేష్ఠులగు మంత్రులను జంపి సీయంతఃపురములో ప్రవేశింపఁబడి యున్నప్పటికిని చాని నపహరించెను. ఆసంగతి తరువాత వినియు మేము వానిని జంపఁబోలేదు. ఎప్పుడైనను కన్య యొకని కీయఁదగినదియే కదా! అని యూరక యుంటిమి. పుత్రతి వగురాక్షసా! ఇది నీవు చేసిన చెడు కర్మమునకు ఫలము గాక మఱేయేమనుకొంటివి? ఇహమందుఁ జేసినపాప మునకు ఫల మిహమందే కలిగినది. ఆసంగతి జ్ఞాపకముంచుకొనుము" ఇట్లని చెప్పిన విభీషణునిమాటలు విని రాక్షసేంద్రుఁడగురావణుఁడు తన దురాచరణమునకుఁ జానే యువపూనితుఁడై, మఱుగుచున్న జలము గల సముద్రమువలెనే తప్తుఁడై కోపము దెచ్చుకొని కన్ను లెఱ్ఱఁజేసికొని యిట్లనియె.

"నాకు శీఘ్రముగా నథమును సిద్ధము చేయుఁడు. కూరులంద ఱును సిద్ధులై బయలుదేఱుఁడుగాక! నివారించుచున్న మాతమ్మునిఁ గుంభకర్ణునిఁ మేలొక్కఁటపుఁడు. శంకసు ముఖ్యులగు రాక్షసులుగూడ బయలుదేఱుఁడు. మీరందఱును మాహనము లారోహించుఁడు. నానా విధము లైనయాయుధములను బట్టుకొందు. నావంటి రావణునకుఁగూడ భయంపడని యీమధురాక్షసుని జంపి యచ్చటనుండి బయలుదేఱి యుద్ధమునకొఱకు స్నేహితులు మొదలగువారితోఁగూడి స్వర్గలోకమున కుఁ బోయెదను" అని రావణుఁ డాజ్ఞాపించినతోడనే శ్రేష్ఠములైన నాలు గక్షౌహిణీసహస్రములు నానావిధములయిన యాయుధములను ధరించి యుద్ధమును గోరుచు సిద్ధమైయున్నది. ఈసైన్యమునంతయు వెనుకనుండి నడిపించుచు నింద్రజిత్తుముందఱ నడుచుచుండెను. మధ్యను రావణుఁడును, వెనుకను గుంభకర్ణుండును నడచుచున్నారు. ధర్మాత్ముఁడగు విభీషణుఁడు తపస్సు చేసికొనుచు లంకలోనే యుండిపోయెను. మిగిలినవారం దఱును యుద్ధము చేయు కుతూహలముతో రావణునివెంటనే పోయిరి.

రాక్షససైనికులు ఖరములు, ఉష్ట్రములు, గుఱ్ఱములు, శింశుమారములు, మహాసర్పములు మొదలగు వాహనము లెక్కి యాకాశమంతటను వ్యాపించి నడచిరి. అదివఱకు దేవతలపై నసూయ గల రాక్షసులును దమపగ దీర్చుకొందమని డెందమునఁ దలంచి వందలకొలంది వేలకొలంది రావణుఁడు యుద్ధమునకుఁ బోవుచుండుట చూచి వెనుకనుండి వారును బయలుదేఱిరి. ఇట్లు బయలుదేఱి రావణుఁడు తిన్నఁగా మధుపురములోఁ బ్రవేశించెను, గాని మధురాక్షసుఁడుమాత్ర మగపడ లేదు. పినతల్లికూఁతు రగుకుంభీనస యన్న రాక విని భీతితో నెదురుగావచ్చి వినయముతోఁ జేతులు జోడించుకొని సాష్టాంగదండప్రణామము చేసినది. రావణుఁడు మంచి మాటలాడి భయపడవలదని యోదార్చెను. మఱియు నీకేమిగావలయు నని యడిగెను. "అన్నా! నాయందు నీకు నిజముగా దయయున్నచో నీ భావమఱదినిమాత్రము చంపక కాపాడుము. వైధవ్యదుఃఖమును భరింపఁజాలను. కులస్త్రీల కీవైధవ్యదుఃఖముకంటెను దుస్సహ మైనదుఃఖ ముండునా? వేఱేల? అన్నా! అన్నిభయములకన్నను వైధవ్య మను భయము మిక్కిలి గొప్పది. ఇట్టిది మఱొక్కటి లేదని నమ్ముము. రాజేం ద్రా! సత్యవాక్యుఁడవు కమ్ము. అన్నా! చేతులు జోడించుకొని నిన్ను యాచించుచున్నాను. నాపసపుకుంకుమములకు లోపము గలుగనీయకు. ఇదిగాక రాజా! నీవు ముందుగా భయపడవలదని యభయదానముగూడ దయచేసితివి" అని దీనదీనముగా బ్రతిమాలుచున్న చెల్లెలినిజూచి సంతో షించి యిట్లనియె: "అమ్మాయీ! ఇపుడు నీభర్త యెచ్చట నున్నాఁడో నాకుఁ జెప్పుము. అతనిని జంపను. అతనితోఁగూడి దేవలోకమునకు యుద్ధాగమ పోయెదను. నీయందలిప్రేమచేతను దయచేతను నీమగనిని జంపుసుద్దేశము వదలితిని" అని యన్నయగు రావణుఁడు చెప్పఁగానే యాకుంభీనస చాలసంతోషించి యింట నిదురపోవుచున్న మగనిని మే ల్కొలిపి సంతోషపూర్వకముగా నిట్లనియె: "మహాబలశాలి యగు మా యన్న దశగ్రీవుఁడు వచ్చియున్నాఁడు. అతఁడు దేవతలను జయించుటకై స్వర్గమునకుఁ బోవుచు నిన్ను సహాయము గోరుచున్నాఁడు. రాక్షసా! నీవును నీబంధువులును మాయన్న సహాయముగావెళ్లుట మంచికార్యము. అటువంటివానిస్నేహము మనకన్నివిధములుగాను సంపాదింపఁదగినది గదా!" అని భార్య చెప్పినమాటలువిని మధు వనురాక్షసుఁడు వల్లె యని

యంగీకరించి యథావిధిగా వచ్చి రావణుని సందర్శించెను. అర్ఘ్యపాద్యాదులతో రావణుఁడు బూజించెను. ఇట్లు పూజలఁబడి యొకరాత్రికూత్రమచ్చటనుండి మరునాఁడు ప్రయాణోద్యుక్తుఁడాయెను. అక్కడనుండి బయలుదేఱి వైశ్రవణుఁడుండు కైలాసమునొద్దకు వచ్చి యచ్చటఁ దనదండునంతయు నిలిపెను.

26-వ సర్గము

రావణుఁడు రంభను బట్టుకొనుట

ఆరావణుఁడచ్చట సాయంకాలమగుటచేఁ దానుఁడు సైన్యమును నివసించుట కేర్పాటుచేసెను. అంతటఁ గైలాసపర్వతముతో సమానకాంతి గల చంద్రుఁడుదయించెను. నానాప్రహరణాయుధమగు నతనిమహాసైన్యమంతయు నిదురించెను. మహాబలుండగు రావణుండు కొండమీఁదను గూర్చుండి చంద్రకిరణములచే శోభితమగుచున్న గుణాతిశయములను జూచుచుండెను. కర్ణికారవనములచేతను, కదంబవృక్షములచేతను, వికసించిన బంగారువన్నెపద్మములు గల మందాకినీజలములచేతను, చంపకాశోకమందారపున్నాగవృక్షములచేతను, చూతపాటల లోధ్ర ప్రియంగు కేతకార్జున తగర నారికేళ ప్రియాలుపనస తమాలార్కగ్వాధ వకులాదులగు వృక్షములచేతను మిక్కిలి ప్రకాశించుచున్న యొకవనాంతరమునందు మదనార్తులగు కిన్నరులు రక్తులై మధురకంఠములుగలవారై మనస్సులకు సంతోషమును గలిగించున ట్లందఱును గలసి గానము చేయుచుండిరి. మదించి కన్ను లెఱ్ఱఁబడిన విద్యాధరులు స్త్రీలతోఁగూడి యొడలు మఱచి క్రీడించుచు సంతోషించుచుండిరి. కుబేరునిమందిరమున గానము చేయు చున్న యచ్చరలమధురస్వరమైన గానధ్వని ఘంటానాదమువలె వినవచ్చు చుండెను. గాలికిఁ గదలు వృక్షములు పుష్పములను వర్షించుచు మధుమాధవగంధులై యాపర్వతమును బరిమళింపఁజేయుచున్నవో యనున ట్లున్నవి. మకరందముతోను, పుష్పపరాగముతోనుగూడిన పుష్కలమైన పరిమళమును సంగ్రహించుకొని సుఖకరమైన మందమారుతము రావణు నకుఁ గామోద్రేకమును గలిగించుచు వీచుచుండెను. వారిగానముచేతను, పుష్పముల సమృద్ధిచేతను, మందమారుతముచేతను, కైలాసముగుణముల చేతను, రాత్రి కడచినకొలఁదిని ప్రకాశించు చంద్రునిచేతను రావణుఁడు

కామవశంవదుఁడై నిట్టూర్పులు విడిచివిడిచి చంద్రుని జూచుచుండెను. ఈలోపున నచ్చటకు దివ్యాభరణభూషితురాలై యచ్చరలందఱిలోను బెద్దవాడినరంభ దివ్యపుష్పము లలంకరించుకొని, దివ్యచందనమలందుకొని, జుట్టునిండ మందారపుష్పములు చుట్టుకొని, సురతోత్సవకృతారంభయుఁ బూర్ణచంద్రనిభాననయుఁ జక్రుత్సనోహరమును బలసినదియు మొల నూలిచే నలంకృతమును నుత్తమమును రతిని వృద్ధినొందించునదియు నగు కటిపురోభాగముచే మంచగమనము గలదియు, నాఱుబుతువులయందలి క్రొంబూవులచేఁ జేయఁబడిన యలంకారములు ధరించినదియు నై కాంతి శ్రీద్యుతికీర్తులచే రెండవలక్ష్మివలెఁ బ్రకాశించుచు వర్షాకాలపు మేఘము వంటి నల్లనివస్త్రము మునుఁగువైచికొని సైన్యముమధ్యనుండి పోవుచు రావణునిచేఁ జూడఁబడినది. ఆసుందరిమోము పున్నమచందమామ తోడను, ఆపూఁబోఁడి కనుబొమలు పూవింటివానిచాపమువలెను, ఆ నారీమణితొడ లేనుఁగుతొండములవలెను, ఆహల్లకగంధికరములు పల్లవ కోమలములునునై ప్రకాశించుచున్నవి. అట్టిరంభ పోవుచుండఁగా కామవంశవదుఁడైన రావణుఁడు లేచి చేతితో నామెచేయి పట్టుకొని, యది సిగ్గుపడుచుండఁగా నవ్వుచు నిట్లనియె: "వరారోహా! నీవిపు డెచ్చటికిఁ బోవుచున్నావు? ఎవనియొక్కభోగసిద్ధిని నీవు స్వయముగాఁ గోరుచున్నావు? ఎవనికిపు డభ్యుదయకాలము తటస్థించినది? నిన్ననుభవించు పుణ్యాత్ముఁడెవఁడు? పద్మోత్పలసుగంధియై యమృతరసమును దిరస్కరించు నీయధరామృతమును బానముచేసి తృప్తినొందు నదృష్టముగల పురుషుఁ డెవ్వఁడు? నిండుచంద్రునిఁబోలినదియు, నొచ్చెము లేని కలువలంబోలిన కన్నులుగలదియు నగు నీమోము నమృతము, నమృతము నింద్రునివలె నెవ్వఁడు గ్రోలఁగలఁడు? భీరూ! నిరంతరములును, పీనములును, శుభం కరములును స్వర్ణకుంభసదృశములును నగు నీయురోజములు లెవ్వని యురస్థలమును స్పృశించును? సువర్ణచక్రసమానమును, స్వర్ణదామచితమును, గొప్పదియు, సర్వరూపియు నగు నీజఘనచక్రమువై నారోహించు నదృష్ట మిప్పుడెవ్వనికిఁ బండియున్నది? సుందరీ! నాకంటె నెక్కువవాఁ డెవఁ డున్నాఁడు? దేవేంద్రుఁడా? విష్ణుఁడా? అశ్వినీదేవతలా? నన్నతిక్ర మించిపోవుట నీకెంతయు మంచిపని కాదుసుమా! పృథుశ్రోణీ! నీవీ శిలాతలమువై నధిష్ఠించి కొంచెమునేపు విశ్రమింపుము. మూఁడులోక

ములయందును నేవిధమునఁ జూచినను నన్ను మించినవాఁడు లేఁడనియే నమ్ముము. అట్టివఁడైనను నిన్నుఁ జేతులు జోడించి బ్రతిమాలుకొను చున్నాఁడు. మూఁడులోకములకును భర్తను, విధాతను నగుచున్న నన్నుగ్ర హింపుము" అని యిట్లు రావణుఁడు చెప్పినమాటలు విని కంపించుచుఁ జేతులు జోడించుకొని రంభ యిట్లనియె: "నావిషయమై యనుగ్రహ ముంచుఁదగును. ఈకీర్తిగా నన్ననఁగదు. నీవు నాకు గురుసమానుఁడవు గదా! ఇతరులచలన నాకేవిధమైనబాధదోని గలిగినప్పుడు నీవు రక్షింప వలసియుండఁదగినవాఁడవు. నేను యథార్థముగాఁ జెప్పుచున్నాను. నేను నీకు ధర్మమునుబట్టి కోడలను" అని శీరస్సువంచుకొని నిలుచుఁబడి, తన్నుఁజూచి భయకంపితురాలై పులకరించియున్న రంభనుజూచి రావణుఁ డిట్లనియె.

"సుందరీ! నీవు నాకుమారునికి భార్యవైనప్పుడుగదా నాకుఁ గోడలి వగుట" అని యనఁగానే, "అవును" అని రంభ యిట్లు బదులు చెప్పెను. "రాక్షసపుంగవా! ధర్మమునుబట్టి నేను నీకుమారునిభార్యను. నీయన్న యగు వైశ్రవణునకుఁ బ్రాణములకంటెను బ్రియమయినకుమారుఁడును, మూఁడులోకములయందును బేరుపడినవాఁడును నగు నలకూబరుఁ డను నతఁడు గలఁడు గదా! అతఁడు ధర్మమునుబట్టి బ్రాహ్మణుఁడును, పరాక్రమ మునుబట్టి క్షత్రియుఁడును, కోపించినచో నగ్నియు, శాంతిచే భూమికి సమానుఁడును నని యెంచఁదగును. లోకపాలసుతుండగు నాతనియొద్దకే కృతసంకేతనై యిట్లలంకరించుకొని పోవుచున్నాను. అతనియెడఁ దక్కఁ దక్కినవారియెడ నాహృదయము దగులమునొందదు. అరింవమా! ఆ సత్యముచేత నన్ను విడువవలయును. ఆధర్మాత్ముఁడుబలాటపడుచు నాకై యెదురుచూచుచుండును. కుమారుని యాయుబలాటమున కభ్యంతరము కలిగింపకుము. నన్ను విడువుము. రాక్షసపుంగవా! సజ్జను లాచరించు మార్గమునఁబొమ్ము. నీవు నాకు మాననీయుఁడవు. నేను నీకుఁ బాల నీయను" అని యిట్లు రంభ చెప్పినమాటలు విని రావణుఁ డిట్లనియె.

"సుందరీ! నీవు నాకుఁ గోడల నంటివి. అది పతివ్రతలలోఁ గాని తక్కినవారిలోఁ గాదు. ఇది దేవలోకములోఁ జిరకాలమునుండి జరుగు చున్న మరియాద. అప్సరసలకుఁ బతి యనఁగా నొకఁడు లేఁడు. మఱియు నేకస్త్రీపరిగ్రహమును లేదు" అని యిట్లు బదులు చెప్పి యారావణుఁడు

రంభను పట్టుకొని కామపరతంత్రుఁడై గ్రామ్యధర్మమున కుపక్రమించెను. తరువాత వానిచేతులనుండి తప్పించుకొని భ్రష్టమాల్యాభరణయై గజేంద్రము చేఁగలఁచి వేయఁబడిన నదివలె వ్యాకులతఁ జెందెను. ఇట్లు లులితాలకకేశాంతయు; కరవేపితపల్లవయు నగు రంభ పవనావధూతయు కుసుమశాలినియు నగు లతవలె శోభాహీనురాలై కంపించుచు, సిగ్గుపడుచు, భయంపడుచు, చేతులు జోడించికొని నలకూబరునిదగ్గరకుఁబోయి యతని పాదములమీఁదను బడినది. మహోత్సుఁడగు నలకూబరుఁ డట్టియవస్థతోఁ గూడియున్న రంభను జూచి "సుందరీ! ఇది యేమి? నాపాదములపైఁ బడితివి?" అని యడిగెను. రంభ నిట్టూర్పులు విడుచుచుఁ దనకు జరిగినసంగతి సందర్భములన్నియు నిట్లు చెప్ప మొదలిడినది.

"దేవా! వీమని చెప్పఁగలను? ఇదిగో దశగ్రీవుఁడు స్వర్గమునకుఁ బోవుచు నీప్రాంతమున రాత్రి సైన్యముతోఁగూడ విడిసియున్నాఁడు. నీ దగ్గఱకు వచ్చుచుండఁగా నన్నాదుర్శిగుఁడు దారిలోఁ జూచెను. అడ్డముగా వచ్చి చేయి పట్టుకొని నీవెవనిదానవని యడిగెను. ఉన్నసంగతి యంతయు యథార్థముగాఁ జెప్పితిని. కామమోహితుఁడగు నామూర్ఖుఁడెంతచెప్పినను వినఁడాయెను. 'దేవా! నేను నీకుఁ గోడలను నన్ను విడిచిపెట్టుము' అని యెంతబ్రతిమాలినను నామాటలు పెడచెవులఁబెట్టి బలాత్కరించెను. సుప్రతా! దైవవశమునఁ గలిగిన నాయీయపరాధమును మన్నింపుము. ఆఁడుది పురుషునితో సమానమైన బలముగలది కాదుగదా!" అని యిట్లు రంభ చెప్పిన దీనదీనము లగు పలుకులు విని నలకూబరుఁడు ధ్యానించి యిది నిజమని తెలిసికొని ముహూర్తమాత్రము కోపముచేఁ గను లెఱ్ఱఁజేసికొని చేతితో నీరు పట్టుకొని యథావిధిగా నాజల ముపస్పృశించి రావణు నిట్లు దారుణముగా శపించెను. "సుందరీ! నీ విష్టపడకుండ నుండఁగా వాఁడు నిన్ను బలాత్కరించినవాఁడు గనుక నిటుపైని గామించనికామినిని ముట్టఁడు. కామార్తుఁడై యొకవేళఁ గోరికలేనిదానిని బలాత్కరించినచో వెంటనే వాని తల వేయిశకలములగును." అని యిట్లు నలకూబరుఁడు శపింపఁగానే దేవదుందుభులు మ్రోఁగినవి. ఆకాశమునుండి పుష్పవర్షము గురిసినది. బ్రహ్మ మొదలగు దేవతలందఱును సంతోషించిరి. లోకమొయెక్కగతినంతయును రావణునిమరణమును దెలిసికొని ఋషులు పితరులు చాల సంతోషించిరి. రావణుఁ డాతఁడిచ్చినశాపపుసంగతి తెలిసి

కొని యడిమొదలుగా నిష్టపడని కాంతను బలాత్కరింపమానుకొనెను. ఆరావణునిచే జెఱిదీసికొనిపోఁబడిన పతివ్రతలగు స్త్రీలు నలకూబరుఁడిచ్చిన మనఃప్రియమైన శాపమును విని పరమసంతోషమును బొందిరి.

27-వ సర్గము

స్వర్గముపై రావణునిదండయాత్ర

తరువాత రావణుఁడు కైలాసమతిక్రమించి యింద్రలోకమునకుఁ బోయెను. వానిసైన్యము నాల్గుగవైపులనుండియ్యది వచ్చికూడఁగా సముద్రము మథించునప్పటివలెఁ దుములము దేవలోకమునందు వ్యాపించినది. రావణుఁడు వచ్చెనని వినఁగానే యింద్రుఁడు సింహాసనమువైనుండి యవరిపడి లేచి యచ్చటికి వచ్చియున్న దేవతలతో నిట్లనియె: "వసువులు, రుద్రులు, విశ్వేదేవతలు, సాధ్యులు, మరుద్గణములు మొదలగు దేవతలారా! మీరందఱును రావణునితో యుద్ధము చేయుటకు సిద్ధముగా నుండుఁడు. వాఁడు మహోదుర్దాంతుఁడు" అని దేవేంద్రుఁడు చెప్పఁగానే యుద్ధములలో నింద్రునితో సములగు దేవతలు యుద్ధము చేయుటకు, సిద్ధులలో శ్రద్ధగలవారై సిద్ధముగా నుండిరి. ఇంద్రుఁడు రావణుఁడన్న భయము గలవాఁడై దీనత్వముగా విష్ణునియొద్దకుఁబోయి యిట్లనియె: "విష్ణూ! మహాబలపరాక్రమములుగల రావణుఁడు యుద్ధమునకు వచ్చియున్నాఁడు. ఇపుడు నేనేమిచేయఁగలను? వాఁడు వరములచేత బలవంతుఁడై యున్నవాఁడు. మఱియొకకారణము గాదు. బ్రహ్మ చెప్పిన మాటను సత్యము చేయక తప్పదు. ఇదివఱలో నీబలము నాశ్రయించి నముచి, వృత్రాసురుఁడు, బలి, నరకాసురుఁడు, శంబరుఁడు మొదలగు రాక్షసులు నాచే జయింపఁబడిరి. ఇప్పుడును నీవల్లే సాయపడవలయును. మధుసూదనా! మూఁడులోకములయందును నీకంటె మాకెవ్వరు దిక్కున్నారు? నారాయణుఁడవు, శ్రీమంతుఁడవు, పద్మనాభుఁడవు, సనాతనుఁడవును నీవేకదా! నీచేతనే యీలోకములు స్థాపింపఁబడినవి. నీవే నన్నింద్రపదమం దుంచితివి. ముల్లోకములను నీవే సృజించితివి. యుగాంతమందు మరల నీలోనే యీలోకములు ప్రవేశించగలవు. ఇపుడు నేనేమిచేయవలయునో నీవే చెప్పుము. ప్రభూ! నీవు చక్రసహాయుఁడవై రావణునితో యుద్ధము చేయుదువా?" అనియిట్లు దేవేంద్రుఁడనఁగానే విష్ణుఁడిట్లనియె: "ఇంద్రా!

నీవిపుడు భయపడ నక్క-అలేదు. నేను జెప్పునది వినుము. సురాసురులచే నీమరాత్ముడు జయింప శక్యుడుగాడు. మనమిపు డెంత ప్రయత్నించినను వాడు వరదానముచే దుర్జయుడే యగును. ఏవిధముగానైనను బలగర్వితుడగువాడు చాల గొప్పపని చేయకమానడు. అందును బలవంతుడగు పుత్రునితోగూడి వచ్చియున్న వాడు. జయింపఁజాలమని నాకుఁ దెలిసియేయున్నది. సురేశ్వరా! నన్నువచ్చి యుద్ధముచేయుమంటివి. వానితో నేనిపుడు యుద్ధము చేయను. విష్ణుడు యుద్ధములో శత్రువును జంపకుండ మరలువాడు గాడు. అయినను వాడు వరదానము కలిమిని దుర్జయుడైయున్న వాడు గనుక నిపుడు మనకోరిక నెఱవేఱునది కాదు. శతక్రతూ! నేనిపుడు నీతోఁ బ్రతిజ్ఞ చెప్పుచున్నాను. నేనే వీని మృత్యువునకుఁ గారణమగుదును. వానిని బుత్రమిత్రాదులతోఁ గూలముగూడినపుడు చంపి, దేవతలు మొదలగువారిని సంతోషపఱతును. దేవరాజా! యథార్థమైనసంగతియంతయుఁ జెప్పితిని. ఇప్పటికి నీవే భయపడక దేవతలందఱతోడనుగూడి వానితో యుద్ధము చేయుము."

తరువాత రుద్రులు, ఆదిత్యులు, వసువులు, మరుద్గణములు, అశ్వినీదేవతలు మొదలగువారందఱును యుద్ధసన్నద్ధులై పట్టణమునుండి బయలుదేఱి వేగముగా రాక్షసులమీఁదికిఁ బోయిరి. ఇంతలోఁ దెల్లవాఱుఁగానే ప్రకృష్టయుద్ధశాలియగు రావణునిసైన్యమురొక్క కోలాహలమంతటను వ్యాపించినది. మహాబలులగు నారాక్షసులొకరి నొకరు మూచుకొని సంతోషపూర్వకముగా యుద్ధాభిముఖులై బయలుదేఱిరి. రణరంగమునం దారాక్షససైన్యమును జూడఁగానే దేవసైన్యము సంక్షోభమును బొందినది. తరువాత దేవతలకును రాక్షసులకును నానాయుధములతోడ దొమ్మియుద్ధము ప్రారంభమైనది. ఈలోపల ఘోరదర్శనులగు రావణునిమంత్రులు యుద్ధమునకు సిద్ధపడిరి. మారీచుఁడు, ప్రహస్తుఁడు, మహాపార్శ్వుఁడు, మహోదరుఁడు, అకంపనుఁడు, నికుంభుఁడు, శుకుఁడు, సారణుఁడు, సంహ్లాదుఁడు, ధూమకేతువు, మహాదంష్ట్రుఁడు, ఘటోదరుఁడు, జంబుమాలి, మహాహ్రాదుఁడు, విరూపాక్షుఁడు, సుప్తఘ్నుఁడు, యజ్ఞకోపుఁడు, దుర్ముఖుఁడు, దూషణుఁడు, ఖరుఁడు, త్రిశిరసుఁడు, కపర్దీరాక్షుఁడు, సూర్యశత్రువు, మహాకాయుఁడు, అతికాయుఁడు, దేవాంతకుఁడు, నరాంతకుఁడు మొదలగు రాక్షసులతోఁగూడి మహాబల

శాలియగు రావణునితాత సుమాలి యనువాడు దేవసైన్యములోఁ బ్రవే శించి వాడిగల నానావిధములైన యాయుధములతో వారుప్ర జల ధనములనువలె దేవతలను ధ్వంసముచేయ మొదలిడెను. రామా! రాక్ష సులచే దెబ్బలు తినఁజాలక దేవసైన్యము సింహమునకు భయపడిన మృగ ములవలె నాలుగువైపులకును బాఱిపోయిరి.

అటువంటిసమయమున నరుఁడగు నెనిమిదవవసుపు సావిత్రుఁ డను నతఁడు యుద్ధభూమిలోఁ బ్రవేశించెను. అతఁడు నానావిధములైన యాయుధములు ధరించియున్న సైన్యముతోఁగూడి సంతోషించుచు సింహము క్షుద్రమృగములను భయపఱిచినట్లు శత్రుసైన్యమును భయ పఱుచుచుండెను. మఱియు మహాబలులగు త్వష్ట, పూష యనునాదిత్యు లిద్దఱును కవచములను ధరించి నిర్భయముగా సైన్యసమేతులై యుద్ధ భూమిలోఁ బ్రవేశించిరి. తదుపరి దేవతలకును రాక్షసులకును యుద్ధము తటస్థించినది. ఆరాక్షసు లనేకయుద్ధములలో మునలకుండఁ గీర్తిని సంపా దించియున్నవారు. తదుపరి రాక్షసులందఱును యుద్ధభూమిలో నున్న దేవతలను వేలకొలఁదిగ ఘోరములైన యాయుధములతోఁ గొట్టిరి. దేవతలును మహాబలపరాక్రమములు గలవారు గనుక మంచిమంచి శస్త్రాస్త్రములను ప్రయోగించి చాలమందిరాక్షసులను యమునియింటికిఁ బంపించిరి. రామా! ఇంతలో సుమాలి యనురాక్షసుఁడు మిక్కిలికోపించి దేవసైన్యముపైకి నానావిధములైన యాయుధములతోడను వచ్చి పడెను. వాయువు మేఘముల నెగురఁగొట్టినట్లా దేవసైన్యము నెగురఁగొట్టెను. ఆ దేవతలు సుమాలియొక్క బాణవర్షముచేతను దారుణములగు శూలా ద్యాయుధప్రహారములచేతను బీడింపఁబడినవారై పాఱిపో మొదలిడిరి. ఇట్లు సుమాలితో యుద్ధము చేయఁజాలక దేవతలు పాఱిపోవుచుండుట చూచి సావిత్రుఁడనుపేరుగల యెనిమిదవవసువు మిగుల గోపించి తన సైన్యముచే నావరింపఁబడినవాఁడై కొట్టుచున్న సుమాలిని దనపరాక్రమ ముచేతను వారించెను. తరువాత వారిద్దఱును రోమహర్షణముగా మహా యుద్ధము జరిగినది.

యుద్ధములలో మరలనివారే వారిద్దఱును. తదుపరి సావి త్రుఁడు మహాబాణములు ప్రయోగించి క్షణమాత్రములో నాసుమాలి యొక్క పన్నగము లొక్కొకముగాఁగల రథమును బడగొట్టెను. ఇట్లు

వసువు వందలకొలఁదిగ బాణములను ప్రయోగించి రథమును బాడుచేసి వానిని జంపు తలంపుతో గద పట్టుకొనెను. ఇట్లు దీప్తాగ్రయుఁ గాల దండోపమయునగు గదనుబట్టి యాసుమాలి నెత్తిమీఁదను గొట్టెను. ఆ గద వానినెత్తిమీఁదను గొప్పయుల్క పడుచున్నట్లును, ఇంద్రునిచే విడువఁబడిన పిడుగువలెఁ బడినది. ఆరాక్షసుఁ డాగదాఘాతముచే నెమకలు విఱిగి నేలఁగూలెను. శిరస్సు పగిలిపోయినది. మాంసము చెల్లాచెదరై పోయినది. వేయేల? గదపడఁగానే యాయుద్ధభూమిలోనే భస్మమైపోయినవాఁడాయెను. ఇట్లు సుమాలి పడిపోవుటచూచి రాక్షసులందఱును మొట్టలుపెట్టుచు గుంపులుగుంపులుగాఁ బాఱిపోయిరి. వసువు వారిని వెంటఁ దఱుముచునే యుండెను. రాక్షసులలో నొక్కఁడైనను యుద్ధభూమిలో నిలువఁజాలఁడయ్యెను.

28-వ సర్గము

దేవదానవయుద్ధము

ఇట్లు వసువుచేత సుమాలి కొట్టఁబడి భస్మముపాలగుటయుఁ, దమసైన్యము దేవతలచేఁ బీడితమై పాఱిపోవుటయుఁజూచి బలవంతుఁడగు రావణునికొడు కింద్రజిత్తు యుద్ధభూమిలో నిలువఁబడి రాక్షసులను మరలించెను. అగ్నివర్ణము కామగమనము గల రథమెక్కి యా మహారథుఁడగు మేఘనాదుఁడు వనముల నగ్ని కాలుచునట్లు కాల్చుచు దేవసైన్యమును వెంటాడించెను. అనేకాయుధములు ప్రయోగించుచు యుద్ధభూమిలోఁ బ్రవేశించిన మేఘనాదుని జూడఁగానే దేవతలు భయపడి నాలుగువైపులకుఁ బాఱిపో మొదలిడిరికాని యొక్కరుఁడైనను వాని కభిముఖముగా నిలువఁజాలకపోయెను. అపు డింద్రుఁడు దేవతలను మరలించు తలంపున నిట్లనియె: "దేవతలారా! భయపడకుఁడు. పాఱిపోకుఁడు. మరలి రండు; యుద్ధము చేయుఁడము. ఇదిగో నాకుమారుఁ డపరాజితుఁడు జయంతుఁడు, మనకు సాయము వచ్చుచున్నాఁడు" అని యింద్రుఁడు చెప్పుచుండఁగానే, జయంతుఁ డను పేరుగల యింద్రుని కొడుకు 'మిక్కిలి యద్భుతమును గలిగించు రథమెక్కి యుద్ధమునకు వచ్చెను. తరువాత దేవతలందఱును జయంతుని జుట్టువాఱుకొని మేఘనాదు నెదుర్కొని కొట్టి మొదలుపెట్టిరి. అపుడు వారికిని వారికిని దేవ

రాక్షససదృశమైన యుద్ధము జరిగినది. తదుపరి మేఘనాదుడు మాతలి కొడుకును జయంతునకు సారథియు నగు గోముఖునిపైని కనకభూషణము లగుబాణములను వర్షించెను. జయంతుడు మేఘనాదునిసారథిని గొట్టెను. మేఘనాదుడు జయంతునిగొట్టెను. మఱియు బలవంతుడగు మేఘనాదుడు కోపపూర్ణుడై కన్నులెఱ్ఱజేసి జయంతుని బాణవర్షముచే ముంచివైచెను. అటుపైని, వాడిధారలుగల నానాయుధములను శక్తుల్ను లను, ముసలములను, గదలను, కొండశిఖరములను వేలకొలదిగ దైవత సైన్యమువైనఁ బ్రయోగించెను. అపుడు లోకములన్నియు భయంపడినవి. ఎక్కడఁజూచినను జిమ్మచీకటి బడసిపోయినది. ఇట్లు మేఘనాదుడు దేవ సైన్యమును గొట్టుచుండఁగా దైవతసైన్యము జయంతుఁడునుగూడ బహు విధములుగా నస్వస్థతను బొంది శరజీవితమును నించించుకొనిరి. దేవత లెవరో రాక్షసులెవరో తెలియరాకపోయినది. అచ్చటిచ్చటఁ జెదరిపోయి నాలుగువైపులకును బాఱిపోవ్రుట తటస్థించినది. అట్టిసమయమున దేవతలు దేవతలను, రాక్షసులు రాక్షసులను గొట్టుకో మొదలిడిరి. మఱికొందఱు చీఁకటిచే నేమియుఁ జేయఁజాలక పాఱిపోయిరి.

ఇంతలో వీరుఁడును, వీర్యవంతుఁడును, దైత్యేంద్రుఁడును నగు పులోముఁ డనువాఁడు వచ్చి జయంతుని తీసికొనిపోయెను. అతఁడు తన దౌహిత్రుఁడగు జయంతు నెత్తుకొని సముద్రములోఁ జొచ్చెను. ఆపులో ముఁడు జయంతునికి మాతామహుఁడు; శచీదేవికిఁ దండ్రి. అపుడు దేవ తలు జయంతునివృత్తాంతము తెలియక చచ్చిపోయెనేమో యని చాల భయపడిరి. కొందఱు దేవతలు పాఱిపోయిరి. అపుడు మేఘనాదుఁడు మిక్కిలి కోపించి తనసైన్యముతోఁగూడి మహానాదములు చేయుచు దేవ తలను వెంటాడించెను. అపుడు దేవేంద్రుఁడుకొడు కగుపడకుండుటయు సైన్యము పాఱిపోవుచుండుటయుఁజూచి రథము తెమ్మని మాతలికి నియో గించెను. దివ్యమును మహాభయంకరమును నగు నారథము సిద్ధముగనే యుండెను. మాతలి యామహావేగము గల రథమును దెచ్చెను. తరు వాత మెఱుపులుగలిగి మహాబలవంతములయిన మేఘము లారథమునకుఁ గట్టఁబడినవి. ఆమేఘములు ముందరనుండి వాయువుచేఁ గదలుచు మిక్కిలి ధ్వనిచేసినవి. ఆరథముమీఁదఁ గూర్చుండి గంధర్వులు నానా విధములయిన వాద్యములు వాయించిరి. దేవేంద్రుఁడు యుద్ధమునకు

బయలుదేఱుఁగానే యచ్చరలాడిరి. దేవేంద్రుఁడు, రుద్రులు, వసువులు, ఆదిత్యులు, సాధ్యులు, మరుద్గణములు నానావి ధాయుధములను ధరించి చుట్టుబలసివచ్చుచుండఁగా యుద్ధమునకు బయలుదేఱెను. ఇట్లు దేవరాజు బయలుదేఱునపుడు గాలి పరుషముగా వీచినది.సూర్యుఁడు తేజశ్శూన్యుఁడాయెను. ఉల్కలు రాలినవి.

ఇంతలో వీరుఁడును ప్రతాపవంతుఁడును నగు రావణుఁడు విశ్వకర్మచే నిర్మింపఁబడిన రథమునెక్కి బయలుదేఱెను. రోమహర్షణమును గలిగించుచు గొప్పగొప్పపడగలు గల పాములచే నారథము వేష్టింపఁబడియున్నది. వానినిట్టూర్పులగాలిచే యుద్ధరంగము జ్వాలామాలాపరీతమయినట్టున్నది.మఱియు రాక్షసులెంపలో నారథమును జుట్టువాఱుకొని నడచుచుండిరి. ఇట్లు సన్నద్ధుఁడై రావణుఁడింద్రునిపైకి వెడలెను. తన కొడుకును వారించి తానే యుద్ధోన్ముఖుఁడాయెను. మేఘనాదుఁడును యుద్ధము చాలించి కొంతవడి విశ్రమించుచుండెను. తరువాత దేవతలకును రాక్షసులకును యుద్ధము ప్రారంభమైనది. మేఘములు వర్షమును వర్షించిన ట్లుభయసైన్యములవారును బాణములు వర్షించుకొనుచున్నారు. అప్పుడు దుష్టాత్ముఁడును నానాయుధధరుఁడును నగు కుంభకర్ణుఁడెవరితో యుద్ధము చేయుచున్నాఁడో యెవ్వరికిని దెలియరాకుండెను. దంతముల చేతను భుజములచేతను పాదములచేతను శక్తులు, తోమరములు, బాణములు అని యివి యన నేల? చేతికి దొరికినదానితో నెల్లదేవతలనుగొట్టి మొదలుపెట్టిరి. తరువాత మహాఘోరస్వరూపులగు రుద్రులువచ్చి కలసి రావణునితో యుద్ధము చేసిరి. చాలవఱకుఁ గుంభకర్ణుని గొట్టిరి. వారి యాయుధములచే బాగుగాఁ గొట్టఁబడి రక్తమును స్రవించు నాకుంభకర్ణుఁడు మెఱుపులతోడను, ఉఱుములతోడను గూడి వర్షించు మేఘమువలెఁ జూపట్టెను.

తరువాత నారాక్షససైన్యము మరుద్గణములతో యుద్ధముచేసి నానాయుధములచేతను గొట్టఁబడి పాఱిపోయెను. కొందఱు కొట్టఁబడిరి; కొందఱు నఱికఁబడిరి. కొందఱు క్రిందఁబడి దొరలుచుండిరి. మఱికొందఱు వాహనములమీఁదనే పడిపోయియుండిరి. ఇఁక గొందఱు రథములను, ఏనుఁగులను, గాడిదలను, లొట్టియలను, పాములను, గుఱ్ఱములను, శింశుమారములను, వరాహములను బాహుపులచే నాలింగించుకొని

యట్లేయుండిపోయిరి. మొత్తమునకుఁ జాలమంది రాక్షసులు దేవతలచేఁ జంపఁబడిరి. అప్పటివారియుద్ధభూమి చిత్తడవు వ్రాసినటేతిని గనుపడ్డది. చచ్చిపడిన రాక్షసులశక్తము నదులై ప్రవహించినది. రాబులుగులు, గ్రద్దలు మొదలగునవి నిండియున్నవి. శస్త్రము లాశక్తనదిలో గ్రహాముల వలె నొప్పుచున్నవి. ఇంతలో రావణుఁడు కోపించి దేవతలచేఁ గొట్టఁబడిన తనసైన్యమునుపాటు చూచి యాదేవతాసైన్యములోనికి సముద్రములోనికి గ్రాహము చొఱఁబడినతెఱఁగునఁ జొఱఁబడి దేవతలను గొట్టుచుఁ దిన్నఁగా దేవేంద్రునివంకకుఁ బోయెను. ఇంద్రుఁడును మఘోధనుస్సును చేతఁబట్టుకొని ధనుష్టంకారముచేయుచుఁ యుద్ధమున కభిముఖుఁడాయెను. అతనిధనుష్టంకారమువలనఁ బడిపిక్కలును బ్రతిధ్వని లిసుచున్నవి. ఆట్టి ధనుస్సెక్కుపెట్టి రావణునినెత్తిమీఁదఁ బావకునితోను, సూర్యునితోను సమానములగు బాణములను బ్రయోగించెను. రావణుఁడును నట్టె నిలువఁబడి యింద్రునిపైన నసంఖ్యములగు బాణములను వర్షించుచుండెను. ఇట్లాయిద్దఱును ఘోరముగా యుద్ధముచేయుచుండఁగా నంతటను జీఁకటి కమ్మిపోయియుండుటచే నెవ్వరికిని నేపెయు నగపడకపోయినది.

21-వ సర్గము

ఇట్లు చీఁకటి క్రమ్మియుండఁగా నాదేవతలు రాక్షసులును బలోన్మత్తులై యొకరినొకరు గొట్టుకొనుచు యుద్ధముచేసిరి. తదువాత దేవసైన్యము రాక్షససైన్యములోఁ బడియవవంతుమాత్రముంచి తక్కినసైన్యమును యమునియింటికిఁ బంపెను. అట్టిచీఁకటియుద్ధములో నొకరి నొకరు తెలియఁజాలక పరస్పరము యుద్ధము చేయుచుండిరి. అట్టిసమయమున నింద్రుఁడు రావణుఁడు మేఘునాదుఁడనుమాత్రమే మోహామును బొందరైరి. రావణుఁడు క్షణమాత్రములోఁ దనసైన్యమంతయు నశించిపోవుట చూచి చాలఁ గోపించి మహానాదము చేసెను. కోప మాఁపుకోఁజాలక రథమునైనున్న సారథితో నిట్లనియె: "సారథీ! శత్రుసైన్యముయొక్క మధ్యప్రదేశమునకు రథము నడుపుము. ఇపుడే యీదైవతసైన్యమునంతను మహాఘోరములగు శస్త్రాస్త్రములను బ్రయోగించి యమునియింటికిఁ బంపించెదను. నేను దేవేంద్రుని కుబేరుని వరుణుని దేవతలను జంపి, తరువాత నిశ్శత్రుఁడనై యందఱికిను భైరాగా నుండెదను. నీవు దుఃఖింప

కుము. నారథమును వేగముగా నడపుము. ఇపుడు మనమున్న ది నందన వనప్రదేశము.నన్ను నుదయపర్వతమునొద్దకుఁ దీసికొనిపొమ్ము" అనియిట్లు రావణుఁడు చెప్పిన మాటలు విని సారథి మనోవేగము గల గుఱ్ఱములను శత్రుమధ్యమునుండి నడపించెను. అప్పుడు దేవేంద్రుఁడు రావణుని యభిప్రాయమును దెలిసికొని రథముమీఁదనుండి దేవతలతో నిట్లనియె.

"దేవతలారా! నాకుఁ దోఁచినమాటలు చెప్పెదను వినుఁడు. రావణుని ప్రతికియుండఁగానే పట్టుకొనుఁడు. బలవంతుఁడగు వీఁడు సైన్యములతోఁగూడ వాయువేగముగల రథమెక్కి పశ్చిమునందుఁ బ్రవృద్ధతరంగశాలి యగు సముద్రమువలెఁ వచ్చుచున్నాఁడు. వరదానప్రభావమువలన నిపుడు వీనిని జంపఁజాలము. కావున మీరు సావధానముగా నుండుఁడు. వీనిని బట్టుకొందము. ఏరీతిగా బలాసురుని నిరోధించి మూఁడులోకములను నేననుభవించుచుంటినో, యట్లే యీపాపాత్ముని నిరోధము నాకిష్టమగుచున్నది. తరువాత దేవేంద్రుఁడు రావణుని విడిచి యితరస్థానమును బొంది యుద్ధములో రాక్షసులను భయపఱచుచు యుద్ధము చేసెను. రావణుఁ డడ్డులేకుండ నుత్తరమునుండియు దేవేంద్రుఁడు దక్షిణమునుండియుఁ బ్రవేశించిరి. పిదప నారావణుఁడు యోజనశతము ప్రవేశించి దేవసైన్యమునంతను బాణవర్షముతో ముంచివైచెను. అపు డింద్రుఁడు తన సైన్యమునశించుటమూచి బెదరులేనివాఁడై రావణుని నావరించి మరలింపఁ జేసెను. రావణుఁ డట్లడ్డఁబడుటచూచి "ఆహా! చచ్చితిమి" అని దానవులు రాక్షసులు కేకలు వైచిరి. పిదప మేఘనాదుఁడు కోపించి రథమెక్కి దారుణమగు సైన్యములోఁ బ్రవేశించెను. తనకుఁ బూర్వము శివుఁ డిచ్చిన మహామాయ నవలంబించి యాసైన్యమును బరుగులెత్తించెను. మఱియు వాఁడు దేవతలను విడిచి యింద్రునిమీఁదికిఁ బరుగెత్తెను. ఇంద్రుఁ డాతని రాక నెఱుఁగఁడాయెను. అంత నింద్రుఁడు, దిక్పాలకులు, రుద్రులు, వసువులు, ఆదిత్యులు మున్నగు సకల సురనికరములు తోడరా రావణు నెదిరించి ముట్టడించి, పలుమాఱుఁ గలఁతపెట్టెను. మఱియు వానియరదము మీఁది కుఱికి,సారథిని గుఱ్ఱములనుజంపి తేరిపైనున్న రావణునిఁ గడురయమున నొడిసి పట్టుకొని గొప్ప సింహనాదము చేసెను. రావణుఁడు పట్టువడుటగాంచి దేవతలెల్లరుఁ బెనుబొబ్బలిడిరి. ఇట్లు పట్టికొని రావణుని యింద్రుఁడు స్వర్గమునకుఁ గొనిపోవుచుండెను. అపుడు పాతిపోవుచున్న

రాక్షసుల యార్తనాదము నాలకించి మేఘనాదుఁడు మిగుల భయంకరముగ బొబ్బపెట్టి రణరంగమున నింద్రుఁడున్నచెడకు శరవేగమునఁ బోయెను. విముక్తకవచుఁడయిన యారావణి గొప్పబలవంతులగు దేవతలచేఁ గొట్టఁబడుచున్న వాఁడయ్యు వారినేమియుఁజేయక యింద్రసారథియగు మాతలిని, గుఱ్ఱములను మోది యింద్రునిపయి బాణవర్షమును గ్రుమ్మరించెను. అపుడు దేవేంద్రుఁడు రథమును సారథిని విడిచి ఐరావతముపైఁ గూర్చుండి రావణిని వెదక మొదలిడెను. మాయాబలమునాశ్రయించి యంతరిక్షమునుండి రావణి యగపడకుండఁగనే యింద్రుని మాయలోముంచి బాణములతోఁ గొట్టమొదలిడెను. మఱియు నింద్రుఁడెపు డలసిపోయెనని తెలిసికొనెనో అపుడే మేఘనాదుఁ డాతని మాయతోఁగట్టి తనసైన్యమున కభిముఖముగాఁ దీసికొనిపోయి తనతండ్రిని విడిపించెను. అట్లు రావణి యింద్రుని బలవంతముగాఁ గట్టి తీసికొని పోవుచుండఁగాఁ జూచి దేవత లిదియేమని చింతింప మొదలిడిరి. శత్రుంజయుఁడగు రావణి మాయావి యగపడకయే మంత్రవిద్యావంతుఁడైన యింద్రుని మాయచేఁ దీసికొనిపోయెను. ఇంతలో దేవతలంపఱును గోపించినవారై రావణు నెదుర్కొని బాణవర్షముచే ముంచిరి. శత్రువులదేఁ బీడింపఁబడిన రావణుఁడు వసువులు, ఆదిత్యులు మున్నగువారి నెదుర్కొని యుద్ధము చేయఁజాలకపోయెను. రావణి దెబ్బలచే శిథిలుఁడై హర్షక్షయమును బొందియున్న తండ్రియెదుట ప్రత్యక్షమై యిట్లనెను: "తండ్రీ! రమ్ము పోవుదము. ఇఁక యుద్ధ మక్కఱలేదు. నేను జయమును బొందితిని. నీవు నెమ్మది నుండుము. సురసైన్యమునకును మూఁడులోకములకును ప్రభువగు నింద్రుఁ డిడుగో! వీనిని బట్టుకొంటిని; దేవతలగర్వమునంతను బోఁగొట్టితిని. శత్రువుని బలముచే నిగ్రహించి నీయిచ్చకు వచ్చిన మచ్చున ముల్లోకముల నేలుకొనుము. తండ్రీ! ఇఁక నీవు వ్యర్థముగా నేల శ్రమపడవలయును? ఇఁక యుద్ధము నిష్ఫలము. తరువాత దేవతలు యుద్ధమునుండి మరలిరి. రావణుఁడు కొడుకుమాటలు విని స్వస్థచిత్తుఁడాయెను. పిమ్మట రావణుఁడు రణమువలని జ్వరమును విడిచినవాఁడై జయమును బొంది సంతోషించుచు లంకాభిముఖుఁడై తనకుమారునితో నిట్లనియె: "బలశాలివగు నోకుమారా! నిరుపమానమగు పరాక్రమమును ప్రకటించి నాకులమునకు గౌరవమును వృద్ధిచేసితివి. అతుల్యబలుఁడగు నీదేవేం

ద్రుని దేవతలను జయించి నాకెంతయు సంతోషమును గలిగించితివి. కనుక నీవాసవుని రథమెక్కించి రాక్షససేనాపరివృతుఁడవై లంకాభిముఖుఁడవు గమ్ము. నేనును మంత్రిముఖ్యులతోఁ గూడి నీ వెనువెంటనే వచ్చెదను. ఇట్లు రావణుఁడు చెప్పిన తోడనే యింద్రజిత్తు సేనాపరివృతుఁడై యింద్రుని పరిగ్రహించి లంకకుఁబోయి, యుద్ధముచేసి యలసిన రాక్షసులకు సెలవిచ్చి వారివారియిండ్లకుఁ బొమ్మనెను.

30-వ సర్గము

బ్రహ్మ యింద్రుని విడిపించుట

ఇట్లు రావణునికుమారునిచే నింద్రుఁడు జయింపఁబడినతోడనే దేవతలు బ్రహ్మదేవుని బురస్కరించుకొని లంకకుఁ బోయిరి. అప్పుడు బ్రహ్మ యంతరాళమందుండి పుత్రభ్రాతృప్రముఖులచేఁ బరివృతుఁడై యున్న రావణునిఁ జూచి సామపూర్వకముగా నిట్లనియె: "వత్సా! రావణా! నీకుమారునిపరాక్రమమునకు సంతోషించితిని. వీనివిక్రమౌదార్యము నిన్ను మించినది సందియము లేదు. నీవు నీతేజస్సుచే మూఁడులోకములను జయించితివిగదా! పట్టినప్రతిజ్ఞ సఫలమయినది. నీకుమారునివిషయమున నేను సంతోషించితిని. ఇది మొదలు నీకొడుకు లోకములలో నింద్రజిత్తని ప్రసిద్ధినొందఁగలఁడు. అతిబలవంతుఁడగుటచే నితని నెవ్వరును జయింపఁజాలరు. వీనిబలము నాశ్రయించియేకదా! నీవు దేవతలను స్వాధీనముగా నుంచుకొంటివి. కావున మహాబాహూ! దేవేంద్రుని విడిచిపెట్టుము. మఱియు నింద్రుని విడిపించుటకు దేవతల కాజ్ఞాపింపుము.

తరువాత సమితింజయుఁడగు నింద్రజిత్తిట్లనియె: "దేవా! వీనిని విడుచుట తప్పనిచో నాకమరత్వమును గోరుచున్నాను" ఇట్లను నింద్రజిత్తుతో బ్రహ్మ యిట్లనియె: "చతుష్పాత్తులు, ఖేచరులు, మఱియు నితరులగు మహౌజసులు, వృక్షములు, గుల్మములు, లతలు. తృణములు, రాళ్లు, పర్వతములు మొదలగునవన్నియు భయము గలిగినపుడు భయపడుచుండును. దీనినిబట్టిచూడఁగా నన్నింటివలనను, అన్నింటికిని భయమున్నట్లే స్పష్టపడుచున్నది. నాయనా! సామాన్యముగా నేప్రాణికిని సర్వామరత్వము లేదు. చతుష్పదములు పక్షులు మొదలగుభూతముల

కిదియేరీతి" అని యిట్లు పలికిన ప్రభువగు బ్రహ్మమాటలు విని యింద్రజి త్తాయనతో నిట్లనియె: "దేవా! ఇంద్రుని విడిచినందులకై నాకుఁ గావ లసినసిద్ధి వినుము. నీక్షుమగా నిత్యమును హవ్యములను మంత్రముల చేత నగ్ని హోత్రునియందు వ్రేల్చుచుందును. శత్రువులను జయించుతలం పుతో యుద్ధోన్ముఖుఁడ నైనపుడు గుఱ్ఱములతోఁ గూడిన రథము నాకై యగ్ని హోత్రమునుండి రావలెను. దానికై నున్నంతసేపు నేను తప్పక యమరుఁడనే. ఇది నానిశ్చయమయిన వరము. అట్లగ్ని యందు హోమము చేయఁదగిన క్రతువు పూర్తిగాకుండ యుద్ధముచేయుట తటస్థించినచో నాశమును బొందినఁ బొందుదునుగాక. కుజ్ఞయును, దేవా! అందఱును దపస్సులచే సమశక్తిమంతులు బొందుచుందురుగాని నేనుమాత్రము నా పరాక్రమముచేతనే యమశక్తిమంతుఁడ బొందితిని" అన నట్లే యని బ్రహ్మ యనెను. ఇంద్రజిత్తు దేవేంద్రుని విడిచెను. దేవతలు స్వర్గమునకుఁ బోయిరి.

రామా! అట్టిసమయమున స్వర్గభ్రష్టుఁడగు నముచినివలెఁ గొంతి తఱిగినవాఁడై యింద్రుఁడు చింతాసముద్రములోమునిఁగి ధ్యానతత్పరుఁ డాయెను. అట్టియింద్రునిజూచి బ్రహ్మ యిట్లనియె: "శతక్రతూ! నీవు పూర్వము మహాదోష మెందులకుఁజేసితివి? అందువలననే సుమా నీకిట్టి కష్టము గలిగినది. అమరేంద్రా! నే నేకవర్ణముగలవారు, సమానభాషలు గలవారు, సమానరూపములుగలవారు నగు పలుమంది ప్రజలను సృజిం చితిని. వారి దర్శనములోను లక్షణములోను విశేషమేమియు లేకపోయి నది. అపుడు నే నేకాగ్రమానసుఁడనై ప్రజలనందఱను ధ్యానించితిని. వారి విశేషముకొఱకు నే నింకొక సుందరిని సృజింపనెంచి ప్రజలయంద ఱిలోన నుండు చక్కఁదనమును గ్రహించి యహల్యయను స్త్రీని సృజించితిని. హలమనఁగా వైరూప్యము. హల్యమనఁగా దానివలనఁ బుట్టినది. ఆస్త్రీ యం దదిలేదు గనుక నహల్యయని పేరుపడినది. నేనే యొక్కఁడను నామెకు విరూపత్వము లేదని యహల్యయని పేరుంచితిని. అట్లు సృజించి యీమెకుఁ దగినవరుఁ డొక్కఁడనుండును? అని యోచింప మొదలిడితిని. ఇంద్రా! నీవప్పుడామెనుగోరితివి. నేనే మూఁడులోకముల నేలుచుంటిని గదా! నాకెందుల కీసుందరి లభింపకపోవును? అని తలంచితివి. నేనదివఱకే గౌతమమహాముని కీయ సంకల్పించుకొనియుంటిని. అనేకసంవత్సరములు

నాయొద్దనే యుంచుకొని తుదకాయనకు సమర్పించితిని. అతని తపస్సున కును మనఃస్థైర్యమునకును నాకంత సంతసము గలిగినది. అతఁడామెతో గృహస్థాశ్రమమును సార్థకపఱుచుచుండె. ఆమెను గౌతముని కీయఁగానే యదివఱకుఁ దమకే లభించు ననుకొనుచున్న వారందఱును నిరాశచేసి కొనిరి. ధర్మాత్ముఁడవయిన నీవు కోపించితివి. ఆతని యాశ్రమములోనికిఁ బోయి యామెను జూచితివి. అది నీకు దీప్తమగు నగ్ని జ్వాలవలె నగపడి నది. కామార్తుఁడవును గోపివిని నగు నీవామెను మోసపుచ్చితివి. నిన్ను మహాముని చూచినవాఁడై దశాభాగవిపర్యయమును బొందునట్లు కోప మాఁపుకొనుటకు వీలుగాక శపించెను. ఏమని యనిన; "వాసవా! నిర్భ యముగా నన్ను ధర్షించితివి గనుక యుద్ధములో శత్రువులచేఁ బడి పోదువు. దుర్బుద్ధీ! నీవిపుడు ప్రవర్తింపఁజేసినభావము మనుష్యలోక మునఁగూడఁ బ్రవర్తించును. అది చేసినవారికి సగముపాపము. నీకు సగముపాపము. నీకు స్థిరమగుస్థానముండదు. నిస్సందేహము. ఎవఁడెవఁడు సురేంద్రుఁడగునో వాఁడు శాశ్వతముగా నుండకపోవుఁగాక ! నే నిట్లు శపించుచున్నాఁడను"అని యతఁడు నిన్ను నెను. పిదప నతఁడు దనభార్యను నిందించుచు నిట్లనియె: "దుర్మార్గురాలా! ధ్వంసమైపొమ్ము. నాయాశ్రమ ములో నుండకుము. నీవు రూపము యౌవనము గలిగి మదించి యుండు టచే నీకీదుర్బుద్ధి పుట్టినది. కనుక లోకములో నీఁక నీవొక్కతెవే రూప వంతురాలవుగావు. నీరూపమును లోకులందఱును బంచుకొందురు. దాని చేతనేకదా లోకాతీతమైన యీముచ్చట జరిగినది!"అనెను. అదిమొదలు చాలమంది ప్రజలు రూపవంతులైయుండిరి. అపుడామె గౌతముని ప్రస న్నుని జేసికొన్నది. అదిగదా యచ్చటి చమత్కారము! "నాథా! నే నజ్ఞానమువలన మోసపోతిని. ఆయింద్రుఁడు నీరూపముతో వచ్చినఁజూచి నిజమే యనుకొంటిని. కాని నేను బుద్ధిపూర్వకముగా నంగీకరింపలేదు. కావున నాలోపమును మన్నించి దయతలఁచుము" అని యహల్య యనఁ గానే గౌతముఁ డిట్లనియె.

"ఓసీ! బ్రాహ్మణుల సంరక్షించుటకై మహాభాగుండగు విష్ణువు మనుష్యశరీరమును ధరించి రాముఁడనుపేరుతో నిక్ష్వాకువంశములోఁ బుట్టఁగలఁడు. అతఁడు మహాతేజశ్శాలియు మహారథుఁడును నగును. అతఁ

జీవనములోనికిఁగూడ వచ్చును. అతనిదర్శనము కాఁగానే నీవు పవిత్రు రాల వగుదువు. నీవు చేసిన మహాపాతకము నతఁడు శాంతింపఁజేయఁ దగినవాఁడు. అతని కాతిథ్యముచేసి నాయొద్దకు రాఁగలవు. అదిమొదలు నీవు నాదగ్గరనేయుండుదువు" అని యిట్లా బ్రహ్మర్షి చెప్పి తనయాశ్రమము లోనికి వచ్చెను. బ్రహ్మవాదియగు నామహర్షిభార్య శిలారూపమునొంది చిరకాలము గొప్పతపస్సుచేసినది. ఆయనశాపమువలననే యిదియంతయుఁ దటస్థించినది. ఇంద్రా! ముందు నీవు చేసిన మహాపాతకమును జ్ఞప్తికిఁ దెచ్చుకొమ్ము. అందుచేతనే నీవిపుడు శత్రువులచేఁ జిక్కితివిగాని వేఱు కారణము గాదు. కనుక నీవు శీఘ్రముగా వైష్ణుయజ్ఞమును జేయుము. ఆయజ్ఞముచేఁ బవిత్రుఁడవై తరువాత స్వర్గము చేరుదువు. నీకొడుకు యుద్ధములో వినాశమును బొందఁటలేదు. వానిని వానిమాతా మహుఁడు వచ్చి సముద్రములోనికిఁ దీసికొనిపోయి దాఁచియుంచెను. ఇట్లు బ్రహ్మచెప్పినమాటలు విని వైష్ణవయజ్ఞము నాచరించి స్వర్గము ప్రవే శించి యెప్పటియట్లు యేలుచుండెను. ఇది రావణికి నింద్రజిత్తుఁడనివేరు గలిగినవిధము. వానిబలముసంగతియంతయుఁ జెప్పితినిగదా! అతఁడు దేవేంద్రునే జయించినప్పు డితరులసంగతి వేఱుగాఁ జెప్పవలయునా?" అనియిట్లుచెప్పిన యగస్త్యమహాముని మాటలు విని రాముఁడు లక్ష్మ ణుఁడు వానరులు రాక్షసులు మొదలగువా రందఱును "ఆశ్చర్యమే" అనిరి. అపుడు రాముని ప్రక్కనేయున్న విభీషణుఁడు "పూర్వకాలమందు జరిగిన యాయా యాశ్చర్యములన్నియు జ్ఞప్తికి వచ్చినవి" అనెను. అపుడు రాముఁడు "యథార్థమయినసంగతియంతయు వింటి"నని యగ స్త్యునితో ననెను. తరువాత నగస్త్యుఁడు "ఈరీతిగా రామా! రావ ణుఁడు లోకకంటకుఁడాయెను. వానికొడుకు దేవేంద్రునిగూడ జయిం చినవాఁడు" అనెను.

31-వ సర్గము

రావణుఁడు మాహిష్మతికిఁ బోవుట

తరువాత మహాతేజుఁడగు రాముఁడు చాల సాశ్చర్యమునుబొంది యగస్త్యునిజూచి వినయముగా నిట్లనియె: "భగవానులవారూ! క్రూరుఁ డగు రావణుఁడు భూమిపైఁ దిరుగుకాలమున లోకములు శూన్యము

లయినవా? రాజుగాని, రాజమాత్రుఁడుగాని రావణుని బాధించువాఁడు లేకపోయెనా? లేక వారంబఱును రావణునిచేతనే హతవీర్యులయిరా? లేదు లేదు. గొప్పగొప్పవారంబఱును రావణునిచేత జయింపఁబడిరని తలంచెదను" అని యిట్లనిడిగిన శ్రీరామునివ్యాటలు విని యగస్త్యుఁడు నవ్వుచు, బ్రహ్మ పరమేశ్వరునితో నన్నచందమున నిట్లనియె: "శ్రీరామా! ఈతీతిగా రావణుఁడు రాజులను బాధించుచు భూమిపైఁ దిరుగుచుఁ గ్రమముగా నమరావతితో సమానమగు మాహిష్మతీపురమునుగూర్చి పోయెను. అందు సదా వసురేతసుని సాన్నిధ్యము గలదు. ఆవసురేత సుని ప్రభావముతో సమానమైన ప్రభావముగల యర్జునుఁ డాపట్టణము నేలుచుండెను. ఒకదినమున నార్జునుఁడు స్త్రీలతోఁగూడి నర్మదానదిలో జలక్రీడకై పోయియుండెను. నాఁడే రావణుఁడును మాహిష్మతికిఁ బోయెను. అట్లుపోయి యాతనిమంత్రులనుజూచి యిట్లనియె: "మీరా జగు నర్జునుఁడెక్కడ? ఉన్నదున్నవిధమునఁ జెప్పుఁడు. నేను రావణుఁడను వాఁడను. మీరాజుతో యుద్ధము చేయవలయు ననుకోరికతో వచ్చితిని. నేను వచ్చియున్నానని వేగముగా మీరాజుతోఁజెప్పుఁడు"అని రావణుఁ డనఁగానే ప్రాజ్ఞులగు మంత్రులు మారాజు ప్రకృతము పట్టణములో లేఁడనిరి.

రావణుఁ డట్లు మంత్రులవలనను బౌరులవలనను గార్తవీర్యార్జు నుఁడు లేఁడని విని యచ్చటినుండి హిమవంతునితో సమానమగు వింధ్య పర్వతమునకుఁ బోయెను. ఆపర్వతము క్రిందఁ బాతాళమువఱకును మీఁద నాకాశమువఱకును వ్యాపించి వేలకొలఁది శిఖరములతోఁగూడి సింహాదులగు భయంకరమృగములచే నాశ్రయింపఁబడిన గుహాలుగలిగి మీఁదినుండి పడుజలముచే సముద్రమును నవ్వుచున్నదివోలె, దేవతలు, దానవులు, గంధర్వులు, కిన్నరులు, అప్సరసలు మొదలగువారిచే విహార మునకై యాశ్రయింపఁబడి రెండవస్వర్గఖండమోయన నగపడుచుఁ, బ్రవ హించుచుండు నదులచే సదా స్ఫటికకాంతిగల జలము గలిగి పడగలు చాచి నాలుకలు గీటుచు నాకసము నంటుచున్నట్లుండు ననంతునివలె నుండెను. రావణుఁ డట్టియత్యద్భుతమైన పర్వతమును జూచుచుఁ గ్రమ ముగా నర్మదానదినిగూర్చి పోయెను. ఆనది రాళ్లమీఁదఁ బడుచున్న జలముగలదై పడమటిసముద్రములోనికిఁబోయి కలియును. మఱియు

నెండచే బడలిన మహిషములు, సృమరములు, సింహములు, పెద్దపులులు, భల్లూకములు, మదపుటేనుఁగులు మొదలగువానిచే సంక్షోభింపఁబడు చున్న జలమునగలిగి చక్రవాకములు, కాదంబములు, హంసలు, జల కుక్కుటములు, సారసములు మొదలగు మదించిన పక్షుల కూజితము లచే మనోహరమైయుండెను. రామా! ఆనర్మద తీరమునందలి వికసించిన చెట్లనుండే బూవ్వులు ముడుచుకొన్నట్లును, చక్రవాకదంపతుల కల్మిని స్తన యుక్తయును, విశాలములైన యిసుకదిబ్బల పిఱుఁదులుగాఁ గలదియు, హంసలపంక్తిచే మొలనూలు గలదియుఁ, బద్మములయందలి పరాగముచే గంధము వూసికొన్నట్లును, నీటిపైనుండుఁ నురుగుచేఁ జీనాంబకము గట్టు కొన్నదియు, వికసించిన కలువలచే నేత్రములు గలదియునయి యొకానొక దివ్యసుందరివలె నగపడుచుండెను. అట్టినర్మదఁజూచి రావణుఁడు పుష్ప కమునుండిదిగి యందుఁగృతావగాహుఁడై రమ్యమై నానామునినిషేవిత మగు తత్తీరమున సమీపమునఁ మంత్రులు మొదలగువారు సేవించు చుండఁగాఁ గూర్చుండి యానదిని గంగాసంగాఁ గొనియాడుచుఁ బత్నంద ర్శనలాభమున సంతోషించుచుండెను. అపుడు సమీపమున చున్న మం త్రులు శుకసారణులసు జూచి యిట్లనియె.

"సూర్యుఁడు తన వేయికిరణములచేత జగమంతయు బంగారు పూఁతపూసిన ట్లొనరించి వేఁడిని జూపుచు నాకసమునడుమ నాశ్రయించి వెలుంగుచున్నాఁడు. నేనిచ్చట నున్నాఁడనని కాఁబోలును ప్రకృతము తనవేఁడిని దక్కువగాఁజేసి చంద్రునివలెనే చల్లఁగా నున్నాఁడు. ఈ నర్మదానదీతరంగములపైఁ బ్రసరించి యందలి పద్మముల పరిమళమును సంగ్రహించుకొని నాకు భయపడినదివోలె సావధానముగా మారుతము మందముగాఁ బ్రసరించుచు నాశ్రమమును బోఁగొట్టి నాపయకుఁ బాత్ర మగుచున్నది. ఈనర్మదయు ననున్నుఁజూచి భయపడినయాఁడుదివోలె నాకు నర్మవర్ధినియై తనపేరు సార్థకపఱుచుకొనుచున్నది. మంత్రులారా! మీరందఱును యుద్ధములలోఁ జాల నలసటను బొందియున్నారు. శస్త్ర ములచే దెబ్బలు తినియున్నారు. దేహములనిండఁ జందనము వూసి కొన్నట్లు రక్తముతోఁ బడిసియున్నారు. కావున మీరందఱును మదపు టేనుఁగులు గంగలో దిగి మునిఁగిన ట్లీనర్మద యగు నర్మదలో మునుఁ గుఁడు. ఇందులో మునిఁగితిరేని మీపాపములన్నియుఁ బటాపంచలై

పోవును. నేనును శరచ్చంద్రునితో సమానముగనున్న యీనదియొడ్డునఁ
గూరుచుండి మెల్లఁగా శివభగవానుని బుష్పాదులచేఁ బూజించెదను"
అని యిట్లు రావణుఁడు చెప్పఁగానే ప్రహస్తుఁడు, శుకుఁడు, సారణుఁడు,
మహోదరుఁడు, ధూమ్రాక్షుఁడు మొదలగువా రానర్మదలోనికి దిగిరి.
మదపుటేనుఁగులవంటి యారాక్షసులచే క్షోభిత యగు నానది వామ
నాంజన పద్మాది దిగ్గజములచే క్షోభితయగు గంగానది ననుకరించియున్నది.
తరువాత మహాబలులగు నారాక్షసు లానదిలో స్నానముచేసి యొడ్డెక్కి
తమ యేలికయగు రావణుఁడు చేయఁబోవు శివభగవానుని పూజకై
పుష్పములు తెచ్చిరి. శరత్కాలమేఘముతో సమానమై మనోహరమైన
యానర్మదయొడ్డున ముహూర్తమాత్రమున నారాక్షసులు పువ్వులు దెచ్చి
యొకకొండంతరాశి పోసిరి. ఇట్లు పరిజనులు పూవులు తేఁగా రాక్షసే
శ్వరుఁడగు రావణుఁడు గంగలోనికి మహాగజము దిగినట్లానర్మదానదిలో
స్నానార్థము దిగెను. అందులో స్నానముచేసి విధిగా జపింపవలసిన
మంత్రములను జపించి యానదీజలమునుండి బయటికి వచ్చెను. ఒడ్డెక్కి
తడిపస్త్రములు వదలి తెల్లనిమడుఁగు ధరించియున్న యారావణుఁడు
చేతులు జోడించుకొని పోవుచుండఁగా రాక్షసులందఱును వెంటఁబడి
పోవుచుండిరి. అప్పుడు వారు మూర్తిమంతములగు కొండలవలె నగ
పడుచుండిరి. ఆరావణుఁ డెచ్చటికిఁ బోయినను బంగరులింగమును దీసి
కొనియే పోవుచుండును. రావణుఁ డాలింగము నిసుకతిన్నియపై నుంచి
షోడశోపచారములచేతఁ బూజించెను. ఈరీతిగా రావణుఁడు సత్పురుషుల
యూర్తిని హరించువాఁడును బరమునఁడును శ్రేష్ఠుఁడును వరప్రదాతయుఁ
జంద్రకలాభూషణుఁడగునగు శివభగవానుని బూజించి తన యిరువదిచేతు
లను జాచి యాయనయెదుటఁ బాడుచు నాట్యము ప్రారంభించెను.

32-వ సర్గము

ఆర్జునునిచే రావణుఁడు పట్టువడుట

సుదారుణుఁడగు రావణుఁ డెచోట్టఁ గూర్చుండి శివునకుఁ బూజ
చేయుచుండెనో యచ్చటికి సమీపమునసే జయించువారిలో శ్రేష్ఠుఁడును,
మాహిష్మతీపట్టణమునకుఁ బ్రభువునునగు నర్జునుఁడు స్త్రీలతోఁగూడి నర్మదా
నదిలో జలక్రీడ చేయుచుండెను. ఆస్త్రీలమధ్యనుండి యాయర్జునుఁడు

వేలకొలఁది కరేణువులమధ్య నుండు మవపుటేనుఁగువలెఁ బ్రకాశించు చుండెను. ఆరాజు తనవేయి బాహుళ్యముల యుత్తమబలమును దెలిసికొంద మను నిచ్ఛచే నొక్కమాఱుగా నర్మదావేగము నడ్డుకొనెను. ఇట్లాతని చేతులచే నడ్డఁబడిన నిర్మలమగు నానదీజలము ముందునకుఁ బోవ వలను పడక వెనుకకు మరలినది. మీనములు మొదలగు జలజంతువులతోఁ గూడి సపుష్పకుశసంస్తరమగు నానర్మదానదియొక్క ప్రవాహవేగము వర్షాకాలమునందువలెనే ప్రకాశించుచుండెను.

ఇట్లానర్మదయొక్క వెనుకకు మరలిన ప్రవాహవేగము కార్తవీర్యార్జునునిచేఁ బంపఁబడినదివోలె రావణునిచే శివునకు సమర్పింపఁబడిన పుష్పోపహారమును హరించినది. అపుడు రావణుఁడు సగము ముగిసిన తన నియమమును విడిచి ప్రతికూలురాలైన కాంతనువలె నానదిని జూచెను. ఆనదీ ప్రవాహము పశ్చిమసముద్రమునకుఁ బోవునది యయ్యును దూపునకు మరలియున్నది. అంతకంతకు సముద్రము పొంగిపొఁలినవిధమున నానదీ ప్రవాహము వృద్ధిపొందినది. తరువాత రావణుఁడు తొందరపాటుపడు చున్న శకునములు గలిగి స్వభావోపశమతిని బొంది నిర్వికారచిత్తము గల యంగనభంగిని గన్పట్టు నదిని జూచెను. అపుడు కుడిచేతిబ్రేలిని జప్పుడు చేయుచు రావణుఁడు శుకసారణులను బిలిచి నదీప్రవాహము మరలుటకుఁ గారణము తెలిసికొని రమ్మనెను. ఇట్లు రావణునిచేఁ బంపఁబడిన యన్నదమ్ములు శుకసారణులిద్దఱును నాకాశమార్గముగాఁ బశ్చిమాభిముఖులై బయలుదేఱి యర్ధయోజనమాత్రదూర మేగి స్త్రీలతో జలక్రీడ చేయుచున్న పురుషుని జూచిరి. అతఁడు పెక్కుశాఖలు గల పెద్ద వృక్షమువలె నుండి నీటియందు విజృంభింపుచుండిన తలవెండ్రుకలు గలిగి మదముచే నెఱ్ఱఁబడిన కన్నులు గలవాఁడై వేలకొలఁది ప్రత్యంతపర్వతములచే భూమి నావరించియుండు కొండవలెఁ దనబాహుసహస్రముచే నర్మదానది నడ్డఁగట్టియుండెను. మఱియు నతఁడు మదించిన కరేణువుల సహస్రముచే నావరింపఁబడిన యేనుఁగుగున్నవలె నుత్తమస్త్రీసహస్రముచే నావరింపఁబడియున్నాఁడు. ఇట్టి యద్భుతతముఁడగు నాపురుషుని శుకసారణులు చూచి మరలి వచ్చి రావణునితో నిట్లనిరి: "దేవా! అతఁడెవ్వఁడో కాని వెనుమ్రానివలె నున్నాఁడు. ఆనకట్టవలె నది కడ్డుగా నిలువఁబడి స్త్రీలను విహరింపఁజేయుచున్నాఁడు. అతని వేయిచేతులచే నడ్డంబడిన

జలముగలనది మాటిమాటికిని సముద్రమువలె సురుగుగ్రక్కుచుఁ బొంగు చున్నది." ఇట్లని చెప్పిన శుకసారణుల మాటలు విని రావణుఁడు వాఁడే కార్తవీర్యార్జునుఁ డనిచెప్పి యుద్ధమునందుఁ గోరికగలవాఁడై బయలు దేఱెను. రాక్షసాధిపుఁడగురావణుఁడు కార్తవీర్యార్జునకెదురుగా బయలు దేఱినతోడనే ప్రచండముగా దుమ్ము గాలి హోరు మని మ్రోయుచు వీచి నది. మేఘము లుజీమినవి. రక్తవర్షము గురిసినది. రావణుఁడు వానిని లక్ష్యపెట్టక మహోదరుఁడు, మహాపార్శ్వుఁడు, ధూమ్రాక్షుఁడు, శుకుఁడు, సారణుఁడు మొదలగువారితోఁగూడి వెంటనే యర్జునుఁ డున్న చోటికిఁ బోయి చేరెను. అప్పటి కతఁడు నర్మదలోనే యున్నవాఁడు. ఆఁడేనుఁగుల మధ్యనున్న మదపుటేనుఁగువలె వేలకొలఁది స్త్రీలతోఁ గూడియున్న యాయర్జునుని జూడఁగానే కోపించి కన్నులు జేవురింప రావణుఁ డిట్లనియెఁ:

"మంత్రులారా! మీరు వేగముగా రావణుఁడు యుద్ధమును గోరి వచ్చియున్నాఁడని యర్జునునితోఁ జెప్పుఁడు" అని మేఘగంభీరముగ నాయర్జునుని మంత్రులతోఁ జెప్పఁగానే, వారు రావణునిమాటలు విని యాయుధములు పట్టుకొని రావణునొద్దకు వచ్చి యిట్లనిరి: "రావణా! యుద్ధమునకు మంచిసమయము నాలోచించితివి. వహ్వారే! నీబుద్ధి మెచ్చుఁ దగినది. ఎవఁడైనను మద్యపానమత్తునితోను స్త్రీలతోఁ గూడియుండువాని తోను యుద్ధము చేయ నుత్సహించునా? యుద్ధధర్మములన్నియుఁ దెలిసిన నీవెట్లు స్త్రీలదగ్గఱ నుండఁగా మారాజుతో యుద్ధము చేయ నెంచితివి? నీ రాక చూడఁగా నాఁడేనుఁగులమధ్య నున్న మదపుటేనుఁగు గున్న మీఁదికి వచ్చిన లేడిపిల్లరాకవలె నున్నది. రావణా! ఇప్పటికిఁ జుమించి యీరాత్రి తెల్లవాఱనిమ్ము. నాయనా! నీకంతగా యుద్ధమునందు శ్రద్ధ యున్నచో రేపు నీయిచ్చకు వచ్చిన క్షిల్లర్జునునితో యుద్ధము చేసికొందువు గాని ముందుగా మమ్ముఁ జంపియో, జయించియో తరువాత మాయేలికవైకిఁ బొమ్ము." ఇట్లు వారన్న వెంటనే రావణునిమంత్రులు కార్తవీర్యార్జునుని మంత్రులను గొందఱను యుద్ధములోఁజంపిరి. మఱికొందఱను భక్షించిరి. తరువాత నర్మదాతీరమున నర్జునుపరిచరులకును రావణునిమంత్రులకును దొమ్మిగా యుద్ధమైనది. అంతటను హాలహలాశబ్దము వ్యాపించినది. అపుడు బాణములు, తోమరములు, త్రిశూలములు, వజ్రకర్షణములు మొదలగు

వానిచేగొట్టి యంతటను వెంటబడుచు రావణుని వానిమంత్రులను బీడిం చిరి. అర్జునుని యోధుల వేగము జలజంతువులతో నొగూడిన సముద్రముభ్వని వలె నతిదారుణమైనది. రావణుమంత్రులు ప్రహస్తుడు మొదలగువారు కోపించి యర్జునుబలమును దమతేజస్సుచే దహించివేయుచున్నా రు.అపుడు మంత్రులతో నొగూడిన రావణునివ్యాపారమంతయు ద్వారపాలకులుపోయి జలక్రీడచేయు నర్జునునితో నెప్పిరి. అతడామాటలు విని స్త్రీలను భయ పడవలదనిచెప్పి వెంటనే గంగాజలముసుండి యేనుగువలె నర్మదాజలము నుండి యెడ్డెక్కెను. తదుపరి నర్జునాగ్నిహోత్రుడు క్రోధదూషితనేత్రు డై ప్రళయాంతమందు మండినవిధమున నొక్కసారి మహాఘోరముగా మండెను. వరాహామాంగదుం డగునతడు వేగముగా గనగొని చీకట్లను సూర్యుడు వెంటువిలినవిధమున రాక్షసులను వెంటాడించెను. అతడు తనభుజబలమంతయు మెఱయ గద గిఱగిఱ ద్రిప్పుచు మీదికి వచ్చుచుం డగా బ్రహస్తుడు ముసలాయుధము చేబూని, వింధ్యుడు సూర్యుని మార్గము నడ్డినవిధమున నతనిమార్గము నడ్డుకొనెను. వెంటనే ప్రహ స్తుడు మహాటోపముగా వనచేతిముసలము నతనిపై విసరుచు బ్రళయ కాలపు మేఘమువలె ధ్వనిచేసెను. ప్రహస్తుడు పంపిన ముసలముసుండి పడినయగ్ని యశోకపుష్పముల రాశివలె దహించుచు నగపడెను. అపుడు నిరుపమానపరాక్రముడగు నర్జునుడు వచ్చిన ముసలమును దన గదతో రూపుమాపెను. తరువాత దన గైదువందల చేతులతోను గదను ద్రిప్పు చు బ్రహస్తుని వెంటాడించెను. అపుడు బాగుగా గదచే దెబ్బలు దిన్న వాడై యింద్రునివజ్రముచే గొట్టబడిన గట్టునట్టుల క్రిందబడిపోయెను. ఇట్లు ప్రహస్తుడు పడగానే మారీచుడు, శుకుడు, సారణుడు,మహో దరుడు, ధూమ్రాక్షుడు మొదలగువారు యుద్ధరంగమునుండి తొలగి గిరి. ప్రహస్తుడు పడుటయు దక్కినవారు తొలగిపోవుటయు జూచి రావణుడే యర్జును నెదుర్కొనెను. వేయిచేతులవానికిని, ఇరువదిచేతుల వానికిని మహాదారుణముగను రోమహర్షణముగను యుద్ధము ప్రారంభ మైనది. ఇట్లిద్దఱును సంరంభమునుబొందిన సముద్రములవలెను, మొదలు గదలిన పర్వతములవలెను, తేజోవంతులగు సూర్యులవలెను, మండు చుండు నగ్నిహోత్రములవలెను, మదించిన యేనుగులవలెను, వృషభ ములవలెను, గర్జించుచుండు మేఘములవలెను, బలోత్కటములగు

సింహములవలెను, కోపించిన రుద్రాంతకులవలెను నున్న యారావణార్జు నులు కోపించి యన్యోన్యమును మిక్కిలిగా గదలతోఁ గొట్టుకొనిరి. ఒకరిగదాప్రహారము నొకరు ఘోరములగు వజ్రప్రహారములను గొండలు సహించునట్లు సహించుచుండిరి. పిడుగులు పడినప్పుడు గలుగు చప్పుడు వలె వారిగదాపాతములవలనఁ గలిగిన చప్పుడుచే దిక్కులన్నియుఁ బ్రతి ధ్వనులిచ్చుచుండెను. అర్జునునిచేతిగద రావణునివక్షస్థలమునఁబడి మేఘ ముపై మెఱుపువలెఁ బ్రకాశించెను. అట్లే రావణునిచేఁ బ్రయోగింపఁ బడినగద యర్జునునిపైఁబడి కొండమీఁదను బడిన యుల్కవలెఁ బ్రకా శించెను. రాక్షసరాజుగాని యర్జునుఁడుగాని ఖేదమును బొందరయిరి. పూర్వము బలిచక్రవర్తికిని దేవేంద్రునికిని బలె నిట్లు వారిద్దఱికిను ఘోర ముగా యుద్ధము జరిగెను. రావణార్జునులు మహావృషభములు కొమ్ముల తోను, ఏనుఁగులు దంతములతోసు బోరాడినట్లు పరస్పరమును బోరాడి కొట్టుకొనుచుండిరి. తరువాత నర్జునుఁడు కోపించి తన యావచ్ఛక్తిని విని యోగించి తనచేతి గదను గిఱగిఱఁద్రిప్పి రావణునివక్షమునపైఁ బ్రయోగిం చెను. వాఁడు వరదానముచేఁ రక్షింపఁబడి యుండువాఁడగుటచే మీఁదఁ బడినయాగద యేమియుఁజేయఁజాలక దుర్బలమై రెండ్రై క్రిందఁబడిపోయి నది. ఆదెబ్బ తగిలి రావణుఁడు ధనుస్సుపెట్టుమాత్రము దూరముగాఁ దొలఁగిపోయి చతికిలఁ బడిపోయెను.

అపుడు, రావణుఁడు విహ్వలుఁ డైయుండుట చూచి యర్జునుఁ డతి వేగముగా సమీపించి గరుత్మంతుఁడు పామును బట్టుకొన్నట్టు లారావ ణుని బట్టుకొనెను. అతఁడు తనవేయిచేతులతోడను బలాత్కారముగా రావణుని బట్టుకొని, బలిని నారాయణుఁడు గట్టినట్టు గట్టివైచెను. రావ ణుఁడు కట్టువడుచుండఁగా నంతరిక్షమునుండి సిద్ధులు మొదలగువారంద ఱును సాధువాదములు చేయుచుఁ గార్తవీర్యార్జునునిపైఁ బుష్పవర్షము గురి పించిరి. అర్జునుఁడు పెద్దపులి లేడిని, సింహము గజమును బట్టినట్లు రావ ణుని బట్టుకొని సంతోషముచే మాటిమాటికిని మేఘమువలె ధ్వని చేసెను. అప్పటికిఁ బ్రహస్తుఁడు తెలివొంది కట్టువడి యున్న రావణుని జూచి కోపించి రాక్షసులతోఁగూడి రాజుపై నెదుర్కొనెను. ఇట్లువచ్చు చున్న రాక్షసులవేగము వర్షాకాలమున సముద్రాభిముఖము లగు మేఘ ముల వేగమును బోలి ప్రకాశించుచుండెను. వారు మాటిమాటికిని

విడువువిడువుమనియు నిలునిలుమనియుఁ బలుకుచు ముసలములు మొదల
లగు నాయుధముల నర్జునునిపై విసర మొదలిడిరి. అతఁడు వానికి
సుంతేనియు జడియక నడుత్రోవలోనే వానిని వెంటనే గ్రహించెను.
మఱియు రాక్షసులను వారు ప్రయోగించిన యాయుధములతోడనే
ఖేదించి, వాయువు మేఘములను దూలించిన లీలను దూలించెను. అప్పుడు
కార్తవీర్యార్జునుఁడు రాక్షసులను బరువు లెత్తించి స్నేహితులు మొదలగు
వారితోఁగూడ రావణుని దీసికొని పట్టణములోఁ బ్రవేశించెను. ఇంద్ర
నితో సమానుఁడగు నా యర్జునుఁడుం పౌరులచేఁ జల్లఁబడుచున్న పూఁపులు
మొదలగువానిచే నొప్పుచు నగరములోఁ బ్రవేశించెను.

33-వ సర్గము

పులస్త్యుఁడు రావణుని విడిపించుట

వాయువును బట్టుకొనుటతో సమానమయిన రావణుని పట్టుకొను
టను దేవతలు స్వర్గమందుఁ జెప్పఁగాఁ బులస్త్యబ్రహ్మ వినెను: మహాధైర్య
శాలియైనను నతఁడు పుత్రకృత స్నేహముచేఁ గంపించుచుఁ గార్తవీర్యార్జు
నుని జూచుటకుఁగా మాహిష్మతికి వచ్చెను. వాయువుతో సమాన
మయినగమనముగల యా బుషి మనోవేగమున నంతరిక్షమార్గముననే
మాహిష్మతికి వచ్చెను. అతఁడమరావతితో సమానమయి హృష్టపుష్ట
జనాకీర్ణమయి యుండు నా మాహిష్మతిలో బ్రహ్మ యమరావతిలోఁ
బ్రవేశించినట్లు ప్రవేశించెను. క్రిందికి దిగిన సూర్యునివలె వెలుఁగుచుఁ
జూడ శక్యము గాకుండనున్న యా మునినిజూచి పరిజనులు తెలిసికొని
రాజుతో విన్నవించిరి. వారిమాటలు విని యర్జునుఁడు పులస్త్యబ్రహ్మయని
తెలిసికొని శిరస్సునందలి గూర్చుకొని యా తపోధను నెదురొఁకనెను.
అతని పురోహితుఁడర్ఘ్యపాద్యములు సంగ్రహించుకొని యింద్రుని
నుందు బృహస్పతివలె బయలుదేఱెను. ఉదయించిన సూర్యునివలె
వెలుఁగుచున్న యాయననుజూచి భయసంభ్రమములతోఁ గూడినవాఁడై
యింద్రుఁడీశ్వరునికింబలె వందన మాచరించి యర్ఘ్యపాద్యమునిచ్చి
గోవును నివేదించి యర్జునుఁడు సంతోషముతో గద్గదస్వరమునఁ బుల
స్త్యునితో నిట్లనియె.

"పులస్త్య భగవానులవారూ! తమ పాదారవిందముల సంస్పర్శ

మును బొందుటచే నేఁడు నా మాహిష్మతి యమరావతితో సమాన మయి నది. చూడ శక్యముగాని తమ దర్శనము లభించుటవలన నాకుఁ గుశ లము గలిగినది. నా జన్మము సఫల మయినది. నా వ్రతములు ఫలించినవి. నా తపస్సు సఫల మయినది. దేవతలచే నమస్కరింపఁబడుచున్న తమ పాదారవిందములకు వందనము చేయఁగలిగితిని. ఇంతకన్నను నా జన్మ మున కెక్కువ యేమిగావలయును? ఇదిగో రాజ్యము, వీరు నా పుత్రులు, వీండ్రు నా భార్యలు, నేను, మే మందఱమును దమయాజ్ఞను నెఱ వేర్చుటకు సిద్ధముగా నున్నాఁడము. ఏమి యాజ్ఞ? నెలవిత్తురుగాక!" అను రాజుమాటలు విని యాయన సంతోషించి ధర్మము, పుత్రులు మొదలగువారి క్షేమమడిగి హైహయ రాజగు నర్జునునితోఁ బులస్త్యుఁ డిట్లనియె: "నరేంద్రా! పద్మపత్రవిశాలాక్షా! పూర్ణచంద్రసమాననా! నాయనా! నీవు దశగ్రీవునిగూడ జయించితివి గనుక, నీ బలము నిరుప మాన మయినదని చెప్పక తప్పదు. ఎవనికి భయపడి సముద్రము గాలి చలింపకుండ నుండునో యట్టి నా మనుమని, రణములలో జయింపఁదగని ఘానిని రావణుని నీవు జయించి కట్టియుంచితివి. నా మనుమని కీర్తిని నీవు ద్రావి నీ వేరు ప్రసిద్ధినొందఁ జేసికొంటివి. నా మాటను మన్నించి, వత్సా! దశాననుని విడిచిపెట్టుము." అను పులస్త్యుని మాటలు విని యర్జు నుఁడు మాఱుపలుకక సంతోషపూర్వకముగా రావణుని విడుదలచేసెను. మఱియు నా యర్జునుఁడు దేవతలకుఁ బరమ శత్రువగు రావణుని విడిచి దివ్యములయిన యాభరణములు పూవులదండలు వస్త్రములు మొదలగు వానిచేఁ బూజించి గౌరవించి యగ్ని సాక్షికముగా హింస లేని స్నేహము చేసికొని బ్రహ్మసుతుఁడగు పులస్త్యునికి నమస్కరించి గృహమునుగూర్చి పోయెను. ఇట్లు ప్రతాపవంతుఁడగు రావణుఁడు పులస్త్యునిచే విడుదల చేయింపఁబడి తా నోటమిని జెందుటచే సిగ్గుపడుచుఁ దాతకు నమస్కరించి యాయనచేఁ గౌఁగిలింపఁబడి యనుజ్ఞాతుఁడాయెను. పితామహుని మానస పుత్రుఁడగు పులస్త్యమహాముని మనుమఁడగు దశగ్రీవుని విడుదల చేయించి వెంటనే బ్రహ్మలోకమునకుఁ బోయెను. రామా! ఇట్లారావ ణుఁడు కార్తవీర్యార్జునునివలనఁ బట్టువడి తరువాతఁ దన పితామహుఁడగు పులస్త్యునిచే విడిపింపఁ జేయఁబడెను. కనుక నిట్లే యొకరికన్న నొకరు బల వంతులు గలరు; ఇతరుల విషయమున నవమానము చేయరాదు. అట్టి

వానికి మేలు గలుగదు. తరువాత రాక్షసరాజు సహస్రబాహునితో స్నేహము సంపాదించుకొని మరల రాజులతో యుద్ధము చేసి కొత్త శౌర్యముతో గర్వించి భూమిపైఁ దిరుగుచుండెను.

34-వ సర్గము

రావణుఁడు వాలిచేఁ బట్టువడుట

రాక్షసాధిపతియగు రావణుఁ డిట్లనుకొనుచే విదువఁబడి విచారము లేకుండ భూమియం దంతటను దిరుగుచుండెను. రాక్షసుఁడుగాని మనుష్యుఁడుగాని బలవంతుఁడెచ్చటనున్నట్లు దెలిసినను బోయి గర్వించి వానిని యుద్ధమునకు రమ్మని పిలుచుచుండెడివాఁడు. తరువాత నొకసారి వాలి పాలితమగు కిష్కింధకుఁబోయి హేమమాలియగు వాలిని యుద్ధమునకుఁ బిలిచెను. ఇట్లు యుద్ధోత్సుకుఁడైవచ్చిన రావణునిజూచి వాలికి మంత్రి అగు తారుఁడను వానరుఁడిట్లనియె: "రావణా! నీతో యుద్ధముచేయఁ జాలినవాలి ప్రస్తుత మాకఁలేదు. ఇకఁ దక్కినవానరులు నీయెదుట నిలువఁబడఁగలరా? వాలి నాలుగు సముద్రములలోను సంధ్యావందన మాచరించి యిపుడే వచ్చును. ముహూర్తమాత్రముకాభము. శంఖముల రాశివలెఁ దెల్లనైన యీ యెముకల ప్రోవులను జూచితివిగదా! వాన రాధిపుఁడగు వాలితో యుద్ధము గోరివచ్చిన నీవంటి బల గర్వితులవే చుమా యిపి. నీవొకవేళ నమృతము ద్రావినవాఁడవే కావచ్చును. అయినను వాలి నెదుర్కొనువఱకే నీజీవితమని నమ్ముము. విశ్రవసుఁ పుత్రా! ఇపుడే నీవు జగచ్చిత్రమును జూడుము. ఈయొక్క ముహూర్తముమాత్ర ముండుము. ఇట్టివి మఱి నీకు దుర్లభము గదా! ఒకవేళ నీవు మరఁ జించుటకుఁ ద్వరపడుచుంటివేని దక్షిణ సముద్రమునకుఁ బొమ్ము. అచటనే భూమియందున్న సూర్యునివంటివానిని వాలిని జూచెదవు.

లోకరావణుఁడగు రావణుఁడు తారుని నిందించి వెంటనే పుష్పక మెక్కి దక్షిణ సముద్రమునకుఁ బోయెను. అచ్చట మేరుపర్వతమువంటి వాఁడును, ఉదయించిన సూర్యునివంటి ముఖము గలవాఁడును, సంధ్యోపాసనాపరుండును నగు వాలిని రావణుఁడు చూచెను. కాటుకకొండవంటి రావణుఁడు వెంటనే పుష్పకమునుండిదిగి వెనుకనుండి పాదములు చప్పుడు గాకుండ వాలిని బట్టుకొనుటకు సమీపించెను. పట్టుకొనుటకు సిద్ధముగా

నుండునప్పటికి వాలి హఠాత్తుగా వెనుకకుఁదిరిగి రావణునిజూచి వానిదురు ద్దేశమును గ్రహించి యేమియు నెఱుఁగనివానివలె నూరకుండెను. చెవ్వుల పిల్లినిజూచి సింహము, పామునుజూచి గరుత్మంతుఁడు లక్ష్యము సేయనట్లు పాపనిశ్చయుఁడగు రావణుని వాలి లక్ష్యము సేయఁడాయెను. ఇట్లు పాపోద్దేశముగలిగి తన్నుఁ బట్టుకొనుటకు వచ్చుచున్న రావణునిఁ " జటు క్కున నేనే పట్టుకొని కక్షమునం దిఱికించికొని తక్కిన మూఁడు సముద్ర ములకును బోయెదను. మఱియు నీ రావణుఁడు నా కక్షమునందు శిథిల శిథిలములగు నవయవములుగల్గి గరుత్మంతుఁడు పట్టిన పామువలె వ్రేలాడు చుండఁగా నెల్లరును జూతురుగాక " యని తనలో నాలోచించుకొనెను. ఇట్లాలోచించి వాలి మౌనావలంబియై వేదమంత్రములు జపము చేసి కొనుచుఁ బర్వతరాజువలెనుండెను. వాలిరావణు లొకరినొకరు పట్టుకొంద మని యాలోచించి బలదర్పితులై యందుల కుపక్రమించిరి. వాలి రావ ణుని కాలిచప్పుడు విని చేతికి దొరకుపాటి దూరమునందే యున్న వాఁ డని తెలిసికొని పరాఙ్ముఖముగానుండియే గరుత్మంతుఁడు పామును బట్టు కొన్నట్టు లా రావణుని బట్టుకొనెను. తన్నుఁ బట్టుకోఁదలఁచిన రావణుని దానే పట్టుకొని వాలి చంక నిఱికించుకొని యతివేగముగా నంతరిక్షమున కెగిరెను. రావణుఁడు తన్ను మాటిమాటికిని గోళ్ళతోను దంతముల తోను బాధించుచున్నను లక్ష్యముసేయక గాలి మేఘమునువలె నెత్తు కొనిపోయెను.

తరువాత రావణుని మంత్రులు రావణుని విడిపించుటకై కేకలు వైచుచు వాలిని వెంటాడించిరి. వారు వెంటఁ బోవుచుండఁగా నాకాశము మధ్యమునందుండి వాలి మేఘములు వెంటఁబడిన సూర్యునివలెఁ బ్రకా శించుచుండెను. ఆరాక్షసోత్తములు వాలిని గలిసికొనఁజాలక చాల నలసి పోయి వెనుకకు మరలిపోయిరి. లేనిచో జీవనముపై నాసగలవాఁడెవఁ డైనను వాలితో డీకొనఁగలఁడా? పక్షులుగూడఁ జేరరాని సముద్రము లకుఁబోయి సకాలమున వాలి సంధ్యావందన మాచరించెను. మొదట ధక్షిణ సముద్రమునుండి పశ్చిమసముద్రమునకుఁ బోవుచుండఁగా నాకాశ మునందు సంచరించు భూతములన్నియుఁ గొనియాడుచుండెను. సరావ ణుఁడై వాలి యచట దిగి స్నానముచేసికొని సంధ్యాదికృత్యములు ముగిసిన పిమ్మట రావణుని మోసికొనుచు నచ్చటనుండి యుత్తరసముద్ర

లైనట్లు సంతోషించుచుండిరి. తరువాత త్రియుక్షుడును, త్రికకుత్తును, త్రిధామముడమును, త్రివర్ణార్చితుడును నగు బ్రహ్మదేవుడు వానరప్రనకు మేలుచేయు తలంపుతో నిట్లనియె: "వానరాధిపతికాలులారా! మీరందరు నెఱిగినవారేయైనను మీకు హితము చెప్పుచున్నాను. వినుడు. ఈశిశువువలన మీకుఁ గావలసినకార్యములు చాలఁగలవు. కనుక మీరందరును వాయుదేవుని సంతోషమునకై యీశిశువునకు వరములనిత్తురుగాక!" అని బ్రహ్మ చెప్పఁగానే, దేవేంద్రుఁడు ప్రేమతోఁ గూడిన వాఁడై పద్మమాలను వేసి యిట్లనియె: "నాచేతితో విడువఁబడిన వజ్రముచే నీతనిహనువునకు దెబ్బ తగిలినది గనుక నీకపిశ్రేష్ఠాత్మజుఁడు హనుమంతుఁడనివేరుగలవాఁడగును. మఱియు నీవు నావజ్రముచేతో నీతనికేవిధమైనబాధయుఁ గలుగకుండుఁగాక" యనియు నేను వరమిచ్చుచున్నాను. పిదప జీకటిపోఁగొట్టు సూర్యుఁడిట్లనియె: "నేనితనికి నాతేజస్సులో నూఱవవంతుతేజ స్సిచ్చుచున్నాను. మఱియు నితనికి శాస్త్రము లభ్యసించు వయసు వచ్చినపిమ్మట గొప్పవక్త యగునట్లు విద్యాదానము చేయుదును. ఇతనితో సమానమైన పండితుఁడిక నొకఁడుండఁబోఁడు." తరువాత వరుణుఁడిట్లనియె: "పదివేలసంవత్సరములయినను నాపాశములచేతనుగాని, జలముచేతనుగాని యితనికి మృత్యువులేదు." తరువాత "నాదండమువలన నితనికిఁ జావులేదు. ఎప్పుడును నారోగ్యవంతుఁడై యుండును. యుద్ధములలో విషాదముండదు" అని యముఁడు సంతోషించి వరమిచ్చెను. "నాగద యితని నేమియు బాధింపఁజాల"దని సంతోషపూర్వకముగాఁ గుబేరుఁడు వరమిచ్చెను. "నాపలనఁగాని నాయాయుధములవలనఁగాని యితనికిఁ జావులే"దని శంకరుఁడు వరమిచ్చెను. "సమస్తమైన బ్రహ్మదండములకును వధ్యుఁడు గాఁడనియు, దీర్ఘాయుష్మంతుఁడగు"ననియు బ్రహ్మదేవుఁడు వరమిచ్చెను. అంత బాలసూర్యనిభుఁడై సమానుఁడై యుండు శిశువును జూచి విశ్వకర్మ యిట్లనియె: "నాచేఁ జేయఁబడిన యాయుధములు యుద్ధములలో నితని నేమియుఁ జేయఁజాలవు. మఱియు దీర్ఘాయువు గలవాఁడై యుండును." అనఁగానే బ్రహ్మదేవతలవరములచే నలంకృతుఁడై యున్న కుమారునితోఁ గూడిన వాయువును జూచి సంతోషించుచు నిట్లనియె: "మారుతా! ఈమారుతి శత్రువులకు భయంకరుఁడును, మిత్రులకు సంతోషము గలిగించువాఁడును,

నెవ్వరిచేతను జయింపఁబడనివాఁడును, కామరూపుఁడును, కామగమనము గలవాఁడును, ఎచ్చటికిఁ బోఁదలఁచిన నడ్డులేనిగతి గలవాఁడును, కీర్తిసం పన్నుఁడునునయియుండును. మఱియు రావణునినాశనమునకును రాముని సంతోషమునకును నుపయోగించునవియు రోమహర్షణకరములును నగు నత్యద్భుతకర్మములను యుద్ధములలోఁ జేయుచుండును" అని యిట్లు వాయువు సంతోషపఱిచి బ్రహ్మాదిదేవతలందఱును దమతమ నివాసము లకుఁ బోయిరి. ఆవాయుభట్టారకుఁడును కొడుకునెత్తికొని యింటికి వచ్చి యంజనాదేవితో జరిగిన వృత్తాంతమంతయుఁ జెప్పి యచ్చటినుండి యెం దేనిఁ బోయెను: "రామా! అ ట్లనితఁడు వరములను బొంది జలముతో సముద్రుఁడు నిండియున్నట్లు బలముతో నిండియుండెను. అట్లు బలాధిక్య ముచేఁ బూర్ణుఁడై యీవానరపుంగవుఁడు నిర్భయుఁడై యాశ్రమముల లోని మునీశ్వరుల కపరాధము చేయుచుండెను. వారిస్రుక్కులను, భాండములను, అగ్నిహోత్రములను, నారచీరలను, కృష్ణాజినములను బాడుచేయుచుండెను. మహాబలుఁడై యిటువంటిపనులు చేయుచుండఁగా నితనివరములు మొదలైనవి వినియున్నవారు గనుక మునులు ఓర్మించు చుండిరి. తరువాత కేసరియు వాయుదేవుఁడును నిషేధించుచున్నను నీ యాంజనేయుఁడు మర్యాద నతిక్రమించుచునేయుండెను. తుదకు మహా ర్షులు సహింపఁజాలక క్రుద్ధులై యిట్లని శపించిరి: "వానరా! నీ వేబలము నాశ్రయించి మమ్ములను బాధించుచున్నావో, ఆ బలమును మా శాపము వలన మోహితుఁడవై చాలఁగాలమువఱకును దెలియఁజాలకుండుదువు గాక! ఎవ్వరైనను నెప్పుడు నీబలమును గూర్చి ప్రశంసింతురో, అప్పుడు నీబలము నీకుఁ దెలియఁగలదు." తరువాత నితఁడు మహర్షులవచనము వలనఁ బోయినబలముగలవాఁడై యాయాశ్రమములలోనే మంచిగాఁ దిరుగుచుండెడివాఁడు. ఇట్లుండఁగా వాలిసుగ్రీవులకుఁ దండ్రి యగు ఋక్ష రజసుఁ డనునతఁడు తేజస్సుచే రెండవసూర్యునివలెఁ బ్రకాశించుచు సకలవానరరాజ్యమును బాలించుచుండెను. అతఁ డట్లు చిరకాలము రాజ్యమేలి కాలధర్మమునొందెను. అతఁడు మృతినొందినతోడనే మంత్ర కోవిదు లగు మంత్రులు పెద్దవాఁ డగు వాలిని తండ్రిపదమం దభిషేకించి, సుగ్రీవుని వాలిస్థానమున యువరాజ్యాభిషిక్తునిఁ జేసిరి. ఇతనికిఁ జిన్న నాఁటినుండియు సుగ్రీవునితో నిష్కపటముగా నగ్ని వాయువులకువలె

స్నేహము గలిగినది. ఇతఁడు మునులశాపమువలననే తనబలమును బాసి దెలిసికోఁజాలకయుండెను. ఇట్లుండఁగా వాలిసుగ్రీవులకు వైరము గల్గినది. వాలివెట్టుబోధలకు సహింపఁజాలక సుగ్రీవుఁడు నానాదేశములుఁ దిరుగవలసితిరిగెను. తనస్నేహితుఁ డట్లుతిరుగుచున్నఁ మునులశాపము వలనఁ దనబలమును బాఁ దెలియలేక యేమియుఁ జేయఁజాలఁడాయెను. పంజరములోఁ గట్టువడియుండుసింహ మేమిచేయఁగలదు? పరాక్రమము, ఉత్సాహము, మతి, ప్రతాపము, సుశీలత్వము, మాధుర్యము, నయము, అనయము, గాంభీర్యము, చాతుర్యము, వీర్యము, ధైర్యము మొదలగు గుణములచే నితనితో సమానుఁడుగాని యధికుఁడుగాని మఱియొకఁ డుండఁబోఁ డని నమ్ముము. మఱియు నీతఁడు వ్యాకరణము నభ్యసింపఁ దలఁచి సూర్యాభిముఖుఁడై వెసుకకుండి యుదయగిరినుండి యస్తపర్వ తమువఱకును దిరిగి యా గొప్పగ్రంథము నంతయు థారణపట్టి జ్ఞప్తియం దుంచుకొనుచుండెడివాఁడు. ఈతఁడు వ్యాకరణశాస్త్రమునంతయు త్రుణ ముగా నెఱింగినవాఁడు. ఇతనితో నేవిద్యలోనను సమానుఁడే లేఁడన్నప్పు డిఁక నెక్కువవాఁ డుండునా? దేవగురువు నతిక్రమించిన పండితుఁడు. ఇతఁడు నవవ్యాకరణవేత్త. రామా! నీ దయవలన నీతఁడు ముందు బ్రహ్మ దేవుఁడగును. లోకములను ముంపఁదలఁచిన సముద్రమునకును, ప్రపంచ మును దహింప నుద్యుక్తుఁ డగునగ్నికిని, ప్రళయాంతమునందలి యమునికిని, నీ హనుమంతునికిని నెదుటఁబడి యెవ్వరు బ్రదుకఁగలరు? రామా! ఇతఁడు, సుగ్రీవుఁడు, మైందుఁడు, ద్వివిదుఁడు, నీలుఁడు, నలుఁడు, తారుఁడు, అంగదుఁడు, కంభుఁడు, శరభుఁడు మొదలగువానరు లంత యును నీ నిమిత్తమై దేవతలచే సృజింపఁబడినవారు. నీ యడిగిన సంగతి యంతయుఁ జెప్పితిని. హనుమంతునికి బలము గలిగియు లేనట్టు లుండు టకుఁ గారణము విన్నవించితిని." ఇట్లని యగస్త్యుఁడు చెప్పిన కథయంతయు విని రాముఁడు, లక్ష్మణుఁడు, వానరులు, రాక్షసులు చాల నాశ్చర్య మును బొందిరి. అపు డగస్త్యుఁ డిట్లనియె: "రామా! వినఁదలఁచిన దంతయు వింటివి. నిన్నుఁ జూచితిని. నీతో మాటలాడితిమి. కావున నిఁక మేము మాయాశ్రమములకుఁ బోయెదము" అను నా యగస్త్యుని మాటలు విని చేతులు జోడించుకొని వినయముగా శ్రీరాముఁడిట్లనియె: "భగవానులవారూ! తమ దర్శనలాభమువలన మా దేవతలు, పితరులు,

బంధువులు సంతోషించిరి. కాని యిపుడు నాచిన్ని విన్నప మొకటిగలదు. దానిని విన్నవించుటకుఁ గోరిక యగుచున్నది. మీరందఱును నాయండఁ దయయుంచి యది నెఱవేర్తురని నమ్ముచున్నాఁడను. నేను బౌరులను జానపదులను దమతమకార్యములయందుంచి వచ్చి మీయందఱితోడనుగూడి క్రతువులను జేయఁ దలంచుచున్నాఁడను. మీరు నిత్యమును నాయజ్ఞములలో సహస్యులై యుండఁగోరితిని. అట్లు జరపితిరేని నేను జాలసంతోషించెదను. తపస్సులచేఁ గల్మషములను బోఁగొట్టుకొన్న మిమ్ముల నాశ్రయించి పితృదేవతలచేతను దేవతలచేతను మిక్కిలి యనుగ్రహింపఁదగినవాఁడ నగుదును. కనుక మీరందఱును దఱచుగా వచ్చుచుండవలయును." ఇట్లని చెప్పిన రామునివాక్యములు విని సంశితవ్రతులగు నగ్ర్యాదులు "తప్పక యట్లే చేయుదుము" అని చెప్పి వెళ్లుట కుపక్రమించిరి. క్రమముగా నందఱును వచ్చినదారినే పోయిరి. రాముఁడాయా యిసంగతులను మాటిమాటికిని జింతించుచు నుండెను. తరువాత సాయంకాలము కాఁగానే రాముఁడు రాజులను వానరులను విడిచి సంధ్యావందనమునకుఁబోయెను. రాత్రి కాఁగానే యంతఃపురములోనికిఁ బోయెను.

37-వ సర్గము

రాముని ప్రాతఃకృత్యము

ధర్మాత్ముఁడగు శ్రీరాముఁడభిషిక్తుఁడు కాఁగా నారాత్రి పౌరులకు సంతోషదాయినియైనది. ఆ రాత్రి తెల్లవాఱినతోడనే ప్రాతఃకాలమున రాజులను నిద్రనుండి మేల్కొనఁజేయు స్తోత్రపాఠకులు రాజమందిరమునందునచ్చి నిండియుండిరి. వారందఱును గిన్నరులవలె మధురకంఠములు గలవారుగా శిక్షింపఁబడియుండిరి. మహావీరుఁడగు శ్రీరామచంద్రుని యథార్థముగా నిట్లు స్తుతి చేయ మొదలిడిరి: "వీరా! సౌమ్యా! కౌసల్యాప్రీతివర్ధనా! మేల్కొనుము. నరాధిపా! నీవు నిద్రించినతోడనే ప్రపంచమంతయు నిద్రించినది. నీ పరాక్రమము విష్ణుని పరాక్రమము వంటిది. నీ రూప మశ్వినీదేవతలరూపము నతిక్రమించియున్నది. నీవు బృహస్పతికంటె నెక్కుడు బుద్ధిగలవాఁడవు; రెండవ బ్రహ్మదేవునివంటి వాఁడవు. భూమితో సమానమైనక్షమగలవాఁడవు. సూర్యునితేజస్సును

మించిన తేజస్సు గలవాఁడవు. నీ వేగము వాయువేగము కతిక్రమించి యున్నది. సముద్రునిమించిగాంభీర్యము గలవాఁడవు. స్థాణువవలెనే యప్రకంప్యుఁడవు. నీ సౌమ్యత చంద్రునియంతటి గానము. పూర్వపు రాజులుగాని, ఇక ముందటి రాజులుగాని నిన్ను బోలఁజాలరు. నీ వతి పవిత్రుఁడవును, ధర్మమే నిత్యముగాఁ గలవాఁడవును, ప్రజలకు హితమును చేయువాఁడవును నగుటచే కీర్తి, లక్ష్మి, శ్రీ, ధర్మము మొదలగునవి నిన్ను విడువ వోవవు" అని యిట్లేతిగాను, ఇంకను వనేకవిధములుగాను మధుర స్వరములు గల స్తుతిపాఠకులు సూతులు మొదలగువారు రామునిఁ బొగడిరి. శ్రీరాముఁడు వాస్తుతులన్నియు విని వేఁటుతొలగెను. ఆతఁడు పూర్ణచంద్రాకారమైన శయ్యాసుండి లేపశయ్యాసుండి నారాయణుని యట్లు లేచెను. ఇట్లు నిద్రనుండి శ్రీరామచంద్రప్రభుఁడు లేచుటకంటెను మొదలు సేవకులు వినయముగా శుద్ధోదకముతోఁ జలశయములతోఁ జనుదెంచి పట్టుకొని సిద్ధముగా నుండిరి. నిత్యకృత్యములు నెఱవేర్చుకొని యగ్నిహోత్రముల హోమముచేసి యక్ష్వాకువంశపురోహితుఁడు వసిష్ఠుఁడు గృహమునుండి బ్రవేశించెను. అంతనుండి దేవతలను, పితరులను, బ్రాహ్మణులను యథావిధిగాఁబూజించి జనులు సేవించుచుండఁగా శ్రీరాముఁడు బైటనున్న కక్ష్యాంతరమునకు వచ్చెను. ఇంతట మంత్రులు పురోహితులు వసిష్ఠాదులు వెలుఁగుచున్న యగ్నిహోత్రములవలె వచ్చి సిద్ధముగా నుండిరి. అనేకదేశములనుండి వచ్చియున్న రాజులు మొదలగువారు రామునిపార్శ్వములయందు దేవతలు దేవేంద్రునిపక్కలను గూర్చుండునట్లు గూర్చుండిరి. యజ్ఞమును మూఁడువేదములు నెట్లో యట్లే భరతుఁడు లక్ష్మణుఁడు శత్రుఘ్నుఁడు రాముని సేవించుచుండిరి. కింకరులంతయును సంతోషించుచుఁ జేతులు జోడించుకొని నమస్కరించి బయటికిఁ బోయిరి. చుట్టుకొంతటను సంతోషముగా నందందు నిలిచిరి. సుగ్రీవాది వానరులు సంతోషించుచు నాసభలోనుండిరి. కలుగురుమంత్రులతోడను గూడి విభీషణుఁడు గుహ్యకులు కుబేరుని సేవించుచున్నట్లు రాముని సేవించుచుండిరి. మఱియు వేదవృద్ధులు కులీనులు మొదలగువారు రాజును నమస్కరించి యుపాసించుచుండిరి. అట్లు శ్రీరాముఁడు శ్రీమంతులచేతను, ఋషులచేతను, రాజులచేతను, మహాపరాక్రమవంతులును రామకూపులును నగు వానర రాక్షసులచేతను జుట్టువారలుగోఁబడి దేవేం

ద్రునివలెఁ బ్రకాశించుచుండెను. అట్లుననేల? దేవేంద్రునికన్న నెక్కుడు వైభవము గలవాఁడై వెలుంగుచుండెను. అందఱును గూర్చుండియున్న తరువాత పురాణాదుల నెఱింగిన మహాత్ము లాయా పుణ్యకథలు చెప్పి సంతోషింపఁ జేయుచుండిరి.

ప్రక్షిప్తసర్గములు

6-వ సర్గము

వాలిసుగ్రీవాదుల జననాదికము

శ్రీరామునిఁ డిట్లగస్త్యుఁడు చెప్పినదంతయు విని మఱల నాయనతో నిట్లనియె: "భగవానులవారూ! వాలిసుగ్రీవులకుఁ దండ్రియగు ఋక్ష రజసుఁ డెవరు? తల్లిపేరేమి? తాము నెలవీయవలెతిరి. ఇది నాకుఁ జాల సంతసము గొలుపుచున్నది. కావున సాంతముగా నెలనిండు." ఇట్లడిగిన రామునిఁ గగస్త్యుఁ డిట్లనియె: "రామా! ఆ కథయంతయు సాంతముగాఁ జెప్పెద నాలింపుము. ఒకప్పుడు నారదభగవానుఁడు నా యాశ్రమములోనికి వచ్చి నాకంతయుఁ జెప్పియున్నాఁడు. అట్లతఁడు భూమిపైఁ దిరుగుచు నా యాశ్రమములోనికిఁ రాఁగా నేనతనిని యథావిధిగాఁ బూజించితిని. అతఁడు సుఖముగాఁ గూర్చుండి నేనడుగఁగా నీకథను "అగస్త్యా! వినుము" అని నాకుఁ జెప్పెను. బంగారువికారమైన మేరువను పర్వతము గలదుగదా! దానిమధ్యమశృంగము సర్వదేవతలచేతను బూజింపఁబడుచుండును. అందు నూఱుయోజనముల విశాలముగల దివ్యమైన బ్రహ్మసభ యొకటి గలదు. ఆ సభలో సదా చతుర్ముఖుఁడగు బ్రహ్మ నివసించుచుండును. ఆయన యోగాభ్యాసమును జేయుచుండఁగా నేత్రముల నుండి జారిన యుదకమును జేతులతోఁబట్టి దానిని దుడిచివిడిచెను. లోక కర్తయగు బ్రహ్మచేతినుండి యది గ్రిందఁబడినతోడనే దానినుండి వానరుఁ డొకఁడు పుట్టెను. రామా! ఆవానరుఁడు పుట్టినతోడనే బ్రహ్మ వానిని మంచిమాటలచే నోదార్చి యిట్లనియె. "వానరపుంగవా! విశాలముగు నీ పర్వతమును జూచితివిగదా; దీనియం దెప్పుడును దేవతలు విహరించుచుందురు. నీవీ పర్వతమునందు దుంపలు, పండ్లు మొదలగునవి తినుచు వాదగ్గరనే యుండుము. నీవిట్లు కొంతకాలమువఱకును నుండ్రువేని నీకు

మేలు గలుగును" అని యిట్లు బ్రహ్మ చెప్పగానే, దేవదేవ్రడగు నాతని పాదములకు కావానరుడు నమస్కరించి లోకకర్తయు వానిదేవ్రనుడు వగు బ్రహ్మతో నిట్లనియెను: "దేవా! నీవాజ్ఞాపించినటేగనే నీయాజ్ఞలో నుండె దను" అని చెప్పి యావానరశ్రేష్ఠుడు సంతోషించుచు ఫలమందచేతను, దుంపలచేతను, పుష్పములచేతను నిండియున్న చెట్లుగలచోటికి బోయెను. అతడు బ్రహ్మతో సమానమగు బలము వేగము గలవాడు. ఇట్లు పగ లంతయు నడవిలోనటనటకిగి యిచ్చకువచ్చిన మచ్చిన ఫలములు మెసవలగు నవి తిని సాయంకాలమునకు మంచిమంచి పుష్పములు ఫలములు సంగ్ర హించుకొని బ్రహ్మయొద్దకువచ్చుచు, వాను దెచ్చినవానిని దేవదేవ్రడగు బ్రహ్మయొక్క వావసన్నిధిని సమర్పించుచునుండెను. ఇట్లాకొండవిూద వడు దినుగుచుండగా బాలకాలము గతించినది.

ఇట్లు దినుగుచు దినుగుచు మఱికొంతకాలమునకు వానరశ్రేష్ఠు డొకనాడు డప్పికొని మేరుపర్వతముయొక్క యుత్తరశిఖరమునకు బోయెను. ఆతడచ్చట నానేకవిధములైన జలపక్షులతో నిండినదియు నిర్మలమైన నీరు గలదియు నగు నొకానొక సరస్సును జూచెను. అతడు తనకేసరములను జలించునట్లుగాజేసి యాతటాకమునొడ్డున గూరుచుం డెను. అంతట నానీటిలోన దన ప్రతిబింబము నేత్రగోచరమైనది. అది చూచి పూర్వియొక్కక్రోతి తనశత్రువు నీటిలో డాగియున్నదని తలంచి కోపించి "దీని గర్వమణచవలయును. ఇది నిజముగా నన్నవమానించు చున్నది. కనుక నెట్టులయినను దీనిని బట్టుకొని నిగ్రహించి తీరెదను" అని యిట్లు మనసులో నాలోచించి యతడు వానరబలమువలన నెగిరి యానీట దుమికెను. అటు దుమికి యెంత వెదకినను లోపల నేమియుం గానరామిచే మఱల నొడ్డునకు వచ్చిచేరెను. రామా! ఆక్షణమునసే యా వానరుడు స్త్రీత్వమును బొందెను. ఆస్త్రీ సుందరమైనరూపము గలది. లావణ్యముచే నెంతయు నొప్పుచున్నది. శుభమైన యాకృతిగలది. విస్తీర్ణమైన జఘనప్రదే శము గలది. సొగసు గులుకు కనుబొమలు గలది. ఇంద్రనీలముల కాంతిని దిరస్కరించుచు నుంగరములవంటి ముంగురులు గలిగి ముద్దులు మూట గట్టుచున్నది. ముగ్ధ; చిఱునగవుతో గూడిన మొగముగలది. పీనమైన స్తనతటము గలది. అట్టి స్త్రీ ముల్లోకములవాని మనస్సులను హరింపజాలి యాసరస్సుగట్టున బుజ్జాయష్టి యగు లతవలెను, పద్మము చేతలేని లక్ష్మి

వలెను, నిర్మలమైన చంద్రుని చంద్రికవలెను నొప్పారుచుండెను. వేయేల? ఆమె తనరూపముచే త్రిమూర్తుల స్త్రీలను దిరస్కరించుచుండెను. ఇట్లామె దిక్కులను వెలిగించుచు నాగట్టునఁ గూర్చుండి యుండఁగా నంతట నింద్రుఁడు బ్రహ్మను నేవించి యింటికిఁ బోవుచు నామార్గమున వచ్చెను. అదేవేళకు సూర్యుఁడును దిరుగుచుఁ దిరుగుచు నచ్చటికే వచ్చెను.

ఆస్త్రీ యేయడవిలో నున్నదో ఆవనములోనికే యింద్రుఁడు సూర్యుఁడునువచ్చి యొక్కమాఱుగా నాసుందరిపైని గన్నులు వైచిరి. ఆమెను జూచి యాయిద్దఱును మన్మథవశంవదు లైపోయిరి. తరువాత సురేంద్రుఁడును, సూర్యుఁడును సర్వాంగసుందరి యగు నాసుందరిని జూచి సర్వాంగములును క్షోభింపఁగా ధైర్యమూఁపుకోఁజాలకపోయిరి. అపు డింద్రుని తేజస్సాసుందరిశిరస్సున్నపైఁబడినది. అది యాస్త్రీని పొంచకయే తిన్నఁగా వాలదేశమునకు జారినది. పిమ్మట నామె బలశాలి యగు వానరపతిని గన్నది. ఆదేవేంద్రుఁడమోఘవీర్యుఁడగుటంజేసి వాలదేశమునందుఁ బడిన బీజమువలనఁ గలిగినవానికి వాలి యని పేరిడెను. సూర్యుఁడు దైవవశమున నామె గ్రీవాప్రదేశమున వీర్యమును విడిచెను. ఆమెయు నేమియు ననక యూరకయుండెను. అంతట సూర్యుఁడు నివృత్తమవనుఁడాయెను. గ్రీవాదేశమునఁబడిన బీజమువలన సుగ్రీవుఁడు పుట్టెను. ఈరీతిగా సురేంద్రుఁడును సూర్యుఁడును వీరులగు వాలిసుగ్రీవులను గనిరి. అపుడు దేవేంద్రుఁడు తనమెడలో నున్న బంగారుతామరపూలమాలను వాలిమెడలో వైచి స్వర్గమునకుఁబోయెను. సూర్యుఁడును దనకుమారుఁడగు సుగ్రీవునకు నీవాయుపుత్రుని స్నేహితునిగాను కార్యములయందుఁ దోడ్పడువానినిగాను నిరూపించి యచ్చటినుండి వెడలిపోయెను.

ఆరాత్రి తెల్లవాఱినది. మఱల సూర్యోదయము కాఁగానే యాస్త్రీ యెప్పటియట్ల వానరరూపమును బొందెను. అతఁడే వానరుఁడై తన కొడుకుల నిద్దఱను బంగేఱుణులును హరివరులును కామరూపులును నైయున్నవారిని జూచెను. వెంటనే యమృతమువంటి తేనె దెచ్చి యాయిద్దఱకుఁ ద్రావించెను. తరువాత నాయిద్దఱుకొడుకులను జంకఁ బెట్టుకొని బ్రహ్మయొద్దకుఁ బోయెను. లోకపితామహుఁడగు బ్రహ్మ కొడుకులతో వచ్చిన తనకొడుకును ఋక్షరజస్సనువానిని మంచిమాటలతో మోదార్చి తరువాత దేవదూతను రావించి యిట్లాజ్ఞాపించెను. "దూతా!

నీవు నాయాజ్ఞను శిరసావహించి శుభప్రదమైన కిష్కింధ యను నగ్రమునకుఁ బొమ్ము. అపుర మిసుకఁ బగిది, బహుగుణాఢ్యమన్నది, నెన్నికైన ణము. అందు నెక్కుడంది వానరులు నివసింపుచునా రిచ్చ. కాఱడవీను నా పురి బహిరత్నపుమాకీర్ణము; కాపుడుపుగు వాసరులతో నిండినది. మఱియు నాలుగువర్ణములవారిని నందుఁగలరు. ఇది శత్రుప్ర లకుఁ జొర శక్యముగాక పడాయుంగల్గుటకో నూహ్యపుఁ గుండమును. నా యాజ్ఞవలననే దానిని విశ్వాక్ష్మ బాగుగా నిర్మించెను. ఇప్పటికి వాలిపుత్రు డైన యీబుక్షరజ స్సనువానిని బిడ్డలతోఁగూడఁ దీసికొనిపోయి సామాన్యులగు వానరులను, యూథనాథులఁ గాపుంచి యందఱకుమో టును సింహాసనమునై వీరని గూర్చుండఁబెట్టి యభిషేకము చేసినాము. అచ్చటనున్న వానరులందఱును సీబుక్షరజసునిచేఁ జూడఁబడినంతోడనే స్వాధీనులైయుండుదురు." ఇట్లని బ్రహ్మ చెప్పుఁగానే, యాదూత వానరా ధిపుని బుకస్కరించుకొని శుభమగు నాకిష్కింధకుఁ బయనమాయెను. అత్తఱిం వాయువేగముగాఁ గిష్కింధలోఁ బ్రవేశించి యతని నంపి బ్రహ్మయాజ్ఞ నెఱవేర్చి కాజూరుగా స్థాపించెను. తరువాత బుక్షరజ స్సనువాఁడు రాజ్యాభిషేకవిధిగా నభిషిక్తుఁడై పూజింపఁబడెను. తన వాతఁ గిరీటమును శిరస్సునందుఁ ధరించి బాగుగా నలంకృతుఁడై స్తుత్యోప ములలోనుండు వానరులను సంతోషపూర్వకముగా నేలుచుండెను. రామా! వాలిసుగ్రీవులకుఁ దల్లియుఁ దండ్రియు నాబుక్షరజ స్సనుఁడే యని యెఱుఁగఁదగును. నీకు క్షేమమగుఁగాకుత! ఈకథను విన్న వా రును, వినిపించినవారును సర్వకార్యములును నెఱవేఱి యానందింతురు సుందుర. విభూ! ఇదియంతయు యథార్థముగాను విస్తారముగాను నీకుఁ జెప్పితిని. ఇదివఱకు రాక్షసోత్పుట్టుకయు నిపుడు వానరులపుట్టుకయుఁ జెప్పితిని.

౭-వ సర్గము

రావణుఁడు సనత్కుమారునితో మాటలాడుట

దివ్యమును బ్రాచీనమును నగు నీకథను విని శ్రీరాముఁడు తమ్ము లతోఁగూడఁ జాల నాశ్చర్యమును బొందెను. ఇట్లు చెప్పిన యగస్త్యభగ వానుని వాక్యమును విని రాముఁ డిట్లనియెఁ: "మునిపుంగవా! తమ దయ

వలన నేను గొప్పపూర్వకథను వింటిని. అది విన్నది మొదలు చాలఁ గుతూ హలముతోఁ గూడినవాఁడ నయితిని. వాలిసుగ్రీవుల దివ్యమయిన పుట్టుక యెట్టిదో యది నాకేల చిత్రము గాకుండెడివి ? దేవేంద్రుఁడును సూర్యుఁడును బలవంతులలో శ్రేష్ఠులగు వాలిసుగ్రీవులై పుట్టిరి" అని యిట్లు శ్రీరామునఁగానే యగస్త్యుఁ డిట్లనియెఁ: "మహామహాఁడవగు నోరామా! అదియట్టులే. అది పూర్వ మట్టే జరిగినది. దాని సంగతి కేమి గాని, యిఁక నొకవిషయమైన ప్రాచీనకథ చెప్పెదను వినుము. ఎందునిమిత్తమై పూర్వము రావణుఁడు వైదేహిని హరించెనో ఆసంగతి తేటపడును. నీవు సావధాన చిత్తుఁడవై వినుము. పూర్వము కృతయుగమున రావణుఁడు బ్రహ్మపుత్రుఁడగు సనత్కుమారుఁడు రెండవయగ్నివలె జాజ్వల్యమానుఁడై వెలుఁగుచుఁ గూర్చుండియుండఁగా వినయావనతుఁడై చేతులు జోడించి నమస్కరించి యిట్లనియెఁ: "భగవానులవారూ ! ఈలోకములో శ్రేష్ఠుఁడును, దేవతలకంటె బలవంతుఁడును నెవరు? ఎవని నాశ్రయించి దేవతలు యుద్ధములలో శత్రువుల జయించుచుందురు? నిత్యమును జను లెవనిని బూజించుచుందురు? యోగు లెవనిని ధ్యానించుచుందురు? తాము తపోధనులు గనుకఁ దమకుఁ దెలియనిసంగతి యుండఁబోదు. నాయడిగినదంతయు విస్తరించి చెప్పుదురుగాక" అని రావణుఁ డడిగినతోడనే వానిమనోభావమును గ్రహించి "నాయనా! వినుఁ"మని యతఁ డిట్లనియెఁ: "ఎవరీబ్రహ్మాండము నంతయు భరించుచుండునో? ఎవనిపుట్టుక తెలియరాదో? సురాసురు లెవని నాశ్రయించి సమరమున నసురులను జయించుచుందురో అతఁడు నారాయణుఁడు. అతని నాభీకమ్మమునుండి సృష్టికర్త యగు బ్రహ్మ పుట్టెను. స్థావర జంగమాత్మకమగు నీసృష్టిని నతఁడు సృజించెను. విబుధులు విధిగా యజ్ఞములయందుఁ బూజించుచుందురు; మఱియు నమృతమును ద్రావుచుందురు. యోగులు పురాణములచేతను, వేదములచేతను, పాంచరాత్రాగమములచేతను నిత్యమును ధ్యానించుచు యజ్ఞములచేత నతనిని యజించుచుందురు. దైత్యులను, దానవులను, రాక్షసులను, మఱియు దేవతలకు విరోధులగువారినెల్లరను యుద్ధములలో నతఁడే జయించుచుండును. అతఁ డందఱిచేతను బూజింపఁబడుచుండును" అని యిట్లు చెప్పిన సనత్కుమారునిమాటలువిని రావణుఁడు నమ్రుఁడై మరల నిట్లనియెఁ: "మహాత్మా! యుద్ధములలో నాతనిచేఁ జచ్చినరాక్షసులు మొదలగువారి కేమిగతి గలు

గును? అతనిచేఁ జచ్చినవా రెవరు?" అని యడిగిన రావణుని మాటలు విని యాయన యిట్లనియె: "దేవతలచేఁ జంపఁబడినవాఁడు స్వర్గము చేరుదురు. పుణ్యము క్షీణము కాఁగానే యచ్చోటు వాసి భూమిపైఁ బుట్టుదురు. పూర్వజన్మములయందు సంపాదించుకొన్న పుణ్యపాపములచే సుఖదుఃఖ ముల ననుభవించుచుఁ బుట్టుచుఁ జచ్చుచు నుందురు. రావణా! త్రిలోక నాథుఁడును జనార్దనుఁడును నగు చక్రధరునిచేఁ జంపఁబడినవాఁడు పోయి యాతనియందు లయమును బొందుదురు. ఆ దేవునికోపము గూడ వట మునకో సమానమైనదే" అని యిట్లు సనత్కుమారుఁడు చెప్పఁగా విని రావణుఁ డాశ్చర్యమును సంతోషమును బొందుచు "యుద్ధములో నే నెట్లాభగవంతుని నెదుర్కొనుదును?" అని యాలోచింప మొదలిడెను.

కవ సర్గము

సనత్కుమారుని యుపదేశము

ఇట్లాలోచించుచున్న దురాత్మునితో సనత్కుమారుఁడు మరల నిట్లనియె: " రావణా! కొంచెముకాలము సహించితివేని నీమనోరథము తప్పక నెఱవేఱును. అంతవఱకును సుఖముగా నుండు"మన విని వాఁ డతనితో నిట్లనియె: "మహానుభావా! అతనిస్వరూప మెట్టిది? మఱియు నాతనిసంగతియంతయు విస్తరించి చెప్పుదురుగాక!" యన సనత్కుమారుఁ డిట్లనియె: " రావణా ! నీయడిగినదంతయుఁ జెప్పెదను వినుము. ఆదేవ దేవుఁడు సర్వత్ర నిండియున్న వాఁడు. సూక్ష్ముఁడు, అవ్యక్తుఁడు, సనాత నుఁడు. ఈమూఁడులోకములును నతనియం దిమిడియున్నవి. అతఁడు భూమియందు, స్వర్గమందు, పాతాళమందు, పర్వతములయందు, వన ములయందు, స్థావరములయందు, పట్టణములయందు నున్నాఁడు. ఓంకా రము, సత్యము, సావిత్రి, పృథివియు నతఁడే. అతఁడే భూమిని భరించు ననంతుఁడని పేర్వడియున్నాఁడు. పగలు, రాత్రి, రెండుసంధ్యలు, సూర్యుఁడు, యముఁడు, సోముఁడు, కాలము, అనలము, వాయువు, బ్రహ్మ, రుద్రుఁడు మొదలగువారందఱును నతఁడే. ప్రకాశించువాఁడు, జ్వలించువాఁడు, మెఱయువాఁడు, రక్షించువాఁడు, లోకములను సృజిం చువాఁడు, సంహరించువాఁడు, శాసించువాఁడు, క్రీడించువాఁడును నతఁడే. మఱియు నవ్యయుఁడు, లోకనాథుఁడు, విష్ణుఁడు, పురాణపురు

షుండు, భక్తులజన్మముల నశింపఁజేయువాఁడును నతఁడనియే తెలిసి కొనుము. రావణా! ఆదికాక వేయిమాటలు చెప్పనేలా? ఈమూఁడు లోకములును చరాచరప్రపంచమును నతనిచేతనే నిండియున్నది. నల్ల కలువఱేకువంటి శరీరకాంతిగలిగి, కింజల్కమువంటి కాంతిగల వస్త్రము లను ధరించి యతఁడు వర్షాకాలములో నాకసమునందు మెఱపులతోఁ గూడిన మేఘమువలెఁ బ్రకాశించుచుండును. శ్రీమంతుఁడును, మేఘము వంటి చామనచాయగల శరీరముగలవాఁడును, పంకజములవలెనే యెఱ్ఱని కన్నులు గలవాఁడును, శ్రీవత్సము వక్షఃస్థలమునందుఁ గలవాఁడును, శశాంకునిచేఁ జేయఁబడిన లక్షణము గలవాఁడును నై యొప్పుచుండును. మేఘమునందు మెఱపుతీఁగవలె నిత్యమును నతనిశరీరమునందు సంగ్రామ రూపిణి యగు లక్ష్మి యుండును. అతనిని దేవతలుగాని, రాక్షసులుగాని, పన్నగులుగాని చూడఁజాలరు. అతఁ డెవరియందుఁ బ్రసన్నుఁడగునో వారే యతనిని జూడఁగలరు. నాయనా! యజ్ఞములచేతను, సంచితమైన తపస్సులచేతను, దానములచేతను, పూజలచేతను నతనిని జూడఁజాలరు. అతనిపాదములయందు భక్తిగలవారును, అతనియందు నిలుపఁబడిన ప్రాణములుగలవారును, చిత్తమతనియం దుంచినవారును, అతఁడే దిక్కని నమ్మినవారును, జ్ఞానముచే దహించుకొనిన పాపములు గలవారును మాత్రమే యతనిని జూడఁజాలుదురు.

రావణా! ఒకవేళ నీ వాతనిని జూడఁదలఁచితివేని నీకొక చక్కని యుపాయము చెప్పెదను. నీకిష్టమైనచో నట్లు చేయుము. కృతయుగము గడచినపిమ్మట త్రేతాయుగప్రారంభమున నతఁడు దేవతలకును మనుష్యుల కును మేలుచేయుతలంపున రాజశరీరమును ధరించును. ఇక్ష్వాకువంశ ములో దశరథుఁ డనురా జొకఁడు పుట్టఁగలఁడు. అతనికి మహాతేజశ్శాలి యగు రాముఁ డను కుమారుఁడు పుట్టును. అతఁడు మహాతేజశ్శాలి, మహాబుద్ధిశాలి, మహాబలపరాక్రమశాలి, మహాబాహుశాలి, మహాసత్త్వ శాలి, భూమితో సమానమైన క్షమగలవాఁడు, సూర్యునివలెఁ దేజో చూడరానివాఁడు, యుద్ధవిశారదుఁడును నై నారాయణుఁడే యట్లు పుట్టఁగలఁడు. అతనిపేరు శ్రీరాముఁ డందురు. అతఁడు తండ్రియాజ్ఞ ననుసరించి తమ్మునితోడను భార్యతోడను మిగుల భయంకరమగు దండ కలో విహరింపఁగలఁడు. ఆతనిభార్య మహాభాగురాలు, లక్ష్మి సీత యని

ప్రసిద్ధికెక్కును. ఆమె జనకునికూఁతురై భూమినుండి ప్రజనన మొందును. ఆమె రూపము నిరుపమానము. లక్షణములన్నియు నామెయందే నిండి యుండును. చంద్రుని వెన్నెల యనుసరించినట్లును, నీతి మనుష్యుల ననుసరించునట్లును నామె యతని ననుసరించియుండును. ఆమె మంచిస్వభావము, ఆచారము మొదలగు మంచిగుణములతోఁ గూడియుండును. వ్రతలలోఁ దిలకమువలెఁ బ్రకాశించుచుండును. ధైర్యమున నామె దేయని చెప్పనొప్పును. ఏకమూర్తినిబొందిన సూక్ష్మని మహాప్రకృతులవలె నుండును. రావణా! ఈరీతిగా నీకంతయుఁ జెప్పితిని. దేవదేవుఁడగు నారాయణుని సంగతి యట్టిది. వేయేల ? ఆతఁడు శాశ్వతుఁడు, అవ్యయుఁడు" అని యిట్లు చెప్పిన సనత్కుమారునిమాటలు విని "ప్రతాపవంతుఁడును, మహాబాహుఁడును నగు రావణుఁడు నీతోఁగూడ విరోధమును గోరుచు రామా! చింతింప మొదలిడెను. మాటిమాటికిని సనత్కుమారుని వాక్యములను దలపోయుచు రావణుఁడు సంతోషపూర్వకముగా యుద్ధమును గోరుచుఁ దిరుగుచుండెను" అని యిట్లు చెప్పిన యగస్త్యునిమాటలు విని రాముఁడు మఱుక్షణములలోచనుఁడై యదే యుద్ధమును జింతించుచు నిట్లనెను. మరేశ్వరుఁడగు రాముఁడు మునిభగవానుని మాటలు విని సంతోషించుచు విస్మయగ్రస్తమానసుఁడై మఱల జ్ఞానులలో శ్రేష్ఠుఁడగు నాయగస్త్యుని నింకొక పురాతనకథఁ జెప్పుమనెను.

ఏనభయ సర్గము

తరువాత మహాతేజస్వియు మహాకీర్తిశాలియు నగు నగస్త్యుఁడు ప్రణతుఁడగు రాముని తోఁ బితామహుఁడీశ్వరునితో నన్న ట్లిట్లనియె: "సత్యపరాక్రముఁడవగు నో రామా! వినుము. ఇంకను గథాశేషము గలదు. అది నేనెట్లు వింటినో యెట్లు జరిగినదో అట్లే చెప్పెదను" అని ప్రీతమనస్కుఁడై మహామతియగు నగస్త్యుఁడు రాముని కిట్లనిచెప్ప మొదలిడెను: "మహామతివగు రామా! ఇందు నిమిత్తమై రావణుఁడు దురాత్ముఁడు జనకరాజుకూఁతును హరించెను. ఈ కథను నారదుఁడు పూర్వము మేరుపర్వతముపై నొకప్పుడు చెప్పెను. అప్పుడచ్చట దేవతలు గంధర్వులు సిద్ధులు ఋషులు మొదలగువారుగూడఁ గలరు. రామా! ఆనారదుఁడే మరల గథాశేషమును జెప్పెను. ఆతఁడు నవ్వుచు నాతో

జెప్పిన యాకథాశేషమును జెప్పెదను. అది సమస్తపాపములను బోఁగొట్టు నది. నారదుని ఋషులు, దేవతలు మొదలగువారు సంతోషించినవారై యాకథను చెప్పుమనికోరిరి. ఎవరు దానిని భక్తిశ్రద్ధాతాత్పర్యములతో విందురో? వినిపింతురో? వా రీలోకమందుఁ బుత్రపౌత్రాదులతో సంతోషించి దేహాంతమందు స్వర్గములో నుందురు.

10-వ సర్గము

రావణుని శ్వేతద్వీపపు కథ

"రామా! తరువాత రావణుఁడు విజయమును గోరుచు శూరులగు రాక్షసులతోఁగూడి తిరుగుచుండెను. దైత్యులలోఁగాని, దానవులలోఁగాని, రాక్షసులలోఁగాని బలవంతుఁడున్నాఁడని విన్నచో వానిని యుద్ధమునకు రమ్మని బలగర్వితుఁడై పిలుచుచుండెడివాఁడు. రామా! ఈరీతిగా నారావణుఁడు భూమియందుఁ దిరుగుచు బ్రహ్మలోకమునుండి వచ్చుచున్నవాఁడును, మేఘపృష్ఠముపై నుండి రెండవసూర్యునివలెఁ బ్రకాశించుచున్నవాఁడును నగు నారదుని జూచి, సమీపించి సంతోషించుచుఁ జేతులు జోడించుకొని నమస్కరించి యిట్లనియెఁ: "నారదభగవానులవారూ! బ్రహ్మలోకము మొదలు తా మనేకలోకములు చూచియే యుందురు. కావున నడుగుచున్నాను. ఏలోకములోని మనుష్యులు బలవంతులో చెప్పితిరేని నేను బోయి వారితో యథేచ్ఛముగ యుద్ధము చేయుదును" అని యిట్లడిగిన దుర్మత్తుఁడగు రావణునిమాటలు విని నారదుఁడు ముహూర్తమాత్ర మాలోచించి రావణునితో నిట్లనియె:

"రావణా! క్షీరసముద్రమునకు సమీపమున గొప్పద్వీప మొకటి గలదు. అచ్చటి మనుష్యులు చంద్రునివంటివారు, మిక్కిలి బలవంతులు, గొప్పగొప్పశరీరములుగలవారు, మహావీర్యులు, మేఘముల యుఱుముల వంటి కంఠధ్వనులు గలవారు, మహామాత్రులు, ధైర్యవంతులు, గొప్ప పరిఘములవంటి బాహువులు గలవారు. నేనట్టివారిని శ్వేతద్వీపములోఁ జూచితిని. నీవెటువంటివారితో యుద్ధముచేయఁ గోరుచుంటివో వారట్టివారే". అను నారదునిమాటలు విని రావణుఁ డిట్లనియెఁ: "నారదభగవానులవారూ! ఆద్వీపమునందు బలవంతు లెట్లు పుట్టుదురు? ఆమహాత్ములకు శ్వేతద్వీపములో నివాస మెట్లు ప్రాప్తించినది? ఆ యీసంగతియంతయు

నాకు యథార్థముగాఁ జెప్పవలయును. తావు సర్వప్రపంచమునఁ జేతి లోని యుసిరికకాయవలెఁ జూడఁగలరు" అను రావణునిమాటలు విని నారదుఁ డిట్లనియెఁ: "రావణా! నిత్యమును నితరులయందు మనస్సులేని వారును, నారాయణపరాయణులును, నారాయణు నారాధింప నాసక్తిగల వారును, సదా మనస్సు నతనియందే యుంచువారును, అతఁడే దిక్కని నమ్మినవారును, ఏకాంతభావమును బొందినవారును, ప్రాణములనుసైతము నతనియందే యుంచువారును శ్వేతద్వీపవాసమును బొందఁగలిగిరి. వారు తమపుణ్యములచేతనే యచ్చట వసించుచుందురు. యజ్ఞములలో శార్ఙ్గ మను వింటి నెక్కిడి నారాయణుఁ డెవరిని జంపునో వారును, చక్రాయుధముచేఁ జచ్చినవారును నాలోకమునకుఁ బోవ్రచురు. యజ్ఞముల ఫలముచేతను, తపస్సులచేతను, నియమములచేతను, దానములవలనఁ గలుగు ఫలముచేతను ఆలోకము ప్రాప్తింపదు" అని చెప్పిన నారదుని వాక్యములు విని రావణుఁడు మిక్కిలి యాశ్చర్యమును బొందినవాఁడై చాలకాల మాలోచించి "యతనితో యుద్ధము చేసెదను" అని నిశ్చయించుకొని నారదునియొద్ద ననుజ్ఞాతుఁడై శ్వేతద్వీపమునకుఁ బోయెను. నారదుఁడును జిరకాలము ధ్యానించి కౌతూహలముతోఁ గూడినవాఁడై పరమాశ్చర్యమును జూడఁదలఁచి యతివేగముగా నచ్చటికి పోయెను. ఆనారదుఁడు కేళికరుఁడును యుద్ధప్రియుఁడును గదా! రావణుఁడు రాక్షసులతోఁగూడి యచ్చటికిఁ బోవుచు, నచట సింహనాదముచేసి పదిదిక్కులను బ్రతిధ్వను లీనునట్లు చేసెను. నారదుఁడు శ్వేతద్వీపమునకుఁ బోయినవెనుక రావణుఁడును దేవతలకుఁగూడ లభ్యముగాని శ్వేతద్వీపములోఁ బ్రవేశించెను. ఆద్వీపముయొక్క తేజస్సుచేత బలవంతుఁడగు రావణుని పుష్పకమను విమానము వాయువేగసమాహతమై మేఘము నిలువఁ జాలనట్లు నిలువఁజాలకపోయినది. రావణునిమంత్రులు తేజి చూడ శక్యముగాని యాద్వీపములోఁ బ్రవేశించి భయపడి రావణునితో నిట్లనిరి: "రాక్షసేంద్రా! మేము మూఢులము; తెలివితప్పియున్నారము. ఇచ్చట నిలుచుటకే మాకు శక్యముగాకుండ నున్నది. ఇఁక యుద్ధమేలాగు చేయఁజాలుదుము?" అని చెప్పి యారాక్షసులందఱును బాతాళపోయిరి. రావణుఁడును దనపుష్పకమునుగూడ నారాక్షసులతోడనే

విడిచివెళ్ళెను. ఇట్లు పుష్పకము పోయినవెనుక రావణుఁడు మహాభయం కరమగు రూపమును ధరించి యేకాకియై యా శ్వేతద్వీపములోఁ బ్రవే శించెను.

రావణుఁ డట్లు ప్రవేశించినతోడనే యందలి యాఁడువాండ్రచేఁ జూడఁబడెను. అందులో నొకసుందరి మందస్మితసుందరవదనారవిందయై రావణుని చేతితోఁబట్టుకొని "నీవెవరు? ఇచ్చటి కెందులకు వచ్చితివి? ఎవనికొడుకవు? నిన్నెవరు పంపిరి? యథార్థము చెప్పుము" అని యి ట్లడుగఁగానే, రామా! రావణుఁడు చాలఁగోపించి యిట్లనియె: "నేను విశ్రవోబ్రహ్మకుమారుఁడను; నాపేరు రావణుఁడందురు. నేను యుద్ధము కొఱ కిటవచ్చితిని; కాని నాతో సమముగా యుద్ధము చేయువారు గను పడకుండనున్నారు" అని యిట్లు దురాత్ముఁడగు రావణుఁడు చెప్పుచుం డఁగా నచ్చటిస్త్రీలందఱును పకపక నవ్విరి. అందులో నొకతె కోపించి బలవంతముగా బాలునివలె లాగికొని విలాసముగాఁ జెలులమధ్యను గిఱగిఱఁ ద్రిప్పి మఱియొకతెను బిలిచి "చెలియా! నేను బురుగును బట్టు కొంటిని జూడుము. దీని కిరువదిచేతులు పదితలలును గలవు. మఱియుఁ గాటుకకొండవలె నల్లగా నున్నది" అనునప్పటి కింకొకతె దానిచేతిలో నుండి మఱియొకతె, దానిచేతిలోనుండి వేఱొకతె, దానిచేతిలోనుండి యింకొకతె లాగికొని ముచ్చటగాఁ జూచుచుండిరి. రావణుఁ డాస్త్రీల చేతులలోఁబడి నలిగిపోవుచు నూపిరియాడక బాధపడెను. ఇట్లు పీడిం చుచు గిఱగిఱఁ ద్రిప్పుచుండఁగాఁ బ్రాజ్ఞుఁడుగనుక నొకతెచేయి కఱచెను. దానికిఁ గోపమువచ్చి వానిని నేలనువైచి కొట్టినది. ఇంకొకతె వానినెత్తి కొని యఱచేతిలో నుంచుకొని యంతరాళమున కెగిరినది. దానిని గోళ్ళతోఁ జీరెను. అది భయపడి గిఱగిఱఁ ద్రిప్పి నీటిలోనికి విసరివైచినది. వాఁడు భయాతురుఁడై సముద్రజలములోఁబడెను. వజ్రముచేఁ గొట్టఁ బడిన పర్వతశిఖరము సముద్రములోఁ బడినచందమైనది. ఇట్లు విసరఁబడి సముద్రజలములోఁ గొంతసేపుండి పైకివచ్చెను. రామా! రావణుఁ డీరీతిగా శ్వేతద్వీపముననుండు స్త్రీలచేతనే యెన్నో బాధలకు లో నయ్యెను. నారదుఁ డారావణునిపాట్లను చూచి చాల నాశ్చర్యమును బొంది నవ్వుచు నాట్యమారంభించెను. తరువాత రావణుఁడు సముద్రము నుండి బైటికి వచ్చి శిరోజములనుండి నీరుగారుచుండఁగా దక్షిణమువైపున

చున్న యొడ్డంచేఁ యమాశ్చర్యమునఁదు నాలోచింప మొదలిడెను. నేనన్నో లోకములను జయించితినిగాని యిట్టియాకునకు లోఁబఁ గాలేదని యను కొనెను. స్వభావమచేతనే యబలలగు స్త్రీ లెంతటిపట్టుపట్టఁ బని చేసిరి? నిజమే యీలోకములోనివా రేది చేయఁదలఁచినను జేయఁగలవారే. స్త్రీరూపముగా నుండు శక్తిమయులను ధరించిరని నాకదుఁపు నాకుఁ జెప్పి యున్నాఁడు. ఇపు డాలోచింపఁగా బలవంతులతో సంధిచేసికోవలయు ననని నిశ్చయమైనది.

రామా! రావణుఁడు మఱల మారిచ్మత్తాంతమును దెలిసికొను టకై యామనమంత్రిని వెనుక మొదలిడెను. కట్టుండఁగా నింతట బ్రహ్మ మానసపుత్రుఁడగు సనత్కుమారుని యోగనిష్ఠాగరిష్ఠుని జూచెను: అతఁడు సమిధలచే నగ్నిహోత్రుఁడు వెలుఁగుచుండునట్లు తపస్సుచే వెలుంగుచుండెను. అతఁడు పత్నీసహాస్యమందు గుహాశ్రయుఁడై తీరుఁగు చుండెను. రావణుఁడు తపోవృద్ధుఁడగు సనత్కుమారునిజూచి చేతులు జోడించి నమస్కరించి సిగ్గునొందుచు నిట్లని యడిగెను. "బ్రహ్మపుత్ర! సత్య వాది! మహాత్మా! యీలోక మెవ్వనిచే సృజింపఁబడినది? సర్వజ్ఞులలోను శ్రేష్ఠుఁడవగు నోబుషివర్య! యీలోకములో నెవ్వఁడందురు? మఱియు నీ వింతసమాధి నవలంబించి ధ్యానించువస్తువెద్ది? నీవు సర్వజ్ఞుఁడవని నాకుఁ దెలిసినది" అని యడిగిన రావణునియభిప్రాయము దెలిసి కొని సవ్వాచు నతఁడిట్లనియెఁ: "నాయనా! రావణా! చెప్పెదను వినుము. ఈచరాచరప్రపంచమునంతను నెవఁడు భరించుచున్నాఁడో, మూఁడు లోకములును నేమహాత్ముని పుట్టుకను దెలిసికోఁజాలకుందునో, వేపవిడు లేపురుషుని దమస్సుకంటెఁ భైఁగా నుండువాఁడనియు, నజరమగు నాదిత్య రూపమును ధరించినవాఁడనియుఁ, బ్రమాత్ముఁడనియు, నీశ్వరుఁడనియుఁ జెప్పుచుందురో, నాతండ్రియగు బ్రహ్మ యెవనినాభినుండి పుట్టెనో కైలాస నిలయుండగు శివుఁ డెవ్వనిక్రోధమునుండి పుట్టెనో, యెవని నాశ్రయించి విబుధులు విధిగా యజ్ఞములలో హవిర్భాగములను, అమృతమును గొనుచుందురో, మఱియు వారు రాక్షసులను లక్ష్యముసేయక యుందు రో, యెవనినిశ్వాసవాయువువలనఁ బుట్టినస్త్రీలు పరాజయమెఱుఁగని నిన్నును బట్టుకొని కడుంగడుఁ గష్టములకులోనుజేసి గిఱగిఱఁ ద్రిప్పి సము ద్రములోఁ బడవైచిరో, యెవనిచేతను మహావీర్యులగు దైత్యులు దాన

వులు నైర్ఋతులు నిహతులగుచుందురో, యట్టిమహానుభావుఁ డట్టిలోక నాథుఁ డట్టిమహాత్ముఁడు గోవిందుఁ డీలోకమును గల్పించెను. నారాయ ణునియం దాసక్తిగలవా రాతనిని బూజింపుచుందురు. సమస్తభూతముల యందును ద్వేషము లేనివారును, గొప్పయోగబలము నాశ్రయించిన వారును, మధుసూదనుని విధిగాఁ బంచయజ్ఞములచేత నారాధించుచుం దురు. ఏకాంతభక్తి గలవారును, మిక్కిలి సత్త్వగుణము గలవారును, సావ ధానమనస్కులును నతనియం దుందురు. ఎవఁడు పురాణములయందును, వేదములయందును, పాంచరాత్రములయందును బఠింపఁబడియున్నాఁడో, ఎవనిని మునులు సాంఖ్యయోగములచే ధ్యానించుచుఁ బూజించుచుం దురో, మునీశ్వరులు దేవతలు భగవంతుఁడగు నాహరిని గనుఁగొనుచుం దురు. మధుకైటభులను జంపిన యాభగవంతుని నెవ్వరు వెదకఁగలరు? వేయిమాటలేల? రావణా! పితామహుఁడుగూడ నాదేవుని తెలిసికోఁ జాలఁడనఁగా నీకఁ దక్కినవారిసంగతి చెప్పవలయునా? ఎవఁడు నిత్య మును హరియు నారాయణుఁడును విభువును జగత్తుల కాభరణమును పుణ్యాత్ముఁడునునగు నామహాత్ముని దెలిసికొనునో వానికిఁదప్పక మోక్షము సిద్ధించును. ఇందు సందియము లేదు."

రామా! రావణుఁ డిట్లు చెప్పిన సనత్కుమారుని వాక్యములను బ్రసన్నచిత్తముతో విని మరల నాయన నిట్లని యడిగెను: "దేవా! ఆదేవుఁ డెట్లు కనుపడును? ఎట్లు వినఁబడును? అతఁడెట్లు లోకమునఁ గ్రీడించుచుం డును? అతని నెట్లు చూడఁగలను? నేనెంతకాలము తపస్సుచేసినచో ననా యాసముగా నీలోకములోఁ బ్రవేశింపఁగలను? ఆ యాసంగతు లన్నియు నీకు స్పష్టము గనుక నాకుఁ జెప్పనలయు" ననుఁ గోరికతోఁ గూడిన రావణు నితో వాక్యవిశారదుఁడు గనుక నాసనత్కుమారుఁడు బాగుగా నాలో చించి మొదటినుండి తుదవఱకుఁ జెప్పఁదలఁచి యిట్లనియె: "ఆదేవుఁడే సర్వగతుఁడు, సూక్ష్ముఁడు, అవ్యక్తుఁడు, సనాతనుఁడు. ఈచరాచరప్రపంచ మంతయు నతనిచేత వ్యాపింపఁబడియున్నది. అతఁడు భూమియందును, స్వర్గమందును, పాతాళలోకమందును, పర్వతములయందును, వనముల యందుమ, సకలసముద్రములయందును, నదులయందును, నెల్లవేళలయం దును నుండును. పగలు, రాత్రి, రెండుసంధ్యలు, సూర్యుఁడు, యముఁడు, సోముఁడు నతఁడే. అతఁడే కాలము. వరుణుఁడును నతఁడే. అతఁడే బ్రహ్మ,

రుద్రుడు, ఇంద్రుడు మొదలగువారందరు నని శ్లోకమందలేదు. ఓంకారము, భూర్భువస్సువ్వీరాదులు, గాయత్రి, సంధ్యలు నతడే. భూమిని పర్వతములను ధరించు ననంతుడతడే యని ప్రసిద్ధినొందియున్నాడు. మెఱయువాడు, జ్వలించువాడు, వర్షించువాడు, వీచువాడు, కత్తిరించువాడు, గర్జించువాడు, వచ్చువాడు, తపించువాడు, దహించువాడును నతడే. లోకములను సృజించి పాలించి సంహరించుచు నుండు దేవుడాయనయే. మఱియు లోకములో నుండు దురాత్ములగు రాక్షసులను బలాత్కారముగా నతడే దహించును.

దేవతలు రాక్షసులు పన్నగులు మొదలగువా రాతనిని జూడజాలరు. ఆయన కెవనియం దనుగ్రహము గలుగునో వాడే యాయనను జూడగలడు. తద్గతులు, తన్మతప్రాణులు, శుచియగు చిత్తము గలవారు, తత్పరాయణులు, జ్ఞానముచే బాపములను దొలగించుకొన్నవారును నీ లోకములోఁ బ్రవేశింపగలరు. కామము లేకుండఁ గర్మములు చేయువారును, క్రోధము లేనివారును, తమోగుణము లేనివారును, స్వయం ప్రకాశమానులును నగు నిటువంటి పురుషశ్రేష్ఠులు మాత్రమే యీ లోకమును బొందఁజాలుదురు. మహాకాయుఁడగు నెవఁ డీలోకములోఁ బ్రవేశించునో యతఁడు హరితోఁగూడియుండును. ఇరువది యెనిమిదవ యుగము ప్రాప్తింపఁగా వైవస్వతమను వంశమువాఁడు వైష్ణవమూర్తి నావేశించి యీలోకములోఁ బ్రవేశింపఁగలఁడు. రావణా! ఇటువైని నా వలన నీవు వినఁదగవు. లెమ్ము పొమ్ము నీకు మేలుగలుగును. నీ విష్టమైన గతిని బొందఁగలవు."

ఇట్లు చెప్పఁబడి యట్లేయని యతనిని బూజించి నమస్కరించి తన సైన్యమును గలిసికొని నిశ్శంకముగా లంకకుఁ బోయెను. నారదుఁడును సంతోషించుచు నీసంగతియంతయుఁ జూచి యతివేగముగా మేరుపర్వత మునకు వచ్చి యచ్చటిసభలోఁ బ్రవేశించెను. అందుఁ గూర్చుండియున్న బ్రహ్మకు నమస్కరించి కృతాంజలియై యాయన వినుచుండఁగా నీసంగతి యంతయు దేవతలతోఁ జెప్పెను. మిగులఁ బుణ్యకరమగు నీకథ విని బ్రహ్మ గతాగతములు దెలిసినవాఁడు గనుక నారదుని గౌఁగిలించుకొని యిట్లనియె: "ఈరాక్షసుఁడు పూర్వము హిరణ్యకశిపుఁడై పుట్టెను. వర దానమువలన బలవంతుఁడగుటచే ననేకయోగములచే నవధ్యుఁడాయెను.

వాఁడొకప్పుడు సభలో నారాయణుని నిందింపఁగా నాయన నరసింహ రూపము నవలంబించి వాఁడియగు తనగోళ్లత్రోఁ జీరిచంపెను. ఆరాక్షసునికి రక్తస్పర్శమువలన దివ్యదృష్టి గలిగినది. వాఁడు తన దివ్యదృష్టిచేతను మరలఁ దనకు రాక్షసజన్మము గలుగుననియు నప్పుడు తనకు మనుష్యునివలన మృతి గలుగుననియుఁ దెలిసికొనెను. నరసింహభగవానుఁడు తన తొడలపైని వైచుకొని గోళ్లత్రోఁ జీరుచుండఁగా క్షణమాత్రము దీనుఁడై చేతులు జోడించుకొని మెల్లఁగా భగవంతునితో నిట్లనియె: "పుటము వేసిన బంగారువంటి కేశాంతము గలవాఁడవును, మండుచుండు నగ్నివంటి కన్నులు గలవాఁడవును, వజ్రాయుధముతో సమానమైన నఖస్పర్శము గలవాఁడవును నగు నోదివ్యసింహమా! నీకు నమస్కారము. కైటభారీ! హరీ! దేవా! విష్ణూ! విపులవిక్రమా! భూతభవ్యేశా! శరణాగతవత్సలా! నన్ను రక్షింపుము. నీవు మనుష్యరూపమున నారాక్షసత్వమును బోఁగొట్టఁగా నేను త్వన్మయుఁడనై నీలోకమును బొందెదను. లోకనాథా! నావిషయమునఁ బ్రసన్నుఁడవు గమ్ము." ఇట్లని హిరణ్యకశిపుఁడు విన్నవించినతోడనే "యట్లే" యని విష్ణువు హంసయుక్తమును కింకిణీజాలమాలియు నగు విమానమునై గూర్చుండి యంతర్ధానమాయెను.

ఆరాక్షసుఁడే మరల రాక్షసశరీరము నవలంబించియుండుటచే రాక్షసకృత్యములను జేయుచుండెను. మనుష్యత్వమునుబొంది లోకములను నాశముచేయుట కుద్యుక్తుఁడైనవానిని జంపఁగాఁ దరువాత శ్వేతద్వీపములోఁ బ్రవేశింపఁగలఁడు. అప్పుడు విష్ణుతేజస్సు గలుగును. బ్రహ్మవాది యగు సనత్కుమారుఁడు చెప్పినదంతయు నేనిచ్చటనుండియే దివ్యదృష్టిచేఁ గనిపెట్టితిని. మఱియుఁ బరమాత్ముఁడగు నాదేవునిసంగతియు నాకుఁ దెలిసియున్నది. నారదుఁడు చెప్పిన యీపుణ్యకథను మొదటినుండియు భక్తిశ్రద్ధాతాత్పర్యములతో విన్నవారును, జదివినవారును నుత్తమగతిని బొందుదురు. విష్ణుసంబంధమైన యుత్తమకథ సమస్తపాపములను బోఁగొట్టునదిగదా! అది విన్న వారిపాపములన్నియుఁ బటాపంచలై పోవును. మఱియు నట్టివారికి జాతిస్మరత్వము, బ్రాహ్మణత్వము, గొప్పవంశములో జన్మము, సర్వజ్ఞత్వము మొదలగునవి గలుగును. ఇందు సందియము లేదు. బ్రహ్మదేవుఁడట్లు విష్ణుమూర్తిని స్తుతించి దేవతల కనుజ్ఞ

యిచ్చి తనలోకమునకుఁబోయెను. తదుపరి రామఁడు మేరుపర్వతమునకు దిగువ నాయొద్దకు వచ్చెను. నేనతనిని యథావిధిగా సమస్కరించి పూజించితిని. అతఁడు నాయంపలి యనుగ్రహముచే నీకథ నాకుఁ జెప్పెను. నేను నీసభకు వచ్చి కవిత్రుఁడనై మనోహరమగు నీ కథను భక్తితోఁ జెప్పితిని. రామా! ఇందు నిమిత్తమై సురా దురాత్ముఁడగు రావణుఁడు నీచేతను జాప్రగోరి యొజ్ఞఁగియే సీతాపహరణ మొనరించెను. నీవు శంఖచక్రగదా ధరుండవగు శ్రీమన్నారాయణుఁడవు; కౌస్తుభాద్యాయుధములను ధరించువాఁడవు; సర్వదేవనమస్కృతుఁడవు; హృషీకేశుఁడవు; సర్వదేవతల చేతను బూజింపఁబడువాఁడవు; పద్మనాభుఁడవు; మహాయోగివి; భక్తుల కభయ మొసఁగువాఁడవు; రావణుని వధించుటనిమిత్తమై నీవు మనుష్య శరీరము నవలంబించితివి. నీవుమాత్రము "నేను నారాయణుఁడను" అని యెఱుఁగకున్నావా? మోహమును బొందకుము. నిన్ను నీవే తెలిసికొనుము. నీవు రహస్యములన్నింటికంటెను రహస్యమైనవాఁడవని పితా మహుఁడన్నాఁడు. నీవు త్రిగుణుఁడవు, త్రివేదివి, త్రిధాముఁడవు, త్రిపదాత్మకుఁడవు, త్రికాలకర్తవు, త్రైవిద్యుఁడవు, త్రిదశాకిమర్దనుఁడవు, పురాణములగు మూఁడుపాదన్యాసములచే మూఁడులోకములను నీవే యాక్రమించితివి. నీవే యుపేంద్రుఁడవు. బలిని బంధించుకొఱకై యదితి గర్భమున వామనుఁడవై పుట్టితివి. సనాతనుఁడవగు విష్ణుఁడవు నీవే. ఇపుడు లోకముల ననుగ్రహించు తలంపుతో మానుషదేహము నవలంబించి దేవతలకార్యమును సాధించితివి. పాపాత్ముఁడగు రావణుని పుత్రపౌత్రాదులతోఁ జంపితివి. అందువలన దేవతలు మొదలగువారు పరమానందమునుబొందిరి. లోకమంతయు శాంతినిబొందినది. ఇదియంతయు నీదయవలననే జరిగినది. సీత మహాలక్ష్మి, మహాభాగురాలు; నీనిమిత్తమై భూలోకములో జనకునియింటఁ బుట్టినది. ఆరావణుఁడు లంకలో నుంచి తల్లిని గౌరవించినట్లు గౌరవించెను. ఈకథ యిట్లు జరిగినది. ఇదంతయు రామా! నీకీర్తియే. దీర్ఘజీవియగు నారదుఁ డీకథ నాకుఁ జెప్పెను. సనత్కుమారుఁడు రావణునికిఁ జెప్పినది నారదుఁ డెఱిఁగెను. ఆతఁడపుడే సర్వమును వెల్లడిపఱిచెను. ఎవఁడు దీనిని శ్రాద్ధసమయమున బ్రాహ్మణుల సన్నిధియందు వినిపించునో వాని పితృదేవతలకుయ్యమై యతఁడిచ్చిన

దందును" అని యిట్లు కుంభసంభవమహాముని చెప్పిన కథను విని రాజీవ లోచనుఁడగు రాముఁడు తమ్ములతోఁగూడ మిక్కిలి యాశ్చర్యమును బొందెను. సుగ్రీవాదులగు వానరులు, విభీషణుఁడు మొదలగు రాక్షసులును, మంత్రులతోఁ గూడినరాజులు, ఇంకను నచ్చటఁ గూడినవారు, బ్రాహ్మణులు, రాజులు, వైశ్యులు, ధర్మాత్ములగు శూద్రులు మొదలగు వారందఱును వికసించిన కన్నులుగలిగి సంతోషముతోఁ గూడినవారైరి. మఱియు వారందఱును సంతోషించుచు రామునే చూచుచుండిరి. "రామా! వినఁదగినదంతయు వింటివి. నిన్నుఁ జూచితిమి. నీతో మాటలాడితిమి. ఇఁక మేము వెళ్లుచున్నాము" అని చెప్పి వచ్చిన మునులందఱును శ్రీరామునిచే యథావిధిగాఁ బూజితులై వచ్చినత్రోవనే పోయిరి.

ప్రక్షిప్తసర్గములు సమాప్తము.

38-వ సర్గము

జనకాదుల వీడుకోలు

శ్రీరాముఁ డిట్లు పౌరులయు జానపదులయుఁ గార్యములు విచారించుచు దినదినమును జక్కఁగాఁ గడపుచుండెను. తరువాతఁ గొన్నాళ్లకు మిథిలాపతి యగు జనకునిజూచి చేతులు జోడించుకొని యిట్లనియె: "మామా! నీవే మాకుఁ దగిన దిక్కు. నీచేత మేము పాలింపఁబడితిమి. ఉగ్రమగు నీతేజస్సుచేత నేను రావణుని జంపఁగలిగితిని. ఇక్ష్వాకువంశపువారికిని మైథిలవంశపువారికిని సర్వవిధములచేతను సంబంధకపురస్కృతములై ప్రీతులు నిరుపమానములైయున్నవి. కావున రత్నములనుగైకొని మీపట్టణమునకు వెళ్లుదువుగాక. మాభరతుఁడు సహాయముగా నీవెంటవచ్చును" అవఁగానే "మంచిదే" యని రామునితో జనకుఁ డిట్లనియె: "రామా! నీదర్శనముచేతను, నీనయవినయములచేతను నేను జాలసంతసించితిని. నానిమిత్తమై నీవెన్ని రత్నములను సంపాదించి యిచ్చెదవో, అవియన్నియు నాకుమారిత కిచ్చెదను" అని శ్రీరామునితోఁజెప్పి జనకుఁడు సంతుష్టాంతరంగుఁడై రామునిచే ననుజ్ఞాతుఁడై మిథిలకుఁబోయెను. జనకుఁడు వెళ్లినతరువాత మేనమామ యగు కేకయునిజూచి చేతులు జోడించుకొని యిట్లనియె: "మామా! ఈరాజ్యము, ఈనేను, మాభరత

లక్ష్మణశత్రుఘ్నులు నీయధీనులము. నీవే మాకు దిక్కు. నీసమీపత్వమై యిదివఱకే తాతగారు చాల సంతసించుచుండుదురు. కావున నేఁడే యీరాత్రికిఁ బ్రయాణమేర్పఱిచినచోఁ జాలఁ బాగుగా నుండును. మాలక్ష్మణుఁడు సహాయార్థము వెంటవచ్చును. కావలసినంతధనము, రత్నములు తీసికొని వెళ్లవలయును" అను రామునిమాటలు విని "మంచిదే" యని యుధాజిత్తు ప్రయాణమున కిష్టపడి "నీవిచ్చురత్నములు ధనము నీకే యక్కయ మగుచునుండుఁగాక!"యని రాముఁడు ముందుగాఁ బనకుఁ బ్రవక్షణనమస్కారములు చేసినవెనుకఁ దాను రామునకుఁ బ్రవక్షణముచేసి లక్ష్మణుఁడు వెంటవచ్చుచుండఁగా, వృత్రాసురుఁడు హతుఁడైనపిమ్మట విష్ణునితో నింద్రుఁడు వెళ్లినట్లు వెళ్లెను.

ఇట్లు యుధాజిత్తును బంపించి తరువాత శ్రీరాముఁడు స్నేహితుఁడును, నెందును భయములేనివాఁడును, కాశీపతియును నగు ప్రతర్దనుని గౌఁగిలించుకొని యిట్లనియెఁ: "నీవు మాయందుఁగల ప్రీతిని జూపించితివి. మఱియు స్నేహమును జూపించితివి. రాజా! భరతునిచేతను నీతోఁగూడ సమర్థమము చేయఁబడినది. కావునఁ గాశీయా! నీవిపుడు అతి రమణీయమైనదియు, నీచే రక్షింపఁబడినదియు, మంచిప్రకాశముగలదియు, మంచితోరణములుగలదియు నగు వారాణసీపట్టణమునుగూర్చి వెళ్లుము" అని యిట్లు చెప్పి శ్రీరాముఁడు సింహాసనమునుండి లేచి యతనిని గాఢముగాఁ గౌఁగిలించుకొని యాకౌసల్యానందవర్ధనుఁడగు రాముఁ డతనిని వీడు కొలిపి శ్రీరాముని యొద్ద ననుజ్ఞాతుఁడైన కాశీశుఁడును నెందును భయము లేనివాఁడై శీఘ్రముగాఁ గాశీకిఁ బోయెను. ఇట్లు కాశీపతిని పంపించి తరువాత మున్నూఱుమందిరాజులను జూచి నవ్వుచు నిట్లనియెఁ: "తేజస్సుచే రక్షింపఁబడిన మీప్రీతి నిరుపమానమైనది. మీసత్యము ధర్మము నియతమైనదియు నిత్యమైనదియునై యొప్పుచుండును. మహాత్ములగు మీ యనుభావముచేతను తేజస్సుచేతను దురాత్ముఁడును దుర్బుద్ధియు నగు రావణుఁడు రాక్షసాధముఁడు చంపఁబడెను. కారణమాత్రమే నేను గాని మీతేజస్సుచేతనే వాఁడు హతుఁడాయెను. వాఁడేకాక వానిపుత్ర పౌత్రాదులుగూడ హతులైరి. అడవిలోనుండఁగా రావణుఁడు జనకరాజు కూఁతును హరించెనని విని మహాత్ముఁడగు మాభరతుఁడు మిమ్ములను బంపించెను. మీరందఱును యుద్ధోద్యుక్తులై వచ్చి చాలఁగాలమయ్యినది.

ఇక మీరు మీగృహాముల కేగుట నాయిష్ట"మను రామునితో వా
క్కిట్లనిరి: "రామా! దైవవశమున జయమును బొంది స్వరాజ్యమునఁ బ్రతి
ష్ఠితుఁడవైతివి. సీతను దెచ్చితివి. శత్రువులను జంపితివి. ఇదియే మా
గొప్పకోరిక. ఇదియే మాయుత్తమమైనప్రీతి. శత్రువులను జంపి జయ
మును బొందియున్న నిన్నుఁజూచుటయే మాకుఁ గావలసినది. నీవు
మమ్ములను బ్రశంసించితివి. అది నీయం దుచితముగానే యున్నది. నీవు
ప్రశంసింపఁదగినవాఁడవు కాని నిన్నెట్లు ప్రశంసింపవలయునో మే మెఱుఁ
గము. నీచే ననుజ్ఞాతులమై మా మాపట్టణములకుఁ బోయెదము. ని
న్నెప్పుడును మాహృదయములయందే యుంచుకొనియెదము. మహా
బాహూ! మేమందఱమును నిచట బహుసంతోషముగా నుంటిమి. నిత్య
మును నీకు మాయందుఁ బ్రేమ యుండవలయు ననుటకంటె వేఱుకోరిక
గలవారము కాము." తరువాత రాజులందఱును గమనోత్సుకులై చేతులు
జోడించుకొని సంతోషించుచు సెలవు పుచ్చుకొని రామునిచేఁ బూజితు
లై తమతమదేశములకుఁ బోయిరి.

39-వ సర్గము

రాముఁడు వానరులను గౌరవించుట

ఇట్లారాజులందఱును సంతోషించుచు వేలకొలఁది గుఱ్ఱముల
చేతను, ఏనుఁగులచేతను, రథములచేతను భూమిని కంపింపఁజేయుచు
బయలుదేఱిరి. రామునికి సాయముచేయుదమను కోరికతో భరతుని
యాజ్ఞాప్రకారముగా ననేకములగు నక్షౌహిణులు వచ్చియున్నవి. బల
దర్పసమన్వితులగు నారాజులందఱును నిట్లనిరి: "రామునికి శత్రువగు
రావణుని యుద్ధమునందు నెదుటనుండఁగాఁ జూడఁజాలితిమి. వ్యర్థముగా
నంతయు ముగిసినపెనుక భరతుఁడు మనలను రావించెను. మనము ముందు
గానే వచ్చినచో రాక్షసులను మనమే చంపుదుము. రామలక్ష్మణులచే
రక్షింపఁబడుచు సముద్రము నవతల సుఖముగా యుద్ధము చేయుదుము"
ఇట్లు వేలకొలఁదిరాజు లివియు మఱికొన్నియునగు కథలు చెప్పుకొనుచు
సంతోషపూర్వకముగాఁ దమతమరాజ్యములనుగూర్చి పోయిరి. ముఖ్య
ములు, సంపన్నములు, ముదితములు, సమృద్ధధనధాన్యములు, పూర్ణ
ములు, వసుమంతములు నగు తమతమరాజ్యములలోఁ బ్రవేశించి వివిధ

మఱియు నెన్నియో మొసళ్ళచేతను భీకరాకారములగు చేపలచేతను బాధింపబడి. మఱియు నశ్వములు, మదపుటేనుఁగులు, ముఖ్యములగు వానరములను, దివ్యములగు నాభరణములను, మణులు, కుప్యములు, బంగడములు, దాసీజనము, అజావికము, గృహములు మొదలగువానిని కాను కగా సమర్పించిరి. అవియన్నియుఁ జూచిన భరతుఁడు లక్ష్మణుఁడు శత్రుఘ్నుఁడు తమపట్టణములోఁ బ్రవేశించిరి. కట్లు విప్పుకొనుటకై యొకానొక దినమున రామలక్ష్మణులలోఁ బ్రవేశించి తాము వెచ్చినవన్నియుఁ బ్రీతిపూర్వకముగా సమర్పించిరి. తమ్ములు వెచ్చియిచ్చినవానిఁ గన్నులారఁ జూచి సంతోషించుచుఁ దనకు జయమొసఁగుటకుఁ గారణభూతులగు సుగ్రీవాదివానరులకును, విభీషణాదిరాక్షసులకును గానుకగా నొసఁగెను. మహాబలులగు వానరరాజులు లవిపుచ్చుకొని యతిహర్షపూర్వకముగా భజించిరి. అపుడు దిక్పాలకులలోఁ బంధుఁడగు రాముఁడు హనుమంతుని, అంగదుని, కోఁతలపైఁ గూర్చుండఁబెట్టుకొని సుగ్రీవునితో నిట్లనియెను:

"సుగ్రీవా! అంగదుఁడు నీకుఁ గుమారుఁడు. హనుమంతుఁడు నీ మంత్రి. వీరు సహితమును గోపచుంబువారు; నాకును మేలుచేయు నాసక్తిగలవారు. నిన్నుఁబట్టి వీరెట్టిగౌరవమునకేని దగినవారు" అని చెప్పి మహాయశుండగు రాముఁడు తనదేహమునుండి నగలుతీసి యంగదునకును హనుమంతునకును దానే యలంకరించెను. తరువాత మహావీర్యులు, యూథపతులలో శ్రేష్ఠులునగు నీలుఁడు, నలుఁడు, కేసరి, కుముదుఁడు, గంధమాదనుఁడు, సుషేణుఁడు, పనసుఁడు, వీరుఁడు, మైందుఁడు, ద్వివిదుఁడు, జాంబవంతుఁడు, గవాక్షుఁడు, వినతుఁడు, ధూమ్రుఁడు, వలీముఖుఁడు, ప్రజంఘుఁడు, సంనాదుఁడు, సంవాదుఁడు, వకేముఖుఁడు, పధిముఖుఁడు, ఇంద్రజానుఁడు మొదలగువారిని ప్రేమపూర్వకముగాఁ జూచి రాముఁ డిట్లనియె: "వానరశ్రేష్ఠులారా! మీరందఱును స్నేహితులు, మీరే నాశరీరము. మీరు నాసోదరులు. మీరు నన్నట్టి చిక్కులలోనుండి యుద్ధరించితిరి. మీవంటిస్నేహితులు గలిగియుండుటచే సుగ్రీవుఁడు ధన్యుఁడు" అని చెప్పి వారికందఱికిని యథోచితముగా భూషణములు వస్త్రములు మొదలగునవియిచ్చి కౌఁగిలించుకొనెను. ఇట్లు వానరులందఱును రామునిచే గౌరవింపఁబడి యిచ్చుకు వచ్చినమచ్చున మంచి మంచి తేనెలు ద్రావుచు, మాంసములు దుంపలు పండ్లు దినుచు, నొక

మాసముదినములు నిమిషమాత్రముగాఁ గడపిరి. కామరూపులగు నా వానరులతోఁగూడి శ్రీరాముఁడును వినోదించుచుండెను. మఱియు వీర్యశాలులగు రాక్షసులు, మహాబలు లగు ఋక్షవరులును శ్రీరాముని సంతోషింపఁజేసిరి. ఇట్లు వారి కచ్చటనే చల్లఁగా రెండవనెలకూడఁ గడచినది. వానరులు రాక్షసులు నయోధ్యలో సర్వవిధములచేతను సంతోషించుచు రామునికి సంతోషమును గలిగించుచుఁ గాలము తెలియకుండ నుండిరి.

40-వ సర్గము

వానరరాక్షసుల వీడుకోలు

ఈరీతిగా ఋక్షవానరరాక్షసు లుండఁగా మహాతేజుం డగు రాముఁడు సుగ్రీవునితో నిట్లనియె: "సౌమ్యా! సురాసురులచే దురాధర్షమగు కిష్కింధకుఁ బొమ్ము. మంత్రులతోఁగూడి నిహతకంటక మగు రాజ్యమును పాలించుము. అంగదుని పరమప్రీతితోఁ జూచుకొమ్ము. హనుమంతుని, మహాబలుఁ డగు నలుని, మామగారగు సుషేణుని, వీరుఁడగు తారుని, బలవంతుఁడగు కుముదుని, దుర్ధర్షుఁడగు నీలుని, మహాబలుఁడగు శతబలిని, మైందద్వివిదులను, గజుని, గవయుని, గవాక్షుని, శరభుని, గంధమాదనుని, ఋషభుని, సువిక్రాంతుఁడగు జాంబవంతుని, మఱియు నానిమిత్తమై కష్టపడిన మహోత్సులగు నితరవానరులను, నీవు సదాప్రేమతోఁ జూచుచుండుము; వారికెప్పుడును నప్రియము చేయకుము. వీరెల్లను నాకోసము జీవితమును త్యజింప సిద్ధపడినవారు" అని చెప్పి మాటిమాటికిని సుగ్రీవుని గౌఁగిలించుకొని రాముఁడు తీయనిమాటలతో విభీషణుని జూచి యిట్లనియె: "విభీషణా! నీవు ధర్మముగా లంకను పాలించుము. నీవు ధర్మవు తెలిసినవాఁడవని నేనెఱుఁగుదును. పురమును, రాక్షసులను, అన్నయగు వైశ్రవణుని ధర్మబుద్ధిఁ జూచుచుండుము. రాజా! నీ వెప్పుడును ధర్మము దప్పి నడవకుము. బుద్ధిమంతులగు రాజులు శాశ్వతముగా భూమి ననుభవించుచుందురు. విభీషణా! నీవును సుగ్రీవుఁడును నిత్యమును నన్నుఁ దలంచుచుందురుగాక. నాయందుఁ బ్రేమ యుంచి విచారింపక సంతోషపూర్వకముగా లంకకుఁ బొమ్ము" అని చెప్పిన యారామునిమాటలు విని ఋక్షవానరరాక్షసులు మాటిమాటికిని రాముని సాధు

వాపమములచేఁ బ్రశంసించిరి. "రామా! నీయిష్టము, కర్తవ్యము చక్కఁ
బడ్డతెఱఁగయినది. స్నేయంభవప్రకటనలేనే నిత్యశుఁడవే నీకు మాఁపఁగ్యము దిక్కు
లిగాఁ గలదు." అని యిట్లు వానరులు రాక్షసులు కలుకుచుండఁగా
హనుమంతుఁడు సవినయముగా రావణునితో నిట్లనియెఁ: "రాజా! నా
స్నేహము నిత్యశుఁడు నీయందుండుటకుగాక. నీయందే తక్కఁ దక్కినచో
ట్లగు నాకు భక్తి యుండకుండుటకుగాక! ఈభూతలమందు నీకథ యెంత
వఱకుండునో అంతవఱకును నాశరీరమునందుఁ బ్రాణము లుండుటకుగాక!
రఘుకులవరా! నీచిత్రచరిత్రమును, నీకథలను నాకుచ్చరలు నిత్యమును
విరిపించుచుండుటకుగాక! బడబాగ్నికా! ఆది విసి వాడుమువ్వ మేఘమాలను
వలె నీయందలి చయిత్ర్యంశను బోఁగొట్టుకొండుటకుగాక" అని యిట్లు చెప్పి
చున్న హనుమంతునిజూచి రావణుఁడు సింహాసనమునుండి దిగి స్నేహము
మితిమీఱి హనుమంతుని కౌఁగిలించుకొని యిట్లనియెఁ: "కపిశ్రేష్ఠా! నీ
విప్రు డన్నట్లే యంతయుఁ బక్కాగ జరుగును. నీవన్నట్లు నాకథ భూలోక
మునఁ బన్నెండువేలవఱకు నిక్కైనయుఁ బ్రాణములును స్థిరముగా నుండును.
లోకము లున్నంతవఱకును నాకథ తప్పక యుండును. కపివరా! నీవు నా
విషయమై చేసిన యొక్కొక్కయుపకారమునకు నీకుఁ బ్రాణముల నర్పిం
చెదను. నరుఁడు ప్రత్యుపకారముల కాపదలు వచ్చినపుడు పాత్రమగు
చుండును" అని చెప్పి వెంటనే చంద్రకాంతిం దిరస్కరించు ముక్తాహార
మును దీసి హనుమంతునికంఠమునందుఁ వైచెను. ఆ హారము వక్షస్థలము
పై వెలుఁగుచుండఁగా హనుమంతుఁడు చంద్రునిచే నాక్రమింపఁబడిన
మేరుపర్వతశిఖరము ననుకరించియుండెను. ఇట్లు రాముఁడు చెప్పిన
మాటలు విని వానరులందఱును లేచి రామునిపాదములకు నమస్క
రించి తొలఁగిరి. రాముఁడపుడు సుగ్రీవుని విభీషణుని గౌఁగిలించుకొనెను.
అందఱును గన్నుల నీరు విడిచిరి. అందఱును రాముని విడువవలసివచ్చి
నందులకై విచారము నొందిరి. మఱియు నందఱును రోదన మారంభిం
చిరి. అందఱును రాముఁ డోదార్చి పంపెను. జీవుఁడు దేహమును విడువఁ
జాలక విడిచినట్లు రాముని విడిచి తమతమదేశములకు బయలుదేఱిరి.
తరువాత రాక్షసయుక్తవానరులు రఘువంశవర్ధనుఁడగు రామునికి నమ
స్కరించి రామవియోగమువలనఁ గలిగిన కన్నీటితో నిండిన నేత్రములు
గలవారై తమతమనివాసములకుఁ బ్రయాణము చేసిరి.

41-వ సర్గము

పుష్పకమును వడలుట

మహాబాహుండగు రాముఁ డిట్లు ఋక్షవానరరాక్షసులను బంపి తమ్ములతోఁగూడి సుఖియై సుఖముగా సంతోషించుచుండెను. తరువాత రాముఁ డపరాహ్ణసమయమునఁ దమ్ములతోఁగూడ నంతరిక్షమునుండి ఫలుకఁబడిన మధురమగు వాక్యమును వినెను: "సౌమ్యా! రామా! సౌమ్యమగు మొగముతో ననున్నుఁజూడుము. నేను బుష్పకమను విమాన మును. కుబేరునియొద్దనుండి వచ్చితిని. నీయాజ్ఞను శిరసావహించి కుబే రునియొద్దకుఁ బోతిని. ననున్నుఁజూచి యతఁ డిట్లనియె: 'ఓవిమానమా! మహాత్ముఁడును రాజేంద్రుఁడును నగు శ్రీరాముఁడు యుద్ధములో రాక్షస రాజగు రావణుని జంపి నిన్నుఁ గైకొనెను. ఆరావణుఁడు పుత్రపౌత్ర సమేతముగాఁ జచ్చుట నాకెంతయు సంతోషకరము. పరమాత్మస్వరూపుఁ డగు రాముఁడు నిన్ను లంకలో జయించి తెచ్చుకొన్నవాఁడు గావున నీ వాహనభావునినే మోయుచుండుము. నేను నీకాజ్ఞాపించుచున్నాను. నాకిదియే ముఖ్యమైన కోరిక. కావున నిర్విచారముగాఁబోయి యాయ నకు వాహనమవైయుండుము' అని చెప్పిన కుబేరుని యాజ్ఞాప్రకారము నీయొద్దకు వచ్చితిని. కావున నిరనుమానముగా రామా! నన్నంగీకరిం పుము. కుబేరునియాజ్ఞవలన సర్వభూతములకును గనుపడకుండ నీ. యాజ్ఞను బరిపాలించుచుఁ దిరుగుచుండెదను" అని యిట్లు పుష్పకవిమా నము విన్నవించినతోడనే తిరిగివచ్చిన యావిమానమును జూచి రాముఁ డిట్లనియె: "విమానవరమా! పుష్పకమా! అక్లేశని నీకు స్వాగతము. కుబేరుఁ డంగీకరించెనని చెప్పితివి గనుక నిఁక నాయం దేవిధమైనదోష మును నుండదు" అని చెప్పి లాజలు పుష్పములు మొదలగువానిచేఁ బూజించి పరిమళించుధూపములు వేసి "యిచ్చకు వచ్చినచోటికిఁ బోయి నేను స్మరించినతోడనే నాయొద్దకు వచ్చుచుండు"మని విమానమున కాజ్ఞాపించి మరల నిట్లనియె: "ఓవిమానమా! సిద్ధులగతికి భంగము కలుగఁజేసి వారికి దుఃఖమును గలిగింపకుము. యథేష్టముగాఁ దిరుగు చుండు నీకెందును బ్రతిఘాతము కలుగకుండునుగాక" అనఁగానే యా విమాన"మక్లే"యని రామునిచేఁ బూజింపఁబడి విడువఁబడినదై తన

యిచ్చుకు వచ్చిన మిమ్మల్ను బోయలకి. ప్రాణాధికులకేకుండ వివరాలను వృత్తాంతమంతా విని రాముడు పరితాపించి "అన్నా! మనకేపాపమెఱుగని వారు. వానాకాలం ప్రారంభమగు నీవు వీరి వదిలిపెట్టుటకంటే నడవీమునులకుం బుత్రులవలె పోషించుటయే మేలు. పొమ్మనుటకు మోగమ్మదమును లేదు. ఫలపుష్పములు గలవు. మృగములుగాని జంతువులుగాని మృత్యువ్యాపించునని భయము లేదు. క్రొత్త నివాసమగుట గలవా లేదయి. మహర్షులందఱుం వసియించుటకుం గొంతదూరమున నున్నది. మనకుం బ్రయోజనం వర్తించు చున్నాడిదం. మన్మథా! అమ్మకతమును మంచి దొరుకున్నది. వానాకాలపుష్పములు, ఫలములు, సుఖకరమగు నీరములును నై యేపుచున్నవి. పాపలు, జానపదులు తేజరిల్లుగా నిర్వహించే మాకెప్పుడును సంతోషముగాక యని మాటిమాటికిని జెప్పుచున్నాడు" అని యిట్లు మధురమంగా జెప్పిన భక్తోచితమాటలు విని రాముడు పరిత్యక్తసంతోషమును బొందెను.

42-వ సర్గము

సీతారాముల వనవిహారము

తదనంతర రాముడు హేమపుష్పచిత్రితమగు పుష్పకవిమానమును విడిచి యపుడు మహోకవనములోఁ బ్రవేశించెను. ఆవనము చందనవృక్షములు, అగురువృక్షములు, చూతవృక్షములు, ఉన్నతములగు కాలేయకివములు, దేవదారువనములు వెయ్యడుగువానిచే సంతటను శోభితమై యున్నది. మహోదయ జంబకములు, అశోకములు, పున్నాగములు, ఇప్పలు, పనసములు, అసనములు, పొగలేని యగ్నివలెఁ బ్రకాశించు పారిజాతములు, లోధ్రములు, నీపములు, అర్జునములు, నాగములు, సప్తపర్ణములు, అతిముక్తకములు, మందారములు, కదళీలు, పొదరిండ్లు, లతాజాలములు, ప్రియంగువులు, కదంబములు, వకుళములు, జంబూషండములు, దాడిమములు, కోవిదారములు మొదలగు వృక్షావళిచే నెంతయు వింతసంతసమును గలిగించుచుండెను. సర్వకాలసర్వావస్థలయందును రమ్యములగు పుష్పములచేత మనోహరములగుచున్నవియు, ఫలవంతములును, దివ్యగంధరసోపేతములును, తరుణాంకురపల్లవములును, శిల్పులచే గల్పితము

లును, నత్యంతము సొగసైన పల్లవములు పుష్పములు గలిగి మదించిన తుమ్మెదలచే నొప్పుచునుండు నానావిధములైన వృక్షములచేతను కోకిలములు భృంగరాజములు నానావర్ణములగు పక్షులు మొదలగువానిచే నొప్పారుచుండుననియు, వంకలకొలది చిత్రములు గలదియు నై యీవనము ప్రకాశించుచుండును. మఱియును సంపు బంగారువన్నెగలదియు, నగ్నిశిఖవంటి కాంతిగలదియు సీతాంజనసమానములు నగు వృక్షములు గలవు. ప్రతివృక్షమునందును పరిమళించు పుష్పములు గలవు. అనేక విధములైన మణుగులు తీయని నీటితో నిండారియుండును. ఆదేరిక్షలకు మాణిక్యములచే సోపానము లేర్పఱుపఁబడియున్నవి. అచ్చటిచ్చట స్ఫటికపురాళ్లచేఁ గట్టఁబడిన యరుగులు గలవు. ఆదేరిక్షాజలములలో వికసించిన పద్మములున్నవి. చక్రవాళపంక్తులు నిండియుండును. మఱియు దాత్యూహములు చిలుకలు ఘోషించుచుండును. హంసలు సారసపక్షులు ధ్వనిచేయుచుండును. వానితీరములయందు పూచినచెట్లు గలవు. వివిధాకారములగు ప్రాకారములును వైడూర్యమణులతోఁగట్టిన తిన్నెలును గలవు. వేయేల! ఆయుద్యానము దేవేంద్రునినందనవనమును, కుబేరునిచైత్రరథమును మించియున్నది. రామునియుద్యానముగదా! అది. ఎటులుండిన దన్నను నాశ్చర్యమేమియుండును? బహ్వాసనములు గల గృహములతో నొప్పుచు లతాగృహములతో నిండి సర్వసమృద్ధమైన యాయశోకవనములోఁ బ్రవేశించి శ్రీరాముఁడు పుష్పవిభూషితమై శుభాకారమయిన యాసనమునందుఁ గూర్చుండెను. ప్రక్కనే సీతాదేవిని చేయిపట్టుకొని కూర్చుండఁబెట్టుకొనెను. ఆమెచే శుచియగు మైరేయకమను మద్యమును శచిచే నింద్రుఁడమృతమును త్రాగించినట్లు త్రాగించెను. బాగుగా వండఁబడిన మాంసములు వివిధములైన ఫలములు తెచ్చి కింకరులు సీతారాములసన్నిధి నుంచిరి. నృత్తగీతవిశారదలగు బాలికలు రూపవతులగు యువతులు త్రాగి యొడలుమఱచి రామునిసన్నిధి నాడుచుండిరి. ఇట్లు రాముఁడు నిత్యమును భూషితుఁడై మనోభిరామలగు నారామములను సంతోషింపఁజేయుచుండెను. శ్రీరాముఁడు తేజోవంతుఁడై మరుంధతితోఁగూడిన వసిష్ఠమహాముని వలె సీతాదేవితోఁ గూర్చుండి యొప్పారుచుండెను. సుఖసుతోషమయగు సీతను బ్రతిదినమును రాముఁడు సంతోషపూర్వకముగా రమింపఁజేయుచుండెను. ఈప్రకారముగా నాయశోక

వనమునలో సీతాదానమును విహరింపుచుండుటకై భూదానమును భోగాభ్యర్థనకై చెలికాలు మతిక్రమించిరని. మఱుక్షత్రుకు సీతాదానమునకు బదులు వేఱొండు వస్తువులు లభ్యమగుటకై వీరు కాలము గడపిరి. భద్రాక్షుడొగు మాయుడు వీరి కాలయాపనమును గమనించి తనకు లభ్యమగు సీతాదానమును పొందుటకొఱకు ఈ కపటోపాయమును కల్పించి యమ్మహీపతి వద్దకు వచ్చి యాచించుటకొఱకు వచ్చి యుండెను. కలాన్నాణారమనిర్వర్తనమునకు తగినయొడికము లభ్యమగుటకు సమీపమున భూమిని జూచి రాముడు సీతతోడిచి స్వస్థలి చేయుచుండెనని. మఱుదినము భద్రాక్షుడొగు సీతను జూచి రాముడు పిల్లనిదొ: "జాణ! నీయుం బిఱ్ఱపు గొప్పలకొనాయుడ ఒగ పడుచుచున్నది. నీకిష్టమైన కానుకలు. వీరిచేతయకుండినొవో చెప్పుము" అని రాముడనుమాటలు విని చిఱునగవుతో సీత రాముని చూచి యిట్లనియె: "రాఘవా! పుణ్యపుణ్యములగు తపోవనములు చూడఁ గోరిక పుట్టుచున్నది. గంగాతీరమునందలి ఋషుల యాశ్రమములు చూచి యచ్చటి వృక్షమూలఫలములయందు విహరింప నిచ్ఛ గలిగినది. నాథా! ఒకదినమైనను వప్పుక కందమూలఫలాశనులగు మునుల తపోవనములలో నుండి రావలయునఁట కోరికతప్ప వేఱొకోరిక లే"దనుచు సీతమాటలు విని యమ్మహీపతికుమారుఁడగు రాముఁడు "డబ్బు నమ్ముకొని యుండుము. వేపు తప్పక వెళ్లఁగలవు" అని జనక రాజాత్మజ యగు సీత తోఁజెప్పి స్నేహితులతోఁగూడి మధ్యాహ్నాంతరమునుండి బయటికి వచ్చెను.

43-వ సర్గము

పాపులమాటలు భద్రుఁడు చెప్పుట

రాముఁడొకచోఁ గూర్చుండియుండఁగాఁ బండితులును, అనేకము లగు కథ లెఱిఁగినవారును, ఈర్ష్యము చెప్పువారును నగువిజయుఁడు, మధుమత్తుఁడు, కాశ్యపుఁడు, పింగళుఁడు, కుటుఁడు, సురాజుఁడు, శాలి యుఁడు, భద్రుఁడు, దంతవక్త్రుఁడు, సుమాగధుఁడు ననువారు పరిహాస

సమన్వితములైన యనేకకథలు చెప్పుచుండిరి. తరువాత రాముఁ డొకా
నొకకథ చెప్పుచుండఁగా నిట్లనియెఁ: "భద్రా! పట్టణమందును పల్లెలయం
దును నావిషయమై యేమిచెప్పుకొనుచున్నారు? సీతనుగూఱించి యేమి
యనుకొనుచున్నారు? భరతుని, లక్ష్మణుని, శత్రుఘ్నుని, కైకేయిని, మా
మకుత్స్థను, సుమిత్రను నుద్దేశించి యేమేమి చెప్పుకొనుచుందురు? శ్రేష్ఠ
మగు రాజ్యమంటలి రాజులు పాలింపవలసి యుండుటనే యుందురుగదా!"
అని రాముఁ డడుగఁగాఁ, భద్రుఁ డనువాఁడు చేతులు జోడించుకొని
యిట్లనియెఁ: "దేవా! పురవాసులు చెప్పుకొనుకథ లనేకములున్నవి. అవి
యన్నియు మంచివే. రావణునిజంపి సంపాదించిన జయమునుగూర్చి మన
పట్టణం బనేకవిధములుగాఁ బౌరులు చెప్పుకొనుచున్నారు" అని
భద్రుఁ డనఁగానే, రాముఁ డిట్లనియెఁ: "భద్రా! ఉన్నది యున్నట్లు సత్యా
మును జెప్పుము. మంచిమాటలుగాని చెడ్డమాటలుగాని దాచకచెప్పుము.
అవి విని యటుపైని మంచిపనులు చేయుచుఁ జెడుపనులు మాను
కొందును. నీమనసులో నుంతయు భయపడక విన్నవి విన్నయట్లు
చెప్పుము. ఆంపటను పుణ్యాత్ములే యుండరు. జనపదములయందుఁ
బాపాత్ములును నుందురు" అని రాముఁడు నొక్కియడుగఁగాఁ, వాఁడు
సావధానముగాఁ జేతులు జోడించుకొని యిట్లనియెఁ: "రాజేంద్రా! ఆటు
లేని వినుము. చత్వరములయందును, ఆపణములయందును, రథ్యల
యందును, వనములయందును, ఉపవనములయందును బౌరులు చెప్పు
కొనుచుండునవి యేమనఁగా:—"రాముఁడు దుష్కరమైన కార్యములు
చేసెను. దేవదానవులకుఁగూడ దుష్కరమైన సేతువును సముద్రములోఁ
గట్టించెను. ఇదివఱకు విన్నదియుఁ గన్నదియుఁ గాదు. దురాధర్షుఁడగు
రావణుని పుత్రపౌత్రాదులతోఁ జంపెను! ఋక్షవానరరాక్షసులను
స్వాధీనము చేసికొన్నాఁడు. రావణుని యుద్ధములోఁ జంపి తనపౌరుష
మును వెనుకనుంచుకొని సీతనుదోడ్కొని మరల నింటికి వచ్చినాఁడు.
రామునిహృదయములో సీతాసంభోగమువలనఁ గలిగిన సుఖమెట్టిదో
తెలియదుగాని, పూర్వము రావణుఁడు బలాత్కారముగాఁ దనతొడపైఁ
గూర్చుండఁబెట్టుకొని లంకకుఁ దీసికొనిపోయి యశోకవనములో నుంచిన
సీతను మరలఁ దెచ్చుకొన్నాఁడు. రామునకు మంచి చెడ్డ తెలియకపోయి
నది. ఇటుపైని మాభార్యలవిషయమున నేమిజరిగినను మేముగూడ

భక్షింపక లేపకుగదా! వీనిని? నాచెప్పు వధించిన బ్రజల క్షేమకరా! నీవు వలదనియందువా" అని యాశ్చర్యపోగా రాముడు లక్ష్మణుతోడనిట్లనియె. "ఓ లక్ష్మణా! ఈ రాక్షసుడు జనులు గుంపుగానే యిటవచ్చుచున్నాడు. వీనిని చెప్పనక్కరలేదు" అని చెప్పక ఫలమూలములు తిని, రాత్రియందు కుక్షిలో నీరు లేనివస్తువు నిచ్చారించుచు మిత్రులకరకొలాహలము యిచ్చుచుండగా తీయటి రాత్రి గడిపి వేకువనగా "బ్రహ్మ. నిస్సంశయమే" అని. అనంతరం శౌచాదులు చెల్లించి చెప్పినట్లుండుటం చేసి శత్రుసూదనుడగు రాముడు మంత్రులు చెలికాండ్రకు వారివారియిష్టానికి బోధ గావించుచుండెను.

ఏకాన్న పంచాశ సర్గము

రాముడు తమ్ముల రావించుట

ఇట్లు బ్రహ్మరాముడు నిశ్చలవ్యవసాయుడై వెడలి వచ్చుచున్న వ్యాకపాల సందర్శనాది "ప్రియమయినా కటవలసినట్టి లక్షణాది దోషమెరుగు. మజ్జీవము కంటెను భరతుడు శత్రుఘ్నుడు లేకుండ రాజ్యసుఖమనుభవింపరు" అని నిశ్చయించుకొని భరతుని రాజ్యాభిషేకమునకు వలసిన సామగ్రి సమకూర్చుమని యన్నవద్దకు లక్ష్మణుని పంపెను. లక్ష్మణుడు రాముని యాజ్ఞను విని మంచిదే యని వెంటనే యతివేగముగా నన్నయొద్దకు వచ్చెను. లక్ష్మణుడు బయలుదేఱుగానే వ్యాకపాలుడు భరతునిఁజూచి నమస్కరించి యన్న యాజ్ఞను వినిపించెను. భరతుడు ఆన్న శాసనమును విని వెంటనే యాసనమునుండి దిగి కాలినడకనే యన్నవద్దకు బయలుదేఱెను. భరతుడు బయలుదేఱుగానే వ్యాకపాలుడు వేగముగా శత్రుఘ్నునియింటికిఁబోయి యాతనితోడ నిట్లనియె: "శత్రుఘ్నా! లెమ్ము రమ్ము. రాజు నిన్నుఁజూడఁగోరెను. ఇపుడఅకే లక్ష్మణుడును భరతుడును వెళ్లియున్నారు" అని చెప్పఁగానే, శత్రుఘ్నుఁడు ఆసనము విడిచి యచ్చటనే నమస్కరించి యన్న యున్న చోటికిఁ బయనమాయెను. వ్యాకపాలుడు రాముని నివేదించి ముగ్గురును వచ్చియున్నారని మనవి చేసెను. తమ్ములరాక విని రాముడు చింతాకులితమనస్కుఁడై నిశ్వసించుకొని దీనమైన మనస్సుగలవాఁడై వ్యాకపాలునితో నిట్లనియె: "నీవు శీఘ్రముగాఁ దమ్ములను లోపలకు రమ్మనుము. నా ప్రాణములు, జీవనము వీరియం

మన్నన" అనగానే, వాల్మీకిమహర్షి లక్ష్మణాదులను లోపలకుఁ బ్రవే శింపఁజేసెను. ఇట్లు వా డాహ్వానించినతోడనే శత్రుపక్షస్థాపకులగువారు ముగ్గురును వినయవిధేయతలు జోడింపుకొని సావధానముగా వర్గ మొకపక్షమై. పక్షి చూచుటకుఁ గామునిముఖము గాహ్వాగ్రస్థమగు చందమువలెను, బాధాగ్రస్తుఁడగు మానవునివలెను గాంతిహీనమ్మై యగ పడియెను. ధీమంతుఁడగు గామునిముఖము కన్నులకుండి నీరు వచ్చుచున్న పగిదిని మంచుతోఁ బడిన పద్మమువలె శోభాహీనముగాఁ గన్పట్టినది. అప్పుడు వారు ముగ్గురును త్వరితముగా రామునిపాదములకు నమస్క రించి పక్షిని నిలువఁబడిరి. రాముఁడు కన్నులనీరు గార్చుచుఁ బమ్ములను గాఁగిలించుకొని మెత్తని యూహనములయందుఁ గూర్చుండుఁడని నియోగించి యిట్లనియెఁ: "తక్ములారా! మీరు నాసర్వస్వము. మీరు నాప్రాణము. మీచేతను సీయఁబడిన రాజ్యమును నేను బాలించుచున్నాను. మీరు శాస్త్రములన్నియుఁ జదువఁబడిరి. బుద్ధిమంతులరు. ఇపుడు మీరందఱు సు గలిసి నాకొకకార్యము సంపాదింపవలసియున్నది" అని రాముఁడు చెప్పఁగా, సావధానమనస్కులయ్యుఁ గొగిలిన చిత్తములుగలవారై "రా జేంద్రుని చెప్పఁబోవ్రనొక్కో" అనుకొనిరి.

45-వ సర్గము

సీత నడవిలో విడువఁబడుట

ఇట్లు వారు ముగ్గురును దీనచిత్తులై కూర్చున్నపిదప రాముఁడు నో రెండిపోవ్రచుండఁగా నిట్లనియెఁ: "మీరందఱును వినుఁడు. మీకు మే లగుఁగాక. మనస్సున్యథాగా నుంచకుఁడు. సీతవిషయమ్మై నాకుఁ బౌరుల వలనను జానపదులవలనను గలిగిన యపవాదము సహింపరానిది. అది మిగుల నసహ్యకరమ్మై మర్మములను గోయుచున్నది. నేను మహోత్తులగు నిక్ష్వాకువంశమువారి కులమునఁ బుట్టితిని. సీతయు మహోత్తులగు జనక వంశపువారి సత్కులమునఁ బుట్టినది. మేము దండకలో నుండఁగా రా వణుఁడు మేము లేనిసమయము చూచి సీత నపహరించెనుగదా! వానిఁ నేనుఁ జంపితిని. తరువాత 'నే నీసీతను మరల నెట్లుకైకొని పట్టణము లోనికిఁ దీసికొని రావచ్చును' అని నాకచ్చటనే బుద్ధియందుఁ దోఁచినది నమ్మికతోఁ గాకై సీత యగ్నిలోఁ బ్రవేశించినది. లక్ష్మణా! యిదియంతయు

నీకుఁ బ్రత్యక్షమైనసంగతియేకదా! దేవతలు, అగ్ని దేవుఁడు, ఆకాశగోచరుఁడై వాయుదేవుఁడు 'సీత నిర్దోషురాలు' అనిచెప్పిరి. దేవతలసన్నిధిలోఁ జంద్రసూర్యులు, ఋషులు మొదలగువారు 'సీత నిర్దోషురాలు' అని చెప్పిరి. ఈరీతిగా సీతను శుద్ధచరిత్రాచారముగాఁ జెప్పినకివఁ మహోం ద్రుఁడు లంకాద్వీపములో సీతను నాచేతి కప్పగించెను. సీత పరిశుద్ధురాలని నాయంతరాత్మగూడ నంగీకరించినది. తదువాత నట్టిసీతను దోషంకోని యయోధ్యకు వచ్చితిని. ఈలోకాపవాదము ప్రస్తుతము లోకమంతను వ్యాపించి నాహృదయమునకు మిక్కిలి శోకమును గలిగించుచున్నది. ఎవరికైనను లోకములో నెంతటి కపకీర్తి వ్యవహరింపఁబడుచుండునో వారంతటికిను నరకకూపమునఁ గూలియుండును. దేవత లపకీర్తిని నిందించి కీర్తిని గొనియాడుచుందురు. మహాత్ములగువారందఱును గీర్తికై పాటు పడుచుందురు. నేనపవాదకు భయపడి నాజీవితమునుగాని, మిమ్ములను గాని విడుచుటకు సిద్ధమెయుండువాఁడను. అట్టిసంగతిలో జనకరాజు కూఁతురగు సీతను విడుచుటయన నెంత? కావున మీరు శోకసముద్రము లో మునిఁగియున్న కన్నుఁ జూపుఁడు. ఇంతకంటె నధికమైన దుఃఖము నాకు వేఱొకఁడుండునా? తమ్ముఁడా! లక్ష్మణా! నీవు వేపుప్రభాతమున సుమంత్రుఁడు సారథిగాఁగల రథమునై సీతను గూర్చుండఁబెట్టి యడవి లో విడిచిరమ్ము. గంగయవతలియొడ్డున వాల్మీకిభగవానుని దివ్యమయిన యాశ్రమముగలదుగదా! అది తమసాతీరము నాశ్రయించియున్నది. నీ వావిజనమైన యడవిలో సీతనువిడిచి వెంటనేరమ్ము. నేను జెప్పినమాట తప్పకుము. నీవిపుడు సీతవిషయమై యేమి చేయుఁడో జెప్పరాకుము. ఇదు విషయమై యాలోచింపక వేగముగాఁ జేసిరమ్ము; ఇందుఁకు నీవు మాఱు వల్కితిమేని నీయందు నాకుఁ జాలఁ గోపమువచ్చును. మీముగ్గురిలో నెవరు ప్రతిచెప్పినను నాత్రోడు. నేను జెప్పినమాటనుమీఱి యసునయ పూర్వకముగా నెవరేమిచెప్పినను వారు నాకుఁ బరమశత్రులుగా భావింపఁబడుదురు. నాయభీష్టమునకు విఘాతముచేయఁదగదు. మీరు నా యాజ్ఞయందున్న వారలైనచో నామాటను మన్నింపుఁడు. ఇక్కడనుండి నేఁడే సీతను దీసికొని పోవునది. నామాట చెల్లించి రావలెను. సీత పూర్వము గంగాతీరమంచలి మున్యాశ్రమములను జూడఁగోరియున్నది. దానికోరికయుఁ బూర్తిపఱచినట్లగును" అని చెప్పి రాముఁడు కన్నీటితోఁ

గప్పఁబడిన పృష్ఠిగలవాఁడై తమ్ములు పరివారించియుండఁగా శోకసంతప్త హృదయుఁడై యేడ్చుఁగువలె నిట్టనిశ్వాసములు విడుచుచు నంతఃపురములోఁ బ్రవేశించెను.

46-వ సర్గము

లక్ష్మణుఁడు సీత నడవికిఁ గొంపోవుట

తరువాత రాత్రి తెల్లవాఱుజామునకోడనే దీనచేతనుఁడగు లక్ష్మణుఁడు నోరెండిపోవుచుండఁగా సుమంత్రుని బిలిచి యిట్లనియె: "సుమంత్రా! శీఘ్రముఁగా రథమునకు గుఱ్ఱములను గట్టుము. రాజభవనమునుండి తెచ్చి సీతనిమిత్తమై మంచిమెత్తని యాసనము వేయుము. సీతను రామాజ్ఞప్రకారము పుణ్యాత్ములగు మునులయాశ్రమమునకు నేను దీసికొనివెళ్లవలయును. వేగముగా రథము దెమ్ము" అను లక్ష్మణునిమాటలువిని సుమంత్రుఁడు "ఉత్తమే" యని మంచిగుఱ్ఱములను బూన్చినరథమును దెచ్చెను. దానిలో సుఖముగాఁ బరుండుటకుఁ దగినశయ్య సిద్ధముచేయఁబడియుండెను. అట్టి రథమును దెచ్చి మిత్రులమానమును వృద్ధినొందించు లక్ష్మణునిజూచి సుమంత్రుఁడిట్లనియె: "ప్రభూ! రథముఁ దెచ్చితిని. చేయఁదగినపని చేయుఁడు" అను సుమంత్రునిమాటలు విని లక్ష్మణుఁడు రాజగృహము లోనికిఁబోయి సీతాదేవితో నిట్లనియె: "అమ్మా! నీవు ప్రభువుతో నాశ్రమములు చూడఁగోరి చెప్పితివఁట. రాజుగారియాజ్ఞ యయినది. కావున నిపుడే బయలుదేఱి గంగాతీరమునందలి మునీశ్వరులపుణ్యాశ్రమములను జూచివత్తువుగాక! నేనును మాయన్న యాజ్ఞను శిరసావహించి నీవెంట వచ్చుచున్నాను. మునిసేవితములగు నరణ్యములయందు విహరించిన దానవు కాఁగలవు." మహోత్సుఁడగు లక్ష్మణుఁ డిట్లు చెప్పఁగానే చాల సంతోషించి ప్రయాణమున కిష్టపడెను. మిక్కిలి విలువగల వస్త్రములను వివిధములగు రత్నములను గ్రహించి గమనమున కుపక్రమించినది. ఈ వస్త్రములు, మణులు, ధనము, ఆభరణములు నేను మునిభార్యల కిచ్చెద ననుకొన్నది. లక్ష్మణుఁడు మంచిదే యని సీతను రథమెక్కించి రామాజ్ఞను స్మరించుచు నతివేగముగా రథమును నడిపింపఁజేసెను.

అపుడు సీత లక్ష్మణునితో నిట్లనియె: "రఘునందనా! లక్ష్మణా! అనేకములగు నశుభము లగపడుచున్నవి. నాకుడికి న్నదరుచున్నది.

దేహము కంపించుచున్నది. ఏమోకాని లక్ష్మణా! నాహృదయ మస్వస్థ ముగా నున్నట్లు తోఁచుచున్నది. మిక్కిలి యదాతున్యక్యము గలుగు చున్నది. అపైర్య మెక్కువయగుచున్నది. పృథులోచనా! నాకంటికిఁ బృథివియంతయు శూన్యముగా నగపడుచున్నది. భ్రాతృవత్సలా! మీ యన్నకు క్షేమముగా నుండునుగదా! వీరా! మాయత్తల కంవజనకును నిర్విశేషముగా క్షేమముగా నుండునుగదా! పుత్రమండు జనపదముల యందుఁ బ్రాణులకుఁ గుశలమే యగునుగదా!" అని సీత చేతులు జోడించుకొని దేవతలను వేఁడుకొనెను. లక్ష్మణుఁ డామాటలుకులను విని సీతకు నమస్కరించి మనస్సున బెగడొందుచుండ్రై సంతోషించుచున్న వానివలె "నంతయు క్షేమమే"యని బదులుచెప్పెను. తదనంతర గోమతీ తీరమునందు వాసమేర్పఱుచుకొని యారాత్రి యచ్చట నివసించి ప్రభా తమునందులేచి లక్ష్మణుఁడు సూతునితో నిట్లనియెఁ: "సూతా! వేగముగా రథమును సిద్ధము చేయుము. ఇపుడే గంగాజలమును శీఘ్రుఁడు పర్వతము నందువలె శీఘ్రసా నహించెదను." అపుడు సూతుఁడు మనోవేగము గల గుఱ్ఱములకు బూన్చి చేతులు జోడించుకొని యదాకోహించుమని సీతతోఁ జెప్పెను. ఆమె సూతుఁడు చెప్పఁగనే మంచిదే యని రథమెక్కెను. తదు వాత లక్ష్మణుఁడును సారథియునెక్కిరి. అర్ధదివసము గడచునప్పటికి వారు గంగాతీరము చేరిరి. అట్టిగంగనుజూచి లక్ష్మణుఁడు దీనుఁడై యెలుఁగెత్తి యేడ్చెను. లక్ష్మణుఁ డట్లు రోదనము చేయుచుండుట చూచి ధర్మాత్మురా లగు సీత యిట్లనియెఁ: "లక్ష్మణా! ఏమియిది? యిట్లేడ్చుచున్నావేల? జాహ్నవీతీరమునకు రావలయునని నేను జిరకాలముండి కోరుచుంటిని. ఇన్నాళ్లకు నాకోరిక తీరినది. నేను సంతోషముగా నుండవలసిన సమయ మున నీవేడ్చి నాకు దుఃఖమును గలిగించెదవేల? ఇదిమేలా? పురుషశ్రేష్ఠా! నీవు నిత్యమును రామునిపార్శ్వమునందే యుండెదవు. ఒక్కనాఁడాయ నకు దూరమైనంతమాత్రమునకే యిట్లేడ్చువఁబలయునా? లక్ష్మణా! మీ యన్న నాకుమాత్రము ప్రాణములకంటె నెక్కువగా నుండుటలేదా? నేను నీవలెనే దుఃఖించుచున్నానా? నీ వీలాగు పామరులవలె దుఃఖింపఁ దగునా? నన్ను గంగదాఁటించి తాపసులను జూపించుము. తరువాత మునులకు మునిభార్యలకు. వస్త్రములు ఆభరణములు మొదలగునవి యిచ్చెదను. మునులకు యథాశాస్త్రముగా నభివాదన మాచరించి

యచ్చట నొకరాత్రి నివసించి మఱల నయోధ్యకుఁబోవుదము. పద్మపత్ర
తుండమును, సింహోరస్కుఁడును, కృష్ణోపవీతుఁడును నగు శ్రీరామునిఁజూచు
టకై నామనసుగూడఁ బ్రోత్సహించుచున్నది" అని చెప్పిన సీతమాటలు విని
కన్నులు తుడుచుకొని లక్ష్మణుఁడు నావికులను రావించెను. వారందఱు
నిదిగో నావ సిద్ధముగా నున్నదని చేతులు జోడించుకొని విన్నవించిరి
లక్ష్మణుఁడు గంగను బాటు సిచ్ఛయించి నావ నెక్కెను. క్రమముగ
లక్ష్మణుఁడు సాకథానముగా నావను పరతీరమునకుఁ జేర్పించెను.

47-ఏ సర్గము

సీతతో రాముఁడిచ్చిన కెల్పుట

తదనంతరము లక్ష్మణుఁడు సుపుష్పితవృక్షములను నిపాదులదియు నగు నావ
యందు ముందుగా సీతను గూర్చుండఁజేసి తానును నావలోఁ గూర్చుం
డెను. తాను వచ్చువఱకును సుమంత్రుని గంగాతీరమున నుండుమనెను.
లక్ష్మణుఁడు శోకసంతప్తుఁడై నావికుని నావ నడపుమనెను. తరువాత
నావలియొడ్డుచేరి కన్నుల నీరు వెచ్చుకొనుచుఁ జేతులు జోడించుకొని
సీతతో నిట్లనియెను: "లక్ష్మణా! సీతా. ధీమంతుఁడగు మాయన్న నాహృద
యమునందు గొప్పశల్యము నుంచెను. వైదేహీ! అతఁడు లోకముచే
నిందితుఁడైయున్నాఁడు. ఇపుడు నాకు మరణమే మేలు. మృత్యువుకంటె
నాకుఁ గావలసినదిలేదు. నేనిట్టి లోకనిందితమైన కృత్యమునందు నియో
గింపఁబడితిని. ఇది నాకుఁ దగదు. శోభనురాలా! నాయందు దయయుం
చుము. నాయందుఁ బాప మాలోచింపకుము" అని యేడ్చుచు లక్ష్మ
ణుఁడు చేతులు జోడించుకొని క్రిందఁ బడిపోయెను. ఏడ్చుచున్న వాఁ
డును, చేతులు జోడించుకొన్న వాఁడును, తనకు మృత్యువు వచ్చిన
బాగుగ నుండునని కోరుచున్న వాఁడును నగు లక్ష్మణునిఁజూచి సీత మిగుల
వెగ్గిలినమనసు గలదియై యిట్లనియె: "లక్ష్మణా! లక్ష్మణా! నీవన్న
మాటలకు నాకర్థము గాలేదు. స్పష్టముగాఁ జెప్పుము. నీవు నెమ్మదిగా
నున్నట్లు కనుపడవు. రాజుగారికి క్షేమమేకదా! నీమనసులోని సంతాప
మునకుఁ గారణము చెప్పవేని మాయన్నతోడు! నేను నీ కాజ్ఞాపించు
చున్నాను. నాసన్నిధియం దున్నదున్నట్లు చెప్పుము" అని యిట్లు సీత
ప్రశ్నింపఁగా లక్ష్మణుఁడు దీనచిత్తుఁడై శిరస్సు వంచుకొని గద్గదస్వర

ముతో నిట్లనియెఁ: "లక్ష్మణా! జానకి! పరిపక్వమైన సీతాఫలమువలె సుడాపుణ్యమైన లోకాపవాదమును వీరి మాయన్న ఎరిగియుండియు నీ కాలో నివేదించి లోపలికిఁబోయెను. దేవీ! నే నానిందావాక్యములు నీకొనియాడి సుచ్ఛరింపఁజాలను. వానినన్నిటికి మూలము నీవై కొంతమందిని వెనుక సుంచుకొని హృదయమున నుంచుకొన్నాఁడను. అట్టి నిన్ను మా యన్న విడిచెను. నీవు నిర్దోషురాలవని యాయనకేమో కాక నేనుగూడ నెఱుఁగుదును. అయినను లోకాపవాదమునకు భయపడి యట్లు చేసెను. నీ వన్యథాగా గ్రహింపకుము. ఈపుణ్యాశ్రమములలో నన్ను విడిచి నేను మఱలఁ బురికిఁ బోవలదయ్యా. అట్లు రాజాజ్ఞాపరాజ్ఞులైనచో, నీ కిటులే డౌహృదమునగాఁ గోరియుండుటకుఁ! కావున నిటనో గంగాతీరమునలి బుషుల యాశ్రమము. అక్కడ! నీ పుణ్యమైనట్టి వసుధయందైనచోటనుగాని గనుక మనసులో విచారింపకుము. మహాపుణ్యుఁడగు దశరథమహారాజునకు పాల్కీకిమునిపుంగవుఁడు మిక్కిలి స్నేహితుఁడు. మంచికీర్తిమంతుఁడు. అయినఁబోవచ్చునయి నాశ్రయించి సుఖముగా నుండుము. జానకీ! ఉపవాస పరాయణురాలవై యేకాగ్రచిత్తముతో నిచట నుండుము. పాపభీతిని మవలంబించి పదా రామునిఁ హృదయమునం దుంచుకొనుము. అట్లు చేసితివేని దేవీ! నీకెక్కువగా శ్రేయస్సు ప్రాప్తించును.

45-వ సర్గము

సీత చింతించుట

లక్ష్మణుఁడు చెప్పిన బాధాకరమగుమాటలు విని జానకి మిగుల విషాదమును బొంది క్రిందఁ బడిపోయినది. ఆమె ముహూర్తకాలము తెలివితప్పినదియై బాష్పపర్యాకులేక్షణ యగుచు దీనదీనముగా లక్ష్మణునితో నిట్లనియెఁ: "లక్ష్మణా! నాశరీరము దుఃఖముకొఱకే సృజింపఁబడినది. ఇపుడు నాకెటుచూచినను దుఃఖమయముగానే యగపడుచున్నది. నేను బూర్వ మెట్టిపాపమును జేసితినో? పీఠంపతులకు వియోగమును గలిగించితినో? ఏమియుఁ జేయకున్న చో నిర్దోషురాలనని యెఱిఁగియుఁ మీ యన్న నన్ను విడుచునా? పూర్వము నేను రామపాపములనేవించుచు నాశ్రమములో నుండియు నాయన నన్ను నూఱడించుచున్నను దుఃఖించుచునే యుండెడిదానను. అట్టి నేను విజనమగు నీయాశ్రమములలో నెట్లుండఁ

గలను? సర్వదా దుఃఖపరాయణురాలనగు నే నీదుఃఖము నెవ్వరితోఁ జెప్పుకొందును? ముందులు వచ్చి యడిగినచో నేనేమిచెప్పుదును? ఏమి మంత్రికుని చేసితివని చెప్పుఁగలను? "నీమగఁ డేల విడిచె"ననిన యడిగిన వారి కే నేమని చెప్పుదును? లక్ష్మణా! నేనిపుడే యీగంగాజలములోఁ బడి ప్రాణములు విడుతునా? అట్లు చేసినచో నాభర్తయొక్క రాజవంశము పరిహసింపఁబడునో యేమో! ఇఁక నొకాచన యెందులకు? లక్ష్మణా! మీ యన్న గారియాజ్ఞ చెల్లించుము. దుఃఖభాగిని నగు నన్ను విడువుము. నీవు మీయన్న గారియాజ్ఞలోఁ నుండుము. నాచెప్పఁబోవు నీమాటలుమాత్రము వినుము. మాయత్తలంపఱికిఁ వినయముగాఁ జేతులు జోడించి నమస్కరించితినని చెప్పుము. రాజుగారిక్షేమ మడిగితినని చెప్పుము. లక్ష్మణా! అంపఱికిను శిరస్సాష్టాంగము చేసితినని తప్పక చెప్పెదవుకదా!

ధర్మకార్యములయుం చాసక్తుఁడగు రాజుగారితో "రాఘవా! నే నెట్టిశుద్ధిగలదానినో నీవు యథార్థముగా నెఱుంగుదువు. నీయందుఁ బరమ భక్తురాలనునియు నెఱుంగుదువు. నిత్యమును నీకు హితమే కోరుచుండు నదియని నీకేతెలియును. అపకీర్తిని లోకాపవాదకు భయపడి నిర్జనమగు నడవిలో విడువ్రమంటివి. నీకు వచ్చిన యపవాదము నేనెట్లైనను బరిహరించి తీర్పవలయును. నీవే నాకుఁ బరమగతి" అని నేను జెప్పుమంటినని చెప్పుము. మఱియు "నీవు ధర్మమును సావధానముగాఁ గనిపట్టుచు నీ తమ్ముల నెట్లు చూచుచుందువో పౌరులను, జానపదులను నట్లే చూచు చుందువుగాక! అదియే నీపరమధర్మము. అందువలన నీకుత్తమకీర్తిగలుగును. పౌరులను ధర్మముగాఁ బాలించినచో నిరుపమానమైనకీర్తి గలుగును. నరర్షభ! నేనును పౌరుల యపదూరునకై విచారించునట్లులు నాశరీరము నకై విచారింపను. పౌరులయపవాద యెట్టిదైననగుఁగాక! ఆడుదానికిఁ బెనిమిటియే దేవత, అతఁడే బంధువు, అతఁడే గురువు. • కావునఁ బ్రాణ ములచేతనైనను బెనిమిటికి హితము చేయవలయును" అనియు నేను సంగ్రహముగాఁ జెప్పమన్నట్లు చెప్పుము. "నీవు గర్భిణి నగు నన్ను చూచి యిపుడే వెళ్లిపొమ్ము" అని యిట్లు సీత చెప్పుచుండఁగా లక్ష్మణుఁడు దీనచిత్తుఁడై సాష్టాంగవందన మాచరించి మాటలాడఁజాలకపోయెను. ఆమెకుఁ బ్రదక్షిణమాచరించి యేడ్చుచునే ముహూర్తకాలము థ్యానించి "శోభనురాలా! నాకేమిచెప్పిద"వనెను. "అమ్మా! ఇదివఱకు కన్నఁ

మాను సీరూపమును సూచినవాడవుకాను. నాపకులలుమాత్రకును సూచి తిని. రామునితో వివాహమును బొందినందువలన నిప్పటి నిన్ను చూడగలను" అనిచెప్పి యగ్నిలోకసమ్మతించి మరల నావరించుకొన్నాడు. అట్లు నావయెక్కి నావికులను వ్యాపించెను. గోవిందుడు వ్యక్తుడై యయిత్తకతీరమునేరి మిథిలముచే సుమూషుడైవాడిపలె నాగాగి విశ్వ మెక్కెను. మరుటివానికి వెనుకకుండి నిలిచి మునాథులాలివచ్చి మహాత్ములయిన మిథిలముచున్న సీతను జూచుడను ఉప్పొంగిపోయెను. దూరమైనకక్షమును,లక్ష్మణుని,మరియమాటికిని మాంసమున్న మిథిలాధిపతియగు సీతహృదయమున శోకము ప్రవేశించినది. కర్తవ్యంతో గాని సీత మిథిలాధిపత్తై మగనినిజీవాము కర్మిష్టముచేసి నెమ్మదిగా కుండలగని నవి సంచరించు నావిజనమైన యడవిలో నెలనాళ్ళే గోడమీద మేసివన మొదలిడెను.

4-వ సర్గము

వాల్మీకి కథ శోదార్చుట

అచ్చటి నేపథ్యమున్న సీతను జూచి మునికుమారులు వాల్మీకిమహా మునియొద్దకుం బయలుదెత్తిరి. వారు మునిపావములకు నమస్కరించి యామెరోదనవృత్తాంతమంతయు నాయనతో నిట్లు విన్నవించిరి: "భగవా నులవారూ! మేమెన్నడును జూచి యెఱుంగము. ఆమె రామహాత్ముని భార్య మాత్రం కాని చెండవలక్ష్మివలె నున్నది. సంమోహమువలన మిక్కిలిశో నవనైయె యేడ్చుచున్నది. ఆమె యెవరో మాకు నూహింపరాదు. ఆకాశము నుండి జారిపడిన దేవతవలె నున్నది. ఆమె కేకు మోక్షమును తటస్థించిన దో కాని గంగాతీరమున నున్నది. మిక్కిలి శోకపరాయణురాలై యున్నది. ఆమె దుఃఖింపదగనిది. ఒక్కతెయు దిక్కురాలై దిక్కులేనివానిలె నగ పడుచున్నది. ఆమె మనుష్యస్త్రీ యని మేమనుకొనము. ఆమెను సృష్టి రింపవలయును. మనయాశ్రమమునకు సమీపమునసే యున్నది. మిమ్మును శరణుపొందినది. ఆపతివ్రత రక్షించువారిని గోరుచున్నది. ఈ మాసతిని రక్షింపదగుపురు." ఇట్లు చెప్పినవారిమాటలు విని ధర్మజ్ఞుడైన వాల్మీకి బుద్ధిచే నిశ్చయించి తపోబలముచే జూచి మైథిలియున్న చోటికి ద్వారగా భోయెను. మహామతి యగు వాల్మీకి వెళ్లుచుండుట చూచి శిష్యులుకూడ

వెంటవెళ్లెను. ఆవాల్మీకి పవిత్రమగు చర్మఖండమును గ్రహించి గంగాతీరముజేరి అచ్చటు దీనురాలై చెక్కులేనివానివలె నున్న శ్రీరాముని భార్యను జూచెను. ఇట్లు మునిపుంగవుడగు వాల్మీకి శోకభారార్తురాలైన సీతను జూచి సంతోషము గలుగునట్లుగా నామెతో మధురముగా నిట్లనియె: "అమ్మా! దశరథుని కోడలవు, రామునికి ప్రియమైనభార్యవు; జనకరాజు నకు గుమార్తెవు; పతివ్రతవు; నీకు స్వాగతము. నీవు వచ్చుచున్నదాన వని నేను ధ్యానసమాధిచే తెలిసికొంటిని. నీవిచ్చటికివచ్చిన కారణమంతయు నేను మనసుచే గ్రహించితిని. మూడులోకములయందును జరుగు సంగతులు నాకు చెలియంచనేయుండును. నేను నిన్ను నాతపోబలముచే నిర్దోషురాలినిగా తెలిసికొంటిని. నేనుండగా నీకేవిధమైన భయమును లేదు; విశ్వాసము గలిగియుండుము. ఇచ్చటికి సమీపమునందే నాయాశ్రమ మున్నది. అందు దాపసస్త్రీలు తపస్సుచేసికొనుచు నున్నారు. వారు నిన్ను బిడ్డలు పిల్లను గాపాడినట్లు కాపాడుచుందురు. ఇదిగో, అర్ఘ్యము; గ్రహింపుము. మనస్సులో నేవ్యాకులమును లేకుండ విస్రబ్ధురాలవై యుండుము. మీయింట నుండునట్లే యుండవచ్చును. ఇంక వగవకుము"

అని యిట్లు పలికిన యద్భుతమగు మునిమాటలు విని చేతులు జోడించు కొని "మంచిదే" యని సీత యంగీకరించెను. ఆముని యాశ్రమములోనికి బోవుచుండగా జేతులు జోడించుకొని యాయనవెంట బోయినది. సీతను వెంటబెట్టుకొని వచ్చుచున్న వాల్మీకిని జూచి మునిభార్యలు త్వరగా నెదుర్కొని సంతోషించుచు నిట్లనిరి:

"మునిశ్రేష్ఠా! నీకు స్వాగతము. నీయాగమనము చిరకాలమునకు గలిగినది. మేమందఱమును నీకు నమస్కరించుచున్నాము. ఏమిచేయ నాజ్ఞ యొసగెదవు?" అని తాపసస్త్రీలమాటలు విని వాల్మీకి యిట్లనియె. ధీమంతుడగు రామునిభార్య యీమె; సీత యని పిలువబడుచుండును. దశరథునికోడలు. జనకునికూతురు. పతివ్రత. ఏపాపమును నెఱుగదు. ఈమెను మగడు విడిచెను. నే నీమెను సదా పాలించుచుండవలయును. మీయందఱును నీమెను మిక్కిలి స్నేహమునఁ జూచుచుండవలెను. గౌరవముచేతను నామాటనుబట్టియు మీకీమె విశేషముగా బూజింపదగినది." ఇట్లుచెప్పి మహాయశుఁడగు వాల్మీకి మాటిమాటికిని సీతను దివ్యదృష్టితోఁజూచుచు శిష్యపరివృతుఁడై మరలఁ దనయాశ్రమమునకు వచ్చెను.

పంచమ సర్గము

సుమంత్రుని వాక్యములు

ఆశ్రమములోఁ బ్రవేశింపఁజేయఁబడిన మైథిలిని సీతాసజాచి లక్ష్మణుఁడు దీనచేతస్కుఁడై భూమిపుఁగు నిఁటికావమునుఁ బొందెను. ప్రకృతిమంత్రసారథి యగు సుమంత్రుఁడుజూచి యిట్లనియెను: "సుమంత్రా! రామునకు సీతాపుత్రావమునఁబలుఁగ గల్గిన మిటిమిమును జూచితివిగదా! రామునకింతకన్న నెక్కుడు మిటిమి మేమునుండును? నిర్దోషురాలగు సీతను విడువఁ బలసివచ్చినది. సీతారామునకు వైపవశమున సీకి యోగము గల్గినదని తలంచెదను. వైప మెట్టివారికిని మిటిమిక్రమమగదా! కోపించినచో దేవతలను, రాక్షసులను, గంధర్వులను జయింపఁజాలెడు రాముఁడుగూడ వైపమునకు వశుఁడాయెను. మూఁచిత్తే! పూర్వము రాముఁడు తండ్రియాజ్ఞ వలన బదునాలుగువత్సరములు విజన మగు మహారణ్యమునలో నుండెను. ఇప్పు డంతకంటెను మిటిమితోఁగూడిన సీతావియోగ మనుభవింపఁబలసివచ్చినది. ఇదియంతయుఁ బౌరులమాటఁబట్టగదా తేటపఱిచినది! ధర్మమునాశ్రయించినవాఁ డెవఁ డీలోకోత్తరమైనకర్మమును జేయునఁట? అయినను పౌరులు నీచపుమాట లనుకొనుచుండుటకంటె నిట్టిపనిపుట్టినది" అని యిట్లనేకవిధములుగా నాఁటుచున్న లక్ష్మణునిమాటలు విని ప్రాజ్ఞుఁడగు సుమంత్రుఁడు శ్రద్ధగా నిట్లనియె:

"లక్ష్మణా! నీవు సీతను గుఱించి చింతాకులింపకుము. పూర్వము సీతండ్రియొద్దఁట బ్రాహ్మణులు చెప్పఁగా వినఁబడి. రాముఁడు సదాదుఃఖప్రాయుఁడై యల్పసౌఖ్యము ననుభవించు నని. మఱియు నతఁడు తనయిష్టజనముతో వియోగమును బొందుననియుఁ జెప్పిరి. నిన్ను భరత శత్రుఘ్నులను చాలకాలమునకు విడువఁగలఁడు. లక్ష్మణా! యీసంగతి సీతోడను, భరతునితోడను, మఱియొవ్వరితోడను జెప్పరానిది. ఇట్లని దుర్వాసోముని చెప్పియున్నాఁడు. మహాజనసమీపమునందును నేనుండఁగాను వసిష్ఠభగవానుని సన్నిధిని జరిగినది. ఆబుషిమాటలువిని మాతండ్రి 'సూతా! నీవీసంగతి యెవ్వరితోడను జెప్పకుము' అనెను. లోకపాలసదృశుఁడగు మాతండ్రిమాటను నే నన్యథముగాఁ జేయనని నిశ్చ

యింపుకొంటిని. ఈసంగతి నీయెడుట నేను జెప్పఁదగినదిగాదు. నీ కంత వినవలయునని శ్రద్ధయున్నచో వినుము. మాతండ్రి నాతో 'నీసంగతి రహస్యమనిచెప్పినను నేను నీకుఁజెప్పవచ్చు. దైవ మలంఘ్యముగదా! ఆ దైవమువలననే యిట్టిదుఃఖము తటస్థించినది. నీతో నేనెందులకో చెప్పితిని. ఈసంగతి నీవ్ర భకతశత్రుఘ్నులతోమాత్రము చెప్పఁబోకుము." ఇట్లని సుమంత్రుఁడు చెప్పిన గంభీరార్థపదములుగలమాటలు విని యథార్థముగాఁ జెప్పుమని లక్ష్మణుఁడు సుమంత్రు నడిగెను.

51-వ సర్గము

సుమంత్రుఁడు దుర్వాసునిమాటలు చెప్పుట

మహాత్ముఁడగు లక్ష్మణునిచే నట్లు ప్రేరితుఁడై సుమంత్రుఁడు దుర్వాసుఁడని చెప్పిన యామాటలు చెప్పుట కుపక్రమించెను: పూర్వమత్రిమహాముని కుమారుఁడు దుర్వాసుఁడనుమహాముని పుణ్యమగు వసిష్ఠుని యాశ్రమమునందుఁ జాతుర్మాస్యవ్రతమునకై నివసించియుండెను. ఆయాశ్రమములోనికి మాతండ్రి తనపురోహితుఁడగు వసిష్ఠుని దర్శించుటకుఁ బోయెను. అతఁడు సూర్యసంకాశుఁడై తేజస్సుచే వెలుఁగుచు వసిష్ఠుని సవ్యపార్శ్వమునందుఁ గూర్చున్న దుర్వాసునిజూచి యాయిద్దఱు మునులకును నమస్కరించెను. ఆయిద్దఱును మాతండ్రిని స్వాగతము చేతను, ఆసనదానాదికముచేతను బూజించిరి. అర్ఘ్యపాద్యాదులు గైకొని ఫలమూలము లుపయోగించి మాతండ్రి మునులతోఁగూడి కూర్చుండెను. వారచ్చటఁ గూర్చుండి యాయాయిమధురములగు కథలు చెప్పుకొనుచుండిరి. అప్పుడు మధ్యాహ్నసమయము. తరువాత నొకానొక కథాసందర్భములో మాతండ్రి చేతులు జోడించుకొని దుర్వాసునితో నిట్లనియె: "భగవానులవారూ! నావంశమెంతప్రమాణముగలదియగును? మీరామున కెంతయాయువు? ఇతరులగుపుత్రులెన్నాళ్లు జీవింతురు? రామున కెందఱుసుతులు పుట్టుదురు? వారి యాయువెంత? నేను గోరితిని గనుక మావంశముయొక్కసంగతిని జెప్పుదురుగాక!" అని యిట్లడిగిన మాతండ్రిమాటలు విని దుర్వాసుఁ డిట్లుచెప్పనుపక్రమించెను: "రాజా! పూర్వము జరిగినది వినుము. ఒకప్పుడు దేవాసురులకు యుద్ధము

జరిగినది. సురలచే నోటమి చెంది దైత్యులు భృగుపత్నిని శరణుచొచ్చిరి. ఆమె యభయదాన మిచ్చుటకై నిశ్చయుఁడై యుండెడిది. ఆమె శరణ మిచ్చినదగుటచే నిశ్చయులైన రాక్షసులను జూచి విష్ణువు కోపించి చక్రముచే నామెశిరస్సు ఖండించెను. తరువాత భృగువుహోమముఁ జేయుచు నుండఁగా విష్ణుని చక్రము చేఁ జిక్కి యుండుటచే వెంటనే కోపించి దివ్యకుఁడగు విష్ణుని 'ఓ విష్ణూ! నీవు నాభార్యను కోపించి చంపితివి గనుక, జన్మనా! నీవు మానవుల లోకములలోఁ బుట్టుము. అచ్చటఁ జిరకాలము నీవు భార్యావియోగమును బొందుము' అని శపించెను. భార్యాపాతివ్రత్యుఁడై యతఁడు తనలోఁ బాను భావించుకొండాయెను. కావున విష్ణువు భృగుపు విష్ణుదేవుని బూజించెను. తరువాత నాతఁడై భృగుపు విష్ణుదేవుఁడగు విష్ణుదేవుఁడు లోకోపకారార్థ మవతారమును గ్రహించుటకుఁ దలఁచెను. ఇట్లు భృగువుచేఁ బూర్వజన్మమందు శపింపఁబడి యవతారమునందు నీకుఁ గుమారుఁడై పుట్టినవాఁడనుమా! రాజా! ఆతఁడే రాముఁడను ప్రసిద్ధి కెక్కిన వాఁడు. భృగుశాపఫలమును పరిపూర్ణ మయినది. రాముఁడు దయా శీలుఁడు ఒకఁడై చిరకాలము జీవించును. ఇక్ష్వాకువంశమున నుత్పన్నులైన రాజులు సుఖవంతులు, సమృద్ధిగలవారునునై యుందురు. పదునొకండువేల సంవత్సరములు రాజ్యమేలి బ్రహ్మలోకమునుగూర్చి పోవును. కర్మమధ్యుఁడై బహువిధములగు నశ్వమేధములు చేయును. అనేకములగు రాజవంశములను స్థాపింపఁగలఁడు. రామునకు సీతయం దిద్దఱు కొమరులు పుట్టుదురు. మఱియొకచోటఁ బుట్టుదురు గాని యయోధ్యలోఁ బుట్టరు. తరువాత సీతాపుత్రులకు రాముఁడు పట్టాభిషేకము చేయును." ఇట్లు విశ్వావంశము సంగతియంతయుఁజెప్పి నారాయణుని యవతారకుండగానే మాతండ్రి యచ్చుటి ముకులకు నమస్కరించి మరలి పురమునకు వచ్చెను. ఆయన చెప్పుచుండఁగా నేను వింటిని. మనస్సులో నుంచుకొంటిని. అది యవ్యర్థాగా గాదు. ఇట్లుండుటచే నీవు సీతవిషయమున రామునివిషయమున విచారింపక ధైర్యముగ నుండుము. లక్ష్మణుఁడు పరమాద్భుతమగు సాధిచెప్పినమాటలు విని సంతోషించి సాధువాదములు చేసెను. ఇట్లు సుమంత్రుఁడు లక్ష్మణుఁడు త్రోవలో మాట లాడుకొనుచు వచ్చుచుండఁగా సాయంకాలమైనది. అపుడు వారు గోమతి యను స్థలమున నివసించిరి.

52-వ సర్గము

లక్ష్మణుడు రాముసియొద్దకు వచ్చుట

లక్ష్మణుడు రాత్రి గోమతీయందుండి తెల్లవాఝామునతోడనే లేచి యయోధ్యకు బయలుదేజెను. మతిమంతుడగు లక్ష్మణుడు మిగుల ధైర్యమును బొందెను. "రామునిసన్నిధికిఁబోయి యేమి మనవి చేయుదును?" అని విచారింపమొదలిడెను. ఇట్లాతఁడు విచారించుచుండఁగానే చంద్రునివలెఁ బ్రకాశించు శ్రీరామునిభవనము ముందఱ కనఁబడినది. రాజద్వారమందు లక్ష్మణుడు ప్రభవుఁడిగి కేకస్సునందుకొని దీనచిత్తుఁడై యని వారితోఁడై లోపలకుఁ బోయెను. ఆతఁడు కేస్సుల నీరుగార్చుచు దీనమానసుఁడై సింహాసనమునఁ గూర్చుండియున్న యన్నఁజూచి వెంటనే పాదములకు నమస్కరించెను. మఱియు జేతులు జోడించుకొని దీనముగా నిట్లనియె. "తమయాజ్ఞను శిరసావహించి జనకాత్మజను గంగాతీరమందలి వాల్మీకిమహాముని యాశ్రమములో విడిచి తమపాదముల సన్నిధిక్ వచ్చి చేరితిని. పురుషవ్యాఘ్రా! విచారింపకుము. కాలగతి యిట్టిది. మీవంటి బుద్ధిమంతులు, ధైర్యవంతులు పండితులు. సర్వవృద్ధులు శోకాంతములు. ఔన్నత్యము పతనాంతము. సంయోగములు వియోగాంతములు, జీవితము మరణాంతము. కావున బుద్ధులయందును, భార్యలయందును, మిత్రులయెడను, ధనమువిషయమున నతిప్రసంగము కూడదు. ఏమన? నెప్పటికైన వానితో వియోగము తప్పనిది. నీవు నీయాత్మను వినోదపఱుచుకొన శక్తిగలవాఁడవు. మఱియు లోకములకే వినోదమును గలుగఁజేయఁగల నీవు నీయాత్మను శోకము చెందకుండఁ జేసికొనుట నీకొక గొప్పకార్యముగాదు. నీవంటిపురుషశ్రేష్ఠు లిటువంటివిషయములు తటస్థించినపుడు మోహమును బొందరు. ఆయపవాదము దానంతట నదియే పోవును. ఏయపవాదమునకు భయపడి సీతను విడిచితివో యాయపవాదము తప్పకుండఁ బట్టణమున వ్యాపింపఁగలదు. కావున నీవు ధైర్యమవలంబించి యీదుర్బలమగు బుద్ధినివిడిచి సంతాపమును బొందక నెమ్మదిగా నుండుము" అని యిట్లు లక్ష్మణుఁడు చెప్పఁగానే రామునితో నిట్లనియె: "లక్ష్మణా! నీవిపుడు చెప్పినసంగతులన్నియు యథార్థములే. నీవు

నామాటను మన్నించినందులకు నేను చాలసంతోషించితిని. సౌమ్యా! నీమాటలవలన నాకు నివృత్తిగలిగినది. సంతోషము పొందినది. నీమంచి మాటలచే నూరట చెందితిని."

౬౩-వ సర్గము

రాముఁడు భూరిదక్షిణాజు చరిత్ర చెప్పుట

ఇట్లు లక్ష్మణుఁడు చెప్పిన పరమార్థప్రతిపాదకము లగు వాక్యములు విని రాముఁడు చాల సంతోషించి యతనితో నిట్లనియెఁ: "తమ్ముఁడా! నీవంటి బంధుఁడు పుణ్యపురుషుఁడు. ఆపదలు సిద్ధించినయెడల మహోదారుని విద్వత్పురుషుఁడు. నీవు తప్పక రామరాజ్యమును సంరక్షించువాఁడవని నా కెఱుఁగుదువు. రామరాజ్యమున లోకులంగతీరుగున్నది చెప్పుటకును, అసత్యమును యథార్థముచేయుటకు. నేఁటికి నాలుగుదినములయ్యెఁగాని నేను నీవుకార్యములు విచారింపఁజాలక యుండితిని. అది నామనోవేదనలఁ గోదుకుచున్నది. పుత్రజనులనందఱను, పురోహితులను, మంత్రులను, కాంచనభూషణములను, పుణ్యస్త్రీలను వీలుపిం పుము. నేఁడు ప్రతిదినమునుఁ గార్యకార్యములను జక్కఁదేయుటలో యట్టిరాజు మృతినొంది తప్పక భూలోకనరకమునఁ బడు"ననిపెద్దలు చెప్పుదురు. పూర్వము బ్రాహ్మణప్రియుఁడనును, శుచియుఁ, గీర్తిమంతుఁడునును, సత్యవచనుఁడును నగు నృగుఁడను మహారాజు గలఁడు. ఆతఁడొకప్పుడు పుష్కరములయందుఁ గోట్లకొలఁది గోవులను, ఋషభములను, స్వర్ణభూషితలను బ్రాహ్మణులకు దానమిచ్చెను. అంతలోనే యాపుణ్యఫలమున నారాజు నాపుణ్యపుంచలలోఁ గలసిపోయెను. అది తెలియక యాదాపుణ్యపుగోవు పొరపాటున నిర్దనుఁడగు నొకబ్రాహ్మణునకు దానమిచ్చెను. తోలుత దానము గొనిన బ్రాహ్మణుఁడు పాఁకలిచేఁ బీడితుఁడై తనగోవును వెదక మొదలిడెను. ఎన్నోసంవత్సరము లన్ని రాజ్యములయందును దిరిగి తిరిగి వెదకియుఁ దానిని గానకపోయెను. తదనంతరం గొన్నాళ్లకుఁ గనఖిల మను చోటున నొకబ్రాహ్మణునియింటఁ దనగోవును జూచెను. ఆతఁడాగోవును జూచి యదివఱకుఁ దానుఁ వానికిచేసినదేమున నాగోవును బిలువఁగా నది యాబ్రాహ్మణుని స్వరము విన్నది. ఆబ్రాహ్మణుఁడు వెళ్లిపోవుచుండఁగాఁ గట్టుత్రాడుతెంచుకొని యాఁకలిగొన్న యాదరిద్రుని దొంబడించినది.

అయిండవ బ్రాహ్మణుఁ డాగోవును వెంబడించెను. అట్లు వెంబడించి "యిది నాగోవు; నీవు తోలుకొనిపోవుచున్నావే"మని యడిగెను. మఱియు "నీ గోవును నాకు నృగమహారాజు దానమిచ్చియున్నాఁ"డనికూడఁ జెప్పెను. అయిద్దఱు బ్రాహ్మణులకును గోవువిషయ మేరుపడినది. అట్లు వివదించి యిద్దఱును దాతయగు నృగునియొద్దకు వచ్చిరి. వారు ద్వారమందుండి రాజు ననుమతిని బొందఁజాలకపోయిరి. అట్లు వారిద్దఱును ద్వారము కడనే కొన్నియహోరాత్రములుండి తుదకుఁ బ్రాణము విసిగి కోపించి "మేము కార్యార్థులమై వచ్చి యిన్నాళ్లు కాచియున్నను మాకు పర్మన మీయవైతివి గనుక సర్వభూతములకును గనుపడకుండ నూసరవెల్లిరూప మునుబొంది యొకగోతిలో నసేకసహస్రసంవత్సరము లుండుమృగాక! కొంతకాలమునకు యదువంశమందుఁ గీర్తివర్ధనుఁడగు వాసుదేవుఁడు పుట్టఁగలఁడు. అతఁ డీశూరాకారమునుండి నిన్ను విడిపింపఁగలఁడు. నీవు చేసిన యీమహాపాతకమున కతఁడు ప్రాయశ్చిత్తము చేయును. కలియుగ ప్రారంభమునకు ముందు భూభారమును హరించుటకై నరనారాయ ణులు భూమియం దవతరింతురు" అని యిట్లు బ్రాహ్మణు లారాజును శపించి కోపమునుండి విరామమును బొందిరి. దుర్బలయు, వృద్ధయు నగు నాగోవును వారు మఱొకబ్రాహ్మణునకు దానమిచ్చిరి. ఈరీతిగా నానృగ మహారా జాబ్రాహ్మణశాపము ననుభవించుచున్నాఁడు. కావునఁ గార్యార్థులను విచారింపకుండుట రాజునకు మహాదోషావహమగును. కనుకఁ గార్యార్థులను శీఘ్రముగా నాయొద్దకుఁ దీసికొనివచ్చులాగున నాజ్ఞాపించుము. అకృతకార్యమునకు ఫలమును రాజు పొందఁజాలఁడు. కావున నీవు పోయి కార్యార్థులను బ్రతీక్షించుచుండుము.

54-వ సర్గము

నృగమహారాజు చరిత్ర

రామునిమాటలు విని సకలశాస్త్రవిదుఁడగు లక్ష్మణుఁడు చేతులు జోడించుకొని రామునితోఁ నిట్లనియెఁ: "అన్నా! ఆబ్రాహ్మణులు స్వల్పాపరాధమునకై రాజర్షియగు నృగమహారాజునకు రెండవయమదండము వలె నిట్టిశాపమొసఁగిరి. పురుషశ్రేష్ఠా! తన్నుఁ బాపాత్మునిగాఁ దలంచు

కొని యిట్టిశాపము విని యాబాలు కోపముతోఁ గదలక యీ బ్రాహ్మణు లనుకూర్చి యేమనిరి?" అని లక్ష్మణుఁ డడుగఁగా నాముఁ డిట్లనియె: "లక్ష్మణా! చెప్పెదను వినుము. ఆరాజు శాపవిమోక్షమైన బ్రాహ్మణులు మార్గమునఁబట్టి పోవ్రుహుఁడవుగా మంత్రులను శాంతులను బోధకులను బిలిపించి వారితో నిట్లనియె: "ప్రజలారా! మీరు నాపలుకులు సావధానముగా వినుఁడు. నాపుణ్యపరిపాకమునఁ గల మునులు నాకు గోప్పభయమును గల్గించి వాయురూపకమునఁ బ్రేమకనములు క్రుమ్మరి టకుఁ బోయిరి. ఈవసువనకుమారునికి మీరు పట్టాభిషేకము చేయుఁడు. శిల్పులను బిలిపించి సుఖప్రదముగుగోయి ప్రవేశించుఁడు. బ్రాహ్మణు లిచ్చినశాపమును గోతిలోనుండి యనుభవించెదను. ఆశిల్పులచే నద్భు మును నివాసించు నొకగోయి, చలిని గాలుగించు నొకగోయి, వేసవిని బోఁగొట్టు నొకగోయి ప్రవేశించుఁడు. ఆగోతులకుఁ జుట్టును ఫలవంతము లగు వృక్షములను పుష్పములతో నిండియుండు లతలను చాల నీడ గలుగునట్లు నాటించుఁడు. గోతులకు వలుపైపులను రమణీయముగా నుండునట్లనేయించుఁడు. శాపము వీఱువఱకును నేనాగోతులలో నుండె దను. యోజనమునఱనఱకును సుగంధములగు పుష్పములు గోతులకుఁ జుట్టును నుండవలయును" అని యీరీతిగా మంత్రులు మొదలగువారి తోఁజెప్పి కుమారునిబిలిచి "నాయనా! నీవు ధర్మముదప్పకుండఁ బ్రజలను నిత్యమును బాలించుచుండుము. నీచితివిగదా! నాకు బ్రాహ్మణు లెట్టి శాపమిచ్చిరో? నాయపరాధమైనను నంతగొప్పదికాదు. అయినను వారు కోపించి శాపమిచ్చిరి. నన్నఁటా! నానిమిత్తమై నీవు తనువును సంతాపము నొందించుకోకుము. దైవము కుశలమైనది, అదైవమే నాకిట్టివ్యసనము గలుగఁజేసెను. పొందఁదగినవానినే ప్రాణి పొందుచుండును. వెళ్లఁదగిన చోట్లకే వెళ్లుచుండును. పొందఁదగినవానినే పొందుచుండును. సుఖ ములుగాని, దుఃఖములుగాని యూరకరావు. ఇవియన్నియుఁ బూర్వ జన్మసంస్కారమువలనఁ గలుగుచుండును. ఈవిషయమై నీవు చింతింప కుము" అని యీరీతిగా నాన్యగమహారాజు కుమారునితోఁజెప్పి బాగుగా సిద్ధము చేయఁబడిన గోతిలోనికి నివాసార్థముపోయెను. ఈరీతిగా మహా రత్నవిభూషితమగు నాగోతిలోనికిఁబోయి కోపముతో నాబ్రాహ్మణు లిచ్చినశాపము ననుభవించుచుండెను.

౫౬-వ సర్గము

రాముఁడు నిమిచరిత్ర చెప్పుట-లు

"లక్ష్మణా! నృగమహారాజుయొక్క శాపపుసంగతి నీకు విస్తరించి చెప్పితిని. ఇంకను నీకు వినవలయునని యున్నచో మఱియొకకథ చెప్పెదను వినుము" అని యిట్లు శ్రీరాముఁడనఁగానే లక్ష్మణుఁడిట్లనియె: "అన్నా! ఆశ్చర్యభూతములైనకథలు వినుటయందుఁ నాకుఁ దృప్తి లేదు" అని యిట్లు లక్ష్మణుఁడనినవెంటనే శ్రీరామునిఁడు మిక్కిలి ధర్మయుక్తమగు నొకానొకకథ చెప్పుట కుపక్రమించెను: "మహాత్ములగు నిక్ష్వాకువంశపు రాజులలో నిమియను మహారాజొకఁడు గలఁడు. అతఁడిక్ష్వాకునకుఁ బదిరెండవ కుమారుఁడు. అతఁడు వీర్యమునందును, ధర్మమునందును గొప్పవాఁడు. వీర్యసంపన్నుఁడగు నారాజు దేవపురమువంటి యొకపుర మును గౌతమిసమీపమునఁ గట్టించెను. ఆపట్టణమునకు వైజయంత మను పేరుఁ జెను. మహాకీర్తిసంపన్నుఁడగు నారా జాపట్టణములోనుండి రాజ్య మేలుచుండెను. అతఁ డాపట్టణములో నుండి తండ్రి మనస్సు[illegible]సంతో షముగలుగునట్లుగా గొప్పదగు యజ్ఞమొకటి చేయవలయు"నని తలఁచెను. తరువాత నతఁడు మనువు కుమారుఁడగు నిక్ష్వాకు నామంత్రించి బ్రహ్మర్షి సత్తముఁడగు వసిష్ఠుని ముందుగా ఋత్విజునిగా వరించెను. అనంతరమున నిక్ష్వాకునందనుఁడగు నానిమి అత్రిని, అంగిరసుని, తపోధనుఁడగు భృగు వును వరించెను. అపుడు వసిష్ఠుఁడు "రాజా! నేను ముందుగా నింద్రునిచే వరింపఁబడియున్నాను. కొలఁదికాలము ప్రతీక్షించుము" అనెను. అనంత రము మహావిప్రుఁడగు గౌతముఁడు నిమి యజ్ఞమును బూర్తిచేయించెను. మహాతేజుఁడగు వసిష్ఠుఁ డింద్రుని యజ్ఞమును జేయింపఁబోయెను. నిమి రాజు హిమవత్పార్శ్వమునందలి పట్టణమునొద్ద నైదువేలసంవత్సరములు దీక్షితుఁడై యజ్ఞము సమాప్తి నొందించెను. ఇంద్రునియజ్ఞము పూర్తి కాఁగానే వసిష్ఠభగవానుఁడు నిమి యజ్ఞమును జేయించు తలంపుతో వచ్చెను. తాను వచ్చునప్పటికి గౌతముఁ డాతనియజ్ఞమును బూర్తి చేయిం చుట చూచెను. బ్రహ్మకుమారుఁడగు వసిష్ఠుఁడు కోపించి రాజును జూచు కోరికతో ముహూర్తకాల మచటనే యుండెను. ఆదినమున నిమి నిద్రా గ్రస్తుఁడై పండియుండెను. అంతకంతకు వసిష్ఠభగవానునికిఁ గోప మధిక

మైనది. ఎంతసేపటికిని రాజగపడిమిచే "రాజా! నన్నవమానపఱచి యిత రులచే యజ్ఞము చేయించుకొంటిని గనుక నీవేకాము చేతనశరీరుడవు గాపుత"మని శపించెను. తదనంతర రాజు మేల్కాంచి శాపమువంగతి యంతయు విని కోపమాపుకోజాలక "లెక్కయుక్ష్వాకుప్రభావప్రచుండుడగాం గోపించి కలుషితుడవై నాయందు శాపాగ్నిని విడిచితివి గనుక మునివరా! నీదేహామునగూడ జేతనశూన్యమగుగాపుత"మని యాతని శపించెను. ఇట్లిద్దఱును కోపమాపుకోజాలక యొకరికొకరు ఘోరమంగా శపించుకొనిరి. సమానప్రభావముగల యాయిద్దఱును వెంటనే విదేహాలయిరి.

పది-వ సర్గము

వసిష్ఠుని పునర్జన్మము

ఇట్లు రాముడు చెప్పినమాటలు విని లక్ష్మణుడు చేతులు జోడించుకొని రామునితో నిట్లనియెను: "అన్నా! ఆయిద్దఱును నట్లు శపించుకొని దేహామును విడిచిరిగదా! మరల నెట్లు దేహాములను బొందిరన శ్రీరామ డిట్లనియెను: "లక్ష్మణా! అట్లు వారు దేహాములను విడిచి యిద్దఱును తపోధనులే కనుక వాయుభూతులైరి. వసిష్ఠమహాముని యశరీరుడై యితరశరీరముకొఱకు బ్రహ్మయొద్దకుబోయి యతనికి నమస్కరించి వాయుభూతుడైయుండియే బ్రహ్మతో నిట్లనియెను: "తండ్రీ! నీవు యిచ్చిన శాపమువలన నేను దేహాము లేనివాడనయితిని. లోకనాథా! మహాదేవా! నీ వండమునుండి పుట్టినవాడవయ్యెదను నబ్జమునుండి పుట్టినవాడవు. ఎవరికైనను దేహాము లేకయున్నచో మహాదుఃఖము గలుగును. దేహాము లేని వానిక్రియలన్నియు లోపించునని నీకు నేను వేఱుగాం జెప్పనలయునా! కావున నాకు వేఱొకశరీరము గలుగున ట్లనుగ్రహింపవేడెదను" అని యిట్లు వేడిన వసిష్ఠునిజూచి బ్రహ్మ యిట్లనియెను: "వసిష్ఠా! నీవు మిత్రావరుణుల తేజమునం బ్రవేశించుము. ద్విజోత్తమా! నీవపుడును అయోనిజుడవే యగుదువు. గొప్పదియగు ధర్మముతోంగూడి మరల నావశమును బొందెదవు" అని యిట్లు బ్రహ్మ్మ చెప్పంగానే వసిష్ఠుం డాతనికిం బ్రదక్షిణమాచరించి యచ్చటినుండి తిన్నంగా వరుణాలయమునకుం బోయెను. ఆకాలమందే మిత్రుడను నతడును స్వీనసముద్రముతోం

పూజింపబడుచు వరుణత్వమును జేయుచు. అప్సరఃప్రధానములగు పుష్పకవిమానములను సూర్యాది చేలికత్తియలతో గూడి స్వేచ్ఛగా గమనాగమనములు వరుణునియొద్దకు వచ్చినది. వరుణాలయములోఁ గ్రీడించుచున్నవియు, రూపవంతురాలును నగు సూర్యాశిని జూచి వరుణుఁడు చాలసంతసించెను. పూర్ణచంద్రసమానముఖియుఁ, బద్మపలాసమనేత్రయునగు సూర్యాశిని వరుణుఁడు గ్రామ్యధర్మమునకుఁ గోరెను. అపు డామె చేతులు జోడించుకొని యెదుటనిలువఁబడి "సురేశ్వరా! ఇంతకు ముందుగా నేను మిత్రునిచే వరింపఁబడియుంటిని" అన్నది. కందర్ప శరపీడితుఁడగు వరుణుఁడు "దేవనిర్మితమగు నీకుంభమునందు నాయీ తేజస్సును విడిచెదను. సుశ్రోణీ! వరవర్ణినీ! నీవు నాతో సంగమము నిచ్ఛయింపనిచో నేనట్లు విడిచి కృతకాముఁడ నయ్యెదను" అనెను. ఇట్లు లోకపాలుఁడగు వరుణుఁడు చెప్పినమాటలు విని యూర్వశి మిక్కిలి సంతోషించి యతనితో నిట్లనియె: "దేవా! నాహృదయము నీయందున్నది. నీవన్నట్లు చేయుము. నాభావము నీయధీనము. దేహమన్ననో మిత్రుని యధీనము" అని యూర్వశి చెప్పినతోడనే వరుణుఁడు పరమాద్భుతమును, జ్వాలదగ్నిశిఖాప్రఖ్యమును నగు రేతస్సు నాకుంభమునందు విడిచెను. మిత్రుఁడును దేవత యున్నచోటి కా యూర్వశి పోయినది. మిత్రుఁ డాయూర్వశివైఁ గోపించి యిట్లనియె: "ఓసీ! నీవు ముందుగా నాచేఁ గోరఁబడి నన్ను విడిచి మఱియొకమగని వరించితివి గనుక దుష్టచారిణీ! నీ వీపాపము కారణముగా నాకోపముచేఁ గలుషితురాలివై మనుష్యలోకములోఁ గొంతకాలమువఱకును నుండుము. దుర్బుద్ధిగలదానవగుటచే బుధునికుమారుఁడును గాశిరాజును నగు పురూరవసునియొద్దకుఁ బొమ్ము. నీకతఁడు భర్తకాఁగలఁడు" అని శపించెను. తరువాత నామె శాపదోషమున పురూరవశ్చక్రవర్తిని బొందినది. అతఁడు బుధునకుఁ గడుపునఁబుట్టిన కుమారుఁడు. ఆతని కామెయందాయువను కుమారుఁడు గలిగెను. ఇంద్రునితో సమానకాంతిగల నహుషుఁ డాయాయువునకుఁ గుమారుఁడై పుట్టెను. దేవేంద్రుఁడు వృత్రునిపై వజ్రమువిడిచి యాబ్రహ్మహత్యవలన దేశములు దిరుగుచుండఁగా నూఱువేలసంవత్సరము లానహుషుఁడు దేవేంద్రపదమునుబొంది లోకము లేలెను. చక్కనిపలువరుస గలదియు, సునేత్రయు నగు నా

యయాత్యాశ్రమమునకు భూలోకమునుండి చాలదూరమైన భూలోకమునుండి చాలదూరమైన భూలోకమునుండి రాజు నిమి సభకు వచ్చిచేరెను.

నిమిపుత్రోత్పత్తి

లక్ష్మణుడు దిగ్గున క్రోధావేశముతో చెప్పిన కిన్నరాంకారవము గమనించి పద్మనయను డగు కథకుని మిక్కిలి చనువొసంగి యాయనతో నిట్లనియె: "కాకుత్స్థా! దేహానుత్పత్తికరు నారాయణు నక్షిస్థ లమ్ము నిత్యోత్పత్తిలయాత్మకు లైన గవా! మనకు వారు దేహపుం యొక గమను కొన్ని చాలదూరంబు నుండి యుపసిగన లక్ష్మణునిమాట విని రాముడు దూతపంపిన కథ యిట్లని చెప్ప మొదలిడెను: "లక్ష్మణా! ఆట్లామహాత్ముల తేజస్సునకు బాధకుగు నాకుంభమునుండి తేజోమయులగు నిద్దరు విప్రులుద్భవించిరి. అందు ముందుగా బుషిసత్తముడగు నగస్త్యభగవానుడు పుట్టెను. ఇతడు నేను నికుంభుడనుగానని మిత్రుని విడిచెను. ఆతేజస్సు పూర్వము మిత్రుడనే యయాత్యాశ్రమ మొందిన నది. వరుణునితేజ స్సేకుంభమునందున్నదో కుంభమునుండి మఱికొంత కాలమునకు మిత్రావరుణ సంభవుడైన తేజస్సుతోడూడి యిక్ష్వాకువైవత మగు వసిష్ఠుడు పుట్టెను. పుట్టినలోడనే దివ్యమునకు మహాతేజశ్శాలి యగు నిక్ష్వాకుమహారాజు మనవంశము వృద్ధినొందుటకై పురోహితు నిగా వరించెను. తమ్ముడా! యిట్లు పోయిన దేహము మరల మన వసిష్ఠ భగవానులవారికిం గలిగినకథ వింటివిగదా! ఇక నిమిసంగతి చెప్పెదను వినుము: అట్లు నిమి విదేహుడగుట బుత్వులందఱుసుజూచి తరువాత మనీషు లతనిని యాగదీక్షను యోజింపఁజేసిరి. బ్రాహ్మణు లాశ్రీకమును జాగరూకతగా గంధమాల్యాదులచే నలంకరించి పాకభృత్యసమన్వితులై రక్షించుచుండిరి. తరువాత యజ్ఞము పూర్తికాఁగానే భృగుమహామునియిట్లనియె: "రాజా! నేను సంతోషించితిని. నీకుఁ జైతన్యమును గలిగించెద" ననెను. దేవతలందఱును నిమియొక్క చేతనమునుగూర్చి సంతోషించి యిట్లనిరి: "రాజర్షి! వరము గోరుము. నీచేతన మెచ్చట నుండవలయునో నిరూపింపుము" అని యందఱు దేవతలును పలుకఁగానే నిమి

యొక్క చేతనము "దేవతలారా! నేను సర్వప్రాణుల నేత్రములయందును నుండఁగోరితి" ననఁగానే దేవతలందఱును నిమి చేతనమునుగూర్చి "యట్లే యగుఁగా" కనిరి. నీ వితఁడైనవాయుభూతమువై సర్వభూతముల నేత్రములయందుఁ జరింపుము. రాజా! నీకోఱకుఁగన్నులఁ నాశ్రయించుండెదము. నీవు వాయుభూతుఁడవై చరించుటఁబట్టి మాటిమాటికిని నీకు విశ్రాంతి గలుగుచుండదును" అని పలికిచ్చి దేవతలందఱును యథాగతముగాఁ బోయిరి. మహాత్ములగు ఋషులు నిమిదేహమును దెచ్చిరి. దానియం దరణి నుంచి బలముగా మథించిరి. పుత్రజననముకై మంత్రములచేతను హోమములచేతను మథింపఁగా మహాత్మకళ్ళాకై యగు పుత్రుఁడు పుట్టెను. మథించుటవలనఁ గలిగినవాఁడగుటచే వానికి మిథియని పేరిడిరి. జననమువలన జనకుఁడనిరి. విదేహునివలనఁ బుట్టుటచే వైదేహుఁడయ్యెను. ఇట్లు విదేహుఁడని జనకుఁడని వీరి మూలపురుషుఁడాయెను. మిథి యనువాని పేర మిథిల యను నగరము వర్తిల్లెను.

57-వ సర్గము

రాముఁడు యయాతిచరిత్ర చెప్పుట

శ్రీరాముఁడిట్లు చెప్పఁగా విని తేజస్సుచే వెలుఁగుచున్న మహాత్ముఁడగు శ్రీరామునితోఁ లక్ష్మణుఁ డిట్లనియె: "అన్నా! విదేహుని పూర్వకథ మిగుల నాశ్చర్యకరముగా నున్నది. రాజశార్దూలా! రామా! నిమి యొక్కయు వసిష్ఠునియొక్కయు సంగతి వేరొక్కనఁబడినది. నిమి క్షత్రియుఁడు, శూరుఁడు, అందును విశేషించి దీక్షితుఁడు. మహాత్ముండగు వసిష్ఠుని విషయమున శాంతినిజూపవలసియుండఁగా నట్లు చూపకపోయెను" అని యిట్లు లక్ష్మణుఁ డడుగఁగా రాముఁ డిట్లనియె: "తమ్ముఁడా! అంతటను బురుషులయందు శాంతి కనుపడుట దుర్లభము. రోషము నెట్టివాఁడును నాఁపుకోఁజాలఁడు. ఒక్కయయాతిమాత్రము తన సత్త్వగుణము నవలంబించి శాంతినే చూపెను. ఆకథ చెప్పెదను; సావధానముగా వినుము: నహుషునికి యయాతి యను కుమారుఁడు గలఁడు. ఆతనికి లోకవిశ్రుతులగు నిద్దఱు భార్యలు గలరు. అందొకతె వృషపర్వమహారాజు కూఁతురు శర్మిష్ఠ యనునది. రెండవభార్య శుక్రాచార్యుని కూఁతురు

దేవయాని. కాని శర్మిష్ఠ యంతగా యయాతికి దేవయాని ప్రేమాస్పద రాలుగాదు. ఆయిద్దలు భార్యలకును రూపవంతులగు కొడుకులు పుట్టిరి. శర్మిష్ఠ యనునది పూపని గన్నది. దేవయాని యాపెడకుమారుని గన్నది. రాజునకుఁ బూటఁదెక్కువ ప్రేమాస్పదుఁడాతఁడైనను. ఐనఁదేనేమఁగా నాబాలుఁడు మొయిలే గుణవంతుఁడు. రెండవది ప్రేమపాత్రమగు శర్మిష్ఠ కొడుకు. వానియందుఁ బండ్రికిఁ గల ప్రేమను సహింపఁజాలక యపహసింపఁ తల్లిక్రొ నిట్లనియెఁ: ''అమ్మా! నీవంతటి కొక్రాచార్యుని కూఁతురవై యిట్టి యవమానమును సహించుచున్నావు. కనుక మనమిద్దఱమును నగ్ని హోత్రములోఁ బ్రవేశింతము. రాజు రాఁకుఁదాఁకు కూఁతురను గాఁకసి శర్మిష్ఠతో రమించుచు నుండనీ. ఒకవేళ నీవు సహించినను నే నాయవమానమును సహింపఁజాలను. నాకనుజ్ఞయిమ్ము. నేనిపుడే బలవంతముగాఁ జచ్చెదను'' అని యిట్లేడుచుచుఁ జెప్పిన కొడుకుమాటలువిని దేవయాని పట్టరానంత కోపమును వహించి వెంటనే తండ్రిని స్మరించినది. ఆశుక్రుఁడు కూఁతు నభిప్రాయమును దెలిసికొని దేవయాని యున్నచోటికే వచ్చెను. మతిలేక ప్రకృతిచెడి సంతోషము చక్కియున్నకూఁతును జూచి ''అమ్మా యిదేటి సంగతి?'' అని యడిగెను. ఇట్లు మాటిమాటికిని నడుగుచున్న తండ్రినిజూచి దేవయాని మిగులఁ గోపించి యిట్లనియెఁ: ''తండ్రీ! నే నగ్ని లోఁబడికాని, విషముతినికాని, నీళ్లలోఁ బ్రవేశించికాని చచ్చెదనుగాని యింక బ్రతికి యుండఁజాలను. నేనిదివఱకే యవమానింపఁబడి దుఃఖ సముద్రములో మునిఁగియున్నాను. నన్ను మఱింత యవమానమునకు లోనుగాఁజేసి దుఃఖింపఁజేయకుము. వృక్షమున కవమానము గలుగుట వలన వృక్షజీవులు ఖేదమును బొందుదురు. నామగఁడు నన్నవమానించి తిరస్కరించియున్నాఁడు. నన్ను బహుమానించుటయే లేదు'' అని యిట్లు కూఁతురు చెప్పినమాటలు విని శుక్రాచార్యులు చాలఁగోపించి యయాతినిగూర్చి మాటలాడుట కుపక్రమించెను: ''ఓరీ దురాత్మా! యయాతీ! నీవు నన్నవమానించితివి గనుకఁ బూర్ణముగా జరచే జీర్ణించి నైర్బల్యమును బొందుము'' అని యల్లుని శపించి ద్విజపుంగవుఁడగు నాశుక్రాచార్యులు కూఁతురగు దేవయాని నోదార్చి సూర్యసమానతేజుఁ డగుఁ డింటికిఁ బోయెను.

59-వ సర్గము

యయాతిచరిత్ర

అప్పుడు సహస్రపాత్తగుడగు యయాతి శుక్రుడు కోపించెనని విని గొప్పది యగు ముసిముసినవ్వుతో యదువును బిలిచి యిట్లనియెను: "యదూ! నీవు ధన్యుడవవ్రు. నాకిమ్మైమై ముదిమిని నీవు వహింపుము. నేను భోగము లనుభవింతును. విషయసుఖములయందు నాకింకను తృప్తి చాలకున్నది. నేను భోగముల ననుభవించి మరల నా ముదిమిని నేనే గొందును" అను తండ్రిమాటలువిని యదువు తండ్రితో నిట్లనియెను: "నీకు ముద్దులకుమారుడగు పూరుడు నీ ముదిమిని గ్రహించుగాక! ప్రతివిషయమందును నేను బహిష్కరింపబడియే యుంటిని. నీతోడబుట్టి వెవ్వడు భుజించుచున్నాడో వాడే నీముదిమిని గ్రహింపరాదా!" అను యదునిమాటలు విని రాజు పూరుని బిలిచి యిట్లనియె: "నాయనా! పూరూ! నీవు నావిషయమ్మై యీముదిమిని గ్రహింపుము" అను తండ్రిమాటలు విని యతడు చేతులు జోడించుకొని యిట్లనియె: "తండ్రీ! నేను ధన్యుడను. అనుగ్రహింపబడినవాడనైతిని. నీయాజ్ఞను శిరసావహించెదను" అను పూరునిమాటలు విని యయాతి మిగుల సంతోషించి తన ముదిమిని వానియందు సంక్రమింపజేసెను. తరువాత నారాజు యజ్ఞావనమును బొంది వేలకొలది యజ్ఞములు చేసి వెక్కువేలసంవత్సరములు భూమిని పాలించెను. ఇట్లు చాలఁగాల మతిక్రమించినవెనుక బూరుని బిలిచి యిట్లనియె: "నాయనా! నేను నీయందు సంక్రమింపజేసిన నాముదిమిని నాకిమ్ము. నేను నీయొద్ద దాచుకొంటిని గనుక దానిని నేను ప్రతిగ్రహించుచున్నాను. వేఱుగాఁ దలఁపకుము. నాయాజ్ఞను నీవు మన్నించినందులకు నేనెంతయు సంతసించితిని. కనుక నిన్ను నారాజ్యమం దభిషిక్తునిగాఁ జేసెదను" అని పూరునకుఁ బట్టాభిషేకము చేసి దేవయాని కొడుకగు యదువునుజూచి కోపపూర్ణుడై యిట్లనియె: "ఓరీ! నీవు రాక్షసుఁడవు. నాకుఁ బుత్రరూపమునఁ బుట్టితిని. నీవు నాయాజ్ఞను మన్నింపవైతివి గనుక నీవు రాజ్యార్హత లేనివాఁడ వగుము. గురుభూతుఁడనగు తండ్రిని వన్నవమానించితివి గనుక నీవంశమునందు దుర్వార్తలగు రాక్షసులే జన్మింతురు. చంద్రునివలనఁ బుట్టిన నావంశమందు దుర్వార్తుఁడవగు నీవంశముం

డదు. నీవంశము సీతో సమానమేనైన పరిత్యాగమున్నము గావుగదా" అని వాని నిట్లు ధిక్కరించి పురోహితకు బట్టాభిషేకమునకై వాస్తవ్యాశ్రమములోనే బ్రకాశించెను. అతడు కొంతకాలమునకు దైవగతిని బొంది తాను జేసిన సుకృతములఫల మనుభవించుటకై స్వర్గమున కేగెను. తదువాత బూపడను కుమారుడు ప్రతిష్ఠానపట్టణమందుండి రాజ్యమేలెను. యదు వసువాను వేటలొలది రాక్షసులను గనెను. వారిని రాజవంశము బహిష్కరించుటచే గ్రామ మనుజేపుగల దుర్గమైన యడవిలోనికిఁ బోయియుండెను. "తమ్ముఁడా! ఇట్లు శత్రుత్వం డిచ్చినరాజ్యమును యయాతి సహించెను. రాజిధర్మమునం దున్నదనిమి గురుశాపమును సహింపఁజాలకపోయెను. ఇది పెనుకటిరాజుల చరిత్రము. నీకంతయుఁ జెప్పితిని. కావున వీరైనంతలో న్యగ్రమహారాజునందుఁగలదోషము తటస్థింపకుండ మసలుకొనుట చాల మంచికార్యము." ఇట్లు చంద్రతుల్యాస్యుఁడగు రాముఁడు కథలు చెప్పుచుండఁగా నపుడు నభోభాగమంతటను జుక్కలు పలుచనైనవి. తూర్పుదిక్కున వరుణుని కిరణములు వ్యాపించి ప్రకాశించినవి. తూర్పు కుసుమరాగముతో రంగువేసిన వస్త్రమువలె నొప్పిఁ బడినది.

ప్రక్షిప్తసర్గములు

11-వ సర్గము

రాముఁడు కుక్కవివాదమును విమర్శించుట

తదువాతఁ బ్రభాతము కాఁగానే రాముఁడు పౌర్వాహ్ణికక్రియలు నిర్వర్తించుకొని ధర్మాసనమునందుండి బ్రాహ్మణులతోడను, పౌరుల తోడను, వసిష్ఠునితోడను, కశ్యపుఁడను ఋషితోడను, వ్యవహారజ్ఞానము గల మంత్రులతోడను, ధర్మజ్ఞులగు నితరులతోడను, న్యాయశాస్త్రనిపుణులగు సభ్యులతోడను, రాజులతోడను గూడి రాజధర్మములు కనుఁగొనుచుండెను. అక్లిష్టకర్మఁడగు రామునిసభ మహేంద్రయమవరుణుల సభ నతిక్రమించియుండెను. తరువాత నాసభలో రాముఁడు లక్ష్మణునితో నిట్లనియె: "సుమిత్రానందవర్ధనుఁడవగు లక్ష్మణా! నీవు బయటికిఁబోయి కార్యార్థులెవ్వరైన నున్నచోఁ గనుఁగొని తీసికొని ర"మ్మనఁగానే యతఁ

డక్ష్వాహోయి ద్వారదేశమునందు నిలువఁబడి స్వయముగాఁ గార్యార్థులను బిలువఁ బెంపలిడెను. "నాకు నేఁడు కార్యమున్నది" అని యొక్కఁడును. జెప్పఁరాదాయెను. రాముఁడు రాజ్యమేలుచుండఁగా నాధులుగాని వ్యాధులుగాని లేవు. భూమి పక్వసస్యయు, సర్వౌషధిసమన్వితయునై యుండెను. ఆయనరాజ్యములో బాలుఁడుగాని, వయసులోనున్న వాఁడు గాని మృతినొందుటయే లేదు. అంతయు ధర్మయుక్తముగాఁ బాలింపఁ బడుచున్నది. ఎవ్వానికిని నేవిధమైన బాధయు లేదు. రాముఁడు రాజ్య మేలుచుండఁగాఁగార్యార్థియొక్కఁడును గనుపడఁడు. లక్ష్మణుఁడు రాము నకుఁ జేతులు జోడించి "యెవ్వరును లే"రని విన్నవించెను.

తదువాత రాముఁడు ప్రసన్నుఁడై తమ్మునితో నిట్లనియె: "తమ్ముఁడా! నీవు మఱలఁబోయి కార్యార్థులను విచారించిరమ్ము. బాగుగాఁ బ్రయోగింపఁబడిన నీతిచేతను నెచ్చటను నధర్మముండదు. ఆరాజభయము వలననే పరస్పరమును రక్షించుకొనుచుండునట్లుందురు. నాచే విడువం బడిన బాణములవలె నాప్రజలు రక్షించుచుందురు. అయినను నీవు జాగ రూకుఁడవై ప్రజలను రక్షించుచుండుము" అనియిట్లు శ్రీరాముఁడుచెప్పఁ గానే లక్ష్మణుఁడు రాజభవనమునుండి బయలుదేఱి ద్వారమునొద్దకు వచ్చి యచ్చట నొకకుక్కను జూచెను: అది లక్ష్మణునివైపుచూచి మొఱ గుట ప్రారంభించినది. ఆసంగతి చూచి లక్ష్మణుఁడు దానితో నిట్లనియె: "మహాభాగా! శ్వానమా, నీకార్యమేమైన నున్నదా? నిర్భయముగాఁ జెప్పుము" అని లక్ష్మణుఁ డడుగఁగాఁ గుక్క యిట్లనియె: "సర్వభూత శరణ్యుఁడును, అక్లిష్టకర్తుఁడును, భయము గలిగినవారి కభయమిచ్చు వాఁడును అగు రాముని తోడనే మనవిచేయఁదలఁచితిని." లక్ష్మణుఁ డిట్లు చెప్పిన కుక్కమాటలు విని యాసంగతి రామునితో విన్నవించుటకు లోపలికిఁబోయెను. అట్లుపోయి రామునితో విన్నవించి మరల ద్వారము నొద్దకు వచ్చి "చెప్పవలసిన సంగతులు నీవే లోపలకు వచ్చి రామునితో విన్నవింపు" మన లక్ష్మణునిమాటలు విని కుక్క యిట్లనియె: "దేవాలయ మందును, రాజమందిరమందును, బ్రాహ్మణులయిండ్లయందును బహ్నా, దేవేంద్రుఁడు, సూర్యుఁడు, వాయుదేవుఁడును నుందురు గావున నచ్చటికి మాబోఁటి నీచజంతువులు రాఁదగదు. అందును రాజు శరీరమును ధరిం చిన ధర్మమునికదా పెద్దలు చెప్పుచుందురు! రాముఁడు సత్యవాది, యుద్ధ

విశారదుఁడు, సర్వభూతములకును మేలుచేయుటయం దాసక్తిగలవాఁడు, పాండుత్యముయొక్క సంగతిని బాగుగాఁ దెల్సినవాఁడు, నీతిని బాగుగా వ్యాపింపఁజేయువాఁడు, సర్వజ్ఞుఁడు, సర్వమును గనుగొనువాఁడు, సంతోషించువారలలో నుత్తముఁడు, అతఁడే సోముఁడు, అతఁడే మృత్యువు, అతఁడే యముఁడు, కుబేరుఁడు, వహ్ని, దేవేంద్రుఁడు, సూర్యుఁడు, వరుణుఁడును నైనవాఁడు. రావున లక్ష్మణా! నీవేపోయి ప్రజాపాలకుఁడగు రామునితో విన్నపించుము. ఆయనయాజ్ఞ కాకుండ లోపలకు రానిచ్చు గింపను" అని కుక్కఁ జెప్పఁగానే పయాళంపుచు, మహాభాగుఁడును, మహాద్యుతియునునగు లక్ష్మణుఁడు రాజసభలోనికిఁబోయి యిట్లనియె: "కౌసల్యానందవర్ధనుఁడ వగు రామా! నావిన్నపమును వినవలయును. నీయాజ్ఞను శిరసావహించి బయటికిఁబోయి చూచితిని. వ్యాకులముఁజొచ్చఁ గుక్కయొకటి కార్యార్థియై యున్నది" అని పలికిన లక్ష్మణునిమాటలు విని "కార్యార్థి యగువా రెవ్వరైనను సరియే లోపలకుఁ దీసికొనిరమ్మని రాముఁ డాజ్ఞాపించెను.

12-వ సర్గము

రామునివాక్యము విని లక్ష్మణుఁ డతిత్వరగాఁ గుక్కను బిలుచుకొని రామునియొద్దకుఁబోయి విన్నవించెను. అట్లు వచ్చియున్న కుక్కను జూచి రాముఁ డిట్లనియె: "సారమేయమా! చెప్పఁదలఁచినసంగతి నాతోఁ జెప్పుము. నీకు భయము లేదు" అంత తలపగిలియున్న యాకుక్క రాముని జూచి యిట్లనియె: "రాజు ప్రజలు నిడురించుచుండఁగా మేలుకొని యుండును. రాజు ప్రజలను బాలించుచుండును. కర్తయు గోప్తయు రాజే. రాజే సర్వలోకములకును దండ్రి. రాజుకాలము యుగము. అదియిది యననేల? ఈజగమంతయు రాజే. రక్షకుఁడగురాజు బాగుగాఁ బ్రయోగింపఁబడిన నీతిచేత ధర్మమును రక్షించుచుండును. రాజు పాలించని నాఁడు ప్రజలందఱును వెంటనే నశింతురు. ధారణమువలన ధర్మమందురు. ధర్మముచేతను ప్రజలు ధరింపఁబడిరి. ధర్మము చరాచరప్రపంచమును ధరించుచుండును. ప్రజలనుగూడ ధరించుటవలనను, ధర్మముగాఁ ప్రజలను రంజింపఁజేయుటవలనను ధారణమని చెప్పఁబడినది. అదియే ధర్మమని నిశ్చయము. రాజా! ఈధర్మము బాగుగాఁ రక్షింపఁబడి యైహికాముష్మికముల నొసఁగును. ధర్మమువలనఁ బ్రాప్తింపనివస్తువెందును లేదు.

[illegible] పయ, ప్రజలను బాధించుట, వ్యవహారములయం దార్జవము [illegible] బుద్ధిహీనత్వము. [illegible] పరిత్యాగమునకు కారణమా! నీవన్ని ప్రమాణములకును బ్రమా [illegible]. ప్రజలచే చాచరింపబడినధర్మము నీవెఱుంగనిది గాదు. [illegible] నీవు నీకు సమ్మతినిత్తో సమానుఁ [illegible]. రాజోత్తమా! నే వక్రత్వమువలన నీతో నింతయుఁ జెప్పితిని. నేను [illegible] నీవుసుగ్రహమును వేఁడుకున్నాను. నాపైని నీవు కోపింప [illegible]" నని చెప్పిన కుక్కమాటలువిని రాముఁడిట్లనియె: "సాధమేయమా! [illegible] పరిహరించెయవలయునా? వెంటనే నిశ్చయముగాఁ జెప్పు"మనఁ [illegible].

"క్షమచే రాష్ట్రము పొందఁబడును. ధర్మముచేతనే పాలింపఁ [illegible]. రాజు ధర్మమువలన శరణ్యుఁడగును. మఱియు నంతఅభయమును [illegible]. ఇవి తెలిసికొని నాకేమిచేయవలయునో రామా! [illegible]. పరాభిశస్తుఁడు డుంఢిభిక్షుండను బ్రాహ్మణగృహమునం దుండెను. నే [illegible] జేయకుండఁగనే యాబ్రాహ్మణుఁడు నాతల పగులఁ [illegible]" అని కుక్కమాట విని రాముఁడు వెంటనే ద్వారపాలకునిబంపి యాబ్రాహ్మణుని రావించెను. అపు డాబ్రాహ్మణుఁడు రాముని జూచి "రామా! నేనిపు డేమిచేయవలసియున్నదో చెప్పు"మన రాముఁడిట్లనియె: "బ్రాహ్మణా! నీ వీకుక్కను చల పగులఁగొట్టితివఁట! ఇది నీకేమపకారము చేసినది? నిష్కారణముగా దండముతో దీనిని గొట్టితివి. కోపము ప్రాణము లను హరించు శత్రువు. క్రోధము మిత్రరూపమున నుండు శత్రువు. కోపము మిక్కిలి వాఁడిగల కత్తి. క్రోధమన్నింటిని నపకర్షించును. ఎంత తపస్సుచేసినను, ఎన్నియజ్ఞములను జేసినను, ఎన్ని దానములిచ్చినను కోప మున్న చో నవియన్నియు గంగలోఁ గలియును. కావునఁ గోపమును విడువ వలయును. ఇంద్రియములు పెంకెగుఱ్ఱములవలెఁ బరుగులిడుచుండును. వానిని వైర్యమును సారథిగాఁజేసి యింద్రియగోచరమును సంహరించి స్వాధీనమం దుంచుకొనవలయును. మనస్సుచేతను, వాక్కుచేతను, కన్ను లచేతను, చూపులచేతను లోకులకు శ్రేయస్సు గలుగఁ జేయవలయును. ఱాల్లు నడచువానికి ద్వేష్యుఁ డుండఁడు. వాని కేపాపమును గలుగదు. తీక్ష్ణమగు కత్తిగాని, కాలితోఁ ద్రొక్కఁబడిన పాముగాని, నిత్యమును

గోపించు శత్రువుగాని, క్రోధముగలిగి చెడుగుచేయఁగలవానిలో నివరాని యులు గావ్య. ఎంతవినయముగలవానికిని బ్రకృతి విపరీతమైనయెడల నిట్టి యనియి ట్టిక్షకుఁడగు రాముఁడు చెప్పఁగనే యవధ్యుఁడైన బ్రాహ్మణుఁడు రామునిఁ జి నిట్లని విన్నవించెను: "రాజా! నేను గోహత్యపాపాన్వితుఁడ జాలక కుక్కను గొట్టితిని. నేను ధిక్కై యిట్లొనర్చితిని. నాకు దొరకకపోయినది. అపు డీకుక్క వారిలో నిలువఁబడి యేమిగా కొం 'బొమ్మ పొమ్మ' ని పలుమాఱు చెప్పఁగా బోకకి వానికిష్టముగా నన్ను నిలిచినది. నేను వెంటనే యీకులిచేఁ జీరింపఁబడితిని. కోపమాత్రపు గోఁజాలక దీనిని గొట్టితిని. రాజేంద్రా! నేనపరాధిని నన్ను దండించుము. రాజపండనమైనచో యమదండన లేపండుఁడు."

అపుడు రాముఁడు సభాసమీపలవకిఁజూచి "వీని కేమిదండనము రింపవలయునో చెప్పుఁ"డని యడిగెను. "పండితునికి బాధగా జరుగు చున్నచో బ్రజ శిక్షింపఁబడినచగు"నని యనెను. అపు డచట భృగుకు, ఆంగిరసు, కుత్సుఁడు వెంటలగువారు, వసిష్ఠుఁడు, కాశ్యపుఁడు, భృ పాలక ముఖ్యులు, మంత్రులు, పౌరులు, మఱేయనఁ దొక్కటేమి యిట్టి గూడియుండిరి. బ్రాహ్మణుఁడవధ్యుఁడని శాస్త్రకారులు చెప్పి రిని. రా రంపఱును రాజధర్మములు బాగుగాఁ దెలిసినవాఁడే. అట్టిసైని ముని లంపఱును రాముని తోఁ నిట్లనిరి: "రాజు లోకమును శాసించువాఁడవు. రామా! అందును నీవు విశేషించి శాసించువాఁడవు. ఆవిగాక ముల్లోక ములను శాసించు సనాతనుఁడవగు విష్ణుమూర్తివి" అని వారంపఱును రాముని తోఁ ననఁగానే కుక్క యిట్లనియె: "రామా! నీవు సంతోషించితి వేని, నాకు వరమీయఁదలఁచితివేని యీ బ్రాహ్మణునకుఁ గొలఁకత్యము నిప్పించుము. మహావీరా! ఏమిచేయుమందువని ముందుగా నాతోఁ బ్రతిజ్ఞ చేసియుంటివిగదా! కనుక వీనికిఁ గొలంచమను ప్రదేశమునఁ గొలపత్యా మను నధికారమిమ్ము" అనిచెప్పిన కుక్కమాటలువిని రాముఁడా బ్రాహ్మ ణుని గొలపత్యమున కభిషేకించెను. బ్రాహ్మణుఁడు సంతోషించుచు నేనుఁగుపై నారోహింపఁజేయఁబడినవాఁడై వెడలిపోయెను. పిమ్మట రాముని మంత్రులు నవ్వుచునిట్లనిరి: "మీరు నీతితత్వము నెఱిఁగినవారలు గారు. ఈకుక్కయే యందులకుఁ గారణ మెఱుఁగును" అని మంత్రులనఁ గానే రాముఁడాకుక్కనడుగఁగా నడియిట్లనియె: రామా! నేను బూర్వ

మునం దచటఁ గులపతినైయుండి శిష్టాన్నమును భుజింపుచు దేవద్విజ పూజయం దాసక్తిగలిగి దాసీదాసాదులకుఁ బంచియిచ్చుచు శుభకార్య ములయం దాసక్తుఁడనై దేవద్రవ్యమును గాపాడుచు నుంటిని. మఱియు నేను వినయము గలిగి శీలసంపన్నుఁడ ననిపించుకొనుచు సర్వజంతువులకు మేలుచేయుచు నుండితిని నిష్టిక్రూరకర్మగు నీచజాతియందుఁబుట్టి యధమ గతి ననుభవించుచున్నాను. ఇట్లు కోపముతోఁగూడిన యీబ్రాహ్మణుఁడు ధర్మము విడిచి యహితాసక్తుఁడై నృశంసుఁడు పరుషచిత్తుఁడు నగును. మఱియు నితఁడు పండితుఁడును ధర్మాత్ముఁడును గాఁడు కావున నితఁడు కులములను, నటుపుకులములను నరకమునఁ గూలఁద్రోయును. కావుననే యెట్టిచిక్కులు తటస్థించినను దేవాలయాధికారమునందుఁ బ్రవేశింపఁ గూడదందురు. ఎవనిని బుత్రులతోడను, పశువులతోడను, బంధువుల తోడను నరకమునకుఁ బంపఁ దలంచుకొందురో వానికి దేవాధికారము గోబ్రాహ్మణాధికారము నీయవలయును. బ్రాహ్మణధనము, దేవద్రవ్యము, స్త్రీధనము, బాలుకధనము నెవరు హరింతురో వారి యిష్టము లన్నియు నశించును. అందును దేవబ్రాహ్మణధనము నపహరించినవారు వెంటనే మహోవీచి యను నరకమందుఁ గూలుదురు. ఎవఁడు మనస్సుచేతనుగూడ దేవతలయు బ్రాహ్మణులయు ధనమును హరింపఁదలఁచునో వాఁ డొక నరకమునుండి మఱియొకనరకమునకుఁ బోవుచునేయుండును" అని యిట్లు కుక్క చెప్పినమాటలు విని యాశ్చర్యముచే వికసించిన కన్నులుగల వాఁడై యుండెను. కుక్క రామునియొద్ద సెలవుగైకొని వచ్చినదారినే పోయినది. అది పూర్వజన్మస్మృతిగలదై మనోనిగ్రహ మవలంబించి జాతిమాత్రము చేతనే దూషితమయ్యును వారాణసికిఁబోయి ప్రాయోపవేశముచేసి ప్రాణము విడిచి యోగుల కందరాని పదమును బ్రాపించినది.

13-వ సర్గము

రాముఁడు గృధ్రోలూకవివాదము తీర్చుట

ఇట్లుండఁగా రమ్యమును వృక్షములచే శోభితమును, నదీకీర్ణమును, గిరిచరమును, ననేకకోకిలకూజితనును, సింహాములు, పెద్దపులులు మొద లగు వనజంతువులు గలదియు నానావిధములైన పక్షులు గలదియు నగు నొకానొకవనములో నొకగ్రద్దయు గుడ్లగూబయుఁ బరకాలమునుండి

వాసము చేయుచుండినది. గ్రుడ్లగూబ నివసించు నింటిని పాపనిశ్చయ మగు గృధ్రము "ఈయిల్లు నాది" అని యాక్రమించుకొని కలహము ప్రారంభించినది. "రాజీవలోచనుఁడగు రాముఁడు సప్తలోకములకును రాజు. ఆయనవద్దఁకుఁబోయి చెప్పుకొందము. ఆపుడ యీయి ల్లెవ్వరిదని తీర్పుచెప్పునో వారే దీని ననుభవించవలెను" అని యనోన్యమును నాలోచించి యాచెంతను గోపాయస్థములతోఁగూడి రాముని యొద్దకు వచ్చినవి. అట్లనోన్యము జగడమాడుచువచ్చి యవి రాముని పాదములపైఁబడినవి. అపుడు గ్రద్ద రాముని జూచి యిట్లనియె: "రామా! నీవు సురాసురులకుఁ బ్రధానుఁడవని నాతాత్పర్యము. నీతియందు బృహస్పతి కంచెను శుక్రునికంచెను నెక్కువవాఁడవు. భూతముల మంచిచెడ్డలెఱుఁగుదువు. కాంతిచేఁ జంద్రునివంటివాఁడవు. సూర్యునివలెఁ జేజీచూడ శక్యముగాని ప్రతాపము గలవాఁడవు. హేమవంతుని మించిన గౌరవము గలవాఁడవు. సముద్రమువంటి గాంభీర్యము గలవాఁడవు. లోకపాలుఁడగు యమునివంటి ధర్మముగలవాఁడవు. భూమితో సమానమగు నోరిమి గలవాఁడవు. వేగమునఁ వనీలునివంటివాఁడవు. నీవ గురువవు; సర్వ సంపన్నుఁడవు; కీర్తిమంతుఁడవు; అమర్షముగలవాఁడవు; దుర్జయుఁడవు; జయించువాఁడవు; సర్వాస్త్రముల విధులను దెలిసినవాఁడవు. నరశ్రేష్ఠుఁడ వగు రామా! నాపొకవిన్నపము గలదు చిత్తగింపుము. నేను పూర్వము గట్టుకొన్నయిల్లు నాదని బాహాబలము నాశ్రయించి యీయులూక మాక్రమించుకొన్నది. నీవు నన్ను రక్షింపవలయును" అని యిట్లు గృధ్రము చెప్పఁగానే గ్రుడ్లగూబ యిట్లనియె: "రామా! చంద్రుని యొక్కయు, దేవేంద్రునియొక్కయు, సూర్యునియొక్కయు, యముని యొక్కయు నంశములవలన రాజు పుట్టును. మనుష్యుఁడనిపేరేకాని రాజు సాక్షాద్దేవాంశసంభూతుఁడు. అందును నీవు ధర్మమయుఁడవు. రెండవ నారాయణమూర్తివి. రాజా! నీసౌమ్యత బాగుగాఁ బ్రణిహితమైయున్నది. సమముగా సంచరింతువు. కావున నీవు సోమాంశసంభూతుఁడవు. ప్రజా నాథా! క్రోధమువిషయమున, దండమువిషయమున, దానమువిషయము నను పాపమువలనఁ గలుగు భయమును బోఁగొట్టుటచేతను దాతవు, హరించువాఁడవు, రక్షకుఁడవు నగుటచేతను నీవే యింద్రుఁడవు. సర్వ భూతములయందును దేజస్సుచే ధర్షింప శక్యముగానివాఁడవగుటను నీ

వస్తి వేప్రనికో సమాధుడవప్ర. నీవ్ర సాక్షాత్తుగా గుబేరునితో సమానుడవప్ర. అట్లనగనేల? రాజసత్తమా! నీవ్ర కుబేరునకంటె నధికుడవప్ర. పోత్తేశునికి వలెనే నీకును వప్రయగు లక్ష్మిగలదు. స్థావరములు జంగమములు నగు సృష్టిహేతువులయందును సమర్థుడవప్ర. రాఘవా! శత్రువులయందును మిత్రులయందును నీవ్రష్టి సమానముగా నుండును. నీకాసనము నిత్య మును ధర్మము నపేక్షించియుండును. వ్యవహారము విషయమై విధి రెయుక్రమము నపేక్షించియుండును. నీవెవనివిషయమై కోపింతువో వానినియొద్దకు మృత్యువ్ర వచ్చును. అందుచే నీవ్ర యముడవని యపేతపిక్రముడవసి చెప్పబడుచున్నావ్ర. ఇపుడు నీకు మానుష భావము గలదు. నీ వాత్మశరీరవ్యాపరుడవప్ర. జంతువులయందు దయతో గూడియుండువ్ర. దుర్బలునకు దిక్కులేనివానికి రాజే బలము; దిక్కు. కన్నులులేనివానికి నీవే కన్ను. గతిలేనివానికి నీవే గతి. మాబోంట్లకును నీవే నాథుడవప్ర. ధర్మాత్మా! నామొఱ్ఱి వినుము. ఈగృధ్రము నాయింట బ్రవేశించి నన్ను బాధించుచుండును. నరపుంగవుడవగు నోజేవా! మనుష్యులను నీవ్ర శాసించువాడవు" అనిచెప్పిన యులూకమువూటలు విని రాముడు స్వయముగా మంత్రులను బిలిచెను. ధృష్టి, జయంతుడు, విజయుడు, సిద్ధార్థుడు, రాష్ట్రవర్ధనుడు, అశోకుడు, ధర్మపాలుడు, మహాబలుడను ననువారు రామునిమంత్రులు. వీరే దశరథునినాడును మంత్రులు. వారు నీతికోవిదులు, మహాత్ములు, సర్వశాస్త్రములు దెలిసిన వారు. ప్రీతిమంతులు, సత్కులమందుఁ బుట్టినవారు. నీతియందును, ఆలోచనచెప్పుటయందును నేర్పరులు. ధర్మాత్ముడగురాముడు పుష్పక మును స్మరించెను. అంత మంత్రులతోఁగూడ దానిపై నాయిల్లుగల చోటికిఁబోయి పుష్పకమునుండి దిగి మంత్రులసమక్షమున నాగృధ్రోలూక వివాదమునుగూర్చి రాముఁడిట్లు ప్రశ్నించెను. "ఓగృధ్రమా! నీవెన్ని సంవత్సరములనాఁ డీయింటినిగట్టితివి? దీనికిఁ గారణము నీకుఁ దెలిసియుం డినచో యథార్థముగాఁ జెప్పు"మని యడుగఁగా నాగృధ్రము రాము నితో నిట్లనియె:

"రామా! ఈభూమి యెపుడు మనుష్యులతోఁ గూడియున్నదో, అప్పటినుండియు నేనాయింట నుంటిని" అనఁగానే గూబ "రామా! ఎపు డీభూమి చెట్లతోఁ గూడియున్నదో, అపి మొదలు నేనాయింటనుంటి"

నని నెను. ఇట్లుభయజంతువ్రులును జెప్పినమాటలువిని రాముండు సభాసదు లతో నిట్లనియెఁ: "వృద్ధులులేనిసభ సభకాదు. ధర్మముఁ జెప్పనివారు వృద్ధులుగాదు. సత్యములేనిది ధర్మముగాదు. ఛలముతోఁగూడినది సత్యముగాదు. పసుభ్యాలు సదాక్రేల్చి ధ్యానించుచు చూచుకయుండునో! సమయము తట్టుచించినప్రదు చెప్పరో! వారంపఱును యథార్థముచెప్పని వారే యగుచున్నారు. క్రౌర్యముఁ బ్రశ్నములకుఁ గారణమువలనఁగాని, క్రోధమువలనఁగాని, భయమువలనఁగాని చెప్పనిచో వారిని వేలకొలఁది రాకుణపాశములుపచ్చి చుట్టుకొందును. వారి కొకొక్కరుసంవత్సరమున కొకొక్కపాశము విడుపుల యుగుచుండును. కాభ్రమఁ జెప్పినవారు సత్యమునే చెప్పవలయును" ననిచెప్పిన రామునిమాటలువిని మంత్రు లిట్లనిరి. "మహామతివగు రామా! ఉలూకము చెప్పినది, గృధ్ర మెఱిఁగి పోయినది. మహారాజా! ఈవిషయమై నీవే ప్రమాణము. రాజేకదా యెల్లరకును బరమగతి. ప్రజలందఱకును రాజే మూలము. రాజు సనా తనస్వైవధర్మము. ఎవరిని రాజు రక్షించునో వారు నరకమును బొందరు. వైవస్వతునిచే విడువఁబడినవారు పురుషోత్తములగుదురు" అని చెప్పిన మంత్రులమాటలు విని రాముఁడిట్లనియెఁ: "నేను బురాణములయందుఁ దా హరింపఁబడిన సంగతి చెప్పెదను వినుఁడు: అప్పుడు చంద్రార్కనక్షత్రము లతోఁగూడిన యంతరిక్షము, పర్వతములు మహావనములు మొదలగు వానితోఁ గూడినభూమి సముద్రములతోఁ గూడినదియు చరాచరము లతోఁ గూడినదియు, నగ్నిలోకమంతయు నొక్కటియై చెండవ మేరువువలె నుండెను. పూర్వము భూమి లక్ష్మితోఁగూడ విష్ణుని జఠర ములోఁ బ్రవేశించినది. మహాతేజశ్శాలి యగునతఁడు సలిలాగ్నిమును బ్రవేశించి యాభూమిని నిగ్రహించి బహుసంవత్సరములు నిమగ్నంచెను. విష్ణుఁడు నిద్రవోవుచుండఁగా బ్రహ్మ యతనిజఠరములోఁ బ్రవేశించెను. విష్ణుని నాభియందు హేమవిభూషితయగు పద్మము పుట్టినతోడనే బ్రహ్మ దేవుఁడు యోగబలముచే బయటికి వచ్చి సృష్టి చేయఁదలఁచినవాఁడై భూమిని వాయువును పర్వతములను వృక్షములను మనుష్యులను సరీ సృపములు మొదలగువానిని జరాయుజములను అండజములను మహా తపశ్శాలి యతఁడు సృజించెను. తరువాత విష్ణుని కర్ణమలమువలనఁ బుట్టిన మధుకైటభులు రాక్షసులు మహావీర్యులు ఘోరరూపులు దురాసదులు

నయు బ్రహ్మానుజూచి కోపించిరి. వెంటనే వారు మహావేగముతోఁ గూడిన వారై బ్రహ్మమీఁదికి జగడమునకు వచ్చిరి. బ్రహ్మ వారినిద్దఱను జూచి వికృతముగా మొఱ్ఱపెట్టెను. ఆధ్వనిచే విష్ణువు నిద్రమేల్కొని రాక్షసులతో యుద్ధముచేసి చక్రముచే మధుకైటభులను జంపెను. తరువాత వారిమెదడుచే నీభూమిని మించి లోకధారి యగుహరి భూమిని మఱల శోధించి శుద్ధముచేసి వృక్షములచే నిండించెను. ఓషధులు సర్వ విధములైనసస్యములు వేఱువేఱుగాఁ బుట్టినవి. మేదోగంధము గలది యగుటచే నీభూమి మేదిని యనిపేరుపడినది. కావున నీయిల్లు గ్రుడ్లఁ గూబదేకాని గృధ్రముది కావని న్యాయభిప్రాయము. ఒకరియింటిని హరించిన యీగృధ్రము పాపి; దండనకుఁ దగియున్నది. వినయము విడిచి యనాథజంతువును బీడించుచుఁ బాపము సంపాదించుచున్నది" అని రాముఁడు చెప్పినతోడనే యాకాశవాణి యిట్లనియె: "రామా! తపోబలముచేత నిదివఱకే దగ్ధమైయున్న యీగృధ్రమును నిష్కారణముగాఁ జంపకుము. పూర్వకాలమున గౌతమశాపదగ్ధమైన ప్రజానాథుఁడు ధనేశ్వరుఁడు. ఇది పూర్వజన్మమున బ్రహ్మదత్తుఁడనుపేరుగలవాఁడు. శూరుఁడు, సత్యవ్రతుఁడు, శుచి. వీనియింటికి గౌతముఁ డనుబ్రాహ్మణుఁడు భోజనార్థము వచ్చెను. 'రాజా! నీయింట నూఱుసంవత్సరములు పూర్తిగా భుజించెద'ననెను. బ్రహ్మదత్తుఁ డనురాజు గౌతమున కర్ఘ్యము పాద్యము స్వయముగా నిచ్చెను. అతనికిఁ బ్రీతిపూర్వకముగాఁ గోరినమేరకు భోజనము పెట్టెను. ఒకనాఁ డాహారములో నెట్లో మాంసము మిశ్రితమైనది. వెంటనే గౌతముఁడు కోపించి 'రాజా! నాకు మాంసము పెట్టితివి గనుక నీవు గృధ్రమ వగు'మని శపించెను. మఱియు నతఁ డిట్లనియె: రాజా! ఇక్ష్వాకువంశములో రాజీవలోచనుఁడు రాముఁడు పుట్టును. అతనిచే స్పృశింపఁబడి నిష్పాపుఁడవగుదు"వనెను. ఇట్లనిచెప్పిన యాకాశవాణి మాటపిని రాముఁ డాగృధ్రమును స్పృశించెను. ఆగ్రద్ధ గృధ్రత్వమును విడిచి వెంటనే దివ్యగంధానులేపనుఁడగు దివ్యపురుషుఁడై రామునితో నిట్లనియె: "రామా! సాధు! సాధు! నీయనుగ్రహమువలన ఘోరనరకము నుండి విముక్తుఁడనైతిని. నీవు నాశాపమున కంతము గలిగించితివి. నీదయ వలన నేను బోవుచున్నాను" అని యెందేనిపోయెను.

ప్రక్షిప్తసర్గములు సమాప్తము.

60.వ సర్గము

తాపసుల రాక

అప్పుడు రామలక్ష్మణు లిట్లుమాటలాడుకొనుచుండగా సమస్తతోష్ణ మగు వసంతకాలపు రాత్రి తుదముట్టినది. తరువాత రాముడు విమల మగు ప్రభాతమునఁ బౌర్వాహ్ణికక్రియలు నిర్వర్తించుకొని పౌరకార్యము లను జూచుట కుపక్రమించెను. తరువాత సుమంత్రుడు వచ్చి రాము నితో నిట్లనియెఁ: "రాజా! తాపసులు ద్వారమునొద్ద కాచియున్నారు. వారు భార్గవచ్యవనుని బురస్కరించుకొనివచ్చిరి. వారు నీవరసైనమును త్వరగాఁ గోరుచున్నారు. వారు నీయందుఁ బ్రేమగలవారు; యమునా తీరనివాసులు" అనిచెప్పిన సుమంత్రునిమాటలువిని ధర్మాత్ముఁడగు రాముఁ డిట్లనియెఁ: "సుమంత్రా! భార్గవప్రముఖులగు ఋషిమహాభాగులను లోప లకుఁ దీసికొని రమ్ము" అనిచెప్పిన రామునిమాటలువిని ద్వారపాలుఁ డావరమునగా జేతులు జోడించుకొని యావచ్చిన తాపసులను లోపలఁ బ్రవేశింపఁజేసెను. తమతేజస్సుచేఁ బ్రకాశించువారు మహోత్సులు తాప సులు నగుటకుకంటె సాచ్చ్యగానేయున్నారు. వారు సర్వతీర్థముల యందును సంపాదింపఁబడిన పుణ్యజలముతోఁగూడిన కలశములను పట్టు కొనివచ్చి ఫలమూలాదికముతో రామునకు సమర్పించిరి. ప్రీతిపూర్వక ముగా ప్రేరితుఁడగు రాముఁడు వారిచ్చినవస్తువులుఁ బరిగ్రహించి యామునులతో నిట్లనియెఁ: "మహర్షులారా! ఇవిగో నాసనములు. యథోచితముగాఁ గూర్చుండుఁడు" అని రామునిమాట విని మహర్షులందఱును బంగారు వికారమైన బృసులయందుఁ గూర్చుండిరి. వారు కూర్చున్నపిదప పర పురంజయుఁడగు రాముఁడు నమస్కరించి చేతులు జోడించుకొని యిట్ల నియెఁ. "మహాత్ములారా! తమరాక కేమిప్రయోజనము? నావలనఁ గావల సిన దేమిగలదో సెలవిండు. మీయాజ్ఞను శిరసావహించి నెఱవేర్చుటకు సిద్ధముగా నున్నాఁడను. నారాజ్యము, నాజీవనము మొదలగునదంతయు బ్రాహ్మణులకొఱకే. నేను యథార్థముగాఁ జెప్పుచున్నాను" అని రాముఁ డనఁగానే వారందఱును సాధువాదములు ప్రారంభించిరి. మఱియు యమునాతీరవాసులగు ఋషులు పరమసంతోషముతోఁ గూడినవారై రామునితో నిట్లనిరి: "ఇట్లుచెప్పుట రామా! నీకేతగును గాని మఱియొక

రిం చుచుండు. ఇవియన్ని కొంచెపుబుద్ధులగు రాజులు గతించిరి. కార్తవీ
ర్యార్జున మహాత్ముండు ప్రతిజ్ఞ కొట్టివచ్చెను. నీవో బ్రాహ్మణులయందుఁగల
కారణకారణత్వము గానిమిత్తి యిట్లు ప్రతిజ్ఞ పట్టితివి. కాపున
మేకము వచ్చినదని చేర్చి నీవు సిద్ధ చేసినవిధ్వం. ఇంత సందియము లేదు. కా
మమోహమయమునందు బుద్ధిని చిక్కించుటు నీకే తగియున్నది."

61-వ సర్గము

ఆలవణాపరునికథ

భక్తుడు చెప్పినబుద్ధులలో రాముఁ డిట్లనియె: "మునులారా! నా
వలనఁ గానగినకార్యము చెప్పుఁడు. మీభయము పోవును గాక!" అని
యట్లనిగిన రాముని తోఁ భార్గవుఁ డిట్లనియె: "నరేశ్వరా! దేశమునకు
భయకారణము చెప్పెద నాలింపుము. రాజా! పూర్వము కృతయుగ
మందు లోకమునందు పెద్దకొడుకు మధువను రాక్షసుఁ డొకఁ డుండెడి
వాఁడు. వాఁడు మహాబలశాలియయ్యును బ్రహ్మణ్యుఁడు బుద్ధిశాలియు
నైయుండెడివాఁడు. వానికి దేవతలతోఁ మిక్కిలి స్నేహముగలదు. వీర్య
సంపన్నుఁడగు నామధుపు ధర్మమునందు మిక్కిలి యాసక్తుఁడు. అతఁడు
పుత్రనిగరార్చి వెక్కువేలసంవత్సరములు తప మాచరించెను. ఆతని
తపస్సునకు సంతోషించి శివుఁడు వర మిమ్మనఁబోయెను. ఆతనియందలి
గౌరవమునఁ సత్యధృతినొసఁగ వరమిచ్చెను. మఱియుఁ చనశూలమునుండి
శూలము సృజించి యిచ్చి యిట్లనియె: "ఓయీ! నీవు నాకనుగ్రహము
గలుగులాగున నిరుపమానమగు ధర్మము నాచరించితివి. నీయందు నాకు
గొప్పప్రీతిగలుగుటచే నీ కీయాయుధము నిచ్చుచుంటిని. ఈశూలము
మహావీర్యము, మహాప్రభము నని యెఱుఁగుము. నీవు దేవతలకును
బ్రాహ్మణులకును హానిచేయకుండ నున్నంతవఱకును నీయొద్ద నుండును.
హానిచేసితివేని నశించిపోవును. నీపైకి యుద్ధమునకు వచ్చినవానిని నశింపఁ
జేసి యీశూలము మరల నీచేతికి వచ్చును." ఈరీతిగా నామధురాక్షసుఁ
డీశ్వరునివలన వరము పొంది మరల నమస్కరించి యీశ్వరునితో నిట్లు
విన్నవించెను: "శివభగవానులవారూ! తాము సురాసురుల కీశ్వరత్వ
ముసు బొందియున్నారు. ఈయాయుధము నావంశమువారికి సంతతము
నుండునట్లుగూడ వరమియ్యవేఁడెదను." అనియిట్లు ప్రార్థించిన మధురాక్ష

సునిజూచి సభ్రూభూతపతి యగు శివుడు "దని యట్లు కానేల వైనను నా యనుగ్రహమునకుఁ బాత్రమగైన నీకోరిక వ్యర్థమ్ముగాదు గనుక నీ కుమారునికిమాత్రమే యాయుధమై యుండునని వరమిచ్చెను. ఎంత వఱకు నీకుమారునిచేతిలో నీశూలముండునో అంతవఱకును వాని నెవ్వరును జయింపఁజాలరు. వేయేల? వాడు నాతో సమానుడగు"ననెను. ఇట్లు మధురాక్షసుఁడు శివునివలన వరములు పొంది తనయిల్లు దేవేశ్వరమానవముగాఁ జేయించెను. ఆతనిభార్యయే రావణాసురుని పినతాత కూఁతు కూఁతురు కుంభీనసి యనునది. ఆది శిశ్వానసుతను గంధర్వుని వలన ననల యమదానియందుఁ బుట్టినది. దానికొడుకు లవణాసురుఁడు. వాఁడు మహాపరాక్రమశాలి. అతి దారుణమైనవాఁడు. వాఁడు బాల్యమునుండియుఁ బాపములే చేయుచుండెను. అట్టి దుర్వినయ సంపన్నుఁడగు కొడుకునుజూచి మధువు కుపతుఁడై పుఃఖించెనేకాని వాని నేమియు ననఁడయ్యెను. ఆమధు వీలోకమును విడిచి వరుణలోకమునకుఁ బోవుచుఁ గొడుకున కాశూలము నిచ్చి శివునిసభము సంగతి వినిచెను. వాఁడు మొదలే దుర్మార్గుఁడు. ఆపైన యాశూలముయొక్కప్రభావము వలన మూఁడులోకములను బాధించుచున్నాఁడు. అందును మాబోంటి మునులను వాఁడు మఱియు బాధించుచున్నాఁడు. రామా! లవణాసురుఁ డిట్టిప్రభావముగలవాఁడు. వానియొద్దనున్నశూల మట్టిది. ఉన్నసంగతి విన్నవించుకొంటిమి. అటుపైని నీచిత్తము మాయదృష్టము. నీకిన్న మాకు గతి లేదులేదు లేదు. మేమిదివఱ కెందఱురాజులనో శరణువొచ్చితిమి గాని యెవ్వరును మాభయమును దీర్చి కాపాడఁజాలకపోయిరి. ఇపుడు మేమందఱమును నీవు రావణారుని సపుత్రమిత్రాదులతోఁ జంపితివని విని నీవేతప్ప నీక మమ్ములను రక్షించువారు లేరని నిన్ను శరణువొచ్చితిమి. కావున లవణునివలన భయపడిన మమ్ములను గాపాడి పుణ్యము గట్టుకొనుము. రామా! మాభయకారణమంతయుఁ జెప్పితిమి. దానిని దొలఁగించుటకు నీవే తగినవాఁడవు. అహీనవిక్రమా! నీవు మాకోరికి నెఱవేర్పుము."

62వ సర్గము

రాముఁడు లవణుని జంపించెద ననుట

అని యిట్లు ఋషులు చెప్పినమాటలు విని రాముఁడు చేతులు

జోడించుకొని వారితో నిట్లనియె: "వాఁ డెట్టియాచారముగలవాఁడు? వాని కాహారమేమి? వాఁడు నివసించు చోట్లేవి?" అని యడిగిన రామునిమాటలు విని మునులంతయు లవణుఁ డెట్లువృద్ధిపొందెనో దాని నిట్లు చెప్ప మొదలిడిరి: "రామా! వానికి సర్వజంతువులు నాహారమే; కాని విశేషించి క్రూరసుఁడగు దినుచుండును. వాని యాచారము నిత్యమును రౌద్రతయే. వాఁడు మధువనమందుండును. వాఁడు వేల కొలఁది సింహములను వ్యాఘ్రములను మృగములను జంపి, మనుష్యుల నాపైని జంపి నిత్యమును భోజన మాచరించుచుండును. మహాబలుఁడగు నాలవణాసురుఁడు మధ్యమధ్య నితరజంతువులనుగూడఁ జంపి తిను చుండును. వేయేల? వాఁడు సంహారమున కుపక్రమించినచో నోరు తెఱచుకొన్న యమునిఁబోలునని చెప్పక తప్పదు." అనిచెప్పిన మునుల మాటలు విని "మునులారా! నేను వానిని దప్పక చంపించెదను. మీ రిటుపైని వానికి భయపడవల"దని ధైర్యము చెప్పెను. ఇట్లుగ్రతేజులగు మునులతోఁ బ్రతిజ్ఞపట్టి తమ్ములనందఱనుజూచి యిట్లనియె: "తమ్ములారా! లవణుని జంపువారెవ్వరు? వాని నెవ్వనిభాగముగా నిర్ణయించుకొంటిరి? భరతుని భాగమా? లేక శత్రుఘ్నుని భాగమా? వేగముగఁ జెప్పుఁ" డన భరతుఁ డిట్లనియె: "అన్నా! నేను వానిని జంపెదను. నాభాగముగా నేర్పఱుపవలెను" అనియిట్లు ధైర్యశౌర్యసమన్వితముగాఁ జెప్పినభరతుని పలుకు విని లక్ష్మణునితమ్ముఁడు శత్రుఘ్నుఁడు వెంటనే కనకాసనమునుండి దిగి నిలువఁబడెను. అతఁడు రామునకు నమస్కరించి యిట్లనియె: "అన్నా! మనభరతుఁడు చేయవలసినంతపని యిదివఱకే చేసియున్నాఁడు. మీరు పూర్వమందండకలో నున్నప్పు డీయుర్వీత్యాపట్టణమును బాలించెను గాదా! మీరు వచ్చునఱకును నీతఁడు పడిన సంతాప మిట్టిదని చెప్పుటకు వలనుపడదు. అదిగాక యితఁడు బహుదుఃఖములనుగూడ ననుభవించి యున్నవాఁడు. నందిగ్రామములోనుండి దుఃఖశయ్యలపైనే శయనించి దుఃఖములపాలాయెను. ఫలములు దుంపలు భుజించెను. జటలు ధరించెను. నారచీరలు గట్టెను. ఇదివఱకే యితఁ డెక్కువదుఃఖములను బొంది యున్నవాఁడు మరల దుఃఖములను బొందు టుచితముగాదు. అదియునుంగాక, కింకరుఁడ నేనుండఁగా నితఁడేల శ్రమపడవలయును" అని శత్రుఘ్నుఁ డనుచుండఁగా రాముఁడిట్లనియె: "సరియే శత్రుఘ్నా! అట్లే చేయుము.

నాయానతి నెఱుఁగఁజేయుదుము. నిన్నిపుడే మధురాపురిని నగరమునఁ గఱిపి కించెదను. భరతునికి శ్రమగలుగునని దోఁచుచుండుటవేని యతని నాఁపుము. అడవిగాక సీమ్రాం జేరరాఁదగవు; కృతకృత్యుఁడవు; రాజ్యమేలఁ జాలినవాఁడవు. ఏవఁడు శత్రుప్రభు వెల్లఁబుచి తత్క్షణమున వెంటనే మఱొకరాజు కుంచఁదగు వాఁడు నరకియుండ బోఁడవసరము. నీవు పాపనిశ్చయుఁడగు లవణుని జంపి నాకూఁటియుండు గుజేయుంచుకొని ధర్మముగా రాజ్యమును బరిపాలింపుము. సోదరా, శత్రుఘ్నా! నామాటకు బదులు చెప్పకుము. బాలుఁడగుతఁడు డొల్లచెప్పినమాట తప్పక వినవలయును. శత్రుఘ్నా! నాయిష్టప్రకారము మీపురము నేయఁబోవు నఁటిచేఁక మంగీకరింపుము. అదియును వసిష్ఠాదులగు విప్రులచే విధిమంత్రపురస్సరముగఁ జేయఁబడును."

63-వ సర్గము

శత్రుఘ్నుని మధురకు రాజుగాఁ జేయుట

రాముఁడిట్లు చెప్పఁగానే మఱుల నిర్ణయపడి వీక్ష్యసంపన్నుఁడగు శత్రుఘ్నుఁడు మెల్లమెల్లఁగా నిట్లనియెఁ: "ఈశ్వరా! ఈవిషయము నే నధర్మముగా భావింతును. పెద్దలుండఁగాఁ జిన్న లభిషేకింపఁబడుదురా? తప్పక నీశాసన మాచరింపఁదగియున్నది. అదియునుంగాక, నీశాసనము దాఁటుటకు వీలుగానిది. మహావీరా! రామా! నీవలనను భ్రాతులవలనను నేను వినియుంటిని. భరతుఁడు లవణునిజంపుటకుఁ బ్రతినపట్టుచుండఁగా నేను బదులు చెప్పరాదు. అయినను నేనే లవణునిజంపెద ననియుంటిని. అనఘానిమాట యన్నందులకు నాకీయర్హతిరూపమైన రాజ్యాధికారము తటస్థించినది. పెద్దవాఁడు చెప్పుచుండఁగా నే నూరకయుండవలసినది. అ ట్లుండకపోవుట యధర్మము. మఱేయుఁ బరలోకమును గలిగింపనిది. ఇది వటి కైనదేచాలును. ఇపుడు మరల బదులు చెప్పను. ఒకదానికే చాలుఁ జాలును. ఇఁక రెండవమాటకుఁగూడ నాకు దండన లభించును. అట్లు కాఁగూడదు. పురుషర్షభ! నేను నీకుఁ గింకరుఁడను. నావిషయమునుఁ దటస్థించిన యధర్మమును బరిహరింపుము" అనియిట్లు శత్రుఘ్నుఁడనఁగా రాముఁడు సంతోషించి భరతుని లక్ష్మణుని జూచి యిట్లనియెఁ: "మీరు రాజ్యాభిషేకమునకు సంభారములు సిద్ధము చేయుఁడు. ఇపుడే నేను

శత్రుఘ్నునకు రాజ్యాభిషేకము చేసెదను. నే నాజ్ఞాపించితినని పురోహితుని, పౌరులను, ఋత్విజులను, మంత్రులను వెంటనే రావింపుఁడు" అని రాముఁ డాజ్ఞాపించినతోడనే వారు పురోహితాదులను రావించి సంభారములు సిద్ధపఱిచిరి. రాజులు, బ్రాహ్మణులు రాజభవనములోఁ బ్రవేశించిరి. అప్పుడు శత్రుఘ్నునకుఁ బట్టాభిషేకము ప్రారంభింపఁబడినది. అది రాఘవులకును, పౌరులకును సంతోషజనకరమైనది. శత్రుఘ్నుఁ డభిషిక్తుఁడై పూర్వము సేనాపత్యమునం దభిషిక్తుఁడై యింద్రాదులతోఁ గూడిన కుమారస్వామివలెఁ బ్రకాశించుచుండెను.

అక్లిష్టకర్ముఁడగు రామునిచే శత్రుఘ్నుఁ డభిషిక్తుఁడు కాఁగానే పౌరులు బహుశ్రుతులగు బ్రాహ్మణులు సంతోషించిరి. కౌసల్య, సుమిత్ర, కైకేయింకను రాజభవనమందున్నస్త్రీలు మంగళోత్సవము జరపిరి. శత్రుఘ్నునకుఁ బట్టాభిషేకము కాఁగానే యమునాతీరవాసులగు మునులు లవణుని జచ్చినవానినిగానే తలంచిరి. తరువాత రాముఁడు తమ్ముని తొడలపైఁ గూర్చుండఁబెట్టుకొని యతనికిఁ దేజమును హెచ్చుచేయుచు మధురముగా నిట్లనియెఁ: "తమ్ముఁడా! ఈబాణ మమోఘము. దీనిచే లవణుని దప్పక చంపఁగలవు. ఇది దివ్యబాణము, శత్రుపట్టణములను జయించునది. మఱియు నీబాణము స్వయంభువు. దేవదేవుఁడు సురాసురుల కగపడనివాఁడు సముద్రములోఁ బండుకొని యున్నప్పు డాయనచే సృజింపఁబడినది. ఇది సర్వభూతములకును నదృశ్యమగుటచే, శరోత్తమమైనది. దురాత్ములగు మధుకైటభులను వధించునిమిత్తమై సృజింపఁబడినది. క్రోధముచే నొడలెఱుఁగనియపుడు దీనిని సృజించి మధుకైటభులను దీనిచే వధించెను. అట్లు మధుకైటభులను జంపి జనుల యనుభవమునకై లోకములను సృజించెను. దీనిని నేను రావణుని వధించుటకుఁగూడఁ బ్రయోగింపఁలేదు. అట్లు ప్రయోగించితినేని భూతములకు భయము గలుగునని తలంచితిని. శివుఁడు లవణునితండ్రి మధువను రాక్షసునకు శూల మొకటి యిచ్చెను. అది యిపుడు వానికుమారుఁడగు లవణునియొద్ద నున్నది. వాఁడు దాని నింట నుంచి మాటిమాటికిని బూజించుచు నలుదిక్కులకును బోయి యాహారము సంపాదించుకొనుచుండును. ఎవరైనను దనపైకి యుద్ధమునకు వచ్చి పిలిచినచో వాఁ డాశూలమును గైకొని వారిని భస్మముచేయును. కావున నీవు తమ్ముఁడా! వాఁడాశూల మేమరియుండఁగాఁ

బుధములోనికిఁ బ్రవేశింపకుండ ద్వారము గాచి యాయుధముపట్టుకొని సిద్ధముగా నుండుము. ఎక్కడను వాఁడు పురములోఁ బ్రవేశింపఁబోవ్రుము. పోనీయక వానిని జంపుము. అట్లు చేయనిచో వానిని జంపుట సాధ్యము గాదు. నేను జెప్పినట్లు చేసితివేని వాఁడు తప్పక వినాశమును బొందును. నీకు వానియొక్కయు వానికాలమునొక్కయుసంగతి యంతయుఁ జెప్పి తిని. శ్రీమంతుఁడగు శివభగవానునికృత్యము పాఁటి వీలుగానిది గదా!

64-వ సర్గము

రాముఁడు సైన్యమును లవణునిమీఁదికిఁ బంపుట

శ్రీరామఁడిట్లు తమ్మునితో మాటిమాటికిని జెప్పి ప్రశంసించి మఱల మఱియొకసంగతి చెప్పమొదలిడెను: "తమ్ముఁడా! శత్రుఘ్నా! ఇదిగో నాలుగువేలగుఱ్ఱములు, రెండువేలరథములు, ఉత్తమములగు నేనుఁగులు మూఁడు, నానాపణ్యోపశోభితములగు నంతరాపణవీథులు, నటులు, నర్తకులు మొదలగువారిని నీవెంటఁదీసికొనిపొమ్ము. మఱియు నీకుఁ గావలసినంతధనము దీసికొనిపొమ్ము. హృష్టము, పుష్టము, అనుద్ధతమునగు సైన్యమును దీసికొనిపొమ్ము. వాఁడిమనసు రంజించునట్లు మాటలాడి వలసినంతధన మిచ్చుచుండుము. అచట ధనముండదు; భార్యలుండరు; బంధువు లుండరు; నీవున్నచోటున భృత్యవర్గము సుప్రీతమై యుండవలయును. ముందుగా సంతోషమును గలిగించి వలసినంత సైన్యమును బంపి తదువాత నీవొక్కరుఁడవే ధనుష్పాణివై మధుపురము లోనికిఁ బొమ్ము. నీవు యుద్ధమునకు గోరి వచ్చుచున్నట్లు వానికిఁ దెలియనీయకుము. వాని కనుమానము గలుగకుండ వెళ్లుము. వానికి వేఱుగా మృత్యువే లేదు. వానికంటఁబడినవాఁడు తప్పక మృతినొందును. వానిని గ్రీష్మముపోయి వర్షాకాలమురాఁగా నాసమయమునఁ జంపుము. వానిని జంపుట కదియే తగిన సమయము. నీసైనికులు మహార్ణవమును బుష్కరించుకొని ముందుగాఁ బోవ్రుదురుగాక! గ్రీష్మముండఁగానే వారు గంగానదిని దాఁటిపోవ్రుదురుగాక! ఆగంగాతీరమున సైనికులను నిలిపి జాగరూకుఁడవై లఘువిక్రముఁడవగు నీవు ముందుగా ధనుష్పాణివై పొమ్ము" అని రాముఁడు చెప్పినతోడనే సైనికులను మహాబలవంతులను రప్పించి వారితో నిట్లనియె: "సైనికులారా! మీకు నివాసస్థానము లేర్పఱుపఁబడియున్నవి. అందు

మీరు నివసింపవచ్చును. ఎవరికి నేవిధమైనబాధయుఁ గలుగకుండ నిర్విరోధముగ నుండుఁడు." ఆప్రకారముగా వారికాజ్ఞాపించి సైన్యమును బంపించి కౌసల్యాసుమిత్రాకైకేయులకు నమస్కరించెను. రామునకుఁ బ్రదక్షిణముచేసి సాష్టాంగనమస్కారమొనరించి రామునిచే ననుజ్ఞాతుఁడై, శత్రుఘ్నుఁడగు నాశత్రుఘ్నుఁడు లక్ష్మణునకును భరతునకును నమస్కరించి చేతులు జోడించుకొని పురోహితుఁడగు వసిష్ఠభగవానునకుఁ బ్రదక్షిణనమస్కారము లాచరించి వారివారి యాశీర్వాదములను బొంది బయలుదేఱెను. అతఁడు ముందుగా నేనుఁగులు గుఱ్ఱములు రథములు మొదలగువానితో సంకులమైన సైన్యమును బంపించి, యొక్కమాసము వఱకు నన్నగారియొద్దనేయుండి తరువాత శత్రుఘ్నుమీఁదికి యుద్ధమునకు వెడలెను.

65-వ సర్గము

వాల్మీకి శత్రుఘ్నునకు సౌదాసునికథ చెప్పుట

ఇట్లు బలమునంతయు ముందుగాఁబంపి నెలదినములు గడచిన తరువాత శత్రుఘ్నుఁ డొక్కఁడును త్వరితముగా బయలుదేఱి వెళ్లెను. అట్లు రెండుదినములుమాత్రము దారిలోనిలిచి వాల్మీకిమహాముని యొక్కపుణ్యాశ్రమమందు నివసించెను. అతఁడు వాల్మీకిమహాముని కి నమస్కరించి చేతులు జోడించుకొని యాయనతో నిట్లనియె: "భగవానులవారూ! మాయన్నగారియానతిపై నిట్లు వచ్చితిని. నేఁటిరాత్రి యిచ్చటనుండి రేపు తెల్లవాఱినతోడనే పశ్చిమదిశకుఁ బోయెదను" అనిచెప్పిన శత్రుఘ్నుని మాటలు విని మునిపుంగవుఁడగు వాల్మీకి నవ్వి మహాత్ముఁడగు శత్రుఘ్నునితో నిట్లనియె: "మహాయశా! నీకు స్వాగతము. ఇది రఘునంశపువారి యాశ్రమము. నావలన నాసనము, పాద్యము, అర్ఘ్యము మొదలయిన వంగీకరింపుము. మఱియు నేఁజేయుపూజను బరిగ్రహించి ఫలములను మూలములను భుజింపు"మన నతఁడట్లు చేసి మిక్కిలి తృప్తిని బొందెను. అతఁడు భుజించిన తరువాత వాల్మీకితో నిట్లనియె: "మొదట నీయాశ్రమమెవ్వరిది? ఇచ్చట యజ్ఞసమృద్ధి పూర్వము జరిగినట్లు గనుపడుచున్న"దన నాతనితో వాల్మీకి యిట్లనియె: "శత్రుఘ్నా! ఇది పూర్వ మెవరిదో చెప్పెదను వినుము. మీవంశములోఁ బూర్వము సుదాసుఁడను రా జుండెడి

వాఁడు. అతనికుమారుఁడు వీరసహుఁడను నతఁడు వీర్యవంతుఁడును, అతిథార్తికుఁడునునై యుండువాఁడు. ఆతఁడు బాల్యమునందే వేఁటకు బయలుదేఱి, శార్దూలాకారమును ధరించి వేలకొలఁదిగ మృగములను భక్షించుచు సంతుష్టి యన నెట్టిదో యెఱుఁగకయుండు నిద్దఱు రాక్షసులను జూచెను. అతఁ డట్లారాక్షసులను, నిర్మృగమైన యడవిని జూచి చాలఁ గోపించి యొకరాక్షసుని బాణముతోఁ గొట్టెను. పురుషభుఁడగు సౌదాసుఁ డట్లొకనిని జంపి విజ్వరుఁడు విగతామర్షుఁడునై రెండవరాక్షసుని జూచెను. అటు చూచుచున్న సౌదాసునిజూచి హతుని సహోదరుఁడగు రాక్షసుఁడు చాల సంతాపమును బొంది సౌదాసునితో నిట్లనియెఁ: "నీవు నిరపరాధుఁడగు నాసహోదరుని గొట్టితివి గనుకఁ బాపాత్ముఁడా నీకుఁ బ్రతిక్రియ చేసెదను" అని ప్రత్యక్షముగఁ జెప్పి వాఁడచ్చటనే యంతర్ధానమును బొందెను. మఱికొంతకాలమున కారాజు మిత్రసహాఁడాయెను. ఆరా జియాశ్రమసమీపమున వసిష్ఠునియాజమాన్యముక్రింద నశ్వమేధయాగ మారంభించెను. ఆయజ్ఞము చాలసంవత్సరములవఱకును జరిగినది. వేయేల? అది పరమసమృద్ధమై దేవతలయజ్ఞముతో సమానముగ నుండెను. తరువాత యజ్ఞము పూర్తియగుచుండఁగా వెనుకటివైరమును స్మరించుకొని యారాక్షసుఁడు వసిష్ఠునిరూపమును ధరించి సౌదాసుఁడనురాజుతో నిట్లనియెఁ: "రాజా! నీయశ్వమేధము పూర్తియైనది. కనుక నాకు మాంసముతో భోజనము పెట్టుము. వేగము కావలెను. ఆలోచింపకుము." ఇటు బ్రాహ్మణరూపముతో వచ్చి రాక్షసుఁడనఁగానే రాజు వంటలో నేర్పుగలవానిని బిలిచి యిట్లనియె.

"ఓయీ! మాగురువు సంతోషించునట్లు మాంసముతోఁగూడిన హవిస్సును మంచి రుచిగా నుండునట్లు వేగము సిద్ధము చేయుము" అని రాజు చెప్పఁగానే వంటవాఁడు తొందరపడిన మనస్సుగలవాఁడైయుండెను. ఆరాక్షసుఁడు మఱల వంటవానివేషము నవలంబించెను. వాఁడు మనుష్యమాంసమును వండి రాజుతో "రాజా! ఇది రుచియగు హవిస్సు మాంసముతో సిద్ధము చేసితినో" అనెను. ఆరాజు దానిని దనభార్యతోఁ గూడ వసిష్ఠునకు నివేదించెను. ఆయనభార్య మదయంతి రాక్షసుఁడు వండినదానిని వసిష్ఠునకు వడ్డించినది. మనుష్యమాంసమును దనకుఁ శాస్త్రముల్లో వడ్డించియుండుట తెలిసికొని ముని చాలఁ గోపించి రాజుతో

నిట్లనియెఁ: "రాజా! నాకు మనుష్యమాంసమును బెట్టితివి గనుక నీకెప్పు డును నీమనుష్యమాంసమే యాహారమగుచుండుఁగాక!" యని శపింపఁ గానే సౌదాసుఁడును గోపించి చేతితో జలము గ్రహించి వసిష్ఠుని శపింపఁబోఁగా నతనిభార్య మదయంతి వారించెను. "నాథా! వసిష్ఠభగ వానులవారు మనకుఁ బ్రభువు. కావున దైవతుల్యుఁడగు పురోహితునిపై నలుక వూని మనల శపింపఁగూడదు" అని భార్య నివారింపఁగా, నతఁడు క్రోధమయమును తేజోబలసమన్వితమును నగు నాయుదకమును దన పాదములమీఁదను బోసికొనెను. అందువలన నారాజుపాదములు కల్మా షత్వమును బొందినవి. అదిమొద లామహాకీర్తియగు సౌదాసుఁడు కల్మాష పాదుఁడని ప్రసిద్ధినొందెను. ఆరాజు భార్యతోఁగూడ మాటిమాటికిని నమస్కరించి బ్రాహ్మణరూపముతో రాక్షసుఁ డన్నమాటలను స్మరింపఁ జేయఁగా, వసిష్ఠుఁడు ధ్యానదృష్టితోఁ గనుఁగొని యదియంతయు రాక్ష సునికృత్యమనుగా భావించి రాజుతో నిట్లనియెఁ: "రాజా! నేను కోపించి నీకు శాపమిచ్చితిని. అదిత్రిప్పుట కెవ్వరికిని శక్యముగాదు. కాని నీకు వరమిచ్చెదను గైకొనుము. నేనిచ్చినశాపమునకుఁ బండ్రెండుసంవత్సర ములే పరిమితి. అటుపై నది నిన్ను బాధింపదు. నాయనుగ్రహమువలన రాజా! గడచినదానిని స్మరింపవు" అని చెప్పఁగానే, యారాజు సంతో షించి యాశాపము ననుభవించి మరల నెప్పటియట్లు రాజ్యమును బొంది ప్రజలను బరిపాలించెను. ఇది యాకల్మాషపాదునియజ్ఞసదనము. నా యాశ్రమమునకు సమీపమునఁనే యున్నది. "శత్రుఘ్నా! నీవడిగితివి గనుకఁ జెప్పితిని." అట్లు శత్రుఘ్నుఁడు వాల్మీకిమహాముని చెప్పిన సౌదా సుని ఘోరమైనకథను విని యాయనకు నమస్కరించి పర్ణశాలలోఁ బ్రవే శించెను.

౬౬-వ సర్గము

కుశలవులజన్మము

శత్రుఘ్నుఁడు పర్ణశాలలోఁ బ్రవేశించిన సమయమునఁనే సీత యిద్దఱబాలకుమారులను ప్రసవించినది. తరువాత నర్ధరాత్రసమయమున మునికుమారులు సీత ప్రసవించిరిదని వాల్మీకిమహాముని తోఁ శుభవర్తమా నము నిట్లు చెప్పిరి: "భగవానులవారూ! రామునిభార్యయగు సీతాదేవి యిద్దఱబాలకుమారులను ప్రసవించినది. కావున మహాతేజా! భూతేములలు

నివారించు రక్ష చేయవలయును" అనిచెప్పిన బాలురమాటలు విని వాల్మీకిమహాముని ప్రసూతిగృహమునొద్దకుబోయి బాలచంద్రునితో సమానులై దేవపుత్రులవంటి తేజశ్శాలులను కుమారులను జూచెను. భూతప్రేతపిశాచాదులు చేరకుండ రక్ష చేసెను. అతడు కుశముష్టిని లవమును బట్టుకొని వారికి భూతవినాశకరమగు రక్షను జేసెను. ముందు పుట్టిన బాలునకు మంత్రములచే సంస్కరింపబడిన కుశలతో మార్జన మొనరించుటచే గుశుడనియే పేరు గలిగినది. రెండవ బాలునకు లవ ముచే మార్జన మాచరించుటచే లవుడను పేరు గలిగినది. అట్లు కవలయై పుట్టిన వారికిద్దఱికిను గుశలవులని పేరు కలిగినది. అపుడు వాల్మీకిమహా ముని "నాచే నుంచబడిన యీ పేళ్లతోడనే వీరిద్ధఱును ఖ్యాతిమంతు లగుదు" రనిచెప్పి తనచేతిలో నున్న రక్ష నచ్చటి స్త్రీలచేతి కీయఁగా వారు జాగ్రత్తగా వారికి రక్ష చేసిరి. అపుడు రక్షాకాలమున వృద్ధ లగుస్త్రీలు గోత్రము, తలిదండ్రుల పేళ్లను నుచ్చరించిరి. ఆయర్ధరాత్రసమ యమున శత్రుఘ్నుఁడు శుభవార్త విని తరువాతఁ బర్ణశాలలోనికిఁబోయి "అమ్మా! దైవానుగ్రహ" మనెను. అట్లతఁడు సంతోషించుచుండఁగా నావరాకాలపురాత్రి యతివేగముగా నతిక్రమించిపోయినది. తెల్లవాఱిన తోడనే శత్రుఘ్నుఁడు పౌర్వాహ్ణికకృత్యములు నిర్వర్తించుకొని వాల్మీక భగవానునియొద్ద సెలవుపొంది మరలఁ బశ్చిమాభిముఖుఁడై వెళ్లిపోయెను. అట్లతఁ డేడురాత్రులు మార్గములో విశ్రమించి యమునాతీరమందలి పుణ్యకీర్తులగు మునులయాశ్రమములలో నివసించెను. ఆశత్రుఘ్నుఁడు భార్గవప్రముఖులగు ఋషులతోఁగూడ సభిరూపములగు కథలు విమలు నివసించెను. నరేంద్రకుమారుఁడును మహాత్ముఁడును నగు నాశత్రుఘ్నుఁడు రఘుప్రవీరుఁడు కాంచనాద్యులగు మునులతోఁగూడి యపుడు బహు ప్రకారములగు కథలచే నారాత్రిని విరమింపఁజేసెను.

67-వ సర్గము

లవణుని బలాదివర్ణనము

తరువాత రాత్రి ప్రవర్తించినతోడనే శత్రుఘ్నుఁడు భృగువంశమగు భార్గవచ్యవనుని మూఁచి లవణుని బలమునుగూర్చి యడిగెను: "ఆర్యా! వానిశూల మెట్టిబలముగలది? ఆశూలముచే బూర్వమెవ్వరు వినాశ

మును బొందిరి?" అని యిట్లడిగిన శత్రుఘ్నునిమాటలు విని చ్యవనుఁ డిట్లనియెఁ: "శత్రుఘ్నా! ఆలవణుఁడు చేసిన కృత్యము లసంఖ్యములు. కాని వాఁడు మాంధాతవిషయమై చేసినది చెప్పెదను వినుము: పూర్వ మయోధ్యయందు యువనాశ్వునికుమారుఁడు మాంధాత బలవంతుఁడు ముల్లోకములయందును బేరుపడినవాఁడు గలఁడు. అతఁ డీభూలోకము నంతను దనయధీనముగాఁ జేసికొని దేవలోకమును జయించుటకుఁ బ్రయ త్నించెను. ఆతనిప్రయత్నమున కింద్రాదిదేవతలు భయపడిరి. ఆరాజు దేవేంద్రుని యర్ధాసనమును, అర్ధరాజ్యమును దేవతలసేవయు సంపా దింపఁ బ్రతిజ్ఞపట్టెను. ఇంద్రుఁ డతనిపాపసంకల్పమును దెలిసికొని మాంధాతతో సాంత్వపూర్వకముగా నిట్లనియెఁ: "రాజా! నీవు మనుష్య లోకమునకు రాజవు. భూమిని స్వాధీనముగాఁ జేసికొనకుండ దేవరాజ్య మును గోరుచున్నావు. నీకు భూమియంతయు స్వాధీనమైయున్నయెడల సభృత్యబలవాహనుఁడవై వచ్చి దేవరాజ్య మేలుకొనుము." ఇట్లు చెప్పుచున్న యింద్రునితో మాంధాత యిట్లనియెఁ: "ఇంద్రా! నీవట్లను చున్నావుగదా? భూమిలో నాశాసన మెచ్చోటను జెల్లకుండ నున్నదో చెప్పుము" అన నింద్రుఁ డిట్లనియెఁ: "రాజా! లవణుఁడు మధువనములో నున్నాఁడు. వాఁడు నీయాజ్ఞను లక్ష్యపెట్టుచున్నాఁడా?" అని యిట్లు విప్రియముగా నింద్రుఁడు చెప్పినమాటవిని సిగ్గుపడి తలయెత్తి మాట లాడఁజాలకపోయెను. శిరస్సు వంచుకొనియే యింద్రుని యనుమతికొని మాంధాత మరల నీభూలోకమునకు వచ్చెను. అతఁడు మనస్సున నమర్షము నుంచుకొని సభృత్యబలవాహనుఁడై లవణుని స్వాధీనము చేసికొనుటకై మధువనమునకు వచ్చెను. అతఁడు లవణునితో యుద్ధము చేయఁగోరి తనదూతను వానియొద్దకుఁ బంపెను. ఆదూత లవణుని యొద్దకుఁబోయి యెన్నో విప్రియవాక్యములు పలికెను. అట్లు పలుకు చున్నదూత నాలవణుఁడు భక్షించెను. ఎప్పటికిని దూతరాకుండుటచే మాంధాతకోపించి నలువైపులనుండియు బాణవర్షముగురిపించి లవణుని వీడించెను. తదవాత నాలవణుఁడు నవ్వి శూలముగైకొని సపరివార ముగా మాంధాతను జంపుటకై కాశూలమును బ్రయోగించెను. ఆశూల మందఱను భస్మముచేసి మరలి వానిచేతికిఁ బోయినది. ఈరీతిగా నట్టి మాంధాతృచక్రవర్తి నిశ్శేషముగా వానిశూలముచే మృతినొందెను.

కావున వానిశూలముయొక్కశక్తి యిట్టిదని వచింప వీలులేదు. అయినను నీవు రేపుదయము వాని నిస్సంశయముగాఁ జంపెదవు. వాఁడాయుధము చేతిలో లేకుండ నుండుసమయముమాత్రము కనిపట్టిన లెస్స. అప్పుడని జయము తప్పదు. నీవు వానిని జంపితివేని లోకములకు మేలు గలుగును. శత్రుఘ్నా! వానియొక్కయు వానిశూలముయొక్కయు బల మట్టిది. నీకంతయుఁ జెప్పితిని. ఆరీతిగా వాఁడు మాంధాతను జంపెను. మహాత్మా! శత్రుఘ్నా! నీవు రేపు ప్రభాతమునం దప్పక లవణుని జంపి తీరెదవు. నాకావిషయమున సందియము లేదు. వాఁడు చేత శూలము లేకుండ మాంసమునిమిత్తమై యడవికి బయలుదేఁకినపుడు నీకుఁ దప్పక జయము గలుగును.

68-వ సర్గము

శత్రుఘ్నుఁడు లవణు వడ్డగించుట

శత్రుఘ్ననకు జయమును శుభమును గోరుచు మునులు కథలు చెప్పుచుండఁగా శీఘ్రముగా రాత్రి తెల్లవాఱినది. తెల్లవాఱినతోడనే లవణాసురుఁడు భక్ష్యాహారప్రచోదితుఁడై పట్టణమునుండి బయలు దేఱెను. ఇంతలో వీరుఁడగు శత్రుఘ్నుఁడు యమున దాఁటి ధనుష్పాణి యై మధుపురద్వారమందు నిలిచెను. రెండుయామము లగునప్పటికిఁ గ్రూరకర్ముఁడగు లవణుఁడు వేలకొలఁది జంతువ్రులనుజంపి యాభారమును వహించి వచ్చెను. వాఁడు ద్వారమందున్న శత్రుఘ్నుని జూచెను. "నీ వీయాయుధము పట్టుకొనియుంటివిగదా! యేమిచేయుదు"వని యడిగెను. మఱియు "నరాధమా! నీవంటివారిని వేలకొలఁది పాయుధులను భక్షించితిని. నీకుఁ గాలము గూడివది కాఁబోలును. పురుషాధమా! నేఁడు నాకు సంపూర్ణముగా నాహారము దొరకినది. ఓరీదుర్మతీ! నీయంతట నీవే వచ్చి నానోటిలోఁ బ్రవేశించితివేలరా?" అనియిట్లు పలుకుచున్న వాఁడును మాటిమాటికిని నవ్వుచున్న వాఁడును నగు లవణునిజూచి వీర్యసంపన్నుఁడగు శత్రుఘ్నుఁడు రోషమువలనఁ గన్నులెఱ్ఱఁజేసెను. ఇట్లు రోషాభిభూతుఁడైన శత్రుఘ్నుని సర్వశరీరమునుండియుఁ దేజోమయములయిన మరీచులు బయలుదేఱినవి. మఱియు నతఁడు కోపించి యాకాశమునితో నిట్లనియె: "ఓరీదుర్బుద్ధీ! లవణా! నీతోద్వంద్వయుద్ధము చేయవచ్చితినిరా.

నేను దశరథమహారాజునకుఁ గుమారుఁడను; శ్రీరామునకుఁ దమ్ముఁడను. నిత్యమును శత్రువులనుజంపు శత్రుఘ్నుఁడనుపేరుగలవాఁడను. నిన్నుఁ జంపుటకై వచ్చితిని. ఇటువంటి నాకు నీవు ద్వంద్వయుద్ధమిమ్ము. సర్వజీవులకును శత్రుఁడవగు నీవు నాయెదుటినుండి జీవముతోఁ బోఁజాలవ్ఞ" అని యిట్లు శత్రుఘ్నుఁడనుచుండఁగా రాక్షసుఁడు నవ్వుచు నిట్లనియె: "దుర్మతీ! దైవవశమున నాకంటఁబడితివి. నా పెద్దతల్లియన్న రాక్షసరాజు రావణుఁడు మీయన్నచే స్త్రీనిమిత్తమై చంపఁబడెను. రావణుని కులక్షయమంతయు విని క్షమించితిని: మీరేకుమాత్రపువారని లక్ష్యముచేయనైతిని. నేను గొప్పగొప్పవారిని జంపితిని. నాకంటఁబడును తృణసమానులు. వెనుకటివారు, మీబోఁటి యిప్పటివారు, ముందు పుట్టఁబోవువారు ప్రతివారును నాకు లోఁగిపోవువారే కాని నన్నెదిరింపఁజాలరు. దుర్మతీ! నాతోఁ యుద్ధముచేయవచ్చితివేమి? అటులేని రమ్ము; నీబలుపు తీర్చెదను. నే నాయుధము పట్టుకొని యిపుడే వచ్చెదను; క్షణమునే పోఁగుము. నీ కోరిక తీరును. నిన్ను జయించుట కాయుధము సిద్ధముచేసికొని వచ్చెదను" అను లవణునిమాటలు విని శత్రుఘ్నుఁడిట్లనియె: "ఓరీ రాక్షసాధమా! నాయెదుటినుండి బ్రతికిపోఁజాలుదువటరా? ప్రాజ్ఞుఁడగువాఁడు శత్రువగపడినపుడు విడుచునా? ఎవఁడు భయస్వభావముగల బుద్ధిచేత శత్రువునకు సమయమిచ్చునో, అట్టిమందబుద్ధి కాపురుషుఁడు వాతుఁడగును. కావున జీవలోకమునంతయు లెస్సగా నొక్కసారి చూడుము. నావాఁడిబాణములచేతను నిన్నిపుడు యముని గృహమునకుఁ బంపెదను. పాపాత్ముఁడా! నీవు మూఁడులోకములవారిని బాధించుచుండుటేమి? రాఘవుల కంటఁబడిన శత్రువు మరలిపోఁగలఁడా?"

69-వ సర్గము

శత్రుఘ్నుఁడు లవణుని జంపుట

ఇట్లు చెప్పిన శత్రుఘ్ననిమాటలు విని లవణుఁడు తీవ్రముగఁ గోపించి యయుండుమనెను. చేతులు పిసికికొనెను; పండ్లు పటపట లాడించెను. శత్రుఘ్ననిమాటికిని బిలువ మొదలిడెను. ఇట్లు పిలుచుచున్న ఘోరదర్శనుఁడగు లవణునిజూచి దేవశత్రుఘ్నుండగు శత్రుఘ్నుఁడిట్లనియె: "ఓరీరాక్షసా! నీవిదివఱకుఁ జంపినవారివంటివాఁడీశత్రుఘ్నుఁడు

డొంతమాత్రమునుగాడు. కావున నీవిపుడు నాబాణములచేఁ జచ్చి యముని యింటికిఁ బొమ్ము. పాపాత్ముఁడవగు నిన్నుఁ జచ్చియుండఁగా నిచ్చటి మునులంవఱును జూచెదరుగాక! నీమామయగు రావణుని జంపి నప్పు డంవఱును జూచి సంతసింపలేదా ? పాపాత్ముఁడవగు నీవు నాచేఁ జచ్చినప్పుడే పురములయందును బల్లెలయందును క్షేమము కలుగఁగలదు. ఇపుడు నాబాహ్వనుండి బయలుదేఱిన వజ్రమువంటిబాణము, సూర్య కిరణము పద్మములోఁ బ్రవేశించినటుల నీహృదయములోఁ బ్రవేశించును గాక!" అని యిట్లు శత్రుఘ్నుఁడనఁగానే లవణుఁడు కోపించి యొకమహా వృక్షమును శత్రుఘ్నునిపై వైచెను. అతఁడు దానిని చూర్ణము చేసెను. అది విఫలమగుట చూచి వాఁడొన్ని యో వృక్షములను శత్రుఘ్నునిపైని వైచెను. వచ్చిన వృక్షముల నన్నింటిని శత్రుఘ్నుఁ డొక్కొక్కటి రెండేసి మూఁడేసి బాణములతో మధ్యనే పొడి చేసెను. తరువాత రాక్షసునిపై బాణవర్షము గురిసెను. అట్లు కురియుచున్న వీర్యసంపన్నుఁడగు శత్రుఘ్నునిబాణములకు లవణుఁడు కంపించుటయే లేదు. తరువాత లవణుఁడు నవ్వి యొకవృక్షమును బెల్లగించి శూరుఁడగు శత్రుఘ్నుని శిరస్సున్నపైఁ బడవేయఁగా నతఁడు శిథిలాంగుఁడై మూర్ఛవోయెను. వీరుఁడగు నతఁడు మూర్ఛపోవఁగానే ఋషులు దేవతలు గంధర్వులు మొదలగువారందఱును హాహాకారము చేసిరి. ఇట్లు శత్రుఘ్నుఁడు చచ్చిపడియుండెనని యోజించి లక్ష్యముచేయక వాఁడు సమయము దొరకినను బట్టణములోని కాయుధమునకై పోలేదు. అతఁడు పడిపోయినట్లు నిశ్చయించుకొని శూలము తేలేదు. శత్రుఘ్నుఁడింకఁ బ్రమకఁడని నిశ్చయించుకొని తాఁదెచ్చిన మృగములభారము నెక్కెను. ముహూర్తమాత్రములో శత్రుఘ్నుఁడు లేచి యాయుధము చేతఁబట్టుకొని పురద్వారముచెంత నిలువఁబడెను. ఋషు లాతనిఁ బూజించిరి. తరువాత శత్రుఘ్నుఁడు దివ్యము, అమోఘము, జ్వలించునది, ఘోరము, తేజస్సుచే దశదిశలను పూరించునది, వజ్రాననము, వజ్రవేగము, మేరుమందరములతో సరిపోనది, పర్వతములయందు వంగియున్నది, ఏయుద్ధములలోను విరాజియవమానినది, చందనాదులచేఁ బూయఁబడినది, వారుపత్రము, దానవేంద్రులను పర్వతముల ఛేదించునది, రాక్షసుల నివారించునది యగు రామఁడిచ్చిన యుత్తమశరమును వానిపైఁ బ్రయోగించెను.

ప్రళయాంతమునందలి కాలాగ్నివలె వెలుఁగునది యగు నాశర మును జూచి సర్వభూతములును భయపడినవి. దేవతలు, రాక్షసులు, గంధర్వులు, మునులు, అచ్చరలు మొదలగువారితోఁ గూడిన సర్వజగ మును స్వస్థత దప్పినది. అపుడు వారందఱును బ్రహ్మయొద్దకుఁ బోయి యిట్లనిరి: "దేవా! ఇపుడు లోకముగాని యుగముగాని క్షయము గానున్నదియాయేమి? ఇటునంటిసమయ మిదివఱకుఁ గనియు వినియు నెఱుఁగము. మాయందఱికును లోకక్షయమగునేమో యని భయమగు చున్న"దనువారిమాటలు విని లోకపితామహుఁడగు బ్రహ్మలోకమున కభయంకరుఁడగుచు "భయకారణములను జెప్పెదను" వినుఁడని దేవా దులతో మధురముగా నిట్లనియె: "లవణాసురుని వధించునిమిత్తమై శత్రు ఘ్నుఁడు బాణమును సంధించెను. దానితేజస్సుచే సర్వలోకములును సమ్మోహమును బొందినవి. అది విష్ణుని సనాతనమైన తేజోమయమైన బాణము. దానిచే మీకిట్లు భయము గలిగినది. దానిని పూర్వము మధు కైటభులవధకై విష్ణుదేవుఁడు నిర్మించెను. దాని నాయన యొక్కరుఁడే యెఱుఁగును. ఇది మహాత్ముఁడగు విష్ణుని పూర్వశరీరము. మీరిచ్చట నుండిపోయి శత్రుఘ్నునిచే జంపఁబడు లవణుని జూడుఁడు. అతఁడు శ్రీరామునితమ్ముఁడగు శత్రుఘ్నుఁడు లవణుని జంపుటకై యతఁడా శర మును ప్రయోగించుచున్నాఁడు" అని బ్రహ్మచెప్పినతోడనే దేవాదు లందఱును శత్రుఘ్నలవణులయుద్ధమును జూచుటకైవచ్చిరి. శత్రుఘ్నుని హస్తముచేఁ బట్టఁబడినదియు దివ్యసంకాశమును, యుగాంతాగ్నివలెనున్న దియు నగు నాబాణము నందఱును జూచిరి. దేవతలచే నాకాశమంతయు నిండియుండుట చూచి శత్రుఘ్నుఁడు సింహనాదము చేసి మరల లవణా సురుని జూచెను. మహాత్ముఁడగు శత్రుఘ్నుఁడు మరల నాలవణుని బిలి చెను. లవణుఁడు కోపముతోఁగూడి యుద్ధమునకు వచ్చెను. ధనుర్ధర శ్రేష్ఠుఁడగు శత్రుఘ్నుఁడా బాణము నాకర్ణాంతమాకర్షించి లవణుని వక్షస్థలమునకు గుఱిచేసి ప్రయోగించెను. ఆబాణము వానివక్షస్థలమును భేదించి పాతాళమునకుఁబోయి విబుధపూజితమై మరల వెంటనే శత్రు ఘ్నునియొద్దకు వచ్చినది. ఇట్లు శత్రుఘ్ననిబాణముచే విదారితుఁడై యాలవణుఁడు వజ్రముచేఁ గొట్టఁబడిన కొండవలె నేలఁగూలెను. లవ ణుఁడు హతుఁడు కాఁగానే గొప్పదియగు వానిశూలము సకలదేవతలును

చూచుచుండఁగా శివునియొద్దకుఁబోయినది. రఘుప్రవీరుఁడగు శత్రుఘ్నుఁ డిట్లొక్క బాణముచే మూఁడులోకముల భయమును బాపి చీఁకటిని బో నడఁచిన సూర్య్యునివలెఁ బ్రకాశించుచుండెను. తరువాత దేవతలు, ఋషులు, పన్నగులు, అప్సరసలు మొదలగు నెల్లరును శత్రుఘ్నుని బూజించిరి. శత్రుఘ్నునకు దైవవశమున జయము చేకూరినది. అందఱి కును భయము పోయినది. అందఱును శాంతముఁ వహించిరి.

70వ సర్గము

శత్రుఘ్నుఁడు మధురాపురమును వశపఱుచుకొనుట

లవణుఁడు హతుఁడు కాఁగానే యగ్నిపురస్సరులగు దేవతలు శత్రుఘ్నతాపనుఁడగు శత్రుఘ్నుని నిజూచి సుమధురముగా నిట్లనిరి: "వత్సా! దైవవశమున నీకు జయము గలిగినది. దైవవశమున లవణుఁడు హతుఁ డాయెను. పురుషశార్దూలా! సుప్రతా! వరము గోరుము. మహా బాహూ! నీకు వరమిచ్చుటకై సర్వదేవతలును వచ్చిరి. మేమందఱి మును నీకు జయము గోరుచుంటిమి. మాదరిసేన మమోఘమైనది" అని యిట్లు దేవతలు పలికిన పలుకులు విని శత్రుఘ్నుఁడు చేతులు జోడించు కొని వారితో నిట్లనియెఁ: "దివ్యమైన యీమధుపురి మధుర; దేవనిర్మి తము. ఇది నాసేనానివేశమును బొందునట్లు వరమీయఁగోరితిని. ఇదియే నాకుఁ గావలసినవరము. ఇట్లని కోరిన శత్రుఘ్నుని పలుకులు విని దేవ తలు సంతోషించి మంచిదే యనిరి. ఈరమ్యమైనమధుర శూరులగు సేన గలదియగును సందియము లేదు. అనిచెప్పి దేవత లంతరిక్షమునకుఁబో యిరి. మహాతేజుఁడగు శత్రుఘ్నుఁడు తన సేనను రావించెను. ఆసేన శత్రు ఘ్నుని శాసనమును విని శీఘ్రముగ వచ్చెను. శత్రుఘ్నుఁడు శ్రావణమున సేనానివేశనము నారంభించెను. దివ్యసంకాశయగునది ముందుగా ద్వాద శమగు సంవత్సరమున శూరసేనలకు నివేశమైనది. దేశము నిర్భయ మైనది. క్షేత్రములు సస్యయుక్తములైనవి. ఇంద్రుఁడు కాలముదప్పక వర్షించుచుండెను. అరోగవీరపూరుషము, శత్రుఘ్నభుజపాలితము, అర్ధ చంద్రప్రతీకాశము, యమునాతీరశోభితము, మంచిమంచి గృహముల చేతను చత్వారాపణ వీథులచేతను ప్రకాశితము, చాతుర్వర్ణ్య సమా యుక్తము, నానావాణిజ్యశోభితమునై యొప్పారుచు నామధురాపట్ట

ణము కన్నులవండువైయున్నది. పూర్వము లవణాసురుడుండు నాయుధు లలో నిపుడు శత్రుఘ్నుడుండెను. నానావర్ణోపశోభితము, ఆరామముల చేతను విహారములచేతను నెల్లగొడల శోభాయమానము, శోభనీయము లగు దేవాగారములచేతను మనుష్యులచేతను శోభితమును, దివ్యసంకా శమును, నానాపణ్యోపశోభితమును, నానాదిక్కులనుండి వచ్చిన వణిజు లచే నుపశోభితమును, సర్వసమృద్ధమును నగు నాపట్టణమును సమృద్ధా ర్థుడగుచు, భరతాగ్రజుడగు శత్రుఘ్నుడు చూచి పరమప్రీతుడై మిగుల సంతసించెను. అచ్చట వనసేనను నిలిపి పండ్రెండవసంవత్స రములో శ్రీరామపాదములను జూచెదనుగాక యని శత్రుఘ్నునకు బుద్ధి పుట్టినది. తదనంతరము శత్రుఘ్నుడు వివిధజనాభిసంవృతమై యమరావతి వలె నొప్పారుచున్న యాపట్టణములోనే వనసేనను నివసింపజేసి శ్రీరాముని సందర్శించుట కభిలాషగలవాడాయెను.

71-వ సర్గము

శత్రుఘ్నుడు లవణవధ గానము విను ట

ఇట్లు పండ్రెండవయేట శత్రుఘ్నుడు స్వల్పమగు సైన్యమును వెంటబెట్టుకొని శ్రీరామపాలితమగు నయోధ్యకుబోవ నుద్యుక్తుడాయెను. అపుడు మంత్రులు మొదలగువారిని, బలములో ముఖ్యులగు వారిని మరలించి కొన్ని మంచిగుఱ్ఱములను మాఱురథములను దీసికొని శత్రుఘ్నుడు బయలుదేఱెను. అతడు నిర్ణీతములైన యేడెనిమిది వాస స్థానములను దాటి వాల్మీకిమహాముని యాశ్రమములో నివాసము చేర్చ మనుచుకొనెను. పురుషర్షభుడగు శత్రుఘ్నుడు వాల్మీకిమహాముని పాద ములకు నమస్కరించి యాతనివలన సర్వపాద్యాదులను సంగ్రహించెను. మహాత్ముడగు శత్రుఘ్నున కావాల్మీకిమహాముని వేలకొలది మనో హరములైన కథలు చెప్పెను. మఱియు నాయన లవణునిసంబంధమగు వాక్యము నిట్లు పలికెను: "నాయనా! నీవు లవణునిజంపి చాలమంచిపని చేసితివి. మహాబాహూ! ఆలవణుఁడిదివఱ కెందఱినో మహామహాబలు యుద్ధములలోఁ జంపియున్నాఁడు. అట్టి పరమపాపాత్ముని నీవు విలాస ముగా జంపితివి. నీవధ్రమున లోకములకు భయముపోయినది. రావణ

వధము మహాప్రయత్నముమీఁదఁ జరిగినదిగాని నీ వీలవణాసురుని నిష్ప్రయత్నముగాఁ జంపితివి. ఇది చాల గొప్పకార్యము. లవణుని జంపుటచే దేవతలకుఁ జాల సుఖోషము గలిగినది. భూతములకు లోక ములకును జాల సంతోషమును గలిగించితివి. నీవు లవణునితో యుద్ధము చేయుచుండఁగా నేను దేవేంద్రసభలో నుండి యంతయుఁ జూచితిని. శత్రుఘ్నా! అపుడు నాకెంతయు సంతోషము గలిగినది. నాయనా! ఒక్కమా టీటుకమ్ము. నీశిరస్సు మూర్కొనియెదను. ప్రేమకిది పరమావధి. అని యాయన శత్రుఘ్నునిశిరస్సు మూర్కొని యతనికిని, సైన్య మునకును దగురీతి నాతిథ్య మొసఁగెను. అతఁడు ప్రీతిపూర్వకముగా భుజించి యాకాలమందు యథాక్రమముగా నుత్తమరీతిని గానముచేయఁ బడిన రామచరితమును వినెను. ఆగీతము తంత్రీలయసమాయుక్తము, త్రిస్థానకరణాన్వితము, సంస్కృతము, లక్షణాయుక్తము, సమతాళసమన్వి తము, పూర్వము వాల్మీకిచేఁ జేయఁబడినదియునై యుండెను. ఆయుత్తర మములు సత్యములు, యథార్థముగా జరిగినవియునై యాయుపూర్వకగా నున్నవి. పురుషర్షభులగు శత్రుఘ్నుఁడు పడినవిని విసంజ్ఞుఁడై బాష్ప పూరితలోచనుఁడు నాయెను. అతఁడు మహాకాలము విసంజ్ఞుఁడై నిట్టూర్చి యాగీతము ప్రస్తుతము జరుగుచున్నట్లుగా భావించెను. ఆతని వెంటవచ్చినవారును గీతమునువిని తలలువంచుకొని దీసులయి "యాశ్చర్య మాశ్చర్య"మనిరి. సైనికులందఱును "ఇది యేమి! మన మెచ్చటి నున్నా రము! ఇది స్వప్నమా! పవనము పూర్వము చూచినదియు, వినినట్టియు, నెఱిఁగినదియు నగు సంబన్ధమునంతను మఱల నీయాశ్రమమున మిము చున్నారము. ఇది గీతబంధము నాశ్రయించిన స్వప్నము కాదుగద!" అని యొకరితో నొకఁడు పలుకుకొనిరి. వా ట్లిట్లు విస్మయముసఁ బొంది శత్రుఘ్ను నితో నిట్లనిరి: "నాశ్రేష్ఠా! ఈసంగతియంతయు మొగుగా వాల్మీకిమహా ముని నడుగుఁడు" అని చెప్పఁగా శత్రుఘ్నుఁడు కౌతుహాలసమన్వితుఁడై తనసైనికులను జూచి "మనము వాల్మీకిమహాముని నడుగఁజాలము. ఈ మహామునియాశ్రమమం దిటువంటి యాశ్చర్యములు వెక్కుఁగలవో మనము కౌతూహాలపడి యాయన నడుగఁబడునా" అనెను. అని యి ట్లాసైనికులతోఁ జెప్పి శత్రుఘ్నుఁడు వాల్మీకిమహర్షికి నమస్కరించి తన నివేశమునకు వెడలిపోయెను.

బాలుని కకాలమృత్యువు సంభవించునా? ఇతరదేశములయందుండు బాలు
లకు మృత్యువనెడి భయము లేదే! రాజా! మృత్యువశంవదుడైన నా
బాలుని బ్రతికించుము. లేనిచో నే నీరాజద్వారమున భార్యతోడగూడ
నశాహోపవాసియై ప్రాణత్యాగము చేయుదును. బ్రహ్మహత్య నను భవించుము నీవు సుఖముగా
నుండుము. నీవు సేతకర్మలయందు చిరకాలజీవివైయుండుదువు. సుమహాబలా!
ఇక్ష్వాకుకు నీరాజ్యమున సుఖముగా నుండెను. ఈప్పు డిట్టిఘోరపాపము తటు
స్థించినది. రామా! నీయధీనమైతిమి. కాలవశమునను బొందియున్న మాకు
స్వల్పమునగాదైనను సుఖములేదు. ఈ మన కిక్ష్వాకువంశపురాజులదేశము
దిక్కులేనిదియైపోయినది. రాముడిపు రాజగుటచే బాలునకు మృతి గలిగి
నది, ఇది నిజమైనయంగతి. రాజుపలన దోషమునగలిగినచో ప్రజలకు విధివశ
మున నిష్టియనిష్టములు గలుగుచుండును. రాజు దుర్వర్తనుడైనచో ప్రజల
కకాలమరణము సంభవించును. లేదేని పట్టణములయందుగాని, పల్లెల
యందుగాని జనులు తగనిపనులు చేయునపుడు రాజు వానిని గనిపట్టి
చక్కజేయుచుండవలయును. పట్టుచేయనిచో నిట్టి యకాలమరణములు
ప్రాప్తించును. ఏమైనను రాజదోషమువలననే యిట్టిది జరుగుచుండుట
నిశ్చయము" అని యిట్లనేకవిధములుగా మాటిమాటికిని రాముని నిందిం
చుచు నామునిబ్రాహ్మణుడు కొడుకును గౌగిలించుకొని యేడ్చుచు
చుండెను.

74-వ సర్గము

ఆ వారమునకు బాలునిమృతికి గారణముచెప్పుట

ఇట్లు బాలి కలుగుచున్నట్లు మాటిమాటికిని దుఃఖసంతప్తుడై యేడ్చుచు
చున్న యాబ్రాహ్మణుని నేడుప్రొద్దుతాయు రామచంద్రుడు వినెను. అట్లువిని
రాముడును కొంతసేపు దుఃఖించి సంతప్తుడై మంత్రులను, వసిష్ఠవామదేవు
లను, భరతుని, లక్ష్మణుని, సీతిశత్రుఘ్నులను పిలిపించెను. అట్లు వసిష్ఠ
నితో నెనమండుగురు బ్రాహ్మణులు వచ్చి దేవసమానుడగు శ్రీరాము
నాశీర్వదించిరి. మార్కండేయుడు, మౌద్గల్యుడు, వామదేవుడు,
కాశ్యపుడు, కాత్యాయనుడును, జాబాలి, గౌతముడు, నారదుడు
మొదలగువారందరును యథోచితముగ నాసనముల నలంకరించిరి. రాము
డిట్లు కూర్చుండిన మునులకందరకును నమస్కరించి మంత్రులను, సీతిశ్రు

ఉంచి ఇచ్చారంచేను. చుట్టూ మేకులాగా గుచ్చబడిన కొమ్ములు కొమ్ములు కలిసి ఉండేటట్లు ఒక కొమ్ము మరొక కొమ్ముతో కలిపి కట్టబడ

డును గ్రమముగా వసస్సు మూడువర్ణములవారిని బొందుచుండును. మూడుయుగములయందును మూడువర్ణములను ధర్మము పొందుచుండును. యుగమునుబట్టి శూద్రున కిపుడు ధర్మాధికారము లేదు. నృపశ్రేష్ఠా! కొందరుడు గొప్పతపస్సు చేయుచున్నాడు. శూద్రులు తపస్సు చేయుచుండుటకు కలియుగమునందు సంభవించును. ద్వాపరమందు శూద్రున కధర్మము సంగులచుండును. ఆట్టికార్యుడు నీరాజ్య ప్రాంతమునందు మిక్కుటమైన తప మాచరించుచున్నాడు. కావునే యిపు డీబాలుడు మృతినొందెను. ఏరాజుయొక్కదేశమం దధర్మకార్యములు జరుగునో ఆ రాజు తప్పక నటకమునకు బోవును. అధ్యయనము, తపము, సుకృతము మొదలగునానిలో నాఱవపాలు ధర్మముగా రాజ్యమేలు రాజునకు లభించును. అట్లు బాగుగా రక్షింపనిచో రాజు ప్రజలపాపమునందలి నాలవ భాగమును బొందును. కనుక రాజు తనరాజ్యము ధర్మముగా బాలింప వలెను. పురుషశార్దూలా! నీదేశమంతయు వెదకుము. దుష్కృత మెచ్చట గనవచ్చిన దానిని రూపుమాపుము. అట్లు జరిగినచో ధర్మవృద్ధియు నరులకు దీర్ఘాయువును గలుగును. రాజా! ఈబాలుడును వెంటనే జీవించును.

75-వ సర్గము

రాముడు శంబూకుని జూచుట

శ్రీరాముడు అట్లు నారదమహాముని చెప్పిన యమృతమయమైన యామాటలు విని నిరుపమానమైన సంతోషమునుబొంది లక్ష్మణునిజూచి యిట్లనియె: "తమ్ముడా! నీవు వెళ్లి సువ్రతుడగు నాబ్రాహ్మణు నోదార్చుము. ఆమృతబాలునిశరీరమును తైలద్రోణికయం దుంపింపుము. పరమోదారమైన గంధములు, తైలములు మొదలగునవి నించి యీబాలునిశరీరము పాడువడకుండ నుంపించుము. శిష్టకర్ముడగు నాబ్రాహ్మణునికుమారుడు రక్షింపబడినవాడై విపత్తినిగాని, భేదమునుగాని పొందకుండ జేయింపుము." రాముడు డిట్లు శుభలక్షణుడగు లక్ష్మణున కాజ్ఞాపించి వెంటనే కమ్మని పుష్పకమును స్మరించెను. హేమభూషితమగు నాపుష్పకము రామునిమనోభావమును దెలిసికొని ముహూర్తమాత్రములో రామునిసన్నిధికి వచ్చెను. అటువచ్చి "నరాధిపా! ఇదిగో వచ్చితి

నేమి సెల”వని ప్రకటముగ నమస్కరించినది. నీ కిట్టిబుద్ధి యప్పటికప్పుడే పన్నిధికి వచ్చిపో వనెను. పరాపేక్ష కాపరమ్మటియిచ్చి మునుపటిపదవిలో పలుకు పిని యచ్చటివసుజనులకు నమస్కరించి ప్రస్తుత కూరాకోరనైరు. ధనధాన్యాణములను గట్టిని చేకటట్టుకొనైరు. ఓస్తరాకులతోటకు బట్టిన మప్పగించెను. అప్పుటప్పుడు వెలకుటకు బట్టినబట్టకు నమలు డేబైరు. హీనవంశులిచ్చే నాదరింపబడిన దయు క్షేపణికొరకు బోనైరు. మఱిత స్వప్నమయిన మహత్కృతము వచ్చుట నగవడవానిగా మరొకపణికొరకు పోవడు వెడకైరు. ఆపణిక్రాంతయు విశ్రాంతవసుధాచారమును, ఆపణిక్షేత్రమునాను గనుపట్టినది. క్రమ్మటినుండి బయలుదేఱిపోయి యొకరాజధానిపట్టణికొరకు రాముడు పట్టణికొరకు బోనైరు. వైశ్యవేషమువెయ్యక పరమ క్షత్రియాకారమునకు గనుపట్టనే చూచెను. ఆపట్టణిలో నగ్నిహోత్రములై గొప్పతేజస్సు మహాతపోవాసిని జూచెను. రాముడు గొప్పతేజస్సు చేతనువానియగ్గటికరు బోయి “సుప్రతా! నీవు ధన్యుడవయ్య, తపోనిష్ఠా! నీ వేమాత్రమందరు బుట్టినైతి? నేను సంతోషాశ్చర్యములతోనడిగి యుపచారమాచర్మాను. నేను రాముడ వనుచేపగలవాడవైరు. మహాత్మ్రి నభక్షభక్షణాహారాజు. నిక్కోకిక యేమని? స్వర్గలోకము గావలెనాసా? ఇంతపుణ్యమయినతప నేనవమునకొఱకు జేయుచున్నావ్రు? తాపసా! నీ వెవరి నాశ్రయించి యింత తపస్సు చేయుచున్నావ్రు? బ్రాహ్మణుడవేని నీకు నభ్యమరును. రాజవేని మరణముండదవ్రు, మూడ్మవవర్ణమను వైశ్యుడవా? లేక శూద్రుడవా? యథార్థము చెప్పుము.” రాముడు డిట్టిమాటలాడుచుండగానే వసిష్ఠుని తపస్సుచేయు నాతపస్వి తనజాతిని తపఃకారణమును రామున కిట్టనిచెప్ప మొదలిడెను:

ఱెండవ సర్గము

శంబూకవధ, దేవతాప్రత్యక్షము

ఆతపస్వి యట్లిష్టకర్ముండగు రాముడు పడిగినమాటలు విని తల క్రిందుగా నుండియే యిట్లనియెను: “రాజా! నేను శూద్రయోనియందుఁ బుట్టితిని. నాపేరు శంబూకుఁడు. మహాయశా! యీశరీరమంతో దేవత్వ మును బడయుఁగోరుచుంటిని. రామా! నే నసత్యమాడను. దేవలోకజిగీ షచే నే నిట్టిఘోరతప మాచరించుచుంటిని. నేను నిజముగా శూద్రుఁ డను” అని యాశూద్రుఁ డిట్లనిచెప్పుచుండఁగానే రాముఁడు వాఁడియగు

కష్టమైనా చలుక్కున వానికంఠము దెగఁగోసెను. ఆశూద్రుఁడు హతుఁడు కాఁగానే యగ్నిప్రయోగములఁగుదేవతలు మాటిమాటికిని రాముని సాధు వాదములతోఁ గొనియాడిరి. సుగంధయుక్తమగు పుష్పవర్షము గురిసినది. దేవదుందుభులు మ్రోగినవి. వాయుముక్తమై పుష్పరాశి యంతటను బడినది. దేవతలు సంతోషించి రాముని తో నిట్లనిరిః "మహాయశీ రామా! నీవ్రసుకలకార్యము నెఱవేర్చితివి. అరిందమా! నీయిష్టమయిన వరము వేఁడుము. రఘునందనా! యీశూద్రుఁడు నీధర్మమున స్వర్గమునకు పోకుండఁజేసితివి. మాకంతియే చాలును" అనియిట్లు దేవతలన్న మాటలు విని రాముఁడు సావధానుఁడై చేతులు జోడించుకొని దేవేంద్రునితో నిట్లనియెఁ: "దేవతలారా! ఇంద్రభగవానుఁడా! మీరు నాయందనుగ్రహముంచితిరేని యీబాలుఁడు జీవించునుగాక. ఇదియే నాకుఁ గావలసిన వరము. నాయపచారమువలన నీబ్రాహ్మణబాలుఁ డకాలమున కాలధర్మమునొంది యమునియింటికిఁ జనెను. వానిని బ్రదికింపుఁడు. నామాట నన్యథముచేయకుఁడు. నీబాలుని బ్రదికించెదనని యీబ్రాహ్మణునితోఁ బ్రతిజ్ఞచేసితిని" అనియిట్లు రాముఁ డన్నమాటలు విని దేవతలు సంతోషించి రాముని తో నిట్లనిరిః "రామా' నెమ్మదిగా నుండుము. ఆ బాలుఁడు నేఁడే బ్రదికి తనబంధువులతోఁ గలసికొనెను. ఏముహూర్తమున శూద్రునిశిరస్సు ఖండించితివో యప్పుడే యీబాలునిప్రాణములు మఱల శరీరమును బొందినవి. నీకు మేలగుఁగాక! మేము వెళ్లెదము. ఈప్రాంతమునఁనే యగస్త్యునియాశ్రమ మున్నది. అచ్చటికిఁబోయి యీయ ననుఁ జూచెదము. మహర్షియయిన యీతనిదీక్ష సమాప్తమయినది. జల శయ్యాయం దిప్పటికిఁ బండ్రెండేఁడులనుండి శయనించియున్నాఁడు. ఆముని నభినందించుకొఱకు వెళ్లెదము. ఆమునిని జూచుటకై నీవును మాతో రమ్ము" అని యన్న దేవతలమాటలు విని రాముఁ డంగీకరించి హేమ భూషితమగు పుష్పకము నారోహించెను. బహువిస్తారములగు విమా నములెక్కి దేవతలు బయలుదేరిరి. రాముఁడును వారివెంటఁ గుంభ యోనియగు నగస్త్యుని జూచుటకు బయలుదేఱెను. తపస్సులకు నిధి యగు నగస్త్యుఁడు దేవతలను జూచి ధర్మాత్ముఁడతఁ డందఱను యథోచిత ముగాఁ బూజించెను. దేవత లతనివలనఁ బూజను గైకొని యీతనిఁ బూజించి సంతోషించుచు ననుచరులతో స్వర్గమునకుఁ బోయిరి.

దేవతలు పోగానే రాముడు వినయము నిండుభక్తియుండగ
నగస్త్యునకు నమస్కరించెను. అతడు ప్రేమపూర్వకమగు కౌగిలింతతో
మహోత్తమ కాయగస్త్యునికి నమస్కరించి యాతనివలన చాపమ్ములమ్ములతో
యాసనము నలంకరించెను. అపు డగస్త్యుడాతనితో నిట్లనియె:
"రాఘవా! నీకు స్వాగతము. నాపూర్ణాశీర్వచనము నిటునుచ్చిరేఖ.
మయిన బహుగుణములచే నీవు నాకు బహుమతానపాత్రుడవు. నీ వెప్పు
డును నాహృదయమునందే యున్నాడవు. ఇపుడు ప్రత్యక్షముగా నన్ను
అకు వచ్చితివి. అతిథివి. పూజనీయుడవు. నీవు నన్ను జూడ్రనీ జంపుటకై
వచ్చితివని నాకు దేవతలు చెప్పిరి. నీవు పూర్వమునే బ్రహ్మాణులందరి బ్రది
కించితివి. నాదగ్గఱ నీరాత్రి యుండిపోవుము. లేచినవాడవగుతోడనే పుష్పక
మెక్కి మీపట్టణమునకుఁ బోదువుగాక! నీవు శ్రీమంతుడవగుము నాయా
ణుఁడవు. నీయందు సర్వమును ప్రతిష్ఠితమైయున్నది. సర్వభూతములు
కును నీవే ప్రభుఁడవు: నీవు సనాతనుఁడవయిన పురుషుఁడవు. సౌమ్యా!
యీ యాభరణము విశ్వకర్మచే నిర్మింపఁబడినది. ఈదివ్యాభరణమును
జాజ్వల్యమానమగు నీశరీరమున కలంకరించుకొని నామనస్సును సంతోష
పెట్టుము. దత్తమయినదానిని మరల దానమిచ్చినచో జాలఫలము గల
దందురు. నీ వింద్రాదులను భరించుటకుఁ దగినవాఁడవు. ఇంద్రాదిదేవత
లను దరింపఁజేయుటకు నీవు శక్తిగలవాఁడవు. కాఁబట్టి రాజా! రామా!
నేనిచ్చినదానిని విధిగాఁ బరిగ్రహింపుము" అనిచెప్పినయగస్త్యునిమాటలు
విని యిక్ష్వాకుకులమహారథుఁడు మతిమచ్ఛ్రేష్ఠుఁడు రాముఁడు రాజ
ధర్మము నాలోచించుచు బ్రాహ్మణోత్తమా! దానము గ్రహించుట బ్రాహ్మ
ణునకుఁదగును. క్షత్రియుఁడవైన నీవెట్లు పుచ్చుకొందువను? విచేషించి
బ్రాహ్మణునిచే దత్తమయినదానిని" అనిరామునకుఁదనఁగా నగస్త్యుఁడిట్లనియె.
"రామా! పూర్వము కృతయుగమునఁ బ్రజలు రాజులేకుండ
నుండెడివారు. దేవతలకు శతక్రతువు రాజుగా నుండెడివాఁడు. ఆప్రజలు
తమకు రాజు కావలయునని దేవదేవునియొద్దకుఁబోయి యిట్లనిరి: 'దేవా!
నీవు దేవతలకు శతక్రతువును రాజునుగా స్థాపించితివి. లోకేశా! మాకును
నపుంగవుఁడగు రాజు నిమ్ము. మేమతనిని పూజించుచు నిష్పాపులమయి
సంచరించెదము. రాజులేకుండ మేముండఁజాలము. ఇది మాముఖ్యమైన
నిశ్చయము.' ఇట్లను ప్రజలమాటలు విని యుత్తమమయిన యర్థమును

నిశ్చయించి తదవాత బ్రహ్మ యింద్రాది లోకపాలకులను రావించి 'మీ మీతేజోభాగము లిత్తెదగాక!' యని యడిగెను. లోకపాలకులందఱును దమతమ తేజస్సులనుండి కాలభాగము నిచ్చిరి. తరువాత బ్రహ్మ వానికో రూపమును సృజించెను. అతడు క్రుమ్మరడుపడలేకుగల వాడాయెను. అతనిని బ్రహ్మ లోకపాలుర యంశములతో యోజనచేసెను. ఆతనిపుని ప్రజలకు రాజుగా నిచ్చెను. ఆతనుప్రుడింద్రునియంశముచేతను భూమి నాజ్ఞాపించుచుండెను. రాఘవా! వరుణునిభాగముచేతను శరీరమును బోషించుచుండెను. కుబేరునిభాగముచేతను బ్రజలకు ధనమిచ్చుచుండెను. యమునియంశముచేతను బ్రజలను శాసించుచుండెను. నవశ్రేష్ఠుడవగు రామా! నీయంశమున్న యింద్రునియంశభాగముచేతను నేనిచ్చుదానిని బరిగ్రహింపుము. నేను వరింతును" అనియిట్లు చెప్పిన పరమధార్మికుడైన యగస్త్యునివాక్యములు విని యాయనయిచ్చిన యాభరణమును బరిగ్రహించెను. ఆ ట్లాయాభరణమును బరిగ్రహించి బాగుగ వెలుఁగుచుండు నాయాభరణప్రాప్తి నపుగుటు కుపక్రమించెను: "భగవానులవారూ! ఈయాభరణ మత్యద్భుతమయినది. దివ్యమైన యాకృతిగలిగియున్నది. ఇది తమకెట్లు లభించినది? దీని నెవ్వరు తెచ్చి తమకిచ్చిరి? మహాయశా! నాకుఁ జాలనాశ్చర్యముగలిగి యడుగుచున్నాను. తాము పరమాశ్చర్యమునకు నిధియని నాకుఁ దెలిసినది" అనియిట్లు శ్రీరాముఁ డడుగఁగా నగస్త్యుఁ డిట్లనియె: "రామా! జరిగినవృత్తమును జెప్పెదను వినుము. పూర్వము త్రేతాయుగమున రమణీయప్రదేశమగు నీవనమున నేనొక యాశ్చర్యమును జూచితిని. అది దీని యాగమనమునకు ముఖ్యహేతువు. దానిని జెప్పెద నాలింపుము."

77-వ సర్గము

అగస్త్యుఁడుచెప్పిన శ్వేతునికథ

రామా! పూర్వము త్రేతాయుగములో బహువిస్తారమగు నరణ్యముండెడిది. అది యంతటను యోజనశతము పరిమితిగలిగి మృగములు పక్షులు లేకయుండెడిది. అట్టినిర్మానుష్యమయిన యరణ్యము దుర్గమమగు తపస్సుచేఁబట్టుకై నేయబోయితిని. ఫలములచేతను, మూలములచేతను, జలరూపములుగు వృక్షములచేతను నాయరణ్యముయొక్కరూపము

నిద్దేశించుటకు శక్యమగుట లేదు. ప్రపంచమునకు ప్రభువగు బ్రహ్మ ప్రత్యక్షమైతేగాని దివ్యాస్త్రములు లభించుట దుర్లభము. ఆ బ్రహ్మదేవుడు ప్రసన్నుడైతే తప్ప ఆ అస్త్రములు ప్రాప్తించుట అసంభవము. ప్రపంచమునకు ప్రభువగు బ్రహ్మ ప్రత్యక్షమైతేగాని దివ్యాస్త్రములు లభించుట దుర్లభము.

దికుట కెవ్వాకుసమ్మతింతుకు? అందుకు నీబోటి దివ్యపురుషుఁడా యిట్టి యాహారమును పెనుట? ఇదియంతయు నాకుఁ జాలనాశ్చర్యమును గలిగించుచున్నది. యథార్థముగా నేను వినఁదలఁచుకొనియున్నాను. ఏమైన సరి నీవు తెలిపెద తీరఁదగిన భక్ష్యముగావని నేను ముఖ్యముగాఁ జెప్పఁగలను." రామా! నే నిట్లనఁగానే యాదివ్యపురుషుఁడు "నానిజమైన మాటలు విని తనుఁగతియంతయు యథార్థముగా నీకుఁ జెప్పెద" ననియె.

73-వ సర్గము

శ్వేతుని పూర్వవృత్తాంతము

శ్రీరామా! ఆదివ్యపురుషుఁడు మధురాక్షరములు గల నావాక్యములు విని చేతులు జోడించుకొని నాకిట్లు బదులు చెప్పెను: "మునివర్యా! నాసుఖదుఃఖములను దెలుపు పూర్వవృత్తము చెప్పెద వినుము: నీవు నన్నడిగితివి. నీవంటిమహామునిమాటకు బదులుచెప్పకయుండరాదు. పూర్వము మహాయశుండగు నాతండ్రి విదర్భదేశాధీశ్వరుఁడు సుదేవుఁడను నతఁడు. మూఁడులోకములయందును విఖ్యాతుఁడుగా నుండెడివాఁడు. అతని కిద్దఱు భార్యలు గలరు. ఇద్దఱికిని నిద్దఱు కుమారులు పుట్టిరి. నేను శ్వేతుఁడనువాఁడను. సుకథుఁడనువాఁడు చిన్నవాఁడు. తరువాత మాతండ్రి స్వర్గమునకుఁ బోఁగాఁ బౌరులు మొదలగువారు నన్నభిషేకించిరి. నేను సావధానచిత్తుఁడనై ప్రజలను ధర్మముతోఁ బరిపాలించుచుంటిని. సువ్రతా! ఇట్లు బహువత్సరసహస్రములు గడచినవి. నేనెంతయు ధర్మముగాఁ బ్రజలనేలితిని. ద్విజోత్తమా! నేనొకానొక నిమిత్తమున నాయుష్కు డైనవాఁడనై కాలధర్మమును మనసున నుంచుకొని వనమునకుఁ దలఁచితిని. నే నీనిర్మానుష్యమును నిర్మృగపక్షికమును నగు వనమునకు వచ్చి యాసన్నప్రదేశమునఁ దపస్సుచేసికొనుటకు నిశ్చయించుకొంటిని. నేను నాతమ్ముని సుకథుని రాజ్యమునం దభిషేకించితిని. నే నిచ్చటికి వచ్చి చిరకాలము తపమాచరించితిని. నేను మూఁడువేలసంవత్సరములు ఘోరముగఁ దపస్సుచేసి యనుత్తమమగు బ్రహ్మలోకమునకుఁ బోతిని. ద్విజోత్తమా! స్వర్గతుఁడనైన నన్ను నాఁకలిదప్పులు బాధింపఁ జొచ్చినవి. నేను వ్యాకులపడితిని. అపుడు త్రిభువనశ్రేష్ఠుఁడగు బ్రహ్మ యొద్దకుఁబోయి "దేవా! ఇది బ్రహ్మలోకమనియు నిచ్చట నాఁకలిదప్పిక

లుండవనియు నమ్మితిని. కాని నేను క్షుత్పిపాసాపరిశ్రాంతుఁడనైయుండియు, ఫలితమే దుష్కృతకర్మమునకుఁ బరిపాకము? నాకాహారమేమి? అని నాకుఁ జెప్పవలయునను" అని యడుగఁగా బ్రహ్మ నాతో నిట్లనియెను: "నరశ్రేష్ఠుఁడా జుండవగు నోశ్వేతా! నీకశేషమహాదానము పుచ్చుకొనకుండుట మంచిదగు. నీవు నిత్యమును భక్తిఁంచుచుండుమును. ఉత్తమమైన తపమాచరించుచు నీకశేషమును బుష్టముగాఁ జేసితివి. మహామతే! నీజనము చాలకుండఁ జేష్టించు మొలచును? జంతునిమేవితమగు నడవిలో నీకు లవలేశమును దృష్టిలేక పోయినది. పూర్వము నీవు భిక్షకువచ్చిన యతులకుఁగాని, యతిథులకుఁగాని భిక్ష యీయవయితివి. ఎల్లకాలమును నదమే చేయుచుండకి. కావున నదే నాయనా! నీ పితృలోకమునకు వచ్చినను నిన్ను మేపుట్టించుటకు బాధించుచున్నవి. నీవిటుపైని మంచిమంచియాహారములచే బాగుగాఁ బెంచియున్న నీశ్వేతకమునందలి మాంసమును దిని దృప్తిని పొందుచుండుము. ఏవ్వఁడో యడవిలోని కగస్త్యుఁడు వచ్చునో అప్పుడు నీ కాకష్టము తీరును. అత్రిఁడు దేవతలచుఁగాఁడఁ బరిపఁజేయ శక్తుఁగలవాఁడు. క్షుత్పిపాసాపరిశ్రాంతుఁడ వైన నిన్నుఁ బరిపఁజేయుటఁ యనవశ్యకము కొంత" అని చెప్పిన బ్రహ్మవాక్యములు విని "శ్వేతోత్తమా! ఆపదమొదలు నింపెత్తైన యీ నాశ్వేతకమాంసమును భుజించుచున్నాను. నేనిదిఁవఱ కెన్ని వేలసంవత్సరములుచుండితినో యట్లు తినుచున్నాను. నాకుఁ దృప్తిగాని యీశ్వేతకమునకు క్షీయముగాని కనుపడఁబాయెను. కనుక నే నిట్టిపుంకటమునుండి యెట్లు విడువఁబడుదునో యట్లుచేయుఁగోరితిని. నన్ను రక్షించుము. నన్నుఁ బరిపఁజేయుటకగస్త్యునకుఁబక్కుఁ బక్కినవారికి వశమఁగాదు. నన్నుఁ బరిపఁజేయుటకుఁగా నీయాభరణము పుచ్చుకొనుము. నీకు క్షేమమగుఁగాక. నన్నిపుడనుగ్రహింపుము. ఇది ప్రతిదినమును సువర్ణమును, ధనమును, వస్త్రములను, భక్ష్యమును, భోజ్యమును, ఆభరణములను నిచ్చుచుండుఁను. మునిపుంగవా! సమస్తమయిన కోరికలను భోగములను నిచ్చెదను. నన్నెట్టులైనను బరిపఁజేయుము." ఇట్లు దుఃఖముతోఁగూడిన యాదివ్యపురుషుని వాక్యములు విని యతనిని బరిపఁజేయుటకై యుత్తమమైన యీయాభరణమును బుచ్చుకొంటిని. శోభమైన యీయాభరణము ప్రతిగ్రహించిన తోడనే యారాజర్షియొక్క పూర్వదేహము నశించినది. ఆశ్వేతకము నశించినతోడనే యతఁడు చాలసంతోషించి స్వర్గమునకుఁబోయెను. ఇంద్ర

తుల్యుండగు నాతనిచేత సిద్ధవ్యాఖ్యానము అత్తతర్పణార్థమై నాకోయబడి చది. ఇది యత్యద్భుతమైన యవ్యాఖ్యానము.

79-వ సర్గము

అగస్త్యుడుచెప్పిన దండనీతి

శ్రీరామచంద్రుడు పిల్లలచెప్పిన యగస్త్యభగవానుని యత్యద్భుతమైన వాక్యమును విని గౌరవముపలనను విస్మయముపలనను మరల నడుగుట కుపక్రమించెను. భగవాన్! అశ్వేతుడు తపస్సుచేసిన యరణ్యము మృగపక్షికీటాన్యులగుటకుఁ గారణమేమిం? అట్టి నిర్మానుష్యమైన యరణ్యములోఁ దపస్సుచేయుటకు శ్వేతుఁడెందులకు బ్రవేశించెను? ఇది వినుటకుఁ గోరికయగుచున్నది. నెఱవీయఁదగునని యడుగఁగా నగస్త్యుఁడు చెప్పుట కుపక్రమించెను. రామా! పూర్వము కృతయుగమున మనుచక్రవర్తి దండధరుఁడు ప్రభువై యుండెను. అతని కిక్ష్వాకుఁడు కుమారుఁడై పుట్టెను. ఆతఁడు తనకుమారుఁడగు నిక్ష్వాకునకు రాజ్యాభిషేకము చేసి భూమియందు రాజవంశములకుఁ గర్తవ్య కర్మని చెప్పెను. తండ్రి చెప్పినమాట కుమారుఁడు డంగీకరించెను. తదుపరాత మనువు చాల సంతోషించినవాఁడై కుమారునితో నిట్లనియెఁ: "నాయనా! నేను జాలసంతోషించితిని. నేను జెప్పినట్లు నీవుచేయుటఁ కేవిధమైన యభ్యంతరమును లేదు. ప్రజలను దండముచే రక్షించుము. అకారణముగా దండమును బ్రయోగింపకుము. అపరాధముచేసినవారివిషయమై ప్రకటించిన దండము విధియైనది. అది రాజును స్వర్గమునకుఁ బంపును. కావున నాయనా! దండనీతి విషయమునఁ జాలయత్నముగలవాఁడవై యుండుము. అటు నడచువాఁడవైనచో నీకు ధర్మముగలుగును" అని యిట్లనేకవిధములుగాఁ గుమారునకు బోధించి మనువు సమాధి నవలంబించి సంతోషముగా బ్రహ్మలోకమునకుఁ బోయెను. అట్లు మనువు బ్రహ్మలోకమునకుఁ బోయిన పిదప నవీనప్రభుఁడైన యిక్ష్వాకుమహారాజు "నేనెట్లు పుత్రులను గనుదును" అని చింతాపరుఁడాయెను. అతఁడాయాకన్యలచేత నెట్లో దేవసుతోపములగు నూఱుసగటుమారులను గనియెను. రఘునందనా! రామా! వారిలోఁ గడగొట్టువాఁడు మూఢుఁడు, చదువనివాఁడు నగుటచేఁ బూర్వజ్ఞానము సేవించినవాఁడుగాఁడు. బుద్ధితక్కువవాఁడగు వానికిఁ దండ్రియే

ధండుఁడని నామకరణము చేసెను. విశిఖికేమయనఁగ పక్షిక మనుష్యక మగునని యతఁడు తలఁచెను. ఆతనికిఁ బ్రసిద్ధనైరృతములు మిక్కిలి మనఁ రాజ్యమిచ్చెను. ఆతఁ డాపస్తోత్తరప్రాంతమున నొక్క మనోజ్ఞ కమ్యశైమైన పురమును నిర్మింపఁజేసికొనెను. ఆపట్టణమునకు మధుమంత మని నామమునుంచెను. తనకు శుక్రాచార్యులఁ బురోహితునిగా వరించు కొనెను. ఈరీతిగాఁ బురోహితునితోఁగూడి యతఁడు రాజ్యమేలుచుం డెను. అతనిధార్మికమునం దంతటకు బ్రతివారును సంతోషించుచుండిరి. అతఁడు దేవేంద్రుఁడు స్వర్గము నేలినట్లుగా నేలుచుండెను.

30-వ సర్గము

దండుఁ డరజను బలాత్కరించుట

ఇట్లగస్త్యమహాముని యింతవఱకుఁజెప్పి యీకథాసందర్భమున నింకొకసంగతినిజెప్పుట కుపక్రమించెను. రామా! ఆట్లు దండుఁడసురరాజు చెక్కుచేజారసంవత్సరములు దాంతుఁడై నిహతకంటకమగు రాజ్యమేలు కొనుచుండెను. ఇట్లుండఁగా నతఁడొకవసంతఋతుశోభలో రమణీయమగు భార్గవుని యాశ్రమములోనికిఁ బోయెను. అచ్చట సర్వాంగసుందరియగు భార్గవునికన్యను వనములోఁ జెలుగుచుండుదానిని జూచి యామన్మథశరపీడితుఁడై యాకన్నియవద్దఱకుఁబోయి యిట్లనియెఁ: "సుశ్రోణీ! నీవెచ్చటిదానవు? సుందరీ! స్నిగ్ధవ్యసితనయవు? నేను నిన్నుఁజూచి మన్మథ వశంవదుఁడనైతిని. కావున నాకోరికదీర్చువలయు"నను మానిని మోహోన్మత్తునిగాఁ దెలిసికొని ప్రతిమాలుచు నాకన్నియ యిట్లనియెఁ: "రాజా! నేను శుక్రాచార్యుల కుమారితను. నాపే కరజ యందురు. నేను చెప్పదానను. ఈయాశ్రమములో నుందును. నేను గన్యను. తండ్రియధీనమున నున్నదానను. నన్ను బలాత్కరింపకుము. వలదు వలదు. నన్ను ముట్ట వలదు. నాతండ్రి నీకు గురువ్రు. నీవతనికి శిష్యుఁడవ్రు. మహాతపశ్శాలి యగు నాయనకుఁ గోపమువచ్చినచో నీకుఁ జాలఁ గష్టము సంభవింపక తప్పదు. నేనింకను నీకేదియైనను జేయవలసియుండినచో భక్తిప్రపూర్ణమైన సన్మార్గమున మహాద్యుతియగు మాతండ్రిని గోరుము. అట్లు కాదేని నీ కిందువలన మహాఘోరశాపము తట్టించితీరును. నాతండ్రికిఁ గోపమువచ్చి నచో మూఁడులోకములను దహించును. కావున నీవ్రపోయి మాతండ్రిని

యాచించినచో నతఁడు దప్పక నన్ను నీకిచ్చును" అని యిట్లు చెప్పుచున్న యాయక్షజను కామపరవశుఁడైన యాదండుఁడు మదోన్మత్తుఁడై శిరస్సునం దంజలి యుంచుకొని యిట్లనియెఁ: "సుందరీ! నాయం దనుగ్రహింపుము. కాలహరణము చేయకుము. నీకొఱకు నాప్రాణములు పోవుచున్నవి. నిన్నుఁబొందినచెనుక శాపమైనను గానిమ్ము, వధమైనను గానిమ్ము లక్ష్యముచేయను. నేను నీసేవకుఁడను, నన్నాదరింపుము" అనియిట్లాపె తోఁజేపి బలాత్కారముగా నామెనుబట్టుకొని యటునిటుఁ దప్పించు కొనుట కుద్యుక్తురాలైన యామెకు మానభంగముచేసి గ్రామ్యధర్మమున కుపక్రమించెను. దండుఁ డిట్టిమహాఘోరము నాచరించి వెంటనే తనపట్ట ణములోనికిఁబోయెను. అరజయు నేడ్చుచు నాయాశ్రమసమీపమునసే యుండి భయంపడుచు దేవసన్నిభుఁడగు తండ్రిరాక కెదురుచూచు చుండెను.

81-వ సర్గము

శుక్రుఁడు దండుని శపించుట

అమితతేజశ్శాలియు, దేవర్షియునగు శుక్రాచార్యుఁడు ముహూర్త మాత్రములో నామహాఘోరము విని క్షుధార్తుఁడై శిష్యులతోఁ దన యాశ్రమమునకు వచ్చెను. అతఁడు వచ్చిచూచునప్పటి కాయరజ దీను రాలై.ధూళిధూసరితాంగియై ప్రాతఃకాలమం దరుణునికాంతిచేఁ దిరస్క రింపఁబడిన వెన్నెలవలెఁ గాంతిహీనయై కనుపట్టినది. అతఁడు మిక్కిలి యాఁకలిగొన్నవాఁ డగుటచే మఱింతగోప మెక్కువయయినది. మూఁడు లోకములను దహించునా యనునట్లు చూచుచు శిష్యులతో నిట్లనియె: "ఆత్మనిగ్రహములేని దండుని విపరీతచర్య చూచితిరిగదా! సపరివార ముగా వానికి వినాశకాలము సమీపించినది కాఁబోలును! లేనిచో మండుచుండు నగ్నిజ్వాలను ముట్టఁబోవునా? వాఁడిట్టి యకార్యమున కొడిగట్టినవాఁడగుటచే దానికిఁ దగినఫల మనుభవించును. ఈదుర్మార్గుని దేశముచుట్టును నూఱుయోజనముల మేర గొప్పపాంసువర్షముచేత దేవేంద్రుఁడు నశింపఁజేయఁగలఁడు. ఇచ్చటనుండెడి సర్వజంతువులును, స్థావరములును వెంటనే జయమును బొందఁగలవు. ఈదండువిదేశమంత యుఁ బాంసువర్షముచే నేడు దివారాత్రములు మునిఁగిపోవును" అని

చెప్పి క్రోధతామ్రాక్షుడయి యాయాశ్రమమునం దున్నవానిని వటి యొకచోటికిం బొమ్మని చెప్పెను. ఇట్లుచెప్పిన కుక్కురినమాటలు విని దూ ప్రాంతమునం దున్నవారందఱును వేఱుచోటికిం బోయిరి. అతఁడు పట్టి మునులతోఁజెప్పి కూఁతుతో నిట్లనియె: "ఓకే ముష్టికెక్కువారా! నీ వీయాశ్రమమునకే సావధానచిత్తురాలవయియుండుము. ఇది దోషాజన పర్యంతమును సుకుచిత్ప్రభమగు వరస్సు. అదే! నిజ్వకురాలవయి యనుభవించుచుఁ గాలము నెదుకుచుమూచుచుండుము. నీకుఁబోషమండిపున్న యావజ్జంతుప్రులును పాంసువర్షముచే నవశ్యమీఁగూడ" అని యిట్లు తండ్రిచెప్పినమాటలు విని మిక్కిలి దుఃఖించుచుఁ దండ్రితో నట్లే యమం డెవనని చెప్పినది. తదువాత శుక్రుఁడు వేఱొకచోటికిఁబోయి యాశ్రమ మును గల్పించుకొని యండుండెను. దండుఁడను వారాజురాజ్యమంతయు శుక్రుఁడన్నట్లుగానే యేడురాత్రులు ధూళివర్షముగురియుటచే నవశ్యత్వ బలవాహనముగా భస్మీభూతమయిపోయినది. రామా! అదియే వింధ్య శైవలములమధ్యనున్న దేశము. రాజు ధర్మము తప్పుటచే బ్రహ్మర్షి యగు శుక్రునిచే శపింపఁబడినది. అది మొదలు రామా! వండకారణ్యమని పేరు పడినది. ఇపు డచటఁ దపస్వీజనము నివసించుచుండెను. అటుపయిని జన స్థానమున్నది. నీవడిగినవిషయమంతయుఁ జెప్పితిని. రామా! సంధ్యావంద నమునకు సమయ మతిక్రమించుచున్నది. ఈమహాకలండమును బూర్ణ కుంభములతో సూర్యు నుపాసించుచున్నాను. సూర్యుఁడస్తాద్రిచాటు నకుఁ బోవ్రుచున్నాఁడు. బ్రహ్మవిత్తములగు బ్రాహ్మణులలోఁ గూడిపోయి సంధ్యావందన మాచరింపుము.

82-వ సర్గము

శ్రీరామ: దశోధ్యకువచ్చుట

రాముఁడగస్త్యునిమాటలువిని యప్సరోగణసేవితమగు నాసరస్సు నకు సంధ్యావందనమాచరించుటకుఁ బోయెను. అచట నతఁడు సాయం సంధ్యావందన మాచరించి మరల నగస్త్యనియాశ్రమములోఁ బ్రవేశిం చెను. అతని కగస్త్యుఁడు బహుగుణమగు కందమూలాదికమును భోజన మునకై యేర్పాటుచేసెను. అమృతోపమమగు నాయన్నము నతఁడు భుజించి సంతోషముగా నారాత్రి యచట నివసించెను. ప్రభాతసమయ

మున నిదురనుండి లేచి నిత్యకృత్యములు నెఱవేర్చుకొని గమనము కొఱకు నాబుషివెొద్దకుఁ బోయెను. అతఁడు కుంభసంభవమహాముని కి నమస్కరించి "భగవానులవారూ! నెలవయినచో నయోధ్యకుఁ బోయె దను. నన్నను గ్రహింపవలెను. నేను ధన్యుఁడనయితిని. తమదయకుఁ బాత్రుఁడనయితిని. తమదర్శనమువలనఁ గృతకృత్యుఁడనయితిని. అప్పు డప్పుడు తమదర్శనముఁజేసికొని పవిత్రుఁడ నగుచుందును." శ్రీరాముఁ డిట్లనుచుండఁగా నద్భుతదర్శనమగు నావాక్యములు విని మిగుల సంతో షించి ధర్మము జ్ఞానసాధనముగాఁగల యగస్త్యుఁడిట్లనియె: "రామా! నీ మాట లత్యద్భుతములు; మఱియు శుభాకరములు. రఘునందనా! సర్వ భూతములను పవిత్రముచేయువాఁడవునీవే. రామా! ముహూర్తమాత్ర మయినను నిన్నుఁ జూచినవారు పవిత్రులయి సర్వభూతులై సర్వదేవతల చేతను బూజ్యులగుదురు. ఎవరు నిన్నుఁ దమఘోరచక్షువులచేఁజూతురో వారు వెంటనే యమదండముచే హతులై ఘోరనరకములలోఁ గూలు దురు. రఘుశ్రేష్ఠా! నీవిటువంటివాఁడవు. సర్వదేహములలోను పవిత్రుఁ డవు. రాఘవా! నిన్నీభూలోకములోఁ జెప్పుకొనుచుండువారుగూడ నిష్టసిద్ధులను బొందుచుందురు. జాగరూకతగా క్షేమముగాఁ బట్టణము నకుఁబోయి ధర్మముగా రాజ్యము నేలుచుండుము. నీవేకదా లోకము లకు దిక్కు" అని యిట్లుచెప్పిన యాయగస్త్యమహాముని కి నమస్కరించి చేతులు జోడించుకొని పుణ్యవంతుఁడగు నాతనికిఁ బ్రదక్షిణ మాచరించి యచ్చటి తపోధనులకు నమస్కరించి వెంటనే హేమభూషితమైన పుష్ప కము నారోహించెను. ఇట్లు వెళ్లుటకు సిద్ధముగా నున్న రామునిఁజూచి దేవతలు దేవేంద్రు నాశీర్వదించిన ట్లాశీర్వదించిరి. రాముఁ డంతరిక్షము నందు హేమభూషితమైన విమానముపైనుండి వర్షాకాలములో మేఘ ముల సమూహమునందున్న చంద్రునివలెఁ బ్రకాశించెను. అతఁడచ్చటచ్చటఁ బూజింపఁబడుచు రెండుజాము లగునప్పటి కయోధ్యకు వచ్చి మధ్య కక్ష్యలో దిగెను. తరువాత కామగమనముగల విమానమును జూచి "నీకు క్షేమమగుఁగాక, నీయిచ్చకు వచ్చిన మచ్చునఁ బో"మ్మనెను. తరు వాత నాకక్ష్యాంతరమందున్న ద్వారపాలకునిజూచి నీవు వేగముగఁ బోయి లక్ష్మణవిక్రములగు భరతుని లక్ష్మణుని నేను వచ్చితి ననిచెప్పి వేగ ముగాఁ దీసికొని రమ్మనెను.

నవ పర్వము

భరతుఁడు రాజసూయము వలదనుట

ఆక్షిప్తకర్ముఁడగు రామునిమాటలువిని బ్రాహ్మణులుఁదు కొంటనే లక్ష్మణుని భరతుని దోడ్కొనివచ్చి రామునకు నెమ్మనించెను: ఆట్లువచ్చిన తమ్ములను గౌగిలించుకొనిరామఁడిట్లనియెఁ: "తమ్ములార! నిజముగా నేను బ్రాహ్మణకార్యము చేసివచ్చితిని. మఱేదియు ధర్మసేతుభ్ర నెప్పుచేయఁబడి చేయఁగోరుచుంటిని. ధర్మసేతువక్షయ్యమును, అవ్యయమునని నాకు బోధ పడినది. ఈధర్మగౌరవమనునది సర్వసాధారణకారకము. ఆత్మభ్రాతులగు మీసాయమున రాజసూయమును చేయఁ బడఁచుచున్నాను. ప్రసిద్ధిచేసినచో శాశ్వతమగు ధర్మము గలుగును. శత్రునిబ్బణిఁడగు మిత్రుఁడును నతఁడు రాజసూయమాచరించి పూర్వము మిత్రత్వమునుబొందెను. ధర్మ విదుఁడగు చంద్రుఁడు పూర్వము ధర్మముగా రాజసూయమాచరించి సర్వలోకములయందును శాశ్వతమగుకీర్తిబొందెను. ఈదినమున మీరు నాతో నేదిశ్రేయమనో దాని నాలోచింపుఁడు. మీరు నాకు హితమును, ఉత్తరకాలాభివృద్ధిని జేయుదగుదురు." ఇట్లు శ్రీరాముఁడు చెప్పినవాక్యములువిని వాక్యవిశారదుఁడగు భరతుఁడు చేతులుజోడించుకొని యాతనితో నిట్లనియెఁ: "అన్నా! నీయందు ధర్మమంతయు నున్నది. నీయందు సర్వభూమియుఁ బ్రతిష్ఠితమైయున్నది. అమితవిక్రమా! నీకీర్తియంతటను వ్యాపించియున్నది. ప్రజాపాలకులందఱు దేవతలు బ్రహ్మను జూచుచుండునట్లు మావలెనే మహాత్ముని నిన్నును జూచుచున్నారు. మహాబలా! ప్రజలందఱును నిన్నుఁ చంద్రునిగా భావించుచున్నారు. రాఘవా! నీవు భూమికిని ప్రాణిమాత్రమునకును గతివైయున్నావ్రు. భూమియందలి రాజవంశ్యులకు వినాశమును గలిగించు నీరాజసూయమును నీవెట్లాచరించెదవు? రాజా! భూమియందలి పౌరుషవంతులు పౌరుషము నవలంబించి సంక్షయమును బొందుదురు. ఇప్పుడు నీయధీనమందున్న భూమినంతయుఁ బాడుచేయఁదగవు" అనియిట్లమృతమొలుకునట్లు పలికిన భరతునిమాటలు విని సత్యపరాక్రముఁడగు రాముఁడు మిగుల సంతోషించి కైకేయికొడుకగు భరతునిజూచి యిట్లనియె: "అనఘా! భరతా! నీవు చెప్పినమాటలకు నేనెంతయు సంతోషించితిని. నీవుచెప్పినమాట సార

వంతమును ధర్మముతోఁగూడినదియునైయున్నది. నీవు భూమికి హితము గలుగునట్లు చెప్పితివి. ఇపుడు నీవు చెప్పిన న్యాయమైన పలుకులచే రాజసూయారంభమునుండి నామనసును మరలించుకొంటిని. ధర్మజ్ఞా! ప్రాజ్ఞులగువాఁడు లోకములకుఁ బీడగలుగు కార్యములు చేయఁగూడదు గదా! భరతా! బాలుకమాటలు తప్పకవినవలయును. అందువలన శుభ మొనఁగూడును. మహామతీ! అందుచే నీవు బాగుగాఁ జెప్పిన మాటలు శ్రద్ధగా వింటిని.

84-వ సర్గము

లక్ష్మణుఁడశ్వమేధము చేయుమనుట

ఇట్లు రాముఁడు, భరతుఁడును జెప్పినతరువాత లక్ష్మణుఁడు రాము నితో శుభవాక్యములను బలుకుట కుపక్రమించెను: "అన్నా! అశ్వ మేధము మహాయజ్ఞము. సర్వపాపములను బోఁగొట్టి పవిత్రముచేయును. కావున దానిచేయుట కంగీకరించవలయును. పూర్వము దేవేంద్రుఁడు బృహస్పతియనుమతిపై నశ్వమేధమొనరించి పవిత్రుఁడాయెనని విందును. మహాబాహూ! పూర్వము దేవాసురసమాగమనముగలిగినపుడు వృత్రుఁ డను పేరుగల రాక్షసుఁడు లోకసమ్మతుఁడుగలఁడు. మూఁడువందల యోజనములవిస్తీర్ణము తొమ్మిదివేల యోజనముల పొడవుగలిగియుండెడి వాఁడు. అతఁడు మూఁడులోకములను విశేషముగ ననురాగముచేఁ జూచుచుండువాఁడు. మఱియు ధర్మజ్ఞుఁడు కృతజ్ఞుఁడు బుద్ధిమంతుఁడునై సావధానముగా ధర్మముతప్పకుండ భూమిని బాలించుచుండెడివాఁడు. అతఁడట్లు పాలించుచుండఁగా భూమి సర్వకామముల నొసఁగుచుండెడిది. పువ్వులు, దుంపలు, ఫలములు రసవంతములైయుండెడివి. ఆమహాత్ముని పాలనవలన భూమి దున్నకుండనే పండుచుండెడిది. అతఁడట్లత్యద్భుత ముగా విస్తారముగా రాజ్యము ననుభవించుచుండఁగా నతనికిఁ దప మాచరింపవలయునని బుద్ధిపుట్టినది. తపస్సేకదా మిగుల శ్రేయస్కరమైన దనియు, నితరసుఖములు సంమోహామును గలిగించునవియనియు నతనికిఁ దోఁచినది. అతఁడు తన పెద్దకుమారుని రాజ్యకర్తనుగాఁజేసి సర్వదేవతల కును దాపముగలుగునట్లుగా నుగ్రమైనతపముచేయ మొదలిడెను. అతఁ డట్లు తపస్సుచేసికొనుచుండఁగా దేవేంద్రునికి భయముగలిగినది. వెంటనే

యింద్రుడు విష్ణువొద్దకుఁబోయి యిట్లనియెఁ: "దేవా! వృత్రుకితవప్పుడే మూఁడులోకములును జయింపఁబడినవి. ఆతఁడు బలవంతుఁడును, ధర్మాత్ముఁడును నగుటచే నతనిని జయింపఁజాలను. ఆతఁడెన్నఁడుఁ మనలఁ దపముచేసెనేని యెంతవఱకు లోకములుండునో అంతవఱకును నతనికి స్వాధీనులుగా నుండవలసివచ్చును. మహాబాహా, విష్ణూ! త్వత్సహాయమునఁ బడసి క్షించితివేని యిఁక నిలువఁజాలము. సురేశ్వరా! నీవు క్షణమాత్రము బోపించితివేని వృత్రుఁడుండఁబోఁడు. నీకు నామమంత్రగ్రహణము గలిగి నప్పటినుండియు నేను లోకములకుఁ బ్రభువనైయుండుటకిఁ. నీవు సావధాన చిత్తుఁడవనై దేవతల నపుర్గ్రహవస్థితిలోఁ జూడుము. నీకృత్యమునఁ జే జగమంతయుఁ బ్రశాంతమై నిరుపద్రవమైయుండఁగలదు. ఈదేవతలందఱును నీకై యెదురుచూచుచున్నారు. వృత్రునిజంపి వీరికిఁ సాయపడుము. మహత్తులగు దేవతలకు నిత్యమును నీవు సహాయముచేయుచునేయుంటివి. ఇపుడెవరికిని సాధ్యముగాని కార్యము తటస్థించినది. గతిలేని మాకు నీవు గతివగుము."

౫౬-వ సర్గము

వృత్రవధవృత్తాంతము

శత్రునిబర్హణుఁడగు రాముఁడు లక్ష్మణునిమాటలువిని వృత్రవధ సాంతముగఁ జెప్పుమన లక్ష్మణుఁడు మరల నిట్లుచెప్ప మొదలిడెను: అట్లు దేవేంద్రుఁడు మొదలగు దేవతలపలుకు లాలించి విష్ణుఁడు వారికిట్లనియెఁ: "దేవేంద్రాదులారా! పూర్వము నేను మహోత్ముఁడగు వృత్రాసురునితోఁ స్నేహముగనుంటిని గనుక మీప్రీతికొఱకు నేను వానిని జంపను. కాని మీకెట్టులైనను సుఖముగలుగఁజేయవలయును. వృత్రుఁడు చచ్చు నుపాయము చెప్పెదను. దేవతలారా! నాయాత్మను మూఁడువిధములుగాఁ జేసెదను. అందుచే నింద్రుఁడు తప్పక వృత్రుని వధింపఁగలఁడు. ఒక భాగము దేవేంద్రుని, ఒకభాగము వజ్రాయుధమును, మూఁడవభాగము వృత్రునిదేహమును ధరించుటకు శక్తిసిద్ధించుకొఱకు భూతల్లమును బొందించెదను. అపుడింద్రుఁడు వృత్రాసురుని వధించితీరును." విష్ణుఁడిట్లుచెప్పఁగా దేవతలిట్లనిరి: "విష్ణూ! నీవన్నది నిజమే సందియములేదు. నీకు భద్రమగుఁగాక! మేము వృత్రాసురునివధను గోరుచుఁ బోయెదము, పద మో

బ్రాహ్మ! నీతేజస్సునకు దేవేంద్రునియందు మోహనచేయుము అనిచెప్పి యింద్రాదిదేవతలు వృత్రాసురుడుండు వనములోనికిఁ బోయిరి. అట్లు పోయి వారు తేజస్సుచే వెలుఁగుచు ఘోరముగఁ దపస్సు చేయువానిని మూఁడులోకములను ద్రాగివైచునట్లును, అంబరతలమును దహించునట్లును నగపడువానిని వృత్రాసురుని జూచిరి. అతనిని జూడఁగానే దేవతలకు భయము గలిగినది. ఏనినెట్లు జయింతుము? మనకెట్లు పరాజయము కలుగకుండెడిని? అనియిట్లు దేవత లాలోచించుచుండఁగా సహస్రాక్షుఁడగు పురంధరుఁడు తనవజ్రము రెండుచేతులతోఁ బట్టుకొని వృత్రాసురుని శిరమువైఁ గొట్టెను. కాలాగ్నివలె ఘోరమై మండుచున్న యగ్నిజ్వాలా సమూహామును బోలిన వృత్రునిశిరస్సు పడఁగానే లోకములకు భయము గలిగినది. దేవేంద్రుఁడతనిని జంపుట యనుచితమని చింతించుచు వెంటనే లోకమునొక్క తుదిప్రదేశమునకుఁ బోయెను. అట్లు పోవుచుండిన యింద్రుని వెంబడించి బ్రహ్మహత్యయుఁబోయి యింద్రునిసర్వావయవముల యందును వ్యాపించినది. ఇంద్రునకు దుఃఖముగలిగినది. అపు డగ్నిపురోగములగు దేవతలు హతశత్రులు ప్రణష్టేంద్రులునై మాటిమాటికిని విష్ణునిఁ బ్రభువనేశ్వరుని బూజించిరి. పరమేశ్వరా! నీవేదిక్కు. నీవు లోకములన్నింటికిని మొదటితండ్రివి. సర్వభూతములను రక్షించుటకై విష్ణుత్వ మవలంబించితివి. నీవు వృత్రుని జంపితివి. బ్రహ్మహత్య యింద్రుని బాధించుచున్నది. సురశార్దూలా! విష్ణూ! దానిని వదల్పించునుపాయమును జెప్పుము" అని దేవత లడుగఁగా విష్ణుఁడిట్లనియె: "నన్నుఁగూర్చి యింద్రుఁడు యజ్ఞముచేసినచో నేను బవిత్రునిగాఁ జేయుదును. అశ్వమేధమాచరించినయెడల నెప్పటియట్లు బ్రహ్మహత్యతోలఁగి యింద్రుఁడు దేవతలకుఁ బ్రభువగును." విష్ణుఁడిట్లు దేవతల కాజ్ఞాపించి వారిచే స్తుతి చేయఁబడుచుఁ దననివాసమునకుఁ బోయెను.

86-వ సర్గము

బ్రహ్మహత్యావిభాగము.

లక్ష్మణుఁడిట్లు వృత్రవధ వృత్తాంతము చెప్పి మరలఁ గథాశేషము చెప్పుట కుపక్రమించెను: "దేవా! అట్లు దేవభయంకరుఁడగు మహావీర్యశాలి వృత్రుఁడు హతుఁడు కాఁగా నింద్రుఁడు బ్రహ్మహత్యావృతుఁడై

తెలివినిబొందఁడాయెను. అతఁడు లోకములయంతర్వ్యవహారము నాశ్చర్యించి నష్టసంజ్ఞుఁడును విచేతనుఁడునునై చుట్టుకొనుచున్న పాపమువలన గొంతకాల మచ్చటఁ గడవైచెను. పిమ్మటి చేవేంద్రుఁడు లేకుండుటచే జగత్త్రయము బెగ్గిలిపోయినది. భూమియంతయు నిస్నేహాయ కోష్ఠకానయునై ధ్వంసప్రాయమయిపోయినది. ఎచ్చటను జలములేకపోయినది. అనావృష్టివలన జంతువులన్నియు సంక్షోభమును బొందినవి. ఇట్లు లోకమంతయు క్షీణించిపోవుటచూచి దేవతలు సంభ్రాంతచిత్తులై విష్ణుఁడు చెప్పిన చొప్పున యజ్ఞము చేయఁదలఁచి బృహస్పతి మొదలైన ఋషులతోఁగూడి యింద్రుఁడు భయమోహితుఁడై పడియున్న చోటికిఁబోయిరి. అట్లుపోయి బ్రహ్మహత్య చుట్టుకొనియున్న యింద్రునిఁజూచి యతనిఁ బురస్కరించుకొని విష్ణునిగూర్చి యశ్వమేధయాగ మొనర్చిరి. అన్నా! మహేంద్రుని బ్రహ్మహత్యపోయి పవిత్రుఁడగుటకై యశ్వమేధము జరిగినది. తదనంతర యజ్ఞముకాఁగానే బ్రహ్మహత్య నాకెచ్చట స్థానమేర్పఱిచితిరని యడిగినది. అపుడు దేవతలు సంతోషచిత్తులై "బహుసవమవగు నో బ్రహ్మహత్యా! నిన్ను నిన్నును నాలుగుభాగములుగాఁజేయుము" అనిరి. మహత్తులగు దేవతలమాటలువిని తనకు స్థానములను వేఁడినది. "ఒకభాగముచేఁ బూర్ణోదకముగల నదులయందు వర్షాకాలము నాలుగునెలలు యథేచ్ఛముగ స్నానము చేయుచుందును. నేను సర్వకాలమును భూమియం దొకయంశముచే నుందును; నిజముగాఁ జెప్పుచున్నాను. నా మూఁడవభాగముచే యౌవనవతులగు స్త్రీలయందు మూఁడుదినములుందును. అపుడు దర్పముచే నిండియుండువారలకుఁ బురుషసంయోగములేకుండఁ జేయుచుందు ననెను. ఎవరు నిష్కారణముగాఁ గోవధస్త్రీ బ్రాహ్మణులను జంపెదరో వారిని నాల్గవభాగముచే నావహించియుందు"ననెను. ఈమాటలువిని "దేవతలు నీవన్నయట్లే చేయుము. నీ యిష్టమువచ్చినట్లుపొమ్ము" అని దేవత లా బ్రహ్మహత్యను జంపివైచిరి. తదనంతర దేవతలు ప్రీతిపూర్వకముగా నింద్రునకు నమస్కరించిరి. ఇంద్రుఁడు పవిత్రుఁడై విచారముపోయి సుఖముగా నుండెను. దేవేంద్రుఁ డెప్పటియట్ల రాజ్యమేలుచుండఁగా జగత్త్రయము శాంతిని బొందినది. అత్యద్భుతమైన యశ్వమేధయాగమును దేవేంద్రుఁడు గావించెను. కశ్యపనందనా! అశ్వమేధమునొక్కప్రభావమిట్టిది. కావున రాజా! నీవును

వేగముగ నశ్వమేధయాగము నాచరింపుము." ఇట్లు లక్ష్మణుఁడు చెప్పిన యుత్తమవాక్యమునువిని మహాత్ముఁడును, దేవేంద్రునితో సమానమయిన విక్రమము లేఁజిమ్ముగల వాఁడునగు శ్రీరామచంద్రుఁ డెంతయు సంతోషించెను.

87-వ సర్గము

ఖిలమహారాజుకథ

ఇట్లు లక్ష్మణుఁడు చెప్పిన వాక్యములు విని వాక్యవిశారదుఁడైన రాముఁడు నవ్వుచు నిట్లనియె: "లక్ష్మణా! వృత్రవధమును వాజిమేధ ఫలమును నీవు చెప్పినచొప్పుననే జరిగినది. సౌమ్యా! పూర్వము కర్దమ ప్రజాపతికుమారుఁడు బాహ్లీకదేశాధీశ్వరుఁడు శ్రీమంతుఁడు మహా యశుఁడు నగు నిలుఁడనువాఁ డొకఁడు గలఁడు. ధార్మికుఁడగు నాయిల మహారాజు భూమినంతయుఁ దనయధీనముచేసికొని రాజ్యమును మహా నందముగఁ బాలించుచుండెను. లక్ష్మణా! అతనిని దేవతలు, రాక్షసులు, పన్నగులు, గంధర్వులు, యక్షులు మొదలగువా రందఱును గౌరవించు చుండెడివారు. అతనికిఁ గోపముగలిగినచో మూఁడులోకములవారును భయపడుచుండెడివారు. ధర్మాత్ముఁడును వీర్యసంపన్నుఁడును నగు నాతఁ డట్టివాఁడుగనేయుండెను. ఆబాహ్లీకదేశాధీశ్వరుఁడు చాలబుద్ధిమంతుఁడు. అతఁడొకప్పుడు మనోహరమగు చైత్రమాసమున సభృత్యబలవాహనుఁడై యడవికి వేఁటకుఁబోయెను. అట్లుపోయి వేలకొలఁదిగ మృగములను గొట్టెను. అట్లెన్నిమృగములను గొట్టినను నతనికిఁ దృప్తిగలుగక పోయినది. ఇట్లనేకమృగములను జంపుచుఁ గుమారస్వామిపుట్టినచోటికిఁ బోయెను. ఆప్రదేశమందుఁ బార్వతీపరమేశ్వరులు తమయనుచరులతోఁ గూడఁ గ్రీడించుచుండిరి. వృషభధ్వజుఁడగుశివుఁడు స్త్రీవేషమును ధరించి దేవి నాపర్వతప్రాంతమున సంతోషింపఁజేయుచుండెను. పురుషరూపముతో నాయడవిలోనుండు జంతువులు వృక్షములు మొదలుగా స్త్రీరూపముతోడనే యున్నవి. వేయేల? అచ్చటిదంతయు స్త్రీమయమైయుండెను. ఇంతలోఁ గర్దమునికుమారుఁడగు నిలమహారాజు మృగములఁ గొట్టుచు నాప్రదేశమునకుఁ బోయెను.

అచ్చటనంతయు స్త్రీమయమైయుండుటయుఁ దానును దవతోడివారును నట్లేయగుటయుఁజూచి చాలదుఃఖించెను. అదియంతయు శివుని

విలాసమని తెలిసికొని భయపడెను. తరువాత నారాజు సప్తర్షిచేష్టలవల వాహనుడై శివుని శరణు చొచ్చెను. అప్పటికి పార్వతితోనాడిన శివుడు నవ్వి యారాజుతో నిట్లనియెను: "రాజేంద్ర! ఇలా! లెమ్ము లెమ్ము. పురుషత్వమునకన్న దక్కిన యేవరమైన నడుగుము." అనుమాటవిని రాజు దుఃఖించి యాయనచే నిరాకరింపబడినవాడయ్యెను. పురుషత్వమునకన్న దప్ప మఱి యేవరమును గోరడాయెను. తరువాత చతురుడు పట్టరాని శోకముతోడగూడి మనస్సుచే దేవిని స్మరించి నమస్కరించి "అమ్మా! పార్వతీ! నాయందు దయ దలచుము. నన్ను సామ్యక్షమితోడ జూడుము. నీవు సర్వలోకములకును దల్లివి; ఈశ్వరివి; వరమిచ్చుటకు వరమర్హురాలవు. నీవరనైన మెప్పుడును వ్యర్థముగాదు" అని ప్రార్థింపగా సర్వాంతర్యామిని యగు నాయంబ యతని యభిప్రాయము తెలిసికొని యీశ్వరునకు సమ్మతమగునట్లనియె: "ఓయీ రాజా! నేను సగముశరీరము శివునిసంబంధము గలిగి యున్నాను. సగముశరీరము నాయధీనము. కావున మావలెనే సగము శరీరము పురుషుండవు, సగముశరీరము స్త్రీవియగుదువు" అను దేవియొక్క యత్యద్భుతమైన వరము విని రాజు కొంతసంతసించి యిట్లనియె: "దేవీ! నీకు నాయెడ దయయున్నచో నొకమాసము పురుషుండను, ఒకమాసము స్త్రీగను నుండున ట్లనుగ్రహింపుము" అని కోరగా నాయంబ యతని యిష్టమును దెలిసికొని యట్లే యగునని నవ్వుచు వరమిచ్చినది. మఱియు "రాజా! పురుషుండవైయున్నపుడు స్త్రీత్వమును, స్త్రీవైయున్నపుడు పురుషత్వమును స్మరింపకుండనుందువు" అని యామె చెప్పగానే యట్లే సమ్మతించి, యారాజు నెలదినములు పురుషుండును, నెలదినములు స్త్రీలోక్యసుందరి యగు సుందరిగాను నగుచుండెను.

82-వ సర్గము

ఇలమహారాజుకథ

ఇట్లు శ్రీరామునిచే జెప్పబడిన యిలసంబంధ మగు కథ విని భరతుడు లక్ష్మణుడు మిక్కిలి యాశ్చర్యపడి వారు చేతులు జోడించుకొని యారాజుయొక్క యాకథను విస్తరించి చెప్పుమని రామునడిగిరి: "అన్నా! ఆరాజట్లు దుర్గతిని బొంది స్త్రీయై యేమేమి చేసెను? పురుషుడైనప్పు డెట్లుండెడివాడు?" అని తమ్ములడుగగా రాముడత్యద్భుతమయిన యా

తరువాతికథ యథార్థముగా నిట్లు చెప్పుట కుపక్రమించెను. తమ్ములారా! ఆరాజట్లు మొదటినెలలో త్రిలోకసుందరి యగు సుందరియై తనతోడి వాకును వచ్చే స్త్రీత్వమును వహించి తనవెంట వచ్చుచుండగా నాయడ పిలో నిచ్చుకువచ్చినమచ్చునఁ గాలిచడకతోనే నడచుచు విహరించెను. ఆసుందరి తనవాహనముల నన్నింటిని సమీపమున నున్న పర్వతప్రాంత మున విడిచివచ్చెను. ఆపర్వతమునకు సమీపమున నొక రమ్యమైన సర స్సున్నది. అందు జలపక్షులు మనోహరముగాఁ గూఁతలిడుచు విహరించుచుండెను. అచ్చటనే చంద్రునికొడుకు బుధుఁడు తపస్సు చేసికొనుచుండెను. అతఁడు దొండపుష్పమువంటిమేనివలె వెలుఁగుచుండెను. అతఁ డాసరోవరములోనుండి భూరముగఁ దపమాచరించుచుండెను. మఱియు నతఁడు పూర్ణయౌవనుఁడు, కామమును గలిగించువాఁడునయి యుండెను. ఇట్లుండె తనతోపాటు స్త్రీరూపమును ధరించిన సహచరు లతోఁగూడి యాసరస్సులోనికిదిగి సరస్సంతయు క్షోభింపఁజేసినది. బుధుఁ డామెను జూడఁగానే కామబాణపీడితుఁడై యాత్మను నిలుపుకోఁజాలక నీటిలోనికి దిగెను.

త్రిలోకసుందరి యగు నామెందగమనచందమంతయుఁజూచి "ఇంత చక్కని యీవంతిగమన యెవ్వతెయోకదా! ఇంతరూపవంతురాలగు నింతి దేవతాంగనలలోఁగాని, నాగకాంతలలోఁగాని, మఱి యే స్త్రీలలోఁగాని కనియు వినియు నెఱుఁగను. ఇది నాకు దొరకినచో నేనిఁక దేనిని గోరక యుందును" అని యాలోచించి మెల్లఁగా నీటినుండి యొడ్డెక్కెను. అతఁ డాశ్రమములోనికిఁబోయి యాయాస్త్రీలను దనయొద్దకుఁబిలిచెను. వారు పోయి యాయనకు నమస్కరించిరి. ధర్మాత్ముఁడగుబుధుఁ "డామెయెవఁడు? ఇచటి కెందులకు వచ్చినది? మీరు దాఁచక వృత్తాంతమంతయుఁ జెప్పుఁ" డని యమృతఁగఁగా, వారు మధురాక్షరములుగల యతనిపలుకు లాలకించి యతిమధురముగా నతనికిట్లనిచెప్పిరి: "అయ్యా! ఆమె మాకుఁ బ్రభుత్వ మును వహించియున్నది. ఆమెకుభర్తలేఁడు. కాననాంతరముల మాత్రోఁ గూడి తిరుగుచుండును" అనియిట్లు వారుచెప్పిన యమృతమొలుకు పలు కులు విని యతఁడు దివ్యదృష్టితో సర్వవృత్తాంతమును గనిపట్టి యా స్త్రీలతో నిట్లనియె: "సుందరులారా! మీరీకొండప్రాంతమున నెందుల కుండెదరు? మీరేయాశ్రమములో నివాసమేర్పఱుచుకొనుఁడు. ఇచ్చట

నుండి కందమూలాదులచే జీవనవ్యాపారమును గడపుకొనుచుండుడు. ఇచ్చటనుండు కింపురుషులను మీరు భర్తలనుగా వరింపుడు" అనియిట్లు బుధుడుచెప్పినమాటలు విని కింపురుషీకృతలైన యాస్త్రీలందఱును నా పర్వతము నాశ్రయించిరి.

89-వ పర్వము

ఇలమహారాజుకథ

భరతుడు లక్ష్మణుడు కింపురుషుల పుట్టువు విని చాల నాశ్చర్యముగా నున్నదని రామునితో ననిరి. మఱల రాముడాకథాశేషము చెప్పుట కుపక్రమించెను. "అట్లు బుధుడు కిన్నరస్త్రీలందఱును బాఱిపోవుటచూచి చిఱునగవు మొగము నలంకరింప రూపవతియగు నాస్త్రీతో నిట్లనియె: 'సొగసైన మొగముగలదానా! నేను జంద్రుని ముద్దుగుమారుడను. వరారోహా! నన్ను భక్తిచేతను, స్నేహదృష్టిచేతను భజింపుము.' జనులులేని యాయాశ్రమమున బుధుడిట్లు పలికిన పలుకులు విని, యేకాకినియగునిల సుచిరప్రఖ్యుడును మహాగ్రహమును నగు వతని జూచి యిట్లనియె: 'సోమ్యా! నేను కామచారిణిని. నేను నీయధీనురాలను. చంద్రతనూజా! నీయిచ్చకువచ్చినమచ్చున నన్నేలుకొనుము' అని యామె చెప్పిన యద్భుతపుమాటలకు సంతోషించి బుధుడామెతోగూడి క్రీడించుచుండెను. అతని కావసంతమాస మతివేగముగా గడచిపోయినది. పిమ్మట నామాసముపోగానే యిల పూర్ణచంద్రనిభాననుడై ప్రక్కనుండిలేచెను. సరోవరములోఁ దపస్సుచేయుచున్న బుధు నాతఁడు చూచెను. ఇట్లునూచి యుర్వీబావాండు, నిరాలంబుండునగు నాబుధునితో నిలుండిట్లు మాటలాడదొడఁగెను: మహాత్మా! నేను బరిజనులతోగూడ సిదుర్గమమగు పర్వతప్రాంతమునఁ బ్రవేశించితిని. నాసైనికులెందుండోయితో కానరాకుండనున్నారు."

అనియిట్లు నష్టసంజ్ఞుడై పల్కిన రాజుపలుకు లాలకించి బుధుఁడు హృదయాహ్లాదము మధురముగా నిట్లనియె: "రాజా! నీభృత్యులు కాలవాశమున నశించిపోయిరి. నీవు భయార్దితుఁడవై నీ వీయాశ్రమములోఁ బంపు కొంటివి. భయమాశ్వసించికొమ్ము. నీకు మేలు గలుగును. నిర్భయుఁడవై విగతజ్వరుఁడవుగమ్ము. ఇచ్చట ఫలమూలాశీవుఁడవై సుఖముగా నుండుము

ము.'' ఇట్లుచెప్పిన బుధునిమాటల కాత్మ డూఱటు చెంది భృత్యుల నాశన మునకుఁ గుందుచు దీనముగ నిట్లనియెఁ: ''నేను భృత్యులులేనిరాజ్యమును విడిచెదను. నాకనుజ్ఞయిచ్చితిరేని భగవానులవారూ! క్షణమాత్రములో వచ్చెదను. ధర్మపరుఁడు శశబిందు వసువాఁడు నాపెద్దకొడుకుగలఁడు. కీర్తి వంతుఁడగు నతఁడు రాజ్యమును బొందుఁగాక! సుఖాన్వితులగు భృత్య దారాదులతో నమంగళవాక్యములను బలుకఁజాలను.'' ఇట్లు రాజసుచుం డఁగాఁ బరువాత బుధుఁడు సాంత్వపూర్వముగ సేవిచ్చుటనుండు టంగీక రింపుమనియెఁ. మఱియు ''మహీజలా! కార్దమేయా! ఇలమహారాజా! నీవు సంతాపమును బొందకుము. నీవొకసంవత్సర మిచ్చుటనుంటివేని నీకు హితము చేయించెదను.'' ఇట్లుక్షుపకక్ష్మడగు బుధుఁడు చెప్పినమాటలు విని యా బ్రహ్మవాది చెప్పినట్లు యచట వాస మంగీకరించెను. ఒకమాసము స్త్రీ యై యతని సంతోషపఱుచుచుండెను. మాసము పురుషుఁడై ధర్మముగ నడచుచుండెను. తరువాత వొప్పిదవమాసమున నిలాదేవి పురూరవసుఁ డను పేరుగల బాలునిగనియె. పుట్టఁగానే యా బాలుని తండ్రిచేతిలో నప్ప గించెను. అతఁడు తండ్రితో సమానముగా నుండెడివాఁడు. బుధుఁడు పురుషీభూతుఁడగు నతనిని ధర్మయుక్తములగు కథలు చెప్పి సంతోష పఱుచుచుండెను.

90-వ సర్గము

ఇలమహారాజుకథ

ఇట్లురాముఁ డాయద్భుతమైన యతనిజన్మవృత్తాంతమును జెప్పఁగా మహాయశులగు భరతుఁడు, లక్ష్మణుఁడు నిట్లనిరి: ''అన్నా! ఆయిల యట్లు బుధునియొద్ద సంవత్సరముండి యేమిచేసెనో నీవాసంగతి చెప్పుదువుగాక!'' యని తమ్ము లడుగఁగా, నిలమహారాజుకథను రాముఁ డిట్లని చెప్పెను: ''ఆయిల పురుషత్వమును బొందఁగానే పరమబుద్ధిశాలి యగు నాబుధుఁడు పరమోదారుఁడగు సంవర్తుని రావించెను. భృగుపుత్రుఁడగు చ్యవనుని, మఱియు నరిష్టనేమి యను నతనిని, మోదకరుఁ డగు ప్రమోదనుని, దుర్వాసోమునినిగూడ రావించెను. ఇట్లుంబఱను రప్పించి వాక్యకోవిదుఁ డగు నతఁడు ధైర్యముగలవారును సావధానచిత్తులును స్నేహితులును వగు నాతత్త్వదర్శులను జూచి యిట్లనియె. మహాబాహుఁడగు నీరాజు

కర్దమప్రజాపతికుమారుడగు నిలుడు. ఇతనియవస్థ మీరంవఱుసు వెలిసి కొని యితనికి మేలుచేయుడు. వాట్లుమాటలాడుకొనుచుండగానే మహాతేజశ్శాలియగు కర్దముడు బ్రాహ్మణులతోడనూడి యాయాశ్రమము లోనికి వచ్చెను. పులస్త్యుడు, క్రతువు, వషట్కారుడు, ఓంకారుడు మొదలగువా రాయాశ్రమములోనికి వచ్చిరి. పరస్పరసమాగమమువలన వారందఱును సంతోషించిరి. వారందఱును నిలునికి హితముగోరుచు నెవరిబుద్ధికి దోచినట్లు వారుపన్యసించిరి. అపుడు కర్దముడు సుతుని కొఱకు బరమహితముగా నిట్లనియె: "బ్రాహ్మణులారా! నావాక్యము వినుడు. అది యీరాజునకు హితమగును. ఈశ్వరునికంటె నితరమయిన మందు వీనికోగమునకు నాకుగనుపడలేదు. అశ్వమేధమువంటె నెక్కువ యాగములేదు. అది యాపదృత్తునకుఁ బ్రియమైనది. కనుక మనమందఱమును నీరాజుకొఱకు యజ్ఞమును జేయుదము."

ఇట్లు కర్దముడు చెప్పగానే యాబ్రాహ్మణులందఱును హయమేధముచే శివుని నారాధించుట కంగీకరించిరి. సంవర్తుడను రాజర్షి శిష్యుడును పవపురంజయుండును బ్రసిద్ధుడును నగు మరుత్తు డాయజ్ఞము నారంభించెను. పిమ్మట బుధునియాశ్రమమం దాయజ్ఞము గొప్పగ జరిగి యాశ్వరునికి జాల సంతోషమును గలిగించినది. ఇట్లు యజ్ఞము పూర్తి కాగానే సంతోషించి యుమాపతివచ్చి యిలునియొద్దనే యాబ్రాహ్మణు లందఱితోడను నిట్లనియె: "ఓబ్రాహ్మణశ్రేష్ఠులారా! మీరుచేసిన యశ్వ మేధమువలనను మీభక్తికిని జాలసంతోషించితిని. ఈయిలమహారాజున కేమిచేయుమందురో చెప్పుడు" అని యిట్లు శివుడు చెప్పగా, నాబ్రహ్మర్షులు సావధానచిత్తులై యిల పురుషుడగునట్లు వరముగోరిరి. తరువాత శివుడు సంతోషించి మరల బురుషత్వము నొసగెను. ఇట్లు వరమిచ్చి శివుడంతర్ధానము నొందెను. అశ్వమేధము పూర్తియై శివుడంతర్ధానము నొందగా దీక్షదర్మ్యులగు బ్రహ్మర్షులందఱును తరలిపోయిరి. ఇలమహారాజు బాహ్లికదేశమును విడిచి యనుత్తమమగు మధ్యదేశమునందలి యశస్కర మగు ప్రతిష్ఠానపురములో నివసించెను. శశబిందుడు బాహ్లికదేశమును, ఇలమహారాజు ప్రతిష్ఠానపురమును బాలించుచుండిరి. మఱికొంతకాలము నకు మహాత్ముడగు నిలమహారాజు బ్రహ్మలోకమునకుఁ బోయెను. తరువాత బురూరవసుఁ డా ప్రతిష్ఠానమున కధిపతియాయెను. తమ్ములారా!

అశ్వమేధప్రభావ మిట్టిది. ఆయిలుఁడు స్త్రీభూతుఁడై యశ్వమేధప్రభావమువలన దుర్లభమైన పురుషత్వమును మరలఁ బొందెను.

91-వ సర్గము

శ్రీరాముని యశ్వమేధప్రారంభము

శ్రీరాముఁ డిట్లు తమ్ములతో నిలమహారాజుకథచెప్పి లక్ష్మణునితో ధర్మయుక్తముగా నిట్లనియె: "వసిష్ఠుని, వామదేవుని, జాబాలిని, కాశ్యపుని, సర్వశ్రేష్ఠులును అశ్వమేధప్రవర్తకులునునగు బ్రాహ్మణులను రావించి వారితో నాలోచించి లక్షణసంపన్నమైన యశ్వమును విడిచెద"నను రామునిమాట విని త్వరతోఁ గూడినవాఁడై లక్ష్మణుఁడు బ్రాహ్మణాదులను రావించి శ్రీరామునికిఁ జూపించెను. వారు దేవసంకాశుఁడును, తమకు నమస్కరించినవాఁడును, దురాధర్షుఁడును నగు రాముని నాశీర్వదించిరి. ఆపుడు రాముఁడు చేతులు జోడించుకొని యాఋషులతోఁ దన యశ్వమేధసంకల్పమును జెప్పెను. వారా మాటవిని, శివునకు నమస్కరించి యశ్వమేధమును మిగుల నందించిరి. అశ్వమేధము నభినందించు నాఋషులమాటలు విని రాముఁ డెంతయు సంతుష్టాంతరంగుఁడాయెను. అపుడు రాముఁడు వారు చేయఁదలఁచినదానిని దెలిసికొని లక్ష్మణునితో నిట్లనియె: "లక్ష్మణా! మహాత్ముఁడగు సుగ్రీవునియొద్దకు శీఘ్రముగా దూతలను బంపుము. నీవు సపరివారముగా యజ్ఞోత్సవము ననుభవించుటకు రమ్మని చెప్పుము. రాక్షసులతోఁగూడి విభీషణుఁడుగూడ నశ్వమేధమునకు వచ్చునట్లు వెంటనే వార్తలంపుము. నాకు మేలుచేయు రాజుల నందఱను శీఘ్రముగా వచ్చునట్లు చేయుము. వారు సపరివారముగా యజ్ఞమును జూచి సంతోషింతురుగాక! నానాదేశములయందు వసించు యుత్తములగు బ్రాహ్మణులను లక్ష్మణా! అశ్వమేధమునకై రావింపుము. కపోధనులగు ఋషులనందఱను రప్పింపుము. దేశాంతరములయందలి గృహస్థులను బుత్రదారసమేతముగా రప్పింపుము. మఱియు గాయకులు, నటకులు, నర్తకులు మొదలగువారిని రప్పింపుము. నైమిశవనమందు గోమతి యొడ్డున యజ్ఞవాటము సిద్ధము చేయింపుము. అది తమ్ముఁడా! మహాపుణ్యవంతమైన ప్రదేశముగదా! అంతటను శాంతులు జరిగింపుము. అనుత్తమము, మహాయజ్ఞము నగు నీయశ్వమేధమును నైమిశవనములో

గోమతీతీరమునఁ జేయుదానినిజూచి "సంతోషించుకొఱకు ధర్మజ్ఞులగు వారిని వందలకొలఁది రప్పింపుము. వారు సంతోషించులాగునఁ బుష్టిని బొందులాగునను, యథావిధిగ గౌరవింపఁబడులాగుచను జేయుము. వేల కొలఁది బండ్లతో ధాన్యము, బియ్యము, తిలలు, పెసలు మొదలగు నవియు; నెనగలు, ఉలవలు, మినుములు, లవణము వీనికిఁ దగినట్లు చముకు, సంక్షేపముగా గంధము మొదలయినవి పంపుము. ఇఁక సువర్ణము కోట్లకొలఁదిగాఁ బంపించుము. ఆయా సామగ్రియంతయు భరత పురస్సరముగా జాగ్రత్తగాఁ బంపుము. మధ్యమధ్య నంగడివీథు లుండునట్లు చేయించుము. నటులు, నర్తకులు, వంటవాండ్రు మొదలగువారిని, వయసులో నున్న యువతులను భరతునితోఁ బంపుము. పౌరులు, బాల వృద్ధులు, సావధానులగు ద్విజులు, పనిపాటులవాండ్రు, శిల్పులు మొద లగువారినిగూడఁ బంపుము. మనతల్లులను, అంతఃపురస్త్రీలను బంగా రుతోఁ జేయఁబడిన నాభార్యను భరతునివెంటఁ బంపుము. అని యిట్లు చెప్పి, తోడనే యతఁడు విలువగల రాజసదనములను రాజులకును వారి యనుచరులకును యథోచితముగ నేర్పాటుచేయు"మనెను.

92వ సర్గము

శ్రీరామని యశ్వమేధము

భరతాగ్రజుఁడగు రాముఁ డిట్లంతయు వేగముగఁ బంపునట్లు చేసి లక్షణసంపన్నమును, కృష్ణవర్ణప్రధానమును నగు గుఱ్ఱమును విడిచెను. ఆ కొందఱు ఋత్విజులతోఁగూడ లక్ష్మణుని గుఱ్ఱమును గాపాడుటకై నియోగించి సైన్యముతోఁగూడి నైమిశమునకుఁ బోయెను. మహాబాహుఁడగు రాముఁడు పరమాద్భుతమగు యజ్ఞవాటమునుజూచి చాల సంతోషించెను. రాజులెల్లరును నైమిశారణ్యములో నున్న శ్రీరామునకుఁ గానుకలు విశేషముగా సమర్పించిరి. అవి పుచ్చుకొని రాముఁ డవారిగ వారిని గౌరవించెను. ఆయాయి రాజసదనములయం దారాజులను పరివారముతోఁ గూడియుండునటు లాజ్ఞాపించెను. వచ్చిన రాజులకును వారి పరిజనులకును భరతశత్రుఘ్నులు లన్నపానాదికములు యథోచితముగ నిచ్చుచుండిరి. సుగ్రీవాదివానరులు వచ్చినబ్రాహ్మణాదులకు వినయముతో భోజనసదుపాయములు చేయుచుండిరి. విభీషణుఁడు తన పరిజనులతోఁ

గూడి యుగ్రతపస్వులగు ఋషులను బూజించుచుండెను. ఈరీతిగా నా యశ్వమేధము మంచియేర్పాట్లుగలదియై ప్రవర్తిల్లుచుండెను. లక్ష్మణునిచే నభిగుప్తమై హయసంచారమును ప్రవర్తిల్లుచుండెను. ఆరాజసింహునియజ్ఞ మిరీతిగా జరుగుచుండెను. ఆమహాత్ముని హయమేధములో నేదియు లేదను శబ్దమేలేదు. అందఱు యాచకులును మాకిక నక్క-అలేదన్న మాటయేకాని, మాకింకను కావలయునని యొక్కరును నడుగరైరి. అట్లు తృప్తిగలుగునట్లు భోజనపదార్థములు సర్వజనులకును వడ్డించుచుండిరి. భుజించువారిపెదవులుదాటి పైకి మాటరాకుండగనే వానరులు, రాక్షసులు వారివారికిఁ గావలసిన వస్తువులను సమృద్ధిగా వడ్డించుచుండిరి. ఆయజ్ఞములో మలినుఁడుగాని దీనుఁడుగాని దరిద్రుఁడుగాని కనుపడఁడు. ఆరామునియజ్ఞములో నందఱును సంతోషముతోఁ గూడియేయుండెడి వారు. అచ్చటికివచ్చిన చిరజీవులగు మును లిట్టియజ్ఞమును స్మరింపరయిరి. ఏమన నిట్టియజ్ఞ మిదివఱకెన్నఁడును జరిగియుండలేదు. సువర్ణము గావల సినవారికి సువర్ణము, ధనము గావలసినవారికి ధనము, రత్నములు గావల సినవారికి రత్నములు, వెండి గావలసినవారికి వెండి, మాణిక్యములు గావలసినవారికి మాణిక్యములు, వస్త్రములు గావలసినవారికి వస్త్రములు రాత్రింబవళ్లు లొక్క-మాదిరిగా నిచ్చుచునేయుండిరి. ఆయావస్తువులు కొండలపొడువున రాసులు పోయించి పంచిపెట్టుచుండిరి. తపోధనులు దేవేంద్రుని యజ్ఞముగాని, కుబేరుని యజ్ఞముగాని, యముని యజ్ఞము గాని, వరుణుని యజ్ఞముగాని యెప్పుడును నీరీతిగా జరిగియుండనేలేదని చెప్పుకొనుచుండిరి. ఎక్కడఁ జూచినను వానరులే, యెచ్చటఁ జూచినను రాక్షసులే యగపడుచుండిరి. వారు యాచకులకు వస్త్రములు, ధనము, అన్నము మొదలగునవి తృప్తిగా నిచ్చుచుండిరి. రాజసింహుఁడగు రామునియజ్ఞము సర్వగుణసమృద్ధమై యిట్లు జరుగుచుండెను. ఇట్లు సంవ త్సర మొక్కరీతిగా జరిగినదిగాని యొకదానికిని లోపము గనుపడలేదు.

93-వ సర్గము

వాల్మీకి కుశలవుల రామాయణము గానముచేయుమనుట

ఇటువంటి పరమాద్భుతమైన యజ్ఞము జరుగుచుండఁగా మునిపుంగవుఁడగు వాల్మీకిభగవానుఁడు శిష్యసహితముగా నచ్చటికి విచ్చే

సెను. అతఁడు దివ్యసంకాశము, అత్యద్భుతోపక్రమమునగు యజ్ఞమును జూచి యేకాంతమందు ఋషివాటికలోని పర్ణశాలలో నివసించెను. ఫల మూలాదులతో నిండిన యనేకము లగు శకటములు వాల్మీకి పర్ణశాలకు సమీపమున నుండెను. ఆవాల్మీకిమహాముని ని శ్రీరాముఁడును, మహాత్ము లగుమునులును పూజించిరి. ఇట్లు పూజితుఁడై యతఁడు పర్ణశాలలో సుఖముగా నివసించెను. ఆతఁడు పరమానందభరితుఁడై శిష్యులను బిలిచి "మీరు సావకాశముగా రామాయణకావ్యమంతయుఁ బరమసంతోష ముగా గానముచేయుఁడు. పుణ్యపుణ్యములగు ఋషివాటములయందును, బ్రాహ్మణుల యిండ్లయందును, రథ్యలయందును, రాజమార్గములయందును, రాజుల విడిదులయందును, శ్రీరాముని యజ్ఞవాటమునందును, ఋత్విజు లుండుచోటులను విశేషముగ గానముచేయుచుండుఁడు. ఇవిగో ఫల ములు నానావిధములైనవియు రుచికరములునునై యున్నవి. ఇవి పర్వతా గ్రములయందుఁ బుట్టినవి. మీకాఁకలియగునపు డివి తిని గానము చేయు చుండుఁడు. వత్సలారా! మీరు శ్రమపడకుఁడు. ఈఫలములు దుంపలు తిని యీనగరమునకు బయట నుండుఁడు. మీపాట వినుటకుఁ గోరిక గలిగి రాముఁడు పిలిపించినచోఁ దప్పక వెళ్లి ఋషులందఱును గూర్చుండి వినుచుండఁగా గానముచేయుఁడు. దినమున కిరువదిసర్గములవంతున మధు రముగా గానముచేయుఁడు. నేను బూర్వము బహుప్రమాణములతో నుద్దేశించినరీతి విడువకుఁడు. ధనమందు స్వల్పమును లోభపడకుండుఁడు. వత్సలారా! ఆశ్రమములలో నుండి ఫలములచేతను, దుంపలచేతను జీవిం చెదు మనకు ధనమెందులకు? మీరెవరిబిడ్డ? లని యొకవేళ రాముఁ డడిగినచో 'మేము వాల్మీకిభగవానుని శిష్యుల'మని రామునితోఁ జెప్పుఁడు. మీరిద్దఱును నిర్భయముగా నీతంత్రులు మధురమైనవి కనుక ముందు నేను జెప్పిన చొప్పున మూర్ఛనలుచేసి యతిమధురముగా బాడుఁడు. మొదటినుండియుఁ బాడుఁడు. రాజు నవమానపఱుపకుఁడు. వత్సలారా! ధర్మమునుబట్టి రాజేగదా సర్వభూతములకును దండ్రి. కనుక మీరిద్దఱును రేపు ప్రభాతమునుండి తంత్రీలయ సమన్వితముగా మధురముగ గానముచేయుఁడు" అని యిట్లు వాల్మీకిమహాముని వారి కనేకవిధములుగ బోధపఱిచి యూరకయుండెను. ఇట్లు నియమింపబడిన సీతకొడుకు లిద్దఱును "తాతగారూ! అట్లే చేయుదుము" అని బయటికిఁ

బోయిరి. ఇట్లద్భుతముగా మధురముగా వాల్మీకిభగవానుఁడు చెప్పిన మాట లాకుమారులు మనస్సున నుంచుకొని యశ్వినీదేవతలవలె సము త్సుకులై యారాత్రి నెట్లో కడపిరి.

94-వ సర్గము

కుశలవుల రామాయణగానము

ఆకుమారు లిద్దఱును రాత్రి తెల్లవాఱినతోడనే స్నానాదికృత్య ములు దీర్చుకొని వాల్మీకిమహాముని చెప్పినచొప్పున గానముచేయుట కుప క్రమించిరి. పూర్వాచార్య వినిర్మితమును, అపూర్వమును, గేయముతో నలంకరింపఁబడినదియు, అనేకప్రమాణములతోఁగూడినదియు, తంత్రీలయ సమన్వితమునునగు నాపాతజాతిని బాలురవలన విని రాముఁడు కౌతూ హలపరుఁడాయెను. పిమ్మట యజ్ఞము సమాప్తికాఁగా నవకాశసమయమున రాజగు రాముఁడు మహామునులను, రాజులను, పండితులను, పౌరులను, పౌరాణికులను, శబ్దవిదులను, వృద్ధులగు బ్రాహ్మణులను, స్వరముల లక్ష ణము దెలిసినవారిని, ఉత్సుకులగు ద్విజసత్తములను, లక్షణజ్ఞులగు సంగీత విద్వాంసులను, పాదాక్షరసమానముల నెఱిఁగినవారిని, ఛందస్సు బాగుగఁ దెలిసినవారిని, కలలు మాత్రలు దెలిసినవారిని, జ్యోతిష్కులను, క్రియా కల్పవిదులను, కావ్యములు బాగుగాఁ దెలిసినవారిని, భాషాజ్ఞానము గల వారిని, ఇంగితమెఱిఁగినవారిని, హేతూపచార కుశలులను, మాటల యందు నేర్పుగలవారిని, వైదికులను, చిత్రజ్ఞులను, వృత్తములు సూత్ర ములు దెలిసినవారిని, గీతనృత్యవిశారదులను, శాస్త్రజ్ఞులను, నీతి నిపుణు లను, వేదాంతార్థములను దెలిసినవారిని నొక్కచో సమావేశముచేయించి రయా బాలకులచే గానముచేయించెను. రాజులు మునులు రాజును గాయ కులను కన్నులతోఁ ద్రాగివేయుదురా యనునట్లు చూడ మొదలిడిరి. "ఇద్దఱును రామునితో సమానముగా నున్నారు" అనియు, "బింబము నుండి బింబము పుట్టినట్లున్నది" అనియు నొండొరులతోఁ జెప్పుకో మొద లిడిరి. వీరు జడలనుధరించి నారచీరలు కట్టుకొనకుండ నుండినచో వీరికిని రామునకును భేదమే తెలియకపోవు ననుకొనిరి. ఇట్లు సంతోషవృద్ధియగు చట్లుగా శ్రోతలు మాటలాడుకొనుచుండఁగా వాయిద్దఱు మునికుమారు

లును గాన మొనర్చిరి. అపు డత్యద్భుతమైన సంగీతము మధుర ముగాఁ బ్రవర్తించినది. ఆగానము విన్న వారికెవ్వరికిని తృప్తిగలుగకపోయి నది. నారదుఁడు వాల్మీకికిఁ జెప్పిన మొదటిసర్గ మొదలుకొని యిరువది సర్గలవఱకును బాడిరి.

రాముఁ డిట్లుపరాహ్ణమువఱకును బాడిన యిరువదిసర్గలును విని తమ్మునితో నిట్లనియెఁ: "తమ్ముఁడా! ఈబాలకుల కతివేగముగాఁ బదునెని మిదివేలు సువర్ణము లిమ్ము. మఱేమును నేఁడిగావలయునంటరో యదియు నిమ్ము." అన్నయాజ్ఞకాఁగానే తమ్ముఁ డాయిద్దఱకును వేఱువేఱుగా నీయఁబోయెను. ఆగాయకులు భరతుఁడీయఁబోయిన సువర్ణములు పుచ్చు కోక యవిచూచి యాశ్చర్యపడి "ఇవి యెందులకు? మేము వనవాసు లము. మూలమూలచేతను ఫలమూలచేతను జీవించువారలము. వనములో నుండు మేము మీరిచ్చిన సువర్ణముచేతను హిరణ్యముచేతను నేమిచేయఁ గలము" అనిరి. వారిట్లుచెప్పఁగానే యాసభలోని శ్రోతలు రాముఁడును గూడ మిగుల నాశ్చర్యపడిరి. రాముఁ డాకావ్యమురొక్క యాగమ మును వినఁదలఁచినవాఁడై యామునిదారకుల నిట్లడిగెను. "బాలకు లారా! ఈకావ్య మెంతప్రమాణము గలది? ఈకావ్యమును రచించిన మహానుభావుఁడెవ్వరు? ఆయన యెచ్చటనున్నాఁడు?" అనియడిగిన రాము నకు బాలకులిట్లనిరి. "ఈకావ్యమును వాల్మీకిభగవానులవారు రచించిరి. వారియజ్ఞములోనికి దయచేసియున్నారు. ఇది యిరువదినాలుగువేలు శ్లోకములుగలది. ఇం దుపాఖ్యానశతముగలదు. మొదటినుండి యయిదు వందలసర్గములు గలవు. నీఉత్తరకాండముతో నిం దేడుకాండములు గలవు. ఇది నీచరితము. దీనిని మాగురుభగవానులవారు రచించి మాకుఁ బాఠముచెప్పిరి. మహారథా! ఇది వినవలయునని కుతూహలముండినచో నవకాశము వెంట నీవు నీయనుజులతోఁగూడి వినుచుండుము" అని వారు చెప్పఁగా "మంచిదే"యని వారికి సెలవిచ్చిపంపెను. వారటు రాము నితోఁజెప్పి వెంటనే వాల్మీకియున్నచోటికిఁబోయిరి. రాముఁడును మునుల తోడను రాజులతోడను వారి గానము చేసిన చరిత్రను విని యజ్ఞశాల లోనికిఁ బోయెను. ఇట్లు కాల మరయోపపన్నము సర్గాన్వితము స్వరశబ్ద యుక్తము తంత్రీలయవ్యంజనయోగయుక్తము నగు నాకుశలవులు పాడిన చరిత్రమును రామాదులందఱును విని సంతోషించిరి.

95-వ సర్గము

రాముఁడు సీతచే శపథముచేయఁ గోరుట

రాముఁడిరీతిగా వారిగానమును మునులతోడను రాజులతోడను గూడి చాలదినములు వినెను. ఆగీతముల సందర్భమున నాగాయకులను సీతాపుత్రులనుగాఁ దెలిసికొని యాసభలో రాముఁడు శుద్ధసమాచారము గల దూతలను బనబుద్ధిచేతనే యాలోచించి రావించి యిట్లనియె: "దూతలారా! వాల్మీకిభగవానులవారిసన్నిధి కేఁగి నేనన్నట్లు చెప్పుఁడు. సీత శుద్ధసమాచారురాలును వీతకల్మషయు నైనచో వాల్మీకిభగవానుల వారి యనుమతిపై నిచ్చటికివచ్చి తనశుద్ధిని జూపించుఁగాక! మునిభగవానులవారియభిప్రాయమును సీతయభిప్రాయమును దెలిసికొనివచ్చి నాతోఁ జెప్పుఁడు. నానమ్మికకొఱకు రేపటిప్రభాతమున నీసభలో జానకి శపథ మాచరింపవలయును." ఇట్లనిచెప్పిన రాముని మాటలువిని దూతలు వాల్మీకిమహాముని యుండు ఋషివాటికకుఁ బోయిరి. వారు మునికి నమస్కరించి రాముఁడుచెప్పినమాటలన్నియు మృదువుగను మధురముగను జెప్పిరి. ఆయన వారిమాటలువిని రాముని యభిప్రాయము దెలిసికొని వారితో నిట్లనియె: "అట్లేయగుఁగాక. మీకు భద్రమగుఁగాక! రాముఁడన్నప్రకారమే సీతశపథముచేయఁగలదు. స్త్రీలకుఁ బతియేకదా దైవము" అని యాయన చెప్పఁగానే దూతలు రాముని యొద్దకు వచ్చి యట్లే విన్నవించిరి. ఆమహాత్ముని యంగీకారమును విని రాముఁడు సంతోషించి యచ్చటఁ గూడియున్న మునులను, రాజులను జూచి యిట్లనియె: శిష్యులతోఁగూడిన మునీంద్రులారా! సపరివారులగు రాజేంద్రులారా! సీతాశపథమును జూచెదరుగాక! ఇంకను గోరినది యున్నచో నదియు జరుగును" అనియిట్లు రాముఁడనఁగానే మునిముఖ్యులందఱును సాధువాదములు పలికిరి. రాజులును రాముని బ్రశంసించిరి. "నరశ్రేష్ఠా! ఇది నీకే తగియున్నదిగాని మఱొకరికిఁగాదు." రేపంతయు జరుగునని రాముఁడు నిశ్చయము చేసికొని నాఁటికి సభ చాలించెను. సభలోనివా రందఱును దమతమ నివాసములకుఁ బోయిరి.

96-వ సర్గము

వాల్మీకి సీత పరిశుద్ధురాలని చెప్పుట

తరువాత దెలవాఱఁగానే రాముఁడు యజ్ఞవాటములోనుండి మునీశ్వరులనందఱను బిలిపించెను. వసిష్ఠుఁడు, వామదేవుఁడు, జాబాలి, కాశ్యపుఁడు, దీక్షితపుఁడగు విశ్వామిత్రుఁడు, మహాతపశ్శాలియగు దుర్వాసుఁడు, పులస్త్యుఁడు, శక్తి, భార్గవుఁడు, వామనుఁడు, వీర్యాయువగు మార్కండేయుఁడు, మహాయశుఁడగు మౌద్గల్యుఁడు, గర్గుఁడు, చ్యవనుఁడు, ధర్మవిదుఁడగు శతానందుఁడు, తేజస్వియగు భరద్వాజుఁడు, సుప్రభుఁడగు నగ్నిపుత్రుఁడు, నారదుఁడు, పర్వతుఁడు, మహాయశుఁడగు గౌతముఁడు, కాత్యాయనుఁడు, సుయజ్ఞుఁడు, తపోనిధియైన యగస్త్యుఁడు మొదలగు మునులందఱను కౌతూహలముతోఁ గూడినవారై వచ్చిరి. రాక్షసులును వానరులును వచ్చియుండిరి. నానాదేశములనుండివచ్చిన నాలుగువర్ణముల వారును వచ్చియుండిరి. ఇట్లందఱును గూడియున్నవినిని వాల్మీకిమహాముని సీతనుదోడ్కొని సభకువచ్చెను. రాముని హృదయపద్మమునందుంచుకొని, బ్రహ్మదేవుని వెంటవచ్చు శ్రుతివలె వాల్మీకిమహాముని వెనుకవచ్చు సీతాదేవినిజూచి యందఱును సాధువాదములు పలికిరి. దుఃఖము వలనఁగలిగి హెచ్చుయిన శోకముచే నాకులపడువారి హాలహాలాశబ్దము వ్యాపించినది. 'రామా! సాధు!' అని కొందఱు, 'సీతా! సాధు!' అని కొందఱును బ్రశంసించిరి. రెండుతెగలవారును బ్రేక్షకులై యూర్ధ్వోశించిరి. తరువాత నాజనసంఘమునధ్యను సీతతోఁగూడ వాల్మీకిమహాముని ప్రవేశించి రామునితో నిట్లనియె: "రామా! ఈసీత సుప్రతిచారిణి; లోకాపవాదమునకు భయపడి నాయాశ్రమసమీపమున విడువఁబడినది. లోకాపవాదమునకు భయపడిన నీకు నమ్మికగలుగునిమిత్తమై శపథము చేయును. కావున నీవామె నంగీకరింపవలయును. ఈబిడ్డలిద్దఱును సీతకొడుకులు. వీరిసంగతి యిట్టిదని చెప్పరాదు. కవలుగాఁ బుట్టిరి. నేను యథార్థముగాఁ జెప్పుచున్నాను. రఘునందనా! నేను ప్రచేతసుని పదియవ కుమారుఁడను. నే నసత్యమాడినట్లు స్మరింపను. వీరు నీకొడుకులు. నేను బహువర్షసహస్రములు తపమాచరించితిని. ఈసీత దుష్టచిత్తురాలే యగునేని యాతపస్సునొక్కఫలము నేననుభవించువాఁడనుగాను. నేను పంచ

భూతములు, నాయంతఃకరణము సాక్షులుగా సీత పరిశుద్ధురాలే యని యడవిలోనుండి నాయాశ్రమములోనికిఁ దోడ్కొనిపోతిని. ఈమె శుద్ధ సమాచార; పాపమెఱుఁగనిది; పతిదేవత. లోకాపవాదభీతుఁడవయిన నీకు నమ్మకము కలిగింపఁగలదు. కావున నో రామా! ఈమె శుద్ధాంతఃకరణురాలు. నేను దివ్యదృష్టితోఁజూచితిని.లోకాపవాదకలుషీకృతచిత్తుఁడవై విడిచితివి. పరిశుద్ధురా"లని నీవును హృదయపూర్వకముగా నెఱుఁగుదువు.

97-వ సర్గము

సీత పాతాళమునకుఁ బోవుట

ఇట్లు వాల్మీకి చెప్పిన మాటలు విని రాముఁడు చేతులు జోడించుకొని సభామధ్యమున్న సీతనుఁజూచి యిట్లనియె: "వాల్మీకిమునీంద్రా! ధర్మవిదులగు తాము సెలవిచ్చినసంగతులన్నియు యథార్థములు. అకల్మషములగు తమవాక్యములచేతనే నాకు నమ్మికగలిగినది. పూర్వమే లంకలో దేవతలసన్నిధిలో నగ్నిసాక్షిగా నమ్మికగలిగినది. అపుడు నమ్మిక కలుగుటచేతనే యింటికిఁ దోడుకొనివచ్చితిని. క్రమముగా లోకాపవాదము ప్రబలమైనది. విధిలేక విడిచితిని. నిర్దోషురాలని యెఱిఁగియుండియు సునీంద్రా! లోకాపవాదమునకు భయపడి సీతను విడిచితిని. నాయీ యపరాధమును మన్నింతురుగాక! వీరిద్దఱు కవలలును నాకుమారులని యెఱుఁగుదును. ఈసభలో శుద్ధురాలైన జానకియందు నాకుఁ బ్రీతి గలుగుఁగాక!" రాముని యభిప్రాయమును దెలిసికొని యాసీతశపథమును జూచుటకై యింద్రాదిదేవతలు బ్రహ్మను పురస్కరించుకొనివచ్చిరి. మఱియు నాదిత్యులు, వసువులు, రుద్రులు, అశ్వినీదేవతలు, గంధర్వులు, అప్సరసలు, సాధ్యులు, విశ్వేదేవతలు, పరమఋషులు, పన్నగులు, సుపర్ణులు, సిద్ధులు మొదలగువారు సంతుష్టాంతరంగులై సీతశపథమువిషయమై సంభ్రాంతులైవచ్చిరి. అపుడందఱుఁజూచి రాముఁడిట్లనియె. "సురశ్రేష్ఠులారా! అకల్మషములైన ఋషివాక్యములచేత నీసభామధ్యమున శుద్ధురాలైన సీతయందు నాకుఁ బ్రీతిగలుగుఁగాక." అపుడు శైత్యసౌరభ్యమాంద్యములతోఁగూడినవాయు వాసభవారిమీఁదఁ బ్రసరించి సంతోషింపఁజేసెను. వచ్చినవారందఱును నిది యత్యద్భుతమని ప్రసంగించిరి. ఇట్లు సమస్తజనులచేతను నిండియున్న యాసభలో సీత కాషాయవస్త్ర

మును గట్టుకొని చేతులు జోడించుకొని తలవంచుకొని నేల చూచుచు నిట్లనియె: "నేను రాముసికంటె నితరుని మనసుచేగూడఁ జింతింపక యుంటినేని, మాధవపత్నియగు భూదేవి నాకు దారియిచ్చుఁగాక. మనో వాక్కాయములచేతను నేను రాముసిబూజించుచుంటినేని మాధవపత్ని యగు భూదేవి నాకు దారియిచ్చుఁగాక. నేను రాముసికంటె నన్యు మెఱుఁగకుండుట సత్యమేని మాధవపత్నియగు భూదేవి నాకు దారి యిచ్చుఁగాక." సీత యిట్లు పలుకుచుండఁగా భూమిలోనుండి దివ్యసింహా సన మొకటి యత్యద్భుతముగా వచ్చినది. దానిని బలవంతులగు నాగ కుమారులు మోసికొనివచ్చిరి. మొదలే యది దివ్యమైనది. పైని దానిని మఱింత నాగకుమారుల శిరోరత్నములు వెలిగించుచున్నవి. ఇఁక దాని సొగసు చెప్పుటకు సాధ్యమగునా? భూదేవి సీతను రెండుచేతులతోఁ బట్టుకొని స్వాగతముచే నభినందించి యాసింహాసనముపైఁ గూర్చుండఁ బెట్టినది. ఆసింహాసనము సీతను దీసికొని పాతాళలోకమునకుఁ బోవ్రచుం డఁగా నాకసమునుండి పుష్పవృష్టి గురిసినది. వెంటనే దేవతలు లేచి సాధువాదములు చేసిరి. "సీతా! నీశీల మిట్టిదా? ఎంతని కొనియాడఁ గలము" అని ప్రశంసించిరి. ఇట్లు దేవతలంతరిక్షమునందుండి సీత పాతా ళమునకుఁ బోవుట చూచి సంతోషించుచుఁ బలికిరి. ఆయజ్ఞవాటమునం దున్న మునులందఱును రాజులు మొదలగువారును విస్మయసముద్రము లోనే మునిఁగిపోయిరి. అంతరిక్షమునందును భూమియందును స్థావర ములు జంగమములు రాక్షసులును పాతాళములోని పన్నగులును కొందఱు సంతోషించుచుఁ గేకలువైచిరి. కొందఱు ధ్యానమున మునిఁగి యుండిరి. కొందఱు రామునివైపు చూచుచుండిరి. కొందఱు దీనులై సీతవైపుచూడ మొదలిడిరి. సీత పాతాళమునకుఁ బోవుట చూచి జగ మంతయు నిట్లు క్రమముగా సమ్మోహమును బొందిపోయినది.

93-వ సర్గము

బ్రహ్మ రామునోదార్చుట

సీత రసాతలమునఁ బ్రవేశించిన వెంటనే వానరులందఱును నేడి చిరి. "సాధ్వి జానకి! సాధు! సాధు!" అని మునులు రామునిసన్నిధిని ప్రశంసించిరి. రాముఁడు కన్నుల నీరుగ్రమ్ముచుండఁగా దండకాష్ఠమొకటి

యూఁతగొని తలవంచుకొని దీనచిత్తుఁడై మిగుల దుఃఖించుచుండెను. అతఁడు చాలసేపువఱకును నేడిచి కన్నుల నీరు కాల్వలుగట్టఁ గ్రోధశోక ములతోఁగూడి యిట్లనియెఁ: "నేనిట్టిదుఃఖ మెపుడును నెఱుఁగను. ఇది నామనస్సునకు బొగ్గుగా నాటిన ట్లున్నది. రూపమును ధరించి వచ్చిన లక్ష్మివంటిసీత చూచుచుండఁగనే మఱిగిపోయినది. పూర్వము సముద్రము నవతల లంకలోనుండఁగాఁ దెచ్చిన నేనిపుడు భూమిలోనికిఁబోయినసీతను దేఁజాలకపోవుదునా? భూదేవీ! నాసీతను నాకిమ్ము. లేదేని కోపముచూపె దను. అపుడు నాసంగతి తెలిసికొందువుగాక. నిజముగా నీవే నాకత్తవు. నీయొద్దనుండి పూర్వము జనకమహారాజుదున్నుచు నాఁగలియను చేతితో సీతను బయటికిఁ దీసెను. కావున నాసీతనైనను నాకిమ్ము. లేదేని నాకును బారిజైన నిమ్ము. పాతాళమందుఁగాని స్వర్గమందుఁగాని దానితోఁగూడి యుండెదను. సీతనుదీసికొనిరమ్ము. సీతకొఱకు నాకుఁ బిచ్చియెత్తుచున్నది. ఎప్పటిచందమున నాకు సీతను దెచ్చియీయవేని సపర్వతవనవగు నిన్ను ధ్వంసముచేసెదను. నేనిపుడే నీరూపుమాపెదను. సర్వము జలమయ మగుఁగాక! ధనుర్బాణములను గొనితెండు; సీతవిషయమున నీమెయభి ప్రాయమును గనుఁగొని, తరువాత నీభూమిని బ్రద్దలుచేసెదను." క్రోధ శోకములతో రాముఁడిట్లుపల్కుచుండఁగా బ్రహ్మ దేవతలతోఁగూడ నిట్లనియె: "సువ్రతా! రామా! నీవు సంతాపమును బొందకుము. నీపూర్వపుసంగతిని జ్ఞప్తికిఁదెచ్చికొమ్ము. అవతారమునిమిత్తమై దేవత లతోఁ జేసిన యాలోచనను జ్ఞప్తికిఁ దెచ్చుకొమ్ము. అనుత్తముఁడవగు నిన్ను నేను స్మరియింపఁజేయను. దుర్గ్రహమగు నీముహూర్తమునందు నీవైష్ణవభావమును స్మరింపుము. సీత విమలాంతఃకరణురాలు. పతివ్రత. పూర్వమునుండియు నీయందాసక్తురాలు. నిన్నాశ్రయించిన తపోబలము కతమున నాగలోకమునకుఁ బోయినది. తప్పక నిన్నుఁ గలసికొనును. ఈసభయందు నేను జెప్పుమాట నాలకింపుము. ఈకావ్యమే కావ్యము లలోనెల్ల నుత్తమము. దీనివలన సర్వము విస్తరముగాఁ దెలియును. వాల్మీకి జన్మము మొదలు నిర్యాణమువఱకునుగల నీచరిత్రమంతయు నిందుఁ బొందుపఱిచియున్నాఁడు. రామా! ఇది యాదికావ్యము. నీయందు సర్వమును ప్రతిష్ఠితమైయున్నది. కావ్యయశస్సు నీకంటె మఱొకనికిరాదు. నేనును దేవతలును పూర్వము దీనిని వినియుంటిమి.

ఇందుఁ జెప్పినదంతయు సత్యమైనది. పురుషశార్దూలా! ధర్మముచే సావధానుఁడవై మిగిలినకార్యమునుగూడ వినుము. నీకును నీప్రసు కావ్యకుయొక్కతుదిభాగమును వినుము. నీకంటె నితరులచే నిది వినఁబగినదిగాదు. నీచేతనే వినఁబగినదానినిగా వాల్మీకి దీనిని రచించెను." ఇంతవఱకుఁజెప్పి బ్రహ్మ దేవతలతోఁగూడ స్వర్గమునకుఁ బోయెను. అచ్చటికిఁ వచ్చిన మునులు మొదలగువారందఱును మిగిలినకథ వినుటయం దుత్సాహముతో నుండిరి. ఆపుడు బ్రహ్మచెప్పినమాటలువిని వాల్మీకితో నిట్లనియె: "భగవానులవారూ! మిగిలిన కథాభాగమును వీరందఱును గోరుచున్నారు; గావున శేషమయము ప్రారంభింతము"అనియిట్లుచెప్పఁగా వాల్మీకి మంచిదేయని కుశీలవులగు కుశలవులను దోడుకొని యాసభలో నుండి పర్ణశాలకుఁబోయెను. అందఱును సీతసంగతి తలఁచుకొనుచునే యారాత్రి వేగించిరి.

౧౧-వ సర్గము

కౌసల్యాదులు స్వర్గమునకుఁ బోవుట

తెల్లవాఱినతోడనే యందఱును నిత్యకృత్యములు దీర్చుకొని యాసభలోవచ్చి కూర్చుండిరి. నిర్విశంకముగా గానముచేయుఁడని రాముఁడు కొడుకులతోఁ జెప్పెను. మహాత్ములగు బ్రహ్మర్షులందఱును గూర్చుండఁగానే యుత్తరచరితమును గానముచేయ మొదలిడిరి. ఇట్లు సత్యసంపదచే సీత పాతాళలోకమునకుఁ బోయినతరువాత నాయజ్ఞము పూర్తికాఁగానే రాముఁడు మిగుల దుస్సహాయమానుఁడై సీతకనుపడమిచే జగమంతయు శూన్యముగాఁ దలఁచెను. శోకగ్రస్తుఁడై శాంతియన నెట్టిదో యెఱుఁగకుండెను. యజ్ఞమునకు వచ్చినవారలనందఱను యథోచితముగా సత్కరించి పంపివైచెను. ఆరాముఁడట్లు యథావిధిగా యజ్ఞము పూర్తిగావించి సీతను హృదయములోఁ దలంచుకొనుచు నయోధ్యకు వచ్చెను. వచ్చినపుడు కొడుకులనుగూడఁ దీసికొనివచ్చెను. సీతనువిడిచి మఱియొకస్త్రీని బెండ్లియాడలేదు. ప్రతియజ్ఞమందును బంగారుసీతనే దగ్గఱనుంచుకొనెడువాఁడు. పదివేలసంవత్సరము లశ్వమేధయాగము లను వాజపేయములను జేసెను. అగ్నిష్టోమములు, అతిరాత్రములు, గోమేధములు, ఇతరక్రతువులు లెక్కలేకుండఁజేసెను. ప్రతియజ్ఞము

నందును విస్తారముగ దక్షిణలిచ్చెను. ఇట్లు ధర్మమునకై ప్రయత్నించుచు న్యాయముగ రాజ్యమేలుచుఁ జికకాలము గడిపెను. నానాటికందఱును రామునియం దనురాగము నెక్కుడుగాఁజూప మొదలిడిరి. ఋషివానర రాక్షసులు రామునియాజ్ఞలోనుండిరి. సకాలమునఁ బర్జన్యుఁడు వర్షించు చుండెను. అంతటను సుభిక్షముగా నుండెను. దిక్కులు నిర్మలముగా నుండెను. పట్టణములు పల్లెలు హృష్టపుష్టజనాకీర్ణములై వెలుఁగొందు చుండెను. అకాలమరణములు, రోగములు, ననర్థములు మొదలయినవి రాముఁడు రాజ్యమేలుచుండఁగా లేనేలేవు. ఇటుండఁగాఁ గొంతకాలము నకు రామునితల్లి కౌసల్య యందఱును దగ్గఱనుండఁగానే కాలధర్మము నొందినది. సుమిత్ర కైకేయిగూడ నామెతోనే మృతినొంది స్వర్గమునకుఁ బోయిరి. వీరందఱును స్వర్గమునందు దశరథునితోఁగూడి సంతోషించు చుండిరి. పతివ్రతలు గనుక సకలధర్మఫలములను బొందిరి. తల్లి నుద్దేశించి యాయాకాలములందు రాముఁడు మహాదానము లిచ్చుచుండెడివాఁడు. అట్లే తక్కినయిద్దఱు తల్లులవిషయమైకూడ నాచరించి బ్రాహ్మణులను మునులను దృప్తినొందించిరి. పిత్ర్యములగు ధనములు రత్నములు మొదలగువానిచేఁ బరమదుస్తరములగు యజ్ఞములుచేసి దేవతలను, పితృ దేవతలను సంతుష్టినొందించెను. ఇట్లనేకవేలసంవత్సరములు సుఖముగాఁ గడపెను. నానాఁటికి యజ్ఞాదులచే ధర్మమును వృద్ధిచేసికొనెను.

100-వ సర్గము

యుధాజిత్తు గార్గ్యుని రాముని యొద్దకుఁ బంపుట

ఇటికొంతకాలమునకుఁ గేకయదేశాధీశ్వరుఁడగు యుధాజిత్తు శ్రీరామునియొద్దకుఁ దనగురువును బంపించెను. అంగిరసుని పుత్రుఁడగు నాగార్గ్యునితోఁగూడఁ బదివేలగుఱ్ఱములను గానుకగాఁబంపెను. మఱియు రత్నకంబళములు, ఉత్తమమగు చిత్రవస్త్రము, శుభములైన యాభరణ ములుగూడ నిచ్చిపంపెను. రాముఁడు బ్రహ్మర్షియగు గార్గ్యుఁడు వచ్చి యున్నాఁడని విని మాతులపురోహితుఁడగు నాయన నెదుర్కొని యాయనయిచ్చిన ధనాదికమంతయుఁ గైకొని దేవేంద్రుఁడు బృహస్పతిని వలెఁబూజించెను. అట్లుపూజించి యాయనతెచ్చినవి పుచ్చుకొని యందఱి

క్షేమము నడిగెను. ఆయన కపార్ష్ణిపిసిపస మహర్షియు నడుగుటఁ గుమార్కు మించెను: "మామేసమామ యే మాజ్ఞాపించెను? తమరు చయ్యవలసిన కార్యమేమి? సాక్షాత్తుగ మీరు బ్రహ్మస్వరూపులవారు." ధర్మజ్ఞుడగు రామునిమాటలువిని యుధ్యోష్ఠజిత్తు తాతగారికపాష్ణి చెప్పుటఁ గుమార్కు మించెను: "రామా! ప్రీతిగా నీవడిగిన మీమామగారు చెప్పుకున్న మాటలు చెప్పెదను. ఈగంధర్వదేశము షడుమార్గోపశోభితము. సింధుప్రవాహపు ప్రక్కలను బహుమనోభవముగా నున్నది. వానిని యుష్టపీకాపుటలగు గంధర్వ లాయుధములు పట్టుకొని రక్షించుచున్నారు. వారు శైలూషుని కొడుకులు; మూఁడుకోట్లవరకు మహాబలవంతులు. రామా! వారిని జయించి శోభనగు గంధర్వదేశమును స్వాధీనముచేసికొనుము. అన్యుల కాదేశము స్వాధీనముగాదు. ఇది సిద్ధమనుగాక. నేనికఁ బోతము బోధించువాఁడనుగాను" అని చెప్పుమన్నమాటలు గార్గ్యుఁడు చెప్పఁగా రాముఁడు 'మంచిదే' యని భరతునిపైఁ బుమాచెను. రాముఁడు చేతులు జోడించుకొని యా బ్రాహ్మణునితో నిట్లనెను: "ఈకుమారు లాదేశమును గూర్చి వచ్చిరట. వీరి భరతుని కొడుకులు. వీనిపేరు తక్షుఁడు. ఇతఁడు పుష్కలుఁడు. మేనమామను జూచుటకుఁ గొడుకులతోఁగూడ భరతుని సైన్యముతోఁగూర్చి పంపెదను. గంధర్వకుమారులను జంపి రెండుపట్టణములుగా విభజించి కొడుకులిద్దఱిని రెండుపట్టణములలోనుంచి, ధార్మికుఁడగు భరతుఁడు మరల నాయొద్దకు వచ్చును. ఇటు గార్గ్యునితోఁజెప్పి కుమారులకు వెంటనే యభిషేకముచేసి సైన్యముతోఁగూడ భరతుని బంపెను. ఇంద్రునివెంట దేవసైన్యముపలె నానేన భరతునివెంట బయలు దేఱినది. రాక్షసులు పిశాచములు మొదలైనవి రక్తమాంసాదుల కాసించి భరతునితోఁ బోయినవి. భూతములు దారుణములైనవి మాంసమును భక్షించుటకుఁ బోయినవి. గంధర్వమాంసమునినుటకు, వారలరక్తము ద్రావుటకు సమయము తటస్థించినందుల కవియన్నియు మిగుల సంతోషించి బయలుదేఱినవి. సింహములు, పెద్దపులులు, వరాహములు ఘోరములగు పక్షులు మొదలగునవి వేలకోలఁదిగ సేనముందఱి బయలు దేరినవి. నిరామయముగా సేన దారిలోఁ బదునేనుదినములునడిచి క్రమముగా సంతోషించుచుఁ గేకయదేశమునఁ బ్రవేశించినది.

101-వ సర్గము

భరతుఁడు గంధర్వుల గెల్చుట

కేకయదేశాధిపతియగు యుధాజిత్తు సేననుదీసికొని భరతుఁడు గార్గ్యునితోఁ గూడివచ్చె ననివిని చాల సంతోషించెను. కేకయాధిపుఁడు చాలసైన్యమును వెంటఁబెట్టుకొని త్రోంపరగాఁ గామరూపులగు గంధర్వులపైకి బయలుదేఱెను. భరతుఁడును యుధాజిత్తుఁ గలిసికొని సైన్యసమేతుఁడై గంధర్వనగరమును సమీపించిరి. భరతుఁడు వచ్చె ననివిని గంధర్వులు యుద్ధసన్నద్ధులై యంతటను సింహనాదములు చేసిరి. తరువాత వీరికి వారికిని దొమ్మియుద్ధము జరిగినది. ఏడుదినములు రోమహర్షణముగా యుద్ధము జరిగినదిగాని యెవ్వరికిని జయము గలుగలేదు. ఖడ్గములు శక్తులు ధనుస్సులు గ్రాహములుగా, రక్తము నీరుగా, నదులు నృకళేబరములను ప్రవహింపఁజేసినవి. తరువాత భరతుఁడు కోపించి సుదారుణమగు సంవర్తమను కాలాస్త్రమును గంధర్వులపైని ప్రయోగించెను. ఆగంధర్వులు కాలపాశములచే బద్ధులై సంవర్తాస్త్రముచే విదారితులై మూఁడుకోట్లమంది నిమేషమాత్రములో నిహతులైరి. ఘోరతరమగు నాఘాతమును దేవతలు నిమేషాంతరమాత్రమున స్మరింపరైరి. అట్లు గంధర్వులందఱును హతులుకాఁగా భరతుఁడు వెంటనే యాదేశమును రెండుభాగములుగా విభాగించెను. తక్షశిలయందుఁ దక్షుని, పుష్కలుని పుష్కలావతమందును నుంచెను. ఇట్లు గంధర్వదేశమందును మనోహరమైన గాంధారదేశమందును భరతుఁడు కొడుకుల నుంచెను. ఆరెండు పట్టణములును ధనముతోడను రత్నములతోడను నిండి యుద్యానవనములచే మనోహరములై యొకదానిశోభ నొకటి సహింపనంత స్పర్ధగలిగియున్నదా యన్నట్లు సొంపుగా నున్నవి. మఱియు నారెండుపట్టణములు సురుచిరములైనవియు, అకిల్బిషములైన వ్యవహారములతోఁ గూడినవియును, ఉద్యానములతోడను యానములతోడను గూడినవియు వేరుపఱుపఁబడిన యంగడివీథులు గలవియును, విశాలములైనవియును, విమానములతో సమానములగు నుత్తమగృహములతోఁ గూడినవియును, దేవాయతనములచే సొంపారుచున్నవియును, తాల తమాల తిలక వకులాదివృక్షములచే రమ్యములైనవియును నగు నాపట్టణములయందు భరతుఁ డైదు,

సంవత్సరములు నివసించి మరల నయోధ్యకు వచ్చి పాశ్చాత్త్య ఆకరధర్మ దేవతవలె నున్న యన్నకు దేవేంద్రుడు బ్రహ్మకువలె నమస్కరించి, యా గంధర్వులసభను గూర్చించి యంతయును జెప్పెను. పట్టణముల విభాగము మొదలైనది చెప్పగా విని రాముడు సంతోషించెను.

102-వ సర్గము

అంగదచంద్రకేతులపట్టాభిషేకము

ఇట్లు భరతుడు చెప్పిన వృత్తాంతము విని చాల సంతోషించి యప్పుడు లక్ష్మణునిజూచి యత్యవ్యుత్తమముగ నిట్లనియె: "తమ్ముడా! లక్ష్మణా! ఈసీకుమాపుడగు అంగదుడు, చంద్రకేతుడును రాజ్యమేలఁ దగినవారు; వృత్తపరాక్రములు. మఱియు ధర్మవిశారదులు. వీరిని రాజ్యాభిషిక్తులను జేసెదను. తగిన దేశమాలోచింపుము. అది రమణీయమైనదియుఁ, జిక్కులులేనిదియు, వీరి యిష్టమైనదియుఁగా నుండవలయును. అచట రాజులకును, మున్యాశ్రమములకును పీడగలుగరాదు. అటువంటిదేశము చూడుము. మనమెవ్వరికి నపకారము చేసినపాపము కాఁగూడదు" అని రాముఁడు చెప్పఁగా భరతుఁడిట్లనియెఁ: "అన్నా! కాపథ మన్నుదేశము నీవు చెప్పిన చొప్పున నుండును. రమణీయమై యది నిరామయముగా నున్నది. అచ్చట నంగదునకుఁ బట్టణమేర్పఱుపవలయును. చంద్రకేతునకుఁ జంద్రకాంతమనునది సురుచిరము నిరామయమునై యుండును." అట్లు భరతుఁడుచెప్పినదానిని రాముఁ డంగీకరించెను. శ్రేష్ఠుఁడగు చంద్రకేతునకు మల్లభూమియంచలి చంద్రకాంతమని ప్రసిద్ధికెక్కి, రెండవస్వర్గము వలెనుండు పట్టణమును రాజధానిగాఁ జేసెను. యుద్ధమున జయింప సాధ్యముగాని రామలక్ష్మణభరతులు స్వయముగాఁ గుమారుల రాజ్యాభిషిక్తులఁజేసిరి. అట్లు వారి నభిషిక్తులనుజేసి యంగదుని పశ్చిమమువైపున కును, చంద్రకేతు నుత్తరమువైపునకును బంపించెను. అంగదునివెంట లక్ష్మణుఁడును, చంద్రకేతునివెంట భరతుఁడును వెళ్లిరి. అంగదునితోవెళ్లి లక్ష్మణుఁడు సంవత్సరమువఱకు నందుండి కొడుకునకు రాజ్యము స్థిరము కాఁగానే మరల నయోధ్యకు వచ్చెను. భరతుఁడును మఱొకసంవత్సరము వైఁగానుండి యయోధ్యకు వచ్చి రాముని సేవించుచుండెను. ఇట్లు భరతుఁడును లక్ష్మణుఁడును రామునిపాదములు సేవించుచు, నతిథార్తికులగు

వాని స్నేహాధిక్యమువలన గతించినకాలమునుగూడఁ దెలియఁజాలరైరి. ఇట్లు ధర్మాసక్తులై నిత్యమును పౌరులకార్యములు నెఱవేర్చుచుండువార లకుఁ బదివేలసంవత్సరములు గడచినవి. ఇట్లు మహాక్రతువులయంచలి యగ్నిత్రయమువలె వెలుఁగుచుఁ బరిపూర్ణమానసులై శ్రీమంతులై ధర్మ మును జక్కఁగా నడపుచుండిరి.

103-వ సర్గము

యముఁడు తాపసవేషముతో వచ్చుట

ఇట్లు రాముఁడు ధర్మముదప్పక రాజ్యమేలుచుండఁగాఁ గొంత కాలమునకు యముఁడు తాపసవేషముతో రాజద్వారముచెంతకువచ్చెను. అతఁడు ధైర్యశాలియుఁ గీర్తిమంతుఁడును నగు లక్ష్మణునిజూచి యిట్లనియె: "లక్ష్మణా! నేను కార్యగౌరవమువలన వచ్చియుంటినని రాముని తోఁ విన్న పింపుము. నేనతిబలుఁడును; అమితతేజస్కుఁడును నగు మహర్షి పంపిన దూతను; కార్యముండుటచే రామునిఁ జూడవచ్చితిని" అని యతఁడు చెప్పఁగా లక్ష్మణుఁడు త్వరగా రాముని యొద్దకేఁగి తాపసుని రాక మనవి చేసెను. "మహాద్యుతివగు రామా! ధర్మముచేత నుభయలోకములను జయించుము. దూత నిన్ను జూచుటకు వచ్చెను. అతఁడు తేజస్సుచే సూర్యునివలె నున్నాఁడు" అని చెప్పిన లక్ష్మణునిమాటలు విని రాముఁ డిట్లనియె: "నాయనా! లక్ష్మణా! ఆమునిని లోపలఁ బ్రవేశింపఁజేయుము" అని రాముఁడుచెప్పఁగానే విని లక్ష్మణుఁడు బయటికివచ్చి మునిని లోపలఁ బ్రవేశపెట్టెను. రెండవయగ్నిహోత్రునివలె వెలుఁగుచున్న యాతాప సుఁడు రామునిసమీపించి మధురవాక్కున వృద్ధినొందుమని దీవించెను. రాముఁ డతని కర్ఘ్యపాద్యములిచ్చి పూజించి కుశలమడుగుట కుపక్ర మించెను. ఆముని రామునిచేఁ గుశల మడుగఁబడి దివ్యమగు బంగరు గద్దియపైఁ గూర్చుండెను. తదుపరి రాముఁడతనిని స్వాగతమడిగి, వచ్చిన కార్యము చెప్పుమనెను. ఇట్లు రామునిచేఁ బ్రార్థితుఁడై యాముని యిట్ల నియె: "రామా! నేను వచ్చినకార్యము రహస్యముగఁ జెప్పఁదగినది. అట్లయిన ఖేదమగును. మనము మాటలాడునప్పుడు వినువారినిగాని, చూచువారినిగాని నీవు చంపవలయును. అట్లయిన నేను మునివాక్యము చెప్పెదను." అట్లతఁడు చెప్పఁగానే రాముఁ "డట్లే" యని లక్ష్మణునితోఁ

నిట్లనియె : "తమ్ముఁడా! ద్వారపాలునిఁబంపిచ్చి నీవ్రు జాగరూకతగా ద్వారమునందుండుము. నేనీబుషితో మాటలాడుచుండుటఁ విన్నవారు గాని చూచువారుగాని వథార్హులగుదురు" అని లక్ష్మణుని ద్వారమందు నియోగించి తదనంతరము మునినిజూచి "నీవ్రు చెప్పుచలఁచిరమ్మని జెప్పుము. నిన్నెవరెందులకుఁబంపించిరో? ఇసుంగతి నిశ్శంకముగాఁజెప్పిన వినవలయు"నని నాకును గోరికయున్నది.

104-వ సర్గము

యముఁడు బ్రహ్మసందేశము చెప్పుట

"రావణా! మహాబాహూ! నేనెందులకువచ్చితినో చెప్పెదను వినుము. మహాబలా! నేను బ్రహ్మదేవునిచేఁ బ్రేషితుఁడనై వచ్చితిని. అతఁడు నీకుఁ బరోక్షభావమునఁ గుమారుఁడు. వీరా! నేను మాయ నవలంబించి వచ్చిన యముఁడను. సర్వమును సంహరించువాఁడను. లోక పతియుఁ బ్రభువునగు బ్రహ్మదేవుఁడు నీకు సమయమేర్పాటుచేసి యిట్లు చెప్పు"మనెను. "సౌమ్యా! లోకములను రక్షించుటకై నీవు ప్రతిజ్ఞచేసితివి. పూర్వము మాయచేత లోకములను సంక్షేపించి స్వయముగా మహార్ణవజలమున శయనించి నీవు నన్నుఁ బుట్టించితివి. అనంతరము పదగలతో నొప్పుచున్న యనంతుని, మధుకైటభులను, దానవులను సృజించితివి. నీవామహాభోగశాలి యగు ననంతుని సృజియించి యతనిపై శయనించి యుండఁగా బలవంతులగు మధుకైటభు లనువారి నిద్దఱనుజంపి వారియస్థి మాంసములచేఁ బర్వతములతోఁ గూడిన యీభూమిని జేసితివి. సూర్య సంకాశమగు నీనాభిపద్మమునుండి నన్నుఁబుట్టించితివి. నన్నుఁ బ్రాజాపత్య కృత్యమందు నియోగించితివి. నేను సన్నిహితుఁడనై జగత్పతి వగు నిన్ను సేవించితిని. నాకుఁ దేజస్సునిచ్చిన నీవు నన్ను రక్షించు"మని విన్న పింపఁగా నీవును దుర్ధర్షమును సనాతనమును నగు నాభావమునుండి సర్వ భూతములను రక్షించుకొఱకు విష్ణుత్వమును బొందితివి. అదితియందు వీర్యవంతుఁడవైన పుత్రుఁడవై పుట్టి నీసహోదరులకు బలమును గలిగించుచుఁ గార్యములు దటస్థించినపుడు వారికి సాయపడుచుంటివి. అట్టి నీవు ప్రజలు భయపడుచుండఁగా రావణవధకై మనుష్యుఁడ వగుటకు సంకల్పించితివి. పదునొకండువేలసంవత్సరములు భూమియందుండుటకు నీవే నిర్ణయించి మచ్చినాఁడవు. అట్టి నీవు మనోమయపుత్రుఁడవు.

మానుషజన్మమున నిటినీకుఁ బూర్ణాయువు. నరశ్రేష్ఠా! నీకు మాసమీ పముఁజేరుట కిది సమయము. ఇంకను నీవు మనుష్యలోకములో నుండుట కిచ్ఛయుండినచో నుండుము. "బ్రహ్మ నీతో నీసంగతి చెప్పుమని నన్నుఁ బంపెను. ఒకవేళ దేవలోకమునకు రానిచ్ఛయున్నచో దేవతలు విష్ణు నితోఁగూడి విగతజ్వరులగుదురు" అనియిట్లు బ్రహ్మదేవుఁడు చెప్పుమనిన మాటలు యముఁడు చెప్పఁగా విని రాముఁడు నవ్వుచు సర్వసంహారి యగు యమునితో నిట్లనియెఁ: పరమాద్భుతములైన బ్రహ్మదేవునిమాటలు వినుటచేతను నీరాకచేతను నాకుఁ జాలసంతోషము గలిగినది. మూఁడు లోకములవారి కార్యములనిమిత్తమై నేనవతరించితిని. నీకు భద్రమగుఁ గాక! నేనెచ్చటనుండి వచ్చినాఁడనో మఱల నచ్చటికిఁబోయెదను. నేనును దలంచుచునేయుంటిని. ఇంతలో నీవును వచ్చితివి. ఈవిషయమై నాకు విచారణ యక్కఱలేదు. సర్వకార్యములయందును నేను దేవతలకు వశ వర్తినై యుండవలెను. బ్రహ్మదేవుఁడు చెప్పినదంతయు సత్యమే."

105-వ సర్గము

దుర్వాసోముని రాముని జూడవచ్చుట

రాముఁడు యముఁడు నిట్లు రహస్యముగ మాటలాడుచుండఁగా దుర్వాసోముని రామునిదర్శనమునకై వచ్చి ద్వారమునందుండెను. ఆమునిసత్తముఁడు లక్ష్మణునియొద్దకువచ్చి యిట్లనియెఁ: "లక్ష్మణా! వెంటనే నాకు రాముని జూపింపుము. ఆలస్యముచేసితివేని నాకార్యము చెడిపోవును." ఇట్లనిచెప్పిన యామునిమాటలువిని లక్ష్మణుఁడాయనకు నమస్కరించి యిట్లనియెఁ: "మహాత్మా! తమరు దయచేసినకార్యమేమి? ఏమిచేయుమని నెలవుఁ మాయన్న కార్యవ్యగ్రుఁడైయున్నవాఁడు. ముహూర్తమాత్రము ప్రతీక్షింపవలయును" అని లక్ష్మణుఁడు చెప్పఁగానే యాముని కోపాం ధుఁడై కన్నులనిప్పులురాల్చుచు లక్ష్మణునితో నిట్లనియెఁ: "లక్ష్మణా! ఈక్షణమే నన్ను రామునియొద్దకుఁ దీసికొనిపొమ్ము. అట్లు చేయవేని నిన్ను నీపట్టణమును నీదేశమును నీయన్నను భరతుని మీవంశమును నశించునట్లు శపించెదను. నాకుఁ గోపము వచ్చినది. నేనాఁపుకోఁజాలను" అని యిట్లు ఘోరముగాఁ జెప్పిన దుర్వాసోమునిమాటలు విని యతని మాటల నిశ్చయమునుగూర్చి లక్ష్మణుఁడు చింతింపఁదొడఁగెను. "నే

నొక్కడవన సకెంతును: సప్తవినాశము కాంచకాపడు" ఇని నిశ్చయించి వెంటనేవచ్చి రామునితో మనవిసేసెను. రాముడుడు లక్ష్మణుమహర్షులుమిని యమునికి సెలవిచ్చి వెంటనేవచ్చి యప్రకటమాపని పంసర్శించెను. మండు చున్న యగ్నిహోత్రమువలెనున్న దుర్వాసుని రామునిగాంచి చేతులు జోడించుకొని వినయముగా "నేమియాజ్ఞ!"యని యడిగెను. మునివరుడగు దుర్వాసుడు రామునన్న మాటవిని "భక్తవత్సలా! వినుము"యని యిట్లనుచెప్పుట కుపక్రమించెను: "రామా! నేనిప్పటికి వేయియాబత్సరములనుండి తపమాచరించుచుంటిని. అది నేటితో ముగిసినది. కాపున వెంటనే నాకు భోజనము గావలసియున్నది. అది నీవలన నెజవేయుగని వచ్చితిని" అని యతడు కోరగానే రాముడు సంతోషించి యతనికోరికప్రకారము భోజనమునెట్టించెను. అతడు దివ్యమైనరుచులుగల నాయన్నమును భుజించి రామునిగొనియాడి తనయాశ్రమమునకుబోయెను. అతడు వట్లుపోయిన తోడనే రాముడు యమునిమాటలు స్మరించుకొని దుఃఖింపమొదలిడెను. అతడు దుఃఖసంతప్తుడై తనప్రతిజ్ఞను స్మరించుకొని తలవంచుకొని దీనుడై మాటలాడజాలకపోయెను. తరువాత రాముడు యమునిమాటలు బుద్ధిచే నిశ్చయించి "యిదిగా"దని నిశ్చయించుకొని తూష్ణీంభావము నవలంబించెను.

103-వ సర్గము

లక్ష్మణుడు స్వర్గమున కేగుట

తరువాత చలవంచుకొని రాహుగ్రస్తుడగు చంద్రునివలె నున్న దీనుడగు రామచంద్రునితో లక్ష్మణుడు సంతోషించుచు మధురముగా నిట్లనియె: "మహాబాహూ! నానిమిత్తమై నీవు సంతాపమునుబొందు టుచితముగాదు. పూర్వజన్మకర్మమిట్టిది. దానినెవరును దప్పింపజాలరు. కాలగతి తెలియదుగదా! సౌమ్యా! నన్నుఁజంపి నీప్రతిజ్ఞను నిలుపు కొనుము. పట్టినప్రతిజ్ఞను దప్పినవారు నరకమునకుఁ బోవుదురుగదా! నాయందుఁ నీకుఁ బ్రీతియున్నచో, నన్ననుగ్రహింపవలయుననియున్నచో నిర్విశంకముగా నన్నుఁజంపి ధర్మమును నిలుపుము" అని యిట్లు లక్ష్మణుఁ డన్నమాటలువిని రాముఁడు విచలితేంద్రియుఁడై మంత్రిపురోహితాదు లను రావించి వారియెదుట జరిగినసంగతియంతయుఁ జెప్పెను. పురోహి తాదులు రామునిమాటలువిని యూరకుండిరి. అప్పుడు వసిష్ఠమహాముని

యిట్లనియె: ''మహాబాహూ! రోమహర్షణమగు నీనాశము సిద్ధము. మహాయశా! లక్ష్మణునితోడి వియోగము నీకుఁదప్పనిది. వీనిని విడుము. విధి బలవంతమైనది. ప్రతిజ్ఞను దప్పకుము. నీవంటివాఁడే ప్రతిజ్ఞనుదప్పి నచో నీక ధర్మము నశింపకయుండునా? ధర్మము నశించినతోడనే మూఁడు లోకములును నిమిషమాత్రమున నశించిపోవును. సంశయము లేదు. కావున నోపురుషశార్దూలా! మూఁడులోకములను నిలుపుటకై లక్ష్మణుని విడువుము. జగత్తును నెమ్మదిగానుంచుము" అనియిట్లు సభాసదులంద ఱును సమ్మతించునట్లు వసిష్ఠభగవానుఁ డన్నమాటలువిని రాముఁడు లక్ష్మణునితో నిట్లనియె: ''లక్ష్మణా! నిన్ను విడిచెదను. ధర్మమునకు నాశము కాఁగూడదు. త్యాగముగాని, వధముగాని రెండును సమానమే యని పెద్దలందురు". అనియిట్లు రాముఁ డనినతోడనే లక్ష్మణుఁడు బాష్ప వ్యాకులితేంద్రియుఁడై స్వగృహమునకైనను బోకుండనే త్వరితముగా సరయూతీరమునకుఁబోయి యాచమనముచేసి చేతులు జోడించుకొని సర్వేంద్రియములును నిరోధించుకొని నిట్టూర్పునైనను బయటికిరానీయఁ డాయెను. ఇట్లు నిట్టూర్పు విడువకుండ యోగముపట్టి యున్న లక్ష్మణుని పైని దేవేంద్రుఁడు మొదలగు దేవతలందఱును ఋషులును బుష్పవర్షము గురియించిరి. మనుజుల కెవ్వరికిని గనుపడనీకుండ మహాబలుఁడగు లక్ష్మ ణుని శరీరముతోడనే యింద్రుఁడు స్వర్గమునకుఁ దీసికొనిపోయెను. అపుడు దేవతలందఱును విష్ణునినాలవభాగము వచ్చుటచూచి సంతుష్టాం తరంగులై మహర్షులతోగూడఁ బూజించిరి.

107-వ సర్గము

కుశలవుల పట్టాభిషేకము

అట్లు రాముఁడు లక్ష్మణుని విడిచి దుఃఖశోకసమన్వితుఁడై పురోహి తుని మంత్రులను బౌరులను జూచి యిట్లనియె: ''నేఁడు నేను భరతుని రాజ్యాభిషిక్తుని జేసెదను. అతని నయోధ్యకు రాజునుగాఁజేసి నేనిపుడే యడవికిఁ బోయెదను. కాలహరణముగాకుండ మీరు సంభారములను సిద్ధముచేయుఁడు. లక్ష్మణుఁడు పోయినదారినే నేనును బోయెదను" అని యిట్లు రాముఁడనఁగానే ప్రజలందఱును రాముని పాదములమీఁదఁబడి ప్రాణముపోయినవారివలె నిశ్చేష్టితులై యుండిరి. రాముని మాటలు విని

భరతుడు విసంజ్ఞుడాయెను. మొంతపట్టపుకు వెళ్ళి రాజ్యమును గర్హించుచు రామునితో నిట్లనియెను: "అన్నా! నీవు మహాత్ముడవు. నీవ్రతేని రాజ్యము నాకేల? భర్తృముఖాదిక నిన్ననుసరించెదను. నీకుమారులు గుశలవులను రాజ్యాభిషిక్తులఁజేయుము. నిరుపమేశ్వరునకుఁ గుశుని, ఉత్తరకోసలేశ్వరునకు లవుని రాజులనుగాఁ జేయుము. దూతలు శీఘ్రముగాఁబోయి కుశాగ్నిహోత్రాదులఁ కొనివచ్చుటకుఁ గోరుదుమనుఁడుగాక!" అని యిట్లు భరతుఁడు చెప్పినమాటలువిని మిక్కిలిసంతుష్టుఁడై యధ్వరాముఖుఁడైన పాకశాసనుని జూచి శత్రుఘ్నుఁడిట్లనియెను: "మహాత్మా! రామా! ఈప్రజలందఱును మిక్కిలి చింతలు గలవారుగాఁ గనుపడుచున్నారు. భరతుని ప్రియమాచరింపఁగోరి యీప్రజలు మిక్కిలి దుఃఖితులైయున్నారు. ప్రియమాచరింపకుందుము." శత్రుఘ్నుఁడు చెప్పినమాటలువిని రాముఁడు ప్రజలను లేవఁదీసి యందఱితోడను నేమిచేయుఁ గోరుచున్నారని యడిగెను. అప్పుడు ప్రజలందఱును రామునితో నిట్లనిరి: "రామా! నీ వెచ్చటికిఁబోయినను నీవెంటనే వచ్చుదుము. నీకుఁ బాపలయందుఁ బ్రీతియున్నచో, నీకు మాయందభీష్టమైనచో మేము భార్యలతోడను బిడ్డలతోడను నీవు పోవుచోటికి వచ్చెదము. ఇందు కంగీకరింపుము. తపోవనమునకుఁగాని, దుర్గమప్రదేశమునకుఁగాని నదినేని, సముద్రమునేని బ్రవేశించుటకుఁగాని మేమందఱమును సిద్ధులమైయున్నాము. మాయందు వయసుంచి మమ్ములఁ సత్కార్యజ్యాలనుగాఁ దలఁచితివేని యీశ్వరా! మమ్ములను దోడ్కొనిపొమ్ము. ఇదియే మాపరమప్రీతి. ఇదియే మాకు ముఖ్యమైనవరము. నీవెంటనే రావలయునని మాయందఱహృదయములలోనికోరిక" రాముఁడిట్లుచెప్పుచున్న పౌరుల మాటల కంగీకరించెను. పశ్చిమకోసలములకుఁ గుశుని, ఉత్తరకోసలము లకు లవుని రాజులనుగాఁజేసి వారినిద్దఱను దొడలపైఁ గూర్చుండఁ బెట్టుకొని కౌఁగిలించి మాటిమాటికిని ముద్దులాడి శిరస్సులు మూర్కొనెను. వేలకొలఁది రథములు, పదివేలుగజములు, లక్షగుఱ్ఱములు, వలసినంతధనము నొక్కొక్కనికిచ్చెను. మఱియు కుశీలవులగు కుశలవులను చాల రత్నములు, ధనమునిచ్చి హృష్టపుష్టజనముగల వారివారి పట్టణములకుఁ బంపించెను. ఇట్లు కుమారులను బట్టాభిషిక్తులనుగాఁజేసి రాజ్యములయం

దుంచి వెంటనే శత్రుఘ్నుని దోడ్కొనివచ్చుటకై రాముఁడు మధురా పట్టణమునకు దూతలను బంపెను.

108-వ సర్గము

రాముఁడు సుగ్రీవాదులను దనతో రానీయకొనుట

లఘునిక్రమముఁగు దూతలు రాముని చేఁ బ్రేరితులై దారిలో నిలు వకయే యతివేగముగా మధురకుఁ బయనమైరి. వారు మూఁడహో రాత్రములు నడచి మధురఁ జేరి జరిగినవృత్తాంతమంతయు శత్రుఘ్నునితోఁ జెప్పిరి. రాముని ప్రతిజ్ఞ, లక్ష్మణునిత్యాగము, కుశలవుల రాజ్యాభిషేకము, పౌరులయనుగమనము, వింధ్యపర్వతప్రాంతమున రాముఁడు కుశునికిఁ గుశావతియను రమ్యమైన పట్టణము నిర్మింపించుట, లవునికి శ్రావస్తి యను పట్టణము నిర్మింపించుట, యయోధ్యను నిర్మానుష్యముగాఁ జేసి రాముఁడు భరతుఁడు స్వర్గమునకుఁ బోవుటకు సిద్ధముగ నుండుట మొదలగు నెల్ల వృత్తాంతములను మహోత్సుఁడగు శత్రుఘ్నునకుఁ దెలిపి యతనిఁ ద్వర పడుమనిచెప్పిరి. శత్రుఘ్నుఁడు ఘోరమైన కులక్షయమునకు దుఃఖించి ప్రజలను, పురోహితుని రావించి జరిగినదియు, జరుగఁబోవునదియు నగు వృత్తమును సర్వమును వారికిఁ దెలిపెను. తరువాతఁ గుమారులకుఁ బట్టాభిషేకముచేసి శత్రుఘ్నుఁడు మధురకు వచ్చెను. ధనమును సైన్య మును రెండుభాగములుగాఁ జేసి యిద్దఱుకుమారులకును బంచియిచ్చెను. సుబాహుఁడను కొడుకునకు మధురాపురియు, శత్రుఘాతి యనువానికి వైదిశ మనుపట్టణము నిచ్చెను. ఇట్లంతయు నెఱవేర్చి శత్రుఘ్నుఁడు రథ మెక్కి యతివేగముగ నయోధ్యకు వచ్చి మందుచున్న యగ్నివలె వెలుఁగుచున్న వాఁడును, సన్ననిపట్టువస్త్రము గట్టుకొన్న వాఁడును, నక్ష యులగు మునులతోఁ గూడియుండువాఁడును నగు మహాత్ముని రాముని జూచి నమస్కరించి చేతులు జోడించుకొని ధర్మమును స్మరించుచు నిట్ల నియె: "అన్నా! కుమారులకుఁ బట్టాభిషేకము చేసినవాఁడనయి నీవెంట వచ్చుటకు నిశ్చయించుకొనియున్నాను. నావిషయమున మాఱుమాట చెప్పకుము. నీయాజ్ఞ మీఱరానిది. నన్నును దప్పక యనుగ్రహింపవల యును. అందును నీయెడ మిగుల భక్తిగలవాఁడను. రాముఁడట్టి పౌరుష వంతమైన శత్రుఘ్నుని బుద్ధిని దెలిసికొని యాతని యనుగమనమున కంగీ

కరించెను. ఇట్లు వాఁడు మాటలాడుచుండఁగనే కాపురపూరులగు సకల ఋక్షవానరరాక్షసులతోడ సుగ్రీవవిభీషణాదులు వచ్చిచేరిరి. రాముఁడు స్నేహమునకుఁ బోషుటకు నిశ్చయించుకొని యుండెనని వాఁడు విని వచ్చిరి. దేవపుత్రులు, ఋషికుమారులు, గంధర్వసుతులు రాముని స్వస్తివాక్రా సనాశీర్వాదము విని వచ్చిరి. ఇట్లువచ్చి వారెల్లరు రామునకు నమస్కరించి "రామా! మేము నీకొఱకు వచ్చుటకు నిశ్చయమునకుఁ బ్రమై యిటకేతెంచితిమి. పురుషోత్తమా! మమ్ములాదరించి నీవ్ర పోషణచేసి నీవ్ర యుమవండ మంత్రో మమ్మలను జంపినవాఁడవగుదువు" అనిరి. ఇట్లు వారందఱును సోదరుఁడానే రాముఁడు "ఇట్లే సం"డని యంగీకరించెను.

అంతలో మహాబలుఁడగు సుగ్రీవుఁడు విభీషణుఁ ప్రేమపూర్వకముగ నమస్కరించి రాఘవునితో నిట్లనియెఁ: "రామా! నేనంగదునకుఁ బట్టాభిషేకముచేసి వచ్చితిని. నేను మీకొఱకుసచ్చుటకు సిద్ధుఁడనై యుంటిని" అని యిట్లు చెప్పిన సుగ్రీవునిమాటలువిని రాముఁడు పతలిచ్చేహాము నాలోచించుచు నతనితో నిట్లనియెఁ: "మిత్రమా! సుగ్రీవా! నేను సీతో వినాకృతుఁడనై స్వర్గమునకుఁగాని, దేవలోకమునకుఁగాని, బ్రహ్మపదమునకుఁగాని పోవ వాఁడనుగాను" అనిచెప్పి విభీషణునితో నిట్లనియెఁ: విభీషణా! ఎంత వఱకు భూమియుండునో, ఎంతవఱకు సూర్యచంద్రాదులుందురో అంత వఱకును నీవు లంకారాజ్యమేలుచుండుము. వేదోక్త నాకస్థ భూలోక మునందున్నంతవఱకును నీవు లంకలోనుండక తీఱదు. నీవు స్నేహితుఁడ వని భావించి నిన్ను శాసించితిని. నాశాసనము నీకుఁ దప్పఁజనదు. నీవు ధర్మముగాఁ బ్రజలను పాలింపుము. నామాటకు బదులు చెప్పకుము. మహామతీ! మఱొకసంగతి చెప్పుచున్నాను. ఇంద్రాదిదేవతలచే నారాధింపఁదగినవాఁడును, ఇక్ష్వాకుకులదైవతమును నగు జగన్నాథుఁశ్రీరంగనాథుని నిరంతరము నారాధించుచుండుము" అని యిట్లుచెప్పిన రామవాక్యములను విభీషణుఁ డంగీకరించెను. రాక్షస రాజగు విభీషణునికి రామశాసనము దప్ప వీలులేనిదగదా! ఇట్లు విభీషణు నితోఁజెప్పి హనుమంతునితో నిట్లనియెఁ: "ఆంజనేయా! నీవు జీవించి యుండ నిశ్చయించుకొంటివి. ఆనిశ్చయమునకు లోపము రానీకుము. హరీశ్వరా! నాకథలు భూలోకమునఁ బ్రచారమునం దున్నంతవఱకును నామాట ప్రతిపాలనచేయుచు సంతోషముగా నుండుము" అని యిట్లు

రాముఁడు చెప్పఁగా, హనుమంతుఁడు సంతోషించుచు నిట్లని విన్నవించెను: "రామా! పావనమగు నీకథ యెందాఁక భూలోకములోనుండునో నేనంతదనుక నీయాజ్ఞను బాలించుచు భూమియందుండెద"ననెను. తరువాత రాముఁడు బ్రహ్మసుతుఁడును వృద్ధుండును నగు జాంబవంతునితో నట్లనిచెప్పి మైందుని ద్వివిదుని మొత్తమైదుగురిని కలిసంప్రాప్తించువఱకును జీవింపుఁడనెను. వారలతో నిట్లుచెప్పి మిగిలినయందఱను దనతోడవచ్చుట కంగీకరించెను.

109-వ సర్గము

రామాదుల మహాప్రస్థానము

కమలపత్రాక్షుఁడును, విశాలోరస్కుఁడును, మహాయశుఁడును నగు రాముఁడు తెల్లవాఱినతోడనే పురోహితునితో నిట్లనియె: "ముందుగా బ్రాహ్మణులతోఁగూడ దీప్యమానమగు నగ్నిహోత్రమును ప్రకాశించుచున్న వాజపేయాతపత్రమును బంపవలయును" అని చెప్పఁగానే, వసిష్ఠభగవానుఁడు చేయవలసిన కర్మములన్నియు మహాప్రస్థానవిధి ననుసరించి నిరవశేషముగాఁ జేసెను. తరువాత రాముఁడు సన్ననివస్త్రమును గట్టుకొని దర్భపాణియై బ్రహ్మము నావర్తించుచు బయలుదేఱెను. అతఁడు కొంచెమైనను మాటలాడకే నిశ్చేష్టుఁడై నిస్సుఖుఁడై వెలుఁగుచున్న సూర్యునివలె నింటినుండి బయలుదేఱెను. రాముని దక్షిణపార్శ్వమునఁ బద్మము చేతితోఁబట్టుకొని శ్రీదేవియు, నెడమప్రక్కను హ్రీయు, ముందుభాగమున వ్యవసాయమును నాశ్రయించి నడచుచుండెను. బాణములు, నానావిధములైన యస్త్రములు, గొప్పది యగు ధనుస్సు, ఆయుధములు పురుషవిగ్రహములనుధరించి బయలుదేఱినవి. బ్రాహ్మణరూపమునుధరించి వేదములు, సర్వరక్షణి యగు గాయత్రి, ఓంకారము, వషట్కారము రాముని ననుసరించినవి. తెఱచియున్న స్వర్గద్వారమైన యారాముని గూర్చి మహాత్ములగు ఋషులును, సకలబ్రాహ్మణులు ననుసరించిరి. అట్లు పోవుచున్న రామునితో నంతఃపురస్త్రీలందఱును, వృద్ధబాలదాసులతో వర్షధరకింకరులతో బయలుదేఱిరి. భరతశత్రుఘ్నుల లంతఃపురస్త్రీలతో బయలుదేఱిరి. సాగ్నిహోత్రుఁడగు రాముని గతిగాఁ దలంచిరి. మహాత్ములందఱును నగ్నిహోత్రములతోడను, పుత్రదారాదులతోడను మహామతియగు రాముని ననుసరించిరి. మంత్రులు భృత్యులు సపుత్ర పశు

బాంధవులై సంతోషించుచు రాము నభినందించిరి. తర్వాత ప్రజలందఱును హృష్టపుష్టజనావృతులై గుణరంజితులై రామునిచెంట నడిచిరి. తరువాత స్త్రీపురుషులందఱును సపత్నీకవిభీషణులై విగతకల్మషులునై సంతోషించుచు రాము వెనుకనడించిరి. వానరులందఱును స్నానముచేసి సంతోషముతోఁ గిలకిలారవములుచేయుచు రాము వెనుకనడించిరి. అచ్చట ఏకపుణ్యంగాని, సిగ్గుపడినవాఁడుగాని, దుఃఖితుఁడుగాని లేఁడు. వాఁడందఱును సంతోషముతోను, చుక్కానిహామునను పరమహృష్టచిత్తులుగాఁ గను పడుచుండిరి. రాముని నిర్యాణమునుజూడఁగోరివచ్చిన భల్లేలవాసులగూడ రామునితో స్వర్గమునకు బయలుదేఱిరి. ఋక్షవానరరాక్షసులు, నగరవాసులు మిగుల భక్తితో వెంబడి వచ్చిరి. అరణ్యమధ్యములో నంతర్ధానమైయున్న భూతములుగూడ స్వర్గమునకు రామునితో బయలుదేఱినవి. రామునిఁజూచిన స్థావరజంగమములు రాముని వెనుకగమనముచేసినవి. ప్రాణముతోఁగూడినజంతువొక్కటియు రామాయణమధ్యములో మిగిలియుండలేదు. తిర్యగ్జంతువ్రజములుగూడ రామునివెంట బయలుదేఱిపోయినవి.

110-వ సర్గము

శ్రీమన్నారాయణుఁడు స్వస్థానము

రాముఁడందఱితోడను నిట్లు బయలుదేరి యర్ధయోజనదూరమందు పశ్చిమవాహినియై ప్రవహించుచుండు సరయూనదిని జూచెను. అంతట నాకులమైన యావర్తములుగల యానదిని బ్రజలందఱితోడను వచ్చిన రాముఁడు సమీపించెను. పిమ్మట బ్రహ్మాదేవుఁడు సమస్తదేవతలతోడను, బ్రహ్మర్షులతోడను గూడి స్వర్గమునకు బయలుదేఱిన రాముఁ డున్నచోటికి సంతోషముగా వచ్చెను. ఆకాశమంతయు దేవతలవిమానకోట్లచే నావరింపఁబడియుండెను. ఆకాశమంతయు దివ్యజ్యోతులచే వెలిఁగిపోవుచుండెను. స్వయంప్రభులును పుణ్యకర్మలును నగు స్వర్గవాసులాక సమునిండియుండిరి. పవిత్రవాయువులు పరిమళముగలిగి సుఖస్పర్శములై చల్లఁగా వీవఁదొడఁగినవి. దేవతలు పూలవాన గురియించిరి; దేవదుందుభులు మ్రోఁగినవి. ఇట్లంతరిక్షమందు నృత్యగీతవాద్యాదులచే నిండియుండఁగా రాముఁడు సరయూజలమును పాదములతో స్పృశించెను. అప్పుడు బ్రహ్మ యంతరిక్షముననుండి యిట్లనియె: "విష్ణూ! రమ్ము. నీకు

భద్రమగుఁగాక. రాఘవా! దైవవశమునఁ బ్రాప్తించితివి. దేవాభులగు తమ్ములతోఁగూడ నీశరీరమును ధరించుము.నీకీశరీరముకావలెనో దానినే యవలంబింపుము. మహాతేజా! నీవైష్ణవశరీరము ధరించుము. అది సనాతనము వైకుంఠవిరాజమానము. దేవా! నీవే లోకములకుదిక్కు.నీపూర్వపరిగ్రహమగు నొక్కమాయనుతప్ప నిన్నెవ్వరును దెలిసికొనఁజాలరు. మహాతేజా ! నీవు అచింత్యము, మహాద్భుతము, అక్షయము, సజనము నగు నీశరీరమును భరించినను సరియే, నీయిష్టము." మహామతి యగు రామచంద్రుడు బ్రహ్మమాటలువిని బాగుగా నిశ్చయించుకొని తమ్ములతోఁ గూడ వైష్ణవశరీరమును బ్రవేశించెను. అప్పుడు విష్ణుమయుఁడగు నాదేవుని దేవతలు పూజించిరి. మఱియు సాధ్యులు, మరుద్గణములు, ఇంద్రాదులు, అగ్ని మొదలగువారు, దివ్యఋషులు, బ్రహ్మర్షులు, గంధర్వులు, అప్సరసలు, సుపర్ణులు, నాగులు, యక్షులు, దైత్యదానవరాక్షసులు మొదలగువారందఱును సంతోషించి సంపూర్ణమనోరథులైరి. వారందఱును విష్ణుదేవుని సాధువాదములతో నభినందించిరి.

అప్పుడు మహాతేజశ్శాలియగు విష్ణుఁడు బ్రహ్మనుజూచి యిట్లనియె: "సువ్రతా! ఈవచ్చినప్రజలందఱకును మంచిలోక మీయవలయును. ఈ మనుష్యులందఱును నాయందలిస్నేహమును విడువఁజాలకవచ్చిరి. భక్తులు, భజింపఁదగినవారు, నావిషయమై ప్రాణము లర్పించువారు" అని చెప్పిన విష్ణునిపల్కు లాలకించి లోకపితామహుఁడగు బ్రహ్మ వీరు సాంతానికములను లోకములనుగూర్చి పోఁగలరు. నీవిషయమై ప్రాణములు విడువఁదలఁచిన తిర్యగ్జంతువులును, నిన్నుఁ జింతించువారును, నీయందు భక్తిగలవారును సాంత్రానికలోకములలో నుందురు. అది బ్రహ్మలోకమునకు ననంతరపుది. బ్రహ్మలోకమునందలి గుణములతో నిండియున్నది. వానరులు, ఋక్షనాయకులు తమతమ స్వస్వరూపములను బొందుదురు. వారేయే దేవతలవలనఁ బుట్టిరో మరల వారిలోఁ గలియుదురు. అందు సుగ్రీవుఁడు సూర్యమండలమును సమస్తసురలును జూచుచుండఁగాఁ బ్రవేశించెను. దేవేశుండగు బ్రహ్మ యిట్లుచెప్పుచుండఁగా నందఱును గోప్రతారఘట్టమును బొందినవారై సరయువును బ్రవేశించిరి. సరయువు నీటిలో మునిఁగిన యెల్లవారును దివ్యదేహములతో విమానములయందుండిరి. తిర్యగ్జంతువులు సరయూజలములోమునిఁగి ప్రభాసురశరీరములతో స్వర్గమును బొందినవి. వారందఱును దేవతలవలెనే ప్రకాశించుచుండిరి.

స్థావరములు జంగమములును పరమయోజలమునను స్నానించి దేవలోక మును బొందిరవి. అచ్చటికి వచ్చిన ఋషివాసరాక్షసులు సీతాలోపము దేహములను విడిచి దివ్యదేహములను పొందినవారై స్వర్గమునందొందిరి. తదుపాత లోకగురుండగు శ్రీమన్నారాయణుండను తనతో వచ్చిన వారి నందరును స్వర్గమందే నిలిపి సదా సంతసింపు దేవతలతోనుకూడ స్వర్గ మును బొందెను.

111-వ సర్గము

రామాయణ ఫలశ్రుతి

బ్రహ్మప్రోక్తమును, ఉత్తరచరితమునకో కూడినదియును వగు సీ యాఖ్యానము సంతసజుకే. ఇది రామాయణమను పేరుగలిగి ముఖ్యమై నది; వాల్మీకిమహాముని చే రచింపబడినది. తదుపాత విష్ణుడు స్వర్గలోక మం దెప్పటియట్లు ప్రతిష్ఠితుండాయెను. అతనిచేతనే యీచరాచర ప్రపంచమంతయు నిండియున్నది. అందువలన దేవతలు, గంధర్వులు, సిద్ధులు, పరమఋషులు సంతుష్టులై నిత్యము దివ్యమగు రామాయణ మును స్వర్గమందు వినుచుందురు. ఈమాఖ్యానము వీక్షించువ్రను సౌ భాగ్యమును గలిగించి పాపములను నశింపజేయును. రామాయణము వేదములతో సమానమైనది. దీనిని ప్రాజ్ఞులు శ్రాద్ధములయందు విని పించుచుండవలెను. ఈరామాయణములోని యొక్కపదమునైనను బఠించు వాఁ డధనుఁడైనచో ధనమును బొందును. పుత్రులులేనివాఁడు పుత్రులను బడయుదురు. సర్వపాపములును దొలఁగిపోవును. మానవుఁడు ప్రతిదిన మును బాపములు చేయుచుండినను దీనిలోని యొక్కశ్లోకమును బఠించిన యెడల నన్ని పాపములును బోవును. రామాయణవాచకునికి వస్త్రములు ధేనువు బంగారు మొదలగునవి యీయవలయును. వాచకుఁడు సంతో షించినచో సర్వదేవతలును సంతోషింతురు. ఆయుష్యవర్ధనమగు నీ రామాయణకథను బఠించిన నరుఁడు పుత్రపౌత్రాదులతో నిహలోకమున సమస్తసుఖములు ననుభవించి పరలోకమున నుత్తమగతినిబొంది గౌరవింప బడుచుండును. రమ్యమగు నయోధ్యాపట్టణము బహుసంవత్సరములు జనశూన్యమై ఋషభునిరాజునుగాఁబొంది సుజనాశ్రయమగును. ఆయు ష్యకరమగు నీయాఖ్యానము భవిష్యముతో నుత్తరచరిత్రతో ప్రచేత సునిపుత్రుఁడు రచించెను. దానిని బ్రహ్మవిని యనుమోదించెను. వేయశ్వ మేధములును, పదివేలువాజపేయములును జేసినఫలమిందులోని యొక్క

సర్గము చదివినవానికిఁ గలుగును. ప్రయాగాదులగు తీర్థములు, గంగాదులగు నదులు, నైమిశాదిపుణ్యారణ్యములు, కురుక్షేత్రాదులు రామాయణము విన్నవాపు వెళ్లి సేవింప నక్కఱలేదు. సూర్యగ్రహణసమయమునఁ గురుక్షేత్రమున బంగారు తులాభారముతూఁగి దానమిచ్చినవాఁడును, రామాయణము విన్నవాఁడును సమానులు. భక్తిశ్రద్ధాతాత్పర్యములతో రామకథను విన్నవారు పాపవర్జితులై విష్ణులోకమును బొందుదురు. ఇది యాదికావ్యము, ఆర్షము, పూర్వను వాల్మీకిచే రచింపఁబడినది. దీనిని విన్నవారు విష్ణుసాయుజ్యమును బొందుదురు. పుత్రదారాదులు వృద్ధి పొందుదురు. వారి సంపదలు, సంతతి వృద్ధిని బొందును. ఇది సత్యమని తెలిసికొని నియతాత్ములై వినవలయును. ఇందు గాయత్రి యిమిడియున్నది. ఈరామాయణ మనుత్తమమైనది. దీనియం దొక్కపదమునైనఁ జదివినచోఁ బుత్రులు లేనివారికిఁ బుత్రులు గలుగుదురు, ధనము లేనివారికి ధనముదొరకును; వారిపాపములన్నియుఁ బటాపంచలై పోవును. రాముని చరిత్రను జదివినవారును విన్నవాడును భక్తినలన నిష్కల్మషులై దీర్ఘాయువును బొందుదురు. శ్రేయస్సును బొందవలయునను నిచ్ఛయున్నచో నిత్యమును రాముని జింతింపవలయును. నిత్యమును రామునిచరిత్రమును బ్రాహ్మణులకు వినిపింపవలయును.. ఈరఘురామునిచరిత్రమునంతయుఁ జదివినవారు దేహాంతమందుఁ దప్పక విష్ణులోకమును బొందుదురు. వారి తండ్రి, తాత, తాతతండ్రి, వానితండ్రి, వానితండ్రిగూడ నిస్సంశయముగా విష్ణుసాయుజ్యము నొందుదురు. ధర్మార్థకామమోక్షముల నిచ్చునీరామచరితమును నిత్యమును బ్రయత్నపూర్వకముగా వినుచుండవలయును. భక్తితో నీరామాయణములోని పాదమునుగాని పదమునుగాని విన్నవారు బ్రహ్మలోకమునుగూర్చిపోయి సదా బ్రహ్మచేఁ బూజింపఁబడుదురు. ఈయాఖ్యానము పూర్వమం దిట్లు జరిగినది. మీయందఱికును భద్రమగుఁగాక. విష్ణునిబలము వృద్ధిని బొందును గావుతమని నిర్భయముగాఁ బలుకుచుండుఁడు.

ఇది శ్రీమద్వాల్మీకిరామాయణమునందలి
యుత్తరకాండము సమాప్తము.

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1954.